AOUA1024 B1

శ్రీ ర స్తు

వి జ య వి లా స ము

చేమకూర వేంకటకవిప్రణీతము

ముకుర వ్యాఖ్యానసహితము

వ్యా ఖ్యా త

ఉభయభాషాప్రవీణ - సాహిత్యవిద్యాప్రవీణ

బులుసు - వేంకటరమణయ్య

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.
10707

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1952

All Rights Reserved.] [*Price Rs.* 3-8-0.

I

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE VAVILLA PRESS
Madras.—1952.

విషయసూచిక

విషయము.	పుట.
పీఠిక	3
ప్రథమాశ్వాసము	44
ద్వితీయాశ్వాసము	167
తృతీయాశ్వాసము	285
పద్యసూచిక	417

విజ్ఞప్తి

ఆంధ్రవాఙ్మయమునఁ గల ప్రౌఢప్రబంధములలో విజయవిలాస మొక్కటి. సరసకవిచక్రవర్తియు, తంజాపుర రఘునాథరాయల యాస్థానకవియు నగు శ్రీ చేమకూర వేంకట కవి దీనికిఁ గర్త. 'రసపుష్టిమై ప్రతిపదంబున జాతియు, వార్తయుఁ, జమత్కారము, నర్థగౌరవము గల్గ ననేకకృతుల్' రచించిన దిట్ట.

ఈవేంకటకవి కులమేదో ఇంతవఱకును దేలలేదని చరిత్రపరిశోధకు లనుచున్నారు. విజయవిలాసరసగ్రహణమున కా విషయముతోఁ బ్రసక్తి లేదు. ఈప్రబంధమునకు 'సుభద్రా పరిణయ'మను నామాంతరము వ్యవహారమున నున్నది. ఆ నామాంతరము కవిచే మాత్రము ఎచటను సూచింపఁబడలేదు. ఇందలి మూఁడాశ్వాసములందును మువ్వురు యువతులను అనఁగా - ఉలూపీ, చిత్రాంగదా, సుభద్రలను విజయుఁడు వివాహమైనట్లుండుటచే దీనిని 'విజయవిలాస' మనుటయే ఎంతయు నుచితము.

అక్షరాస్యులగు నాంధ్రులలో నీ విజయవిలాసము పేరు వినని వారుండరు. ఏమాత్రపు భాషాజ్ఞాన మున్నవారైనను ఈ ప్రబంధమును తప్పక పఠించియే యుందురు. చాలను

వాఙ్మయాభిమానుల కిందలి పద్యములు చాలవఱకును కంఠస్థములయియే యుండును. సమన్వయము సులభముగాఁ గుదురని యిందలి పద్యములను భాషాభిమానులు పెద్దలయొద్దఁ జదువుటయు ఆ విషయమున వాదవివాదములు జరుగుటయుఁ గలదు.

విజయవిలాసము నిదివఱకుఁ బెక్కుమంది పెక్కు ముద్రాయంత్రములలో ముద్రించి ప్రకటించి యున్నారు. కాని యొక ముద్రణము ననుసరించి యింకొకటియు, దాని ననుసరించి వేఱొకటియూ—ఇట్లే పెక్కు ముద్రణములు వెలువడినవి. ఎక్కువ ప్రచారమున నుండుటచే దీనియందు లేఖకులంబట్టియు ముద్రాయంత్రములందలి విద్వాంసులనుబట్టియు పాఠభేదములు ఎక్కువగఁ గానవచ్చుచున్నవి. పాఠము మూఁటుటచే మూలకారాభిప్రాయము వ్యక్తము కాకపోవుటయు, నర్థావగతియు కష్టతరమగుచున్నది. ఇట్టి ప్రౌఢప్రబంధమునకు చాల కాలమువఱకు లఘుటీకకూడ వెలువడని కారణమున పాఠనిర్ణయము సాధ్యము కాకపోయినది.

ఈ ప్రబంధమును సంస్కరింపించి వైజయంతీముద్రాక్షరశాలవారు 1901 లో ముంద్రింపించి ప్రకటించినారు. పిదప 1906-వ సంవిన శ్రీ బరూరు-త్యాగరాయశాస్త్రులవారు తెదుగీర్వాణభాషారత్నాకర ముద్రాక్షరశాలయందు శ్రీ నోరి-నరసింగశాస్త్రులుగారి 'ప్రతిపదటీకాతాత్పర్యము'లతోఁగూడ

ముద్రింపించి ప్రకటించిరి. ఈ ముద్రణమున పీఠికాభాగము విడువఁబడినది. దానికి కారణము తెలియుటలేదు. పిదప శ్రీ వేదము వేంకటరాయశాస్త్రులుగారు 1912 లో తమ వ్యాఖ్యా నముతోఁగూడ ప్రకటించియున్నారు. శ్రీ వావిళ్ల వారు పెక్కు కారులు 'విజయవిలాసము' మూలమునుమాత్రము ప్రకటించి యున్నారు

ముద్రితప్రతులలో శ్రీవావిళ్ల వారి మూలప్రతులును శ్రీవేంకటరాయశాస్త్రులుగారి సవ్యాఖ్యప్రతియు ప్రచారము నందియున్నవి. 1901 సంలో సవ్యాఖ్యముగ నియ్యది ప్రక టింపఁబడిన సంగతి చాలమందికి తెలియనే తెలియదు.

రెండు, మూఁడేండ్లక్రిందట భాషోద్ధారకులును విద్వ ద్వతంసులును అగు బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులు గారి 'విజయవిలాసము'నకు సంగ్రహరూపమును, సమగ్రము గను వ్యాఖ్యను వ్రాసి యీయవలెనని కోరఁగా నేను కొన్ని మూలప్రతులను సేకరించి సరిపోల్చి, పాఠనిర్ణయమునకుఁ గడంగితిని. ఒక్కొక్క ప్రతియందును వేర్వేఱు పాఠములు గోచరించినవి. 1901 లో శ్రీవేదము వేంకటరాయశాస్త్రులుగారు నిర్ణయించిన పాఠములు వారి సవ్యాఖ్యప్రతిలో మాఱిపోయి నవి. శ్రీబరూరువారి సవ్యాఖ్యప్రతి స్ఖాలిత్యములతోఁగూడి యున్నది. కొన్ని పద్యము లందు లుప్తములైనవి. ఆ వ్యాఖ్యా నము వ్యాఖ్యానసాపేక్షమయి, కవిహృదయము సావిష్కరిం చుటలో నే మాత్రము నుపయోగింపకున్నది. శ్రీవేంకటరాయ

శాస్త్రులుగారిటీక సయుగ్రముగఁగాక చాలచోట్ల కఠినవిషయ ములను దెలిసికొనుటకు మాత్ర ముపయోగించుచు విద్వ ద్గ్రాహ్యమయి యుండుటచే సామాన్యజ్ఞానము గల జిజ్ఞాసువుల కంతకంచెను విపులమగు వ్యాఖ్య ఆవశ్యకమయి యున్నది.

రమారమి ఇరువదియైదేండ్లక్రిందటనే శ్రీ తాపీధర్మా రావుగారు ఈప్రబంధమున కొక విపులమగు వ్యాఖ్యను రచింపఁబూని అందలి విశేషాంశములనుగూర్చి ఆంధ్రదేశ మున పెక్కుచోట్ల ఉపన్యసించియు 'భారతి' మున్నగు పత్రిక లలో కొలఁది వ్యాసములను ప్రకటించియు నున్నారు. కాని యది యింతవఱకును ప్రకటింపఁబడలేదు.

పై కారణములంబట్టి యీ 'ముకుర'వ్యాఖ్య వెలువ రింపఁబడుచున్నది. 'విజయవిలాసము'నకియ్యది దర్పణప్రాయమై కవి హృదయమును కొంత గ్రహించుట కుపయోగింపఁగలదని నమ్మిక.

ననీ్నవ్యాఖ్యానరచనమునకుఁ బ్రోత్సహించి నాయం దాదరాభిమానములు చూపుచున్న శ్రీవావిళ్ల వేంకటేశ్వర శాస్త్రులవారి కనేక కృతజ్ఞతాభినందనములు.

12-11-52
చెన్నపురి.

బులుసు వేంకటరమణయ్య,
ప్రధానాంధ్యాపకుఁడు, కెల్లెట్ హైస్కూలు,
మద్రాసు.

నిఘంటువులు

		ప్రతి	రూ.	అ.
విశ్వకోశము, (విశ్వనిఘంటువు) సటీక	...		2	8
మేదినీకోశము	,,	...	4	0
హారావళి, ఏకాక్షరీకోశము	,,	...	1	0
అమరము, ప్రథమకాండము మూలము టీక		...	0	10
అమరము 3 కాండలు, మూలము		...	1	0
అమరము, సటీక, మేలుకాగితములు, కలికో		...	5	0
శ్రీవేంకటేశాంధ్రము, పద్యము		...	0	6
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బారాయకృతఆంధ్రనిఘంటువు			10	0
లఘుశబ్దార్థచంద్రిక	,,	...	6	0
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీక, అకారాద్యనుక్రమణికతో కాలికోబైండు		...	2	0
ఆంధ్రభాషార్ణవము, పద్యము		...	1	4
కాలచంద్రోదయము, అలఘుకౌముది		...	1	0
చేటికాలపుకవిత్వము, శ్రీ॥ ఉమాకాంతముగారిది (విమర్శగ్రంథము)			3	0
సులక్షణసారము, సటీక, క్రొత్తకూర్పు		...	1	8
Sankaranarayana's English-Telugu Dictionary, శ్రీశంకర నారాయణగారి నిఘంటువు, (ఇంగ్లీషుపదములకు తెనుఁగు అర్థము			15	0
Do Telugu-English Dictionary		...	12	0
English-Telugu Pocket Dictionary ఇంగ్లీషు - తెనుఁగు పాకెట్టుడిక్షనరి			5	0
కానార్థనిఘంటువు - పద్యకావ్యము		...	0	4
వావిళ్ల నిఘంటువు 1-వ సంపుటము (అ మొదలు ఔ వఱకు)			10	0
,, 2-వ సంపుటము (క మొదలు ఱ వఱకు)			12	0
,, 3-వ సంపుటము			అచ్చు	

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

పోస్టుబాక్సు 1372 — 292, ఎన్ప్లనేడ్, చెన్నపురి. 1

శ్రీ

విజయవిలాసము

పీఠిక

లెల్లప్పు డొసంగ నీసకలధా
త్రీచక్రముఁ బాహుపీ
ఠిలగ్నంబుగఁ జేయు దిగ్విజయ మీ
డీకొన్నచందాన నే
వేళఁ సీతయు లక్ష్మణుండుఁ దను నే
వింపంగ విల్ పూని చె
ల్వా లీలఁ దగు రామమూర్తి రఘుసా
ర్వాధీశ్వరుం బ్రోవుతన్. 1

టీక. శ్రీలు = సంపదలను; ఒసంగఁ = ఇచ్చుటకును; ఈ, సకలధాత్రీ చక్రముఁ = ఈ భూమండలము నంతటిని; బాహుపీఠిలగ్నంబుగఁ = భుజమంలనెడి పీఠమున నమరి యుండ్నదానినిగా; చేయఁ = చేయుంటకును; దిగ్విజయము, ఈఁ = దిగ్విజయము నొసఁగుటకు; డీకొన్నచందానఁ = అంగీకరించు విధమున; ఏవేళఁ = ఎల్లపుడును; తను, నేవింపంగఁ = తన్ను సేవింపఁగా - తనతోఁగూడి యుండఁగా; విల్, పూని = వింటిని ధరించి; చెల్వా, లీలఁ = అందమైన విధమున; తగు = ఒప్పుచుండు; రామమూర్తి = శ్రీరఘురాముఁడు; ప్రోవుతఁ = రక్షించుఁగాక! శ్రీరాముఁడు సీతాలక్ష్మణులతోఁ

గూడి యుండుటచే ముగ్గురివలనను శ్రీరఘునాథరాయలకు మేల్లు కలుగుననుట. సీతాదేవి సంపదలను, లక్ష్మణుఁడు భూభరణశక్తిని, శ్రీరాముఁడు దిగ్విజయము. నిత్తురనుట. ఇచట క్రమాలంకారము.

విశే. 'సీతాదేవి లక్ష్మీదేవి యవతారమగుటచే నామె శ్రీల నొసఁగఁ జాలినది; లక్ష్మణుఁడాదిశేషుని యవతారమగుటచే భూమిని మోయంచున్న యా శేషుఁడు లక్ష్మణరూపమున నుండి భూమండలమును బాహుపీఠమున నిల్పఁజాలి యున్నాఁడు; ధనుర్ధరులలో నగ్రేసరుఁడగు శ్రీరాముఁడు దిగ్విజయము పొందువాఁడగుటచే దిగ్విజయ మొసఁగఁజాలినవాఁడు' నని యభిప్రాయము. ఇట్లు రఘునాథప్రభువును రక్షింప రఘునాథుఁడే యర్హుఁడనుట ఎంతయు సరసముగా నున్నది.

ఉ. శ్రీకలకంఠకంఠియు ధరిత్రియు దక్షిణవామభాగముల్
గైకొని కొల్వ వారిఁ గడఁకఁ గడకన్నులకాంతిఁదేల్చి రా
నాకమలాప్తతం గువలయాప్తతఁ దెల్వొడు రంగభర్త లో
కైకవిభుత్వమిచ్చు దయ నచ్యుతుశ్రీరఘునాథశౌరికిన్. 2

టీక. శ్రీకలకంఠకంఠియఁన్ = లక్ష్మీదేవి యను పడఁతియును (కలకంఠ మనఁగా కోకిలము; ఆ కలకంఠపు స్వరమనంటి స్వరము - మధురస్వరము కలది వనిత); ధరిత్రియుఁన్ = భూదేవియు - ఇచట భూదేవి యవతార మగు గోదాదేవి (ఆండాళ్లమ్మ) యును; దక్షిణవామభాగముల్ = (క్రమముగా) శ్రీదేవి కుడివైపు, భూదేవి యెడమవైపు; కైకొని=గ్రహించి; కొల్వఁన్ = వారిఁన్ = ఆ దేవులను; కడఁకఁన్ = భక్తితో; కడకన్నులకాంతిఁన్ = క్రేగంటి వెలుఁగున - క్రేగంటిప్రసారమున ననుట; తాను; ఆ, కమలాప్తతఁన్ = లక్ష్మీదేవియొక్క యాప్తుఁడగుటను-కమలములకు ఆప్తుఁడగు సూర్యుఁడగుటను; కువలయాప్తతఁన్ = భూమి కాప్తుఁడగుటను, కలువల చెలికాఁడగు చంద్రుఁడగుటను; [విష్ణువునకుఁ గుడికన్ను సూర్యుఁడనియుఁ, ఎడమకన్ను చంద్రుఁ

డనియు భావము.] తెల్పెడు = తెలియఁజేయునట్టి; రంగధర్త = శ్రీరంగనాథుఁడు; దయన్ = దయతో; అచ్యుతు శ్రీరఘునాథశౌరికిన్ = విష్ణుస్వరూపుఁడగు శ్రీ రఘునాథప్రభువునకు; ['నావిష్ణుః పృథివీపతిః' అని చెప్పఁబడుటచే రాజు విష్ణువునంశసంభూతుఁడనియు, కావున విష్ణుస్వరూపుఁడనియు నర్థము.] లోకైకవిభుత్వము, ఇచ్చున్ = ఏకచ్ఛత్రాధిపత్యము నొసఁగుఁగాక!

విశే. శ్రీరంగనాథస్వామి కుడియెడమ ప్రక్కల లక్ష్మీభూదేవు లుండుటయుఁ, కుడి, యెడమ కన్నులు సూర్య చంద్రులగుటయు నిచట వర్ణితము. అట్టి దేవదేవుని యంశసంభూతుఁడే రఘునాథప్రభుఁడని చెప్పుటచే నీతఁ డెల్లపుడును సిరిసంపదలతోఁ దులతూఁగుచు, ప్రజారంజకుఁడై భూమిని పాలించుననియుఁ, విధి, విరామములులేక రాత్రింబగల్లు కనుగలిగి ప్రజారక్షణ మొనరించుచుండుననియు వ్యక్తమగుచున్నది. అలం. శ్లేష, రూపకము.

ఉ. 'శ్రీరుచిరాంగి నీభవనసీమ ధ్రువంబుగ [1]నిల్చు; నేలు దీ
ధారుణి నీవ' యన్న క్రియ దక్షిణపాణి నెఱుంగఁజేయుశృం
గారరసాబ్ధి వేంకటనగస్థిరవాసుఁడు పూర్ణదృష్టి నెం
తే రఘునాథభూరమణదేవు గుణంబులఁ బ్రోవుఁ బ్రోవుతన్. 3

టీక. శ్రీరుచిరాంగి = లక్ష్మీదేవి (సంపద యనుట); నీభవనసీమన్ = నీగృహామునందు; ధ్రువంబుగన్ = స్థిరముగా; నిల్చున్; ఈ, ధారుణిన్ = ఈ భూమిని; నీవ, ఏలుదు = ఏలుదువు; అన్నక్రియన్; దక్షిణపాణిన్ = కుడిచేతిచే; (అభయముద్ర చేత ననుట); ఎఱుంగఁజేయుం = తెల్పుచున్న; శృంగార రసాబ్ధి = శృంగారరససముద్రుఁడగు; వేంకటనగస్థిరవాసుఁడు = వేంకటపర్వతము నివాసముగాఁ గల దేవుఁడు - వేంకటేశ్వరస్వామి; పూర్ణదృష్టిన్ = నిండైన వీక్షణమున; ఎంతేన్ = మిక్కిలి; ప్రోవుతన్ = రక్షించుఁగాక!

---

1. నిల్చె.

విశే. వేంకటేశ్వరుఁడు శృంగారరసాబ్ధి యనుటచే శ్రీయుక్తుఁడగుటయుఁ, నగస్థిరనివాసుఁడనుటచే భూయుక్తుఁడగుటయుఁ వ్యక్తము. అట్టి దేవుఁడభయ ముద్ర నొసఁగుటచే రఘునాథ ప్రభువు సిరిసంపదలతోను, రాజ్యసంపదతోను దులతూఁగుననుట స్పష్టము. లేనివాఁ డిచ్చుట యసంభవము; కావునఁ జే శ్రీ, భూయుక్తుఁడగు వేంకటప్రభువు సంపదను, రాజ్యమును ప్రసాదింప సమర్థుఁ డనియుఁ, కావునఁ జే అభయహస్త మొసఁగి కాపాడుననియుఁ నాశయము. చంచల యగు లక్ష్మీ శ్రీదేవదేవుని యభయముువలన నచంచలయై రఘునాథ ప్రభునిభవనమున స్థిరనివాస మేర్పఱచుకొనునని సూచితము. అలం. ఉత్ప్రేక్ష, రూపకము.

తే. ధీయుతుఁ డటంచు నలువ దీర్ఘాయు వొసఁగి
కాయు రఘునాథవిభు వజ్ర కాయుఁ గాఁగ;
వీరవరుఁ డని హరుఁ డత్యుదారకరుణఁ
జేయు నెప్పుడు విజయు నజేయుఁ గాఁగ. 4

టీక. ధీయుంతుఁడు=బుద్ధిమంతుఁడు; అటంచున్ ; నలువ=చతుర్ముఖుఁడు-బ్రహ్మ; వజ్ర కాయున్, కాఁగన్=దృఢదేహుఁడగునట్లుగా-జరా, రుజములకు స్థానము కానట్లుగా ననుట; కాయున్ = కాచుఁగాక! ('కాచున్' అనుటకు 'కాయున్' వాడఁబడెను) హరుఁడు = శివుఁడు; అత్యుదారకరుణన్ = మిక్కిలి గొప్ప దయతో; విజయున్ = జయముకల్గువానిఁగను; అజేయున్ = ఇతరులచే జయింప శక్యము కానివానిఁగను ('అజయ్యున్' అనుటకు 'అజేయున్' అని వాడుక.) చేయున్ = చేయుఁనుగాక !

విశే. పూర్వము శివుఁ డర్జునుని ప్రతాపమునకు మెచ్చి పాశుపతము నొసఁగి యతఁ డితరుల కజయ్యుఁడుగా నొనర్చెను; ఆ శివుఁడిప్పుడు రఘునాథ ప్రభువు నజయ్యునిగా నొనర్పవలెనని భావము. ఇదివఱకుఁ ద్రిమూర్తులలోని విష్ణువు కృతినాయకునిఁ బ్రోచునట్లు చెప్పి, యీపద్యమున తక్కిన యిర్వురు-బ్రహ్మయుఁ, శివుఁడును ప్రోవవలెనని కోరఁబడినది.

మ. మొగుడుందమ్ముల విప్పునప్పుడు రజంబుఁ జక్రవాళంపుఁ
గొం,డగడిఁ దేఱుగ డైసపట్లుఁ దమముఁ మండేహూలఁ
దోలి వా,సి గడల్కొఁ తటీయందు సత్త్వముఁ బ్రకా
శింపఁ ద్రిమూర్త్యాత్మకుం, డగు తేజోనిధి వేడ్కఁ జేయు
రఘునాథాధీశుఁ దేజోనిధిన్. 5

టీక. మొగుడుందమ్ములఁ = ముకుళించుకొనిన తామరపూవులను-తామర మొగ్గలను; విప్పునప్పుడు = వికసింపఁజేయునప్పుడు - ఉదయమున; రజంబుఁ = రజోగుణమును, ప్రబ్బినడిని; చక్ర...గడిఁ = చక్రవాళపర్వతసీమయందు; తేఱుగడైనపట్లఁ = మఱుఁగుపడుసమయములందు-రాత్రికాలమున;తమమున్ = తమోగుణమున, చీఁకటిని; మండేహూలఁ, తోలి = మండేహులనెడి రాక్షసులను బాఱద్రోలి; వాసి, కడల్కొ = కాంతి వ్యాపించు సమయమున - సంధ్యాసమయములందు; సత్త్వము=సాత్త్వికగుణము, బలమును; ప్రకాశింపఁ; త్రిమూర్త్యాత్మకుండు = బ్రహ్మవిష్ణుమహేశ్వరస్వరూపుఁడు; (బ్రహ్మ రజోగుణప్రధానుఁడని, శివుఁడు తమోగుణప్రధానుఁడని, విష్ణువు సత్త్వగుణప్రధానుఁడని భావము.) తేజోనిధి = తేజస్సునకు నిధి యగు సూర్యదేవుఁడు; రఘునాథాధీశుఁ; వేడ్కఁ; తేజోనిధిఁ = ప్రతాపమునకు నిధానమైనవానినిగా; చేయఁ = చేయుతఁ.

విశే. ఇదివఱకుఁ ద్రిమూర్తులను వేర్వేఱుగా స్తుతించి, యీ పద్యమునఁ గవి త్రిమూర్త్యాత్మకుఁడగు సూర్యు నభివర్ణించుచున్నాఁడు. ఇచట గుణత్రయమునకును, పుబ్బినడి, చీఁకటి, సత్తువలకును అభేదము గ్రహింపఁబడినది. సూర్యుఁడు ప్రాతఃకాలమున తామరలపుబ్బినడిఁ దాఁకినందున రజోగుణము గల బ్రహ్మస్వరూపుఁడనియుఁ, భూమిని జుట్టియున్న చక్రవాళమఁచాటున మఱుఁగియున్నపుడు చీఁకటి కల్గుటఁ దమోగుణప్రధానుఁడగు శివస్వరూపుఁడనియుఁ, తన్ను పట్టి నుంకించు మండేహులఁ జించి, చెండాడి పరాక్రమమునఁజూపునపుడు

సత్త్వగుణముకల విష్ణుస్వరూపుఁడనియుం నర్థము. సూర్యదేవుఁడు సదా తేజోనిధియగుటచే శ్రీరఘునాథప్రభువు నెల్లపుడును తేజోనిధి నొనర్చునని భావము. సంధ్యాసమయములందు ద్విజన్మలొసఁగు నర్ఘ్యజలము మండేహరాక్షస భంజకమగుట గ్రహించునది.

శా. మాద్యద్గంతిముఖార్చనానియమమున్ బాటించు నెల్ల
ప్పుడున్, సద్యఃపూర్ణఫలాప్తిచే మనుచు నంతర్వాణులన్
మామనో, హృద్యుండౌ రఘునాథశౌరి యని కూర్మి
న్వాటికిన్ బోటికిన్, విద్యాబుద్ధు లొసంగి ప్రోతు రతనిన్
విఘ్నేశుండున్ వాణియున్. 6

టీక. మామనోహృద్యుండౌ = మా మనస్సులకు సంతోషము గల్గించు; రఘునాథశౌరి; ఎల్లప్పుడున్; మాద్యద్...నియమమున్ =మదించిన యేనుఁగు ముఖమును పూజించు నియమమును, దంతిముఖుఁడగు వినాయకుని పూజించు నియమమును; పాటించును = గమనించును; సద్యఃపూర్ణఫలాప్తిచే = వెంటనే నిండు ప్రయోజనము లభించుటచేత, ఆలస్యము లేక సమృద్ధిగా నొసఁగుటచేత; అంతర్వాణులన్ = లోపలి మాటలను (లోఁగల్గిన భావములను), విద్వాంసులను; తనుపున్ = తృప్తి పొందించును; అని; కూర్మిన్ = ప్రేమతో; విద్యాబుద్ధులు, ఒసంగి = సరస్వతి విద్యను, విఘ్నేశ్వరుఁడు బుద్ధిని ఇచ్చిప్రోతును. అలం. శ్లేష.

విశే. త్రిమూర్తులను స్తుతించిన పిదప గ్రంథకర్త తన యిష్టదైవమగు శ్రీసూర్యభగవానుని స్తుతించి, ఆ మీఁద వినాయకుని, సరస్వతి నీ పద్యమున నుతించుచున్నాఁడు. రాజులు గజముఖమును బూజించుట సంప్రదాయము; గజముఖపూజ తనపూజయే యని విఘ్నేశ్వరుఁడును, విద్వత్పూజ తనపూజయే యని సరస్వతీదేవియుఁ దృప్తిపొందుదురని యర్థము.

శా. ప్రాగల్భ్యంబున విష్ణుశంభుమతముల్ పాటించి సర్వంసహా
భాగంబందు సమప్రధానగతి యొప్పన్ రాజలోకంబులో
పా గణ్యుండని యచ్యుతేంద్ర రఘునాథశ్రీ భృన్నాళికిన్
శ్రీగౌరుల్ సమకూర్తు రాహవజయశ్రీగౌరులన్ నిత్యమున్.

టీక. ప్రాగల్భ్యంబునన్ = నేర్పుతో; విష్ణు, శంభుమతముల్ = శైవ, వైష్ణవమతములను; పాటించి = గౌరవించి; సర్వంసహాభాగంబందున్ = భూభాగమున; సమప్రధానగతి, ఒప్పన్ = సమప్రాధాన్యము గలుగఁగా; రాజలోకంబులోన్ = ప్రభుసమూహములో; తాన్ = రఘునాథప్రభువు; గణ్యుండని = లెక్కింపఁదగినవాఁడని - శ్రేష్ఠుఁడని; శ్రీగౌరుల్ = లక్ష్మీపార్వతులు; ఆహవ...లన్ = యుద్ధమున విజయమును, రాజ్యమును (గౌరి యనఁగా భూమియం నర్థము. రాజ్యసంపద యని భావము.); నిత్యమున్; సమకూర్తురు = కలుగఁజేయుందురుగాక!

విశే. సాధారణముగఁ బ్రభువులందఱును శైవ, వైష్ణవులలో నొక్కరై యుండుటచే స్వమతమునకే ప్రాధాన్యమిచ్చి, యితరమతము నణఁగఁద్రొక్కుటకు యత్నించుటయో, మతాంతరమునెడ నుపేక్షాభావమును వహించుటయో జరుగుట యాచారము. కాని శ్రీరఘునాథప్రభువట్లు కాక సర్వమత సామ్యము వహించి యన్ని మతములను గౌరవించుచుండును. కావున విష్ణునిభార్య శ్రీదేవియం, శివునిభార్య గౌరీదేవియం నా ప్రభువువెడ నభిమానముగల్గి శ్రీదేవి జయశ్రీని, గౌరీదేవి రాజ్యసంపద నొసఁగుదురని భావము. 'రాజలోకంబులో' అనునెడఁగల 'రాజ' పదముచే చంద్రుని గ్రహింపనగును. చంద్రుండు లక్ష్మితోఁబుట్టువు; పరమేశ్వరుని తలమానికము. కావున శ్రీగౌరు రిర్వురికిని జూట్టము. కాన రఘునాథరాజునెడ వారిర్వురికి నాదరమనియం వ్యక్తమగుచున్నది. అలం. క్రమము.

మ. ప్రకటశ్రీహరియంఘ్రిఁ బుట్టి హరుమూర్ధం బెక్కి యాపా
దమ, స్తకమున్ వర్ణన కెక్కుదేవి సహజోదంచత్కులోత్ప
న్నకా, యకరత్నం బని యచ్యుతేంద్రరఘునాథాధీశ్వర
స్వామికిఁ, సకలైశ్వర్యములు న్ని జేకువలనఁ దాఁ గల్గఁగా
జేయుతన్. 8

టీక. ప్రకటశ్రీహరియంఘ్రి)న్ = ప్రసిద్ధమైన శ్రీవిష్ణుపాదమున; హరు మూర్ధంబు = శివుని శిరస్సును; ఆపాదమస్తకమున్ = పాదమునుండి తలవఱకును - శరీర మాద్యంతము; వర్ణనకెక్కు దేని = పొగడికను పొందు గంగా దేవి; సహజో...రత్నంబు, అని = తనతోడఁబుట్టి, పేరొందు జాతియందు (శూద్రజాతియందు) జనించిన ప్రభుశ్రేష్ఠుఁడు, అని; [గంగయు, శూద్రు లును విష్ణువుపాదమునుండి పుట్టుటచే గంగ కా జాతి తోఁబుట్టువైనదనుట.] సకలైశ్వర్యములన్ = సమస్తసంపదలను; నిజేకువలనన్ = తన భర్తయగు శంకరునివలన; కల్గఁగాన్, చేయుంతన్.

విశే. హరియంఘ్రి)బుట్టిన గంగాదేవి హరునితలపై కెక్కెనని చెప్పుటచే హరుని కామెయెడఁగల మక్కువ వ్యక్తమగుచున్నది. కావున నామె తలఁచి నచో తనభర్తచే నెట్టిపనినైన చేయింపఁగలదని యర్థము. అట్టిదేవి తన వంశమునఁ బుట్టిన రఘునాథప్రభువునకు సకలైశ్వర్యములను గలిగించుటలో వింత లేదు. మఱియుఁ శూద్రవంశము గంగానదివలె స్వచ్ఛమైనదని వ్యక్తము.

క. ఆరాజశేఖరుఁడు ప్రియ
వారిజముఖి తోడుగాఁగ వర్ధిలు విమల
శ్రీరుచిరవంశమున థా
త్రీరంజనసుకృతి చెవ్వనృపతి జనించెన్. 9

టీక. రాజశేఖరుఁడు=ప్రభుశ్రేష్ఠుఁడు; ప్రియవారిజముఖి = అనుఁగు పడఁతి - ప్రియమైన భార్య; తోడుగాఁగన్ = సహధర్మచారిణి కాఁగా; విమల...మునన్ - విమల = పరిశుద్ధమైనదియఁ; శ్రీరుచిర = సంపదచే నొప్పుచున్నట్టిదియు నగు; వంశమునన్ =కులమునందు; ధాత్రీరంజనసుకృతి= భూమిని (భూప్రజలను) సంతోషపెట్టు పుణ్యాత్ముఁడగు.

క. ఆచెవ్వనృపాలాగ్రణి
యాచంద్రార్కముగఁ గాంచి నరుణాచలవృ
ద్ధాచలములఁ గట్టించె మ
హాచతురసమీరగోపురావరణంబుల్! 10

టీక. చెవ్వనృపాలాగ్రణి = చెవ్వప్రభుశ్రేష్ఠుఁడు; ఆచంద్రార్కముగన్ = చంద్ర, సూర్యు లున్నంతకాల ముండునట్లుగా - శాశ్వతమగునట్లుగా; కాంచిన్ = కంచియందును; అరుణా...ములన్ = తిరువణ్ణామల, వృద్ధాచలములందును; మహా...ణంబుల్ = మిక్కిలి యందమైన గాలిగోపురములను, ప్రాకారములను; కట్టించెన్.

తే. తివి నచ్యుతరాయలదేవి యైన
తిరుమలాంబకు ననుజ యై తేజరిల్లు
మూర్తమాంబను బెండ్లియై కీర్తి వెలయఁ
జెవ్వవిభుఁడు మహోన్నతశ్రీఁజెలంగె. 11

టీక. అనుజ = చెల్లెలు. (ఈ యచ్యుతరాయలు శ్రీకృష్ణదేవరాయల తమ్ముఁడు.) మహోన్నతశ్రీన్ = మిక్కిలి గొప్ప సంపదతో; చెలంగెన్ = ఒప్పెను - ప్రకాశించెను.

క. ఆమూర్తమాంబ కఖిలమ
హీమండలనాథుఁ డచ్యుతేంద్రుఁడు సుగుణో

ద్ధాముఁడు జన్మించెం; ద
ద్భూభృమాపతి రంగధాముపూజ న్మించెన్. 12

టీక. అఖిల ... నాథుఁడు = సమస్తభూమండలమునకును ప్రభువు; [1]రంగధాముపూజఁ = శ్రీరంగనాయకస్వామిపూజచే; మించెఁ = అతిశయించెను.

శా. శ్రీరంగేశుఁడు వచ్చి యచ్యుతధరిత్రీభర్త యై భాగ్యరే
ఖారూఢిఁ విలసిల్లి తాన తనకుఁ గైంకర్యముల్ చేసెఁగా
కేరా జైనను జేయఁగాఁ గలిగెనే యి ట్లీవిమానం బహో
భూరిస్నిగ్ధముగా మహామణిమయంబుల్ గాఁ గిరీటాదులున్.

టీక. శ్రీరంగేశుఁడు = శ్రీరంగనాథస్వామి; భాగ్యరేఖారూఢిఁ = గొప్ప యదృష్టరేఖతో; తాన = తానే; కైంకర్యముల్ = సేవలు; చేసెఁగాక! = చేసికొని యుండవలెను; ఈ, విమానంబుఁ = ఈ శ్రీరంగగోపురమును; (లేక రథమును.) భూరిస్నిగ్ధముగాఁ = బంగారుచే మనోహరమగునట్లుగా, ఎక్కువ డిట్టమగునట్లుగాను; కిరీటాదులుఁ =కిరీటము మున్నగువానిని; మహామణిమయంబుల్ గాఁ = గొప్పమణులతోఁగూడునట్లుగాను; ఏరాజైనను; చేయఁగా గలిగెనే? = చేయలేకపోయెననుట. అలం. ఉత్ప్రేక్ష.

చ. గెలిచినగెల్పు లర్థితతికిఁ దిన మిచ్చిన[1]యీవులఁ వహుల్
తలఁచిన విక్రమార్కు లొకలక్షయుఁ గర్ణులు కోటియుఁ
గదా,కలిగిన నీడువత్తు రవఁగాఁ దగు సాహసదానసద్గుణం
బులు ధరయందుఁ బుట్టఁగనె [2]పుట్టినవచ్యుతభూమిజానికిన్.

టీక. ఆర్థితతికిఁ = యాచకుల సమూహమునకు; ఈవులఁ వహుల్ = త్యాగములందలి విధములు - వివిధములగు దానములు; ఈడువత్తురు = సాటి

1. యీవులుఁ. 2. పుట్టినయ.

యగుమరు. సాహస...బులు = (విక్రమార్కునంబోలు) సాహసము, (కర్ణునం బోలు) దానము నను గొప్ప గుణములు; పుట్టఁగనె పుట్టినవి = పుట్టుకతోడనే వచ్చినవి. అలం. క్రమము.

శా. వీరాగ్రేసరుఁ డర్థిపోషణగుణావిర్భూతభాస్వద్యశో
ధారేయుండు మణీతులాదికమహాదానావళు ల్సేయఁ దా
నౌరా! మార్గము వెట్టినట్టి ఘనుఁ డాహా! లోకమం దచ్యుత
క్ష్మారాణ్మౌళియొనర్చు పుణ్యమహిమల్ శక్యంబె లెక్కింపఁగన్.

టీక. వీరాగ్రేసరుఁడు = వీరశ్రేష్ఠుఁడు - గొప్ప వీరుఁడు; అర్థి... ధారేయుండు - అర్థి=యాచకులను; పోషణగుణ=పోషించుటయను గుణము చేత; ఆవిర్భూత = పుట్టిన - కలిగిన; భాస్వత్ = ప్రకాశించుచున్న; యశో ధారేయుండు = కీర్తి వహించువాఁడు - యాచకులకు గొప్ప గొప్ప దాన ములు చేసి పేరుపొందినవాఁ డనుట. మణీ ..వళుల్ = మణితులాదానము మున్నగు దానముల సమూహములను - మణితులాదానాదులగు పెక్కు దాన ములను; చేయ = చేయుటకు; మార్గమువెట్టినట్టి = దారిచూపినట్టి; ఘనుఁడు = గొప్పవాఁడు; [మణులతోఁ దులాభారము తూఁగి, ఆ మణులను దానమొ ఒ్చుట మణితులాభారదానము...ఒకత్రాసులో నొకవైపు తాను గూర్చుండి, తనయెత్తు తూఁగిన మణులను దానముచేయుట మణితులాదానమని చెప్పఁ బడును; అట్టిదానమునకు మార్గదర్శుఁ డీ యచ్యుతరాజు లని యభిప్రాయము.] క్ష్మారాణ్మౌళి = రాజశిరోభూషణుఁడు - ప్రభుశ్రేష్ఠుఁడు.

క. ఆపుణ్యఫలంబు[1]ననె ద
యాపాథోరాశి యెన యలచ్యుతభూ
మీపతికిఁ రఘునాథ
క్ష్మాపాలుం డుదయ మయ్యె జైవాత్మకుఁడై. 16

---

1. గన.

టీక. దయాపాథోరాశి = దయాసముద్రుడు; జైవాతృకుఁడై = చంద్రుఁడుగా, చిరంజీవిగా; అచ్యుతనాయకుఁడు సముద్రుఁడగుటచే నతని పుత్రుఁడు చంద్రుఁడగుట యుక్తమయి యున్నది.

ఉ. పుట్టిన దాదిగాఁ దనదుపుణ్యమె దాదిగ వైరిభూమిభృ
ద్ధట్టమదంబు దా దిగ సదా దిగధీశనుతప్రతాపుఁడై
పట్టమహాభిషేకబహుభాగ్యధురంధరుఁడై యయోధ్య య
న్పట్టణమేలు సామియయి యనఘ రఘునాథవిభుండు వర్ధిలున్.

టీక. పుట్టినది+ఆదిగాఁ = పుట్టినది మొదలుకొని; తనదుపుణ్యమె = తానొనర్చిన సుకృతమే; దాదిగఁ = పెంపుడుతల్లి (ధాత్రేయి)గా; వైరి... మదంబు = శత్రురాజసమూహపు గర్వము; తాఁ = తాను; దిగఁ =జాఱి పోఁగా - తగ్గిపోఁగా; సదా = ఎల్లపుడు; దిగ...వుఁడై = (ఇంద్రాది) దిక్పతులచేఁ గొనియాడఁబడిన ప్రతాపము కలవాఁడై; అయోధ్య...సామియయి = శ్రీరాముఁడో; అనఘ; అలం. ఉత్ప్రేక్ష అనుప్రాసము.

ఇందలి విశేషణములు శ్రీరామునకును, రఘునాథవిభునకును గూడ సరిపోవును.

మ. రసికుండౌరఘునాథుకీర్తిసతి యీరా తొల్త వాగ్బంధమున్
రసవాదంబును రాజవశ్యవిధి నేరంబోలుఁ! [1]గాకున్న వె
క్కసపుబ్రౌఢి వహించి శేషఫణి మూఁగం జేయఁ దారాద్రి
న్నుల్లసముల్వల్కఁగ చత్రచామరవిహీనుల్నన్నశక్యమే?

టీక. ఔరా! = ఆశ్చర్యము ! రసికుండౌ = సరసుఁడగు; రఘునాథు కీర్తిసతి - రఘునాథవిభుని కీర్తియనెడి కాంత; తొల్త = బాల్యమునన్నే; వాగ్బంధమున్ = ఎదుటివారినోట మాట రాకుండఁ గట్టివేయఁవిద్యను, (తెల్లఁ

1. లేకున్న.

దనమున) సరస్వతీదేవిని జయించుటను; రసవాదంబును = తక్కువ లోహాములను బంగారుగా మార్చు విద్యను, (తెల్లఁదనమున) పాదరసముతో వాదించుటయందును; రాజవశ్యవిధిక్ = రాజులను వశపఱచుకొను విద్యను, (తెల్లఁదనమున) చంద్రుని లోఁబఱచుకొనుటయందును; నేరంబోలు! = నేర్చి యుండవలెను; కాకున్నక్ = అట్లు కానియెడల; వెక్కసపుఁబ్రౌఢి, వహించి = మిక్కుటమగు నైపుణ్యమును బొంది; శేషఫణిక్ = ఆదిశేషుని-వేయి నోళ్లవానిని; మూఁగక్, చేయక్ = నోరెత్తకుండఁజేయుటకును, (తెల్లఁదనమున) శేషాహిని మించుటకును; తారాద్రిక్ = పెండికొండను - కైలాసమును; ఉల్లసముల్ పల్కఁగక్ = పరిహసించుటకును, (తెల్లఁదనమున) మించుటకును; ఛత్ర...కనక్ = శ్వేతచ్ఛత్రము, వింజామరముల సిరులను బొందుటకును, (తెల్లఁదనమున) వానిని మించుటకును; శక్యమే! = సాధ్యము కాదు. అలం. శ్లేష, క్రమము, ఉత్ప్రేక్ష.

విశే. లోకములో విద్యాపతి యైన వనిత తొట్టతొలుతనే వైరులకు వాగ్బంధన మొనర్చు విద్యను, రసవాదవిద్యను, రాజులను వశపఱచుకొను విద్యను నేర్చుకొనును. ఆ పిదపనే విజయమునకు బయలుదేఱును. పిదప తన పాండిత్యమును జూపి వాదమున గొప్పగొప్ప విద్వాంసులను నోరెత్తనీయకుండఁ జేయును; తానే రసవాదవిద్యామహిమను బంగారమును జేయఁజాలియుండుటచే వెండిని లెక్కచేయక తిరస్కరించును. రాజులు తన యాజ్ఞలకు లొంగఁగ ట్లొనర్చి, ఛత్ర చామరాదులను చేఁజిక్కించుకొనును. అవ్విధముననే రఘునాథవిభుని కీర్తి యొనర్చెనని తాత్పర్యము. మఱియుం తెల్లని యా కీర్తి తన ధావళ్యముచే సరస్వతీదేవిని, పారదమును, చంద్రుని, ఆదిశేషుని, కైలాసమును, ఛత్రచామరముల నతిక్రమించునని యాశయము. రఘునాథప్రభుని కీర్తి ఎల్లలోకముల వ్యాపించెనని భావము.

చ. నలువగ నెన్నఁగాని రఘునాథనృపాలుఁడు గల్గఁగా మహీ
స్థలి నిఖిలైకధర్మములుఁ దామరతంపరలై చెలంగెఁ; గొ

ల్లలుగ నశేషసజ్జనకులంబు సుఖంబు గనెఁ; సమస్తవి
ద్యలుఁ గసకెల్ల బాసి మొఱపై వెలవెట్టినభాంతరంబునన్.

టీక. నలువగఁ = బ్రహ్మగా; ఎన్నఁగైన = లెక్కింపఁదగినట్టి; ఊహింపఁదగినట్టి; మహీస్థలిఁ = భూమియందు; నిఖిలైకధర్మములు = ముఖ్యధర్మములన్నియును; తామరతంపరలై = సమృద్ధములై; చెలఁగెఁ = ఒప్పియుండెను. కొల్లలుగఁ = సమృద్ధిగా, అశేషసజ్జనకులంబు = మంచివారి గుంపులు, సత్యవాక్కులుగల మునుల సహూహము; కసటెల్లఁ = మాలిన్య మంతయును; పాసి = విడిచి; మొఱపై = మొఱుఁగెక్కి ప్రకాశించినవై. సభాంతరంబులఁ = సభామధ్యములందు; వెలపెట్టెఁ = మిక్కిలి విలువను పొందెను.

విశే. రఘునాథప్రభుఁడు బ్రహ్మగాఁ జెప్పఁబడియుండెను. ధర్మము వేదాధీనము; వేదములు బ్రహ్మాధీనములు. బ్రహ్మ సత్యలోకనివాసి; విద్యాధిదేవత యగు సరస్వతికి భర్త. కావున బ్రహ్మవంటి రఘునాథరాయలు రాజ్యమేలు చుండఁగా - ధర్మములు సమృద్ధములైనవి; సత్యముపల్కువారికి సుఖము కలి గెను. విద్యలన్నియుం గాతని సభయందు ప్రకాశించి గౌరవముఁ బొందెను.

ఉ. శైలము లెక్కి యష్టదిసామజమౌళులమీఁదుగా మహా
కోలము వెన్ను దాఁటి పలుగొమ్ము మొనంబడి సర్వదా విష
జ్వాలలు గ్రమ్ము శేషుతలచాయనె యోడక వచ్చి కూడె నౌ;
భూలలితాంగి కెంత వలపో రఘునాథ [1]నృపాలమౌళికై.

టీక. శైలములు, ఎక్కి = సప్తకులపర్వతములపైనెక్కి. - [మహేంద్రము, మలయము, సహ్యము, ఋక్షమంతము, గంధమాదనము, వింధ్యము, పారియాత్ర సప్తకులపర్వతములు.] అష్ట...మీఁదుగాఁ = ఎనిమిది దిగ్గజ

1. నృపాలునందునఁ.

ముల తలలమీఁదుగా. [ఐరావతము, పుండరీకము, వామనము, కుముదము, అంజనము, పుష్పదంతము, సార్వభౌమము, సుప్రతీకము అనునవి యష్టదిగ్గజములు.] మహాకోలము వెన్నుదాఁటి = ఆదివరాహము వీఁపు నతిక్రమించి; పలుగొమ్ము మొనంబడి = (ఆ వరాహమూర్తియొక్క) పెద్దకొమ్ముచివఱఁ బడి; సర్వదా = ఎల్లపుడును; విషజ్వాలలు, క్రమ్ము = విషాగ్నిజ్వాలలు వ్యాపించు; శేషుతలచాయ నె = ఆదిశేషుని తలలపైనుండియే; వచ్చి, కూడెఁ. భూలలి తాంగికిఁ =భూదేవికి, ఎంత, వలపో! = ఎంత ప్రేమయో గదా!

విశే. ప్రణయవతి యగు నాయిక నాయకుని జేరుట కెన్ని కష్టముల నయినను పడి, తన కోరిక నెఱవేర్చుకొనును. భూకాంత యట్లే నాయకుఁడగు రఘునాథప్రభునిఁ బొందుటకుఁ గొండలెక్క, మదగజముల తలలపై దాఁటి, గొప్ప వరాహమునుండి తప్పించుకొని, విషాహినుఁడి దాఁటి-ఇట్లు మహాసాహస కృత్యముల నొనర్చెనని వ్యంగ్యము. కులపర్వతములు, దిగ్గజములు, ఆదివరాహము శేషాహి భూమిని మోయఁజున్నవి. శ్రీరఘునాథప్రభువు తా నా భూభారమును వహించి, కులపర్వతాదుల కన్నింటికిని విశ్రాంతి యొసఁగె నని వ్యంగ్యము.

సీ. రత్నాకరాంతోర్వరావిహారుం డౌట
నగ్రహారము లసంఖ్యముగఁ జేసె
నమితదానవినోది [1]యగుటఁ గక్ష్యాంతర
భద్రకుంభీషణపరతఁ దనరె
దక్షిణానాయకోత్తముఁ డౌట మేలైన
మలయజగంధిమండలము నేలె
భరతవిద్యాధురంధరుఁ డౌట రంగస్థ
లంబు రామూలంకృతం[2]బు చేసె

---

1. యూట. 2. బొనర్చె.

తే. నౌర కర్ణాటసింహాసనాధిరాజ్య
భరణనిపుణగుణోద్దండ బాహుదండ
జనితసాపత్న్యసంవాదజయరమాను
హీలలితకేళి రఘునాథన్నృపతిమాళి. 21

టీక. రత్నా...విహారుండు = రత్నములకు నిధియైన సముద్రము హద్దుగాఁగల భూమినేలువాఁడు; ఔటక్ = అగుటచే; అసంఖ్యముగక్ = లెక్కలేనట్లు; అగ్రహారములు = ఉత్తమములైన హారములు, బ్రాహ్మణులు నివసించు గ్రామములు; అమితదానవినోది = ఎక్కువయగు దానముల (గజ మదముల) చేత సంతసించువాఁడు, హద్దులేని దానములు (త్యాగములు) చేయుటవలన సంతోషించువాఁడు; కక్ష్యాంతర...పరతక్ - కక్ష్యాంతర= లోపలి యంగణములందు; భద్ర...పరతక్ = భద్రజాతిగజములను జూచుట యందలి యాసక్తితో, మంగళార్థమైన పూర్ణకలశముల యుత్సవములయెడ నాసక్తుఁడై యుండుటను; తనరెక్ = ఒప్పెను; దక్షిణనాయకోత్తముఁడు = దక్షిణదేశపు నాయకరాజులలో నుత్తముఁడు, సమర్థుఁడైన గొప్ప నాయకుఁడు, దక్షిణనాయకుఁడు [అనేక నాయికలయందు సమానమైన యనురాగము చూపువాఁడు]; మలయజగంధిమండలమును = చందనపుఁబరిమళము కలిగినట్టి దేశమును [దక్షిణదేశమున నుండు మలయపర్వతమునుండి వీఁచునే చందనవృక్షములు పుట్టుననుట ప్రసిద్ధము.], చందనగంధులగు స్త్రీలయొక్క సమూహమును; ఏలెక్ = పాలించెను; భరతవిద్యాధురంధరుఁడు = నాట్యశాస్త్రమునం దాఱి తేఱినవాఁడు, భరతునివలె నేర్పులోనాఱి తేఱినవాఁడు; రంగస్థలంబున్ = నాట్య రంగమును, శ్రీరంగస్థలమును; రామాలంకృతంబుక్ = స్త్రీలచే (నట్టువకత్తెలచే) నలంకరింపఁబడినది, శ్రీరామవిగ్రహముతో నలంకరింపఁబడినది; కర్ణాట... కేళి - కర్ణాటసింహాసన = కర్ణాటరాజ్యసింహాసనమందు; అధిరాజ్యభరణ = రాజాధిరాజ్యమును వహించుటయందు; నిపుణ=నేర్పు కల; గుణ=గుణము చేత;

ఉద్దండబాహుదండ = సమర్థమగు దండమువంటి భుజముచేత; జనిత=కలిగింపఁబడిన; సాపత్న్యసంవాద = సవతితనమువలని పోరాటము కల; జయరమా = జయలక్ష్మియొక్కయును; మహీ = భూమియొక్కయును; లలితకేళి = అందమైన క్రీడకలవాఁడు - రాజుల నందఱిని జయించి కర్ణాటరాజ్యము నేలినవాఁడని భావము.

శా. రాజుక భోగియు సౌమ్యుఁడుక గవియు సర్వజ్ఞుండు
నీడొనక, దేజగ ప్రౌఢవచో వివేక నయ భూతి శ్లాఘులక
మించు నొ, రాజుక భోగియు సౌమ్యుఁడుక గవియు సర్వ
జ్ఞుండు నెబ్బంగులక, యోజింపక రఘునాథభూవరుణ
వర్యుండే ధరామండలిన్. 22

టీక. రాజుక =చంద్రుఁడును; భోగియు=ఆదిశేషుఁడును; సౌమ్యుఁడుక =బుధుఁడును; కవియుక = శుక్రుఁడును; సర్వజ్ఞుండుక = శివుఁడును; ఈడొనక = సాటి యగుననునట్లుగా; తేజ...శ్లాఘులక = (క్రమముగా) (చంద్రుని) కాంతియందు, (శేషుని) వాగరితనమున, (బుధుని) తెలివియందు, (శుక్రుని) నీతియందు, (శివుని) ఐశ్వర్యమునందును - ఈవిధముగఁ బొగడ్తలచే; మించుక = అతిశయించును. రాజు = ఏలిక; భోగి = భోగములనుభవించువాఁడు; సౌమ్యుఁడు = మంచివాఁడు; కవి = గ్రంథముల వ్రాయువాఁడు; సర్వజ్ఞుండు = సర్వము నెఱిఁగినవాఁడు; ఎబ్బంగులక = ఎన్ని విధములను; యోజింపక = ఆలోచింపఁగా; అలం. శ్లేష, క్రమము.

సీ. అదిరిసింగపుఁబల్లె మదురించె నేరాజు
మేలుఁదేజికిఁ బదివేలు సేయఁ
జికిలిబంగరుదిండ్లఁ పికిలికుచ్చులయంద
లం బెక్కొ నేరాజు లక్షసేయఁ

గనకమయంబుగాఁ గట్టించె నేరాజు
సాటిలే నినగళ్లు కోటి సేయఁ
గంఠమాలిక మొదల్ గాఁ బెట్టె నేరాజు
గొప్పసొమ్ములు పదికోట్లు సేయ
తే. నతఁడు విభమాత్రుఁడే బహుళాగ్రహార
నిత్యసత్రమహాదాననికరపోషి
తాహిమాచలసేతుద్విజాభిగీర్ణ
పుణ్యవిభవుండు రఘునాథ[1]భూవిభుండు. 23

టీక. అరిదిసింగపుఁబల్లము = అచ్చెరువుగొలుపు సింహాకారపు జీనును; మేలుఁదేజికిఁ = మేలురకపు గుఱ్ఱమునకు; చికిలిబంగరుదిండ్లు = బంగారు నగిషీపని కల దిండులు; పికిలికుచ్చుల యందలంబు = పికిలిపిట్టల కుచ్చులవంటి కుచ్చులతోఁగూడిన పల్లకీ; నగళ్లు = రాజసౌధములు; గొప్పసొమ్ములు = విలువైన నగలు; బహుళా...విభవుండు - బహుళాగ్రహార = అనేకములగు నగ్రహారములయును; నిత్యసత్ర = నిత్యము భోజనమిడు సత్రములయు; మహాదాన = గొప్పదానములయం; నికర = సమూహము చే; పోషిత = పోషింపఁబడిన; ఆహిమాచలసేతు = ఉత్తరమున హిమవత్పర్వతము మొదలుకొని దక్షిణమున సేతువువఱకును గల; ద్విజ = బ్రాహ్మణులచే; అభిగీర్ణ = కొనియాడఁబడిన; పుణ్యవిభవుండు = పుణ్యసంపద కలవాఁడు;

విశే. ఇచటి "పదివేలు, లక్ష" మున్నగు సంఖ్యావాచకములు వరహాలు మున్నగు బంగారునాణెములనుకూడ దెలుపును. అంత విలువ కలవని సూచితము. అయ్యవి - ఒక పాదముకంటె నింకొక పాదమున హెచ్చుగాఁ జెప్పఁబడుటచే ఉత్తరోత్తరముల యుత్కర్ష చెప్పఁబడినదని గ్రహింపనగును. అలం. ఉదాత్తము.

---

1. భూవరుండు.

చ. త్రికరణశుద్ధి నచ్యుతుని శ్రీరఘునాథనృపాలువైఖరిఁ
సకలమహీసురావళికి సత్త్రము లెప్పుడు బెట్టలేఁడ కా
యొకదొర; యందు లెక్క వినియొక్కకనాఁటికెయింతరొ
క్క మింతకుఁ దెగసాగెనా యనక తా ముద మందినఁ
జాలు నెమ్మదిన్. 24

టీక. త్రికరణశుద్ధిన్ = మనో వాక్కాయములనెడు త్రికరణముల పరిశుద్ధతతో; వైఖరిన్ = విధమున; ఒక దొర = వేలొకరాజు; లెక్కవిని = (అసత్త్రములకగు) ఖర్చు మొత్తము తెలిసికొని; తెగసాగెనా?=సాహసించెనా? ముద మందినఁజాలున్ = సంతోషించినచోఁ జాలును.

సీ. అడుగుమాత్రమెకాక యంతకెక్కుడుగ నీఁ
జాలెనే యల బలిచక్రవర్తి
యావేళ కటుదోఁచినంతమాత్రమెకాక
కోర్కి కెచ్చిచ్చెనే యర్కసూతి
తూఁగినమాత్రమిత్తుననేఁగా కిచ్చ వ
చ్చినది కొమ్మనియెనే శిబినిభుండు
కలమాత్ర మపు డిచ్చోఁ గాక కట్టడ గాఁగ
ననిశంబు నిచ్చెనే యమృతకరుఁడు
తే. వారి నేరితిఁ బ్రతిసేయవచ్చు నెల్ల
యర్థులఁ గృతార్థుల నొనర్చునట్టి యప్ర
తీపవితరణికి మహాప్రతాపతిగ్మ
ఘృణికి నచ్యుతరఘునాథనృపతిమణికి. 25

టీక. అడుగుమాత్రమె = (వామనమూర్తి) యడిగినంతమాత్రము, ఒక యడుగుపరిమాణము; అర్కసూతి=సూర్యపుత్రుఁడగు కర్ణుఁడు; ఆ వేళకున్ = ఆ సమయమునకు; అటు దోఁచినంతమాత్రమె = తన మనస్సులో తోఁచి

నంత; (ఇచట 'దోఁచినంత' - అని చమత్కారము ఇంద్రుఁడు బ్రాహ్మణవేష మున వచ్చి, కర్ణుని కవచకుండలములను దోఁచుకొనుట యిచట సూచితము.) తూఁగినమాత్రము = తన శక్తికి వీలుపడినంతమాత్రము, తన యెత్తు (బరువు) నకు సమానమైనంతమాత్రము; అమృతకరుఁడు = చంద్రుఁడు; కలమాత్రము= కలిగినంతమాత్రము, పదియాఱవ భాగముమాత్రము; కట్టడగాఁగక = నియమముగా; అనిశంబు = ఎల్లపుడును - రాత్రియనక, పగలనకయనుట. ప్రతిసేయవచ్చుక = సాటిచేయరాదనుట; అప్రతీపవితరణికిక = వెనుదీయక త్యాగము చేయువానికి; మహా...ఘృణికిక = గొప్ప తేజమున సూర్యుఁడైనవానికి. త్యాగమున రఘునాథప్రభువున కితరులు సాటికారని భావము.

ఉ. తప్పులు వేయుఁగల్గినను దాళుదు; నమ్మినవారిపట్లఁ దాఁ
జెప్పినమాట యూర్జితము సేయు; నొకం డొరుమీఁదఁ
గొండెముల్, చెప్పిన వానికై మనవిచెప్పినరీతిగ నెంచు;
నీడుగా,దిప్పటిరాజు లచ్యుతనరేంద్రునిశ్రీరఘునాథశౌరికిన్.

టీక. తాళును = ఓర్చును - క్షమించును. ఊర్జితము చేయున్ = నెఱవేర్చును; ఒరుమీఁదక = ఇతరునిపై; కొండెముల్ చెప్పినక = నేరములు చెప్పినను.

విశే. ఇప్పటి రాజులు సామాన్యముగఁ దప్పులు కలిగినచో విడువక శిక్షించుదురు; నమ్మినవారియెడను జెప్పినచొప్పున నడచుకొనరు; ఇతరుని బురస్కరించుకొని యేమి మనవి చేసినను, దానిని కొండెము చెప్పినట్లుగా గ్రహింతురు; కాని శ్రీరఘునాథప్రభు వట్టివాఁడు కాఁడని భావము.

సీ. ఆకారమున నలునంతవాఁ డౌనె కా
హయసవ్యగారూఢి నంతవాఁడె
యతిదయాయతి రామునంతవాఁ డౌనె కా
యసమానగురుభక్తి నంతవాఁడె

యన్యూషో క్తి ధర్మజునంతవాఁ డౌనె కా
యన్నసత్త్రఖ్యాతి నంతవాఁడె
యాలంబునఁ గిరీటియంతవాఁ డౌనె కా
యమితనాట్యప్రౌఢి నంతవాఁడె
తే. రసికమాత్రుండె యంతఃపురప్రడీన
సారసారస్వతాధారశారికాళి
కవనకృతముఖశుకకళాకలనహృష్ట
బుధజనాస్థాని రఘునాథభూమిజాని. 27

టీక. హయసమ్యగారూఢిక్ = అశ్వములను జక్కఁగా స్వారిచేయంట యందు - అశ్వహృదయము నెఱుఁగుట యందు; అసమాన = సాటిలేని; గురు భక్తిక్ = పెద్దలయెడ భక్తియందు, తండ్రియెడఁగల భక్తియందు; అనృ షోక్తిక్ = అనృతమాడకుండుటయందు - సత్యము పలుకుటలో; ఆలంబునక్ = యుద్ధమునందు; కిరీటి = అర్జునుఁడు; అమితనాట్యప్రౌఢిక్ - అర్జునుఁడు బృహన్నలగా నుండి విరాటరాజపుత్రిక యగు నుత్తరకు నాట్యవిద్యను నేర్పె నను కథ యిట సూచితము. అంతఃపుర...ఆస్థాని - అంతఃపుర = అంతఃపుర స్త్రీలవద్దనుండి; ప్రడీన = ఎగిరి వచ్చి; సార = సారభూతమగు; సారస్వత = విద్యకు; ఆధార = స్థానమైన; శారికా = గోరువంకలయొక్క; ఆశుకవన = ఆశుకవిత్వము (ఊన్న పాటున కవిత నల్లుట) చేత; కృతముఖ=నేర్పుగడించిన; శుక = చిలుకలయొక్క; కళాకలన = విద్యాగ్రహణముచే; హృష్ట=సంతోషించిన; బుధజనాస్థాని = విద్వాంసులు కల సభకలవాఁడు - తన కాంతలవలన విద్యలు నేర్చిన గొరవంకలు వచ్చి యాశువుగాఁ గవిత్వము చెప్పి చిలుకలకు కళలను బోధించుననియు, నా చిలుకలు సభాస్థలికి వచ్చి తమ ప్రాభవమును ప్రదర్శింపఁగా నచటి విద్వాంసులు మాచి మిగుల మెత్తురనియుఁనభిప్రాయము.

విశే. శ్రీరఘునాథరాయల రాణులు గొప్ప విదుషీమణులనియు వారు శాస్త్రికలకు విద్యలు నేర్పువారనుటచే నంతఃపురమున బక్షీజాతిలోఁగూడఁ బురుషులకుఁ బ్రవేశము లేదనియు దెలియఁచున్నది. అలం. ఉపమ, ఉదాత్తము.

ఉ. మాటలనేర్పులా సరసమార్గములా కొలువుండు రీతులా
పాటలగంధులా కళలభాగ్యములా బహుదానశీలలా
నాటకళాలలా యొకట నన్వలఁ దెన్నిటఁ జూడ నన్నిటఁ
మేటియుఁ గీర్తిలోలుఁడుఁ జుమీ రఘునాథనృపాలుఁ డిమ్మహిన్. 28

టీక. పాటలగంధులు = పనితలు; కీర్తిలోలుఁడు = కీర్తిపొడ వ్యసనము కలవాఁడు - గొప్పకీర్తికలవాఁడు.

వ. అని రఘునాథమహీకాంతు ననంత శోభనగుణస్తుతులలోనఁ గొన్ని యభివర్ణించి. 29

టీక. అనంత శోభనగుణస్తులు = హద్దులేని మేలిగుణములు.

తే. నన్ను నడిపిన[1] బహుళసన్మాన మెంచి
యఖిలవిద్యావిశారదుఁ డగుటఁ గాంచి
యవని నింతటిరా జెవ్వఁ డని నుతించి
కృతు లొసఁగఁ గీర్తికలదని మతిఁ దలంచి. 30

టీక. నన్ననడిపిన = నాకొనర్చిన; బహుళసమ్మానము = ఎక్కువ మర్యాద; అవనిన్ = భూమియందు; కృతులొసంగినన్ = గ్రంథముల నంకితమిచ్చినచో; కలదు = కలుగును.

ఉ. తా రసపుష్టిమై ప్రతిపదంబున జాతియు వార్తయున్ జమ
త్కారము సర్థగౌరవముఁ గల్గుననేకకృతుల్ ప్రసన్నగం

---

1. యధిక.

భీరగతిక్ రచించి మహిం మించినచో నీక శక్తు లెవ్వ రయ్యా! రఘునాథభూపరసికాగ్రణికిక్ జెవి సోకఁ జెప్పఁగన్.

టీక. తాక్ = తాను - రఘునాథప్రభువు స్వయముగా ననుట; రస పుష్టిమై = శృంగారాది రసములు సమృద్ధిగా వ్యక్తమగునట్లు; ప్రతిపదమ్మును= పదములన్నింటను; జాతియుక్ = స్వభావోక్తియు; వార్తయుక్ = వైశి క్యాది వృత్తియు; అనేకకృతుల్ = పెక్కు గ్రంథములను; ప్రసన్న గంభీర గతిక్ = ప్రసాదగుణము, ద్రాక్షాదిపాకము వెలయునట్లు; చెఁసోఁకక్ = చెవికిఁదాఁకునట్లు - చెవికి నచ్చునట్లు - విన నింపుగా; చెప్పఁగక్ = కృతులు రచింపఁగా, మంచిచెడుగులను వివరింపఁగా.

మ. కలిగెం గాఁ దనసమ్ముఖం బనియు సత్కారంబు తాఁ జేయ
నా, తల [1]నెందే శిరసావహింతు రనియుం దాఁ గాక లే
దెందు సా,ధులకుం దిక్క[2]నియుం దయక్ మనుపురీతుల్ గాక
శక్యంబె వి,ద్యల మెప్పింపఁగ నచ్యుతేంద్ర రఘునాథస్వామి
నెవ్వారికిన్. 32

టీక. తనసమ్ముఖంబు = శ్రీరఘునాథప్రభుని సాన్నిధ్యము; తాక్ =అ ప్రభువు; ఆతల = ఆ పిదప; శిరసావహింతురు = తలపైఁ దాల్తురు - గౌర వింతురు - తొలుత నీ ప్రభువు గౌరవించినచో ఆ పిదప నెచటికిఁ బోయి నను గౌరవము కలుగునని యభిప్రాయము. సాధులకుక్ = అమాయకులకు - మంచివారికి; దయక్ = దయతో; మనుపురీతుల్ గాక = పోషించు విధములే కాని; శక్యంబె? = సాధ్యము కాదు.

విశే. రఘునాథభూపాలుఁడు గొప్ప విద్వాంసుఁడు; ఆతనిని విద్యలచే మెప్పింప నెవ్వరికిని సాధ్యము కాదు. తన యొదటికి వచ్చినవాఁడు వృథా పోరాదనియు, తాను గౌరవించినచో తక్కినవా రందఱును గౌరవింతురనియు,

---

1. నెంతే. 2. నిచ్చలుం.

సాధురక్షణకుఁ దాను తక్కఁ వేఱొక దిక్కులే దనియం దయతలఁచి యా ప్రభువు కవి, పండితులను బోషింపవలెనే గాని, వైదుష్యకవిత్వములచే నాతనిని మెప్పించుట ఎవ్వరికిని శక్యము కాదు.

చ. అని గణియించి-యైన[1]ను గుణాంశ మొకించుక కల్గినం బళా
యను; నదిగాక మిక్కిలి నిజాశ్రితపక్షము గల్గు సత్కృపా
ఖని; యణుమాత్ర మైన నొక కానుకఁ దెచ్చినఁ గొండగాఁ
గనుఁ, మనమున నచ్యుతేంద్రరఘునాథుఁడె శ్రీరఘునాథుఁ
డెన్నఁగన్. 33

టీక. అని గణియించి=అని నేను తలఁచి; బళా=మేలు. కొండగాఁ=కొండంతగా - అధికముగా; రామునిగుణములు నిట వర్ణితములు.

క. కావున నే నొనరించిన
యీ విజయవిలాస మనెడి కృతిరత్నంబుఁ
గేవలభక్తిని గానుక
గావించెద ననని నితాంతకౌతూహలినై. 34

టీక. విజయవిలాసము = అర్జునుని విలాసములను దెలుపు గ్రంథము; ఇందుఁ బ్రధానప్రతిపాద్యము సుభద్రాపరిణయము; కావున 'సుభద్రాపరిణయ మను నామాంతరము దీనికిఁ బ్రసిద్ధము. నితాంతకౌతూహలినై = ఎక్కువ యంత్నాహము కలవాఁడనై.

క. శుభవాసరమున నయ్యెడ
నిభరాజముఖోపదానిరీక్షేచ్ఛ మహా
విభవాభిరాముఁ డై భా
వభవాకృతి భద్రపీఠవాసోజ్జ్వలుఁ డై. 35

---

1. సుగుణాంశ.

టీక. శుభవాసరమునన్ = మంచి దినమున; ఇభ...ఇచ్ఛన్ = మత్త గజములు లోనగు కానుకలను (సామంతులు పంపినవానిని) చూచుటయందలి కోరికతో; మహావిభవాభిరాముఁడై = గొప్పసంపదచే మనోహరుఁడై; భావ భవాకృతిన్ = మన్మథుని యాకారముఁ బోలు నాకారమున; భద్ర..... లుఁడై = సింహాసనమునఁ గూర్చుండుటచేఁ బ్రకాశించువాఁడై.

సీ. కుందనంపుఁబసిండి కుళ్లాయిజగలపైఁ
జౌకట్లనిగనిగ లొచ్చికళింప
హరుముంజిము త్యాలయరచట్టపై గొప్ప
[1]పతకంపుహారము ల్పరిధవిల్ల
వెలఁజెప్పరాని కెంపుల[2]వంకజముదాడి
పీతాంబరంబుపైఁ బెరిమె నెఱుప
గబ్బిమున్నె కుమారగండ [3]పెండారంపు
జిగి పదాగ్రంబుపైఁ జెంగలింప

తే. దొరల మంత్రులఁ [4]గవుల నాదరణ సేయు
కరముకంకణకాంతి నల్దడల నిండ
నిండుకొలు వుండెఁ గన్నులపండువుగను
దీని నచ్యుతరఘునాథభూపిభుండు. 36

టీక. కుంద...జగలపైన్ = మేలిమిబంగారపు మకుటకాంతులమోఁద; చౌకట్లనిగనిగల్ = చెవిపోఁగులకాంతులు; చొక్కళింపన్ = దాఁటుచుండఁగా-వ్యాపింపఁగా. హరుముంజి...చట్టపైన్ = హోర్మోజ్ దేశపుముత్యములు కుట్టుగల యరచొక్కా (కబ్బా) మీఁద; (హోర్మోజ్ దేశము మంచిముత్యములకు ప్రసిద్ధము.) పరిధవిల్లన్ = ప్రవర్తింపఁగా - వ్యాపింపఁగా; వెలఁజెప్పరాని= వెలకట్టరాని; వంకజముదాడి = వంకరకటారి; పీతాంబరంబుపైన్ = పచ్చని

---

1. పదకంబు. 2. వంకిజముదాళి. 3. పెండేరంబు. 4. కరుణ.

(పట్టు)వస్త్రముపై; పెరిమెఁ = ఆధిక్యమును; నెఱిపఁ =వ్యాపింపఁజేయఁగా; గబ్బి...జిగి=గర్వించిన మన్నెరాఁకొమరులను జయించినవాఁడని (తెలియజేయ బిరుదుధరించిన) అందెయొక్క కాంతి.[రణమునను, కవిత్వమునను విజయమును పొందిన రాజులకును, కవులకును బిరుదుగా కాలికి వేయఁబడిన యందెకు 'గండపెండార' మని పేరు.] ఆదరణచేయు = గౌరవించు; కరము కంకణ కాంతి = చేతి కడియములకాంతి. అలం: ఉదాత్తము.

తే. అట్టు లొడ్డోలగం బున్న యవసరమున
వినయభయసంభ్రమములు నావెంట నంట
ననుఁ గృపాదృష్టిఁ జల్లఁగాఁ గనుచు నుండ
సమ్ముఖమ్మున [1]కరిగి యంజలి ఘటించి. 37

టీక ఒడ్డోలగంబు = నిండుసభ; సంభ్రమము = తత్తఱపాటు; సమ్ముఖమ్మునకుఁ = ఎదటికి; అంజలి ఘటించి = చేతులు జోడించి.

ఉ. ఏలికమాత్ర మే! మకిమ నీశ్వరుఁడే తలపోసి చూడ నా
పాలిటిరామభద్రుఁ డని బంగరుఁబూవులఁ బూజ చేసి నే
జాల నలంకృతిం బొసఁగు సత్కృతి కానుక చేసి కీర్తి భూ
శ్రీలలితాంగులఁ వలవఁ జేసినశ్రీరఘునాథశౌరికిన్. 38

టీక. ఏలికమాత్ర మే? = సామాన్యప్రభువా? - కాఁడనుట. ఈశ్వరుఁడే = (నిశ్చయముగ) శివుఁడే - గొప్ప ప్రభువు; చాలఁ, అలంకృతిఁ, బొసఁగు = ఎక్కువైన శబ్దార్థాలంకారములతోఁ గూడిన - నగలతోఁగూడిన; సత్కృతి = ఉత్తమప్రబంధము - కావ్యకన్యక; కీర్తిభూశ్రీలలితాంగులఁ = కీర్తి, శ్రీదేవి, భూదేవి యను వనితలను; వలవఁజేసిన=ఆ దేవులు స్వయముగాఁ గోరి వలచునట్లొనర్చిన - గొప్పకీర్తిని పొందిన, సంపదలఁబొందిన రాజ్యమేలు

---

1. కేఁగి.

చున్న - యనుట. ఇదిఏ కా కాంతాత్రయము వలవఁగా, వారిని గ్రహించె నసియు నిపుడు ఈ కృతికాంతయు స్వయముగా వరించుచున్నదనియు నీమె వారితోఁజేరి నాల్గవయామె యగుననియు భావము.

ఉ. శ్రీరసభావముల్ వెలయఁ జెప్పి ప్రబంధము లెన్ని యేని మీ
పేరిట నంకితంబిడిన బిడ్డల [1]నెందఱఁ బేరు పెట్టినిన్
దీరునె మీ ఋణం? బయినఁ దెచ్చితిఁ గాన్క పరిగ్రహింపుమ
య్యా! రఘునాథభూపరసికాగ్రణీ! మామకకావ్యకన్యకన్.

టీక. బిడ్డల...పెట్టినిన్ = ఎందఱు బిడ్డలకు మీ పేరు పెట్టినను; మామకకావ్యకన్యకన్ = నా కావ్యమనెడి కన్యను.

సీ. ఘోటక ఖుర పుట ఘట్టిత ధరా జాత
పాంసువు పై నుల్లభంబు గాఁగ
భటసింహావిక్రమోద్భటసింహనాదముల్
స్వస్తివాదంబులచంద మొందఁ
బదిదిక్కు లొక్కటఁ బగిలి బీటలువాఱఁ
భేరీనినా[2]దముల్ బూరటిల్ల
విజయసమారబ్ధ వేళ కౌతుకమున
మొగమున గరువంపుమురువు దోఁప

తే. నౌర పెండ్లికి నేఁగిన ట్లునికి నేఁగి
యష్టతంత్రంబు లివి [3]యేటిలఁట మనుచు
రేక మోవక గెల్చుట నీకె చెల్లు
సురనిశ్శంక! రఘునాథ సాహసాంక! 40

టీక. ఘోటక...పాంసువు - ఘోటక = గుఱ్ఱములయొక్క; ఖుర పుట = గిట్టలచే; ఘట్టిత = నలఁగఁగొట్టఁబడిన; ధరా = భూమినుండి; జాత =

1. నెందఱి. 2. దంబు. 3. యేమి.

పుట్టిన; పాంసువు=ధూళి; పైన్, ఉల్లభంబుగాఁగ = మేలుకట్టుకాఁగా; భట... నాదముల్ = భటశ్రేష్ఠులయొక్క పరాక్రమోపేతములగు గొప్ప సింహగర్జనలు; స్వస్తివాదంబులచందము = స్వస్తివాచనములరీతి; ఒక్కటక్ = ఒక్కసారిగా; విజయసమారబ్ధవేళకౌతుకమునక్ = విజయముచే నారంభింపఁబడిన యుత్సాహపుఁగుతూహలముచే; గరువంపు మురువు = గర్వపుసొంపు - శీ; అనికిక్ = యుద్ధమునకు; అక్షతంత్రంబులు ఇని=ఈ వ్యూహములు మొదపుఁ బాచికలు; ఏటి లక్షము? = ఏమాత్రపుఁబ్రదర్శనము? రేక మోపక = చెక్కు చెదరక - శ్రమలేక; సమరనిశ్శంక! = యుద్ధమున జంకులేనివాఁడా! సాహసాంక! = సాహసమే చిహ్నముగాఁ (నగ) గలవాఁడా!

విశే. పెండ్లికిఁబోవుటలో నెంత యుత్సాహ ముండునో, యుద్ధమున కేఁగుటయందును రఘునాథప్రభువున కట్టి యుత్సాహమే కలదని యిందు వర్ణితము: పెండ్లికిఁబోవునపుడు ఉల్లభంబుక్రింద స్వస్తివాచకముతో, భేరీధ్వనులతో, మోమునఁ గౌతుకము వెలయ తరలివెళ్లి కన్యకను దెచ్చుట జరుగును. రఘునాథవిభుఁ డా తీరుననే యేఁగి, విజయలక్ష్మిని గైకొనివచ్చునని వర్ణితము. అలం. ఉపమ, రూపకము.

సీ. ఎంచి రంటివి గాని యీసారి గట్టిగాఁ
దెగుఁ గార్య మనువార్తఁ దెలుపవైతి
మించి రంటివి గాని మేదిని యదరంగ
నడిచె సైన్యం బని నుడువవైతి
వంటి రంటివి గాని యాభీలతరభటో
త్కటసంగరం బని పలుకవైతి
మొగిసి రంటిని గాని ముకుటము ల్తెగి రాజ
శేఖరుల్ పడుట సూచింపవైతి

తే. వనుచు నీథాటి కెరవాఱు నహితవీరు
లదరు ననుమాట వెడలక చెదరి పల్కఁ
[1]చారుఁ గని నేర మెంతురు సారెసారె
సమరనిశ్శంక! రఘునాథ సాహసాంక! 41

టీక. ఎంచిరి = (రఘునాథప్రభువులు మీ సంగతిని) గుర్తించిరి; అంటివి = అని పలికితివి; కార్యము తెగుఁ, = మీపని తీఱిపోవును - కీడు మూడును; మించిరి = అతిక్రమించిరి; మేదిని = భూమి; అంటిరి = తాఁకిరి; ఆభీల...రంబు = మిక్కిలి భయముగొల్పు భటుల గొప్ప యుద్ధము; మొగిసిరి = కవిసిరి; ముకుటముల్ = కిరీటములు; రాజశేఖరుల్ = గొప్పరాజులు; థాటికిఁ = దాడికి; ఎరవాఱు = బలియైన - గుఱియైన; అహితవీరులు = శత్రువీరులు; అదరునను = తత్తఱపాటుచే; మాటవెడలక = నోటినుండి మాట రాక; చారుఁగని = వేగులవానిం జూచి, సారెసారె = మాటిమాటికిని; నేరమి+ఎంతురు = తప్పునెంతురు.

సీ. భిన్నకటంబులై పేరు పెంపును లేక
గంధనాగంబు లెక్కడ నడంగెఁ?
బాహ్లిక శక సింధు పారసీకోద్భవ
హయథట్ట మేగొందియందు డిందెఁ?
బోటుగంటులఁ దూఁటి పోవుదారుణ మైన
మాస్టీలగమి యెందు మ్రగ్గిపోయె?
గర్వంబు మేనులు గన్నట్లు లుండెడు
దొరలయామిక లెందుఁ దొలఁగి పోయెఁ?

తే. బరులపాళెంబు లీరీతిఁ [2]బన్న మొంద
మాయ వన్నెను నీఖడ్గ మంత్రవాది

---

1. చారులను. 2. భంగ.

గెలిచినను నేటిమేలైన గెలుపు గంటి
సురనిశ్శంక! రఘునాథ సాహసాంక.! 42

టీక. భిన్నకటాంబులై = పగిలిన చెక్కిళులు కలవై; గంధసాగాంబులు= మదపుటేఏుగులు; బాహ్లీక...ధట్టము = బాహ్లీకాది దేశములందు బుట్టిన గుఱ్ఱముల సమూహము; ఏగొందిక్ = ఏసందులో; డిందెక్? = నశించెను? పోటుగంటులక్ = పొడుచుటచేఁ గలిగిన రంధ్రములనుండి; మాస్టీలగమి = శూరులగుంపు; మేకులు గన్నట్టులు = శరీరములు ధరించినట్లు - మూర్తీభవించినట్లు; దొరలయామికలు = ప్రభుల యహంకారములు; పాశేంబులు = సేనానివేశములు; బన్నమొందక్ = భంగపడఁగా - నశింపఁగా; నీఖడ్గమాత్ర వాది = నీ కత్తి యనెడి మాంత్రికుఁడు. [మాత్రవాది మాయము చేసినట్లుగా రఘునాథప్రభుని కత్తి శత్రువుల బలమును మాయచేసెనని (కానరాకుండఁ జేసెనని) యభిప్రాయము.] ఏటిమేలైనగెలుపు? = ఎంత గొప్ప విజయము?- (మాయచేసి గెలుచుట ప్రతిష్ఠనిచ్చునది కాదను వ్యాజస్తుతి స్ఫురించుచున్నది).

సీ. రంభ వాకిటను దోరణములు గట్టెడు
తివర మొకకొంత దీలుపడియె
మేనక యింటిలో మేల్కట్లు సవరించు
సంరంభ మొకకొంత సడలువాఱెఁ
గనకాంగి యింటిలోఁ గర్పూరవేదికల్
సవరించు టొకకొంత జాగుపడియె
హరిణి బంగరుమేడ నరవిరిసెజ్జలు
నిర్మించు టొకకొంత నిలుక డయ్యె

తే. మబ్బుగొబ్బున నీశౌర్యమహిమ వినక
తెగువతోడుత నెదిరించి తిరిగి విఱిగి
పాఱిపోయిన మన్నీలపాటు సూచి
సురనిశ్శంక! రఘునాథ సాహసాంక! 43

టీక. మబ్బుగొబ్బున = ఎక్కువైన యజ్ఞానమువలన; తెగువతో దుర్జ = సాహసముతో; తిరిగి = మఱల; విఱిగి=వెనుదిరిగి; మన్నీలపాటు= పగతుర యవస్థ; తీవరము = తొందరపాటు; దీలుపడియెక = తగ్గిపోయెను; సంరంభము = త్వరపాటు; సడలువాఱెక = తగ్గెను; జాగుపడియెక = జాలముపొందెను; అరవిరిసెజ్జలు = సగము వికసించిన పూవులతోడి పాన్పులు;

విశే. శ్రీరఘునాథప్రభునితో శత్రువీరులకు యుద్ధముపొసఁగఁగా, ఆ వీరు లెట్లును తమవద్దకు (వీరస్వర్గముచేకొని) రాక తప్పదని. రంభాద్యప్సరసలు, వారిం గలియంటకుఁ దగిన సన్నాహముల నొనర్చుచుండిరి. ఇంతలో ఆ శత్రు వీరులు రఘునాథప్రభునిధాటి కాఁగలేక, వెనుకకుఁ దిరిగి పాఱిపోఁగా తాము తొందరపడవలసినపని లేదని తమప్రయత్నములయెడ నశ్రద్ధచూపిరి.

సీ. అతులభూరిప్రతాపార్కదీధితిచేత
గట్టిగాఁ గాఁకలు ఘట్టు పిదప
ఘోరారిగళరక్తధారాగళవృష్టిచే
నాని దుక్కికిఁ బగ నైనపిదప
హయధట్ట ఖురపుటహాల్యాముఖంబున
నంతట దున్నినయట్టిపిదప
మొలచిన నీకీర్తి మొలకలు తఱుచుగా
వెదచెట్టి పైరు గావించుపిదపఁ

తే. గాపు సలుపవె జేతాళగణము నెల్ల
నట్టిపట్టుల కరిగి నీ వరుల నోదె
పాటు చేసితి వనుట యేపాటి తలఁప?
సమరనిశ్శంక! రఘునాథ సాహసాంక! 44

టీక. అతుల...దీధితిచేతక —అతుల = సాటిలేని; భూరిప్రతాప = ఎక్కువైన ప్రతాపమనెడి; అర్కదీధితిచేతక = సూర్యకాంతిచేత; కాఁక=

వేఁడిమి; ఘూరా...వృష్టిచేఁ - ఘూర = భయంకరులైన; అరి = శత్రు వులయొక్క; గళ = కంఠమునందలి; రక్త = రక్తముయొక్క; ధారాళ వృష్టిచేఁ = ఎడతెగని వర్షముచే; దుక్కికిఁ = దున్నుటకు; పదను = తగిన తడి; హాయ...ముఖంబునఁ - హాయధట్ట = గుజ్జుములగుంపుయొక్క; ఖురపుట = గొరిజలనెడి హల్యాముఖంబునఁ = నాఁగళులమొనలచేత; వెద వెట్టి = విత్తులు చల్లి; కాఁపు = రక్షణము; అట్టి, పట్టులకుఁ = అట్టి తావు లకు; అరిగి = పోయి; అరులఁ = శత్రువులను; ఓడెపాటుచేసితివనుట = పైరు కోసి, కట్టలు కట్టలుగాఁ బడవేసితి వనుట; రఘునాథవిభుఁడు పైరుసేసిన కీర్తి యను సస్యములను కోతకోసి కుప్పలు కుప్పలుగాఁ గావించెననుట.

ఇచటఁ బైరు పండించుటకును, శత్రువులను సంహరించి విజయమును చేకొనుటకును గల కారణములకు అభేదము చెప్పఁబడినది. అలం. రూపకము.

సీ. ఒకరు వోయినదెస కొకరు వోవక పాఱి
నరివీరులకు దాహగరిమ మించె
గడగడ వడఁకి నల్గడల కేఁగక భీతిఁ
జెందినవారిపైఁ జెమట పుట్టె
మున్నాడి యెలగోలు మూఁకలఁ బోట్లాడు
[1]పరులమైఁ బాటలప్రభలు మాఱెఁ
జేగ దెచ్చుక కొంత సిగ్గున నెదిరించు
రాజులయొప్పు బీరము దొలంగెఁ

తే. దెగువతోడుత ధరియించి తీవ్ర [2]కోప
భరిత[3]రూక్షాకృతినియమిత ప్రభలపేర
నీవు ఘుర్ఘార్కవిస్ఫూర్తి నెఱిపునపుడు
సమరనిశ్శంక ! రఘునాథ సాహసాంక ! 45

---

1. యరులపై. 2. తాప. 3. రోషార్చి నిజముఖ.

టీక. దాహగరిమ = ఎక్కువ దప్పి; మున్నాడి = ముందు; ఎలగోలు మూకలన్ = ముందునడచు బలములతో; పరులమ్రోన్ = శత్రువులశరీరముల మీద; పాటలప్రభలు = ఎఱ్ఱనికాంతులు; చేగ = చేవ - శక్తి; తెచ్చుక = తెచ్చుకొని; రాజులు = శత్రురాజులు, చంద్రులు; ఒప్పు=ఆందము; బీరము = పరాక్రమము; తెగువతోడుతన్ = సాహసముతో; తీవ్ర... పేరన్ - తీవ్రరోషభరిత = ఎక్కువ కోపముతో నిండిన; రూక్షాక్షి = వాడిచూపుల యందు; నియమిత = బద్ధమైయున్న; ప్రభలపేరన్ =కాంతులనెడి పేరితో-కాంతులనెపమున; ఘర్మార్కవిస్ఫూర్తి = వేసవికాలపుసూర్యుని ప్రకాశమును; నెఱపునపుడు = వ్యాపింపఁజేయునపుడు.

విశే. వేసవికాలపు బెండవేడిమికి గుఱియైనవారికి దప్పియు, స్వేదమును, శరీర మెట్టిబొబ్బుటయును, ఒప్పుతగ్గుటయును గలుగుచుండును. శ్రీరఘునాథరాయల కోపవీక్షణకాంతి కగ్గమయినవానికిఁ గూడ నట్టి దశయే కలిగినది. కాన ఆ కాంతికిని, వేసవియెండకు నిచటఁ గవి యభేదమును కల్పించి, వర్ణించి యున్నాఁడు. అలం. అపహ్నుతి.

సీ. తలలు వీడఁగఁబాఱు ధరణీశ్వరులఁ జూచి
యంటి వెన్నాడనియట్టి మహిమ
పడినయేనుంగులప్రక్కల కొదిగిన
రాజులఁ జూడని రాజసంబు
జళిపించు చంద్రహాసములు పాఱఁగవైచి
మ్రొక్కువారలమీఁద మొనపు కరుణ
నెత్తురు గనుపట్టి హత్తినభీతిచేఁ
గలవరించినవారిఁ గాచు గరిమ

తే. మెన్నఁ దనమీఁద బలముతో నెనసి మొనసి
విఱుగు రాణువఁ బొమ్మను వీరవరుని

కీర్తిఁ గంటిమి జగదేకకీర్తనీయ
సమరనిశ్శంక! రఘునాథ సాహసాంక! 46

టీక. అంటి, వెన్నాడని = అనుసరించి, వెంటఁదఱుమని; రాజసంబు = రాజతీని; జళిపించు = చేతితోఁ గదలించుచున్న; చంద్రహాసములు = కత్తులు; ఎనసి, మొనసి = తలపడి, వ్యాపించి; రాణువక్ = శత్రుసేనను.

క. అని విన్నవింపఁ జిత్తము
ననలో త్తఁ బరిగ్రహించి నాపై నింతిం
తనరాని వత్సలత్వము
కనిపింపఁగ హర్ష భరవికస్వరముఖుఁడై. 47

టీక. ననలోత్తక్ = పుష్పింపఁగా - సంతసింపఁగా; పరిగ్రహించి = స్వీకరించి; వత్సలత్వము = ప్రేమ; హర్ష ..ముఖుఁడై = ఎక్కువ సంతోషముచే వికసించిన ముఖము కలవాఁడై.

తే. కల నయిన మిమ్ము గా కన్యఁ గొలువ నంటి
కృతు లొకరి కీను మీ కె యంకితము లంటి
పలికిన ప్రతిజ్ఞ చెల్లింపవలదె యిట్లు
వాజ్ఞియమరూఢి నీయంత [1]వాఁ డిఁకేఁడి? 48

టీక. అంటి = అంటివి - పల్కితివి; ఈను = ఈయను; వాజ్ఞియమరూఢిక్ = మాటనిలుకడయందు; ఏఁడి? = ఎచ్చట నున్నాఁడు? - లేఁడనుట.

క. వాసించుఁ గవిత చెప్పిన;
వీసర వో వొకట; భక్తివిశ్వాసంబుల్
నీసొమ్ములు; సామాన్యుఁడ
వే సూర్యవర ప్రసాది విజ్జగ మెఱుఁగన్. 49

---

1. వాఁడు లేఁడు.

టీక. వాసించుట = ఉత్కృష్టమై యుండును. ఒకటట = ఏవిషయమునను; వీసరవోవు = వెలితిపడవు.

క. ప్రతిపద్యమునందుఁ జమత్కృతి గలుగం జెప్పనేర్తు; వెల్లెడ బెళు కాకృతి వింటి మపారముగా,
ఈతిలో నీమార్గ మెవరికిట రాదు సుమీ! 50

టీక. బెళుకా = మెఱుఁగైన; అపారముగాట = లెక్కలేనట్లుగా; ఇతరుల గొప్ప కవితా రీతులను వింటిమి; కాని యవి యెందును నీ పద్ధతికి సాటిరావని యభిప్రాయము.

తే. క్షత్రధర్మైకద నీకుఁ గలది మొదలఁ దమ్ములు సుతుల్ హితులు గూడ మమ్ముఁ గొలిచి;
[1]తిపుడు కృతియును జెప్పి మా కిం పొనర్చి; తొకటఁ గా వన్నిటను బ్రయోజకుఁడ వీవు. 51

టీక. కూడట = నీతోఁగూడి యుండఁగా; ప్రయోజకుండవు = ఉపకరించినవాఁడవు.

తే. అని సుధామధురోక్తుల నాదరించి మంజులపదార్థభూషణాంబరకదంబ
కరి తురంగాది వాహనోత్కరము లిచ్చి
న న్నసాధారణముగ మన్నన [2]యొనర్ప. 52

టీక. సుధామధురోక్తులట = అమృతమువలె మధురములైన మాటలతో; మంజుల...త్కరములు = మనోహరములగు వస్తువులు, నగలు, వస్త్రముల సమూహములు, ఏనుఁగులు, గుఱ్ఱములు మున్నగువాహనముల సమూహ

1. రిపుడు. 2. లొనర్చి.

ములు; అసాధారణముగన్ = సామాన్యము కానట్లు - గొప్పఁగా; మన్నన యొనర్చి = గౌరవించి.

చ. అభినవభోజరాజబిరుదాంకుఁడు శ్రీరఘునాథశౌరి[1]కిన్
శుభమతి నేలినందులకు సూడిదచేసితి నౌర! మిక్కిలిన్
సభల గణింప మన్నన లొనర్పఁ బ్రబంధము నింతయుత్తమ
ప్రభునకు నంకితం [2]బొనరుపం గలిగెం గద యంచు వేడుకన్.

టీక. అభినవ...డాంకుఁడు = అభినవభోజరాజనెడు బిరుదుచిహ్నము కలవాఁడగు; ఏలినందులకున్ = నన్ను పాలించినందులకు; శుభమతిన్ = మంచి మనస్సుతో; సూడిదసేసితిని = (ఈ ప్రబంధమును) కానుకయిచ్చితిని.

ఉ. ఆనతి యిచ్చెనా యది శిలాక్షర; మెవ్వని నేని మెచ్చెనా
వానిఁ గృతార్థుఁ జేయుఁ; బగవాఁ డయినన్ శరణంబుఁ
జొచ్చెనా, యానరునేర మెంచక తనంతటివాని నొనర్చు;
నిచ్చెనా; యేనుఁగుపాఁడి యీఁడు గలదే రఘునాథనృపాల
మౌళికిన్. 54

టీక. శిలాక్షరము = చెఱుపరానిది - అతిక్రమింపరానిది; ఏనుఁగు పాఁడి = అమితమగు త్యాగము!

ఉ. ఎందునువిద్య[3]మే లెఱుఁగ రెవ్వ; రెఱిఁంగినఁ గొంతమాత్ర మే;
యందును సాహితీరసమహత్త్వ మెఱుంగ; రెఱిఁంగిరేని యా
యంద మెఱుంగలే; రెఱిఁగినప్పటికిన్ విని మెచ్చి యీయ; రె
న్నందగు నచ్యుతేంద్ర రఘునాథవిభుండె ప్రవీణుఁ డన్నిటన్.

టీక. సాహితీరసమహత్త్వము = సాహిత్యపు గొప్ప రుచిని.

---

1. నన్. 2. బు సలుపం. 3. లేయెఱుఁగ.

సీ. ఏరాజుభుజశౌర్య మేదులఖానాది
వజ్రిలచెలిమికి వశ్యవిద్య
యేరాజువిక్రమసారంబు విద్వేషి
మహిమపలాయనమంత్ర కి
యేరాజువీక్ష సమీహితకర్ణాట
రమనాట్యవిద్యకు రంగభూమి
యేరాజుచరితంబు వారాశివేష్టిత
మేదినీపతులకు మేలుబంతి

తే. యతఁడు చెలువొందుఁ జినచెన్వయచ్యుతేంద్ర
బహుజననపుణ్యపరిగణ్యఫలనిభాత్త
పుత్రభావప్రమోదసంపూర్ణహృదయ
పంకజాతుండు రఘునాథపార్థివుండు. 56

టీక. వీక్ష = చూపు; సమీహిత...విద్యకుఁ - సమీహిత = కోరఁబడిన; కర్ణాటరమ = కర్ణాటరాజ్యలక్ష్మియొక్క; నాట్యవిద్యకుఁ = నాట్యకళాప్రదర్శనమునకు; వారాశివేష్టితమేదినీపతులకుఁ = సముద్రముచేఁ జుట్టుకొనఁబడిన భూమికిఁ బ్రభువులగువారికి; మేలుబంతి = ఒరవడి; చిన...పంకజాతుండు - చినచెవ్వయచ్యుతేంద్ర = చినచెవ్వరాయని పుత్రుఁడగు నచ్యుతరాయలయొక్క; బహుజననపుణ్య = అనేకజన్మములయందలి పుణ్యములచే; పరిగణ్య = లెక్కింపఁదగిన; ఫలనిభ = ఫలమను నెపమున; ఆత్మపుత్రభావ = తానే పుత్రుఁడుగా నగుటచే-'ఆత్మా వై పుత్రనామాసి' అను శ్రుతి ననుసరించి తానే పుత్రుఁడుగా పుట్టెనని భావము. ప్రమోద = (కలిగిన) సంతోషముచే; సంపూర్ణ=నిండిన; హృదయ=మనస్సుగల; పంకజాతుండు = విష్ణువైనవాఁడు.

రఘునాథరాయల భుజశౌర్యమునకు మెచ్చి ఏమలఖాను మున్నగువజీర్లు ఇతనికి లొంగిరి; మంత్రప్రభావమున నళించిన ట్టితని శత్రువుల ప్రాభ

వము పటాపంచలై నశించినది. ఇతనిచూపులో కర్ణాటరాజ్యలక్ష్మి నాట్యమాడు చుండెను - ఇతనిదృష్టి కర్ణాటరాజ్యముపైఁ బడి యుండెననుట. ఇతని ప్రవర్త నను జూచి, తక్కిన రాజు లందఱు నా రీతినే సడుచుకొనుచుండెడివారు. విష్ణుమూర్తియే చిన చెవ్వవిభుని కుమారుఁడగు నచ్యుతరాయల పూర్వజన్మ సంచిత పుణ్యసంచయమువలనఁ బుత్రుఁడుగా - రఘునాథరాయలయి పుట్టెను.

సీ. సింహాసనముమాట శిథిల మాటలు విని
గట్టిగా నిలుపఁ గంకణము గట్టిఁ
గోటిసంఖ్యలు మీఱఁ గూర్చిన ధనరాశి
గొల్చువారల కిచ్చుఁ గొల్చువలెనె
తుండీరపాండ్యాది మండలేశ్వరులపై
దండెత్తి విడిసె నుద్దండమహిమ
నేల యీనినయట్ల నిలిచినవైరులఁ
బంచబంగాళ మై పాఱఁ దఱిమె

తే. గర్వితారాతిమస్తకఖండనోత్థ
రక్తధారానుషంగాతిరక్తధార
నిజకృపాణికఁ గావేరినీటఁ గడిగె
నిఖిలగుణశాలి రఘునాథనృపతిమౌళి. 57

టీక. శిథిలమాటలు = నెఱవేరకుండుటలు; కంకణముగట్టిఁ = ప్రతిన యొనర్చెను; గొల్చువారలకుఁ = సేవించువారికి; గొల్చువలెనె = వరిధాన్యము రీతిని - లెక్కలేకుండ ననుట; మండలేశ్వరులు = ప్రభువులు; పంచబంగాళమై = చెల్లాదరై - పటాపంచలై; పాఱఁ = పాఱిపోవునట్లు; గర్వితా...ధార - గర్విత = గర్వించిన; అరాతి = శత్రువులయొక్క; మస్తక = శిరస్సులయొక్క; ఖండన = నఱుకుటచేత; ఉత్థ = పుట్టిన; రక్తధారా = రక్తధారలయొక్క; అనుషంగ = సంపర్కముచేత; అతిరక్త = మిక్కిలి యెఱ్ఱనైన; ధార = వాదరకల

ైన; (లేదా - రక్తధారాసంపర్కమున మిక్కిలి యనురక్తమైన వాదరకల); నిజకృపాణికన్ =తన కత్తిని; నిఖిలగుణశాలి = సమస్తసద్గుణములతో నెలయుచున్నవాఁడు.

సీ. ఘనఘనాఘనముల [1]కాలసంకెలఁ బెట్టు
పాండ్యుని వెన్నాడి పాఱఁ దఱిమేఁ
దుండీరనాథుండు దురమునఁ బరవంగఁ
జూచి ప్రాణము దయఁ గాచి విడిచేఁ
గయ్యాన వెనుకఁ ద్రొక్కనిరాజు లెదిరింపఁ
జేరిన రాజకౌశికులఁ బట్టుఁ
బోరాడఁగా రాని వైరులకోటులు
పంపులచే లగ్గపట్టి తివిచె
తే. నితఁడు సామాన్యుఁడే ధర నెంచి చూడ
విజయనిస్సాణ[2]రాణనిర్విణ్ణహృదయ
భీతరాజన్యసైన్యనిర్భేదిదాన
బిరుదనిజపాణి రఘునాథ భిదురపాణి. 8

టీక. ఘనఘనాఘనముల = గొప్పవైన వర్షకాలపుమేఘములయొక్క; కాలక్ = కాలియందు; వెన్నాడి = వెంటనంటి. పాండ్యరాజులలో నొకఁడు మేఘములకాళ్లకు సంకెలలు వేసినాఁడని హాలాస్యకథ; మేఘములగమనమును నిరోధించినవానికి - తఱుముటమూలమున మిక్కిలి వేగమును గలిగించెనని ధ్వని తము. దురమునక్ = యుద్ధమునందు; వఱవంగక్ = పరుగెత్తిపోవుచుండఁగా; కయ్యానక్ = యుద్ధమునందు; వెనుకఁద్రొక్కనిరాజులు = వెనుదీయని శత్రువులు; చేరిన = గుమికూడినట్టి; రాజకౌశికులక్ = రాజేంద్రులను - గొప్పరాజులను; పంపులచేక్ = సేనాభాగములచే; లగ్గపట్టి=నిచ్చెనలువేసి; తివిచెక్ =

1. కాలి. 2. రావ.

లాగెను...పడఁగొట్టెను. విజయ...పాణి - విజయనిస్సాణరాణ = విజయభేరీ ధ్వనికి; నిర్విణ్ణ = బెవరిన; హృదయ = హృదయములు కలిగి; భీత = భయమందిన; రాజన్యసైన్య = రాజుల సేనలకు; నిర్భీతిదాన = అభయమిచ్చుటయందు; బిరుద = పేరుపడిన; నిజపాణి = తనదైన హస్తము కలవాఁడు; రఘు... పాణి = రఘునాథనాయకేంద్రుఁడు. (భిదురమనఁగా వజ్రము; అది పాణియందుఁ గలవాఁ డింద్రుఁడు.)

ఉ. ఇచ్చునెడఁ బదార్థ మడిగిచ్చునొ; తా దయసేయఁ గాదనఁ, వచ్చునొ; మించి యొక్కఁడన వచ్చినఁ దా నది యిచ్చగించునో, యిచ్చిన నిచ్చెనే! సరగ నెవ్వరిపై దయ చేసెఁ జేనెనే, యచ్చతురాస్యుఁడుం దెలియఁ డచ్యుతు శ్రీరఘునాథుచిత్తమున్. 59

టీక. పదార్థము = వస్తువు; అడిగిచ్చునొ? = అడిగియిచ్చునో? - ఇది కావలెనా? యని యడిగి యీయక తనకు బుద్ధిపుట్టినచో నేఁజాలిన నిచ్చునని భావము. తాఁ = రఘునాథప్రభువు; మించి = అతిక్రమించి - తనమాటకు వ్యతిరేకముగా; అనవచ్చినఁ = ఏదయినఁ జెప్పవచ్చినను; ఇచ్చగించునో? = చేకొనఁడనుట. ఇచ్చిన నిచ్చెనే! = ఈయఁదలఁచినచో నిచ్చియే తీరును; సరగఁ = వేగముగా; దయచేసెఁజేసెనే!=దయఁజూపఁదలఁచినచో చూపియే తీరును. చతురాస్యుఁడు = బ్రహ్మ. విద్యాధిదేవతయై నాల్గు మోములు గల బ్రహ్మకుఁగూడ శ్రీరఘునాథరాయలమనస్సు గుర్తెఱుఁగుట యసాధ్యమని భావము.

షష్ఠ్యంతములు

క. వీతాదృగ్గుణఖనికిఁ
సీతాదృజ్జోహ [1]నాంఘ్రి సేనాధనికిఁ

---

1. నాంగ.

ఖాతాసి కలిత బాహా
న్వీతాసిక విమతరాజ నిఖిలావనికిన్. 60

టీక. ఏతాదృ...ఖనికిన్ =ఇట్టి గుణములకు గనియైనవానికి; సీతా... ఖనికిన్ = శ్రీరాముని పాదసేవచే ధనికుఁడైనవానికి - శ్రీరామపాదసేవయే ధనముగాఁ గలవానికి - గొప్ప రామభక్తునకనుట. ఖాతా...వనికిన్ -ఖాతాసి= వాఁడియైన కత్తితో; కలిత = కూడిన - కత్తి ధరించిన; బాహా = భుజముతో; అన్వీత = కూడుకొనిన - చేరిన; అసిక = ఊనికి కల; విమతరాజ = శత్రు రాజులయొక్క: నిఖిలావనికిన్ = సమస్తమైన భూమి కలవానికి - అనఁగా - శత్రురాజుల నెల్లర జయించి, వారి రాజ్యములను గ్రహించి పాలించుచున్న వానికి.

క. సాక్షాన్నవోజునకు ఖో
ద క్షమ రస భావ సుకవితాభోజునకున్
దాక్షిణ్యగణేయునకున్
దక్షిణ సామ్రాజ్య విభవధారేయునకున్. 61

టీక. సాక్షాన్నవోజునకున్ = ప్రత్యక్షమన్మథుఁడైనవానికి; ఖోద ...భోజునకున్ - ఖోదక్షమ = పరీక్షాసహమైన; రసభావ = రసములతో డను, భావములతోడను గూడిన; సుకవితా = చక్కనికవిత్వమునందు; భోజు నకున్ = భోజమహారాజైనవానికి - భోజసమానునకు - అభినవభోజునకు; దాక్షిణ్యగణేయునకున్ = దయచే గణింపఁదగినవానికి - గొప్ప దయగల వానికి; దక్షిణ ...ధారేయనకున్ = దక్షిణదేశసామ్రాజ్యసంపదను వహించు వానికి.

క. సుస్థిర లక్ష్మీసహిత మ
ణి స్థగిత గృహాంగణునకు నేపాళ నృపా

ల స్థాపనచణునకు సక
లాస్థాన ప్రణుత వరగుణాభరణునకున్. 62

టీక. సుస్థిర...హాంగణునకుఁ - సుస్థిర = మిక్కిలి స్థిరముగా నున్న; లక్ష్మీ = సంపదచే; మహిత = ఒప్పుచున్నదియు; [అనఁగా లక్ష్మీ వేఱొకయెడ చంచలముగ నున్న నిచట స్థిరనివాసము నేర్పఱిచుకొని యుండెననుట.] మణిస్థగిత = రత్నములు పొదిగిన - తాపిన; గృహాంగణునకుఁ = ఇంటిముంగిలి కలవానికి; నేపాళ...చణునకుఁ = నేపాళరాజును రాజ్యమున నిల్పిన సమర్థునకు - [ఇచటి నేపాళము హిమాలయప్రాంతమునందలిది కాదు. సింహళములోని జాఫ్నా యను భాగము; జాఫ్నాయే నేపాళమని చెప్పఁబడినది. సింహళము దక్షిణదేశపు నాయకరాజుల సామంతరాజ్యముగ నుండెడిది.] సకలా...భరణునకుఁ - సకలాస్థాన = సమస్తరాజసభలయందును; ప్రణుత = కొనియాడఁబడిన; వరగుణాభరణునకుఁ = గొప్పగుణములే యాభరణములుగాఁ గలవానికి.

క. కీర్త్యౌదార్యాధరితా
మర్త్యమహీరుహ సుధాబ్ధి మహికాఘృణికిఁ
ధార్త్యవదరి కరి సృణికిఁ
మూర్త్యంబాగర్భశుక్తిముక్తామణికిన్. 63

టీక. కీర్త్యౌదా.....ఘృణికిఁ - కీర్తి = కీర్తిచేతను; ఔదార్య = త్యాగముచేతను; అధరిత = అతిక్రమించఁబడిన; అమర్త్యమహీరుహ = దేవతల వృక్షమైన కల్పవృక్షము; సుధాబ్ధి = పాలసముద్రము; మహికాఘృణికిఁ = మంచుకిరణములు కల చంద్రుఁడును గలవానికి - అనఁగా రఘునాథరాయల కీర్తి కల్పవృక్ష, క్షీరాబ్ధి, చంద్రులవలె తెల్లగా నున్నదనియుఁ, వైవానివలె నతఁడు గొప్ప త్యాగి యనియు భావము. ధార్త్యవదరికరిసృణికిఁ = పొగరుఁబోతుతనము కల శత్రువులనెడి యేనుఁగుల కంకుశమైనవానికిని; మూర్త్యంబా

...మణికిక్ = మూర్తమ్మగర్భమునెడి ముత్యప్రోఁజిప్పయొక్క ముత్యమైనవానికి-మూర్తమ్మకు జనించినవాని కనుట. అలం. ఉపమ, రూపకము.

క. అఘటనఘటనా చాతు
ర్య ఘనోర్జిత కార్య నిర్వహణ ధూర్వహ ధీ
మఘువాచార్యున కచ్యుత
రఘునాథవసుంధరాధిరాడ్వర్యునకున్. 64

టీక. అఘటన...చార్యునకుక్ - అఘటనఘటనా = కూర్పరానివానిని గూర్చుటయందలి; చాతుర్య = నేర్పుచేత; ఘన = ఎక్కువగా; ఊర్జితకార్య= పెద్ద పనులను; నిర్వహణ = నెఱవేర్చుటయొక్క; ధూర్వహ = బాధ్యత వహించునట్టి; ధీ = బుద్ధియందు; మఘువాచార్యునకుక్ = బృహస్పతి యైన వానికి - అనఁగా గొప్ప బుద్ధియందు బృహస్పతితో సమానున కనుట. వసుంధరాధిరాడ్వర్యునకుక్ = రాజాధిరాజులలో ఉత్తముఁడైనవానికి; అలం. రూపకము.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన విజయ విలాసం బను శృంగార ప్రబంధమ్మునకుఁ గథాక్రమం బెట్టి దనిన నైమిశారణ్యమహర్షులకు రోమహర్షణి [1]యిట్లని చెప్పం దొడంగె. 65

టీక. అభ్యుదయపరంపరాభివృద్ధిగాక్ = శ్రేయస్సుల సమూహము పొందునట్లుగా.

---

1. యిట్లనియె.

శ్రీ రస్తు

విజయవిలాసము

ప్రథమాశ్వాసము

శా. చంద్రప్రస్తర సౌధ ఖేలన పర శ్యామా కుచద్వంద్వ ని
స్తంద్ర ప్రత్యూహ లిప్త గంధ కలనా సంతోషిత ద్యోధునీ
సాంద్ర ప్రస్ఫుట హాటకాంబురుహా చంచచ్చంచరీకోత్కరం
బింద్రప్రస్థపురంబు భాసిలు రమాహేలాకళావాసమై. 1

టీక. చంద్ర ... త్కరంబు-చంద్రప్రస్తరసౌధ = చంద్రకాంతమణి సౌధములందు; ఖేలనపర = ఆడుటయం దాసక్తులైన; శ్యామా = యువతుల యొక్క; కుచద్వంద్వ=చనుగవలైని; ప్రత్యూహ, లిప్త = ప్రతిదినము పూయఁబడిన; గంధకలనా = గందపుఁబూఁతచేత; సంతోషిత = తనియఁజేయఁబడిన; ద్యోధునీ = ఆకాశగంగయందలి; సాంద్రప్రస్ఫుట = బాగుగా వికసించిన; హాటకాంబురుహా = బంగారుతామరపూలయందు; చంచత్ = తిరుగుచున్న; చంచరీకోత్కరంబు = తేంట్ల గుంపు కలది; రమాహేలాకళావాసమై = సిరి యొక్క విలాసకళకు నివాసమై.

తా. ఇంద్రప్రస్థము హస్తినాపురమున కేఁబది మైళ్లదూరమునఁ గల గొప్ప నగరము. అందలి మేడలు చలువరాళ్లతోఁ గట్టఁబడి ఆకాశము నంటు చుండును ఆ మేడలలో విహరించు యువతులు దేహములపైఁ బూసికొనిన మంచిగంధపు సువాసన నాని, ఆకాశగంగయందలి బంగరుతామరపూవులలోని తేంట్లు మిక్కిలి సంతోషించుచుండును. ఆ నగరము సిరి కాటపట్టయి యున్నది.

---

1. వల్లి.

విశే. ఇంద్రప్రస్థమునందలి మేడలు చంద్రకాంతశిలా నిర్మితములయి, ఆకాశము నంటుచుండుటచే నా నగరపు సిరి స్పష్టము. అందు ఖేలనపరలగు యౌవనమధ్యస్థయువతుల వర్ణనచే విలాసము స్పష్టము. చంచరీకములు గంధకలనచే సంతోషించుచున్న వనుటచే కళ స్పష్టము. ఇట్లు ఆ నగరము లక్ష్మీ సరస్వతులకును, విలాసమునకు నునికిపట్టనుట వ్యక్తము. ఇయ్యెడ 'రమాహేలాకళావాసమై' అనుచో 'రమకు, హేలకు, కళకు నివాసమై' అని యర్థము. అలం. అతిశయోక్తి, ఉదాత్తము.

ఉ. ద్వారకముద్దుచెల్లె లఁట తన్నగరీమణి; సృష్టి యన్నిటం
[1]దీరుగ డైనచో నిదియ నేర్పులమే రని యొంచి చేసెఁ బో
థారుణి విశ్వకర్మ; గుఱి దానికి నొక్కఁడ నీడు లేనిసిం
గారము గల్గు [2]టందు వెనుకఁ సృజియింపక యుండుఁ జేసుమీ. 2

టీక. తన్నగరీమణి=ఆ గొప్ప పట్టణము=ఇంద్రప్రస్థము; ద్వారకముద్దు చెల్లెలఁట!=ద్వారకతో సమానమైనదఁట! సృష్టి=నగరముల నిర్మించుట; అన్నిటన్=అన్ని విషయములందును; తీరుగడైనచోన్=కుదురుపాటైనపిదప; ఇదియ=ఈ పట్టణమే; నేర్పులమేర=నేర్పులకు హద్దు; విశ్వకర్మ=దేవశిల్పి; గుఱి=దృష్టాంతము; ఈడులేని=సాటిలేని; అందువెనుకన్=దానికిఁ దరువాత.

క. వెండియుఁ బైఁడియుఁ దడఁబడు
చుండుం బురి నెందుఁ జూడ; [3]నుండఁగవలయున్
భండారము లై యంచతి
యిండులఁ గైలాస మేరుపృథ్వీధరముల్. 3

టీక. పురిన్=ఆ పట్టణమున; వెండియుంబైఁడియున్=వెండి, బంగారములు - ధనములు. తడఁబడుచుండున్=కొల్లలుగాఁ బడుచుండును - సమృద్ధముగా

1. దేరుగ. 2. టట్లు. 3. నుగ్రాణములై యుండఁగావలె, నందలి.

ఉండినని భావము. అందఱియిండ్లులన్=నగరవాసులగు జనుల యిండ్లన్నింటను; కైలాస...ధరముల్=కైలాసము, మేరుపర్వతము నను కొండలు; కైలాసపర్వతము వెండి ప్రోగునకును, మేరుపర్వతము బంగారు ప్రోగునకును సమానములని యభిప్రాయము.

సీ. తడఁబాటు గలదు వేదముల నాతని కంచుఁ
బరమేష్ఠి మెచ్చురు ధరణిసురులు
కడమాటు పగవానిఁ గని చే యఱిచె నంచు
భార్గవు మెచ్చురు బాహుఁజనులు
పనికి రా కొకమూలఁ బడియెడు నాతనివస్తు
[1]లని కుబేరుని మెచ్చు రర్థిజనులు
వీటిపా లైన నాఁగేటిపాటున [2]మించు
నని హలాయుధుమెచ్చు రంఘ్రిభవులు
తే. పాడిఁ దప్పక ధర్మంబు పట్టువిడక
లక్ష్మిలకు నమ్మఁజాలి నల్దడల భూమి
వరులు మే లనఁ దగి యిట్లు పురిఁ బొలుతురు
చదువుసాముల ధనధాన్యసంపదలను. 4

టీక. ధరణిసురులు = బ్రాహ్మణులు; అతనికిన్=బ్రహ్మకు; తడఁబాటు = పొరపాటు; పరమేష్ఠిన్=బ్రహ్మను; వేదములను సోమకాసురుఁడు హరించినపుడు బ్రహ్మకు వేదపాఠమున పొరపాట్లు వచ్చినవని గాథ. (మఱియు ల-డ ల కభేదమునంగీకరించి 'తడఁబాటు'ను 'తలఁబాటు'గా గ్రహింపనగును. ఈ పాఠమున శిరచ్ఛేదమని యర్థము. బ్రహ్మయొక్క యైదవ శిరస్సును శివుఁడు ఛేదించెనను గాథ నిచట చెప్పఁదగును. వేదములఁ దలఁబాటనఁగా—వేదోచ్చారణమున తప్పులు వచ్చుటచే బ్రహ్మకు తలవంపు-అవమానము కలిగెనని చమత్కారము.

---

1. వని. 2. నేమి యని.

బాహుజనులు=క్షత్త్రియులు; కడమాటు=చివటి పర్యాయము-శ్రీరాము నెదురొక్కన్నప్పుడు; భగవానిన్, కని=విరోధిని చూచి-చూచినంతమాత్రమున నసుట; చేమఱిచెన్=విలువిద్యయందలి సాధనస్ఫూర్తిని మఱచిపోయెను; (తన వింటి కొసఁగెనని ధ్వని.) భార్గవున్=పరశురాముని; మెచ్చరు.

అర్యజనులు=వైశ్యులు; ఆతనివస్తులు=కుబేరుని నిధులు; పనికి రాక=వ్యాపారమున కుపయోగింపక; ఒకమూలన్ పడియెను=ఊత్తరదిక్కున నొకచోఁ బడిగియుండెను. (ధనమున కుపయోగ ముండవలెఁ; కుబేరుని ధనము ఊపయోగములేక చెల్లనికాసుగా నుండెనని ధ్వని.)

అంఘ్రిభవులు=శూద్రులఁ; వీటిపాటైన=నగరమునకు నాశనము కలిగించిన-ముప్పు తెచ్చిపెట్టిన; నాఁగేటి పాటునన్=నాఁగలివలని కృషిచే-నాఁగటి దెబ్బచే; మించున్=అతిశయించును. (బలరాముఁడు తననాఁగేటితో హస్తినాపురమును యమునలోఁ బడఁద్రోయఁదలఁచుట సూచితము) మఱియుం 'వీటి వాటైన' అని గ్రహించి-'నగరము నొకవంకకు ఒరిగినట్లుగాఁ చేసిన' అను నర్థమును గ్రహింపఁగును. వాలాయుధునిన్=నాఁగలి యాయుధముగాఁ గల బలరాముని; మెచ్చరు.

పాడితప్పక=సత్యము తప్పక; ధర్మంబుపట్టు విడక=ధర్మపాలనమును విడిచిపెట్టక; లక్షలకు నమ్మఁజాలి = లక్షలకొలఁదియుం నితరులు ధనము దాఁచుటకు నమ్మిక కలవారయియుండి; భూవరులు మేలనఁదగి=తమ రాజులు 'మెచ్చుకొనునట్లుగా నుండి; జనులందఱును చదువునను, సామునను, ధనసంపదతోను, ధాన్యసంపదతోను పొలుతురు (వెలయుదురు). లేదా-(బ్రాహ్మణులు-) పాడి దప్పక=వేదాధ్యయనపాఠవిశేషము తప్పకఁ - బ్రహ్మ మర్యాదతప్పి తన పుత్త్రికనే వివాహమాడెనని బ్రాహ్మణులాతనిని గౌరవింపరనుట. (క్షత్త్రియులు) ధర్మముపట్టువిడక=తమ చేతిలోని వింటిపట్టును విడువక – పరశురాముఁడు తన వింటిని శ్రీరాముని కొసంగి, తన చేతివింటిపట్టును విడిచెనని భావము. విల్లు

విడచుటచే నతఁడు సారహీనుఁ డయ్యెనని గ్రాహ్యము (వైశ్యులు) లక్షలకున్ అమ్మఁజాలి = లక్షలకొలఁది వరహాలకు అమ్ముటకుఁ దగిన వస్తుజాలము కలిగి యుండి; కుబేరుఁడు ధనవంతుఁడైనను, అక్షనివద్ద విక్రయమునకు వస్తువులు లేవని భావము. (శూద్రులు) నల్గడలన్ = నాల్గుదిక్కులందును; భూమిన్ = నేలమీఁద; వరులు, మేలు, అనందగి = తాము పండించిన వడ్లు శ్రేష్ఠమైన వసు నట్లుగా మెప్పుపొంది-(బలరాముని నాఁగలి వీటుపాటున కుపయోగించునదే; కాని పంటకు నిమ్న)యోజనమైనదనుట.) బ్రాహ్మణులు చదువునను, క్షత్రియులు సామునను, వైశ్యులు ధనసంపదతోను, శూద్రులు ధాన్యసంపదతోను పొలుతురు = ఒప్పుదురు.

అలం. వ్యతిరేకము, క్రమము, శ్లేష.

ఉ. నీసరి యైన దేవతటినిం గలఁగించెద నీ వడంపుమా
నాసరి శేషపన్నగఫణానివహంబు నటంచు నప్పురిం
బాసలు సేసికొన్న [1]వన భాసిలు సాలశిఖాళి [2]ఖేయముల్
మోసమె యైన విష్ణుపదముం. బలిపీఠము ముట్ట నేటికిన్? 5

టీక. నీసరియైన = నీతో సమానముగ నున్న; దేవతటినిన్ = ఆకాశ గంగను; నా...హంబు = నాకు సమానమైన ఆదిశేషుని పడగల సమూహమును; అప్పురిన్ = ఆ యింద్రప్రస్థమున; బాసలు = ప్రతినలు - ఒడంబడికలు; సాలశిఖాళిఖేయముల్ = కోటకొమ్మలును, కందకమును; మోసమె యైనన్ = ప్రమాణములు చేసికొనుట యనృతమే యైనయెడల; విష్ణుపదమున్ = (కోట కొమ్మలు) దేవాలయములోని విష్ణుపాదమును, ఆకాశమును; బలిపీఠమున్ = (అగడ్త) దేవాలయములోని బలిపీఠమును, పాతాళమును; ముట్టనేటికిన్? = ఏల తాఁకవలెను? దేవాలయములోని బలిపీఠమును, విష్ణువుపాదమును తాకి ప్రమాణము చేయుట ప్రసిద్ధము. కోటకొమ్మలాకాశము నంటుచున్నవనియు, కందకము పాతాళమువఱకును వ్యాపించెననియు భావము. అలం. ఉత్ప్రేక్ష, శ్లేష.

---

1. గతి. 2. ఖేయమున్.

ఉ. రేలమృతాంశులోశశము రెమ్ముద మంచుఁ దలంచి జాళువా
మేలిపసిండిసోయగపుమేడల గుజ్జెనగూళ్లసందడిక్
బాలిక లుండి యావలఁ జనం గని చింతిలి 'వంటయింటికుం
దేలిది యొందుఁ బోఁగలదు నేటికి నే'మని యందురందులన్.

టీక. 'రేలు = రాత్రులు - రాత్రులందు; అమృతాంశులో శశము= చంద్రునియందలి చెవులపిల్లిని; రెమ్ముదము = పట్టి లాగుదము; అంచుక్ =అని; జాళువా...మేడలక్ = మేలిమి బంగారముచే అందమైన మేడలయందు; గుజ్జెనగూళ్లసందడిక్ = బొమ్మలపెండ్లి భోజనముల తొందరలో; చనక్ = (చంద్రుఁడు) గడచి పోఁగా; వంటయింటి కుందేలు = చేతికి సులభముగాఁ జిక్కఁగలది - తప్పించుకొని పోఁజాలనిది - (అట్టివానింగూర్చి మాటలాడుచో వంటయింటి కుందే లనునది వాడుకమాట.)

బాలికలు తమలో 'రాత్రి మనసౌధములమీఁదుగా చంద్రుఁడు పోవునపు డతని యొడిలోని కుందేటిని పట్టుకొంద' మని యని, ఆ సమయమున గుజ్జెనగూళ్లసందడిలో ఆమాట మఱచిపోయి, చంద్రుఁడు గడచిపోయిన పిదప విచారించియం 'నేఁడు పోయినఁ బోనిమ్ము; రేపు తిరిగి రాఁడా?' అని ధైర్యము వహించి యందురనుట. ఇంద్రప్రస్థములోని సౌధములు చంద్రమండలము నంటుచున్నవని భావము. అలం. అతిశయోక్తి, లోకోక్తి.

ఉ. పున్నమరేలఁ దత్పురముపొంతనె పో శిఖరాళి దాఁకి వి
చ్ఛిన్నగతిక్ సుధారసము చింది పయిం దిగవాఱి నంతనుం
డిన్నెల సన్నగిల్లు; నది నిక్కము గాదనిరేని యా పదా
ర్వన్నెపసిండిమేడలకు రాఁ బని యే మిల సౌధసామముల్?

టీక. పున్నమరేలక్ = పౌర్ణమిరాత్రులందు; పొంతనె = ప్రక్కనే; పోక్ = పోఁగా; శిఖరాళి = మేడల శిఖరముల గుంపు; విచ్ఛిన్నగతిక్ = (డెబ్బతగిలి) చితికిపోవుటవలన; సుధారసము, చింది = అమృతము కాఱి;

అంతనుండిక్ = ఆ పున్నమ మొదలుకొని; నెల = చంద్రుఁడు; పదా...మేడ లకుక్ = మేలిమిబంగారు మేడలకు; సౌధనామముక్ = సుధ (అమృత ము)తో సంబంధించిన 'సౌధములు' అను పేరులు; రాఁబనియేమి? = వచ్చుటకుఁ గారణమేమి?

విశే. చంద్రుఁడు సన్నగిల్లుట కాతనికి ఇంద్రప్రస్థమునందలి మేడల శిఖరములు తగిలి, అతనిలోని యమృతము వానిపయి కాఱుటయే కారణ మనియుఁ, బంగారువలన పచ్చనైన మేడలు 'సౌధము'లని పిలువఁబడుటకు వేఱు కారణము కానరాదనియుం వర్ణితము. అలం. నిరుక్తి.

ఉ. వేడుక నప్పురీహరుల వేగముఁ గన్గొని లేళ్లు గాడ్పుతోఁ
'గూడి చన స్వలెక్ష మనము; గూడఁగ నోపక యోడినట్టివా
రోడనివారి మోచు'టని యొద్దికఁ బండెము వైచి కూడ లే
కోడెనొ కాక మోయఁగఁ బ్రయోజన మే మనిలుం గురం
గముల్. 8

టీక. అప్పురీహరులవేగము = ఆ పట్టణములోని గుఱ్ఱము వడిని; గాడ్పుతోక్ = గాలితో; కూడి = కలిసి; కూడఁగనోపక = సమానముగా కలిసి, రాఁజాలక; ఒద్దికక్ = పొందికతో; ప్రయోజనమేమి? = హేతు వేమి? అలం. ఉత్ప్రేక్ష.

ఉ. చుట్టును గట్టియుండు నొకచో నెడమించుక లేకయుండఁ ద
త్పట్టణబాహ్యభూముల మదాపళమండల; మేమి చెప్ప? ని
ట్టట్టుఁ దెమల్ప రా కరిభయంకరమై దివితోడ [1]రాయు; నౌ
బెట్టనికోట గాదె గజబృందము లెందును రాజధానికిన్. 9

టీక. చుట్టును = నగరముచుట్టును; ఒకచోక్ = ఒక్కస్థలమునఁగూడ; ఎడము = అవకాశము - సందు; తత్ప...భూములక్ = ఆ యింద్రప్రస్థపు

1. రాయుచున్.

బయటిప్రదేశములందు; మదావళమండలము = ఏనుఁగులగుంపు; కట్టియుండుర్ = కట్టఁబడి యుండును; (గట్టి = శత్రువుల కభేద్యమగు దృఢత్వము అని కొందఱు.) తెనుల్పరాక = కదలింపఁజాలక; దివితోడ = ఆకాశముతో; రాయుర్ = ఒరయును; ర్కొర్ = అది యుక్తము. ఆ నగరమునందలి యేనుఁగులు మిక్కిలి యున్నతమనియు, అవి పట్టణపు బాహ్యప్రదేశమున నగరము చుట్టును ఉండఁగా, కోటకట్టినట్లున్నదనియు భావము.

విశే. ఇచట నగరము చుట్టును, బాహ్యప్రదేశమున సందులేక యుండుటయు, ఔన్నత్యముకల్గి, యతిభయంకరముగా, కదల్పసాధ్యముకాకుండుటయుం ఏనుఁగుల సమూహమునకును, కోటకును సమానధర్మములు.

ఉ. గాళకు లా పురీభటశిఖామణు లెక్కటియుక్కుతున్క; లా
భీలతరాశను ల్చిదిమి పెట్టిన బంటులు వైరి కెల్ల; బే
తాళుఁడు వచ్చి డగ్గఱిన-దబ్బర గా దొకదెబ్బ దీయఁగా
జాలుదు; రేమి చెప్ప మఱి సాదన నేటును సాహసంబులన్.

టీక. గాళకులు = దిట్టమైనవారు; భటశిఖామణులు=గొప్ప యోధులు; ఎక్కటి యుంక్కతున్కలు = సాటిలేని యుక్కుముక్కలైనవారు; వైరి కెల్లర్ = (జాత్యేకవచనము) శత్రువు లందఱికిని; ఆభీలతరాశనుల్ = మిక్కిలి భయంకరములైన పిడుగు లైనవారు; చిదిమిపెట్టిన బంటులు=చిదిపి, సరిసమానముగచేసిన పరిమాణము కలవారు; బేతాళుఁడు=మిక్కిలి భయంకరమైన పిశాచనాథుఁడు; దబ్బర,గాదు = అసత్యము కాదు; చాలుదురు=తగినవారగుదురు - సమర్థులగుదురు; సాదన = అభ్యాసమును; ఏటును=బాణప్రయోగకౌశలమును; సాహసమ్ముర్ = తెగువను; ఏమిచెప్పర్? = చెప్పుటకు సాధ్యముకా దనుట.

ఆ యూరిలోని వీరభటులు సాధనచే ఉక్కుతునకలయి యుండురనియం, ఒకరిపై దెబ్బతీయునపుడు పిడుగువలె ఉందురనియు, సాహసముపట్టి బేతాళునిఁగూడ దెబ్బతీయఁగలిగియుందురనియం భావము. అలం. క్రమము.

సీ. ఆరామసీమలయందు నుండి పవళ్లు
ముదమెసంగ వసంతుఁ డెదురుచూచు
మునిమాపుకడలఁ గ్రొన్ననవింటినెఱిజోదు
కేళిమందిరములకెలనఁ జూచుఁ
బ్రొద్దు వోయినవేళ రోహిణీప్రాణేశుఁ
డుదిరిమేఁడలమోఁద వెదకి చూచుఁ
దెలతెలవాఱంగ మలయగంధవహుండు
సోరణగండ్లలోఁ జొచ్చి చూచు

తే. నాపురివిలాసవతులయొయ్యారములకుఁ
గడు సొగసి వారిరాకలు కాచి కాచి
విరహులఁ గలంచువారె యివ్విధముగాఁగ
నున్నవారల నీక వేఱె యున్న నేల? 11

టీక. పవళ్లు=పగటివేళలందు; రూ. పగళ్లు. ఆరామసీమలయందుర్ = ఉద్యానప్రదేశములందు; వసంతుఁడు = వసంతర్తువు; ముదము, ఎసంగర్ = సంతోషము కలుగునట్లుగా; ఎదురుచూచుర్ ; మునిమాపుకడలర్ = ప్రదోష కాలములందు; క్రొన్ననవింటినెఱిజోదు=క్రొత్తపూవు విల్లుగాఁ గల యోధుఁడగు మన్మథుఁడు; కేళిమందిరములకెలనర్ = కేళీగృహములకడ; చూచుర్ = ఎదురుచూచుచుండును; ప్రొద్దుపోయినవేళర్ = నిశీథసమయమున; రోహిణీప్రాణేశుఁడు = రోహిణిభర్తయగుచంద్రుఁడు; ఉదిరిమేడలమోఁదర్ = బంగారపుసౌధములపయి; వెదకి, చూచుర్ ; తెలతెలవాఱంగర్ = ప్రాతఃకాలమునందు; మలయగంధవహుండు=మలయమారుతము; సోరణగండ్లలోర్ =గవాక్షములలో; చొచ్చి=ప్రవేశించి; చూచుర్ ; ఆపురి...యొయ్యారములకుర్ = ఆపట్టణములోని సొగసుకత్తెల విలాసములకు; కడుర్, సొగసి = మిక్కిలి, మోహించి; వారిరాకలు = వారివచ్చుటలను; కాచి, కాచి = మిక్కిలిగా

ఎదురుచూచి; విరహులక్, కలంచువారె = విరహిజనులను గలఁతపెట్టువారే; ఇవ్విధము, కాఁగక్ = ఈరీతిగా మాటిపోఁగా; ఇఁకక్ = ఈమీఁదక్; ఉన్న వారలక్ = మిగిలినవారిని; వేఱె యెన్న నేల? = వేఱే చెప్ప నేల? - వారినివేఱుగాఁ జేర్కొననక్కఱ లేదనుట.

తా. విరహోద్దీపనమును గలిగించి, వియుక్తులగు నాయికానాయకు లను గలఁతపెట్టు వసంతాదు లా యూరి యందకత్తెలనుఁజూచి, ముగ్ధులై వారి కొఱకై, వారు చరించు తావులయం దా యా సమయములందు నిరీక్షించు చుందురు. వసంతుఁడు పగటివేళ నుద్యానవనమునను, సాయంకాలమున మన్మథుఁడు కేళీగృహములందును, రాత్రివేళలఁ జంద్రుఁడు సౌధోపరిభాగమునను, దెల్లవాఱుజామున మలయమారుతము గవాక్షములదునుఁ బ్రవేశించియుం నా జవరాండ్రను జూతురు. నిశ్చలులగువారే ఇట్టి చిత్తవిభ్రాంతి నొందఁగాఁ దక్కినవారింగూర్చి, యిఁక చెప్పఁబనిలేదు. అలం. అర్థాపత్తి.

విశే. ఆయూరినాగరకస్త్రీలు పగట్లు పూలతోఁటలలోను, రాత్రిప్రథమ యామమును కేళీమందిరములందును, నిశీథమును సౌధముల మీఁదిభాగములం దును, తెల్లవాఱుజామును కిటికీలతోఁగూడిన గదులయందును గడపుదురనియం, నందలి తోఁటలు వసంతున కునికిపట్టులనియం, కేళీగృహాములు మన్మథనివాసము లనియఁ, రాత్రులు వెన్నెలచే సౌధోపరిభాగములు హాయిఁగూర్చుచుండు ననియం, ప్రభాతమున మందమలయానిలములు బాగుగ వీఁచుననియం భావము.

క. మగవానిని మగవాఁడును
మగువను మగువయును వలచు; మఱి యే మన న
న్నగరపురాజకుమారుల
జిగిబిగిసోయగము చెలులసింగారంబుల్. 12

టీక. మగ...మగవాఁడును = పురుషునిఁ బురుషుఁడును; మగువను= స్త్రీని; మగువయుఁ = స్త్రీయును; వలచుఁ = ప్రేమించును; జిగిబిగిసోయగము=

ఆపట్టణములోని కాంతిచే పొంకమగునందమును; చెలులసింగారంబుక్ = రాజ పుత్రికల శృంగారమును; మఱి, ఏమనక్? = వేఱే చెప్పఁబనిలేదు.

తా. లోకములో స్త్రీని పురుషుఁడును, పురుషుని స్త్రీయంను ప్రేమిం చుట సహజము. కాని అందగాండ్రగు నాయూరి రాజకుమారులలో మగ వారు మగవారిని ప్రేమింతురు; శృంగారవతులగు యువతులు యువత లను ప్రేమింతురు. కాఁగా, స్త్రీపురుషులు పరస్పరము ప్రేమింతురని వేఱుగఁ జెప్పఁబనియే లేదని యభిప్రాయము అలం. క్రమము, అర్థాపత్తియుఁ.

చ.పొలయలు [1]కల్‌వహించి వలపుల్ మొలిపించు పిసాళి గబ్బిగు
బ్బలజవరాండ్ర మైగగురుపాటున నేటికి వచ్చెనమ్మ! తాఁ
బిలువనిపేరఁటిం బనుచు బెగ్గిలి నాథులఁ గౌఁగిలింపఁగా
బొలుపుగనందుఁ బెండ్లినడుపుల్ నడపుక వలినాలితెమ్మెరల్.

టీక. వలపుల్, మొలపించు = మోహములు నంకురింపఁజేయునట్టి; పిసాళి...రాండ్రు = మనోహరములై బలిసియున్న స్తనములు గల యువతులు; పొలయలుకల్, వహించి = ప్రణయకోపములు పొంది; మైగగురు పాటునక్ = (మలయానిలము సోకుటవలనఁ గలిగిన) జలదరింపుచలన; తాక్ = ఈ మలయమారుతము; పిలువనిపేరఁటంబు = పిలువని పేరంటముగా; - పిలువ కుండఁగా ననుట. ఏటికి, వచ్చెనమ్మ?=ఎందుకు వచ్చినది? అనుచుక్ =అని పలు కుచు; బెగ్గిలి=బెదరి; నాథులక్, కౌఁగిలింపఁగాక్ =భర్తలను ఆలింగనము చేసి కొనునట్లుగా; అందుక్ = ఆ యింద్రప్రస్థమున; వలినాలితెమ్మెరల్ = చల్లనిపిల్ల వాయువులు; పెండ్లినడపుల్, నడపుక్ = పెండ్లిరాయబారములను జరుపును - అనఁగా స్త్రీపురుషులను గూర్చుననుట.

తా. ఆ పట్టణమున ప్రేమ విషయముగా భర్తలపై యువతీమణులు కోపించి, భర్తల యనునయమున శాంతింపకపోఁగా తమబింకమును సాగనీయక

---

1. కాని యున్నపువ్వబోణులు ఖండితనాయికాలలా, మలు మదిని య్యకోల్ వలయు మానినులే.

భర్తలకు లొంగునట్లు చేయు మలయమారుతములు వీచి, ఆ యువతుల ధైర్యము పోగొట్టి తమయంత నాయకులను గౌగిలించుకొనునట్లుగా జేయును. అప్పు డా యువతులు 'ఈచల్లని పిల్లవాయువులు మనము కోరకుండగనే వీల వచ్చిన వమ్మా!' అని నిందించుచునే భర్తలను గౌగిలింతురు. ఈరీతిగా నచట మలయ మారుతములు ప్రణయకోపవశులైన నాయికానాయకుల కోపములను బోగొట్టి యిరువురినడుమను రాయబారములు నడపి, వారు కలిసికొనునట్లు చేయును. [పిలుపులేకుండగనే ఎవరైన వచ్చినచో 'పిలువనిపేరంటము' అనుట ప్రసిద్ధము.]

అలం. లోకోక్తి.

[ఈ పద్యమున 'పొలయలు కానియున్న పువ్వుబోడులు, ఖండితనా యికాలలామలు, మదినియ్యకొల్వలయు మానినులు' అను పాఠము కలదు. ఆ పాఠమున 'మై గగురుపాటున' అను విశేషమును దెల్పు పదము లుప్తమగును; పయి ముత్తెఱగుల నాయికలును కోపనలే యగుటవలన వేర్వేఱుగా జెప్పుట అనావశ్యకము.]

ఉ. ప్రాయపు[1]నాయకు ల్వెలనెపాన నెగాదిగఁ జూడ నేర్పు లా
రా యివి దండ మీఁద కొసరం దొరఁకొంటిరి మంచి
సాములే, పో యటు లైనచో సరసము ల్గద మీఁ కిపు
డంచు నప్పారిం, గాయజుతూపు లమ్ముదురు కందువమాటలఁ
బుష్పలావికల్. 14

టీక. ప్రాయపునాయకుల్ =వయసుకాండ్రగు విటులు; వెలనెపాన = వెల యడుగుట యను మిషతో; పుష్పలావికలు = పూవులనమ్ము పడఁతులు; 'నేర్పులారా, యివి! = (ఇని విటులంగూర్చి యన్న మాటలు) ఈ పరిశీలన లెంత నేర్పుగా నున్నవి? (లేవని వాచ్యము; ఉన్నవని యర్థాంతరము.) దండ మీఁదఁ గొసరం దొరకొఁటిరి = పూలమాలపైఁ గొసరుటకు సిద్ధపడితిరి.

---

1. గాయకుల్.

(కైదండ ఆలింగనము నభిలషించినట్లు సూచించితిరి.] మంచిసాములే!=మంచి దొరలే! (మంచి నాయకులే!); అటులైనచోక్ = దండనే కొసరిచ్చునెడల. (ఆలింగనమును మీ కిత్తుమేని); సరసముల్ = చవుకయినవి. (సరసోక్తులని యర్థాంతరము) అంచుక్ = అని పలుకుచు; కందువమాటలక్ = నేరుపు మాటలతో-(చమత్కారపుమాటలతో). కాయజుతూపులు = మన్మథుని బాణములను; అమ్ములదురు. ఆ యమ్ములలోఁ బూఫులమ్ము పడఁతులు కూడ చమత్కార ముగ మాటలాడుచుఁ గోడెగాండ్ర మనములఁ జూఱగొందురని భావము.

[ఇచట 'ప్రాయపుగాయకుల్' అను పాఠము కొన్ని ప్రతులలోఁ గాన వచ్చుచున్నది. గాయకులనఁగా కొనువారనియు నర్థమీయఁబడినది. అది సరి యైన అర్థము కాదు. గాయకు లనఁగా 'చతురు'లని చెప్పిన చెప్పవచ్చును.]

సీ. గొప్పలై మిన్నందు చప్పరా లెక్కి లాఁ
గులు వెచుచోఁ జంద్రకళ లనంగఁ
గనకంబు వర్షించు ఘనుల మ్రోల నటించి
మెఱయుచోఁ దొలకరి మెఱపు లనఁగ
మాటికిఁ జూపరమది కాసఁ గొల్పుచోఁ
బ్రతిలేని బంగారుప్రతిమ లనఁగఁ
గుపితనాథులఁ గూర్మిఁ గొసరుజంకెన నాటఁ
గనుచో మరు[1]నివిశిఖము లనంగఁ

తే. జెలఁగి యింపుగ నగఁ బాడఁ జెప్పఁ జదువ
వలవ వలపింప నేర్చిన యలరుఁబోండ్లు
విపుల భరత కళాశాస్త్ర నిపుణులైన
బిరుదుపాత్రలు గలరు తత్పురమునందు. 15

---

1. శిలీముఖము.

టీక. గొప్పవై = పెద్దవయి; మిన్ను అందు=ఆకాశమునంటుచున్న; చప్ప రాలు=ఊప్పరిగలను; రూపాం-చప్పరములు; ఎక్కి; లాగులు, వైచుచోన్ = పలిటీలుకొట్టునపుడు; చంద్రకళలు, అనంగన్ - చంద్రలేఖలో యనునట్లుగను. [నట్టువకత్తెలు చంద్రకళలవలె నందముగా నుండి ఎత్తయి, ఆకాశమునఁ జంద్ర సమీపమున నుండుటచేఁ జంద్రకళలుగా నుత్ప్రేక్షింపఁడిరి.]కనకంబు, వర్షించు= బంగారమును గురిపించు [మెఱుపుల పఱుమున సస్యములకు బంగారువంటి వర్ష మును గురియునట్టి] ఘనుల మ్రోలన్ = గొప్పవారియెదుట. [మెఱుపుపఱు మున మేఘములయెదుట.] నటించి = నాట్యముచేసి; మెఱయించోన్ = తళ తళలాడునపుడు; తొలకరిమెఱుపులు, అనఁగన్ = తొలికారులందలి (కొత్త) మెఱుపులో అనునట్లుగను.[మెఱుపులవలె నందమైన యాఁటకత్తెలు ఘనులచెంత (మేఘములదాఁపున) నున్నందున మెఱుపులుగా నుత్ప్రేక్షింపఁబడిరి.] మాటికిన్ =మాటిమాటికిని; చూపఱిమదికిన్ = చూచువారి మనస్సునకు; ఆస గొల్పుచోన్ = ఆశకలిగించునపుడు; ప్రతిలేని = సాటిలేని; బంగారుప్రతి మలు, అనన్ = బంగారుబొమ్మలు (అందకత్తెలు) అనునట్లుగను; [బంగారు బొమ్మ మాటిమాటికిని మనస్సునాకర్షించునట్లు, ఆయాఁటకత్తెలును క్షణక్షణము నకును మనస్సునాకర్షించుటచే, బంగారుప్రతిమలుగా నుత్ప్రేక్షింపఁబడిరి.] కుపితనాథులన్ = కోపించిన నాయకులను; కూర్మిన్, కొసరు = స్నేహమును వేఁడుకొను; జంకెన = బెదరింపు; నాటన్ = మనస్సులో నాటుకొనునట్లుగా; కనుచోన్ = చూచునపుడు; మరునివిశిఖములనంగన్ = మన్మథుని బాణము లనునట్లుగను; [మదనుని బాణములు గాఢముగ నాటుకొనునట్లుగా నీయాఁట కత్తెలును మనస్సును గొంత బాధించి ప్రేమ గలుగఁజేయుటచే, మన్మథుని బాణములుగా వా రుత్ప్రేక్షింపఁబడిరి.]

చెలఁగి = ప్రకాశించి; ఇంపుగనగన్ = ఇంపుకలుగునట్లుగా; (లేదా-ఇంపుగ, నగన్ = నవ్వుటకును) పాడన్ = పాడుటకును; చెప్పన్ = సంభాషించుటకును; చదువన్ = పఠించుటకును; వలవన్ = ప్రేమించుటకును; వలపింపన్ = ప్రేమించునట్లు చేయుటకును; నేర్చిన; అలరుఁబోఁడు =

కుసుమకోమలలైన యవతులు; విపుల.. నిపుణులు = నాట్యశాస్త్రమునందును, కామకళాశాస్త్రమునందును గొప్ప నేర్పు కలవారు; ఐన, బిరుదపాత్రలు= అయినట్టి, పేరు పొందిన ఆటకత్తెలు; తత్పురమునందుఁ = ఆ యింద్ర ప్రస్థమునందు; కలరు.

తా. నాట్యకళయందును, కామకళయందును ఆఱితేఱిన వేశ్యలానగర మునఁ గలరు. వా రుప్పరిగలపయి నాట్యముచేయునపుడు చంద్రకళలా అని పింతురు; లెక్కలేని బంగారమును కట్నముగా నొసఁగు పెద్దలయెదుట నాట్య మాడుచో మెఱుపులపగిది మెఱయుదురు. చూచువారిమనస్సులను బంగారు బొమ్మలవలె నాకర్షింతురు. ప్రణయకోపవశులైన నాయకులకుఁ బ్రేమను గలి గించునపుడు మదనుని వాఁడిబాణములా యనునట్లుందురు; వారు గానమునను, ప్రసంగమునను, పఠనమునను, ప్రేమించుటలోను, ప్రేమింపఁజేసి కొనుటలోను గూడ మిక్కిలి నేర్పుకలవారు. అలం. ఉత్ప్రేక్ష, ఉదాత్తము.

సీ. అతివినోదముఁగాఁగ రతుల మెప్పించు నీ
పచ్చలకడియాలపద్మగంధి
చక్కెరమో విచ్చి చవులఁ దేలించు నీ
ముత్యాలకమ్మలముద్దులాడి
తృణముగా లోఁజేయు నెంతటివాని నీ
నీలాలముంగఱనీలవేణి
వెలలేనిపొందిక విడివడి మెఱయు నీ
కెంపులబొగడలకీరవాణి

తే. యనుచుఁ దమలోన నెఱిజాణతనము మీఱ
వారకాంతామణులమేలువార్త లెల్ల
[1]వెన్నెలబయళ్లఁ గేలి గావించి నగుచు
విటులు విహరింతు రప్సరి వీథులందు. 16

---

1. దెలుపుచును వెన్నెలబయళ్లఁ గలసి.

టీక. ఈ పచ్చల.. గంధి = పచ్చలుతాపిన కడియములు గల యీ యందకత్తె; అతిశినోదముగాఁగన్ = మిక్కిలి వినోదము కలుగునట్లు; రతులన్, తేలించున్ = పొందికలచేఁ దృప్తిని పొందించును. [రతి యనఁగా రత్నముల తూనికలో నొక యెత్తు కావున - పచ్చలకడియములు కల సొగసులాఁడి రతులతూనికచేతను మెప్పించుననని భావము] ఈ, ముత్యాల...ముద్దులాఁడి = ముత్యాలతోడి చెవికమ్మలు కల యీ ముద్దుగుమ్మ; చక్కిఱి మోవిచ్చి = మధుర మైన యధరమునిచ్చి [చక్కిఱి మోవు+ఇచ్చి - చక్కిఱి మోయైన యధరము నిచ్చి - అనియు నర్థాంతరము,] చవులన్ = రుచులచేత, కాంతివిశేషముచేత; తేలించున్ = తృప్తినొందించును. [అమె ముత్యాలకమ్మలు కలదగుటచేఁ జవ్వులచేతనువలె, ముత్యాలకాంతివిశేషమునను మెప్పింపఁజేయునటఁట.] ఈ నీ లాల...వేణి = నీలములచేఁ దయారైన ముక్కిఱి కలిగియున్న యీ నల్లని జడ కల యువతి; ఎంతటివాఁడన్ = ఎట్టివానినైనను; తృణముగాన్ = గడ్డి పోచవలె; లోఁజేయున్ = స్వాధీనపఱచుకొనును. [నీలమునకుఁ దృణము నాకర్షించుశక్తి కలదు: కావున నీమె నీలాలమ్ముంగఱి కల దగుటవలన తృణము నాకర్షించునని ధ్వనితము.] ఈ కెంపుల...వాణి = కెంపులు తాపిన బొగడలు కల యీ చిలుకపలుకులచిన్నది; వెలలేని పొందికన్ = వెలపెట్టరాని కూడికచేత; విడి, పడన్ = ఎఱుపు (అనురాగము) వ్యాపించునట్లు; మెఱియున్ = ప్రకాశించును. [పద్మరాగపుబొగడలు కలదగుటచే గొప్పకూర్పుచే మిగుల తళతళకాంతు లీనునని యర్థాంతరము.]

అనుచున్ = అని పలుకుచు; తమలోనన్ = తమలోఁదాము; నెఱి జాణతనమ, మీఱిన్ = నిండునేర్పుతీతన మధికముకాఁగా; వారకాంతా... లెల్లన్ = బోగముపడఁతులఁగూర్చిన సుగుణవిశేషముల నన్నిఁటిని; గేలిగా వించి = ఎకసక్కెములాడి; నగచున్ = నవ్వచు; అప్పురిన్ = ఆనగరమున; వీథులందు; ఏటులు = పల్లవ్రలు; వెన్నెలబయళ్లన్ = నిండువెన్నెలలందు; విహరింతురు = తిరుగుదురు.

తా. ఆయూరిలోని వీటులు పెన్నెలరాత్రులందు వీథులలోఁబచారు చేయించు, ఆ యా సౌధములపైనుండి తమకుఁగన్పించు కామకళావిదుషీమణు లగు నట్టువకత్తెలను పెక్కువగల వర్ణింతురు. వారు 'పచ్చలకడియాలముగుద రతుల మెప్పించు' ననియు, 'ముత్యాలకమ్మలమువిత చక్కెర మోవిచ్చి చవులఁ దేలించు' ననియు, 'నీలాలముంగఱగలయువతి యెంతటివానినిగాని తృణమువలె స్వాధీనపఱచుకొను' ననియు, 'కెంపుబొగడలుగల జవ్వని వెలపెట్టరానిపొంది కచే మెఱయు' ననియు, నాయాజివ్వకులఁజూచి గేలిసేయుచుందురు. అలం. శ్లేష, ఉదాత్తము.

తే. పోఁకమ్రాఁకులమహిమ కప్పురపుటనఁటి
యాకుఁదోఁటలసౌభాగ్య మందె కలదు;
ప్రబలుమౌక్తికసౌధసంపదలమహిమ
వీటిరహి మెచ్చనలయుఁబో వేయునోళ్లఁ. 17

టీక. పోఁకమ్రాఁకులమహిమ = పోఁకచెట్లసమృద్ధి; కప్పుర...సౌభాగ్యము = కర్పూరపుటరఁటిచెట్లతోఁ గూడిన మొక్కతోఁటల గొప్పతనము; అందె = ఆ నగరమునందే; కలదు. మౌక్తికసౌధసంపదలమహిమ = ముత్యాల మేడలయాధిక్యము; ప్రబలున్ = (అందు) ఎక్కువగా నుండును. వీటిరహిన్ = ఆ నగరముయొక్క మేలిమిని; వేయునోళ్లన్ = వేయి విధములుగా; మెచ్చ వలయుఁబో = కొనియాడవలెనుగదా!

తా. ఆ యింద్రప్రస్థమున పోఁకతోటలు, కర్పూరపుటరట్టుగల తోఁటలు, ముత్యాలమేడలు విరివిగా నుండి శోభఁగూర్చుచుండును. ఆ నగరపు మేలిమిని వర్ణనచేయ నలవికాదు.

ఆపట్టణపుశోభను వర్ణించుటకు వేయి నోళ్లు గల ఆదిశేషుఁడే సమర్థుఁడని యభిప్రాయము.

విశే. ఈపద్యమునందలి పదములననుసరించి పోఁకలయొక్కయు, ఆకుల యొక్కయు, ముత్యపుసున్నముయొక్కయు కూడికచే మేలైన తాంబూలపు

రుచి అది వేసి.కొనునోటికిఁగాక వేఱునోటికిఁ దెలియదను నర్థాంతరమ ప్రస్తుతము ధ్వనితమగుచున్నది. వీటిరహి = నానా - పట్టణపు మేలిమి - తాంబూలపు గొప్పతనము.

ఉ. ఆణి మెఱుంగుము త్తెపుటొయారపు మ్రుగ్గులు రత్న దీపికా
శ్రేణులు ధూపవాసనలు హృద్యనిరంతర వాద్యఘోషముల్
రాణిఁ బొసంగఁ బ్రోలు మిగులం గనువిం దొనరించు నిత్యక
ల్యాణముఁ బచ్చతోరణము నై జను లందఱు నుల్లసిల్లఁగన్.

టీక. ఆణి...మ్రుగ్గులు = గుండ్రమై మిలమిలలాడు ముత్యాలచే నందమైన మ్రుగ్గులు; రత్నదీపికాశ్రేణులు = రత్నమయదీపముల పంక్తులు; ధూప వాసనలు = ధూపములయొక్క పరిమళములు; హృద్య...ఘోషముల్ = మనోహరములై, ఎడతెగక మ్రోగు వాద్యములధ్వనులు; రాణిన్, బొసంగఁ = అందముఁగలిగింపఁగా; ప్రోలు = పట్టణము - ఇంద్రప్రస్థము; నిత్య...తోరణ మునై = నిరంతరము శుభములు కలదియు, (శుభసూచకములగు మామిడి చిగుళ్ల) తోరణములు కలదియునయి; జనులందఱున్ = ప్రజలందఱును; ఉల్ల సిల్లఁగన్ = సంతోషింపఁగా; మిగులన్ = మిక్కిలి; కనువిందు, ఒనరించున్ = కన్నులపండు వొనర్చును.

తా. ఇంద్రప్రస్థము ముత్యాలమ్రుగ్గులతోను, రత్నదీపికలతోను, అగరు మున్నగు సువాసనద్రవ్యముల పరిమళములతోను, మంగళతూర్యధ్వనుల తోను సర్వదా విలసిల్లుచు ప్రతిదినము శుభకార్యము లొనర్చుచు 'నిత్యకల్యాణము, పచ్చతోరణము' నయి కలకలలాడుచుండును. కావున నందలి జను లెల్లపుడును ఎక్కువగ సానందించుచుందురు.

'నిత్యకల్యాణము - పచ్చతోరణము' అనునది లోకోక్తి; కాన నిందు లోకోక్తి యలంకారము.

ఉ. ఆ పుర మేలు మేలు బళి యంచుఁ బ్రజల్ జయ వెట్టుచుండ
నా,జ్ఞా పరిపాలనవ్రతుఁడు శాంతిదయాభరణుండు సత్యభా

పాపరతత్త్వకోవిదుఁడు సాధుజనాచరణుండు దానవి
ద్యాపరతంత్రమానసుఁడు ధర్మతనూజుఁ డుదగ్రతేజుఁడై.

టీక. ఆజ్ఞాపరిపాలనవ్రతుఁడు = (తానొనర్చిన) నియమమును పాలించుటయే దీక్షగాఁ గలవాఁడును; శాంతిదయాభరణుండు = శాంతియు, దయయు నగలుగాఁ గలవాఁడును; సత్య...కోవిదుండు = సత్యవాక్పాలనము యొక్క యథార్థము నెఱిఁగినవాఁడును; సాధుజనాచరణుండు = మంచివారి నాదరించువాఁడును; దాన...మానసుఁడు = త్యాగమను విద్యయం దాసక్తమగు మనస్సు కలవాఁడును అగు; ధర్మతనూజుఁడు=యమధర్మరాజుపుత్రుఁడగు యుధిష్ఠిరుఁడు; ఉదగ్రతేజుఁడై = గొప్ప తేజస్సు కలవాఁడై; మేలు; భళి; అంచున్ = అని పలుకుచు; ప్రజల్ = జనులు; జయపెట్టుచుండగాన్ = జయజయధ్వనులు చేయుచుండఁగా; (పడ్వాదులు పరంబగునపుడు మువర్ణకము నకు లోప, పూర్ణబిందువులు విభాషనగును. జయము+పెట్టు = జయపెట్టు) ఆ పురము = ఆ యింద్రప్రస్థమును; ఏలున్ =పాలించుచుండును.

తా. జనులందఱును తనవిజయమును ప్రశంసించుచుండఁగా పాండవాగ్రజుఁడగు ధర్మరాజా యింద్రప్రస్థమును పాలించుచుండును; అత్తఁడు తానేర్పఱిచిన నియమములను దప్పక నడచుచుండును; శాంతియుతుఁడు; దయానిధి; సత్యవాక్పరిపాలనదక్షుఁడు; దీనజనరక్షకుఁడు; గొప్ప త్యాగము చేయువాఁడు; తేజశ్శాలి. అలం. ఉదాత్తము.

శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు; ప్రియవక్తృత్వంబుకాణాచి; విద్యావైదుష్యముదిక్కు; ధర్మమునకుం దార్కాణ; మర్యాదకున్, తా; వౌచిత్యముజీవగట్టి; హితశిష్టవ్రాతసంతోషణశ్రీవజ్రాంగి; యజాతశత్రుఁడు మహీభర్తృత్వాత్తుఁడే చూడఁగన్.

టీక. దేవ...ప్రోవు = దేవతలయెడను, బ్రాహ్మణులయెడను గల భక్తియొక్క ప్రోగయినవాఁడు; ప్రియ...కాణాచి = ప్రియముగా మాటలాడు

టకు చిరనివాసస్థానమగువాఁడు; విద్యా...దికుక్ = విద్యయందలి నేర్పునకు మేర యగువాఁడు; ధర్మమునకుఁ ; తారాక్ష=దృష్టాంతమగువాఁడు; మర్యాదకుఁ = గౌరవమునకు; తావు = స్థానమైనవాఁడు; ఔచిత్యముజీవగట్టి = ఉచిత ప్రవర్తనమునకు ముఖ్యాధారమైనవాఁడు; హిత...వజ్రాంగి - హిత = మేలుకోరువారియొక్కయు; శిష్ట = ధర్మనిరతులయొక్కయు; వ్రాత = సమూహముయొక్క; సంతోషణ = సంతోషింపఁజేయుటయును; శ్రీ = సంపద; వజ్రాంగి = వజ్రకవచముగాఁ గలవాఁడు - హితులను, శిష్టులను లెస్సఁగ నానందింపఁజేయువాఁడనుట; (అగు) అజాతశత్రుఁడు = పుట్టని శత్రువులు కలవాఁడు—ధర్మరాజు; చూడఁగఁ = ఆలోచింపఁగా; మహీభృన్నాథుఁడే?= సాధారణమైన రాజా? కాఁడనుట.

తా. ధర్మరాజునకు దేవతలయెడను, బ్రాహ్మణులయెడలను భక్తిమెండు. ఆతఁడు ప్రియముగ మాటలాడును; విద్యలో దిట్ట; ధర్మపరిపాలనమున సమర్థుఁడు; గౌరవమునకు నిలయమైనవాఁడు; ఔచిత్యమును బాగుగా గుర్తెఱిఁగినవాఁడు; హితులను, శిష్టులను సంతోషపెట్టువాఁడు; శత్రువుఁడన్నవాఁడు లేని సర్వసముఁడు; ఆతఁడు సామాన్యరాజులలోఁ జేరఁదగినవాఁడు కాఁడు.

విశే. రాజులందఱు ఐశ్వర్యవంతు లగుటచే నిర్విచారముగఁగూర్చుండి, క్రమధర్మములను మఱచి, మహీభృత్తులవలె (కొండలవలె) నొకచోటనే యుండి సోమరులై యుందురనియు, ధర్మరాజు విశేషగుణవిశిష్టుఁడగుటవలన నట్లు మహీభృత్తువలె నుండఁడనియుం విశేషార్థము సూచితము. మహీభృత్తు = నానా. రాజు, పర్వతము.

సీ. అవలఁబోయిన వెక్కనాఁడు లెన్నఁడు లేదు
మొగముముందఱి నంట మొదలెలేదు
మనవి చెప్పినఁ జేయకునికి యెన్నఁడు లేదు
కొదవగా నడుపుట మొదలె లేదు

చన విచ్చి చొక చేసినది యెన్నఁడు లేదు
పదరి హెచ్చించుట మొదలె లేదు
మెచ్చినచోఁ గొంచె మిచ్చు టెన్నఁడు లేదు
మొకమిచ్చకపుమెచ్చు మొదలె లేదు
తే. మఱియుఁ దొల్లిటిరాజులమహిమ లెన్న
నితఁడె పో సార్వభౌముఁ డప్రతిముఁ డనఁగఁ
బ్రజలఁ బాలించె సకలదిగ్భాసమాన
కీర్తివిసరుండు పాండవాగ్రేసరుండు. 21

టీక. అవలఁ...నాడుట = తన యెదుటనుండి దూరముగాఁ బోయిన పిదప (అట్టివానినిగూర్చి) పలుకుట - నిందించుట; ఎన్నఁడు = ఎప్పుడును; లేదు; మొగమునందఱి నంట = ముఖమెదుట నిందించుట; మొదల లేదు = తొలుతనే లేదు. [పరోక్షమునందును నిందింపనివాఁడు ప్రత్యక్షమున నిందించుట యసంభవమని యభిప్రాయము]. మనవిచెప్పినఁ = ఏదైన విన్నవించిన యెడల; చేయకునికి = చేయకయుండుట; ఎన్నఁడు, లేదు; కొదవగాఁ, నడపుట = కోరినదానికిఁదక్కువగా నిచ్చుట; మొదలె, లేదు; చనవు, ఇచ్చి = ఎక్కువ పరిచయము నొసఁగి; చొకచేసినది = చులకనగాఁ జూచుట; ఎన్నఁడు, లేదు; పదరి = తొందరపడి; హెచ్చించుట = పెద్ద యధికారమొసఁగుట; మొదలె, లేదు. [ధర్మజున కందజీయెడ ప్రేమ యుఁన్నను, ఎవ్వరిని చనవుచేసి, చులకనగాఁ జూడఁడు; అట్టిచనవునకుసరించి, అనాలోచితముగఁ బెద్ద పదవుల నొసఁగుట ఆసలే యతనికిఁ గిట్టదని భావము] మెచ్చినచోఁ = (తాను) మెచ్చుకొన్నచో; కొంచెము, ఇచ్చుట = (ఇతరులకు) కొదవగా నిచ్చుట; ఎన్నఁడు, లేదు; మొకమిచ్చకపుమెచ్చు = ముఖప్రీతిగా కొనియాడుట; మొదలె, లేదు. [ధర్మరాజెవ్వరినైనను ముఖప్రీతికయి మెచ్చుకొనక యథార్థముగనే మెచ్చుకొనును. అట్టియెడ దానికిఁదగినట్లుగా నతనికి గొప్ప బహుమానములిచ్చునని భావము.]

మఱియంక = ఇంక; తొల్లింటి...మహిమలు = పూర్వకాలపురాజుల గొప్పతనములు; ఎన్నక = లెక్కింపగా; అప్రతిముఁడు = సాటిలేనివాఁడగు; సార్వభౌముఁడు = చక్రవర్తి; ఇతఁడెపో = ఇతఁడే గదా; అనఁగ = అని చెప్పఁబడునట్లుగా; సకల...విసరుండు = సమస్తదిక్కులయందును ప్రకాశించుచున్న కీర్తిసమూహము కలవాఁడు (అగు); పాండవాగ్రేసరుండు = పాండవులలో జ్యేష్ఠుఁడగు ధర్మరాజు; ప్రజలక, పాలించెక = ఏలెను.

తా. ధర్మరాజు ప్రత్యక్షముగఁగాని, పరోక్షముగాఁగాని యితరులను పల్లెత్తుమాట అని యెఱుఁగఁడు. ఎవరేమి మనవిచేసినను తగినరీతిని వారిపనిని నెఱవేర్చునుగాని, మొగమాటుడుపుగా కొంతపనిచేసి విడువఁడు; ఎక్కువ పరిచయము నిచ్చి యితరులను చులకనగాఁ జూచుటకాని, త్వరపడి పెద్దపదవులిచ్చుటగాని యెఱుఁగఁడు. ముఖప్రీతిగా నెవ్వరిని మెచ్చుకొనఁడు; మెచ్చుకొనిన యథార్థముగ మెచ్చుకొనును; మెచ్చుకొన్నమీఁద గొప్పగా గౌరవించును. ఇదివఱకు భూమిని పాలించిన రాజులందఱియెడ నిట్టి గుణములు లేనందున సాటిలేని చక్రవర్తి యీతఁడే యని ప్రజలు మెచ్చున ట్లీతఁడు పాలించెను. అతనికీర్తి నలుదిక్కులను వ్యాపించి మిగుల ప్రకాశించుచుండును. అలం. ఉదాత్తము.

సీ. ఎంత లెస్సగ నున్న నంత వేడుకె కాని
ప్రజలకల్మి కసూయపడుట లేదు
తనుఁ గొల్వవలె నంద ఱను ప్రియంబే కాని
మానిసి వెగ టించు కెన లేదు
నిచ్చ వేఁడిన నర్థి కిచ్చు చిత్తమె కాని
మునుపింత యిచ్చితి ననుట లేదు
రేవగల్ ధర్మ మార్జించుదృష్టియె కాని
న్యాయంబు దప్పిననడక లేదు

తే. కలఁడె యిటువంటిరాజు లోకమున నెందు
జలధివలయిత వసుమతీ చక్ర మెల్ల
నేలవలె శాశ్వతముగాఁగ నీ ఘనుండె
యేల వలె నన్యు లన నాన్నృపాలుఁ డలరు. 22

టీక. ఎంత, లెస్సగన్, ఉన్నన్=(ప్రజలు) ఎంత బాగుగా ఉండిన; అంత, వేడుకె, కాని=అంతసంతోషమే కాని; ప్రజలకల్మికిన్ = ప్రజలసంపదకు; అసూయపడుట లేదు. అందఱు; తనుగొల్వవలెను=తన్ను సేవింపవలెను - తనచుట్టును చేరి యుండవలెను; అను, ప్రియంబే కాని=అను కోరికయేకాని; మానిసివెఱటు = మనుష్యులబాడ కిట్టకుండుట; ఇంచుకైనన్, లేదు = కొంచెమైనను లేదు. నిచ్చ = నిచ్చలు - ఎల్లపుడును; వేఁడిన యర్థికిన్ = ప్రార్థించు యాచకునకు; ఇచ్చు, చిత్తమె కాని = ఈయవలెనను నభిప్రాయమే కాని; మూలుపు = ఇంతకుఁబూర్వము; ఇంత = ఈమాత్రము ఇచ్చితిని; అనుట, లేదు = అని గడపిపుచ్చుట లేదు. రేపగల్=రాత్రింబగల్లు; ధర్మ...కాని= ధర్మమును సంపాదించు తలంపే కాని; న్యాయంబు = న్యాయమును - నీతిని; తప్పినన్నడక = విడిచిన ప్రవర్తనము; లేదు. "ఇటువంటిరాజు = ధర్మరాజువంటి ప్రభువు; లోకమునన్ = ప్రపంచమున; ఎందున్ = ఏయెడనైనను; కలఁడె? = ఉన్నాఁడా? - లేఁడనుట; జలధి...చక్రము = సముద్రముచేఁ జుట్టుకొనఁబడి యున్న భూమండలమును; ఎల్లన్ = అంతటిని; ఈ ఘనుండె = ఈ యుత్తముఁడే; శాశ్వతముగాఁగన్ = స్థిరముగా; ఏలవలెన్ = పాలింపవలెను; అన్యులు = ఇతరులు - ఇతరప్రభువులు; ఏల, వలెను? = ఎందుకుఁగావలెను? - అక్కఱలే దనుట. అనన్ = అనునట్లుగా; ఆ నృపాలుఁడు=ఆ ధర్మరాజు; ఉండెన్.

తా. సహనశీలుఁడగు ధర్మజుఁ డితరులు సంపదలతోఁ దులతూఁగిన మిగుల సంతసించును; ప్రజలందఱును దనదగ్గఱకు వచ్చుచుండవలెనని కోరును.

ఎవ్వరెన్నిసారులు యాచించినను వారికోరికలను నెఱవేర్చును; సర్వదా ధర్మ మార్జించుటయందే మనస్సునుంచును. 'భూలోకమున నెచ్చట నిట్టిరాజు లేడు; ఇతఁడే భూమిని శాశ్వతముగా పాలించవలె' నని ప్రజలందఱును పల్కు చుందురు.

నిశే. భూమివసువతి - ధనసమృద్ధము-అగుటకు గావలసిన వర్షమునకు మేఘమాధారము. ఆ యంశము "ఈఘనుఁడె జలధివలయితవసుమతీచక్ర మెల్ల నేలవలె" ననుదానిచే సూచించఁబడినది.

ఉ. కోప మెకింత లేదు; బుధకోటికిఁ గొంగుఁబసిండి; సత్యమూ
రూపము; తారతమ్యము లెఱుంగు; స్వతంత్రుఁడు నూతన
ప్రియాటోపము లేని నిశ్చలుఁ; డిటుల్ కృతలక్షణుఁడై
చెలంగఁగా, ద్వాపరలక్షణుం డనఁగ వచ్చునొకో యల ధర్మ
నందనున్. 23

టీక. కోపము; ఒకింత = కొంచెమైనను; లేదు. బుధకోటికి = విద్వాం సుల సమూహమునకు; కొంగుపసిండి = కొంగునఁగట్టిన బంగారము - అట్టివాఁ డనుట: బుధకోటి కోరినదెల్ల ఇచ్చువాఁడని యర్థము; సత్యమూ, రూపము = మూర్తీభవించిన సత్యము. తారతమ్యములు, ఎఱుంగున్ = ఎక్కువ తక్కువల వ్యత్యాసముల నెఱుఁగును. స్వతంత్రుఁడు = స్వేచ్ఛకలవాఁడు - ఇతరులపై ఆధారపడనివాఁడు; నూతన ... నిశ్చలుఁడు = కొత్తదానియం దిష్టమును నాడంబరము లేని స్థిరస్వభావము కలవాఁడు; (ఇచట కర్త - ధర్మరాజు) ఇటుల్ = ఈరీతిని; కృతలక్షణుఁడై = ప్రసిద్ధగుణములు కలవాఁడై - కృత యుగధర్మములు కలవాఁడై; చెలంగఁగాన్ = వెలయఁగా; అల, ధర్మనందనున్ = ఆ ప్రసిద్ధుఁడగు ధర్మరాజును; ద్వాపరలక్షణుండు = సందిగ్ధమగు ధర్మము కలవాఁడు - ద్వాపరయుగధర్మములు కలవాఁడు; అనఁగ వచ్చునొకో !=అని చెప్పవచ్చునా? - చెప్పరాదనుట.

తా. కోపము లేకుండుటయు, పండితులపాలిటి కొంగుబంగారమగు టయు, సత్యము పల్కుటయు, మంచిచెడ్డల వివేకము కలిగియుండుటయు, స్వాతంత్ర్యము కలిగియుండుటయు, కొత్తప్రియమునెడ మోజులేకుండు టయు, నిశ్చలముగ నుండుటయు కృతయుగమున నుండువారి లక్షణములు. ధర్మరాజు ద్వాపరయుగమునం దున్నను; అతని కా యుగధర్మము లలవడక కృతయుగధర్మములే యలవడినవి; కావున నతనిని ద్వాపరలక్షణుండనఁజనదు. అనఁగా - ధర్మరాజు ఉత్తమగుణములు కలవాఁడగునుగాని, సంధిగ్ధధర్మములు కలవాఁడు కాఁడని భావము. అలం. శ్లేషము, అపహ్నుతి, యమకము.

క. దుర్జయ విమతాహంకృతి
మార్జన యాచనకదైన్య మర్దన చణ దోఃఖ
ర్జులు గల రతనికి భీ
మార్జున నకుల సహదేవులను ననుజన్ముల్. 24

టీక. దుర్జయ...ఖర్జులు - దుర్జయ = జయింపరాని; విమత = శత్రువులయొక్క; అహంకృతి = గర్వముయొక్క; మార్జన = తుడిచివేయఁటయందును; యాచనక = యాచకులయొక్క; దైన్య = దీనత్వముయొక్క; మర్దన = మర్దించుట (నశింపఁజేయఁట) యందును; చణ = సమర్థములైన; దోఃఖర్జులు = బాహువులయొక్క దురద కలవారు; (అగు), భీమా...దేవులు, అను = భీమఁడు, అర్జునుఁడు, నకులుఁడు, సహదేవుఁడు అను పేరులు గల; అను జన్ముల్ = తమ్ములు; అతనికిన్ = ఆ యుధిష్ఠిరునకు; కలరు.

తా. ధర్మరాజునకు భీముఁడు, అర్జునుఁడు, నకులుఁడు, సహదేవుఁడు - అను నలుగురు తమ్ములు కలరు. వారు శత్రువులగర్వమునఁబాపఁజాలిన దిట్టలు; యాచకులకోరికలను నెఱవేర్పఁజాలు సమర్థులు.

క. పంచామరతరులో హరి
పంచాయుధములో గిరీశుపంచాస్యములో

యంచుఁ సకలజనంబులు
నెంచఁ బాండవులు వెలసి రేవురు ఘనులై. 25

టీక. పంచామరతరులో = అయిదైన దేవతలవృక్షములో - [మందారము, పారిజాతము - సంతానము - కల్పవృక్షము - హరిచందనము అనునవి యైదును అమరతరువులు] హరి = విష్ణువుయొక్క; పంచాయుధములో = ఐదాయుధములో [పాంచజన్యము (శంఖము), సుదర్శనము (చక్రము), కౌమోదకి (గద), నందకము (ఖడ్గము), శార్ఙ్గము (విల్లు) అను నైదును విష్ణుని ఆయుధములు.] గిరీశుపంచాస్యములో = శివుని యైదు ముఖములో [సద్యోజాతము, వామదేవము, అఘోరము, తత్పురుషము, ఈశానము - అనునవి యైదును శివునిముఖములు] అంచుక్ = అని పలుకుచు; సకలజనంబులుక్ = సమస్తజనులును; ఎంచక్ = తలఁపఁగా; పాండవులు, ఏవురు = ఐదుగురు పాండవులును; ఘనులై = గొప్పవారై; వెలసిరి = ఉండిరి.

తా. పాండురాజపుత్రులైదుగురును త్యాగమున కల్పవృక్షములఁ బోలికను, శత్రుసంహారమున విష్ణుని పంచాయుధములవలెను, పవిత్రతయందు శివుని పంచముఖములవలె నుందురని భావము. అలం. ఉల్లేఖ.

చ. ఒరిమయు భక్తియు న్నెనరు నోర్పుఁ గనంబడఁ బెద్దపిన్న
యం, తరువు లెఱింగి మాట జవదాటక చెయ్వుల వేఱు
లేక యొం,డొరుల మనస్సులో మెలఁగుచుండిరి 'పాండు
కుమారు లెంతనేర్పరు? లిల నన్నదమ్ములసరాగము వార
లదే సుమీ' యనన్. 26

టీక. ఒరిమయంక్ =అణఁకువయును; భక్తియంక్; నెనరుక్ =ప్రీతియు; ఓర్పుక్ = సహనభావమును; కనంబడక్ =కనఁబడఁగా; పెద్ద...ఎఱింగి = పీరుపెద్దలు వీరుపిన్నలు నను వ్యత్యాసమును తెలిసికొని; మాట, జవదాటక =

పెద్దలమాటలను పిన్నలతిక్రమింపక; చెయ్యాలక్ = పనులయందు; వేఱులేక= భేదములేక; ఎంత, నేర్పరులు? = ఈపాండవు లెంత నేర్పు కలవారు? ఇలక్ = ప్రపంచమున; అన్నదమ్ములసరాగము = సోదరులకుఁ బరస్పరము గల అనురాగము; వారలదే, సుమీ యనక్ = వారిదేగదా!' అనునట్లుగా; పాండుకుమారులు = పాండుపుత్రులగు ధర్మరాజాదులు; ఒండొరుల మనమ్ములోన్ = ఒకరి మనస్సుతో నింకొక రేకీభవించునట్లు; మెలఁగుచుండిరి = సంచరించుచుండిరి.

తా. పాండవు లైదుగురును తమలోఁ జిన్న పెద్దభేదముల నెఱిఁగి, అణఁకువ, భక్తి, ప్రేమ, సహనభావము కలిగి, యొకరిమాట నింకొకరు జవదాఁటక, ఒకరిమనస్సు ననుసరించి యింకొకరు ప్రవర్తించుచు, అందఱు నొక్కవిధముగా పనిచేయుఁచు నుండిరి. వారినిజూచి జనులు 'అన్నదమ్ముల పరస్పరప్రేమ యిట్లుండవలె' నని చెప్పుకొనుచుండిరి.

ఉ.. అన్నలపట్లఁ దమ్ములయెడాటమునక్ సమఁడంచు నెన్నఁగా
నెన్నికగన్న మేటి; యెదు రెక్కడ లేక నృపాలకోటిలో
వన్నెయు వాసియుం గలిగి వర్తిలు పౌరుషశాలి;సాత్త్వికుల్
తన్ను నుతింపఁగాఁ దనరు ధార్మికుఁ డర్జునుఁ డొప్పు నెంతయున్. 27

టీక. అన్నలపట్లన్ = అన్నలయెడలను; తమ్ములయెడాటమునన్ = తమ్ములయెడలనుగూడ; సమఁడు = ఇతఁడు సమానుఁడు; అంచున్ = అని పలుకుచు; ఎన్నఁగాన్ = లెక్కింపఁగా - కొనియాడఁగా ననుట; ఎన్నికగన్న, మేటి = పేరుపొందిన గొప్పవాఁడు; ఎక్కడన్; ఎదురులేక = ఎదిరించి నిలుచువాఁడు లేక; నృపాలకోటిలోన్ = రాజుల గుంపులో: వన్నెయున్, వాసియున్, కలిగి = ప్రసిద్ధియు, గొప్పతనము కలిగి; వర్తిలు = ప్రవర్తించుచున్న; పౌరుషశాలి = పరాక్రమవఁతుఁడు; సాత్త్వికుల్ = సత్త్వగుణప్రధానులగు శాంతమూర్తులు; తన్ను; నుతింపఁగాన్ = కొనియాడఁగా; పరము

ధార్మికుఁడు = గొప్ప ధర్మముల నెఱిఁగినవాఁడు (అగు); అర్జునుఁడు; ఎంత యెఱఁగి = ఒప్పును = నెలయును.

తా. పాండవులందఱిలోఁ నర్జునుఁడు మిక్కిలి ధార్మికుఁడు; శాంత మూర్తి లాతనిని మిగులఁ గొనియాడుదురు; వాసియు, వన్నెయుఁ గలిగి యాతఁడు మిక్కిలి పౌరుషవంతుఁడై యుండును; రాజులలో నెవ్వరు నతని నెదిరింపఁజాలరు; అతఁడు అన్నలనెట్లు గౌరవముతోఁ జూచునో, తమ్ములను గూడ నట్లే చూచు నని యతని సమత్వము నందఱును మెచ్చుకొందురు. అలం. ఉదాత్తము.

చ. అతని నుతింప శక్యమె జయంతునితమ్ముడు సోయగంబునఁ
బతగకులాధిపధ్వజునిప్రాణసఖుండు గృపారసంబునఁ
క్షితిధరకన్యకాధిపతికిఁ బ్రతిజోదు సమిజ్జయంబునం
దతని కతండె సాటి చతురబ్ధిపరీతమహీతలంబునన్. 28

టీక. అతనిఁ = ఆ యర్జునుని; నుతింప శక్యమె? = కొనియాడుట సాధ్యమా? - సాధ్యము కాదనుట; (ఏలయన) సోయగంబునఁ = అందమున; జయంతుని తమ్ముఁడు=ఇంద్రపుత్రుఁడగు జయంతునికి సమానుఁడు: [మఱియు నర్జునుఁడు నింద్రపుత్రుఁడగుటచే జయంతునికిఁదమ్ముఁడు నగునని యర్థాంతరము.] కృపారసంబునఁ = దయారసమున; పతగ . . . సఖుండు = గరుడధ్వజుఁడగు విష్ణునితో సమానుఁడు. [వాస్తవమునకు అర్జునుఁడు శ్రీకృష్ణునకు మిత్రుఁడు నగునని యర్థాంతరము.] సమిజ్జయంబునఁ (సమిత్ +జయంబునఁ) =యుద్ధమునందలి విజయమున; క్షితిధరకన్యకాధిపతికిఁ =పార్వతికి భర్తయగు శివునకు; ప్రతిజోదు = సమానుఁడు. [అర్జునుఁడు యథార్థముగా శివునకుఁ బ్రతివీరుఁడయి యతని నోడించెనని అర్థాంతరము.] చతు . . . తలంబునఁ = నాల్గుసముద్రములతోను చుట్టుకొనఁబడిన భూప్రదేశమంతటను; అతనికిఁ, అతండె, సాటి = అర్జునున కర్జునుఁడే సమానుఁడు.

తా. అర్జునుఁడు చక్కఁదనమున జయంతుని, దయలో శ్రీకృష్ణుని, యుద్ధవిజయమున శివుని బోలి యుండును. అతఁడు జయంతునికిఁ దమ్ముఁడు, కృష్ణునకు మిత్రుడు, శివునకుఁ బ్రతివీరుఁడు నగును. వేయేల? ఈ భూమండలమున అతని కతఁడే సాటి యగుననవలెను. అలం. అనన్వయము.

విశే. జయంతాదుల పోలికలు చెప్పినపుడిందు 'తమ్ముఁడు, ప్రాణసఖుఁడు, ప్రతిజోడు' అని చెప్పుటచే ఎవ్వరును అతనికి సాటి కారని తేలుచున్నది. ఆ యంశమే 'అతని కతఁడె సాటి' అని స్పష్టముగఁ జెప్పఁబడినది.

తే. పాఱఁజూచినఁ బరసేన పాఱఁజూచు
వింటి కొరగిన రిపురాజి వింటి కొరగు
వేయునేటికి? నలపాండవేయుసాటి
వీరుఁ డిల లేఁడు; ప్రతి రఘువీరుఁ డొకఁడు. 21

టీక. పాఱఁజూచినన్ = (అర్జునుఁడు) తేఁటి పాఱఁజూచినచో; రిపుసేన = శత్రుసైన్యము; పాఱఁజూచున్ = పాఱిపోవుటకు సిద్ధపడును; వింటికిన్, ఒరగినన్ = ధనుస్సునకై వ్రాలినయెడల; రిపురాజి = శత్రువుల సమూహము; వింటికిన్ = ఆకాశమునకు; ఒరగున్ = ఏఁగును. (శత్రువులు మరణింతురనుట.) వేయునేటికి? = వేయి మాట లేల? అల...వీరుఁడు = ప్రసిద్ధుఁడగు నా యర్జునునితో సమానుఁడగు పరాక్రమశాలి; ఇలన్, లేఁడు = భూమిపైని లేఁడు; ప్రతి = (అతనికి) సాటియగువాఁడు; రఘువీరుఁడు ఒకఁడు = ఒక్క శ్రీరాముఁడే (అగును)

తా. ఆ యర్జునుఁడు నిదానించి చూచినంతమాత్రాన శత్రుసీరులు రణరంగమునుండి పాఱిపోవుదురు; విల్లు పట్టుకొనినమాత్రాన శత్రువులు మరణింతురు; ఒక్క శ్రీరాముఁడు తప్ప అతని కీడగు వీరుఁడు వేఱొక్కఁడును లోకమున లేఁడు. అలం. అతిశయోక్తి, ఉపమేయోపము, యమకము.

శ్లో. అతిలోక సవిూక జయో
న్నతిచే ధర్మజున కిం పొనర్చుచు వినయా
న్వితుఁడై సమస్తజన స
మ్మతుఁడై నరుఁ డుండె నిటు లమానుషచర్యన్. 30

టీక. నరుఁడు=అర్జునుఁడు (నానా. మనుష్యుఁడు) అతి...న్నతిచేఁ = లోకోత్తరమగు యుద్ధమునందలి గొప్ప విజయముచే; ధర్మజునకున్ = ధర్మరాజునకు; ఇంపు, ఒనర్చుచున్ = ప్రీతిని గలిగించుచు; వినయాన్వితుఁడై = వినయముతోఁ గూడియున్నవాఁడై; ఇటులు; అమానుషచర్యన్ = మనుష్యుల కలవికాని పద్ధతిని; సమస్తజనసమ్మతుఁడై = జనులందఱికిని ఇష్టుఁడై; ఉండెన్. (నరుఁ డమానుషచర్య నుండెనని విరోధము. నరశబ్దమున కర్థాంతరముచే నాభాసము.)

తా. అర్జునుఁడు యుద్ధములలో విజయములు పొందుచు, వినయము గలిగి ధర్మరాజున కింపుగూర్చుచు, జనులందఱిమెప్పును పొందుచు, లోకాతీత పద్ధతి నుండెను.

ఉ. అంతట నొక్కనాఁడు గదుఁ డన్ యదువంశభవుండు రుక్మిణీ
కాంతుఁడు కూరిమిన్ బనుపఁగాఁ గుశలం బరయంగ
వచ్చి యే, కాంతపువేళ ద్వారవతియందలివార్తలు దెల్పు
చున్ దటి, తాఁకొంతిమనోహరాంగు లగు కన్నెల చక్క
దనంబు లెన్నుచున్. 31

టీక. అంతటన్ = పిదప - ఇట్లుండఁగా ననుట; ఒక్కనాఁడు; గదుఁడన్, యదువంశభవుండు = గదుఁడను పేరుగల యాదవుఁడు; రుక్మిణీకాంతుఁడు = శ్రీకృష్ణుఁడు; కూరిమిన్ = ప్రేమతో; పనుపఁగాన్ = పంపఁగా; కుశలంబు, అరయంగన్, వచ్చి = ధర్మరాజాదుల క్షేమమును దెలిసికొను

టకు వచ్చి; ఏకాంతపువేళ = (అర్జునుఁడు) ఒంటరిగా నున్నసమయమున; ద్వారవతియందలి, వార్తలు = ద్వారకానగరమునందలి విశేషములను; తెల్పుచుక; తటిత్ ...రాంగులు = మెఱుపువెలుగులవలె మనోహరమగు శరీరములు కలవారు; అగు, కన్నెల = అయిన కన్యకలయొక్క; చక్కఁదనంబులు; ఎన్ను చుక = వివరించుచు.

తా. ఇట్లుండఁగా నొకనాఁడు శ్రీకృష్ణుని పంపునఁ బాండవుల క్షేమసమాచారములను దెలిసికొనుటకు గదుఁడను పేరుగల యాదవుఁడొకఁడు ఇంద్రప్రస్థమునకు వచ్చెను; అతఁడు అర్జునుఁ డొంటరిగా నున్న సమయమున ద్వారకలోని విశేషములంగూర్చి తెల్పుచు, అచటి యందకత్తెల చక్కదనములను వివరించి చెప్పెను.

పంచచామరము.—

కక సుభద్రకుక సమంబు గాఁగ నేమృగీవిలో
కనక; నిజంబు గాఁగ నేజగంబునందుఁ జూచి కా
కనక; దదీయ వర్ణనీయ హావ భావ ధీ వయఃం
కనన్మనోజ్ఞ రేఖ లెన్నఁ గాఁ దరంబె గ్రక్కునన్? 32

టీక. సుభద్రకుక = సుభద్ర యను కన్యకకు; సమంబుగాఁగక = సమానముగా; ఏ, మృగవిలోకనక = ఆఁడుజింక చూపులవంటి చూపులు గలయే కన్యకను; కనక = (నే) చూడలేదు; నేక = నేను; జగంబునందుక = ఈ లోకమున; నిజంబుగాఁగక = యథార్థముగా; చూచికాక, అనక = చూచి, కాని యిట్లు చెప్పలేదు. లోకమున నెచ్చటను ఆమెకీడైన కన్యక లేదని యథార్థముగా జెప్పఁగలననుట. తదీయ...రేఖలు - తదీయ = ఆ సుభద్రసంబంధమగు; వర్ణనీయ=కొనియాడఁదగిన; హావ=హావము (భ్రూ)నేత్రాది వికారములచేత కొంచెము తెలియఁదగిన మనోవికారము; భావ=భావము; ధీ = బుద్ధి; వయః = జవ్వనము; కనత్ = ప్రకాశించుచున్న; మనోజ్ఞరేఖలు =

ఇంపైన సౌందర్య విశేషములను; గ్రక్కున = శీఘ్రముగా; ఎన్నఁగాన్ = లెక్కించుటకు; తరంబె = సాధ్యమా? - సాధ్యము కాదనుట.

తా. గదుఁడిట్లు పల్కుచున్నాఁడు:- 'నేను లోకమునం దంతటను బాగుగాఁ జూచి చెప్పుచున్నాను. ఎక్కడను కూడ సుభద్రకు సమానమైన అందకత్తె కనఁబడలేదు. ఆమె హావ, భావములును, యౌవనమును, బుద్ధి యును, సౌందర్యవిశేషములును లో'కోత్తరములైనవి వానిని వర్ణించుట కెవ్వరి కిని సాధ్యము కాదు.

[మనస్సునఁ బ్రేమము పుట్టుట భావమగును; కొంత ప్రకాశితమగు భావమే హావమగును.]

ఉ. ప్రాయపుఁడెక్కునన్ శైలువపల్కులు చిల్కల గారవించుఁ; గ
న్దోయి చకోరపాళి దయతోఁ బెనుచుఁ; జనుకట్టు మచ్చికల్
సేయు సదా రథాంగయుఁవళి; న్నడ లంచల బుజ్జగించు; నౌ.
నేయొడ నింపు గావు గణియింప నవీనవయోవిలాసముల్?

టీక. ప్రాయపుఁడెక్కునన్ = ఎలజవ్వనపు విలాసముచేత - కొమరుం బ్రాయ ముండుటవలన ననుట; చెలువపల్కులు=ఆ సుభద్రయొక్క మాటలు; చిల్కలన్; గారవించున్ = గౌరవించును - అనఁగా నామెమాటలు చిలుక పలుకులవలె మధురములై యుండుననుట. కన్దోయి = రెండు కన్నులును; దయతోన్; చకోరపాళిన్, పెనుచున్ = చకోరములను మచ్చికచేయును. ఆమె కన్నులు చకోరములజంటవలె నందముగా నుండునని భావము. చనుకట్టు= స్తనాభోగము; సదా = ఎల్లపుడును; రథాంగయుగళిన్ = చక్రవాకముల జంటను; మచ్చికల్ సేయున్; - ఆమెస్తనములు చక్రవాకములను బోలి యున్న వనుట. నడలు = నడకలు; అంచలన్ = హంసలను; బుజ్జగించున్ = గారవిం చును - సుభద్రనడకలు హంసనడకలతో సమానముగ నున్నవని యభిప్రాయము. ఔన్ = అది యుక్తము; గణియింపన్ = లెక్కింపఁగా - ఆలోచింపఁగా;

నవీనవయోవిలాసముల్ = ఎలప్రాయముయొక్క శృంగారచేష్టలు; ఏయెడ = ఎయ్యెడ - ఎక్కడ; ఇంపుకావు? = ఇంపుగా నుండవు? - అన్నియెడల నింపుగా నుండునని యర్థము. [మఱియు, పలుకులు మున్నగువానివిషయమున సుభద్రకుఁ జిలుకలు మున్నగువానితోడి సామ్యము చెప్పఁబడినందున 'నవీనవయోవిలాసముల్ = క్రొత్తవగు పక్షులయొక్క క్రీడలు' అను నర్థమును గ్రహింపనగును. వయోవిలాసముల్ - నానా. వయస్సులయొక్క విలాసములు, పక్షుల విలాసములు.]

తా. సుభద్ర చిలుకల పలుకులను గౌరవించును; చకోరముల నాప్యాయముగాఁ జూచుచు మక్కువచేయును; తనచనుకట్టును రథాంగములతో మచ్చిక పడఁజేయును. నడకలచే హంసలను బుజ్జగించును, ఏలయన—ఎలప్రాయమున నుండువారి కిట్టి విలాసములు (పక్షులనాదరించుటలు) మిక్కిలి యింపును గల్గించును. ఆమె పలుకులు చిలుకలపలుకులవలె ముద్దుగూర్చుననియు, ఆమెచూపులు చకోరములవలె నందమై యుండుననియు, ఆమెచనుకట్టు జక్కవకవవలె నాకర్షణీయమై యుండుననియును అభిప్రాయము. అలం. శ్లేషము, ఉపమ.

ఇట్లిందు రెండువిధముల నర్థము చెప్పనగును.

విశే. సుభద్రపలుకులు చూపులు మున్నగునవి చిలుకల పల్కులు, చకోరములు మున్నగువానిని పోలి యున్నదని చెప్పక 'గారవించుక, పెనుచుక' - మున్నగురీతిని జెప్పుటచే ఉపమానములకంటె నుపమేయము లుత్కృష్టములని తేలుచున్నది. మఱియు తమకు సాటియగు నుపమానముల యెడ సహజమగు ద్వేషబుద్ధిని విడిచి యిచటి ఉపమేయములు సహానభావము గల్గి, వానిని ప్రేమించుచున్నవని ఇచటి 'గారవించుక, పెనుచుక, మచ్చికల్ సేయఁక, బుజ్జగించుక' - అను పదములవలననే తెలియుచున్నది.

చ. అతివకుచంబులు న్నెఱుఁగుటారును వేనలియుఁ ధరాధిపో
న్నతియు నహీనభూతికలనంబు ఘనాభ్యుదయంబు నిప్పుడొం

దితి మని మాటిమాటికిని నిక్కెడు నీల్గెడు విజృంభీంగెడుఁ
జీతి నటు గాదె యొకొక్కరికి న్నడుమంత్రపుఁగల్మికల్గినన్.

టీక. అతివకుచంబులుఁ =ఆ సుభద్రస్తనములును; మెఱుఁగుటారును= తళతళలాడు నూఁగారును; వేనలియుఁ = కొప్పును, (క్రమముగా) ధరాధిపోన్నతియుఁ = (కుచములు) భూమీశునియొక్క యున్నతియును, పర్వతముల యూన్నత్యమును. అహీనభూతికలనంబు (నూఁగారు) హీనముకాని - (తక్కువకాని) యైశ్వర్యమును పొందుటను—సర్వశ్రేష్ఠముయొక్క సంపదను (పోలికను) పొందుటను; ఘనాభ్యుదయంబుఁ = (వేనలి) గొప్ప యభ్యుదయమును, మేఘమునొక్క శోభను; ఇప్పుడు = ఈ యూవనప్రాప్తిసమయమున; ఒందితిమి, అని = పొందినామని; మాటిమాటికిని = తడవతడవకును, క్షణక్షణమునను; నిక్కెడు...వీఁగెడుఁ = మిగుల గర్వించుచుండును. [నిక్కెడుఁ = స్తనములు పైకి నిక్కఁబొడుచుకొని యుండును; నీల్గెడిఁ = నూఁగారు సాగి యుండును; విజృంభీఁగెడిఁ = కొప్పు మిక్కిలి పెద్దదిగా నుండుననియు నర్థాంతరములు.] యూవనము వచ్చినపిదప స్తనములు పైకి నిక్కఁబొడుచుకొని యుండుననియుఁ, నూఁగారు నాభినుండి స్తనములవఱకును వ్యాపించుననియు, కొప్పు గొప్పగా నుండుననియు సభిప్రాయము. మఱియుఁ స్తనములు పర్వతములను, నూఁగారు నాగుఁబాముఁను, కొప్పు మేఘమును పోలియుండునని భావము. ఒక్కొక్కరికిఁ = ఎవ్వరికయినను; నడుమంత్రపుఁగల్మి = మొదటినుండియు లేక నడుమ కల్గెడు సంపద; కల్గినఁ = లభించినయెడల; ధీరిఁ = భూమిపయి; అటుగాదె! = పైవిధమునసే గర్వించుచుండదుగాడా!

తా. లోకములో నెవ్వరికయినను తొలుతనుండియుఁగాక, నడిమికాలమున సంపద కలిగినయెడల కన్ను, మిన్ను కానక విజృంభీగుచుండుట స్వభావము. కావుననే సుభద్రకు ఎలప్రాయము వచ్చినపిదప నామెకుచములు మహీధరోన్నత్యమును పొందితిమని మిగుల గర్వించి నిక్కఁబొడిచినవి; అవి

V.R. LIBRARY V.R. KARLAPALEM D.P.R.I. No.

నూఁగారు గొప్ప సంపదపొందితిమని నీల్గసాఁగినది; ఆమెకొప్పు పెద్దదైనందు లకు విఱ్ఱవీఁగసాగినది. ఆమె కుచములు పర్వతములవలె నెత్తుగ నున్నవి; నూఁగారు నాగుఁబామువలె పొడవుగా నాభినుండి స్తనములవఱకును సాగి యున్నది. వేనలి మేఘమువలె నల్లనయి విస్తరించి యున్నది.

విశే. స్తనములు మున్నగునవి తొలుతఁడుండక యౌవనమున నావిర్భూతము లయి, యా యౌవనము గడచి, వార్ధకము రాఁగానే శోభ చెడును; స్తనముల కౌన్నత్యము నడిమికాలములోనిది; అవి యప్పుడు నిక్కియున్నను, వయసు మళ్లినచో వ్రాలిపోవును. నూఁగారు తనచక్కఁదనముచే నీలిగియున్నను వార్ధక మున రోమములు వ్యాపించి అందముచెడును; వేనలి వయస్సులో కాఱుమబ్బు వలె నందముగ నున్నను, ముసలితనమున పలితకేశములతో నందముచెడి యుం డును. అలం. క్రమము, శ్లేషము, అర్థాంతరన్యాసము.

సీ. కేళికాసరసిలోఁ దేలి యాడుటఁజేసి
శైవాలలత కొంత సాటివచ్చుఁ
[1]బుష్పమాలికలతోఁ బొందు సల్పుటఁజేసి
యొలదేఁటిగమి కొంత యీడువచ్చుఁ
గంటి కింపగు రేఖ గల్గియుండుటఁజేసి
మినుకుఁగాటుక కొంత దినుసువచ్చుఁ
బిఱుఁదునొయ్యారంబు మెఱయుచుండుటఁజేసి
చమరివాల మొకింత సమముపచ్చుఁ
తే. గాక నీలత్వమున సరి గావు తెలియ
నెత్తి గలిగి యొక్క మొత్తమై నిడుదలై ద

---

1. ముదమతిశయమొంద మురువుఁజూపుటఁజేసి, నెమలిసింఛము సరి నెనయవచ్చు.

ళమ్ములై మెర్గులై కారుక్రమ్ముచున్న
వికచకమలాఁతి నునుసోగవెండ్రుకలకు. 35

టీక. కేళికాసరసిలోఁ = విలాసార్థమైన సరస్సులో; తేలియాడుటఁ జేసి = పైకిఁదేలి కదలుచుండుటచేత; శైవాలలత = నాఁచుతీగ; కొంత = కొంచెము; సాటివచ్చుఁ = సరిపోలును (ఆమెకురులకునని మున్ముందు సమన్వయమునఁ దెలియనగును.) పుష్పమాలికలతోఁ = పూలమాలలతో; పొందు, సల్పుటఁజేసి = చేరియుండుటచేత; ఎలదేఁటిగమి=గండుతుమ్మెదలగుంపు; కొంత, ఈడువచ్చుఁ = కొంచెము సరిపోలును; కంటికిఁ; ఇంపగు, రేఖ = ఇంపైన కాంతి; కల్గియుండుటఁజేసి = కలిగియుండుటచేత; మినుకుఁగాటుక = మెఱుఁగైన కాటుక; కొంత; దినుసువచ్చుఁ = సాటివచ్చును; పిఱుదునొయ్యారంబు = పిఱుఁదులయొక్క శృంగారము. (పిఱుద నొయ్యారంబు = వెనుకవైపుగా నున్న శృంగారము) మెఱయుచుండుటఁజేసి = ప్రకాశించుటచేత; చమరివాలము = చమరీమృగము తోఁక; ఒకింత; సమముఁవచ్చుఁ = సమానమగును. కాక = అట్లు కాకున్నయెడల; తెలియఁ = ఆలోచింపఁగా; నెఱి గలిగి = వంకరగలిగి; ఒక్కమొత్తమై = ఒక్కసమూహముగానుండి; నిడుదలై = పొడవుగానున్నవై; దళములై = దళసరిగా నున్నవై; మెర్గులై = తళతళ ప్రకాశించునవై; కారుక్రమ్ముచున్న = నల్లని కాంతిని వ్యాపింపఁజేయుంచున్న; వికవు...వెండ్రుకలకుఁ = వికసించిన కమలములవంటి కన్నులు గల సుభద్ర యొక్క నునువై సోగగానున్న వెండ్రుకలకు; నీలత్వమునఁ = నలుపురంగునందు; సరిగావు = (మీఁదివేవియును) సమానములు కావుజాలవు.

తా. ఆ సుభద్రయొక్క కేశములు మిక్కిలి మృదుత్వము గలిగి, సోగలై, నలుపుమీఱి యుండును నీలత్వమున వానికి సమానములలైనవి లోకమున నింకేమియును లేవు. స్నానసమయమున నామెవెండ్రుకలు నీటిపైఁదేలియాడుచుండునట్లు నాచుకూడ నీటిపైఁ దేలియాడుటచే దానినిబట్టియే నాచు

నకు ఆమెకేశములతోఁ గొంచెము పోలిక యేర్పడి యుండవచ్చును; ఆమెకేశములు పూలమాలికలతోఁ గూడి యుండుటవలనను, తుమ్మెదలును అట్లే యుండునవి కావునను, దానింబట్టియే తుమ్మెదలతోడి కొలఁదిపాటి పోలిక ఆవెండ్రుకల కబ్బి యుండవచ్చును. తలవెండ్రుకలును, కాటుకయును కన్నుల కింపగు చక్కఁదనము కలిగి యుండున వగుటచేత నా రెండిటికిని గొంచెపు సామ్యము కలిగి యుండవచ్చును. ఆమెకురు లామెపిరుదులపై ఒరసికొని యుండి, అందముఁగూర్చుటవలనను, చమరీమృగముల వాలములును వెనుక భాగమునసే యుండి, అందమును గూర్చుచుండుటవలనను, ఆ వెనుకభాగమున నుండుటనుబట్టియే యా రెండింటికిని కొలఁదిపాటి సామ్యము వచ్చి యుండవచ్చును. కాని నీలత్వమును, మృదుత్వమును, వక్రతను, బహుత్వమును, దీర్ఘతను, తళుకును, సోగతనమునుబట్టి చూచినచో వానికి సరియైనవి యేవియును లేవని యభిప్రాయము. అలం. క్రమము, ఉపమ.

ఆ. నలినలీలసంచు నలినలి గావించు
నించుమించులాడు నించుమించు
లేమనగపు జూపు లేమన నగు? బాపు!
జగ మెఱుంగు దాని జగమెఱుంగు. 86

టీక. లేమ...జూపులు=సుభద్రయొక్క నవ్వుతోఁ గూడిన చూపులు; నళిన...సంచున్ = పద్మముల నివాసమయొక్క పొందికను (కాంతినని కొందఱు); నలినలిగావించున్ = బాగుగా నలిపి వేయును; ఇంచుమించున్ = ఇంపైన మెఱుపును; ఇంచుమించులు, ఆడున్ = ఎక్కువతక్కువలాడును - తిరస్కరించును. ఏమి అనన్, అగున్? = ఇఁక నేమని చెప్పవచ్చును? బాపు! = బాపురే! - ఆశ్చర్యము! దాని జగమెఱుంగున్ = ఆ సుభద్రయొక్క లోకోత్తర సౌందర్య విలాసమును; జగము, ఎఱుంగున్ = లోకమంతయు బాగుగ గుర్తెఱుఁగును. అలం. ఉపమ, యమకము.

తా. చిఱునవ్వు నొలికించు నా సుభద్రచూపులు తామరపువ్వుల కాంతిని, మెఱుపుకాంతిని తిరస్కరించియుండును; ఆట్టికాంతి లోకమునం దెచ్చటను లేదనుసంగతి లోకమునకు బాగుగాఁ దెలియును.

అలం. ఉపమ, యమకము.

చ. జలరుహగంధివీనులపసల్ నవసంఖ్య నదేమి లెక్కనుక
[1]జెలువనఖాంకురాళి నెలచేడియ సైకముఁ దాను జొక్కనుక
బొలఁతుకగబ్బిచన్నుఁగవ పువ్వులచెండ్లను లేదు బంతినుక
గలికిముఖారవింద మల కల్వలరాయనిఁ దోసిరా జనున్.37

టీక. జల...పసల్ - జలరుహగంధి = తామరపూవు పరిమళమువంటి పరిమళము గల సుభద్రయొక్క; వీనులపసల్ = చెవులసొగసులు; నవసంఖ్యను= తొమ్మిది అను సంఖ్యను; అది, ఏమి, లెక్క, అనుక = అది లెక్కకాదను - తిరస్కరించుననుట:-[చెవులు తొమ్మిది అనుఅంకెతో సమానముగ నున్నట్లు కవులు పోల్చెదరు; కాని యామె చెవులముందఱ ఆ సంఖ్య లెక్కలోనికి రాదనియు, అంతకంటె నవి యందమైనవనియు నర్థము. 'తొమ్మిది' అను అంకె లెక్కింపఁదగిన యంకెకాదనియు నర్థాంతరము.

చెలువనఖాంకురాళి = అందకత్తెయగు నా సుభద్రయొక్క గోళ్ల సమూహము; నెలచేడియసైకముక = చంద్రునిభార్య యగు రోహిణియొక్క యందమును; తాను = సుభద్ర; చుక్క, అనుక = ఒక్కబొట్టు అనును - రవంత అని తిరస్కరించునని భావము. బొలఁతుక...గవ = ఆ సుభద్రయొక్క బిగువైన స్తనద్వంద్వము; పువ్వులచెండ్లను = పూలబంతులను; లేదు, బంతి, అనుక = బంతిలేదనును - ఉన్నను లేనిదానిలోనే లెక్క యని యభిప్రాయము. మఱియుఁ 'బంతిలేదు = వరుసలేదు - అనఁగా స్తనములకు సమానములగు వస్తువులవరుసలో నిది యుండఁదగదు-'అని యభిప్రాయమును గ్రహింపనగును.

---

1. జెలియ.

కలికిముఖారవిందము = ఆ యందకత్తెయొక్క ముఖపద్మము; అల కల్వల రాయనిక్ = ప్రసిద్ధుఁడగు నా కుముదబాంధవుఁడగు చంద్రుని; తోసి రాజనుక్ = తిరస్కరించును—లెక్కసేయక ఎదురుతిరుగును. [చదరంగపుటాట లాడువారి పరిభాష ననుసరించి, ఎదిరిపక్షపురాజుపైకి తనబలములోని సాధన మును నడిపి - రాజును తప్పుకొమ్మనిచెప్పుటకు 'తోసి రా'జందురు. అనఁగా ఆరాజుపైకే తెత్తురు. ఇచటను చంద్రుఁడు రాజే కనుక సుభద్రయొక్క ముఖపద్మము తనశత్రులైన ఆ చంద్రునిపైకి విజృంభించి 'తోసిరా'జని తిరస్కరించెనని భావము.

తా. ఆ సుభద్రయొక్క చెవులు 'తొమ్మిది'అంకెను లెక్కచేయవనియం (అనఁగా అంతకంటె అందమైనవనియం), ఆమెగోళ్లు నక్షత్రములను దిరస్కార భావమునఁ జూచుననియు (ఆమెగోళ్లు నక్షత్రములవలె నందముగ నున్న వనియు), ఆమెకుచములు పూలబంతుల నీసడించుననియు, (అవి పూగుత్తులను బోలియున్నవనియం), ఆమెముఖము చంద్రునిఁ దిరస్కరించుననియు (చంద్రునితో సమానముగ నున్నదనియు) భావము.

విశే. సంఖ్యలలోఁ దొమ్మిది ఒకలెక్కలోనిది కాదనురీతిని చెవు లా సంఖ్యను దిరస్కరించినవనుట గ్రామ్యము. గోళ్లు రోహిణీనక్షత్రపుటందముఁ గనియు అది 'చుక్క'అని తిరస్కరించుటంబట్టి పల్లెటూళ్లలో బడికిఁ దొలుత వచ్చినవానిని గొనియాడుటకు వానియఱచేత 'శ్రీ'కారము చుట్టుటయు, వాని తర్వాత వచ్చిన (రెండవ)వానిచేతిలో 'చుక్క'పెట్టుటయు పద్ధతికాన— ఆ రోహిణీనక్షత్రము రెండవ రకముదిగాని, ప్రథమము (ముఖ్యము)కాదని సూచితము.

కమలమునకును, చంద్రునకును విరోధము సహజమగుటచే ఆమెముఖ పద్మము చంద్రునిపై నెదురుతిరిగి, అతనిని 'తోసిరాజు' చేసెననుట స్పష్టము.

అలం. ప్రతీపము, లోకోక్తి.

క. అయ్యా రే! చెలు వెక్కడ?
నయ్యా రే గెలువఁ జాలు నంగజు వారి
న్వెయ్యా యిలలో సరి లే
రయ్యా రుచిరాంగరుచుల నయ్యంగనకున్. 38

టీక. అయ్యా రే! = సెబాసు! చెలువు, ఎక్కడ? = ఆమె సౌగసుఁ బన మనిర్వర్ణనీయము! (ఆ+ఆఁ రే-) అయ్యా రే = ఆమె నూఁగా రే; అంగజు నారిన్ = మన్మథుని వింటినారియైన తుమ్మెదలగుంపును; గెలువఁజాలున్ = గెలువఁదగి యుండును. (అనఁగా నా సుభద్రనూఁగారు తుమ్మెదలవరుసను బోలి యుఁన్నదనుట.)-లేదా-అయ్యా రే! = ఎంత ఆశ్చర్యము! చెలువ+ ఎక్కడన్; (ఆకారసంధి)=ఆ అందకత్తెయైన సుభద్ర యెక్కడ! అయ్యా రే!= సెబాసు! అంగజునారిన్ = (ఆమె) మన్మథుని రాణియైన రతీదేవిని; గెలువఁ జాలున్ = (చక్కఁదనమున) గెలుచుటకుఁ దగి యుండును. రుచిరాంగ రుచులన్ = చక్కని శరీరకాంతులయందు; అయ్యంగనకున్ = ఆ సుభద్రకు; వెయ్యా రులలోన్ = ఆసువేలసంఖ్యలలో - అసంఖ్యాకలగు నందకత్తెలలో; సరి లేదు, అయ్యా! = సమానమగు యింపలి లేదుగదా!

తా. ఆ సుభద్ర మన్మథుని రాణియగు రతీదేవితో సమానమైన యందమునకల్గి యుండును; ఆమె నూఁగారు మన్మథుని వింటినారి యగు తుమ్మె దలచాలువలె నుండును. అట్టి చక్కదనము ఎంత వెదకినను వేలకొలఁదిగ నుండు అందకత్తెలలోఁ గానరాదు. ఇది ఎంతయుఁ నాశ్చర్యము!

అలం. ఉపమ, అనుప్రాసము.

క. కడు హెచ్చు కొప్పు; దానిం
గడునం జనుదోయి హెచ్చు; కటి యన్నిటికిన్
గడు హెచ్చు; హెచ్చు లన్నియు;
వడుమే పస లేదు గాని నారీమణికిన్. 39

టీక. కొప్పు = ఆ సుభద్రకేశపాశము; కడుక్, హెచ్చు = మిక్కిలి పెద్దది; దానిక్, కడవక్ = ఆ కొప్పునతిశయించునట్లుగా; చనుదోయి = స్తనద్వంద్వము; హెచ్చు = అధికమైనది; కటి = పిఱుదు; అన్నిటికిక్ = మీఁది అన్నింటికంటెను; కడుక్, హెచ్చు; నారీమణికిక్ = యువతీలలామ యగు సుభద్రకు; నడుమే = మధ్యభాగముమాత్రము; పసలేదుగాని = (సన్న మగుటచే) హెచ్చులేని దైనదిగాని; అన్నియఁక్ = మిగిలిన వన్నియను; హెచ్చులు = అధికములై యఁన్నవి.

ఇచట నీక్రింది యర్థాంతరమును గ్రహింపనగును. కొప్పు; దానిక్ = (జల) దానమొనర్చు మేఘమును; కడుక్ = మిక్కిలి; హెచ్చుక్ = అతిశయించును. (అంతకంటె పెద్దదై బరువుకలిగి యండుననుట. మేఘమునకును కొప్పునకును సామ్యము ప్రసిద్ధము.) చనుదోయి; కడవక్ = కుండను; హెచ్చుక్ = అతిశయించును. (స్తనములు కడవలకంటెను పెద్దవని భావము. స్తనములకుఁ గుండలతోడి సామ్యము ప్రసిద్ధము.) కటి; అన్నిటికిక్ = వర్తులాకారములగు వస్తువులన్నిటికంటెను; కడుక్; హెచ్చుక్ = మిక్కిలి హెచ్చుగా (బరువుగాఁగూడ) నుండును; నారీమణికిక్; నడుము; ఏపస = ఏ బలము (అయినను); లేదు, గాని; అన్నియఁక్ = మిగిలిన వన్నియఁను; హెచ్చులు = పెద్దవి, బరువైనవియఁను.

తా. ఆసుభద్రకొప్పు మిక్కిలిపెద్దది; దానికంటెను స్తనములు పెద్దవి వానికంటెను పిరుదులు పెద్దవి; అవి యన్నియను పెద్దవేగాని ఆమె నడుము మిక్కిలి సన్నమైనది. ఆమెవేనలి మేఘమువలె నుండును; స్తనములు కడవలను బోలును; పిరుదులు గుండ్రనివస్తువులతోఁ దులతూఁగును; నడుముమాత్రము ఏబలమంతైనను లేక సన్నముగా నుండును. అలం. సారము, శ్లేషము.

ఉ. అంగము జాళువాపసిఁడి యంగము; క్రొన్నెలవంక నెన్నొ
సల్, ముంగురు లింద్రనీలములముంగురు; లంగజుడాలు

వాలుఁజూ,పుంగవ; యేమి చెప్ప? నృపపుంగవ! ముజ్జగ మేలఁ
జే యు న,య్యంగనఁ బోలు నొక్కసకియం గన [1]నెన్నఁగ
మించు నన్నిటన్.

టీక. అంగము=ఆ సుభద్రశరీరము; జాళువాపసిఁడి యంగము=మేలిమి బంగారపు తునుక; నెనొన్నెసల్ = అందమైన ఫాలభాగము; క్రొన్నెలవంక = విదియనాఁటి చంద్రవంక; ముంగురులు = ముఖముపై వ్రేలు వెండ్రుకలు; ఇంద్రనీలములముంగురులు = ఇంద్రనీలమణులకు తొలి గురువులు; వాలు... గవ = సోగలగు రెండు కన్నులును; అంగజుఁడాలు = మన్మథుని పతాక - మానరూపమైనది. నృపపుంగవ! = ఓ రాజశ్రేష్ఠుఁడా! అర్జునుఁడా! అనుట. ఏమి, చెప్పక్? = ఇఁక చెప్పవలసిన దేమున్నది? ముజ్జగము, ఏలఁజేయు = మూఁడులోకములను (స్వర్గ, మర్త్య, పాతాళములను) ఏలునట్లు చేయునట్టి-ముల్లోకములను పాలించు శుభలక్షణములు కలిగినట్టి; అయ్యంగనన్, పోలు= ఆ సుభద్రను సరిపోలునట్టి; ఒక్కసకియన్=ఒక్క యువతిని గూడ; కనన్ = చూడఁజాలను - చూడలేదనుట; ఎన్నఁగన్ = ఆలోచింపఁగా; అన్నిటన్ = (సుభద్ర) అన్ని విషయములందును; మించున్ = అతిశయించి యుండును.

తా. సుభద్రశరీరము మేలిమిబంగారు తునుకవలె నుండును; నుదురు చంద్రవంకవలె నుండును; ముంగురు లింద్రనీలముల నతిక్రమించి యుండును. కన్నులు మీనములవలె నుండును; శుభలక్షణములనుబట్టి చూడఁగా ఆమె ముల్లోకముల నేలఁజాలినట్లు తోఁచును. ఆమెతో సమానమగు యువతి యొక్కతెయుఁ గానరాదు; ఆమె అన్నిటను మిక్కిలి అతిశయించియుండును.

అలం. రూపకము.

ఉ. ఎక్కడఁ జెప్పినాఁడఁ దరళేక్షణ చక్కఁదనంబు? లింక న
మ్మక్క! యదే మనంగ నిపుడందు శతాంశము దెల్పలేదు నే;

---

1. గనఁ బోనెఱు మించు.

నొక్కొక్కయంగ మెంచవలయుం బది వేలముఖంబు; లాయెఁబో
చొక్కపుఁజూపులో సొలపుఁజూచినఁగాకయొఱుంగవచ్చునే?

టీక. ఇంకక్ = ఇంకను; కరలేఖణ చక్కఁదనంబులు = చంచలాక్షి యగు సుభద్రయొక్క యందములను; ఎక్కడక్; చెప్పినాఁడక్ = చెప్పలే దనుట. అమ్మక్క! = ఆహా! అదేమనంగక్ = ఇట్లేల యనుచుంటిననఁగా; ఇపుడు; అందుక్ = ఆమెయందమునందు; శతాంశము = నూఅవవంతు; నేక్ = నేను; తెల్పలేదు. పదివేలముఖంబులు=పదివేలవిధములుగా; ఒక్కొక యంగము = ఒక్కొక్క అవయవమును; ఎంచవలయుక్ = లెక్కింపవలయును. ఆయెఁబో = అట్లు వర్ణించితి మనుకొనుము. చొక్కపుఁ జూపులోక్, సొలపు= సొగసైన చూపులోని యా యొయ్యారము; చూచినఁగాక = (మన మెంత వర్ణించినను) చూచినఁగాని; ఎఱుంగక్, శక్యమే?= తెలిసికొన సాధ్యముకాదు.

తా. ఆ సుభద్రచక్కఁదనమును నేను ఇంత వర్ణించినను కొంచెమైనను చెప్పలేదనుకొనుము; చెప్పవలసినదానిలో శతాంశమైనను వివరింపలేదు. ఒక్కొక్క యవయవమును వర్ణింపఁబూనినచో, పదివేలవిధములుగా వర్ణించి చెప్పవలసియున్నది. ఈ రీతిగ వర్ణించి చెప్పినను గూడ ఆమెయొక్క సొంపైన చూపులోని యొయ్యారమును చూడవలయువేగాని వర్ణింపఁ దరముకాదు.

చ. అని బహుభంగులం బొగడ నంగన ముంగల నిల్చినట్లుఁ దా
గనుగొనినట్లు నై నృపశిఖామణి డెందమునందుఁ బట్టఁజా
లని యనురక్తి నవ్వారవిలాసిని నెన్నఁడు చూడఁగల్గునో
యని తమకించుచున్నసమయంబున గ్రక్కున దైవికంబుగన్.

టీక. అని = ఈరీతిగా; బహుభంగులక్, పొగడక్ = (గదుఁడు) పెక్కు విధములఁ గొనియాడఁగా; అంగన = ఆ సుభద్ర; ముంగలక్ = తన యెదుట; నిల్చినట్లు = నిలువఁబడియున్నట్లును; తాక్ తాను; కనుగొనినట్లునై= చూచుచున్నట్లును తోఁచఁగా; నృపశిఖామణి = రాజశ్రేష్ఠుఁడగు అర్జునుఁడు;

డెందమునందఁ = మనస్సులో; పట్టఁజాలని యనురక్తిఁ = నిలుపఁజాలని ప్రేమతో; అవ్వరవిలాసినిఁ = ఉత్తమురాలగు ఆ విలాసినిని - సుభద్రను; ఎన్నఁడు = ఎప్పుడు; చూడఁగల్గునో = చూచుటకు వీలగునో; అని; తమకించు చున్న సమయంబునఁ = ఉబలాటపడుచున్న సమయమున; గ్రక్కునఁ = వేగముగా; దైవికంబుగఁ = అదృష్టవశమున.

తా. గదుఁ డీరీతిని సుభద్రను వర్ణింపఁగా నర్జునున కామె తన యెదుట నిలిచినట్లును, తా నామె నాప్యాయముగఁ జూచినట్లును తోఁచి, యామెపై నెక్కువ ప్రేమ ఉదయించెను. ఆమెను జూచుట కెప్పుడు సాధ్యమగునో యను తహతహ పొడమెను. అట్టి సమయమున దైవికముగ నతని కొక అనుకూలపరిస్థితి యేర్పడెను.

మ. ఒకభూమిసురుండు చోరహృత ధేనూత్తంసుఁడై వేఁడి
కొంఁటకుఁ దా ధర్మజుకేళిమందిరముదండం బోయి కోదండ
సాయకము లిచ్చుటఁ బూర్వకల్పితసమయన్యాయానుకూలంబుగా, నొకయేఁ
డుర్వి ప్రదక్షిణం బరుగునుద్యోగంబు వాటిల్లినన్. 43

టీక. ఒక భూమిసురుండు = ఒక బ్రాహ్మణుఁడు; చోర...సుఁడై = దొంగచే దొంగిలింపఁబడిన యుత్తమమగు ధేనువు కలవాఁడై; వేఁడికొంటకున్ = వేఁడుకొని రాఁగా, దానికొఱకు; తాన్ =అర్జునుఁడు; ధర్మజు...దండన్ = ధర్మరాజుయొక్క కేళికాగృహముసమీపముగా; పోయి; కోదండసాయకముల్ = విల్లమ్ములు; తెచ్చుటన్ = తెచ్చుటచేత; పూర్వ...కూలంబుగాన్ = వెనుక నేర్పఱచుకొనిన నియమపు పద్ధతి కనుకూలముగా; ఒక యేడు; ఉర్వి ప్రదక్షిణంబు = భూప్రదక్షిణము; అరుగునుద్యోగంబు = వెళ్లవలసిన ప్రయత్నము; పాటిల్లఁగన్ = సంభవింపఁగా.

తా. ఒకప్పుడొక బ్రాహ్మణుని గోవు నొక చోరుఁడు దొంగిలింపఁగా నా పాఱుఁ డర్జునునితో మొఱపెట్టుకొనెను; అర్జునుఁ డా చోరుని శిక్షించి, గోవును బ్రాహ్మణున కిప్పించుటకయి భూనుకొని, ధనుర్బాణములఁ దెచ్చుటకు ధర్మరాజుకేళీమందిరమువైపు పోవలసివచ్చెను. వెనుక పాండవులు తమ్ముఁడు చేసికొనిన యొడంబడిక ననుసరించి ఆకేళీగృహసమీపమునుండి వెళ్లిన కారణముగా అర్జునుఁడు ఒక సంవత్సరము భూప్రదక్షిణము చేసి, రావలసి యుండెను. అట్లు పోవుటయుం నిట్టి సమయమునందే తటస్థించెను. [ఇదియే అర్జునునకు సుభద్రఁజూచుటకయి వెడలుటకుఁ దగిన అవకాశము.]

ఉ. అన్నకు మ్రొక్కి తీర్థభజనార్థముగాఁ బనివిందు నంచుఁ దా
విన్నప మాచరించుటయు 'విప్రహితంబునకన్న ధర్మమే
మున్నది? గోప్రదక్షిణమె యుర్వి ప్రదక్షిణ' మంచు నిట్టులే
మన్ననుమాన కన్నరుఁడు ప్రార్థన సేయఁగ నెట్టకేలకున్.

టీక. అన్నకున్ = (అర్జునుఁడు) తన యన్నయగు ధర్మరాజునకు; మ్రొక్కి = నమస్కరించి; తీర్థభజనార్థముగాన్ = పుణ్యస్థలములను సేవించుటకయి; పనివిందును = పోవుదును; అంచున్ = అని పలుకుచు; తాన్ = తాను (అర్జునుఁడు); విన్నపము; ఆచరించుటయున్ = విన్నపమును చేయఁగా; విప్రహితంబునకన్నన్ = బ్రాహ్మణులకు మేలు చేయుంటకంటెను; ధర్మము = ఉత్తమధర్మము; ఏమున్నది? = ఏమికలదు? గోప్రదక్షిణమె = గోవుచుట్టు తిరిగి వచ్చుటయే; ఉర్వీప్రదక్షిణము = భూమికిఁ బ్రదక్షిణముచేయుంట; అంచున్ = అని పలుకుచు; ఇట్టులు = ఈ విధముగా; ఏమన్నను = ఎన్నివిధములుగా వారించి పలికినను; మానక = విడువక - తన తలఁపు మానుకోక; అన్నరుఁడు = ఆ యర్జునుఁడు - (నరుఁడు - నానా - మనుష్యుఁడు, అర్జునుఁడు.) ప్రార్థనచేయఁగన్ = వేఁడుకొనఁగా; ఎట్టకేలకున్ = తుట్టతుదకు.

చ. తనదుపురోహితుం డయిన ధౌమ్యునితమ్మునిగారవంపునం
దనుని విశారదు న్సకల ధర్మవిశారదు వెంట[1]నుటఁగా
నొనరిచి కొంచఱుక బరిజనోత్తముల న్నియమించి యాదరం
బెనయ సమస్తవస్తువులు నిచ్చి యుధిష్ఠిరుఁ డంపె వేడుకన్.

టీక. తనదుపురోహితుండయిన = తన పురోహితుఁడగు; ధౌమ్యుని = ధౌమ్యుఁడనువానియొక్క; తమ్మునిగారవంపునందనునిన్ = తమ్ముని ముద్దుకుమారుఁడగువానిని; సకలధర్మవిశారదున్ = సమస్తములగు ధర్మములందును ఆఱితేఱినవానిని; విశారదున్ = విశారదుఁడనువానిని; వెంటన్, పోవఁగాన్, ఒనరిచి = అర్జునునివెంటఁ బోవునట్లు చేసి - అర్జునునివెంటఁబంపి; కొంచఱుక. పరిజనోత్తములన్, నియమించి = కొందఱు మంచి సేవకులనుగూడ ఏర్పాటు చేసి పంపి; ఆదరంబు, ఎనయన్ = గౌరవము మించఁగా; సమస్తవస్తువులున్ = కావలసిన వస్తుసామగ్రి నంతటిని; యుధిష్ఠిరుఁడు = ధర్మరాజు; వేడుకన్ = ప్రీతితో; అంపెన్ = (అర్జునుని) పంపెను.

తా. ధర్మరాజు తుదకు విజయంనితీర్థయాత్రకు సమ్మతించి తనపురోహితుఁడగు ధౌమ్యుని సోదరపుత్రుఁడును, అన్ని ధర్మముల నెఱిఁగినవాఁడును అగు విశారదుని కొందఱు సేవకులను సాయముగా బంపుచు కావలసిన వస్తువులనుగూడ సిద్ధపఱచి యిచ్చి ప్రీతితో సాగనంపెను.

చ. పరిణయ మాట కేఁగుగతిఁ బౌరు లనేకులు వెంటరా శుభో
త్తరముగ నయ్యెడం గదలి తద్దయుఁ దాలిమి మీఱ ధర్మ
త,త్పరుఁడయి యందు సిందు[2]నులుపాలు నృపాలు రొసంగఁ
గా నిరం,తరమును బుణ్యతీర్థములఁ దానము లాడుచు
నేఁగి యవ్వలన్. 46

---

1. ఁబోవఁగా. 2. నరపాలురు కాన్కలొ.

టీక. పరిణయమాటకుఁ = పెండ్లియాడుటకు; వీఁగుగతిఁ = వెళ్ళెడి విధమున; పౌరులు, అనేకులు = చాలమంది పురజనులు; వెంటఁ, రాఁ = తనవెంట రాఁగా; శుభోత్తరముగఁ = శుభములతోఁగూడి యుండునట్లుగా; ఆయ్యెడఁ, కదలి = అక్కడినుండి బయలుదేఱి; తద్దయుఁ = మిక్కిలి; తాఁలిమిమీఱి = ఓరిమి ఎక్కువగా నుండఁగా; ధర్మతత్పరుఁడయి = (అర్జునుఁడు) ధర్మమునం దాసక్తి కలవాఁడై; అందునఁదుఁ = అక్కడక్కడ; నృపాలురు = రాజులు; ఱేలుపాలు = కాన్కలు; ఒసంగఁగాఁ = బహుమానముగా నర్పింపఁగా; నిరంతరమును = ఎడతెగక; పుణ్యతీర్థములఁ = పుణ్యనదీ, సరస్సులందు; స్నానములాడుచుఁ = స్నానములొనర్చుచు; వీఁగి = వెళ్లి; అవ్వలఁ = ఆ పిదప.

తా. పెండ్లికిఁ దరలివెళ్లినట్లుగా నర్జునుఁడు తనవెంట చాలమంది పౌరులు రాఁగా, మిగుల శాంతమూర్తియై యచటినుండి బయలుదేఱెను. మార్గమునడుమ నచ్చటచ్చట తనకు రాజులందఱును కానుక లొసంగఁగా వానిని గ్రహించుచు పుణ్యతీర్థములందు స్నానము లొనరించుచు పోవుచుండెను.

భుజంగప్రయాతము —

సునాసీరసూనుండు చూచె న్నిమజ్జ
జ్జనౌఘోత్పత త్సంక శంకా కరాత్మో
ర్మినిర్మగ్న నీరేజ రేఖోన్నషడ్భృం
గనేత్రోత్సవశ్రీని గంగాభవానిన్. 47

టీక. సునాసీరసూనుఁడు = ఇంద్రుని కుమారుఁడగు నర్జునుఁడు; నిమజ్జ...శ్రీని - నిమజ్జజ్జనౌఘ = మునుఁగుచున్న జనసమూహమునుండి; ఉత్పత్ = ఎగిరిపోవుచున్న; పాప = పాపములనెడి; శంకాకర = సందేహమును గలిగించు; ఉత్తోర్మినిర్మగ్న = తన యలయందు మునిగియున్న; నీరేజరేఖా=

పద్మముల సమూహమునుండి; ఉన్నమత్ = పైకి లేచుచున్న; భృంగ = తుమ్మెదలచే; నేత్రోత్సవశ్రీని = కన్నులపండువు చేయు శోభ కలదానిని; గంగా భవానిక = భవునకు (శివునకు) భార్యయగు గంగానదిని; చూచెన్.

గంగయందుండు పద్మములనుండి తేంట్లు బయటికి వచ్చుచుండఁగా, నల్లనివైన ఆ తేంట్లు, జనులు స్నానముచేయుటచే వారినుండి పొగిరిపోవు పాపములవలె నున్నవని భావము.

క. సంతోషబాష్పధారలు
దొంతర గాఁ జూచి మ్రొక్కి తోయధివరసీ
మంతిని నా త్రిజగద్ధ్రీ
వ్యంతిని భాగీరథీస్రవంతిని బొగడెన్. 48

టీక. సంతోషబాష్పధారలు = ఆనందబాష్పధారలు; దొంతరగాన్ = ఒకటివెంబడి యొకటి పొంగి పొరలి రాఁగా; తోయధివరసీమంతినిన్ = సముద్రునికి భార్య యగుదానిని; ఆ త్రిజగద్ధ్రీవ్యంతిని = ఆ ముల్లోకములందును ప్రకాశించుదానిని; భాగీరథీస్రవంతిని=గంగానదిని; పొగడెన్. (ఇచట 'అర్జునుఁడు' కర్త.)

శా. తా నైరింప కపర్ణయుండఁగ భవద్గర్భంబునన్ దాల్చి తే
జోఽసహ్యున్ శరజన్ము గాంచి యల నీహారక్షమాభృ
త్సుకుమారీ సాపత్న్యముఁ గన్న మోహాపుఁబురంధ్రిరత్న
మా దీవ కా, వే సర్వజ్ఞుఁడు నిన్ను నేల తలపై నెక్కిం
చుకో జాహ్నవీ! 49

టీక. అపర్ణ = పార్వతీదేవి; తాన్, నైరింపక = తాను, భరింపలేక; తేజోఽసహ్యున్ = తేజమునుచే సహింపలేనివానిని - గొప్ప తేజస్సుకలవానిని; శరజన్మున్ = కుమారస్వామిని; భవద్గర్భంబునన్ = నీ గర్భమునందు; కాంచి= కని; అల...సాపత్న్యమున్ = ప్రసిద్ధురాలగు నా పార్వతితోడి సవతితన

మును - పార్వతితో సామ్యమును; కన్న = పొందిన; మోహపుఁబురంధ్రీ రత్నము=ప్రేమనిలయమైన కుటుంబినీరత్నమవు; ఔదు=అగుదువు; కాదేక = అట్లు కానియెడల; జాహ్నవీ! = ఓ గంగా! సర్వజ్ఞుఁడు=శివుఁడు; తలపైక; ఎక్కించుకోక, ఏల? = ఎక్కించుకొనఁ (దాల్పఁ) గారణమేమి?

గంగ శివుని తలపై నుండుటయు, గుహుఁడు గంగయం దుద్భవించుటయు సుప్రసిద్ధములు. అలం. కావ్యలింగము.

క. పెల్లుసెగఁ జల్లు విస మా
తెల్లనిదొర కుతిక మోవఁ దిని బ్రతుకుట నీ
చల్లఁదనంబునఁ గాదే
కల్లోలవతీమతల్లి! [1]గంగమ తల్లీ! 10

టీక. ఆ తెల్లని దొర = తెల్లని ప్రభువైన యా శివుఁడు; పెల్లుసెగఁ జల్లు, విసము = ఎక్కువ వేఁడిమిని వెడలఁగ్రక్కు కాలకూటమును; కుతిక మోవక =పీకబాటిగా; కల్లోలవతీమతల్లి! = (అలలతోఁగూడిన) ఓ గొప్పనదీ!

క. పువ్వారుబోఁడివై సరి
యెవ్వా రన భీష్మఁ గాంచి యిం పొందితి వీ;
వవ్వావి యెఱుఁగుదువె? మా
యవ్వా! పోషింపఁ బాడి యగు ననుఁ నీకున్.

టీక. పువ్వారుఁబోఁడివై = పూవువంటి (మృదువైన) శరీరము కలదానవై; సరి, ఎవ్వారు? = నాకు సమానులు లేరు; అవ్వావి = ఆ బంధుత్వమును; (భీష్మునికి గంగ తల్లి; భీష్మఁడర్జునుని తాత. అర్జునునికి గంగ ముత్తవ్వ.) అవ్వా! = అమ్మా!

---

1. గంగా! తల్లీ; గంగాతటినీ.

చ. సకలశుభంబు లిమ్మనుచు సన్నుతు లీగతిఁ జేయ నాస్రవం
తిక దయఁ దెల్పఁ బంచినగతిం జనుదెంచె నుదంచదూర్మికా
నికర విలోల ఖేల దళినీ కలగాన లసత్ప్రఫుల్ల హా
ల్లక సుఖడోలికా విహృతి లాలస బాలసమీర మయ్యెడన్.

టీక. సన్నుతులు = స్తోత్రములు; ఈగతిన్ = ఈ విధమున; ఆ స్రవంతిక = ఆ గంగానది; దయఁ...గతిన్ = తన యనుగ్రహమును దెలుపుటకుఁ బంపినరీతిని; ఉదంచ...సమీరము - ఉదంచత్ = మిక్కిలి యొప్పుయిన; ఊర్మికానికర = అలల సమూహమునందు; విలోల చలించుచు; ఖేలత్ = ఆఁడుచున్న; అళినీ = ఆఁడుతుమ్మెదలయొక్క; కలగాన = మధురగానముచేత; లసత్ = ప్రకాశించుచున్న; ప్రఫుల్ల, హల్లక = వికసించిన యొట్టికలువ లని యెడు; సుఖడోలికా = హాయిగా నున్న యుయ్యాలలయందలి; విహృతి = విహారమున; లాలస = ఆసక్తమైన; బాలసమీరము = పిల్లవాయువు; అయ్యెదన్ = ఆ సమయమున; వీచెన్.

విశే. ఇచట 'బాలసమీర'మని చెప్పుటచే బాలధర్మములను గ్రహింప వలెను; ఉయ్యలలూఁగుటయం దాసక్తియు, తల్లిచేతులతో నూఁచఁబడుటయు, లాలిపాటలచే నేడ్పు లేక యూరడింపఁబడుటయు బాల్యావస్థధర్మములు.

అలం. రూపకము.

క. చనుదెంచిన హా యని య
జ్జననాయకుఁ డలరుచు న్విశారదుఁ గని 'యీ
యనుకూలమారుతాగతి
గనుఁగొన నామోదసూచకం బైనది గా. 53

టీక. జననాయకుఁడు = రాజు—అర్జునుఁడు; అలరుచున్ = ఆనందించుచు; అనుకూలమారుతాగతిన్ = అనుకూలమైన గాలియొక్క రాకను; కనుఁగొనన్ = చూడఁగా; ఆమోదసూచకంబు = సంతోషమును సూచించు

నది, పరిమళమును సూచించునదియును; అనుకూలముగ వీఁచు మారుతము రాఁబోవు శుభములను సూచించునని భావము.

తే. తల నీ గంగాతీర్థము
చిలికినవాఁ డీశ్వరుండు; చేరెఁడులోఁ గోఁ
గలిగినఁ దరఁగలఁ జేలం
గలిగినఁ దన్మహిమ లెన్నఁగాఁ దర మగునే? 54

టీక. తలను = తలపైని; చిలికినవాఁడు = చల్లుకొనినవాఁడు; ఈశ్వరుండు = శివునితో సమానుఁడు; (శివుఁడు గంగను తలపై ధరించెననుట సూచితము) చేరెఁడు = చేరెఁడు నీరు; లోఁగోఁగలిగినన్ = కడుపులోనికిఁ బుచ్చుకొనఁగలిగినను; దరఁగలన్ = (ఈ గంగానది) యలలయందు; తన్మహిమలు = అట్లు చేసినందువలనఁ గలిగెడి గొప్పతనములను; ఎన్నఁగాన్ = లెక్కించుటకు.

విశే. తలపైఁ గొంచెము నీరు చిలికినంతమాత్రమున జనుఁడు శివుఁడగు చుండఁగా, ఆ జలమును గొంత త్రాగినను, దాని యలలలో మునిఁగినను, ఎట్టి గొప్పతనముగలుగునో చెప్ప సాధ్యము కాదనుట. అలం. అర్థాపత్తి.

శ. మునుకలు గంగానదిలో
నొనరించుటకన్న భాగ్య మున్నదె?' యనుచు
న్మును కలుగంగా దిగి పరి
జనములు కైలా గొసంగ స్నానోన్ముఖుఁడై. 55

టీక. మునుకలు = స్నానములు; భాగ్యము = అదృష్టము; మును, కలుఁగంగాన్ = (తానే) ముందు ఉండునట్లుగా; పరిజనములు = సేవకులు; కైలాగు, ఒసంగన్ = చేయూఁత నొసఁగఁగా; స్నానోన్ముఖుఁడై = స్నానమొనర్చుటకు సిద్ధపడినవాఁడై.

క. తమి నిగుడ గుడాకేశుం
డమరనదీ విమలవారి నాడుచు నుంటన్
యమునానదిఁ గూడిన తో
యమునా నది తనరెఁ దత్కచామేచకమై. 56

టీక. గుడాకేశుఁడు = ఆలస్యమునకు ప్రభువైనవాఁడు - ఆలస్యము లేనివాఁడు; తమి, నిగుడన్ =ఆసక్తి యధికముకాఁగా; అమరనదీవిమలవారిన్ = గంగానదియొక్క నిర్మలజలములందు; ఆడుచునుండన్ = స్నానముచేయుచుండఁగా; తోయము = నీరు; నాన్ = అనువట్లు; అది = ఆ గంగాజలము. (యమునానదిఁగూడిన తోయమునాన్ = యమునానదితోఁ గూడినవిధమో యనునట్లు; అది = గంగానది) తత్కచామేచకమై = ఆ యర్జునుని కురుల చేత మిక్కిలి నల్లనిదై; తనరెన్. [గంగాజలము తెల్లనిది; యమునాజలము నల్లనిది.] అలం. ఉత్ప్రేక్ష, అనుప్రాసము.

ఉ. దానము లెన్నియే నచటి త్రైర్థికభూసుర సంఘ మెల్ల డెం
దాన ముదంబు చెందఁగ నొనర్చి దృఢవ్రతచర్య నిత్యముం
దానము చేయుచున్ హరికథాశ్రవణం బొనరించుచుండె
నం, దా నముచిద్విషత్తనయుఁ డాశ్రితకల్పమహీరుహాం
బనన్. 57

టీక: ఆ నముచిద్విషత్తనయుఁడు = ఇంద్రపుత్రుఁడైన యా యర్జునుఁడు; ఎన్నియేన్ = పెక్కింటిని; త్రైర్థికభూసురసంఘము = తీర్థవాసులగు బ్రాహ్మణుల సమూహము; డెందానన్ = డెందమున - మనస్సులో; ముదంబు సెందఁగన్ = సంతోషింపఁగా; తానము = స్నానము; ఆశ్రిత...బనన్ = ఆశ్రయించినవారిపట్ల (వారి కోరికలను నెఱవేర్చు) కల్పతరువో యనునట్లు. అలం. ఉత్ప్రేక్ష, అనుప్రాసము.

క. భోగవతినుండి యెప్పుడు
భాగీరథికడకు వచ్చి భాసిలు మున్నే
నాగకుమారిక యయ్యెల
నాగ యూలూపి తమి నొక్కనాఁ డటఁ జెంతన్. 58

టీక. భోగవతినుండి = నాగ నివాసమగు పాతాళలోక రాజధాని నుండి; ఎప్పుడుఁ = నిత్యమును; నాగకుమారిక = సర్పకన్య; తమిఁ = కోరికతో.

ఆ. హిమరసైకసైకతమునందు విహరించు
సైరవేషువేషు ఘుననిభాంగు
నెనరుదవుల దవులనే చూచి క్రీడిగా
నెతిఁగి యూర! యూరగేందువదన. 59

టీక. హిమరసైక = మంచుచే మిక్కిలి తడియైన; సైకతమునందుఁ = ఇసుకతిన్నెపయి; సైరవేషువేషుఁ = తెల్లతామర బాణముగాఁ గల మన్మథుని వేషము కలవానిని; ఘుననిభాంగుఁ = మబ్బుచాయతోడి శరీరము కలవానిని; నెనరుతవులఁ = స్నేహభావము తగులుకొన్నట్లు; దవులనే = దూరమునుండియే; క్రీడి = అర్జునుఁడు; ఊరగేందువదన = ఉరగ (నాగ) జాతికిఁ జెందిన యందకత్తె - నాగకన్యక. అలం॰ అనుప్రాసము.

క. మును ద్రౌపదీస్వయంవర
మునకేఁగిన కామరూపభోగులవలన
న్వినియున్నకతనఁ దమకము
మనమునఁ బెనఁగొనఁగఁ జేరి మాయాన్వితయై. 60

టీక. మును = పూర్వము; కామరూపభోగులవలనఁ = ఇష్టమైన రూపమును ధరింపఁగల నాగులవలన; తమకము = మోహము; పెనఁగొనఁగఁ = వృద్ధిపొందఁగా; చేరి = (అర్జునుని) సమీపించి; మాయాన్వితయై = మాయతోఁ గూడినదై - మాయ పన్నినదై.

ఉ. గుట్టసియాడ గబ్బిచను[1]గుబ్బలపై బులకాంకురావళుల్
తెట్టువ గట్టఁ గోరికలు తేటలువెట్టఁగ వేడుకల్మది
న్దొట్టికొనంగ నచ్చెరువు తొంగలిఱెప్పల వీఁగ నొత్తగాఁ
బెట్టిన దండ దీయక విభీతమృగేక్షణ చూచె నాతనిన్. 61

టీక. గుట్టు = మర్మస్థానము; అసియాడక = చలింపఁగా; గబ్బిచను గుబ్బలపైక్ = బిగువై గుబ్బలవలెనున్న స్తనములపయి; పులకాంకురావళుల్ = రోమాంచపు గుంపులు - మొలక జలదరింపులు; తెట్టువగట్టక్ = సమృద్ధములు కాఁగా; కోరికలు; తేటలువెట్టఁగన్ = ఎక్కువ కాఁగా; తొట్టికొనంగక్ = వాత్తుకొనఁగా; అచ్చెరువు = ఆశ్చర్యము; తొంగలి రెప్పలక్ = వాలు కను రెప్పలను; వీఁగ నొత్తఁగాక్ = తొలఁగఁద్రోయఁగా; పెట్టిన దండక్ = నడుముపై నుంచికొనిన బాహువును; విభీతమృగేక్షణ = మిక్కిలి బెదరిన జింక చూపులఁబోలు చూపులు కల యువతి - ఊలూపి.

క. ఏణాక్షి నపుడు వెడసిం
గాణిం గొని యలరుఁదూపుగమిఁ జక్కెరయే
ఖాణముగాఁ గలిగిన కం
ఖాణపుదొర పింజపింజ గాడఁగ నేసెన్. 62

టీక. ఏణాక్షిక్ = జింక కన్నులవంటి కన్నులు గల యా యువతిని; వెడసిం గాణిం గొని = చెఱుకువింటిని ధరించి - అల్పమైన ధనుస్సు ధరించి; అలరుఁదూపుగమిక్ = పూవుటమ్ముల సమూహమును గొని; చక్కెరయే... దొర = చక్కెరయే తిండిగాఁ గల చిలుక వాహనపు ప్రభువు - మన్మథుఁడు; అపుడు; పింజపింజగాక్ పుంఖానుపుంఖముగా - ఎడతెగకుండునట్లనుట; గాడఁగక్, ఏసెక్ = బాగుగా నాటుకొనునట్లు; ఏసెక్ = కొట్టెను.

---

1. గుట్టలపై.

ఉ. పైపయిఁ గౌతుకంబు దయి[1]వాఱి యిటుండఁగ నంత మజ్జనం
బై పువ్వుఁజప్పరమ్మున నొయారముగాఁ గయిసేసి దానలీ
లాపరతంత్రుఁడై కలకలన్నగు చుండెడి సవ్యసాచి నిం[గన్.
ద్రోపలరోచిఁ జూచి తలయూఁచి [2]యులూచి రసోచితంబు

టీక. పైపయిన్ = మీఁద, మీఁద - ఎక్కువఁగా; కౌతుకంబు = కుతూహలము; దయివాఱి = పొంగిపాఱి; మజ్జనంబై = స్నానముచేసి; పువ్వుఁజప్పరమ్మునన్ = పూవులచవికెయందు; ఒయారముగాన్ = సొగసుగా; కయిసేసి = అలంకరించుకొని; దానలీలాపరతంత్రుఁడై = దానమునం దాసక్తి కలవాఁడై; కలకలన్ ...సవ్యసాచిన్ = కలకలమని నవ్వుచున్న యర్జునుని; ఇంద్రోపలరోచిన్ = ఇంద్రనీలమణికాంతిఁబోలు కాంతి కలవానిని; రసోచితంబుగన్ = శృంగారమునకుఁ దగినట్లుగా.

క. సిగ సంపెఁగపూ లొసపరి
వగ కస్తురినామ మొఱపు వలెవా టౌరా!
సొగ సిటు లుండఁగవలె నని
సొగసి లతాతన్వి యతనిసొగసు నుతించెన్. 64

టీక. ఒసపరివగ = అందమైన తీరు; కస్తురినామమొఱపు = కస్తూరిచేఁ దీర్చిదిద్దిన తిలకమునందము; వలెవాటు = వల్లెవాటుగా వేసికొనిన యుత్తరీయము; సొగసి = పరవశురాలయై; లతాతన్వి = తీగవలె సన్నని దేహముకల యులూచి.

క. రాకొమరు నెఱులు నీలపు
రాకొమరు నిరాకరించు; రాకాచంద్రున్
రాకొట్టు మొగము; కెంజిగు
రాకుఁ గని పరాకు సేయు నౌర! పదంబుల్. 65

---

1. వాఱిటు లుండఁగ. 2. ఊలూపి.

టీక. రాకొమరు నెఱులు = రాజపుత్రుడగు నర్జునుని తలవెండ్రుకలు; నీలపుఱాకొమరు = ఇంద్రనీలమణుల యందమును; రాకాచంద్రున్ = పున్నమ నాటి చంద్రుని; రాకొట్టున్ = కయ్యమునకుఁ బిలుచును - తిరస్కరించును; పదంబుల్ = పాదములు; కొంజిగురాకున్, కని = ఎఱ్ఱనైన చిగురుటాకును బోలి; పరాకుసేయున్ = తిరస్కరించును. అలం. ఉపమ. అనుప్రాసము.

ఉ. తీరిచినట్టు లున్నవి గదే కనుబొమ్మలు; కన్ను లంటిమా
చేరలఁ గొల్వఁగావలయుఁ; జేతులయందముఁ జెప్ప గిప్ప రా;
దూరులు మల్చివేసినటు లున్నవి; బాపురె! ఓమ్ములోనిసిం
గారము! శేషుఁడే పొగడఁగావలె నీతనిరూపరేఖలన్. 66

టీక. తీరిచినట్టులు = సరిదిద్దినట్లు; చెప్ప గిప్పరాదు = సామాన్యముగా వర్ణించుట కలవి కాదు. దూరులు = తొడలు; మల్చివేసినటులు = సరిగాఁ జెక్కి సానపట్టినటులు; బాపురె! = ఆహా! శేషుఁడే = ఆదిశేషుఁడే.

క. అకటా! నన్నితఁ డేలిన
నొకటా నచ్చికము లేక యుండఁగ వచ్చున్;
నికటామృతధారలు మరు
నికటారిమెఱుంగు లీతనికటాక్షంబుల్. 67

టీక. అకటా ! = అహా ! ఏలినన్ = పరిగ్రహించినచో; ఒకటా, నచ్చికము లేక = ఒక (ఏ) విషయమునను కొఱఁత లేక; ఈతని కటాక్షంబుల్ = ఇతని క్రేగంటి చూపులు; నికటామృతధారలు = సమీపమున నున్న యమృతప్రవాహములైనవి; మరునికటారిమెఱుంగులు = మన్మథుని కత్తుల కాంతులయినవి. అలం. రూపకము, అనుప్రాసము.

విశే. అర్జునుని క్రేగంటిచూపు లందమైన వగుటచే నానందమును గలిగించుచున్నవనియుం, మదనోద్దీపకములగుటచే శోకమును గలిగించుచున్నవనియు భావము.

ఉ. ఆ దరహాసచంద్రికలయందము నాప్తులమోఁదఁ జిల్కునా
త్యాదరశీతలేక్షణసుధారసధారయుఁ జూడఁజూడ నా
హ్లాదము గొల్వఁగాఁగల కలామహిమంబుఁ దలంచి చూచిన
న్మాదిరి సేయవచ్చు జననాథు మొగంబును జంద్రబింబమున్.

టీక. దరహాసచంద్రికల యందము = చిఱునవ్వువెన్నెలల సొగసుఁదనము; చిల్కు = ప్రసరింపఁజేయు; అత్యా...ధారయుఁ = మిక్కిలి మర్యాదతోడి చల్లని చూపులనెడి యమృతరసప్రవాహమును; ఆహ్లాదమున్ = ఆనందమును; కొల్వఁగాఁగల = కలిగింపఁజాలు; కలామహిమంబు = లావణ్యాతిశయము; మాదిరి = పోలిక.

విశే. చంద్రునియెడ చంద్రిక, సుధారసము, కళామహిమ కలయట్లు అర్జునునియెడ దరహాసము, శీతలేక్షణము, లావణ్యాతిశయము కలవని యర్థము.

అలం. ఉపమ.

ఉ. డూఁదుకపోవు శంఖము సహో! గళరేఖ; శరాసనంబుల
న్మాదుకుఁ బట్టు కన్బొమలవైఖరి వంకలు [1]దీరుచుం; గటా
క్షోదయలీల సాయకసమూహములన్విషమాస్త్రుఁగెల్చుఁబో;
యేదొరసాటి యీనరున కెన్నఁగ [2]వీరవిలాససంపదన్?

టీక. గళరేఖ = కంఠముయొక్క యందము; శంఖమును; డూఁదుక పోవ్క = డూఁదును - తిరస్కరించు ననుట; కంఠము శంఖమువలె నున్నదని భావము. కన్బొమలవైఖరి = భ్రూలాసము; శరాసనంబులక్ = విండ్లను; వాదుకుఁబట్టి = వాదులాటకు దింపి; వంకలు తీరుచుక్ = సరిదిద్దును-వంకరగా నున్నవానిని తిన్నగాఁ జేయుఁను; (విండ్లు వంకరగా నుండునుగాన, వాని గర్వము నడంచి, ఋజువుగా నుండునట్లు చేయుఁ ననుట.) కటాక్షోదయలీల=

1. తీర్చునా. 2. వీర్య.

•

కడకంటి చూపులు కలిగెడి పద్ధతి; సాయకసమూహాములక్ = బాణముల గుంపులచే; విషమాస్త్రక్ =మన్మథుని; గెల్చ్చెబో! = గెలువఁజాలును. (సమముగా లేని బాణములను ప్రయోగించువానిని, సమమైన బాణములచే గెలువ నగునని భావము. మఱియు, క్రూరములగు బాణములు గలవానిని జయించెనని యర్థాంతరము.) ఈ, నరునకున్ = ఈ యర్జునునకు - ఈ మానవశ్రేష్ఠునకు. (దేవతయైన మన్మథుఁడును నరుఁడైన యర్జునునకు సాటికాఁడనుట.) ఏ దొర=ఏ ప్రభువు; వీరవిలాససంపదన్ = వీరులవిలాసములయొక్క సంపద యందు; సాటి? = సమానమగును? కాఁడని యర్థము.

ఉ. కమ్మనిజాళువా నొరయఁగల్గిన చెక్కిలిచెక్కువాఁడు చొ
క్కమ్మగుజాతికెంపు వెలగాఁ గొనుమోవి మెఱుంగువాఁడు
స,[1]త్యమ్ముగరూపసంపద ధనాధిపసూనుని ధిక్కరిం[2]చువాఁ
డమ్మక చెల్ల! నాహృదయ మమ్మక చెల్లదు వీని కియ్యెడన్.70

టీక. కమ్మనిజాళువాన్ = అందమైన మేలిమిబంగారమును; ఒరయఁ గల్గిన = రాపాడఁగల్గిన - ఎదిరింపఁగలిగిన; (సరిపోలునట్టి యనుట.) చెక్కిలిచెక్కువాఁడు = చెక్కిళుల యందము కలవాఁడు; చొక్కమ్మగు = మేలైన; జాతికెంపున్ = విలువైన కెంపు (పద్మరాగము)ను; వెలగాన్ = మూల్యముగా; మోవిమెఱుంగువాఁడు = పెనునియందము కలవాఁడు-పద్మరాగముతో సరిపోలు పెదవి కలవాఁడనుట. సత్యమ్ముగన్ = యథార్థముగా; ధనాధిపసూనునిన్ = కుబేరపుత్రుఁడగు నలకూబరుని; ధిక్కరించువాఁడు = తిరస్కరించువాఁడు-నలకూబరునికంటె నందగాఁడనుట; అమ్మక చెల్ల! =ఆహాహా! ఇయ్యెడన్ = ఈ సమయమున; అమ్మక; చెల్లదు = అమ్మివేయక తప్పదు - స్వాధీనముకాక తప్పదనుట. అలం. ఉపమా, యమకానుప్రాసములు.

---

1. త్యమ్ముగు. 2. చినాఁ.

సీ. ముద్దాడవలదె యీ మోహనాంగునిమోము
గండచక్కెరమోవి గలఫలంబు
రమియింపవలదె యీ రమణుపేరురమువై
వలిగుబ్బపాలిండ్లు గలఫలంబు
శయనింపవలదె యీ ప్రియునిసందిటిలోనఁ
గప్పుపెన్నెఱికొప్పు గలఫలంబు
వసియింపవలదె యీ రసికునంకమునందుఁ
జెలువంపుజఘనంబు గలఫలంబు
తే. రాజసము తేజరిల్లు నీ రాజుఁ గూడి
యింపు సొంపులు వెలయఁ గ్రీడింపవలదె
నాకలోకంబు[1]వారికినైన లేని
యలఘుతరభోగభాగ్యముల్ గలఫలంబు. 71

టీక. కండచక్కెరమోవి = కలకండవంటి (మాధుర్యముగల) పెదవి; కల ఫలంబు = ఉన్న ఫలము(గా); వలిగుబ్బపాలిండ్లు = వట్రువలై గుబ్బలవలె నున్న స్తనములు; కల ఫలంబు = ఉన్నదానికిఁ బ్రయోజనముగా; ఈ రమణు పేరురమువైక్ = ఈ సొబగుకాని విశాలవక్షఃస్థలముపయి; రమియింపవలదె? = క్రీడింపవద్దా? కప్పుపెన్నెఱికొప్పు = నల్లని పెద్దకొప్పు; చెలువంపుజఘనంబు = అందమైన పిఱుఁదు; అంకమునందుక్ = తొడపైని; రాజసము = రాజఠీవి; నాకలోకంబువారికిక్ = స్వర్గవాసులకు-దేవతలకు; అలఘు...భాగ్యముల్ = తక్కువకాని భోగములును, ఐశ్వర్యములును.

క. అని యిటు లువ్విళ్లూరెడు
మనమునఁ గొనియాడి యంత మాపటివేళం

---

1. వారలకైన.

గనుఁబ్రామి చొక్కుఁ జల్లిన
యనువున నందఱు వితాకులై యుండంగన్. 72

టీక. ఊవ్విళ్ళూరెడు = కోరికలు పొంగి పొరలు; మాపటివేళ = సాయంకాలమున; కనుఁబ్రామి = కనుమొఱిగి - మాయచేసి; చొక్కుఁజల్లిన యనువున = మచ్చువందు చల్లినట్లు; వితాకులై = పరవశులై - తెలివి తప్పినవారై.

చ. 'ఇటు జపియించిన న్వీడుతునే నిను నే నిఁక' నంచు జాహ్నవీ
తటమున సంధ్య వార్చి జపతత్పరుఁడై తగువాని యామినీ
విట కుల శేఖరుం గొనుచు వే పురికిం జని నిల్పె [1]నట్టియ
న్నటులనె మాయ యచ్చుపడ నల్లభుజంగి నిజాంగణంబునన్.

టీక. జాహ్నవీతటమున = గంగానది యొడ్డున; యామినీ ... శేఖరు = చంద్రవంశ్యశ్రేష్ఠుని - అర్జునుని; వే=వేగముగా; పురికి = తన పట్టణమునకు - భోగవతికి; అచ్చుపడ = స్పష్టమగునట్లుగా; అల్లభుజంగి=ఉలూచి నాగకన్య - ఉలూచి; నిజాంగణంబున = తన యింటి ముంగిలియందు; అట్టె= శీఘ్రముగా; ఉన్నటులె, నిల్పె =గంగయొడ్డున ఉన్నవిధముగానే అర్జునుని నిల్పెను.

క. నిలిపిన జప మెప్పటివలెఁ
జలిపినవాఁ డగుచుఁ బాకశాసని యంతం
దళుకుంబిసాళివాలుం
దెలిగన్నులు విచ్చి చూచె నివ్వెఱతోడన్. 74

టీక. చలిపినవాఁడు = చేసినవాఁడు; పాకశాసని=ఇంద్రపుత్రుఁడగు నర్జునుఁడ; తళుకుం...కన్నులు = కాంతి గల్గి, ప్రకాశించుచు, వాలికలై పెడఁదలగు కన్నులను; నివ్వెఱతోడన = ఆశ్చర్యముతో; చూచె.

---

1. నప్పుడు.

సీ. దట్టంపుఁదెలినీటి తరఁగచా ల్కడ కొ త్తి
నెలఁతాలజగతిఁ దా నిలుచు టేమి ?
కొలఁకు[1]దామరగంధములుఁ గ్రిందఁ బడవైచి
కపురంపుఁదావిఁదాఁ గవియు టేమి ?
చివురుజొంపపుమావిజీబు మాయమఁ జేసి
పసిఁడి యుప్పరిగఁ దాఁ బ్రబలు టేమి ?
నిద్దంపుఁటిసువమితిన్ని యపాన్పు దిగఁద్రావి
యలరులపాన్పుఁ దా హత్తు టేమి ?
తే. మసమసకసంజకెంజాయ మఱుఁగువెట్టి
మిసిమికెంపులకాంతిఁ దా మెఱయు టేమి ?
మొదల నే గంగతటి నున్నయదియు లేదొ
మాయయొ కాక యిది యంచు మరలి చూడ. 75

టీక. దట్టంపు ..చాల్ =దట్టమై తెల్లనైన గంగానదియందలి యలల గుంపుకు; కడకుఁ, ఒత్తి = తొలఁగఁద్రోసి; తాఁ = తాను; నెలఁతాల జగతిఁ = చంద్రకాంతమణులు పఱచిన నేలపై; నిలుచుటేమి? = ఉండుట యెట్లు పొసఁగెను? కొలఁకు .....గంధములు = కొలనిలోని తామరపూవుల సువాసనలు; క్రిందఁబడవైచి = త్రోసి; కలపంపుఁదావి = కస్తూరి మున్నగు వానితోడి చందనపు మైపూఁతపరిమళమును; కవియుఁట = పొందుటెట్లు సంభవించెను? చిగురు .....జీబు = చిగుళ్ల గుత్తులుగల మామిడిచెట్ల గుంపుకు; పసిఁడియుప్పరిగఁ = బంగారుమేడయందు; తాఁ, ప్రబలుటేమి? = తాను నివసించుటెట్లు జరిగెను? నిద్దంపు...పాన్పు = నునుపైన యిసుకతిన్నెపడుకకు; దిగఁద్రావి = విడిచిపెట్టి; అలరులపాన్పుఁ = పూలసెజ్జను; హత్తుట=పొందుట; మస...కెంజాయఁ = మసకమసకగా నుండు సాయంకాలపు టెఱ్ఱని కాంతిని; మిసిమి ..కాంతిఁ = ప్రకాశించు పద్మరాగముల కాంతిచే

---

1. దెమ్మెరగంధములు. 2. టిసుక.

సీ. బెళుకుఁగాటుకకంటిసొలపుఁజూ పెదలోనఁ
బట్టి యుండెడిప్రేమ బట్టి యాయఁ
జికిలిబంగరువ్రాత జిలుగుటొయ్యారంపుఁ
బైఁట గుబ్బలగుట్టు బైఁట వేయ
సొగసుఁగుచ్చెలనీటు వగలు కన్నులపండు
గలుగ మాయప్పుఁగౌనుఁ గలుగఁజేయ
నిడుదసోగమెఱుంగుజడకుచ్చు గరువంపుఁ
బిఱుఁదురేఖకు గెల్పుబిరుదుచాటఁ

తే. గంటసరి నంటు కస్తురికమ్మనలపు
కప్పురపువీఁ[1]యపుఁదావి గలసి మెలఁగ
నొఱపులకు నెల్ల నొజ్జయై యుండెనపుడు
భుజగగజగామిని మిటారి పొలుపుమీఱి. 76

టీక. బెళుకు...జూపు = తళుకుమనుచున్న కాటుకకంటి జాలి గొల్పు చూపు; ఎదలోనఁ = మనస్సులో; పట్టి=నాటుకొని; పట్టియాయఁ = 'ఈ ప్రేమ యిట్టిది' అని స్పష్టముగాఁ బట్టియిచ్చినట్లు తెలుపుచుండఁగా; చికిలి...పైట = తళుకుబంగారు నగిషీ గలిగి, సన్నని యందముఁగూర్చు పయ్యెద; గుబ్బలగుట్టు = స్తనముల రహస్యము - (పొంకము); బైఁట వేయఁ = వెల్లడింపఁగా; సొగసు...వగలు = అందమైన కుచ్చెళ్ళ నీటైన విధములు; కన్నులపండుగలుగఁ =కన్నుల కానందము కలుగునట్లు; మాయప్పుఁ గౌనుఁ = లేని నడుమును; కలుగఁజేయఁ = ఉన్నదానినిగాఁ జేయఁగా. (చూపఁగా ననుట); నిడుద...కుచ్చు=పొడవై, సోఁగయై యుండుమగనున్న జడచివఱి కుచ్చు; గరువంపుఁబిరుదురేఖకుఁ =గొప్పనైన పిరుదుల కాంతికి; గెల్పుబిరుదుచాటఁ = 'ఇవి జయించినవి' అను బిరుదును తెల్లముచేయఁగా;

---

1. యముతావి.

కంటసరిక్ = మెడలోని హారమును; అంటి = అంటుకొని యున్న; కస్తురి కమ్మవలపు = కస్తూరియొక్క కమ్మని వాసన; ఒఱపులకుక్ ఎల్లక్ = కాంతు లన్నింటికిని; ఒజ్జయై = గురువై; మిటారిపొలువు = ఉత్తమమగు నందము; మీఱి = అతిశయించి; భుజగగజగామిని = నాగకన్యక; ఆపుడు, ఉండెన్.

విశే. ఇందుఁ బ్రేమ 'ఎడలోనఁ బట్టి' యఁన్నందున, చూపు దానిని 'పట్టియిచ్చి'నదని చమత్కారము. ఇట్లే - 'పయ్యెద గుబ్బలగుట్టు బయటఁబెట్టెనని యఁ, కన్నులపండుగలుగ నడుమును 'గలుగఁజేసె (కనఁబడఁ జేసె)' నని యు, జడకుచ్చు 'గరువంపుఁబిరుదురేఖకు విజయరూపమగు 'బిరుదు చాటె'నని యు చమత్కారములు గ్రాహ్యములఁ.

క. అటులున్న కొమరుఁబ్రాయపుఁ
గుటిలాలకఁ జూచి మదన గుంభిత మాయా
నటనంబో [1]యిది గంగా
ఘటనంబో యని విచారఘటనాశయుఁడై. 77

టీక. కొమరుఁబ్రాయపుఁగుటిలాలకక్ = లేఁత వయసుకల యందఁ కత్తెను - ఉలూచిని; మదన...నటనంబో=మన్మథునిచేఁ గూర్పఁబడిన యింద్ర జాలమో; గంగాఘటనఁబో = గంగకల్పనమో; విచారఘటనాశయుఁడై = ఆలోచనతోడి మనస్సు కలవాఁడై; (ఇచటఁ గర్త యర్జునుఁడు).

ఉ. తియ్యనివింటివాని వెనుతియ్యక డగ్గఱిఁజాలు నయ్యసా
హాయ్యతనూవిలాసి దరహాసము మీఱఁగ దీర్ప నప్పుడా
తోయ్యలివంకఁ గన్గొని 'వధూమణి! యెవ్వరిదాన వీవు? పే
రెయ్యది? నీకునొంటి వసియింపఁగఁ గారణ మేమి?' నావుడున్.

టీక. తియ్యనివింటివానిక్ = చెఱుకువిలుకాఁడగు మన్మథుని; వెను తియ్యక=వెనుకదీయక; డగ్గఱిఁజాలు=ఎదిరింపఁజాలునట్టి;అయ్యసాహాయ్యతనూ

1. యది.

•

సిలాసి = సాటిలేని శరీరసౌందర్యము గల యా యర్జునుఁడు; దరహాసము = చిఱునవ్వు; మీసముఁదీర్వక = మీసమునలంకరింప గాఁ; తొయ్యలివంకక = స్త్రీవైపు - ఉలూపివైపు; ఒంటి = ఒంటరిగా.

ఉ. మేలిపసిండిగాజులసమేళపుఁబచ్చలకీల్కడెంపుడా
కేలు మెఱుంగుగబ్బిచనుఁగ్రేవకుఁ దార్చుచు సోగకన్నులం
దేలగఁ జూచి యో మదవతీనవమన్మథ! యీజగంబు పా
తాళము; నే నులూపి యనుదాన, భుజంగమరాజకన్యకన్.

టీక. మేలి...కేలు - మేలిపసిండిగాజుల = మేలిమి బంగారపు గాజులతో; సమేళపుఁబచ్చలకీల్కడెంపు = జోడింపఁబడిన పచ్చల వంకీ కడియములు గల; డాకేలు = ఎడమచేయి; క్రేవకున్ = దగ్గఱికు; తార్చుచున్ = చేర్చుచు - ఎడమచేతితోఁ బైఁట సవరించుకొనుచు; సోగకన్నులన్ = వాలికన్నులతో; తేలఁగన్, చూచి = ఒయ్యారముగాఁ గాంచి; ఓ మదవతీనవమన్మథ! = యువతులకు నవమన్మథుఁడైనవాఁడా? జగంబు=లోకము.

క. [1]సరి లేనివిలాసము గని
వరియిం చిటఁ దోడికొనుచు వచ్చితి ని; న్నో
కురవీర! వసింపఁగ నీ
కుఱు వీర! దృఢాంకపాళిఁ గోరినదానన్. ౬౦

టీక. సరిలేని = సాటిలేని; వరియించి = వలచి; కురుపీర! = కౌరవపీరా! - అర్జునా! నీకఱువు, ఈర! = సీతొడ సీయరా! దృఢాంకపాళిన్ = (నీ) బిగియాఱుకౌగిలిని; కోరినదానన్.

ఉ. మం పెసఁగన్ గటాక్షలవమాత్రముచేతనె ముజ్జగంబు మో
హింపఁగఁజేయు భార మిఁక నీవు వహించితి గానఁ గేళినీ

---

1. దరి నీయందముఁ గనుగొని.

చంపకగంధి బిత్తరపుఁజన్నులవిాఁద సుఖించు[1]చుండు నా
సంపెఁగమొగ్గముల్కొగడ సామరి సోమరి గాక యుండునే?

టీక. మంపు, ఎసఁగఁ = మైకమధికమగునట్లు; కటాక్షలవమాత్రము చేతనె = క్రేగంటిచూపుయొక్క లేశముచేతనే; ముజ్జగంబు = మూఁడు లోక ములను; కేళినీ.....మోఁదఁ = సంపెంగ సువాసనగల శరీరముగల రతీదేవి యొక్క యందమైన గుబ్బలపై; సుఖించుచుండు = సుఖపడుచున్న; ఆ, సంపగి...సామరి = సంపెఁగమొగ్గబాణముగాఁ గల మేటి విలుకాఁడు; సోమరి కాక, యుండునే? = సోమరికాక నిలిచి యుండలేఁడనుట.

విశే. మన్మథుఁడు పూవుటమ్ములచే ముల్లోకములను మోహింపఁజేయం చుండఁగా, నీవు (అర్జునుఁడు) కటాక్షలవలేశమునచే ముల్లోకములను మోహింపఁజేయఁచుందువు; కావున మదనునికంటె నీవే నేర్పరివి. కావున నీకమోఁద మదనుఁడు-తనసతిని-ముల్లోకములను మోహింపఁజే కుంపనిని - నీవే చేయఁగలవని, తన బరువు తీరినదని తలఁచి విశ్రాంతిఁగొని రతీదేవితో సుఖిం చుచు, సోమరియై యుండునని భావము.

క. అను నచ్చెలివాక్యంబులు
విని యచ్చెరువొంది 'రూప విభ్రమరేఖా
[2]ఖను లెందు నాగకన్యలె'
యని విందుము; నేఁడు నిక్క మయ్యెఁ జూడఁన్. 82

టీక. అచ్చెరువంది=ఆశ్చర్యపడి; ఎందుఁ=ఎక్కడనైనను; రూప... ...ఖనులు = రూపమునకు, విలాసమునకు, అందమునకును గనులైనవారు; నాగకన్యలె = నాగకన్యలే యగుదురు-వారికీడు వేఱొక్కరు లే రనుట.

క. అన్నన్న! మొగము వెన్నుని
యన్నన్న జయించుఁ; గన్ను లన్న న్నలినా

---

1. చుండ. 2. ఖను.

సన్నములు; నడుము మిక్కిలి
సన్నము; మాటలు సుధాప్రసన్నము లెన్నన్. 83

టీక. అన్నన్న! = ఆహాహా! వెన్నునియన్ననను = విష్ణునిభార్యయగు లక్ష్మీదేవికి సోదరుఁడగు చంద్రుని; నలినాసన్నములు = తామరలకు దగ్గఱి బంధువులు - సమానములు. సుధాప్రసన్నములు = అమృతమువలె సంతుష్టిని గలిగించునవి.

ఆ. నువ్వుఁబువ్వు నవ్వు జవ్వనినాసిక
చివురుసవురు జవురు నువిదమోవి
మబ్బునుబ్బు గెబ్బు బిబ్బోకవతివేణి
మెఱిపునొఱిపుఁ బఱిపుఁ దెఱివమేను. 84

టీక. నాసిక = ముక్కు; మోవి = పెదవి; సవురు = సొగసును; జవురు = అణఁచివేయుమును; బిబ్బోకవతివేణి = ఆవిలాసినియొక్క జడ; మబ్బునుబ్బు = మేఘముయొక్క గర్వమును; గెబ్బు = గెంటివేయుమును; తెఱివమేను = ఆయువతిశరీరము; మెఱిపునొఱిపు = మెఱుపుయొక్క కాంతిని; పఱిపు = తఱిమివేయుమును. అలం. ఉపమ, అనుప్రాసము.

క. రవరవలు నెఱిపు నీలపు
రవ రవణముతోడఁ జెలి యరాళకచంబుల్
కవకవ నవ్వుఁ; వలి జ
క్కవకవఁ గలకంతకంఠికఠినకుచంబుల్. 85

టీక. చెలియరాళకచంబుల్ = యువతియొక్క కుటిలకుంతలములు; నీలపురవరవణముతోడన్ = ఇంద్రనీలమణికాంతితో; రవరవలుసేయున్ = జగడమాడును - సరిపోలుననుట. వలి జక్కవకవన్ = గుండ్రని చక్రవాకముల జంటను; నవ్వున్ = వేళాకోళము చేయును.

ఉ. చెక్కులయందమున్ మొగముచెల్వముఁ జన్నగనీటు వేణి తీ
రెక్కడఁ జూడ; మున్నిటికి నెక్కు వదే మన సైకతంబుతో
నెక్కటికయ్యముల్ సలుపు నిక్కటి యొక్కటిచాలచే మరుం
[1]డక్కగొనన్ రతిం గెలిచి[2]డక్కఁగొనన్న వమోహనాంగికిన్.

టీక. చెల్వము = చక్కఁదనము; ఎక్కడన్ = వేఱెచ్చటను; సైకతంబుతోన్ = ఇసుకతిన్నెతో; ఎక్కటికయ్యముల్ = ఒంటరిగఁబోరు జగడములు; సలుపు = చేయుచున్న; ఇక్కటి, యొక్కటి = ఈ పిరుము మాత్రమే; చాలదే! = చాలును! మరున్ = మన్మథుని; డక్కఁగొనన్ = స్వాధీనము చేసికొనుటకును; రతిన్ గెలిచి = (చక్కఁదనమున) రతీదేవిని గెలిచి, రతులఁ బైచేయి చూపి, తేల్చి; డక్కఁగొనన్ = విజయసూచకమగు కంచుఢక్క వంటి ఢక్కను గ్రహించుటకును; నవమోహనాంగికిన్ = అందకత్తెకు.

చ. అని మది మెచ్చి యొచ్చె మొకయందును లేని మనోహరాంగముల్, గనుఁగొని యాసనేకా వ్రతము గైకొని యుండెడిసన్ను నేల తో,డొనియిటఁ దెచ్చె నీ వెడఁగుఁ గోమలి? భూజగ మేడ? మారుతా,శనజగ మేడ? నెంత ఘన సాహస మింతుల కంచు నెంచుచున్. 87

టీక. ఒచ్చెము = లోపము; ఒకయందును = ఒకదానియందును; ఔనెకా = సరియే; కాని; వ్రతముగైకొని = నియమము వహించి; ఏల.....దెచ్చె? = ఎందుల కిచటికిఁ దీసికొని వచ్చెను? [ఏలుటకయి తీసికొని వచ్చెనని వ్యంగ్యము.] వెడఁగుఁగోమలి = వెఱ్ఱిపడుచు; భూజగము = భూమి; మారుతాశనజగము = నాగలోకము. అలం. అర్థాంతరన్యాసము.

క. 'కామునకుఁడఁ గాక వ్రతినై
భూమిప్రదక్షిణము సేయఁ బోయొడివాఁడం

---

1. దక్క. 2. ఢక్క.

గామించి తోడి తేఁ దగ
వా మగువ వివేక మించు కైనఁ [1]వలదే?' 83

టీక. కామకుఁడఁ = స్త్రీలఁగామించువాఁడను; వ్రతినై = నియమ బద్ధుఁడనై; తగవా? = న్యాయమా? వివేకము = జ్ఞానము; వలదే? అక్కఱ లేదా ?

ఉ. నావుడు మోమునఁ మొలకనవ్వొలయఁ వలిగబ్బిగుబ్బచఁ
తీవికిఁ గానటించుక నటించు కవుఁ గనిపింపఁ బల్కి రా
'జీవదళాక్షి! యో రసిక శేఖర యో జనరంజ నైక లీ [గన్."
లావహరూప! యో నుతగుణా! తగునా యిటు లాన తీయఁ

టీక. మోమునఁ = ముఖముపయి; మొలకనవ్వు = చిఱునవ్వు; ఒలయఁ = వ్యాపింపఁగా; వలి.....తీనికిఁ = గుండ్రనై పొంకమైన గుబ్బలవంటి స్తనముల గొప్పదనమునకు; కానటు = కానట్లు - భరింపలేనట్లు; ఱించుక నటించు = కొంచెము చలించుచున్న; కవుఁ = నడుము; రాజీవ దళాక్షి = తామరపూవురేకులవంటి కన్నులుగలది - ఊలూపి; జన..రూప = లోకులకు సంతోషము కలిగించు విలాసము వహించు రూపము కలవాఁడా! నుతగుణా! = కొనియాడఁదగిన గొప్పగుణములు కలవాఁడా ?

క. నిను గీతిసాహితీమో
హనవాణులు చెవులు వట్టి యాడింపంగాఁ
గని యుండి కామకుఁడఁ గా
నని పల్కిన నాకు [2]నమ్మి కొనె నృపాలా! 90

టీక. గీతి.....వాణులు = సంగీత, సాహిత్యము లనెడు రంజించు వాక్కులుగల యంపతులు; చెవులుపట్టి యాడింపంగాఁ = లొంగించుకొనఁగాఁ-

---

1. వలదా. 2. నచ్చి.

(స్వాధీనము చేసికొని, తమ యిచ్చ ననుసరించి నడుచుకొనునట్లు చేసికొనుటకు 'చెవులుపట్టియాడించుట'అను జాతీయము ప్రసిద్ధము) కనితనుండి = చూచియుండియు; నమ్మికొనెనే? = నమ్మకము కలుగునా?

క. అతులితవిలాసరేఖా
కృతులక్ వలపించి యిటులఁ ద్రిభువనలీలా
వతుల నలయించు టేనా
వ్రత మనఁగా నీకు రూపవంచితమదనా! 91

టీక. అతులిత.....కృతులక్ = సాటిలేని విలాసమునను, చక్కదనమును, రూపమునను; వలపించి = ప్రేమింపఁజేసి; త్రిభువనలీలావతులక్ = ముల్లోకముల యందకత్తెలను; అలయించుటేనా? = ఆయాసపెట్టుటేనా?. రూపవంచితమదనా? = రూపముచేఁ దిరస్కరింపఁబడిన మన్మథుఁడు కలవాఁడా? - మన్మథుని మించిన యందగాఁడా?

చ. తెలియనిదానఁ గాను;జగతీవర! ద్రౌపదియందు ముందు మీరలసమయంబు సేయుట; ద్విజార్థము ధర్మజుపాన్పుటింటిముంగలఁ జని శస్త్రశాల విలు గైకొను; టందునిమిత్త మీవు నిశ్చలమతి భూప్రదక్షిణము సల్పఁగ వచ్చుట [1]నే నెఱుంగుదున్. 92

టీక. జగతీవర! = ఓరాజా! తెలియనిదానక్, కాను=అంత తెలివితక్కువదానను (మూఢురాలను)కాను; అల సమంబుచేయుట = ప్రసిద్ధమగు కట్టుఁబాటుచేసికొనుట - ద్రౌపది యొక్కొక్కక్క సోదరునివద్ద నొక్కొక్కక్క వత్సరముండవలెనను ఏర్పాటు చేయుట; ద్విజార్థము = బ్రాహ్మణునికొఱకు - బ్రాహ్మణుని గోవును దెచ్చి, యతనికి మేలొనర్చుటకు.

1. యే నెఱుంగుదున్.

తే. చెఱకువిలుకానిబారికి వెఱచి నీదు
మఱుఁగుఁ జేరితిఁ; జేపట్టి మనుపు నన్నుఁ;
బ్రాణదానంబుకన్నను వ్రతము గలదె?
యెఱుఁగవే ధర్మపరుఁడవు నృపకుమార! 93

టీక. చెఱకు.....బారికిన్ = మన్మథుని హింసకు; వెఱచి = భయపడి; మఱుఁగుఁజేరితిన్ = శరణుఁజొచ్చితిని; ['చెఱ'కును, విలుకానికిని భయమంది ప్రాణరక్షణార్థము నీప్రాపుఁజేరితినని విశేషార్థము.] చేపట్టి = గ్రహించి, వివాహమాడి; మనుపు = మనుపుము - బ్రతికింపుము.

ఉ. 'నాయమెనీకు మేల్పడిననాతి నలంచుట? యంత్రమత్స్యమున్
మాయఁగఁ జేసి ముక్త ద్రుపదనందన నేలవె? యంగభూపతా
కాయతయంత్రమత్స్య మిపు డల్లనఁ ద్రెళ్లఁగ నేసి యేలుకో
తీయఁగఁ బంచదార వెనుతీయఁగఁ బల్కి ననుక్త ద్వితీయఁ
గన్.' 94

టీక. మేల్పడిన నాతిన్ = అపేక్షించిన యువతిని; అలంచుట = ఆయాసపఱచుట; నాయమె? = ధర్మమా? మాయఁగఁజేసి=మాయించి-కూల్చి; అంగభూ.....మత్స్యము = మన్మథుని గొప్పమత్స్యధ్వజమును; పంచదార, వెనుతీయఁగన్ = చక్కెఱ వెనుకపడునట్లు - చక్కెఱకు మించి; తీయఁగన్ = మధురముగా; పల్కి = మాటలాడి; ననుక్త, ద్వితీయగన్ = నన్ను భార్యఁగా; ఏలుకో = ఏలుకొనుము - గ్రహింపుము.

క. అనుడు నుదారాజకులపా
వనుఁడు 'సమస్తమ్ము నెఱుఁగు వలఁతివి గద! యీ
యనుచితము తగునె? పరసతి
నెనయుట రాజులకు ధర్మమే? యహిమహిళా!' 95

టీక. ఉడురాజకులపావనుఁడు = చంద్రవంశమును పవిత్రముగాఁ జేయువాఁడు - అర్జునుఁడు; వలఁతి గద! = నేర్పరివికదా ! పరసతిని, ఎనయంట = ఇతరునిభార్యను పొందుట; అహిమహిళా! = నాగకాంతా !

చ. అన విని పాఁపపూపజవరా లెవలో [1]వల పాఁపలేక యా
తనితెలిముద్దు నెమ్మొగముఁ దప్పక తేటమిటారి కల్కిచూ
పునఁ దనివారఁ జూచి 'నృపపుంగవ! యన్నిట జాణ? వూరకే
యనవల నంటిగా కెఱుఁగవాయొకమాటనె మర్మకర్మముల్?

టీక. పాఁపపూపజవరాలు = లేఁత వయస్సుగల యా నాగకాంత; ఎవలో వలపు = మనస్సులోనిమోహమును; ఆఁపలేక=నిలుపలేక - అణఁచలేక; ఆతని.....గము = ఆ యర్జునుని ప్రకాశించుచు ముద్దులొల్కుచున్న అందమైన ముఖమును; తేట.....చూపునక్ = తళుకు గల యొయ్యారపు సొగసుఁజూపుచేత; తనివార, చూచి = తృప్తి తీఱునట్లు చూచి; నృపపుంగవ! = ఓ రాజోత్తమా ! జాణవు=నేర్పరివి; ఊరకే = పనిలేని పాటుగా; అనవలసి, అంటిగాక! = ఏకో సమాధానము చెప్పి తీరవలెనుగదా ! యని పలికితివే గాని; ఒకమాటనె = ఒక్కమాటచేతనే; మర్మకర్మముల్ =మఱుఁగు పడిన భావములను, వ్యక్తములగు నాశయములను; ఎఱుఁగవా?

ఉ. కన్నియఁ గాని వేఱొకతెఁ గాను; మనోహరరూప! నీకు నే
జన్నియ [2]పట్టి యుంటి నెలజవ్వన మంతయు నేఁటిదాఁక; నా
కన్నులయాన; నా వలపుఁగస్తురినామము తోడు; నమ్ము; కా
దన్నను నీదుమోవి మధురామృత మానిట బాస సేసెదన్.

టీక. కన్నియ్ = కన్యను - వివాహము కానిదానను; వేఱొకతెఁ = వివాహితను - పరకాంతను; మనోహరరూప! = చక్కని రూపుకలవాఁడా! -

---

1. పలఁబాప. 2. ఁబట్టి.

•

ఆర్జునా! ('మనోహరరూప' అనుదానిని ఊలూపికి విశేషణముగా గ్రహించి, 'అందకత్తెయ'ని అర్థమునుకూడ చెప్పనగును.) ఎలజవ్వనము, అంతయ్యెఁ = నాయెల్లప్రాయము నంతటిని; నేఁటిదాఁకఁ = ఇప్పటివఱకును; నీకుఁ = నీ కొఱకుఁగాను; జన్నియవట్టి యుంటిని = మోఁదుకట్టి యుంటిని - ప్రత్యేకించి యుంటిని; నీకై యింతకాలము ఎదురుచూచుచుంటి ననుట. నా కన్నుల యాన = నా కన్నులపై నొట్టు పెట్టుకొని చెప్పుచున్నాను; నావలపు... ...తోడు = పరిమళించు నా కస్తూరితిలకముపై నొట్టు; (నే నసత్యమే పల్కినచో, నా కన్నులు పోవుననియు, నా తిలకము పోయి వైధవ్యము సంభవించుననియు భావము.) కాదన్నను = ఈ యొట్టులు చాలవన్నచో; నీదు.....ఆని = మధురమైన నీ యధరమునందలి యమృతమును త్రాగి; బాసచేసెదఁ = ప్రమాణమొనర్చెదను.

విశే. పవిత్రవస్తువును గ్రహించి ప్రమాణము చేయుట సంప్రదాయము. కావున 'అమృతము'ను అని ప్రమాణము చేయ నూహాపి సిద్ధమైనది; మఱియుం నమృతశబ్దమునకు జలమను నర్థమును గ్రహించి, జలమును విషముగా గ్రహించి, విషమును త్రాగి కఠినమైన ప్రమాణము చేయుటయుం వ్యంగ్యమగుచున్నది. ప్రమాణార్థమైనను అధరామృతమును గ్రోలనిచ్చినఁ జాలుననియు, దానివలనఁ దన కోరిక నెఱవేఱఁగల దనియుంను చమత్కారము.

చ. ఇలపయి మత్స్యయంత్ర మొకయేటున నేసి సముస్తరాజుల
గెలిచినమేలువార్త లురగీవరగీతిక లుగ్గడింప వీ
నుల నని చల్లఁగా విని నిరీక్షణ వరియింప మనంబు కల్గి నీ
చెలువము వ్రాసి చూతు నదె చిత్తరువందు ననేకలీలలన్.

టీక. ఇలపయిన్ = భూలోకమున. (భూలోకమున నట్లు చేయుట యేరికిని సాధ్యముకా దనుట.) ఒకయేటునన్ = ఒక్క బాణపుదెబ్బతో; మత్స్యయంత్రము = ఆకాశమున భ్రమించు యంత్రవిశేషమును; ఏసి = పడఁ

గొట్టి; సమస్తరాజులన్ = (ఆపై దాడికి వచ్చిన) రాజుల నందఱిని; గెలిచిన మేలువార్తలు = జయించితివను శుభవార్తలను; ఉరగీవరగీతికలు = నాగకన్యకలు రచించిన చక్కని పాటలు; ఉగ్గడింపన్ = కొనియాడఁగా; అవి = ఆ వృత్తాంతములను; వీనులన్, విని = చెవులార నాలకించి; నినున్; వరియింపన్; మనంబు కల్గి = మనసుపుట్టి; చిత్తరువందున్ = చిత్తరువునందున్ - చిత్రపటమున; అనేకలీలలన్ = పెక్కువిధములుగా; అదె! = అదిగో! గమనింపుము - నీచెలువమె = నీ చక్కఁదనమునే వ్రాసి; చూతును.

విశే. ఆకాశమున నుండు మత్స్యయంత్రమును ఇలపయి - నేలమీఁది దాని ప్రతిబింబమును జూచి, యేయఁట యెట్టి రాజులకును సాధ్యము కాదు; అట్టి యసాధ్యకార్య మొనర్చిన నీవు రాజులందఱిని గెలిచితి వనుట నిక్కమని యర్థము.

ఉ. చెప్పెడి దేమి నావలపు చేసినచేఁతలు? కొల్వులోన ని
న్నెప్పుడు గంటి నప్పుడ పయిం బడ నీడిచె నిల్వఁ బడ్డ పా
టప్పు డడెంత యైనఁ గల; దట్టిహళాహళి కింతసేపు నీ
వొప్పెడిదాఁకఁదాళ్పుట కదో! మది మెచ్చువుగా నృపాలకా!

టీక. నా వలపు = నా ప్రేమ; చేసిన చేఁతలు = చేసిన పనులు; చెప్పెడిది, ఏమి? = వేఱే చెప్పవలసిన యవశ్యకత యేమున్నది? - లేదనుట. కొల్వులోనన్ = పరివారముతోఁ గూడి గంగాతీరమున నీవు తీర్చిన సభలో; నిన్ను; ఎప్పుడు; కంటిన్ = చూచితినో; అప్పుడ = ఆ సమయమునందే; పయిం బడన్ = నీపైని పడుటకు; ఈడిచెన్ = లాగెను; ఆకర్షించె ననుట. ఇచటి కర్త - వలపు; నిల్వన్ = నిలుచుటకు - పైఁబడకుండ నాగుటకు; పడ్డపాటు = పడిన శ్రమ; అప్పుడు; హళాహళికిన్ = హఁడావడికి - తత్తరపాటునకు; నీవు, ఒప్పెడిదాఁకన్ = నీవు నన్ను జేపట్టుట కంగీకరించునంతవఱకును; తాళుటకున్ = ఓర్చి యుండుటకునైనను; మదిన్ = నీ మనస్సునందు;

నృపాలకా! = ఓ రాజా! మెచ్చవుగా = మెచ్చుకొనవుగదా! అహో! = అయ్యో!

విశే. 'నృపాలకా!' అనుటచే ప్రజల కోరికలు నెఱవేర్చి, వాని పాలించుట రాజుల ధర్మమని సూచింపఁబడుచున్నది.

తే. అనిన 'ఫణిజాతి వీ; వేను మనుజజాతి;
సన్యజాతి: బ్రవర్తించు టర్హ మగునె?
యేల యీకోర్కి?' యనిన రాచూలి కనియెఁ
జిలువచెలువంపు బల్కులఁ జిలువచెలువ. 100

టీక. ఫణిజాతివి = నాగజాతికిఁ జెందినదానవు - నాగకన్యకవు; అన్యజాతిక్ = ఇతరజాతితో - వేఱొక జాతికిఁ జెందినవారితో ననుట; ప్రవర్తించుట = కలిసి మెలిసి - సంబంధముపొంది యుండుట; అర్హమగునె? = తగునా? అనిన్ = అని పలుకఁగా; చిలువచెలువ = నాగకన్యక; చిలువ.....బలుకుల్ = చిలువలు, పలువలు కలిగి, చమత్కారములగు మాటలతో; రాచూలికిన్ = రాకొమరునితో; అనియెన్.

అలం. యమకము.

ఉ. 'ఏ మనఁ బోయెదం దగుల మెంచక నీ విటు లాడఁ? దొల్లి శ్రీ
రాముకుమారుఁడైన కుశ రాజు వరింపఁడె మాకుముద్వతిన్?
కోమలచారుమూ ర్తి పురుకుత్సుఁడు నర్మదఁ బెండ్లియాడఁడే?
నీమన సొక్కఁ బే కరఁగ నేరదు గాని నృపాలకాగ్రణీ! 101

టీక. నృపాలకాగ్రణీ! = రాజోత్తమా! తగులము; ఎంచక = నా ప్రేమను లెక్కింపక; నీవు; ఇటులాడన్ = ఈ విధముగాఁ బల్కఁగా; ఏమి+అనఁబోయెదన్ = నే నేమి పలుకుదానను? తొల్లి = పూర్వము; ఆ కుముద్వతిన్ = పేరు పెంపుబు గన్న కుముద్వతి యను నాగకన్యకను;

వరింపఁడె? = వివాహమాడలేదా? కోమలచారుమూర్తి = సుకుమార, సుందర శరీరుఁడగు; పురుకుత్సుఁడు; నర్మదక్ = నర్మద యను నాగకన్యకను.

విశే. 'ఏమనఁబోయెదక్' అనుచో - 'ఏ మనఁబోయెదక్? = నేను జీవింపఁగలనా? - అనఁగా - నీవు నన్నంగీకరింపనిచో నేజీవింపలేను'అని యర్థాంతరమును గ్రహింతురు.

ఉ ఈ కలహంసయాన నను నెక్కడి కెక్కడినుండి తెచ్చె? నా
హా!కడుదూర మిప్పు; డని యక్కునఁ జేర్పక జంపుమాటలన్
వ్యాకుల పెట్టు [1]టేల? విరహాంబుధి ముంపక పోదు నన్ జలం
బే కద నీకు మంచి దిఁక-నీఁతకు మిక్కిలి లోఁతు గల్గునే?

టీక. ఈ, కలహంసయాన = అంచనడకలవంటి నడకలు గల యా ముద్దుగుమ్మ; ననున్ ; ఎక్కడి... తెచ్చెన్?=ఏలోకమునుండి యే లోకమునకుఁ దెచ్చినది? - భూలోకమునుండి పాతాళమునకుఁ దెచ్చిన దనుట ; ఆహా! = ఆశ్చర్యము! అని=అని యాలోచించి; అక్కునన్ , చేర్పక = నన్ను గౌఁగిలింపక; జంపుమాటలన్ = లేనిపోనిమాటలచే; వ్యాకుల పెట్టుట, ఏల?=ఎందుకు కలఁత పెట్టవలెను? నన్ =నన్ను; విరహాంబుధి = వియోగసముద్రము, సముద్ర వంటి వియోగము; ముంపక పోదు = ముంచియే తీరును; నీవు నన్నంగీకరింపక పోయినచో నేను విరహసముద్రమున మునిఁగిపోవుట తప్పదని యర్థము నీకు; చలంబే కద! = పట్టుదలయే కదా! = నీవు వీ భూనికను విడువవుకదా! - నన్నంగీకరింపలేవు కదా! మంచిది = మేలు; ఇఁకన్ = ఈపైని; ఈతకున్ = ఈఁదుటకు; మిక్కిలిలోతు = ఎక్కువ లోఁతు; కల్గునే? = ఉండునా? - ఉండదు. ఈఁదువానికి 'ఇది తక్కువ లోఁతు; ఇది ఎక్కువ లోఁతు' అను భేదము లేదు; ఆ రీతిని విరహసముద్రమున మునిఁగిన నాకును ఇఁక విచారముండదు. సముద్రమున మునిఁగినవానికి ప్రాణములు పోవు టెట్లును నిశ్చ

1. టెల్ల.

యము; అట్లే నీవలని విరహము తాళలేని నాకు మరణము నిశ్చయము - అని భావము. నా మరణము నీకుఁ దృప్తిని కలిగించుఁగాక! యని ధ్వని.

అలం. లోకోక్తి.

విశే. 'విరహాంబుధి ముంపకపోదు, నక్ - నీకుఁ జలంబేకద' అనుటచే 'నాకు పెద్ద సముద్రమువలె నున్నది నీకు మాత్రము కేవలము జలమువలెఁ గానవచ్చుచున్న' దనియుఁ, 'నేనెట్లు పోయినను నీకు విచారము లే'దనియు సూచితము. మఱియుం 'కలహాంసయాన' అనుటచే మిగుల సున్నితములగు నడకలు కల యీమె తనవంటి మహావీరు నొక లోకమునుండి యింకొక లోకమునకుఁ దెచ్చుట మిగుల యచ్చెరువుగొల్పుచున్నది. ఇది 'ఆహా!' అనుటచే వ్యక్తము. తిరిగి తాను మర్త్యలోకమునకుఁ బోవుట దుస్సాధ్యమని 'కడు దూరము' అను పదము సూచించుచున్నది. ఇట్టియెడ తా నీవనితకు లొంగి, యీమెకోరికమేరకు 'అక్కునఁజేర్చుట'యే శ్రేయోదాయకము; అట్లొనర్పక జంపుమాటలచే వ్యాకులపఱచుట యర్జునుని 'చలము'ను వ్యక్తపఱచుచున్నది.

చ. అని వచియించునప్పుడు ముఖాబ్జము నంచెడి విన్నఁబాటు చ
క్కని తెలిసోగకన్నుఁగవఁ గ్రమ్ముచు నుండెడి బాష్పము ల్గళం
బునఁ గనిపించుగద్గదిక మూప్పిరి గొన్వలవంతఁ దెల్ప ని
ట్లను మదిలోఁ గరంగి రసికాగ్రణి యాకరభోరుభోరునన్.

టీక. అని = ఈ విధముగా; వచియించునప్పుడు = (ఊలూపి) పలికినపుడు; ముఖాబ్జమును = ఆమె ముఖపద్మమును; అంటిన=అంటుకొని యున్న; విన్నఁబాటు = విచారము; చక్కని...గవక్ = అందమై తెల్లనికాంతుల నీను విశాలనేత్రములందు; క్రమ్ముచు...బాష్పముల్ = వ్యాపించుచున్న కన్నీటి బిందువులు; గళంబునక్ = కంఠమున; కనిపించు = తోఁచుచున్న; గద్గదిక = డగ్గుత్తిక - హీనస్వరత; మూప్పిరిగొను+వలవంతక్ = మూఁడు రెట్లగు మదన తాపమును; తెల్పక్ = తెలియఁజేయఁగా - [వయి మూఁడింట నొక్కొక్క

టియందును మదనతాపమును కల్గించును; మూఁడు నొక్కఁపరి కానవచ్చినందున నయ్యది మూఁడు రెట్లుగా తోఁచెనని భావము.] రసికాగ్రణి = రసికశ్రేష్ఠుఁడగు నరుఁడును; మదిలోఁ = మనస్సులో; కరంగి = ద్రవించి - మెత్తపడి; భోరునఁ = త్వరితముగా; కరభోరుఁ = కరభములవంటి తొడలు గల యా యువతీ; ఇటుఁ = ఇట్లు పలికెను. [మణిబంధము మొదలు చిటికెనవ్రేలి వఱకును గల భాగము కరభము; అట్టి యాకారము గల తొడలు గల యువతి కరభోరువు.]

ఇచట 'కరభోరువు' అని యుండవలసినది; వ్యుత్పత్తిని మాని కవి 'కరభోరు' అని స్వతంత్రించి వాడెను, అనుప్రాసమునకై 'బోరునఁ' అని యుండవలసినదానిని 'భోరునఁ' అని గ్రహించెను.

విశే. అర్జునుని మనస్సు ద్రవరూపమయి కరఁగుటకు ఆమె 'చక్కని తెలిసోగకన్నుఁగవఁ గ్రమ్ముచునుండెడి 'బాష్పములు' ప్రధానకారణముగా సూచితము.

ఉ. 'చక్కెరబొమ్మ! నా వ్రతముచందముఁ దెల్పితి; నంతె కాక నీ
చక్కఁదనంబుఁ గన్న నిమిసం బయిన న్నిలు పోప శక్యమే
యక్కునఁ జేర్పవే?' కంచు దయ నానతి యీఁ దల వంచె నంత
లో, నెక్కడనుండి వచ్చెఁదర ళేక్షణకు న్నునుసిగ్గుదొంతరల్?

టీక. చక్కెఱబొమ్మ! = మధురమైన ఆకారము కలదానా? నా వ్రతముచందమున్ = నా నియమముపద్ధతిని; తెల్పితిని; అంతెకాక = అంతే కాని; కన్నక్ = చూడఁగా; అక్కునఁక, చేర్పక = కౌఁగిలింపక; నిమిసం బయినఁ = నిమిషకాలమయినను; నిలుపు = విలంబమును-ఆలస్యమును; ఓప, శక్యమే? = సహించుటకు శక్యమగునా? - కాదనుట; అంచుక్ = అని పల్కుచుక్; దయఁ = దయతో; ఆనతియీఁ = ఆనతీయఁగా - అంగీకారమును దెల్పఁగా; తల వంచెఁ = తలూపి తల వంచుకొనెను ఇంతలోఁ =

ఈ కొద్దిసటి సమయమునొనే; తరలేక్షణకుక్ = చంచలదృష్టులు కలయా సుందరాంగికి; నునుసిగ్గుదొంతరల్ = మనోహరములగు సిగ్గుల గుంపులు; ఎక్కడి నుండి వచ్చెక్? = ఎచటినుండి వచ్చెనో గదా! అంత ధైర్యముగా మాటలాడిన యామెకు తాను గోరిన యందగాడు అంగీకారమును దెల్పగా మిగుల లజ్జ కలిగి, తల వంచుకొనుట యచ్చెరువును గలిగించుచున్నదని భావము.

ఉ. అంకి లెఱింగి యాసరసుఁ డంత 'వివాహవిధిజ్ఞుఁడైన మీ
నాంకుఁ డొనర్చినాఁడిది శుభైకముహూర్తము ర'మ్మటంచుఁ బ
ర్యంకముమీఁద నచ్చెలిఁ గరగ్రహణం బొనరించెఁ దన్మణీ
కంకణ కింకిణీగణవికస్వరసుస్వరము ల్చెలంగఁగన్. 105

టీక. అంకక = పిదప; ఆ సరసుఁడు = రసికుఁడైన యా యర్జునుఁడు; అంకిలి, ఎఱింగి = ఆమె యింగితమును తెలిసికొని; (అంకిలెఱింగి యనుచో ఇకారసంధి చేయఁబడినది.) వివాహవిధిజ్ఞుఁడు = వివాహపద్ధతిని బాగుగా నెఱిఁగినవాఁడు; ఐన = అయినట్టి; మీనాంకుఁడు = మత్స్యధ్వజుఁడగు మన్మథుఁడు; ఒనర్చినాఁడు = ఈ యేర్పాటు చేసినాఁడు; ఇది = ఈ సమయము; శుభైకముహూర్తము = కల్యాణము ప్రధానముగాఁ గల ముహూర్తముకలది; రమ్ము; అటంచుక్ = అని పల్కుచు; తన్మణీ...స్వరముల్ - తన్మణీకంకణ = ఆ యమలూపియొక్క చేతిరత్నకంకణములయొక్క; కింకిణీగణ = చిఱుగంటలగుంపుయొక్క; వికస్వర = వికసించిన = వ్యాపించిన; సుస్వరముల్ = మధురధ్వనులు; చెలంగఁగాన్ = వ్యాపింపఁగా; పర్యంకము మీఁదన్ = పడకమీఁద; అచ్చెలిన్ = ఆ యువతిని; కరగ్రహణము, ఒనరించెన్ = వివాహము చేసికొనెను. వారి వివాహమునకు డోలూపి కరకంకణ నిస్వనములే మంగళతూర్యధ్వను లైనవని భావము.

ము. ఒక మూఁకిళ్ళపుబొమ్మ-యెట్టినగకీలో జాళువా జాలవ [చా
ల్లిక బాగాల్ కపురంపుటాకుపుపుల్ వే తెచ్చి రా జొన్న

యకు నందీయ సతండు లేనగవుతో నావేళ నా వ్యాళక
న్యకకెంగేల నొసంగి కైకొనియె సయ్యాటంబువాటిల్లఁగన్.

టీక. ఎట్టివగ కీలో = ఎటువంటి యంత్రమో - ఎట్టి యంత్ర నిర్మాణమో తెలియదుకాని అని భావము. ఒక; మాణిక్యపుబొమ్మ = రత్న పుత్తళిక; జాళువాజాలవల్లికన్ = బంగారు తాంబూలపుఁబల్లెరమునందు; బాగాల్ = వక్కపలుకులు; కపురంపుటాకుమడుపుల్ = పచ్చకప్పురముతోఁ గూడిన తమలపాకుల చుట్టలను; వే=వేగముగా; రాజు = అర్జునుఁడు; ఉన్న చాయకున్ = ఉన్న వైపునకు; అందీయన్ = అందింపఁగా; అత్తఁడు; లేనగ వుతోన్; ఆ వేళన్ = ఆ సమయమున; ఆ వ్యాళకన్యక కెంగేలన్ = ఆ నాగకన్యకమృదుహస్తమునందు; ఒసంగి = ఇచ్చి - ఉంచి; సయ్యాటంబు = సరసము; సాటిల్లగాన్ = కలుగఁగా - సరసముగా ననుట; కైకొనియెన్ = (ఆమె యాయఁగా తికిగి) గ్రహించెను.

ఉ. శయ్యకుఁ దార్పఁగాఁ దుఱుము జాఱెఁ దనంతటఁ; జక్కదిద్దఁ బోఁ, బయ్యెద జాఱె; నయ్యదిరిపాటునఁ గ్రక్కున నీవి జాఱె; రా, జయ్యెడ నవ్విలాసినియొయ్యారముఁజూచి కవుంగి లించె; నౌ, నెయ్యెడ మేలె చూతురు గ్రహింపరు జాణల జాఱుపాటులన్.

టీక. శయ్యకున్ = పడకకు; తార్పఁగాన్ = చేర్పఁగా; తుఱుము జాఱెన్ = (ఉలూపి) కొప్పు విడిపోయెను; అది=ఆ కొప్పును; ఇంతటన్ = ఈ లోఁగా; చక్కదిద్దఁబోన్ = సరిచేయఁబోఁగా; పయ్యెద జాఱెన్ = పయిట జాఱిపోయెను; ఆ+అదిరిపాటునన్ = ఆ తత్తరపాటుచేత; గ్రక్కునన్ = వేగముగా; నీవి=కట్టుచీరపోకముడి; జాఱెన్; అయ్యెడన్ =అప్పుడు; రాజు= అర్జునుఁడు; ఆ+విలాసినియొయ్యారమున్ = ఆ యందకత్తెసొగసును; చూచి;

కవుంగలించెఁ = (మక్కువతో) కౌఁగిలించుకొనెను. డొఁక = అది సరిగా నున్నది. జాణలు = నేర్పరులు; ఎయ్యెడఁ = ఎక్కడనైనను సరే; మేలెఱిఁగి చూతురు = మంచినే గ్రహింతురు. జాఱుపాటులఁ = జాఱిపోవుటలను; గ్రహింపరు = లెక్కింపరు. అలం. అర్థాంతరన్యాసము.

విశే. కొప్పుజాఱుట, పైఁటజాఱుట, నీవిజాఱుట జాఱుపాటులు. జాణయగు నరునుఁడు వానిని లెక్కింపక జాఱుపాటు లేని కుచముల యందమును జూచి కౌఁగిలించెననియుఁ, ఆ జాఱుపాటులే యాతనికి నాగకన్యకయొడఁ గల యనురాగమును వృద్ధిపఱచెననియు గ్రహింపనగును.

ఉ. కౌఁగిటఁ జేర్చినప్పటిసుఖంబె లతాంగికిఁ బారవశ్యముఁ
మూఁగఁగఁ జేసె; మోవిపలుఱొక్కు లురోజనఖాంకముల్
మొదల్, గాఁగలకంతుకేళిసుఖలక్షణముల్ పయిపెచ్చులయ్యెఁ;
న, ట్లైఁగద యెట్టివారలకు నగ్గలపుందమి గల్గియుండినన్.

టీక. లతాంగికిఁ = తీగవంటి దేహము కల యా యువతికి; కౌఁగిటఁ = కౌఁగిటియందు; చేర్చినప్పటి=చేర్చినప్పుడు కలిగినట్టి; సుఖంబె; పారవశ్యముఁ = మైమఱపును; మూఁగఁ, చేసెఁ = క్రమ్ముకొనఁజేసెను; మోవిపలునొక్కులు = పెదవిపై నుంచిన దంతక్షతములు; ఉరోజనఖాంకముల్ = కుచములపై నుంచిన నఖక్షతములు; మొదల్ గాఁగల = మొదలైన; కంతు...ణముల్ = మదనక్రీడయొక్క సుఖచిహ్నములు; పయిపెచ్చులు, అయ్యెఁ = మీఁదు మిక్కిలియైనవి - అధికములయినవి అయెను. ఎట్టివార లకుఁ = ఎట్టివారికైనను; అగ్గలపుందమి = అధికమైన మోహము; కల్గియుండినఁ; అట్లైఁ, కద! = ఆ రీతినే యగునుగదా! మోహ మెక్కువగా నున్నపుడు కొలఁదిలోనే సుఖపారవశ్యము కలిగి, మిగిలిన వన్నియును పైపెచ్చులవలెనే తోఁచుట స్వాభావిక మని భావము. అలం. అర్థాంతరన్యాసము.

చ. చనుఁగవ సాముకండెపుఁబిసాళి యురంబున [1]సారెఁ గాననే
మున సునుపుక; సుధారసము మాటికిఁ గ్రోలనె చూచుఁ;
జొక్కు గీ,లొక్కును సరసోక్తుల న్వినన కోరు సదా; యిటు
లాదిసంగమం,బుననె విభుండు మూఁడు వలపుల్ వలచెఁ

టీక. చనుగవఁ = ఉలూపికుచద్వయమును; సాము.....యురం బునఁ = సాముచేఁ గండడేఱి యందమైన తన యొమ్మున; సారెఁ = మాటి మాటికిని; కాననే = చూచుటకు - ఆనుటకొఱకే; మనసు, ఉనుపుఁ = కోరును; ఇచట విభుఁడు కర్త: సుధారసమున్ = అధరామృతమును; మాటికిఁ = తఱచుగా; క్రోలనె, చూచుఁ = త్రాగుటకే యెదురుచూచును; చొక్కు గీలొక్కును = పరవశత్వమును గలిగించు; సరసోక్తులఁ = సరసపుమాటలను; సదా = ఎల్లపుడును; వినఁనె, కోరుఁ = వినుటకే యభిలషించును. ఇటులు; విభుండు = అర్జునుఁడు; ఆదిసంగమంబుననె = తొలికూటమియందే; ఫణిరాజ కన్యకఁ = నాగకన్యకను - ఉలూపిని; మూఁడు, వలపుల్, వలచెఁ = మువ్విధ ముల వలపులచేతను ప్రేమించెను. ['కనుట-క్రోలుట-వినుట' అను మూఁడు భోగ ములును మూఁడు వలపులని కవి యభిప్రాయము.)

తే. నాగరకముద్ర గల మంచిబాగరి యఁట!
నాగవాసములో వింత నటనలదఁట!
కులుకుగుబ్బల ప్రాయంపుఁగోమలి యఁట!
వలచి వలపింపదే యెంతవారి నైన? 110

టీక. నాగరకముద్ర = నాగరకలక్షణము - నగరవాసముచేఁగలిగిన నేర్పు; కల; మంచి బాగరి=గొప్ప సొగసుకత్తె; నాగవాసములోఁ = నాగ లోకములో; వింత నటనలది=అచ్చెరువుగొల్పు నడతలు కలది; కులుకు.....

1. సారెనానసే.

గోమలి = అందమైన కుచములు గల లేఁతవయసుసుందరి; వలచి = ప్రేమించి; ఎంతవారినైనక ; వలపింపదే! = ప్రేమించునట్లు చేయలేదా!

విశే. 'నాగవాసములో మంచి నటనలది' అనుటచే వేశ్యాకులములో చక్కని నట్టువకత్తె యను అర్థము వచ్చుచున్నది. 'ఇతరులను వలచి, తమ్ము వలపించుటకుఁ దగిన నటనలు నేర్చినవారు వేశ్య'లను నాశయము స్పష్టమగుట విశేషము.

క. ఈగతి రతి[1]కేళీ సుఖ
సాగరమునఁ దేలియున్నసమయంబునఁ ద
ద్యోగం బెటువంటిదొ స
ద్యోగర్భంబున సుపుత్రుఁ డొకఁ డుదయించెన్. 111

టీక. ఈగతిన్ = ఈ విధమున; రతి...సాగరమునన్ = కామకేళి యను సుఖసముద్రమునందు; తేలియున్న=మునిగి, తేలుచున్న—ఓలలాడుచున్న; తద్యోగంబు = వారి కలయిక; సద్యఃగర్భంబునన్ = అప్పుడే యేర్పడిన నిండుగర్భమున; సుపుత్రుఁడు = చక్కని కుమారుఁడు; ఒకఁడు; ఉదయించెన్ = పుట్టెను.

క. ఆ చక్కనిబాలుఁడు వా
క్ప్రాచుర్యముఁ గాంచు నని శుభగ్రహదృష్టుల్
చూచి యిలావంతుం డని
యా చతురుఁడు నామకరణ మలరిచి యంతన్. 112

టీక. వాక్ప్రాచుర్యముఁ = మాటలయందు ప్రసిద్ధిని - వక్తృత్వమును; కాంచునని=పొందునని; శుభగ్రహదృష్టుల్, చూచి = శుభగ్రహముల చూపులను జూచి - జాతకమునుబట్టి శుభగ్రహములు చూచుచున్న సంగతి

1. కేళిసుధా.

నెఱింగి; ఇలావంతుఁడు+అని= (మాటకారి) ఇలావంతుఁడని; నామకరణము= పేరుపెట్టుట; అలరిది=ఏర్పాటుచేసి; అంతక=పిదప. [ఇచట అర్జునుఁడు కర్త.]

ఉ. కామినిఁ జూచి 'రమ్ముగజగామిని యిక్కడ నొక్కనాఁడిఁకం
దామస మైన నక్కడ హితప్రతి తైర్థికకోటి యాత్మలో
నే మని యెంచునో? యిపుడ యేఁగవలెఁ దరువాత నీసుత
గ్రామణి నీవు వచ్చెదరు గా' కని యూఁజడిలంగఁబల్కినన్.

టీక. కామినిక = ప్రేయసిని - ఊలూపిని; చూచి; గజగామిని! = ఏనుఁగునడకవంటి నడక గల యువతీ! రమ్ము=ఇటు రమ్ము; ఇఁకక=ఇఁకమీఁద; ఇక్కడక; ఒక్కనాఁడు = ఒక్క దినముహూడ; తామసమైనక = ఆలస్య మైనయెడల; అక్కడక=భూలోకమున; హిత...కోటి=ఆప్తులయొక్కయం, మునులయొక్కయం, యాత్రికులయొక్కయం గుంపు; ఆత్మలోక = మన స్సులో; ఏమని, యెంచునో!=ఏమనుకొనునో? ఇపుడ =ఇప్పుడే; ఏఁగవలెఁ= వెళ్లవలెను. నీ సుతగ్రామణి = నీ పుత్రరత్నమును; నీవును; వచ్చెదరుగాక! = రావచ్చును: అని; ఊరడిలంగక, పల్కినక = ఓదార్పుమాటలుపలుకఁగా.

ఉ. అంటినప్రేమ జాహ్నవికి నప్పుడ తోడ్కొని వచ్చి యల్ల
వాల్గంటి నిజేశ్వరుం దనదుగబ్బిచనుంగవఁ జేర్చి బాష్ప
ముల్, కంటఁ దొరంగుచుండఁ దిరుగం దిరుగం గనుఁ
గొంచుఁ గ్రమ్మతెక, జంట దొఱంగి సంజను వెసం జను
జక్కవ[1] పెంటియుంబలెన్. 114

టీక. అల్లవాల్గంటి = వెడల్పుకన్నులు కల యా యంలూపి; అంటిన ప్రేమక = మనస్సున హత్తుకొనియున్న ప్రేమతో; నిజేశ్వరుక = తన ప్రాణ నాథుని-అర్జునుని; అప్పుడ=వెంటనే; జాహ్నవికిక =గంగానదికి - గంగయొడ్డున

1. పెట్ట.

కనుట; తోడ్కొనివచ్చి = తీసికొని వచ్చి; తనదు గబ్బిచనుంగవఁ = తన యొక్క బిగువైన చన్నులకు; కంటఁ = కంటినుండి; బాష్పముల్ = కన్నీళ్లు; తొరంగుచుండఁ = కారుచుండఁగా; సంజను = సాయంకాలమున; జంట దొఱంగి = కవను విడిచి; వెసఁ = వేగముగా; చను = పోవుచున్న; జక్కవ పెంటి యుంబవలెఁ = ఆఁడుచక్రవాకమువలె; తిరుగంబిరుగఁ కనుగొంచుఁ = మాటిమాటికిని వెనుదిరిగి చూచుచు; క్రమ్మఱెఁ = వెనుకకు మఱలెను.

అలం. ఉపమ.

ఉ. అంతట రాజురాకఁ గని యాప్తపురోహిత భృత్య వర్గ మ
త్యంత ముదమ్ము చెంది 'యిటు లార్తులఁ గాచుట కేమొ
గాక యే, కాంతము గాఁగ నేఁగుదురె? యంచుఁ దలంచితి
మీరు వచ్చుపర్యంతము మమ్ము మే మెఱుఁగ; మందఱి
ప్రాణము [1]లీవ భూవరా! 115

టీక. అంతటఁ = పిదప; రాజురాకగని = తమ ప్రభువు వచ్చుట చూచి; ఆప్త.....వర్గము = హితులయొక్కయు, పురోహితులయొక్కయు, సేవకులయొక్కయుఁ గుంపు; అత్యంతముదమ్ము=మిక్కిలి సంతోషము; చెంది= పొంది; ఇటులు=ఈవిధమున; ఆర్తులఁ=బాధపడినవారిని; కాచుటకేమొగాక= రక్షించుట కేమో గాని; ఏకాంతముగాఁగఁ = రహస్యముగా - ఇతరులకుఁ దెలియకుండ; ఏఁగుదురె? = పోయి యుందురా? అంచుఁ; తలంచితిమి=అనుకొంటిమి; ఈరు = మీరు; వచ్చు పర్యంతము = వచ్చువఱకును; మమ్ము మేము ఎఱుఁగము = మేము మా శరీరములనే మఱచి యుంటిమి మాకు ప్రాణములు లేవనుట. భూవరా! = రాజా! అందఱిప్రాణములు, ఈవ = మా యందఱి ప్రాణములును నీవే.

---

1. లీవె.

చ. అని పలుకం బ్రసన్నముఖుఁ డై విభుఁ డిష్ట సఖు న్వీక్షారదుం
గని 'యొకవింత వింటె? ఫణికన్య యలూపి యనంగ నోర్తున
న్గొని తమ నాగలోకమునకుం జని తన్ను రమించు మంచుఁ జె
ప్పనిప్రియ మెల్లఁ జెప్పి యొడఁబా టొనరించి కరంచె
డెందమున్. 116

టీక. అని; పలుకన్ = అర్జునునితో వారు పల్కఁగా; విభుఁడు= రాజు-అర్జునుఁడు; ప్రసన్నముఖుఁడై=అనుగ్రహముతోడిముఖము కలవాఁడై,-వారల ననుగ్రహముతోఁ జూచినవాఁడై అనుట. ఇష్టసఖున్, విశారదున్, కని=ప్రియమిత్రుఁడగు విశారదుని జూచి; ఒక వింత = ఒక చిత్రము; వింటె!= విందువా? ఫణి...ఓర్తు = యఁలూపి యను పేరిటి నాగకన్యక యొక్కతె; నన్, గొని=నన్ను తీసికొని; తమ నాగలోకమునకున్, చని = పాతాళమునకుఁ బోయి;-నన్ను నాగలోకమునకుఁ దీసికొని పోయి; తన్ను రమింపుము+అంచున్= తనతోఁ గూడి సుఖింపవలెనని; చెప్పని ప్రియము, ఎల్లన్ = చెప్ప శక్యము కాని ప్రేమము నంతటిని; చెప్పి; ఒడఁబాటు, ఒనరించి=అంగీకరించునట్లు చేసి; డెందమున్ = మనస్సును; కరంచెన్ = కఱఁగించెను - మనస్సునకు ఆనందముఁ గలిగించెననుట.

ఉ. చెప్పెడిదేమి? కన్నులఁగవ చేరల కెక్కుడు; చంద్రబింబమే
తప్పదు మోము; మోవిసవతా చివు; రెక్కుడిమూఁట? గొప్పకుం
గొప్ప పిఱుందు; గబ్బిచనుగుబ్బలు కౌఁగిటి కెచ్చు; జాళువా
యొప్పులకుప్ప మేను; నడు మున్నదొ లేదొ యెఱుంగ [1]నిం
తకున్. 117

టీక. చెప్పెడిది, ఏమి ? = ఆమెయందమునుగూర్చి చెప్పవలసిన దేమున్నది? కన్నులఁగవ=ఆమెరెండు కన్నులును, చేరలకు, ఎక్కుడు=చేరలతోఁ

1. నింతికిన్.

గొల్చినను మిగిలి పోవును; చేరలచేఁ గొల్వ సాధ్యము కాదనుట. మోము = ముఖము; చంద్రబింబమే; తప్పదు = నిశ్చయము. చివురు = చిగురు; మోవిసవతా ? = పెదవికి సమానమగునా ? - కాదనుట. ఎక్కడిమాట! = సమాన మనుకొనుటయు తగదు: పిఱుందు; గొప్పకుక్, గొప్ప=పెద్ద వానిలో పెద్ద; గబ్బిచను గుబ్బలు; కొఁగిటికిక్, ఎచ్చు = కొఁగిటి కందవు; మేను = శరీరము; జాళువాయొప్పులకుప్ప = ఒప్పిదమైన బంగారపుకుప్ప; ఇంతకుక్ = ఇట్లున్నను - ఆలోచింపఁగా ననుట; నడుము, ఉన్నదో, లేదో, ఎఱుంగము= మధ్య మున్నదో లేదో తెలియదు - కానరాదనుట. నడుము ఆకాశమని భావము.

ఉ. చెంగున దాఁటు చూపు లిరుచిక్కనిబేడిస లేమొ? మాటిన క్రం
గన వాఁగు గుబ్బలు [1]చొకాటపుఁదాళము లేమొ?రూప
మా,నం గనలైన చెక్కిళులు నాణెపుటద్దము లేమొ?
చొక్క మా,రంగున మాఱు దాని[2]యధరంబును గెం పగు
నేమొ? నెచ్చెలీ! 118

టీక. నెచ్చెలీ! = మిత్రమా ! చెంగున దాఁటు చూపులు = తటాలున పరుగులెత్తి వ్యాపించు చూపులు; ఇరు...ఏమొ? = పొగరెక్కిన రెండు చేఁప లేమోగదా!-చూపులు మిడిసిపడుచున్న చేఁపలవలె నున్నవనుట. మాఁటిన క్ = ప్రేళ్ళచివఱితో కొట్టఁగా; క్రంగన వాఁగు = కంగుమని ధ్వనిచేయు; గుబ్బలు= చన్నులు; చొకాటపుఁదాళములు, ఏమొ! = చొక్కటపు [అందమైన] తాటి పండ్లేమో! [మోఁగునను విశేషముచే 'తాళము'లనియు గ్రహింపవచ్చును.] రూపము, ఆనక్ =స్వరూపమును గ్రహింపఁగా-ప్రతిబింబమనుట. కనలైన= చూచుటకుఁదగిన-ప్రతిబింబమును చూచుకొనుటకుఁ దగియున్న; చెక్కిళులు; నాణెపుటద్దము లేమొ! = మేలిరకపు అద్దము లేమో కదా! చొక్క మా=అంద

1. చొకారపు. 2. యధరం బిల.

మైన - ఆకర్షకమయిన; రంగునన్ = కాంతితో; మీఱు = అతిశయించునట్టి; దాని యధరంబును=ఱులూపి పెదవియు; కెంపగునే మొ! = పద్మరాగమగునే మో!

అలం. ఉత్ప్రేక్ష.

ఉ. ఆ యెలనాగవేణి మెఱుఁగారుకటారికి మాసటీఁ డగున్
బో యన వచ్చు; నమ్మెఱుఁగుఁబోఁడిపిఱుందు సమస్తభూమికిన్
రాయ లనంగవచ్చు; నలరాజనిభాస్యయెలుంగు గట్టివా
కోయిలకంచుకుత్తికలకున్ బయకాఁ డనవచ్చు నెచ్చెలీ!119

టీక. ఆ యెలనాగవేణి = ఆ జవరాలి జడ; మెఱుఁగారు = తళతళలాడు; కటారికిన్ =కత్తికి; మాసటీఁడు = శస్త్రవిద్యలో ఆఱితేఱినవాఁడు-సరిసమానమనుట: అగున్ పో = అగుచుగదా; అనవచ్చున్ = అని చెప్పవచ్చును. అమ్మెఱుఁగుఁబోఁడిపిఱుందు = ఆ యందకత్తెపిఱుదు; సమస్తభూమికిన్ = భూమండలమునకు; రాయలు = రాజు; అనంగవచ్చున్ =అని చెప్పవచ్చును - పిఱుదులు భూమండలమువలె గుండ్రనివి, పెద్దవి యనుట. అల ..యెలుంగు= చంద్రబింబమువంటి ముఖము కల (యా యమలూపిగొంతుక; గట్టి ..కుత్తికల కున్ = గట్టినోరు గల (గయ్యాళి యగు) కోకిలల కంచువలె ధ్వనించు కంఠధ్వనులకు; బయకాఁడు=(గురువైన) పాటకాఁడు-సరిదిద్ది నేర్చువాఁడు; అనవచ్చున్. అలం. ఉపమ.

క. మదిరాక్షిమోవిజిగి ప్రతి
వదనము గావించుఁ గీరవదనముతోడన్;
మదనునివిలు గొనవచ్చున్
సుదతీమణికన్నుబొమలసుదతీ రెంచన్. 120

టీక. మదిరాక్షిమోవిజిగి = (చూచువారిని) మదింపఁజేయుఁ - పరవశులఁ జేయుఁ ఉలూపియొక్క అధరకాంతి ; కీరవదనముతోడన్ = చిలుక

ముక్కుతో; ప్రతివచనము గావించుట = ఎదురు మోము పెట్టును - తనతో సరి కాదని చిలుకముక్కుతో డీకొనునటను. ఆమె పెదవి చిలుకముక్కువలె నెఱ్ఱని దనుట. సుదతీ ..తీరు=చక్కని దంతములుగల యా యంవతీమణికనుబొమల చివఱలతీరు; ఎంచక = ఆలోచింపగా; మదమునిలు = మన్మథునివింటిని; కొన వచ్చుట = గ్రహింపవచ్చును - వెలకుఁ గొనవచ్చును-మదనుని వింటికంటె నామె కనుబొమలు తీరు గలిగి యందముగలవై యుండునటను.

చ. అలజడియందము న్నెఱుఁగుటారుమిటాకము నాకు ముం
దుగాఁ, జిలువకొలం బటుంచుఁ జెలి చెప్పక తొ ల్తనె చెప్పెఁ;
దత్తనూ, విలసన మెన్నఁ గన్నదియు విన్నది గా; దిలలో
లతాంగు ల,ప్పాలఁతుక కాలిగోరులకుఁ బోలరు పోలునొ
యే మొ కారకల్. 121

టీక. అల...యందము = చక్కనియా మెఱుఁగుసొగసును; మెఱుగు - ...మిటారము = తళుకులీను నూగారునిజృంభణమును; చెలి=ప్రియంరాలైన యఁలూపి; చెప్పక=చెప్పకుండఁగనే; చిలువకొలంబటుంచు = నాగజాతి యని; తొల్తనె = మొట్టమొదటనే; చెప్పెన్; ఆమెఱుఁగు, నూఁగారును జూచిన యెడల ఆమె నాగకన్యక యని గ్రహింపవచ్చునను. ఈ రెండును పాముపలె నున్నవని భావము. తత్తనూవిలసనము = ఆమెశరీరవిలాసము; ఎన్నఁ = లెక్కింపఁగా; కన్నదియు, విన్నదికాదు = కని విని యెఱిఁగినట్లు లేదు: ఇలలో, లతాంగులు = భూలోకములోని తీగఁబోఁడులు-సుందరులు; పోలరు=సరి కారు, తారకల్ = చంద్రునిభార్యలు, అనఁగా త్రైయు నగు అశ్వినీప్యాసులు; పోలునొ, యేమొ! = పోలినఁ బోలవచ్చునేమో!

విశే. 'తారకల్ కాలిగోరులకుఁ బోలునొ యేమొ'అనుటచే గోళ్లు చుక్కలరీతి నున్నవని వ్యక్తము. గోళ్లకును చుక్కలకును సామ్యము ప్రసిద్ధము.

సీ. మరునిగెల్పులకథామహిమమ్ము విలసిల్లు
నొఱపుఁజిత్తరుతీవి నుల్లసిల్లు
వీనుల కమృతంపుసోనలై వర్తిల్లు
శారికాముఖసూక్తి [1]సందడిల్లుఁ
గస్తూరికాది[2]సద్వస్తులఁ బ్రభవిల్లు
పరిమళమ్ములజోకఁ బరిఢవిల్లుఁ
జెప్పఁ జూపఁగ రాని సింగారము ఘటిల్లు
పెక్కుశయ్యలసొంపు పిక్కటిల్లు

తే. వింతహారువులపనులచే విస్తరిల్లు
దివ్యమాణిక్యకాంతులఁ దేజరిల్లు
నందముల కెల్ల నందమై యతిశయిల్లు
పాఁపజవరాలిబంగారుపడకటిల్లు. 122

టీక. అందములకెల్ల నందమై = అందమైనవానిలో నందమై; అతిశయిల్లు = గొప్పగా వెలయఁచుండునట్టి; పాప...టిల్లు = నాగకన్యకయొక్క బంగారు శయనాగారము; మరుని.....తీవిక్ - మరునిగెల్పుల = మన్మథుని విజయముల సంబంధమైన; కథామహిమమ్ము = కథల గొప్పతనము; విలసిల్లు = ప్రకాశించునట్టి; ఒఱపుఁజిత్తరుతీవిక్ = అందమైన చిత్రపటములయొక్క విలాసముచేత; ఉల్లసిల్లక్ = ప్రకాశించును. వీనుల.....వర్తిల్లు=చెవులకు అమృతవర్షములై యొప్పుచున్న; శారికాముఖసూక్తిక్ = గొరవంక మున్నగువాని మధురభాషణములచేత; సందడిల్లక్ = సందడి గలిగి యుండును. కస్తూరికాదిసద్వస్తులక్ = కస్తూరి మున్నగు మంచి సుగంధద్రవ్యములచేత; ప్రభవిల్లు = పుట్టినట్టి; పరిమళమ్ములజోకక్ = సువాసనల యాధిక్యముచేత; పరిఢవిల్లక్ = ఒప్పును. చెప్పఁజూపఁగ రాని = చెప్పటకును, చూపుటకును గూడ

1. సంపతెల్లు. 2. సువస్తుల.

సౌభ్యముకాని; సింగారము, ఘటిల్లు = అలంకారము (శోభగూర్చు; పెక్కు శయ్యాలక్ = పెక్కు పడకలచేత ; సొంపు పిక్కటిల్లుక్ = సొంపుమీఱి యుండును. వింత.....పనులచేక్ = వింత యందముల పనితనములచేత; విస్తరిల్లు = వ్యాపించునట్టి; దివ్యమాణిక్యకాంతులక్ ; తేజరిల్లుక్ = ప్రకాశించును. అలం. ఉదాత్తము.

క. ఆ భోగము తద్వస్తు చ
యాభోగము నెందుఁ గన్నయవి గావుసుమీ!
నాభోగపురము సరియా
నాభోగవతీపురంబు సార్థం [1]బయ్యెన్. 123

టీక. ఆ భోగము=ఆ యనుభవమును - సుఖానుభవమనుట; తద్వస్తు... ...భోగము=అచటి వస్తుసముదాయముయొక్క పరిపూర్ణతయందును; ఎందుక్=ఎచ్చటనుగూడ; కన్నయవికావుసుమీ! = ఎప్పుడును చూచినవి కానే కావు. నాభోగపురముసరియా = స్వర్గపురమగు నమరావతికి సమానమైన - [సుఖము లేనిది అభోగము; ఆ యసుఖము లేనిది-సుఖమయమైన (న+అభోగ=నాభోగ) పురము స్వర్గనగరము. లేదా-నభోగులనఁగా ఆకాశమున సంచరించు దేవతలు; వారి సంబంధమైన పురము - స్వర్గనగరమగు అమరావతి.] ఆ భోగవతీపురంబు= నాగలోకనగరమగు భోగవతీపట్టణము; సార్థంబు = అర్థవంతమయినది-సార్థకమైనది - అనఁగా భోగములతోఁ గూడినది; అయ్యెక్ = అయినది.

ఉ. ఆ మదిరాక్షి భోగవతి యన్నదిఁ గ్రుంకఁగఁజేసి తత్పుర
స్త్రీమణి హాటకేశ్వరు భజింప నొనర్చిటు తోడి తెచ్చి న
న్నీమహి నిల్పి యేఁగె నిదె యిప్పుడె;నన్నెడఁబాయలేని యా
ప్రేమమదింత యంత యని పేరొక్కొనరా'దని తెల్పెఁ; దెల్పినన్.

---

1. బరయున్.

టీక. ఆ మదిరాక్షీ = మదింపఁజేయు చూపులు గల యా యువలూపి; భోగవతి యక్, నదిక్ =భోగవతి యను పేరిటి నదియందు; నన్ను; క్రుంగఁగఁజేసి=మునుఁగునట్లు చేసి-స్నానము చేయించి; తత్పురస్థేమునిక్ = ఆ పట్టణమున నున్నవాఁడగు; హాటకేశ్వరుక్ = హాటకేశ్వరుఁడను పేరు గల శివుని; భజింపనొనర్చి=సేవించునట్లు చేసి; ఇటుఁ, తోడితెచ్చి = ఈవైపు తీసికొనివచ్చి; (ఒనర్చి+ఇటు = ఒనర్చిటు అని క్త్వార్థైకారసంధి) ఈమహిక్ =ఈ గంగాతీర భూమిని; నిల్పి; ఇదె = ఇదిగో! ఇప్పుడె, యేఁగెక్ = ఇప్పుడే వెళ్లిపోయెను; నన్ను, ఎడఁబాయలేని = నన్ను విడిచిపెట్టలేనట్టి; ఆ ప్రేమము = ఆమెయొక్క యా వలపు; అది; ఇంతయంతయని = ఇంతంత యని; పేర్కొనరాదు=చెప్ప శక్యముకాదు; అని తెల్పెక్; తెల్పినక్ =అట్లు విశారదున కర్జునుఁడు చెప్పఁగా. మీఁది పద్యముతో సమన్వయము.

ఉ. మాఖరి మించ నిట్టులను మంత్రిశిఖామణి 'చోద్యమయ్యె నా
వైఖరి విన్న నేమనఁగ వచ్చు? నహో! మనుజేంద్ర చంద్రమ
ర్మ్మేఖర! చిల్వరాకొలముచేడియ నొక్కతెఁజెప్ప నేల? నీ
రేఖఁ గనుంగొన న్వలవరే ఖచరీముఖసుందరీమణుల్? 125

టీక. మంత్రిశిఖామణి = అర్జునుని నర్మసచివుఁడైన విశారదుఁడు; మాఖరి, మించక్ =ముఖరత మించునట్లుగా-తన వాక్పాటి వెల్లడి యగునట్లుగా; ఇట్టులు, అనుక్ = ఇట్లు పలికెను-ఆ, వైఖరి, విన్నక్ = నీవు చెప్పిన యా విధమును వినఁగా; చోద్యము, అయ్యెక్ = ఆశ్చర్యము కలిగినది; ఏమి, అనఁగ వచ్చుక్ ?= పేర్కొన సాధ్యము కాదు; అహో!= ఆహాహా!; మనుజేంద్ర... శేఖర!=ఓ రాజపరమేశ్వరా!; చిల్వరా...ఒకతెక్,చెప్పనేల?=ఒకతె నాగకన్యకసంగతినే చెప్పనేల?; నీరేఖక్ = నీ సౌందర్యమును; కనుంగొనక్ = చూచి నచో; ఖచరీ...మణుల్ =దేవతావనితలు మున్నగు స్త్రీరత్నములు; వలవరే?= ప్రేమింపరా? ప్రేమింతురనుట.

క. అని పలుక నలరి బలరిపు
తనయుం డటఁ గదలి మొదలితెర్థికులును దా
నును మంచుఁగొండయండకుఁ
జని తచ్ఛిఖరావలోకజనితాదరుఁడై. 126

టీక. అని, పలుకఁ; అలరి=సంతసించి; బలరిపుతనయుండు = ఇంద్ర పుత్రుఁడగు నర్జునుఁడు; అటఁగదలి = అచటినుండి బయలుదేరి; మొదలి తెర్థికులును = తనతోఁ దొలుత వచ్చిన యాత్రాపరులును; మంచు...యండకుఁ = హిమవత్పర్వతసమీపమునకు; చని; తత్...దరుఁడై = ఆ కొండశిఖరములను జూచుటయందుఁ గలిగిన కోరిక కలవాఁడై. ముందున కన్వయము.

సీ. పదియారువన్నెగుబ్బలిరాచకూఁతురు
పట్టంపురాణిగాఁ బరఁగు జాణ
పతియర్ధదేహాఁబు సతి యంట నిజముగాఁ
బ్రబలు కన్నియఁ గన్నభాగ్యశాలి
ముజ్జగమ్ముఁ బవిత్రముగఁ జేయు తీర్థమ్ముఁ
గొనసాగఁజేసిన యనఘమూర్తి
భూమిధరారాతిచే మొక్కవోవని
యరిదిబిడ్డనిఁ గాంచినట్టి మేటి
తే. యోషధుల మొలపించిన యుత్తముండు
చల్లఁదనముల కెల్ల దీక్షాగురుండు
సకలమాణిక్యరాశికి జననసీమ
యీ నగస్వామి సద్గుణాస్థానభూమి. 127

టీక. ఈ నగస్వామి = ఈ కొండలరాజగు హిమవంతుఁడు, పది యాఱు...కూఁతురు = మేరువను పర్వతశ్రేష్ఠునియొక్క పుత్రికయగు మేనక; పట్టంపురాణిగాఁ = పట్టపుదేవిగా; పరగు = ఒప్పుచున్న; జాణ=నేర్పరి; సతి=

భార్య; పతియర్ధదేహాంబ, యంట = భర్తయొక్క శరీరములోని సగభాగమే యనుట; నిజముగాఁ బ్రబలు = యథార్థముగా వెలసినట్టి; కన్నియ = పుత్రిక యైన పార్వతిని; కన్న = కనినయట్టి; భాగ్యశాలి = అదృష్టవంతుఁడు. ముజ్జగమ్ము.....తీర్థమ్ము = స్వర్గ, మర్త్య, పాతాళములనెడి ముల్లోకములను (వానియందుఁ బ్రవహించుటచే ననుట) పవిత్రములుగాఁ జేయు గంగానదిని; కొనసాగఁజేసిన = భూమిపైకిఁ బ్రవహింపఁజేసినట్టి; అనఘమూర్తి = పుణ్యాత్ముఁడు; భూమిధరారాతిచేత = కొండలకు శత్రువైన యింద్రునిచేత; మొక్కవోవని = దెబ్బలు తినని - ఱెక్కలు నఱుకఁబడని; అరిదిబిడ్డను = అచ్చెరువు గలిగించు పుత్రుని మైనాకుని; కాంచినట్టి = కనినట్టి; మేటి = గొప్పవాఁడు; ఓషధులు = తరుగుల్మలతామూలికాదులు; మొలపించిన = మొలవఁజేసినట్టి; ఉత్తముండు; దీక్షాగురుండు = నియమము నభ్యసింపఁజేయు గురువు; సకలమాణిక్యరాశికి; జననసీమ = పుట్టుకచోటు; సద్గుణాస్థానభూమి = మంచిగుణములు చేరిన చోటు. అలం. ఉదాత్తము.

వ. అని బహుప్రకారమ్ముల హిమగిరి ప్రభావమ్ము వక్కాణించుచుఁ దత్ప్రదేశంబున శిఖాశిఖోల్లిఖితగ్లావృక్షం బగు నగస్త్యవట వృక్షంబుఁ గనుంగొని, యచట [2]నికటవిశంకట కటకకమనీయ మణిశృంగంబగు మణిశృంగంబుం గని, యగణ్యపుణ్యాగమ సమర్థంబగు హిరణ్యబిందుతీర్థమ్మునఁ గృతావగాహుండై, గోహిరణ్యధరణ్యాదిదానమ్ము లనేకంబులు గావించి, ప్రాగ్భాగమునఁ గలికలితనరశరణ్యంబగు నైమిశారణ్యంబు సొచ్చి, యచటం గోటిగుణితాంగీకృతానతజనతాసపర్వితనారాయణుండగు బదరీనారాయణుం [4]బూజించి, మనీషిమనీషితఫల ప్రదానశుచిప్రయాగం బగు ప్రయాగంబునకేఁగి, ముముక్షు

---

1. ణించి తత్ప్ర). 2. విశంకటకట[ని]కట. 3. కీలిత. 4. భూషించి.

జనహృదయంగమంబగు త్రివేణీసంగమంబునఁ దానంబులుం
[1]దానంబులుం గావించి, యచ్చట మాధవు నారాధించి,భవర
సానుభవభీరుసానుక్రోశంబగు పంచక్రోశంబుఁ బ్రవేశించి,
యుభయకర్ణమణికర్ణయగు మణికర్ణికం గ్రుంకి, యన్నపూర్ణా
విశాలాక్షీసనాథుం గాశీవిశ్వనాథుం దర్శించి, లౌకికసమా
హితసమ్యగయకు గయకుం జని, యచట నుచితకృత్యంబులు
నిర్వర్తించి, పురుషోత్తమక్షేత్రంబునకుఁ జని యింద్ర
ద్యుమ్నసరస్సున శిరస్సు మజ్జనంబై, నమజ్జనద్భక్తచకోర
జ్యోత్స్నాధుని జగన్నాథునిఁ గొలిచి, యాతల గౌత
మీతటినీతోయ[2]స్నాతుండై, జగన్మోహనమనోజ మనోవశీ
కరణకారణకళాప్రావీణ్యలావణ్యమహాసభావప్రకటనటనరేఖా
శ్లాఘూదూరీకృత రంభోర్వశీరంభోర్వశీతకిరణకిరణనిభవిభా
రంగన్మణిరంగమంటపోజ్జ్వలాసికా కృతబహుణ లాసికాకృత
లక్షణ కటాక్షవీక్షణసుధారసధారాసేచనకానేచితాసేచన
కాంగుండై, పాపాటవీవిపాటనపాటవసంసూచనదీక్ష[3]రాము
పరమేశ్వరుండగు దాక్ష[4]రామ భీమేశ్వరుం జేరి జోహారులు
నుపహారంబులు సమర్పించి, సంతానంతకాంతిరంవహుం
డగు నంతర్వేది నృసింహుఁ సేవించి, యందు భవసాగరతరణి
యగు సాగరసంగమంబునఁ దీర్థంబాడి, కృష్ణవేణ్యాదిపుణ్య
తరంగిణుల మునింగి, యుత్తుంగశృంగవిలోకిలోకసాత్కృత
సుపర్వాపర్వతం బగు శ్రీపర్వతంబు లోచనపర్వంబుగాఁ
జూచి ప్రణమిల్లి, మల్లికార్జును సమ్మోహమునఁ బ్రణుతించి,
తన్మనోజభ్రమరీవిభ్రమరమ్య యగు భ్రమరాంబం బ్రశం

---

1. గొన్నిదానంబులు. 2. స్నాతయై. 3. రామేశ్వరుండగు. 4. రామేశ్వరుం

సించి, భక్తశోభనపరంపరాసంపాదకపాదకమలరజోలేశు
నహోబలేశు భజించి, నిజభజనరతజనప్రతిపాదితానశ్వర
పదంబు లగు శ్రీవేంకటేశ్వరపదంబులకు నమస్కృతులు
విస్తరించి, దుస్తరాంహస్తూలికాసందోహదాహదోహళ
నిజాహ్వాయస్మరణవిస్ఫులింగంబగు శ్రీకాళహస్తిలింగంబు
నంతరంగంబున హర్షతరంగంబు లప్పొంగం గాంచి, కాంచీ
పురంబున కరిగి, కరిగిరీశ్వరుండై విరాజిలు వరదరాజుల
నమ్రజనకమ్రఫలదాయకు నేకామ్రనాయకుం బూజించి,
[1]యవుల గావేరికాంతరిత[2]కాంతాంతరీపంబునం బ్రసన్నరూ
పంబునం బాటిల్లు కోటిహరిత్తురంగధాముని రంగధాముని
సేవించి, కుంభఘోణచంపకారణ్యాది పుణ్యక్షేత్రస్థలీ
[3]క్షించి, దక్షిణనీరాకరవీచికానికరశీకర తుందిలమందానిలా
[4]స్పందనాతిశీతలసికతాతలవిహితయాతాయాతనిరవధికపథిక
నికాయ కాయమానాయమానలవల్యేలావల్లీవేల్లితక్రముక
ప్రముఖాఖిలశాఖిశాఖాశిఖాలతాంతరకుహర విహారమాణ
వివిధగరుద్రథకుల కలకలోద్వేలవేలామనోజ్ఞ మార్గంబున
నపవర్గరమేశ్వరం బగు రామేశ్వరంబునకుం బోయి సేతు
సందర్శనం బొనర్చి, విధూతస్నాతృ[5]పంచజనవృజినజను
ష్కోటియగు ధనుష్కోటిం గృతస్నానుండై, [6]పాండు
సూనుం డందులం దులాపురుషాదిమహాదానంబు లాచ
రించి, రఘువీరభూభుజభుజాదర్పదర్పణం బగు రామాయ
ణంబు పారాయణంబు చేసి, భూసురాశీర్వాదసంపదలం

---

1. యావల. 2. వనంబున. 3. క్షించుచు. 4. (స్క-) స్యందనా- 5. పంచ. [కొన్నిటలేదు.] 6. పాండవు-.

బొదలి, యచ్చోటుఁ గదలి, పదుమూఁడవనెలఁ బౌండ్ర
మహీకుండలాఖండలుం డగు మలయధ్వజుం డేలు మణి
పురంబుఁ జేరం బోవ్ర సమయంబున. 128

టీక. హిమగిరిప్రభావమ్ము = మంచుకొండగొప్పతనము; వక్కాణిం
చుచున్ = చెప్పుచు - కొనియాడుచు; శిఖా.....వృక్షంబగు=కొమ్మల కొన
లచే నొరయఁబడిన-చంద్రనక్షత్రమండలము నొరయుంచున్న యనుట; అగ స్త్య
వటవృక్షంబును = అగస్త్యవటమను పేరిటి మఱ్ఱిచెట్టును; కనుంగొని = చూచి;
నికట.....శృంగంబగు - నికట = సమీపమందు; విశంకటకటక=విశాలములగు
గుహలును; కమనీయ=అందమైన; మణిశృంగంబగు = మణులతోఁగూడిన శిఖర
ములును కలదైన; మణిశృంగంబున్ = మణిశృంగమనెడి పర్వతమును; కని =
చూచి; అగణ్య.....ర్థంబగు = లెక్కలేని పుణ్యములయొక్క సంపాదనకుఁ
దగియున్న; హిరణ్యబిందుతీర్థంబున్ ; కృతావగాహుండై = మునిఁగినవాఁడై;
గో...దానమ్ములు = గోవులు, బంగారము, భూమి మున్నగు దానములను;
అనేకమ్ములు=పెక్కుంటిని; కావించి=చేసి; ప్రాగ్భాగమున్ = తూర్పుదిక్కున;
కలి...శరణ్యంబగు = పాపముతోఁగూడిన మనుష్యులకు దిక్కగు; నైమిశార
ణ్యంబు; చొచ్చి=ప్రవేశించి; అచ్చట ; కోటి.....నారాయణుండగు -
కోటిగుణితా=కోటిగుణములు కలదనునట్లుగా; అంగీకృత = అంగీకరింపఁబడిన
దయ; ఆనత=నమ్రమైన; జనతా=జనసమూహముచే; సమర్పిత = సమర్పింపఁ
బడిన; నారాయణుండగు=నారాయణోపనిషత్తు కలవాఁడగు; బదరీనారాయ
ణుఁ ; పూజించి; మనీషి...ప్రయాగంబగు-మనీషి=విద్వాంసులచే; మనీషిత=
కోరఁబడిన; ఫల=కోరికయొక్క-; ప్రదాన = ఇచ్చుటచే; శుచి=పవిత్రమైన;
ప్రయాగంబగు = ఉత్కృష్టములగు (గొప్ప) అశ్వమేధాది యాగములు
కలదైన; ప్రయాగంబునకున్ = ప్రయాగక్షేత్రమునకు; వీఁగి = వెల్లి;
మముఁతు...గమంబగు = మోక్షముఁకోరు జనుల మనస్సుల నాకర్షించునదగు;

త్రివేణీసంగమంబునన్ = గంగా, యమునా, సరస్వతీనదులు కలిసినచోట; స్నానంబులన్ = స్నానంబులను; దానంబులున్ = దానములను; కావించి = చేసి; అచ్చట, మాధవున్, ఆరాధించి = అక్కడ వేంచేసియున్న శ్రీవిష్ణువుని పూజించి; భవ...క్రోశంబగు - భవరసానుభవ = సంసారదుఃఖానుభవమువలన; భీరు = భయపడిన స్వభావముకలవారియెడల; సానుక్రోశంబగు = దయతోఁగూడిన దైన; పంచక్రోశంబున్, ప్రవేశించి = పంచక్రోశసంజ్ఞగల వారాణసీక్షేత్రమును జేరి; అభ్యర్ణమణికర్ణిక యగు = సమీపమునందలి మణిఖచితమైన నారదుని కర్ణాభరణము కలిగిన; మణికర్ణికన్ = మణికర్ణికాతీర్థమునందు; క్రుంగి = స్నానముచేసి; అన్నపూర్ణావిశాలాక్షీసనాథున్ = అన్నపూర్ణా, విశాలాక్షీ దేవులతోఁగూడిన; కాశీవిశ్వనాథున్ = కాశీవిశ్వేశ్వరుని; దర్శించి = సేవించి; తైర్థిక...గయకున్ = తీర్థయాత్రాపరులయం దుంచఁబడిన మంచి శుభములు గలదైన; గయకున్; చని; అచటన్; ఉచితకృత్యంబులు = చేయవలసిన కార్యములు; నిర్వర్తించి = నెఱవేర్చి; పురుషోత్తమక్షేత్రంబునకున్ = జగన్నాథ క్షేత్రమునకు; చని = వెళ్లి; ఇంద్రద్యుమ్నసరస్సునన్; శిరస్స మజ్జనంబై = తలకు స్నానముచేసి-మునిఁగి; నమ...భుని - నమజ్జన = నమస్కరించు జనులయొక్క; భృక్చకోర = నేత్రములనెడి చకోరపక్షులకు; జ్యోత్స్నభుని = వెన్నెలప్రవాహ మైన; జగన్నాథునిన్, కొలిచి = శ్రీజగన్నాథస్వామిని సేవించి; ఆతలన్ = పిదప; గౌతమీ...స్నాతుండై - గౌతమీతటిని = గోదావరీనదియొక్క; తోయ = నీటియందు; స్నాతుండై = స్నానము చేసినవాఁడై; జగన్మోహన... కాంగుండై — జగన్మోహన = లోకమును మోహింపఁజేయు; మనోజ = మన్మథుని యొక్క; మనోవశీకరణ = మనస్సును లొంగఁదీసికొనుట యను; కళా = కళ యందలి; ప్రావీణ్య = సామర్థ్యముచేతను; లావణ్య = తళుకుచేతను; హావ భావ = హావము, భావము నను శృంగారచేష్టలచేతను; ప్రకట = ప్రసిద్ధమైన; నటన రేఖాశ్లాఘా = నాట్యవిలాసమునందలి పొగడికచేతను; దూరీకృత = దూరముగాఁ జేయఁబడిన-తిరస్కరింపఁబడిన; రంభోర్వశీరంభోరూ = రంభయు, ఊర్వశియు

నసనెడి యరఁటిచెట్లవంటి తొడలు గల యందకత్తెలు కలవారై; అశీతకిరణ కిరణనిభ = సూర్యకిరణములతో సమానమైన; విభా=కాంతిచేత; రంగత్=ఒప్పుచున్న; మణిరంగమంటప=రత్నములు తాపిన నాటకశాలయందు; ఉజ్జ్వల, అసికా, కృతలక్షణ = ప్రకాశించుచున్న (తళతళలాడుచున్న) కత్తులచేఁ జేయఁబడిన చిహ్నములు కలవారైన-కత్తులను గేలఁబూని నాట్యము చేయుచున్న యనుట. లాసికా=నట్టువకత్తెలచే; కృతలక్షణ = చేయఁబడిన సంస్కారము కలవి (కావునచే); కృతలక్షణ=గుణములచేఁ బ్రసిద్ధములయిన; కటాక్షవీక్షణ=క్రేగంటి చూపులనెడి; సుధారసధారా = అమృతరసధారలయొక్క; ఆసేచనక=తడపుటలచేత; ఆసేచిత=అంతటను తడుపఁబడిన; ఆసేచనకాంగుండై = కూచుటకుఁ దనివితీరని శరీరము కలవాఁడై; పాపాటవీ = పాపములనెడి కడవియొక్క; విపాటన = ఛేదించుటయందు; పాటవసంసూచన = నేర్పును జ్ఞాపనముచేయఁటయందలి; దీక్షా=దీక్షయందు; రామ=సంతోషించుచున్న; పరమేశ్వరుండగు = పరమాత్మ కలవాఁడైన; దాక్షారామభీమేశ్వర్ = దక్షారామక్షేత్రమునందలి భీమేశ్వరస్వామిని; చేరి; జోహారులు, ఉపహారంబులు=ప్రణామంబులును, కానుకలును; సమర్పించి=ఇచ్చి; సంతతా.....రంహుండగు=ఎల్లపుడు నంతము లేని ప్రకాశముయొక్క వేగముకలవాఁడగు-ఎడలేని గొప్ప తేజస్సుచే ప్రకాశించుచున్న యనుట. అంతర్వేదినృసింహుర్ = అంతర్వేదిక్షేత్రమునందలి నరసింహస్వామిని; సేవించి; అందుర్=ఆ క్షేత్రమునందు; భవసాగరతరణి యగు=సంసారసాగరమునకు ఓడయగునట్టైన-తరింపఁజేయునట్టైన; సాగరసంగమంబునర్ = గోదావరీ సాగరసంగమమునందు; తీర్థంబాడి=స్నానమొనర్చి; కృష్ణ...తరంగిణులన్ = కృష్ణానదిమున్నగు పుణ్యము గలిగించు నదులయందు; మునింగి = స్నానముచేసి; ఉత్తుంగ...పర్వతంబగు - ఉత్తుంగశృంగ=ఎత్తయిన శిఖరములను; విలోకి=చూచుచున్న; లోక=జనులకు; సాత్కృత=స్వాధీనముచేయఁబడిన - ఈయఁబడిన; సుపర్వపర్వతంబు = దేవతలపర్వతము-మేరు పర్వతము-స్వర్ణపర్వతము; అగు=అయినట్టి; శ్రీపర్వతంబుర్

శ్రీశైలమును; లోచనపర్వంబుగాన్ =కన్నుల పండువుగా; చూచి; ప్రణమిల్లి= నమస్కరించి; మల్లికార్జునున్ = శ్రీశైలనివాసి యగు మల్లికార్జున లింగమును; సత్మోదమునన్ = సంతోషముతో; ప్రణుతించి = కొనియాడి; తన్మనో-...రమ్యయగు - తన్మనోబ్జ = ఆ మల్లికార్జునుని హృదయపద్మమున; భ్రమరీవిభ్రమ = ఆడుతుమ్మెదయొక్క విలాసముచేత; రమ్య యగు = అంద కత్తెయైన; భ్రమరాంబన్ = భ్రమరాంబాదేవిని; ప్రశంసించి = కొనియాడి; భక్త...లేశున్ -భక్త = భక్తులకు; శోభనపరంపరా = శుభములయొక్క- యెడ తెగని సమృద్ధిని; సంపాదక = కూర్చుచుండు; పావకమల = కమలములవంటి పాదములయొక్క; రజోలేశున్ = ధూళియొక్కకణము కలవాడైన; అహోబలేశున్ = అహోబల నరసింహస్వామిని; భజించి = సేవించి; నిజ ..పదంబులగు - నిజభజన రత = తన సేవయం దాసక్తులైన; జన = జనులక ప్రతిపాదిత = కూర్పబడిన - ఈయబడిన; అనశ్వరపదంబులగు = నాశము లేని - (స్థిరమైన) స్థానములు కల; వేంకటేశ్వరపదంబులకున్ = శ్రీవేంకటేశ్వర స్వామిపాదములకు; నమస్కృతులు = నమస్కారములు; విస్తరించి = విరివిగా జేసి; దుస్తర...విస్ఫులింగంబగు - దుస్తర = అతిక్రమింప సాధ్యముకాని; అంహస్తూలికా సందోహ = పాపములనెడి దూదిరాశియొక్క; దాహ = దహింపజేయుటయందు; దోహల = ఉత్సాహవంతమైన; నిజాహ్వాయ = తన నామముయొక్క; స్మరణవిస్ఫులింగంబగు = స్మరణ మను నిప్పు రవ కల దైన; శ్రీకాళహస్తిలింగంబున్; అంతరంగంబునన్ = మనస్సులో; హర్ష తరంగంబులు = సంతోషపుటలలు; ఉప్పొంగన్ = బాగుగా పొంగగా; కాంచి= చూచి; కాంచీపురంబునకున్; అరిగి = వెళ్లి; కరిగిరీశ్వరుండై = హస్తిగిరికి ప్రభువై; విరాజిలు = ప్రకాశించునట్టి; వరదరాజుల్ = వరదరాజస్వామిని; నమ్ర...దాయకున్ = అణగియుండు (భక్తులగు) జనులకు గమనీయమగు ఫలము నిచ్చువాడగు; ఏకామ్రనాయకున్ = ఏకామ్రేశ్వరశివుని; పూజించి; అవుల్ = ఆ పిదప; కావేరి...పంబునన్ - కావేరికా = కావేరీనదిచే;

అంతరిత = చుట్టుకొనఁబడిన; కాంత = మనోహరమైన; అంతరీపంబునన్ = ద్వీపమునందు; ప్రసన్నరూపంబునన్, పాటిల్లు = అనుగ్రహించు స్వరూపమున వెలుఁగుచున్న; కోటిహరిత్తురంగధామునిన్ = కోటిసూర్యుల తేజస్సు గల; రంగధామునిన్ = శ్రీరంగనాథస్వామిని; సేవించి = కొలిచి; కుంభ...క్షేత్ర మ్ములు = కుంభఘోషణము, చంపకారణ్యము మున్నగు పుణ్యస్థలములను; ఈక్షించి = చూచి; దక్షిణ...రమేశ్వరంబగు - దక్షిణనీరాకర = దక్షిణ సముద్రముయొక్క; వీచికానికర = తరంగముల గుంపుయొక్క; శీకర = తుంపరచేత; తుందిల = దట్టమైన; మందానిల = చల్లనివాయువుయొక్క; ఆస్పందన=వైకొనుటచేత; అతిశీతల=మిక్కిలి చల్లనైన; సికతాతల=ఇసుక నేలయందు; విహిత=కావింపఁబడిన; యాతాయాత=వచ్చి, పోవుచున్న; నిరవధిక=ఎడతెగక; పథిక = బాటసారులయొక్క; నికాయ = సమూహమునకు; కాయమానాయ మాన = పుదిరివలె నావరించి యున్న; లవల్యేలావల్లీవేల్లిత = లవలీలతల చేతను, ఏలకితీగలచేతను అల్లుకొనఁబడిన; క్రముక ప్రముఖ = పోక మొదలైన; అఖిలశాఖి = సమస్తములైన వృక్షమూలయొక్క; శాఖాశిఖా = కొమ్మలకొనలయొక్కయు; లతా = తీగలయొక్కయు; అంతర = లోపలిభాగమునను; సహార = తొట్టిలయందును; విహారమాణ = విహరించుచున్న; వివిధ = అనేక విధములైన; గరుద్రకుల = పక్షిసమూహములయొక్క; కలకల = కోలాహలధ్వనిచే; ఉద్వేల = అతిశయించిన; వేలా = సముద్ర తీరమునందలి; మనోజ్ఞమార్గంబునన్ = ఇంపైన మార్గమున; అపవర్గరమేశ్వరంబు = మోక్ష లక్ష్మికి ప్రభువు; అగు = అయినట్టి; రామేశ్వరంబునకున్; పోయి; సేతుదర్శనం బొనర్చి = శ్రీరాముఁడు కట్టించిన సేతువుంజూచి; విధూత...జనుష్కోటి - విధూత = దులిపివేయఁబడిన; స్నాతృపంచజనవృజిన = స్నానముచేయు మానవుల పాపములతోఁగూడిన; జనుష్కోటి = జన్మల పరంపరలు కలది; అగు, ధనుష్కోటిక్ = అయినట్టి ధనుష్కోటితీర్థమునందు; కృతస్నానుండై=స్నానమొనర్చినవాఁడై; పాండుసూనుండు = అర్జునుఁడు; అందుల్ = అక్కడ;

తులాపురుషాదిమహాదానమ్ములు = తులాభారము తూఁగి దానముచేయుట మున్నగు గొప్పదానములను; ఆచరించి=చేసి; రఘు...దర్పణంబగు=శ్రీరామునడను రాజుయొక్క భుజబలమునఁ దెలిసికొనుటకు అద్దమయిన; రామాయణంబు=రామచరిత్ర యగు శ్రీమద్రామాయణమును; పారాయణంబుచేసి=సాకల్యముగఁజదివి; భూసురాశీర్వాదపరంపరలన్ = బ్రాహ్మణుల దీవనల గుంపులచే - అనేకములగు దీవనలను; పొదలి=అనుభవించి పొంది; పాండ్య...ఖండలుండగు = పాండ్యదేశమునకు ఇంద్రునివంటివాఁడైన - ప్రభువైన.

సీ. మంగళస్నానసంభ్రమమునఁ దెల్పెడిరీతిఁ
గెలనఁ గెందామరకొలనఁ దేలి
ధవళముల్ విని చొక్కు హావణునఁ దెల్పెడులీల
హాళిఁ గోయిలపల్కు లాలకించి
తలఁబ్రాలు వోయు బిత్తరమునఁ దెల్పెడుచాయఁ
గ్రొన్నన ల్దోయిళ్లకొలఁది నొసఁగి
బువ్వాన భుజియించుపొల్పుఁ దెల్పెడిజాడ
గుమిఁ గూడికొని మగందములు గ్రోలి

తే. తనకుఁ దోడ్తోడ నగుపెండ్లి కనఁబడంగఁ
జేయునటువలె గారాబుఁజెలులఁ గూడి
వనవిహారంబు గావించి చనెడు పాండ్య
రాజసుతఁ జూచి [1]యప్పాండురాజసుతుఁడు. 129

టీక. సంభ్రమము = తత్తఱిపాటు; కెలనన్ = సమీపమందలి; కెందామరకొలనన్ = ఎఱ్ఱతామరలతోడి కొలనిలో; తేలి=ఈఁతలాడి, స్నానము చేసి; ధవళముల్, విని = పెండ్లిపాటలు విని; చొక్కు, హావణున్ = పరవశత్వముచెందు విలాసమును; తెల్పెడులీలన్ = తెలియఁజేయు విధమున; హాళిన్ =

1. యా పాండు.

ఆసక్తితో; కోయిలపల్కులు = కోకిలధ్వనులు; ఆలకించి = విని; బిత్తరము = సొగసు; తెల్పెడుచాయన్ = తెల్పెడి విధమున; క్రొన్ననల్ = క్రొత్తగా వికసించిన పూవులను; దోయిళ్ళకొలఁదిన్ = దోసిళ్లుగా; ఒసఁగి=ఇచ్చి; బువ్వానన్ = ఋవ్వముబంతియందు; భుజియించు పొలుపు = భోజనముచేయం అందము; గుమిగూడుకొని = గుంపుగాఁజేరి; మరందములు, క్రోలి = పూఁదేనెలు త్రాగి; తోడ్తోడన్ = శిఖ్రిమగనే; గారాఁబేలులన్ = ప్రియసఖులతో.

అలం. ఉత్ప్రేక్ష.

తే. 'ఈ వెలందియొడల్ పైఁడిలో వెలంది;
యీ నెలంతలలాటంబు లేనెలంత;
యీసుపాణిరదశ్రేణియే సుపాణి;
యీబిడారు మృగీమదశ్రీబిడారు. 130

టీక. ఈవెలందియొడల్ = ఈ యంవతియొక్క శరీరము; పైఁడిలోన్ = బంగారములో; వెలంది = వెలఁది-విలువైనది - అనఁగా బంగారులో మేలైనది; ఈ నెలంతలలాటంబు = ఈ మగువనుదురు; లేనెలంత = లేఁత+నెల+అంత= చంద్రరేఖయంతఉన్నది; ఈ సుపాణిరదశ్రేణియే; చక్కని హస్తములు గలయీ బాలిక పలువరుసయే; సుపాణి = సుపాణి యను నుత్తమజాతి ముత్తెములు; ఈబిడారు = ఈబిడ+ఆరు-ఈమెయొక్క నూఁగారు; మృగీమదశ్రీబిడారు = కస్తూరిసంపదకు వాసస్థానము. అలం. యమకము, రూపకము.

క. వాతెఱకు నమృతమే తుల;
మేతులకింపులపిసాళి మిసిమికిఁ గ్రొమ్మిం
చే తుల; చేతుల కబ్జము
లే తుల; లేతులవెలందు లీచెలి తులయే? 131

టీక. వాతెఱకున్ = పెదవికి; అమృతమే తుల=అమృతమే సాటి; మే...మిసిమికిన్ = శరీరపు కాంతులయొక్క మనోహరమైన తళుకునకు;

కొమ్మించే=కొక్కాఱుమెఱుపే; తుల = సాటి; చేతులకున్; అబ్జములే = పద్మములే; తులలు = సాటియైనవి; ఏతులవెలందులు = సాధారణులగు వనితలు; ఈచెలితులయే? = ఈ కాంతకు సమానులగుదురా? - కారనుట.

అల్ం. ఉపమ, యమకము.

క. కన్నెనగుమోమునతోడం
బున్నమచందురునిసాటిఁ బోలుప వచ్చున్;
నెన్నుదురుతోడ మార్కొనిని;
మున్నందఱుఁ జూడ రేక మోవక యున్నన్. 132

టీక. కన్నెనగుమోమునతోడన్ = కన్యకయొక్క నవ్వుముఖముతో; నెన్నుదురుతోడన్ = అందమైన లలాటముతో; మార్కొనిని = ఎదురుకొని; మున్ను; అందఱున్; చూడన్; రేక మోవకయున్నన్ - అందఱును ఎఱుఁగ నట్లుగా మచ్చపొందకయున్నయెడల; పున్నమచందురునిన్ = పూర్ణచంద్రుని; సాటిచేయఁగవచ్చున్ = పోల్పవచ్చును.

విశే. 'రేక మోవకయున్నన్' అనుచో ఓడిపోయిన చంద్రుఁడు సంకుచితుఁడై నెలవంకగా మాఱక యున్నయెడల నని యర్థమును గ్రహింపనగును. చంద్రుఁడు మచ్చ గలిగి యుండుటవలన నతఁడెట్లును ఆమె ముఖమును సరిపోలఁడని చెప్పవలెను. అలం. అతిశయోక్తి.

క. కమలముల నుజ్జగించుం
గుముదంబుల బుజ్జగించుఁ గొమచూపులు; పు
న్నమచందమామవెలుఁగుల
కొమరంతయుఁ బుణికి పుచ్చుకొనఁ బోలుఁజుమీ! 133

టీక. కొమచూపులు=ఆ యువతిచూపులు; కమలములన్ = తామర పూవులను; ఉజ్జగించున్ = తక్కువపఱచును; కుముదంబులన్ = కలువలను

ఋజ్జగించుక్ = ముద్దుగా మన్ననచేయును; (ఆ చూపులు) పున్నమ..కొమరు= పౌర్ణమినాఁటి చంద్రునియొక్క కాంతివిలాసమును; అంతయుంక్ = అంతటిని; పుణికి, పుచ్చుకొనఁబోలుఁజుమీ! = ఒడిసి లాగికొని యుండవలెను. కమల ముల తిరస్కారమును, కలువల లాలనమును ఆ చూపులే చేయుంచున్నవి కావున నవి పున్నమవెన్నెలను హరించినవని - వానితో సమానమైనవని భావము.

శా. చెంఙ్లా గుబ్బలు? జాళువాతళుకులా చెక్కిళ్లఁడాల్? సింగిణీ
వింఙ్లా కన్నొవ? లింద్రనీలమణులా వేణీరుచుల్? తమ్మిలేఁ
దూంఙ్లా బాహువు? లింత చక్కఁదన మెందుం గాన; మీ
జవ్వనిం, బెంఙ్లాడంగలవాఁడు చేసినది సుమ్మీ భాగ్యమీ
మూహింపఁగన్.' 134

టీక. గుబ్బలు = స్తనములు; చెంఙ్లా? = బంతులా యేమి? చెక్కిళ్లఁడాల్ = చెక్కిళుల కాంతి; జాళువా తళుకులా? = బంగారుకాంతులా యేమి? కన్నొవలు; సింగిణీఁదూంఙ్లా? = శృంగధనుస్సులా యేమి? వేణీరుచుల్ = జడ కాంతులు; ఇంద్రనీలమణులా? = ఇంద్రనీలమణులా యేమి? బాహువులు = చేతులు; తమ్మిలేఁదూంఙ్లా? = లేత తామరతూంఙ్లా యేమి? ఈ జవ్వనిక్ = ఈ యువతిని; భాగ్యము=అదృష్టము. అలం. సందేహము.

ఉ. అనిʻకన్గొంటె?విశారదా!' యనినʻనాఁ! యే మనన్వచ్చు నో
జననాథాగ్రణి? యీవినూతనతనూసౌందర్య మీక్షించినఁ
దనుఁ దా మెచ్చువిధాతచిత్తమున; నీతన్వంగితోఁబోల్పఁగా
నెనలే; దెచ్చటఁజూడమాతుహినభూభృత్సేతుపర్యంతమున్.

టీక. కన్గొంటె? = చూచితివా? జననాథాగ్రణి! = ఓ గొప్ప రాజా! ఈ వినూతనతనూసౌందర్యము = ఈ క్రొంగొత్త శరీరసౌందర్యమును; ఈక్షించిన = చూడఁగా; విధాత=బ్రహ్మ-ఈమెను సృష్టిచేసిన బ్రహ్మదేవుఁడు; చిత్తమున = మనస్సులో; తను దా మెచ్చుక్ = తాను చేసిన సృష్టికి తన్నే కొని

యాడుకొనును; ఈ తన్వంగితోఁ=ఈ యందకత్తెతో; పోల్పఁగాఁ=పోల్చుటకు; తుహిన...పర్యంతమున్ = హిమాలయము మొదలు సేతువుపఱికును గల భూమిలో; ఎచ్చటన్=ఎక్కడను కూడ; ఎన లేదు=సాటి లేదు.

క. మలయధ్వజ బాహుజను
[1]స్తిలకునిగా రాబుఁబట్టి; చిత్రాంగద వే;
రలఘుకులశీలగుణములు
గల దీకన్య యని చెప్పగా వింటి నృపా!' 136

టీక. బాహు...పట్టి = క్షత్రియాగ్రేసరుని ముద్దుకుమార్తె; అలఘు...గుణములు = గొప్పవైన కులము, మంచినడత, ఉత్తమగుణములు; కలది = ఉన్నది.

క. అన విని మనమునఁ గోర్కులు
కొనసాగఁగ 'నీ నృపాలుకునితో నెయ్యం
బొనరింపవలయు; నేఁడి
వ్వని నుండుద' మనుచుఁ జొచ్చి వచ్చుచునుండన్. 137

టీక. కొనసాగఁగన్ = ఒకదానిపై నింకొకటిచొప్పున నధికముకాఁగా; నెయ్యంబు=స్నేహము; ఇవ్వనిన్=ఈ యుద్యానవనమునందు.

సీ. పద్మరేఖలఁ బొల్చు బాలికాతిలకంబు
చరణంబు లూఁదిన తెరువుఁ జూచి
మలయధ్వజతనూజ కొలువు [2]నేసినజీవ
దంతపుఁజవికెఁ జిత్తరువుఁ జూచి
పొన్నగున్నలనీడఁ గన్నె పుప్పొడితిన్నె
మరునిఁ బూజించినహారువుఁ జూచి

---

1. స్తిలకపు. 2. వ్రాసిన.

కొమ్మకాఁగిటఁ జేర్చ గోరంట నంటిన
మొనగుబ్బకస్తూరిముద్రువుఁ జూచి
తే. యీ వనము చేసినదికా యదృష్ట మనుచు
రాజసుతుఁడు చిత్రాంగదమై జవాది
కమ్మతావి గుబాళించు తమ్మికొలని
కెలఁకులకుఁ జేరి యంతంత వలపు మీఱి. 138

టీక. పద్మరేఖలక్, పొల్చు = పద్మచిహ్నములతోఁ బ్రకాశించు చున్న; బాలికాతిలకమ్ముచరణమ్ములు = కన్యయగు చిత్రాంగదయొక్క పాద ములు; డోఁదినతెరువు = మోపియున్న మార్గమును; చూచి; [ఆ మార్గమున నామె సంచరించుటచే నామెపాదముల యరుగుభాగమునఁ గల పద్మముల గుర్తులచే నేల శోభించుచున్నదని భావము. మఱియుం నామెపాదములు పద్మ ములఁబోలి యున్నవని విశేషార్థము.]

మలయధ్వజతనూజ = చిత్రాంగద; కొలువుసేసిన=చెలులతో సభతీర్చిన; జీవదంతపుఁజవికెక్ =జీవించియున్న ఏనుఁగు దంతములతోఁ జేసిన (కాంతితో చెలుగొందు) మండపమునందలి; చిత్తరువున్=చిత్రమును;చూచి; పొన్నగున్నల నీడక్ =లేత పొన్నచెట్లక్రింద; కన్నె=ఆ కన్యక; పుబ్బొడితిన్నెక్ = పుబ్బొ డితోఁ జేయఁబడిన తిన్నెమీఁద; మరునిక్ =మున్మథుని; పూజించిన హరువు= పూజచేసిన తీరు; చూచి; కొమ్మ=చిత్రాంగద; కౌఁగిటక్, చేర్వక్ =కౌఁగిలిం పఁగా; గోరంటక్ =గోరంటచెట్టున; మొనగుబ్బకస్తూరిముద్రువు = కుచాగ్రము నందలి కస్తూరియొక్క సొగసును; చూచి-యంవతులు గోరింటలను గౌఁగిలించి నచో నవి పూచునని కవులు చెప్పుదురు. ఈవనము చేసినది కా యదృష్టము= అదృష్టమనఁగా నీ యంపవనము చేసికొన్న యదృష్టమేకదా! అనుచుక్; రాజ సుతుఁడు=అర్జునుఁడు; చిత్రాంగద...తావి = చిత్రాంగదయొక్క శరీరమునకుఁ బూసికొనిన జవ్వాజియొక్క కమ్మని సువాసన; గుబాళించు = గుప్పుకొన్న -

వ్యాపించినట్టి; తమ్మికొలని కెలఁకులకుఁ = తామరకొలని చుట్టుప్రక్కలకు; చేరి; అంతంత=క్రమక్రమముగా; వలపుమీఱి=మోహము విజృంభించి-అతిశయించి.

ము. 'తనకుం గొఁగిలి యీ వొకప్పుడును నాథా! నీకరస్పర్శనం
బున గిల్గింతలె' యంచుఁ బద్మిని కరాం[1]భోజమ్మునఁ మందమం
దనటద్వాయుచలద్ధళాంగుళులు కన్పట్టంగ నవ్వెల్గురా
యని 'రా రా' యనిపిల్చె నాఁదగెద్వి రేఫాద్యంతదీర్ఘధ్వనుల్.'

టీక. తనకుఁ = నాకు-పద్మినికి; ఒకప్పుడును = ఒకసారికూడ; కొఁగిలి; ఈవు=ఈయకున్నావు; నాథా! నీ కరస్పర్శనంబునఁ = నీచేతి తాఁకుడుచేత-నీకిరణముల స్పర్శచేతను ననుట. గిల్గింతలె = చక్కిలిగింతలే కలుగుచున్నవి; ప్రకాశమే కలుగుచున్నదనుట. అంచుఁ = అని పలుకుచు; పద్మిని=పద్మలత, పద్మినీజాతి స్త్రీయును; కరాంభోజమ్మునఁ = కమలమనెడి హస్తముతో-కమలమువంటి అందమైన హస్తముతో; మంద.....గుళులు-మందమంద = మెల్లమెల్లఁగా; నటత్ = ప్రసరించుచున్న; వాయు=గాలిచే; చలత్ =చలించుచున్న; దళాంగుళులు=రేకులనెడి వ్రేళ్లు, చిగురుటాకులవంటి వ్రేళ్లను; కన్పట్టంగఁ = కనఁబడఁగా; అవ్వెల్గురాయనిఁ = వెలుగులకుఁ బ్రభువైన యా సూర్యుని; 'రా, రా' యని పిల్చెనాఁ = 'రార'మ్మని పిలిచెనో యనువట్లుగా; ద్వి రేఫాద్యంత దీర్ఘధ్వనుల్ =తుమ్మెదలయొక్క. ఆద్యంత = మొదటినుండితుదివఱకునుగల-ఎడతెగని. రొదలు; తగెఁ = ఒప్పి యుండెను. అలం. శ్లేష, ఉత్ప్రేక్ష.

విశే. ద్విరేఫాద్యంతదీర్ఘధ్వను లనఁగా 'రా, రా' అనెడి ప్లుతస్వరముతోఁగూడిన యెడతెగని ధ్వనులని యర్థము. ఎట్లనఁగా-ద్విరేఫ=రెండు రేఫలతోను; ఆ=ఆకారము; ఆది=మొదటిదానియందును; అంత = చివఱిదానియందును గలిగినట్టి; దీర్ఘధ్వనుల్ = దీర్ఘరూపములగు ధ్వనులు. అనఁగా రేఫము వెంబడి ఆకారము కలుగునట్లుగా - రెండుమార్లుచ్చరించిన ధ్వనులు- 'రా-రా' అను ధ్వనులు. (దూరాహ్వానమున దీర్ఘము ప్లుతమగును.)

---

1. భోజంబులన్.

ఉ. నా విని హావభావపరిణామవిదుండు విశారదుం డనఁ
'దేవరవార లిందు నరుదే శకునమ్ములు మంచివయ్యె; వే
రావలె శోభనోత్సవపరంపర లిప్పుడు; చూడుఁ' డంచు నె
త్తావులతీవులై తనరుతామరమొగ్గలు రెం డొసంగినన్.

టీక. నా విని = అర్జునుఁ డిట్లు పలుకఁగా విని; హావ...విదుండు= హావ, భావము లను శృంగారచేష్టల పరిపాకము నెఱిఁగినవాఁడైన; విశారదుండు; అనుట; దేవరవారలు = తమరు; ఇందుట = ఇక్కడికి; అరుదేట = రాఁగా; ఇప్పుడు; వే=శీఘ్రముగా; శోభనోత్సవపరంపరలు = గుంపులుగా వచ్చు మంగళోత్సవములు; రావలెట =కలుగవలెను; అంచుట =అని పల్కుచు; నెత్తావుల దీవులై = శ్రేష్ఠములగు వాసనలకు ద్వీపములై-స్థానములై; తనరు = ఒప్పుచున్న; ఒసంగినట =ఈయఁగా-పరిమళించు రెండు తామరమొగ్గలనువిశారదుఁడర్జునునిచేతిలో నుంచుటలో నభిప్రాయ మేమనఁగా-కస్తూరి మున్నగు నెత్తావులతో గుబాళించు చిత్రాంగదయొక్క గబ్బిచనుంగవ నీచేతి కందును లెమ్మని సూచించుట యని గ్రహింపనగును.

తే. అదియు నొకశకునంబుగా నధిపుఁ డంది
'చేతి కం దిచ్చినట్లనె చేకుఱంగఁ
గలదు వలిగబ్బిగుబ్బెతచెలిమి' యనుచు
నాత్మలో నెంచి యా భావ మపనయించి. 141

టీక. అదియట = అట్లు పలికి యిచ్చుటయు; శకునంబుగాట =శుభసూచకముగా; అధిపుఁడు = రాజు-అర్జునుఁడు; అంది = అందుకొని; చేతికిట, అందిచ్చినట్లనె=చేతి కామె గుబ్బలందిచ్చిన విధముగనే; చేకుఱంగట = సమకూరఁగా; వలి...చెలిమి = కుదురునిండిన నిండు కుచములు గల చిత్రాంగదయొక్క వలపు; కలదు = కలుగఁగలదు; అనుచుట; ఆత్మలోట, ఎంచి=మనస్సులో నిశ్చయించి; ఆ, భావము = ఆమె లభించునో, లభింపదో యనెడు

సందిగ్ధభావమును; అపనయించి = పో విడిచి-అనఁగా ఆమె తనకు దక్కుట నిశ్చయమని నిర్ణయించి, లేనిపోని సందేహాములు విడిచి యుండెననుట.

చ. 'నెల యుదయించునప్పు డలనీరజముల్ కుముదంబు లౌను
శేల్, కలువలదాయరాకకుఁ బగల్ కుముదంబులు నీర
జంబు లౌఁ, దలఁపఁగ నింత వింత గలదా?' యని కందున
మాటలాడుచుం, బళిర! కిరీటి మీఱెఁ దన ప్రౌఢి విశారదుఁ
డెన్ను చుండఁగన్. 142

టీక. శేల్ = రాత్రులందు; నెల, ఉదయించునప్పుడు = చంద్రుఁడు ఉదయించునప్పుడు; అల, నీరజముల్ = ప్రసిద్ధములగు నా కమలములు; కుముదంబులౌను=కలువ లగునని చమత్కారము. కుముదంబులగు ననఁగా సంతోషము లేనివి-వికాసము లేనివి యని యర్థము. పగల్ =పగటియందు; కలువల రాయరాకకుఁ =కలువలకు శత్రువైన సూర్యుని రాకకు-సూర్యుఁడుదయించినచో నని భావము. కుముదంబులు=కలువలు; నీరజంబులు, లౌఁ =కమలములగునని చమత్కారము. నీరజంబులనఁగా లేని పుష్పాడి గలవి-ముడుచుకొని పోవునవి-ప్రకాశము లేనివి అగునని యర్థము. తలఁపఁగఁ = ఆలోచింపఁగా; ఇంత వింత కలదా?=ఇంత యాశ్చర్య మున్నదా?-(కలువలు కమలము లగుటయు, కమలములు కలువలగుటయు మిగుల ఆశ్చర్యమనుట.) అని; కందువమాటలు = చమత్కారపుఁబలుకులు; ఆడుచుఁ = పలుకుచు; తన ప్రౌఢి=తన నేర్పు; విశారదుఁడు; ఎన్ను చుండఁగఁ = కొనియాడుచుండఁగా; కిరీటి=అర్జునుఁడు; మీఱెఁ =అతిశయించెను; భళిర!=ఆశ్చర్యము! అలం. శ్లేష.

విశే. నీరజములనఁగా రజోదర్శనము లేనివనియుఁ, గావున ముకుళించుకొనిపోవునని యుఁ, గావుననే అవి ముదము లేక యుండుటచే, ముదముగ గలిగింపఁజాలవనియు వ్యంగ్యము తోఁచుచున్నది.

ఉ. అంగజరాజు పాంథనిచయమ్ములపై విజయం బొనర్ప నే
గంగఁ దలంచునంత ముసు గల్గఁగ దాసులు వట్టు జాళువా
బంగరుటాలవట్టములభంగిఁ గనంబడెఁ బూర్వబశ్చిమో
త్తుంగమహీధరాగ్రములఁ దోయజశాత్రవమిత్రబింబముల్.

టీక. అంగజరాజు=మన్మథుఁడనెడి రాజు; పాంథనిచయమ్ములపైన్ = (విరహులగు) బాటసారుల గుంపులపయి; విజయంబొనర్పన్ = (వారి నోడించి) విజయము సంపాదించుటకుఁగాను; ఏఁగంగన్=బయలుదేఱఁగా - దాడివెడలుటకు; తలంచునంతన్ =ఆలోచింపఁగా-నిశ్చయముచేయునంత; ముసుగల్గఁగన్ = ముందుగా; దాసులు, పట్టు=సేవకులు పట్టుకొనిన; జాళువా...భంగిన్ = మేలిమి బంగారపు టాలపట్టములరీతిని; [ఆలవట్టము లనఁగా- గొప్పవారు గాని, దేవతా విగ్రహములు గాని బయలు దేరునపుడు ముందుగా బయలుదేరెడి 'సూర్య బింబము, చంద్రబింబము' అను పేర్ల నొప్పుచువర్తులాకారములై గుడ్డతోఁ జేయఁబడినవి. ఇవి పొడుగాటి కట్టెలకు జివఱిభాగమున నుండును. ఇవి 'సూర్యపాను, చంద్రపాను' అని ప్రసిద్ధములు. ఇవి విసరుకొనుట కుపయోగించు విసనకట్టలు మాత్రము కావు] పూర్వ..రాగ్రములన్ - పూర్వ పశ్చిమ=తూర్పు ,పడమరలయందలి; ఉత్తుఁగ=ఎత్తయిన;మహీధరాగ్రములన్ = పర్వతశిఖరములయందు; తోయజశాత్రవ, మిత్రబింబముల్ = చంద్రబింబము, సూర్యబింబము; కనంబడెన్ = కానఁబడెను. తూర్పుకొండమీఁద చంద్రబింబమును, పడమటికొండమీఁద సూర్యబింబము ఉన్నవనియు, కొండ కొమ్ములపై నెత్తుగా నున్న యా బింబములు రాజులు బయలుదేరునపుడు వారి రాకను సూచించు సూర్యపాను, చంద్రపానులవలె నున్నవనియు నభిప్రాయము. అలం. ఉపమ, క్రమము.

క. ఒక మెట్టు తరణి డిగ్గిన
నొక మెట్టు శశాంకుఁ డెక్కఁ; నుర్వీస్థలిలో

[1]నొకఁడు దిగుడైన నవ్వల
నొకరా జంతంతకుఁ మహోన్నతిఁ గనఁడే? 144

టీక. తరణి = సూర్యుఁడు; ఒక మెట్టు డిగ్గినఁ=ఒక మెట్టు క్రిందకు దిగఁగా - అస్తాద్రి క్రిందికి కొంత జాఱఁగా - తగ్గఁగా అనుట; శశాంకుఁడు = చంద్రుఁడు; ఒకమెట్టు ఎక్కఁగ=మీఁదికి లేచును-వృద్ధిపొందును; ఊర్వీస్థలిలోఁగ=భూమిపయి; ఒకఁడు=ఒక ప్రభువు; దిగుడైనఁగ = దిగువపడినచో-క్షీణించినచో; ఒకరాజు = వేఱొకరాజు; అంతంతకును = క్రమక్రమముగా; మహోన్నతిఁగనఁడే! = ఉన్నతస్థానమునకు రాఁడా?-అభివృద్ధి పొందఁడా? - పొందునని భావము. ఒకఁడు హీనస్థితికి వచ్చినచో నింకొకఁడు గొప్ప స్థితిని బొందుట లోకసహజ మని యభిప్రాయము. అలం. అర్థాంతరన్యాసము.

చ. క్షితిపయి వట్టిమ్రాఁకులుఁ జిగిర్ప వసంతుఁడు తా రసోపగుం
భితపదవాసనల్ నెఱపఁ మెచ్చక చంద్రుఁడు మిన్ననం బ్రస
న్నతయును సౌకుమార్యముఁగనంబడ తాలిగరఁగంగఁజేసె
నే, గతి రచియించి రేని సముకాలము వారలు మెచ్చరేకదా!

టీక. రాత్రివర్ణనసందర్భమున చంద్రుని విజృంభణ మీ పద్యమునందు వర్ణింపఁబడుచున్నది. క్షితిపయిఁ = భూమిమీఁద; వట్టిమ్రాఁకులు, చిగిర్పఁ=కేవలమైన మ్రోడులు కూడఁ జిగురుపెట్టునట్లు; వసంతుఁడు=వసంతర్తువు; ఆమని; తాఁ =తాను; రసోపగుంభితపదవాసనల్ = పాలతోఁగూడిన ఆకు మున్నగువస్తువుల పరిమళములను, మకరందముతోఁగూడిన పూల వాసనలను-మఱియు పాదలేపముతోఁ బూయఁబడిన పాదములయొక్క తాఁకులను; నెఱపఁ =వ్యాపింపఁజేయఁగా; చంద్రుఁడు; మెచ్చక=వసంతుని యీ శక్తిని మెచ్చక; మిన్ననఁ = ఆకాశముపయి; ప్రసన్నతయంను = అనుగ్రహమును;

1. నొకరాజు సన్నగిల్లిన.

•

సౌకుమార్యమున్ = శ్రమ లేకుండుటయందును; కనంబడన్ = స్ఫుటమగునట్లుగా; జాల్, కరఁగంగఁజేసెన్ = చంద్రకాంతశిలలను కరఁగించెను-అవి ద్రవించునట్లు చేసెను. ఏగతి, రచియించిరేనిన్ = ఏ విధముగా (శ్రమపడి) సమకూర్చినను; సమకాలమువారలు = తా నున్న కాలమునం దున్నవారు-సమకాలికులు; మెచ్చరేగదా! = (ఇతరులగు సమకాలికుల శ్రమను గుర్తించి) మెచ్చుకొనరే మెచ్చుకొనరుగదా! అనఁగా వసంతుఁడు భూమిపయి-కాళ్లకుఁ బసరు పూసికొని, నేలను త్రొక్కి, కష్టపడి, భూమిమీఁది వట్టిచెట్లు కూడ చిగుర్చునట్లుచేయఁగా చంద్రుఁడు దానిం జూచియు మెచ్చక 'ఇ ఱెంత మాత్రపుఁబని?' అని యీసడించి తా నాకాశమున నుండియే కొంచెమైనను శ్రమలేక తన యనుగ్రహముచేతనే రాళ్లు కూడఁ గరఁగునట్లు చేసెనని తాత్పర్యము.అనఁగా వసంతునికంటెఁ జంద్రుఁడు తన శక్తి నెక్కువగా వెల్లడించెనని భావము.

ఇచట నర్థాంతరము కూడ స్ఫురించుచున్నది - వసంతుఁడు = వసంతుఁడను కవి; తీతిపయిన్; పట్టిమ్రాఁకులు, చిగిర్పన్ = రసజ్ఞత బొత్తిగా లేని మ్రోడులవంటివారు కూడ, ఆనందించునట్లుగా; తాన్; రసోప...వాసనల్ = శృంగారాది రసములతో నిండిన శబ్దములయొక్క భావములను; నెఱిపన్ = విస్తరింపఁజేయఁగా; చంద్రుఁడు=చంద్రుఁడను కవి; మెచ్చక = వసంతుని మెచ్చక; మిన్ననన్ = ఆకాశమున - ఉన్నతస్థాయిలో: ప్రసన్నతయందును = ప్రసాదగుణమును; సౌకుమార్యమున్ = సౌకుమార్యమను గుణమును; కనంబడన్; జాల్, కరఁగంగఁజేసెన్ = రసజ్ఞతలేని మ్రోళ్లవంటివారిఁగంటెను ఆరసికులయి జాళ్లవలె నున్నవారికిఁగూడ ఆనందమును కలిగించెను.-వసంతుని కంటెను తన శక్తి నెక్కువగాఁ బ్రకటించెను. ఎట్లు రచించిననుగూడ సమకాలపువారు మెచ్చరు. అలం. సమాసోక్తి, అర్థాంతరన్యాసము.

ఇచటఁ గవి తన వృత్తాంతమునుగూడ వ్యంగ్యముగాఁ దెలియఁజేయుచున్నాఁడు. దీనింబట్టి యతఁ డిదివఱకు వ్రాసిన గ్రంథములను తోడివారు

మెచ్చలేదనియు, నా పిదపఁ బట్టుదలతో - ప్రతిపద్యమునందుఁ జమత్కృతి కలుగం జెప్పఁబూని, యీ కావ్యము రచియించెననియు దెలియుచున్నది. మహా కవులుకూడ తొలుత ననాదృతులయ్యును, పట్టుదలతో నద్భుతముగఁ గృతులు చెప్పి కీర్తిఁబడయుంట భవభూతి మున్నగువారి ఉత్తరరామచరిత్రాదులపలనఁ దెలియుచున్నది. అట్లే యీ కృతియు గొప్ప పేరు పొందినది.

చ. వెడవిలుకానికిం [1]జెఱకువిల్లును గల్వలకోరి కోరికల్
గడలుకొనంగ నామనియుఁ గల్వలరాయఁడు నిచ్చి మన్ననం
[2]బడయుడు వాని కెక్కుడుగ మార్వ్వలు తామును గాన్క
దెచ్చెనా, బడిబడి గంధలుబ్ధమధుపంబులు రాఁ జనుదెంచెఁ
దెమ్మెరల్. 146

టీక. వెడవిలుకానికిన్ = చెఱకు విల్లుగాఁ గల మన్మథునికి; చెఱకు విల్లును; కల్వలకోరి = కలువబొణమును; ఆమనియున్ = వసంతుఁడును; కల్వల రాయఁడు=కల్వలకు రాజయిన చంద్రుఁడును; వసంతుఁడు చెఱకువింటిని, చంద్రుఁడు కలువబొణము నని క్రమము. కోరికల్, కడలుకొనంగన్ =కోరి కలు కొనసాగునట్లుగా; ఇచ్చి; మన్ననన్, పడయుండున్ = గౌరవమును బొందఁగా; వానికెక్కుడుగన్ = వారిచ్చిన యా కానుకల కధికముగా-ఆ బొణములను వింటిలో నెక్కుపెట్టుటకుఁగా అనియు విశేషార్థము. తామును= తెమ్మెరలును (చల్లగాలులును); మార్వ్వలు = వింటినారులను; కాన్క-తెచ్చె నాన్ =బహుమానముగా తెచ్చెనో యనునట్లు; బడిబడి = ఒకదాని వెంట నొకటిగా-క్రమముగా; గంధలుబ్ధమధుపవ్రాతములు = వాయువ్వుల పరిమళమునందు ఆసక్తి గల తుమ్మెదలు; రాన్ = వెంట రాఁగా; తెమ్మెరల్ =మలయమారుత ములు; చనుదెంచెన్ =వచ్చెను. (మన్మథునికిం జెఱకు విల్లనియు కలువవ్రూవ్వులు

1. జివురు. 2. బడయుట దానికెక్కువగ.

బాణములనియు, తుమ్మెదలబారు వింటినారి యనియు కవులు వాడుదురు.

అలం. క్రమము, ఉత్ప్రేక్ష.

చ. ఒకచిగురాకుఁగొమ్మ బిక మొక్కప్రసూనలతాగ్రసీమఁ దేం.
టొకఫలశాఖ రాచిలుకయుఁ రొద సేయఁగ గాడ్పుపొందు
వా,యక పయి వెన్నెలల్ పొలయ నామని సొంపుల సింపు
జొంపమా, నొకయొలమావిక్రింద మరుఁడో యనఁగా
నరుఁ డుండె నయ్యెడన్. 147

టీక. ఒక, చిగురాకుఁగొమ్మ = ఒకచిగురాకులతోఁగూడిన లేఁత కొమ్మపయి; పికము = కోకిలయం; ప్రసూనలతాగ్రసీమ = పూతెమ్మచివఱి భాగమున; తేంట్లు=తుమ్మెదలు; ఫలశాఖ =పండ్లకొమ్మపయి; రాచిలుకయుఁ; రొదసేయఁగ = ధ్వనిచేయుచుండఁగా - [చిగురాకు మెక్కి కోకిలయంను, పూఁదేనె క్రాగి తుమ్మెదలును, ఫలములను తిని చిలుకయు మదించి రొదచేసె నని భావము.] గాడ్పుపొందు పాయక = మలయమారుతముమైత్రిని విడువక; పయి, వెన్నెలల్, పొలయ = తనమీఁదిభాగమున వెన్నెలలు వ్యాపింపఁగా; [ఇచట ఎలమావి కర్త] ఆమనిసొంపుల నింపు = వసంతర్తువుసొంపులను నిండఁ జేయునట్టి; జొంపమా = గుఱుగానున్నట్టి; ఒకయొలమావిక్రింద = ఒక గున్నమామిడిచెట్టుక్రింద; మరుఁడో యనఁగా = మన్మథుఁడో యనునట్లు; నరుఁడు = అర్జునుఁడు; ఉండెన్; అయ్యెడన్ = ఆ సమయమునందు.

అలం. ఉత్ప్రేక్ష, స్వభావోక్తి.

విశే. మన్మథుని పరివారమగు పికము, శుకము, తేంట్లు, వసంతర్తువు మున్నగునవి పరిసరమున నుండుటచేతను, వెన్నెల బాగుగా విరిసిన మామిడిగున్న క్రింద తా నుండుటచేతను నవమన్మథునివలె నున్న అర్జునుఁడు మన్మథుఁడో యనునట్లున్నాఁడని యం త్ప్రేక్షింపఁబడెను.

క. విధుచకచకలును బుండ్రే
తూధనుర్ధరు నంపసెకలు శుకపికశారీ
మధులిట్టులు మలయానిల
మధులిట్టులు తనదుధైర్యమహిమఁ గలంపన్. 143

టీక. విధుచకచకలును = చంద్రుని తళుకుకాంతులును; పుండ్రేక్షు ...సెకలున్ = చెఱకు విల్లుగాఁ గల మన్మథుని బాణజ్వాలలును; శుక... లిట్టులు=చిలుకలు, కోకిలలు, గోరువంకలు, తుమ్మెదలు; మలయానిలమధులు= మలయమారుత, వసంతములు; ఇట్టులు=ఈ విధముగా; తనదు ధైర్యమహిమన్ = తనయొక్క గొప్పధైర్యమును; కలంపన్ = కలఁతపెట్టఁగా - ధైర్యమును నశింపఁజేయఁగా ననుట. అలం. యమకము.

చ. చందనగంధినెన్నుదురు చందురులో [1]సగఁబాల; బాలము
ద్దుం దెలిచూపు లంగజునితూపులలోపల మేల్తరంబు; లిం
దిందిరవేణిమోవి [2]యొలదేనియలో నికరంపుఁదేట; యే [క్ర]మం
దము?నుంద యూనమొగమందము వీనులనవారవిందము

టీక. చందనగంధినెన్నుదురు = చందనపుఁబరిమళమువంటి పరిమళముతోఁ గూడిన దేహము కల చిత్రాంగదయొక్క నుదురు; చందురులో సగఁబాల = చంద్రునిలోని సగభాగమగును - అనఁగా నామెనుదురు అర్ధచంద్రునివలె నుండును. బాల ..చూపులు = ఆ బాలికయొక్క ముద్దులొల్కుతళుకుఁజూపులు; అంగజునితూపులలోపలన్ = మన్మథుని బాణములలో; మేల్తరంబులు = శ్రేష్ఠములయినవి; ఇందిందిరవేణిమోవి = అలివేణి యగు నామె పెదవి; ఎలదేనియలోన్ = మధురమైన తేనెలో; నికరంపుఁదేట=తేరిన సారము. ఏమి, అందము?=ఏమనఁగలము? మందయాన మొగమందము = మెల్లని నడకలు

---

1. సగపాలు. 2. యలదేని ము.

గల చిత్రాంగద ముఖకాంతి; నవారవిందమున్ = క్రొత్తగా వికసించిన తామర పూవును; మీఱున్ = అతిక్రమించును. అలం. రూపకము, ఉపమ, యమకము.

ఉ. బంగరుబొంగరాలపరిపాటి చనుంగవ; మీలసూటి త
ళ్కొంగనుదోయి; చంద్రప్రతికోటి మొగం;[1] బెలదేఁటిధాటిక
న్నం గడుమేటి వేణి; పులినంబులసాటి పిఱుం! దయారె! చి
త్రాంగదపాటిజోటి గలదా?' యని మెచ్చుఁ గిరీటి మాటికిన్.

టీక. చనుంగవ = ఆ చిత్రాంగద స్తనద్వయము; బంగరుబొంగరాల పరిపాటి = బంగారు బొంగరముల విధమైనది; తళ్కొంగనుదోయి = ప్రకాశించుచున్న రెండు కన్నులును; మీలసూటి = బేడిసచేఁపలకు సరి; మొగంబు; చంద్ర ప్రతికోటి = చంద్రునిసాటి; వేణి = జడ; ఎలదేటిధాటికన్న్ = గండుతుమ్మెదల విజృంభణముకంటెను; కడుమేటి = మిక్కిలి గొప్పది; పిఱుందు; పులినంబుల సాటి = ఇసుకతిన్నె కీడు; అయ్యారె! = వహ్వా! చిత్రాంగదసాటిజోటి = చిత్రాంగద కీడయిన యువతి; కలదా? = ఎచ్చటనైన నున్నదా? - లేదనుట.

ఆలం. ఉపమ.

విశే. స్తనములతోడి సామ్యమువలన బొంగరము ప్రక్క బొంగరమున్న ట్లభిప్రాయము గాన 'పరిపాటి'పదము వాడఁబడినది. చూపులు సూటిగా మీల దూటును గాన 'సూటి'పదము ప్రయుక్తము. చంద్రునికి 'కోటి' యనఁగా శృంగము (కొమ్ము) ఉన్నందునను, 'మొగము'నను కొమ్మున్నందునను, కోటికి 'ప్రతికోటి' అని ప్రయోగింపఁబడినది. జడతోడి పోలికలో దాఁటుచున్న తేంట్లు అభిప్రేతము లగుటచే 'ధాటి'పద ముపయుక్తము. పులినముతోడి పోలికలో పులినపుటేకదేశము గాని, దశావిశేషముగాని కాక పూర్తిగా పులినమంతయుం నభిప్రేతమగుటచే 'సాటి' వాడఁబడినది. ఇట్లు పదప్రయోగంపుసొంపు ఇంపు గల్గించుచుండుట నర్జునుఁడు 'మాటికిన్ = ఒక్కొక్కమాటును—అనఁగా ఒక్కొక్క యవయవమున కొక్కొక్కమాటుకు' మెచ్చునని వ్యంగ్యము.

---

1. బల.

క. ఈ కరణిఁ దలంచుచు నా
ళీకనిభానన నెదఁ నిలిపి రే గడపెఁ;
లేకెటుల [1]నిద్ర వచ్చుఁ
[2]రే కగునయ్యువిద నెదను నిల్పినదాఁకన్. 151

టీక. ఈ కరణిఁ = ఈ రీతిని; నాళీక నిభాననఁ = కమలముపంటి ముఖము కల చిత్రాంగదను; ఎదఁ, నిలిపి = ధ్యానించుచునే; రే గడపెఁ = (నిద్ర లేకయే) రాత్రి, పుచ్చెను; లేక = అట్లుకాక; రేకగు నయ్యువిదఁ = రాత్రికైన-సుఖానుభూతి కనువగు నా యువతిని; [ప్రేఁకగు = మదనతాప మున వేఁడి శరీరము కల] ఎదను నిల్పినదాఁకఁ బొమ్మువై నుంచునంతవఱకును-కౌఁగిలించునంతవఱకును; నిద్ర; ఎటులు వచ్చున్; - నిదుర రాదనుట.

తే. అపుడు నృపుఁడు ప్రఫుల్లనవాంబుజప్ర
సన్నముఖుఁడయి 'మలయధ్వజక్షితీశ
కమలహితునకు మామకాగమనవార్త
దెలుపు' మనుచు విశారదుఁ బిలిచి పనిచె. 152

టీక. అపుడు=రేయి తెల్లవాఱఁగా; నృపుఁడు=అర్జునుఁడు; ప్రఫుల్ల... ముఖుఁడయి—ప్రఫుల్ల=బాగుగా వికసించిన; నవాంబుజ=నూతనకమలమువలెనే; ప్రసన్నముఖుఁడయి=తేటయైన ముఖము కలవాఁడై; మలయ...హితునకుఁ = శ్రేష్ఠుడగు [ఉత్తముఁడగు] మలయధ్వజ మహీశునకు; [తనముఖము కమలము గాన రాజు కమలహితుఁడగుటఁ దనతో మైత్రి నెఱపునని భావము] మామకా గమనవార్తఁ = మామక+ఆగమనవార్తఁ = నా వచ్చిన వృత్తాంతమును; [మామకుఁ+ఆగమనవార్తఁ = కాఁబోవు మామకు తాను వచ్చుటకుఁగల కారణము సంగతి నని విశేషార్థము. అనఁగా తనకుఁ జిత్రాంగద నిచ్చి వివాహ మొనర్పవలెనని తెలుపఁగోరెనను.] తెలుపుము; అంచుఁ; విశారదుఁ; పిలిచి; పంపెన్.

---

1. నిదుర. 2. వేకగు, ప్రేకగు.

చ. పనిచిన నేఁగి యాతఁడు నృపాలునిమం త్రిముఖాంత[1]రంబునం
గనుఁగొని 'యం త్రమత్స్యము జగం బెఱుఁగ భుజశ క్తినేసి
జ,వ్వనిఁ గయికొన్న యర్జునుఁడు వచ్చినవాఁ డిదె తీర్థయా
త్రగా,జనవర'యంచువిన్న పము[2]సల్పససంభ్రమచిత్తు డైతగన్.

టీక. పనిచినన్ = పంపఁగా; ఆతఁడు=విశారదుఁడు; మం త్రిముఖాం తరంబునన్ = మం త్రిమూలముగా; కనుఁగొని=చూచి; జగం బెఱుఁగన్ =లోక ప్రసిద్ధిగా; భుజశ క్తిన్ =తన భుజబలముచే; యం త్రమత్స్యమును, ఏసి=మత్స్య యం త్రమును డెగఁగొట్టి; జవ్వనిన్ = యువతియైన ద్రుపదనందనను; కయి కొన్న = గ్రహించిన-వివాహమాడిన యనుట. ఇదె = ఇదిగో! ససంభ్రమం బుగన్ =తొందరపాటుతోఁగూడ.

క. తననగరువంటిదే చ
క్కనినగ రొక టాయితంబు గావించి పురం
బు నలంకరింపఁగాఁ జే
సినవాఁడై యపుడు సకలసేనలు గొల్వన్. 154

టీక. నగరువంటిదే = రాజభవనముఁబోలినదే; ఆయితమ్ముగాఁజేసి = సిద్ధముగాఁజేసి; సకలసేనలు=సమ స్తసైన్యములు; కొల్వన్ =తన్ను సేవింపఁగా.

చ. ఎదురుగవచ్చి పాండ్యధరణీశ్వరుఁ డర్జునుఁ గాంచి 'నేఁడుగా
సుదినము;మీరు రాఁగలుగుశోభన [3]మెన్నఁడుగల్గుఁబ్రోలికిం?
బదుఁ' డని యిద్దరుం దొఱసి భద్రగజంబుల నెక్కివచ్చి రిం
పొదవ హళావళింగడకునెత్తెడుపాఁజులదిక్కుసూచుచున్.

టీక. సుదినము = మంచి దినము; మీరు...కల్గున్ ?=మీ వంటివారు మావంటివారి యింటికి వచ్చుట ఎప్పుడు కల్గును?-ఎప్పుడో కాని కలుగదనుట.

---

1. రమ్మునన్. 2. సల్పిన యంతససంభ్రమమ్ముగన్. 3. మెన్నటికబ్బు'

ప్రోలికిఁ = మా పట్టణమునకు; పవఁడు=తరలుఁడు; ఇద్దఱుంబోఁటిసి = తాను, అర్జునుఁడును గలిసి; భద్రగజంబులఁ, ఎక్కఁ=పట్టపుటేనుఁగులపైఁగూర్చుండి; ఇంపు, ఒదవఁ=ఇంపు కలుగునట్లుగా; హళాహళిఁ = జనుల సందడిని; కడకు నొత్తెము=ప్రక్కలకుఁద్రోయంచున్న; పౌఁజులదిక్కఁ = సేనలవైపునన్.

అలం. లోకోక్తి, స్వభావోక్తి.

తే. రాజవీథుల నెసఁగ నీరాజనములు
కటికవా రెచ్చరింప నైకటికభూమి
వందిజనములు పొగడఁ జెల్వొంది మిగులఁ
బురము సొ త్తెంచె విజయుఁ డబ్బురముగాఁగ. 156

టీక. రాజవీథులఁ = రాజమార్గములందు; నీరాజనములు = మంగళహారతులు; ఎసఁగఁ=విలసిల్లఁగా; నైకటికభూమిఁ=సమీపప్రదేశమునందు; కటికవారు, ఎచ్చరింపఁ=చోపుదారులు (బెత్తాలవారు), పరాకులు తెల్పఁగా; వందిజనములు=స్తోత్రపాఠకులు; విజయుఁడు=అర్జునుఁడు; అబ్బురముగాఁగఁ = ఆశ్చర్యము కలుగఁగా; మిగులఁ; చెల్వొంది = సొగసతిశయించి; పురము, చొత్తెంచెఁ = మలయధ్వజుని నగరమును ప్రవేశించెను. అలం. స్వభావోక్తి.

క. నెట్టుకొని నరునిఁ గనుచోఁ
బట్టణమునఁ గల సమస్తభామల కహహా!
యెట్టివిచిత్ర మొ మనసునఁ
బుట్టినవాఁ డపుడు మనసుఁ బుట్టించెఁ జుమీ! 157

టీక. నెట్టుకొని = ఒకరినొకరు త్రోసికొని వచ్చి; నరునిఁ=అర్జునుని; కనుచోఁ=చూచినపుడు; పట్టణమునఁగల=ఆ నగరమునందున్న; సమస్తభామలకుఁ=యువతు లందఱికిని; అహహా! = ఆశ్చర్యము! మనసునఁబుట్టినవాఁడు= మనోభవుఁడగు మన్మథుఁడు; మనసుఁబుట్టించెఁజుమీ! = అతనిపై మనస్సు

కలుగునట్లు చేసెకుగదా!-అర్జునుని జూడఁగా నా యూరిలోని యంవతు లంద
ఱికిని ఆతనిపై వలపు కలిగెనని భావము.

చ. 'చక్కఁదనంబు రూపునఁ బొసంగుఁ కాదు;గుణంబులందునుం
జక్కఁదనంబు గల్గు నెఱిజాణ; జగంబుల నీడు లేని నా
చక్కనికూఁతునుం దొరయఁ జాలినవాఁ డితఁ డల్లుఁ డైనఁగా
మిక్కిలి కీర్తి గల్గు' నని మెచ్చు మనంబున రాజు సారెకున్.

టీక. రూపునన్ = రూపమునందు; పొసంగుఁ కాదు = కలిగి యుండుటే కాదు; నెఱిజాణ=గొప్ప నేర్పరి; ఈడులేని=సాటిలేని; దొరయఁ జాలినవాఁడు = పరిగ్రహించుటకుఁ దగినవాఁడు; ఇతఁడు=ఇట్టి యీ యర్జునుఁడు; అల్లుఁడైనఁగా=అల్లుఁడుగా నైనపుడే గదా! రాజు=మలయధ్వజుఁడు; సారెకున్ = మాటికిని; మెచ్చున్ = (అర్జునుని) కొనియాడును.

చ. అడుగడుగందును మణిపురాధిపుఁ డిట్లుచితోపచారముల్
కడు నొనరించి యుద్వాహనకౌతుకహేతు కళావిశేషమా
విడిదికిఁ దెచ్చి నిల్పి యతివిస్మయ మందఁగ విందు వీడుకో
లుడుగరలున్ ధనంజయునియుల్లము రంజిలఁ జేసె నెంతయున్. 159

టీక. మణిపురాధిపుఁడు = మలయధ్వజుఁడు; ఇట్లు; అడుగడుగందునున్ = మాటిమాటికిని - అడుగడుగునకును; ఉచితోపచారముల్ = తగిన పరిచర్యలు; ఉద్వాహన...విశేషమా - ఉద్వాహనకౌతుక = వివాహోత్సవము; హేతు=కారణముగాఁగల; కళావిశేషమా = శృంగారముల అతిశయము కలిగి నట్టిదైన; విడిదికిన్ - తెచ్చి = బసకుఁదీసికొని వచ్చి; నిల్పి=విడి ముఁజేసి; విందు= విందుభోజనములు; వీడుకోలు=సెలవుతీసికొనుట; ఉడుగరలున్ = కానుకలును; ధనంజయుఁనియుల్లము = అర్జునుని మనస్సు; రంజిలన్ = సంతోషించునట్లుగా; ఎంతయున్ = మిక్కిలిగా; చేసెన్.

ఆశ్వాసాంతము

మ. సరసాగ్రేసర! వాసరప్రభుతనూజస్థూలలక్ష్మా! పురం
దరజిద్భోగధురంధరా! భరతశాస్త్రప్రౌఢమార్గైకలా
స్యరసాస్వాదనకోవిదా! శ్రవణభూషాదివ్యరత్నత్విషా
తరణి శ్రీకర[1]గల్లభా విభవభృత్తంజాపురీవల్లభా. 160

టీక. సరసాగ్రేసర! = రసికులలో శ్రేష్ఠుఁడగువాఁడా! వాసర ... లక్ష్మా! = సూర్యపుత్రుఁడగు కర్ణునివలె దాతయైనవాఁడా! పురం... ధరా! = ఇంద్రుని మించిన భోగములను పొందినవాఁడా! భరత...కోవిదా! - భరత శాస్త్ర=నాట్యశాస్త్రమునందలి; ప్రౌఢమార్గ = నేర్పుతోడి మార్గమను; ఏక లాస్య=ప్రధానమైన లాస్యమునయొక్క; రసాస్వాదన=రసము నాస్వాదించుట యందు;। కోవిదా! = గొప్ప పండితుఁడైనవాఁడా! శ్రవణ...గల్లభా!-శ్రవణ భూషా=కర్ణభూషణములందలి; దివ్యరత్న=విలువైన మణులయొక్క; త్విషా= కాంతులచేత; తరణిశ్రీకర=సూర్యుని శోభను కూర్చుచున్న; గల్లభా!=చెక్కిళ్ల కాంతి కలవాఁడా! విభవ...వల్లభా! = సంపదను భరించుచున్న తంజావూరికి ప్రభువైనవాఁడా ! - ఇవన్నియును కృతిపతి యగు రఘునాథరాయలకు విశేషణములు.

క. యాచనకవినుత! వనితా
సేచనకమనోహరాంగ! శృంగారకళా
సూచనకమ్రకవితా
లోచనకందళితహర్ష లోలుపహృదయా! 161

టీక. యాచనకవినుత ! = యాచకులచేఁ గొనియాడఁబడినవాఁడా! వనితా...రాంగ! = స్త్రీలకు ఎంత చూచినను తనివితీరని అందమైన శరీరము

1. వల్లభా.

కలవాఁడా! శృంగార...హృదయా! - శృంగారకళాసూచన = శృంగార చేష్టలను సూచింపఁజేయం; కవ్రకవిత్వ = మధురమైన కవిత్వము చెప్పుట యందలి; ఆలోచన = యోజనయందు; కందళిత = అంకురించుచున్న; హర్ష = సంతోషమందు; లోలుప = ఆసక్తి గల; హృదయా! = మనస్సు కలవాఁడా!

క. తరుణీమన్మథ! యాశ్రిత
భరణగుణాభరణ! శౌర్య బహురాజ్యధురం
ధర! సత్యాదిమచక్రే
శ్వర! యభినవభోజరాజవరబిరుదాంకా! 162

టీక. తరుణీమన్మథ!=యువతులకు మన్మథుఁడైనవాఁడా! ఆశ్రిత... భరణ! = ఆశ్రయించినవారిని రక్షించుట యను గుణమే ఆభరణముగాఁ గల వాఁడా! శౌర్య.....ధర! = పరాక్రమముచే అనేకరాజ్యముల భారమును వహించినివాఁడా! సత్యాదిమచక్రేశ్వర! = సత్యమున మొదటిచక్రవర్తి యైన హరిశ్చంద్రుఁడైనవాఁడా! అభినవ...దాంకా! = అభినవభోజరాజను గొప్ప బిరుదు కలవాఁడా!

తోటకవృత్తము.—

అతులాగమశాస్త్రనిరస్తసురే
జ్య! తులాధికవిద్వదవాప్తశత
క్రతులాభ! శుభోదయకారణర
త్నతులాపురుషాదికదానచణా! 163

టీక. అతులా...సురేజ్య! = అతులాగమ = సమస్తాగమముల చేతను; శాస్త్ర=శాస్త్రముల చేతను; నిరస్త = తిరస్కరింపఁబడిన; సురేజ్య! = దేవగురువు లవాఁడా! తులా...లాభ! తులాతిగ = హద్దుమీఱినట్లుగా; విద్వదవాప్త=

1. తిగ.

విద్వాంసులచేఁ బొందఁబడిన; శతక్రతుఁలాభ! = ఇంద్రవిభవము కలవాఁడా ! శుభోదయ...చణా!- శుభోదయకారణ=శుభములు కలుగుటకు హేతువైన; రత్నతులాపురుషాదిక = రత్నదానము, తులాభారదానము మున్నగు; దాన = దానములయందు; చణా! = సమర్థుఁడైనవాఁడా !

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధప్రసిద్ధసార స్వతసుధాసారజనిత యశోలతాంకూర చేమకూర లక్ష్మణా మాత్యతనయ వినయధురీణ సకలకళాప్రవీణాచ్యుతేంద్ర రఘునాథభూపాలదత్తహస్తముక్తాకటకవిరాజమానవేంకట కవిరాజ ప్రణీతంబయిన విజయవిలాసం బనుమహాప్రబం ధంబునందుఁ బ్రథమాశ్వాసము.

టీక. గద్యము. పద్యముకాని వాక్యరచన గద్యము. ఇది = ఈ చెప్పఁ బడిన భాగము; శ్రీసూర్య...లబ్ధ=శ్రీసూర్యనారాయణదేవతయొక్క వరలాభ మునఁ; లబ్ధ = పొందఁబడిన; సారస్వతసుధాసార = వాఙ్మయమనెడి యమృత సారమువలన; జనిత=పుట్టింపఁబడిన; యశోలతాంకూర=కీర్తిలతయొక్క అంకు రము కలవాఁడును; చేమ...తనయ; వినయధురీణ = వినయముకలవాఁడును; సకలకళాప్రవీణ = అన్నికళలయందును ఆఁటలేఁటిన; అచ్యు.....భూపాల; దత్త=ఈయఁబడిన; హస్తము.. మాన = చేతియందలి ముత్యాల కడియము ప్రకాశించువాఁడును; (అగు) ప్రథమాశ్వాసము = మొదటి యాశ్వాసము.

శ్రీ

విజయవిలాసము

ద్వితీయాశ్వాసము

ధుర్యశౌర్య! ధైర్య
స్తాధరమూర్ధన్య! యాదిగర్భేశ్వర! వి
ద్యాధిక! వితరణదీక్షా
రాధాసుత! యచ్యుతేంద్రరఘునాథనృపా! 1

టీక. శ్రీధుర్యశౌర్య!=సంపదతోఁగూడిన పరాక్రమము కలవాఁడా! ధైర్యస్తాధరమూర్ధన్య=ధైర్యమున మేరుపర్వతమువంటివాఁడా! ఆదిగర్భేశ్వర'= ఆగర్భశ్రీమంతుఁడా! విద్యాధిక! = గొప్ప విద్వాంసుఁడైనవాఁడా! వితరణ... సుక! = త్యాగదీక్షయందు కర్ణుఁడైనవాఁడా! అచ్యుతేంద్ర.....నృపా! = అచ్యుతరాయల పుత్రుఁడవగు రఘునాథప్రభువా!

తే. [1]అవధరింపు కథాకర్ణనాతివేల
హర్ష మై నట్టి దివ్యమహర్షులకును
తతసమస్తపురాణకథాశతాంగ
సూతుఁడై విలసిల్లెడు సూతుఁ డనియె. 2

టీక. అవధరింపుమఁ=చిత్తగింపుమఁ; కథా...హర్షులు = కథలను వినుట యందు హద్దుమీఱిన సంతోషము కలవారు; దివ్యమహర్షులకును = శౌనకా

---

1. అవధరింపుము నైమిశారణ్యవాసులగు మహామునులకు రౌమహర్షణి యిట్లనియె.

దులకు; తత...సూతుఁడై - తత=విస్తారమైన; సమస్తపురాణకథా=సమస్తమైన పురాణకథలనెడు; శతాంగ=రథమునకు; సూతుఁడై = సారథియై; విలసిల్లెను, సూతుఁడు=ఒప్పునట్టి సూతమహర్షి; అనియెఁ.

ఉ. ఆచెలువంపురాకొమరుఁ డంత వయస్యునిఁజూచి యింపుతో
'నీచతురత్వ మీవినయ మీయుచితజ్ఞత యెందునేనియుం
జూచితె? మైత్రికిం దగినచోటగు శోభనపుంబ్రసంగముఁ
సూచన చేసి రాజు మది చొప్పెఱుఁగన్ వలదా విశారదా!'

టీక. ఆ చెలువంపురాకొమరుఁడు=అందగాఁడైన రాజపుత్రుఁడగు నా యర్జునుఁడు; వయస్యునిఁ = చెలికాఁడైన విశారదుని; చూచి; ఇంపుతోఁ = ప్రీతితో; ఈ చతురత్వము=ఈ నేర్పు; ఉచితజ్ఞత = సమయమునకుఁ దగినది గుర్తెఱుఁగుట; శోభనపుంబ్రసంగముఁ = వివాహశుభప్రసంగము; సూచనఁ జేసి=సూచనగా రాజునకుఁ దెల్పి; రాజుమదిచొప్పు = మలయధ్వజుని మనస్సు తీరు; ఎఱుఁగన్, వలదా?=తెలిసికొనవద్దా? - తెలిసికొనవలెనుగదా! యనుట.

ము. అనినఁ 'మీమదిలోఁ దలంచినది మే లౌ; సిద్ధసంకల్పు లీ' రని యావేళనె చిత్రవాహనుఁడు కొలైవ్వయుండఁగాఁబోయి యనూ,యన రా రవ్మని గారవించి సుముఖుఁడై 'రాజుగా రిప్పు డే, మనినా? రెయ్యది వార్త?' యంచుఁ బయిపై నాస క్తితోఁ బల్కఁగన్. 4

టీక. మేలు, ఔఁ=శుభమైనదగును; ఈరు, సిద్ధసంకల్పులు = మీరు సిద్ధముగా నున్న కార్యమునే తలపెట్టువారు-అనఁగా-మీరు తలఁచిన కార్యము తప్పక సిద్ధించి తీరుననుట. ఆవేళనె=ఆ సమయమునకే; చిత్రవాహనుఁడు = చిత్రములైన వాహనములు గల మలయధ్వజుఁడు; కొలైవ్వ = కొలువుతీర్చి; గారవించి = గౌరవించి, సుముఖుఁడై = ప్రసన్నమైన ముఖము కలవాఁడై; ఆసక్తితో = వినెడి కుతూహలముతో.

చ. 'అవనితలేంద్ర! మావిభునిహార్ష ము దే మని విన్న వింతు? సం
స్తవ మొనరించి రింతవడి సామిచరి త్ర మె వేయినోళ్లఁ; న
ర్ణవపతితోడ బాంధవ మొనర్చినమాధవు లీలఁ దారు బాం
ధవ మొనరింపఁ జి త్త మిడినారు గుణాంబుధు లీరు గావునన్.'

టీక. అవనితలేంద్ర! = భూమండలమునకు ప్రభువైన రాజా! ఏమని, విన్నవింతు? = ఏమని మనవి చేయందును? - మనవిచేయుటకును అశక్తుఁడననుట. ఇంతవడి = ఇంతవఱకును; సామిచరి త్ర మె = ఏలినవారివృత్తాంత మే; వేయినోళ్లన్, సంస్తవమొనరించిరి = వేయి విధములఁ గొనియాడిరి; అర్ణవపతితోడన్ = సముద్రరాజగు క్షీరాబ్ధితో; బాంధవమొనర్చిన = బంధుత్వము నెఱపిన; మాధవులీలన్ = లక్ష్మీవల్లభుఁడగు విష్ణునివలె; వారు=అర్జునులవారు; [మాధవునకు సముద్రరాజుతోడి బాంధవము అల్లుమామలబంధుత్వము; మాధవుఁడని చెప్పుటచే సముద్రుఁడు విష్ణువునకు లక్ష్మినొసఁగి బంధుత్వము చేసికొనునట్లు మీరును చిత్రాంగద నాతని కొసఁగి బంధుత్వము చేసికొనవలెనని వ్యంగ్యము.] ఈరు=మీరు; గుణాంబుధులు = గుణసముద్రులు - ఎక్కువగుణములుకలవారు; గావునన్ = అగుటచేత; చిత్తమిడినారు = తలంచినారు.

క. నా విని సంతోషము మది
నావిర్భవ మొంద 'నా మహారాజునకున్
దేవేరిగ నాకన్నెం
బావనగుణ నీయఁ గనుట భాగ్యము గాదే. 6

టీక. నా, విని=అని విశారదుఁడు పల్కఁగా విని; మదిన్ =మనస్సులో; సంతోషము; ఆవిర్భవమొందన్ = ఉదయింపఁగా; ఆ మహారాజునకున్ = అర్జునునకు; దేవేరిగన్ = పట్టపుదేవిగా; పావనగుణన్ = పవిత్రములగు గుణములు గల; నా కన్యన్ = నాపుత్రికను; ఈయఁగనుట = ఈయఁగలుగుట; భాగ్యముగాదే! = నా యదృష్ట మే కదా!

చ. కల దొకమాటఁ దెల్పఁగలకార్య్యము; తొల్లి ప్రభాకరుండు నాఁ, గలఁ డొకఁ డస్మదీయకులక ర్త; యతం డనపత్య్యుఁడై యచం,చలమతి శంకరుంగుఱిచి చాలఁ దపం బొనరింప నంతటం, గలుగుఁ గుమారుఁ డొక్కొకఁడుగా ననియిచ్చె వరంబు వేడుకన్. 7

టీక. ఒకమాటన్ = ఒక్కమాటతో - సంగ్రహముగా; తెల్పఁగల ర్య్యము; కలదు; తొల్లి=పూర్వము; అస్మదీయకులక ర్త = మా వంశమూలపురుషుఁడు; అనపత్య్యుఁడై=సంతానము లేనివాఁడై; అచంచలమతిన్ =స్థిరమైన మనస్సుతో; శంకరుంగుఱిచి = శివునిగూర్చి; ఒక్కొకఁడుగాన్ = (వంశకర్త యగు కుమారుఁడు) ఒక్కొక్కఁడే-అనఁగా నా వంశమున నే తరమువారికిని ఒక్క-నికంటె నెక్కువ పుత్రులు కల్గరనుట. వేడుకన్ =ప్రీతితో.

క. అంగజహరునిప్రసాదము
నం గలుగుచు వచ్చె సుతుఁడు నాఁ డాదిగఁ మా
వంగడమున; నది యిప్పుడు
వెంగడమై కూఁతు రుద్భవించె న్నాకున్. 8

టీక. నాఁడాదిగన్ =అది మొదలుకొని; మా వంగడమునన్ =మా వంశమునందు; అంగజహరునిప్రసాదమునన్ = మన్మథుని హరించిన శివుని యనుగ్రహమున; సుతుఁడు=ఒక్కొక్క కుమారుఁడు; కలుగుచున్, వచ్చెన్ =కలుగుచునుండెను. అది = ఆ పద్ధతి; ఇప్పుడు = నా తరమున; వెంగడమై = వ్యతిరిక్తమయి; నాకున్ ; కూఁతురు; ఉద్భవించెన్ = కలిగెను.

క. ఆ దుహితఁ గుమారుని మ
ర్యాదగఁ జూచికొనియుందు; నా కన్నియకుం
బ్రాదుర్భవించువాని
న్నాదుకులంబునకు వలయు నాథునిఁ జేయన్. 9

టీక. ఆ దుహితకు=ఆ పుత్రికను; కుమారునిమర్యాదగన్=పుత్రునికి మాఱుగా.పుత్రునితో సమానముగా; ఆ కన్నియకున్ = ఆ నా కుమార్తెకు; ప్రాదుర్భవించువానిన్ = కలిగిన పుత్రుని; నాదుకులంబునకున్ = నా వంశమునకు; నాథునిన్ = కర్తగా; చేయన్, వలయున్.

క. కా దనరా దీకార్య్యము;
జాదులును ప్రసాదమా విశారద! నాకు;
న్నాదు హితం బొనఁగూరిచి
నా దుహితం బెండ్లిసేయు నరనాథునకున్.' 10

టీక. ఈ కార్యము=ఈ పని - ఈ పద్ధతి; కాదనరాదు = కాదని చెప్పరాదు-ఆట్లు నా కోరిక నెఱవేర్పవలెనఁట. విశారద! నాకున్; జాదులును, ప్రసాదము, కున్=ప్రైవదర్శనమున లభించిన జాజీపుష్పాలు వాసనకు వాసనను, ప్రసాదమునకు ప్రసాదమును కూడ నైనట్లు ఈ పని రెండువిధముల వంశము నిలుచుట - కన్యకుఁదగిన భర్త లభించుట; శ్రేయస్కరమని భావము. నాదుహితంబు = నా కోరిన మేలు; ఒనగూరిచి = నెఱవేర్చి; నరనాథునకున్=రాజైన యర్జునునకు; నా దుహితన్=నా పుత్రికను; పెండ్లిసేయుము.

అలం. యమకము, లలితము.

తే. అని యతనిఁ బంచె; నా మాట కర్జునుండు
సమ్మతించె; మహార్థనిశ్చయము నయ్యె;
హితుఁ డన విశారదుఁడెకాక యెందుఁ గలరె?
కోర్కి వెలయంగ దొరఁ బెండ్లికొడుకుఁ జేసె. 11

టీక. పంచెన్=పంపెను; సమ్మతించెన్ = అంగీకరించెను; దొరన్=తన ప్రభువును-అర్జునుని; పెండ్లికొడుకున్, చేసెన్=వివాహము కుదిర్చి వరునిగాఁ జేసెను-సౌఖ్యవంతునిగాఁ జేసెనని వ్యంగ్యము.

క. సుత్రారునిభుఁడు పాండ్యధ
గిత్రీవిభుఁ డానతీయ శృంగారకళా

చిత్రాంగదయుత యగు నా
చిత్రాంగదఁ బెండ్లికూఁతుఁ జేసిరి కాంతల్. 12

టీక. సుత్రామనిభుఁడు=ఇంద్రసమానుఁడైన; పాండ్యధరిత్రీవిభుఁడు=పాండ్యదేశాధిపతి యగు మలయధ్వజుఁడు; ఆనతీయఁగా = ఆజ్ఞాపింపఁగా; శృంగార.....యుత, యగు-శృంగారకళా=అలంకారకళలైన; చిత్రాంగద=విచిత్రమైన భుజకీర్తులు కలదైన-శృంగారము కళ యను విచిత్రములైన భుజ కీర్తులు కలదైన యని వ్యంగ్యము. చిత్రాంగదఁ; కాంతల్=వనితలు; పెండ్లి కూఁతుఁ = వధువును; చేసిరి. అలం. యమకము.

క. గరిత లలంకృతి సేయఁగ
గరువపుమురు వపుసు హెచ్చి కన్నియ దనరెం
బరిణయపుంగై సేఁతల
నరపతియొజ పతిశయిల్లు నటనఁ జెలంగన్. 13

టీక. గరితలు=స్త్రీలు; అలంకృతిసేయఁగఁ=అలంకరింపఁగా; అపుసు; గరువపుమురువు = వింతయైన శృంగారము; హెచ్చి=అతిశయించి; కన్నియ = కన్యయగు చిత్రాంగద; పరిణయపుంగై సేఁతలఁ = పెండ్లియలంకారముల చేత; నరపతి = రాజైన యర్జునియొక్క; ఒజపు, అతిశయిల్లు =ఉద్రేకము యొక్కువైన; నటనఁ = పద్ధతిచేత; చెలంగఁ = ఒప్పఁగా; తనరెఁ =నిలసిల్లెను.

ము. తనవంశంబున్నృపాలు పెండ్లిఁ గనుతాత్పర్యంబునఁ వచ్చెనో
యనఁ జంద్రుం డలరెం; గిరీటి సుముఖుండై యంతఁ గై సేసి
తెచ్చిన భద్రేభము నెక్కి తీసిమెయి వచ్చెఁ బాండ్యభూపాలులో, చనముల్ చల్లఁగఁ గ్రొత్తముత్తియపుసేసల్
జవ్వనుల్ చల్లఁగన్. 14

టీక. తన..... పెండ్లిక్ = తన (చంద్రుని)వంశపువాఁడైన రాజగు నర్జునునియొక్క వివాహమును; కను, తాత్పర్యంబునక్ =చూచు నాసక్తితో; వచ్చెనో; యనక్ = వచ్చెనో యన్నట్లుగా; చంద్రుండు; అలరెక్ =ఒప్పెను-ప్రకాశించెను. చంద్రోదయ మైనదని భావము. కిరీటి = అర్జునుఁడు; సుము ఖుండై=ప్రసన్నమైన ముఖము కలవాఁడై; అంతక్ = పిదప; సైసేసి=అలంకరించి; భద్రేభమునెక్కి = భద్రజాతిదైన యేనుఁగుపయి, ఎక్కి; పాండ్య భూపాలులోచనముల్ = పాండ్యరాజగు మలయధ్వజుని కన్నులు; చల్లఁగక్ = చల్లఁబడగా - అతని కానందము కలుగఁగా ననుట. జవ్వనుల్ = యువతులు; కొత్త.....సేసల్ = ప్రకాశించు ముత్యాలసేసఁబ్రాలను; చల్లఁగక్ =కురిపింపఁగా; తివిమెయిక్ = గొప్ప తీవితో; వచ్చెన్.

అలం. ఉత్ప్రేక్ష,యమకము.

చ. నలుగడ హృద్యవాద్యనటనంబొలయం గపురంపుటారతుల్
వెలయ ద్విజశ్రుతుల్ చెలఁగ విప్రవధూశుభగానలీల శో
భిలఁగ వివాహవేదికకుఁ బెండ్లికుమారుఁడు వచ్చి నిట్టు; లా
వల నలపెండ్లికూఁతురును వచ్చి రణచ్చరణాంగదంబులన్.

టీక. నలుగడక్ =నాల్గుదిక్కులను; హృద్యవాద్యనటనంబు=మనోహరములగు వాద్యములతోఁ గూడిన నాట్యములు; ఒలయక్ = వెలయఁగా; కపురంపుటారతుల్ = కర్పూరపు హారతులు; వెలయక్; ద్విజశ్రుతుల్ = బ్రాహ్మణుల వేదఘోష; చెలఁగక్ = ఒప్పఁగా; విప్ర.....లీల = బ్రాహ్మణస్త్రీల యొక్క మంగళగానవిలాసము; శోభిలఁగక్ = ప్రకాశింపఁగా; ఆవలక్ = ఆ తర్వాత ; రణచ్చరణాంగదంబులక్ = ధ్వనిచేయుచున్న కాలి యందెలతో; పెండ్లికూతురును; వచ్చెన్. అలం. స్వభావోక్తి.

శా.పంకేజాతములక్ దిసంతు లడుచుక్ బాలామణీపాదముల్;
వంకల్ దీర్చు మనోజసాయకములక్ వాల్చాపు; లేణాం

కునిక్, శంక ల్సేయు మొగంబు; జక్కవకవ్క జక్కట్లు
ద్దిద్దుం గుచా, హంకారంబు; మదాళిమాలికల నూటాడించు
వేణీరుచుల్. 16

టీక. బాలామణీపాదముల్ =అందకత్తె యగు చిత్రాంగద పాదములు; పంకేజాతముల్క = తామరపూవులను; దిసంతులు, అడఁచుక = చెంపలు గొట్టుననుట; ఆమె పాదములు పంకజములకంటెను మృదువుగను, అందముగను ఉన్నవనుట; వాల్చూపులు=ఆమె క్రేగంటిచూపులు; మనోజసాయకముల్క = మన్మథబాణములను-కల్గువలను; వంకల్ దిద్దును=సరిచేయును-వాని నతిక్రమించి యుండుననుట. చూపులకుఁ గలువలతోఁబోలిక ప్రసిద్ధము. మొగంబు = చిత్రాంగదముఖము; ఏణాంకునిక్ = జింక మచ్చగాఁ గల చంద్రుని; శంకల్ సేయుక =సందేహించును:-నాతోడి పోలిక యీ చంద్రునికి కలదా? లేదా? అని సంశయించు ననుట. కుచాహంకారంబు = స్తనముల పొంకము; జక్కవకవక = చక్రవాకద్వంద్వమును; చక్కట్లు దిద్దుక = తీర్పులు తీర్చును-సరిచేయును; వేణీరుచుల్ = జడయొక్క కాంతులు; మదాళిమాలికలక్ = గండుతుమ్మెదల గుంపును; ఊటాడించుక = ఉట్టూత లూఁగించును.

అలం. ఉపమ.

క. హరిపతి నడుమున కోడెక;
గరువపు[1]నడుపునకు నోడె గజపతి; యిఁక నీ
నరపతి లోనగు టరుదే
వరవర్ణినిమెఱుఁగువాఁడి వాల్చూపులకున్? 17

టీక. నడుమునకుక్ = మధ్యభాగమునకు; హరిపతి = సింహరాజు. శ్రేష్ఠమైన సింహము (హరి యనఁగా అశ్వము నగును; కావున హరిపతి

1. నడకలకు.

యనఁగా 'అశ్వపతి'యను రాజు అని వ్యంగ్యము.) ఓడెక్ = ఓడిపోయెను - 'లొంగెను'అని అర్థాంతరము. (ఆమె సింహామధ్య యని యభిప్రాయము) గరువపునడకలకుక్ = గౌరవముతోఁగూడిన [శివియైన] నడకలకు; గజపతి= గజశ్రేష్ఠము; ఓడెన్. (ఆమెనడకలను జూచి 'గజపతి'యను రాజు ముగ్ధుండై లొంగెనని వ్యంగ్యము.) ఇఁకక్ ; ఈ నరపతి = మనుష్యులకు ప్రభువైన యీ యర్జునుఁడు; వర.....చూపులకుక్ - వరవర్ణిని = శ్రేష్ఠమైన కాంతి గల చిత్రాంగదయొక్క; మెఱుఁగు = తళుకుమించు; వాఁడివాలూఁచపులకుక్ = వాఁడియైన శ్రేగంటిచూపులకు; లోనగుట = లొంగుట; అదదే?=ఆశ్చర్యమా? ('అశ్వపతి, గజపతి'అను రాజులే లొంగఁగా 'నరపతి'యను రాజు లొంగుట ఆశ్చర్యముకాదని యర్థము. చిత్రాంగదయొక్క చూపులకే అర్జునుఁడు లొంగిపోయినాఁడని భావము.)

ఉ. చక్కనికన్యకామణికిఁ జక్కనివాఁ డగుప్రాణనాథుఁడుం
జక్కనిశోభనాంగునకుఁ జక్కనియింతియుఁ గల్గు టబ్బురం
బెక్కడ; నిట్టు లుండ వలదే? రతిదేవికి సాటినచ్చుఁ బో
యిక్కనకాంగి; మన్మథున కీ డితఁ డీడితరూపసంపదన్. 18

టీక. కన్యకామణికిక్ =శ్రేష్ఠురాలైన కన్యకకు; ప్రాణనాథుఁడుక్ = భర్తయును ; శోభనాంగునకుక్ = లక్షణమైన శరీరము కలవానికి; ఇంతియుఁక్ = భార్యయును; కల్గుట = దొరకుట; ఎక్కడక్ = ఎక్కడను కూడ; అబ్బురంబు = ఆశ్చర్యము: ఇట్టులు, ఉండవలదే? = ఈ చిత్రాంగదార్జునుల వలె అనురూపముగా ఉండవద్దా ? ఇక్కనకాంగి = బంగారువంటి దేహము కల యీ చిత్రాంగద ; రతిదేవికిక్ = మన్మథుని భార్య యగు రతికి; సాటి వచ్చుఁబో = ఈడగునుగదా ! ఇతఁడు = ఈ యర్జునుఁడు ; ఈడిక్తరూప సంపదక్ = పొగడ్తకెక్కిన రూపసంపదచే; మన్మథునకుక్ ; ఈడు = సాటి.

అలం. ఉపమ.

క. అని రూపకళలఁ జూపటు
గొనియాడఁగఁ బేరటాండ్రు గొందటు తెర వం
చినఁ జూచె నతివ నర్జునుఁ
డనురాగాంబుధి [1]తటాన నటుఁ దెర యొత్తన్. 19

టీక. అని = ఇట్లు; చూపటు = చూచువారు; రూపకళ=రూపమును; కళను ; కొనియాడఁగన్ ; కొందటు ; పేరటాండ్రు = ముత్తయిదువలు; తెరన్ ; వంచినన్ = క్రిందికి దింపఁగా ; అర్జునుఁడు ; అనురాగాంబుధి తటానన్ =ప్రేమసముద్రపు ఒడ్డున; తెర, యొత్తన్ = పొంగి కరుళ్లొత్తఁగా;- అనురాగము పొంగి పొరలఁగా ననుట; అతివన్ = చిత్రాంగదను; చూచెన్.

తే. కలదు లే దన నసియాడు కౌనుతీరుఁ
దళుకు మొగమున కెగయు గుబ్బలబెడంగుఁ
జూచి యాతనినిడువాలుఁజూపు లపుడు
నిండువేడుక మిన్నంది కొండఁ దాఁకె. 20

టీక. కలదు, లేదు, అనన్ = ఉన్నది, లేదు అని చెప్పనీలు కానట్లుగా అని భావము. అసియాడు=అల్లలనాడుచున్న; కౌనుతీరున్ =నడుము యొక్క అందమును; తళుకుమొగమునకున్ = తళతళలాడు ముఖమునకు; ఎగయు = వ్యాపించునట్టి; గుబ్బలబెడంగున్ = స్తనముల చక్కఁదనమును - (అనఁగా నామె తల వంచుకొని కూర్చుండుటచే ఆమె గుబ్బల యందము ముఖమునైకి వ్యాపించి యున్నదనుట,) చూచి; ఆతని.....చూపులు = ఆ యర్జునుని దీర్ఘమునైన శ్రేగంటిచూపులు; అపుడు = ఆ సమయమున; నిండు వేడుకన్ = ఎక్కువ సంతోషముతో ; మిన్నంది = ఆకాశ మందుకొని (మధ్యమపయి దృష్టి నిలిపి) ; కొండఁదాఁకెన్ = అత్యంతానందమును పొందెను. (కొండలవంటి కుచములపయి దృష్టి నిలిపెనని చమత్కారము.)

---

1. తటాల్న.

చిత్రాంగద సిగ్గుచేఁదల వంచుకొనఁగా ఆమె ముఖకాంతులు, గుబ్బల మెఱుఁగులు కలిసికొనెను; అర్జునుఁడు తల యెత్తి చూచుటచే అతని చూపులు తొలుత నడుముపైని, పిదపఁ గుచములపైని వ్యాపించెనని భావము.

చ. చిలుకలకొల్కి కన్గొనియెఁ జేరలఁ గొల్వఁగరాని కన్నులఁ
మొలక మెఱుంగునీలముల ముద్దులుగాఁ నొయారిమీస
ముల్, గలకల నవ్వు చక్కని మొగంబు వెడందయురంబు
సింగముఁ, గలఁచు[1]రువాణపుంగవును గల్గిన యా కురువీర
పుంగవున్. 21

టీక. చిలుకలకొల్కి = అందకత్తె యైన చిత్రాంగద; చేరల... ...కన్నులఁ = చేరలతోఁ గొలుచుటకు నెక్కువైన కన్నులును; మొలక... ...మీసముల్ = తళతళలాడు చిన్నచిన్న నీలములవలె ముద్దుగుల్కు సొగసైన మీసములును; కల..... మొగంబుఁ; వెడందయురంబుఁ = విశాలమైన వక్షస్థలము; సింగముఁ, కలఁచు = సింహమును గలఁతపెట్టు - సింహమునకు సరియైన; రువాణపుంగవును = అందమైన నడుమును - సింహమునకు నడుము సన్నమగుటచే అర్జునుఁడట్టి నడుము కలవాఁడని భావము. కల్గిన; ఆ కురువీర పుంగవుఁ = కౌరవవంశశ్రేష్ఠుఁడగు నర్జునుని; కన్గొనియెఁ = చూచెను.

చిత్రాంగదచూపులు - ఆమె తలవంచుకొనునపుడు మోఁదినుండి క్రిందికి వ్యాపించుటచే నామె తొలుత నాతని కన్నులను, పిదప మీసములను, తర్వాత వక్షస్థమును, పిదప మధ్యమును జూచెననుట.

క. అంగజరాజ్యం బేలుట
కుం గట్టిన తోరణంబొకో యన నతఁ డా
శృంగారవతికిఁ గట్టెఁ
బుంగళసూత్రంబు చతురిమం గళసీమన్. 22

---

1. నొయారపుం.

టీక. అంగజరాజ్యంబు, వీలుటకుఁ =(ఇఁకమీఁద) మన్మథరాజ్యమును పాలించుటకు; కట్టిన; తోరణంబొకో? = మంగళార్థముగ కట్టిన తోరణమా ఏమి? (శుభకార్యములు జరుపునపుడు గృహద్వారములు మున్నగువానికి మామిడాకుల తోరణములు.) అనఁ = ననునట్లుగా; అతఁడు = అర్జునుఁడు; ఆ శృంగారవతికిఁ =ఆ యందకత్తెకు; చతురిమఁ = నేర్పుతో; గళసీమఁ = కంఠమునందు; మంగళసూత్రంబు, కట్టెన్.

మ. అనురక్తిం దలఁబ్రాలు వోసె విజయుం డావేళ [1]బంగారుకుం
డన రంగౌ నలినీలవేణిపయి ముత్యాల్ దోయిటఁ ముంచి చ
య్యన: బాలొప్పింగినకైవడిఁ సిరులు పెంపైఁ బూలు రేకె
త్తిన,ట్లనె వర్ధిల్లు మటన్న దీవనలకెల్లం దావలంబై తగన్.

టీక. విజయుండు = అర్జునుఁడు; ఆ వేళఁ = ఆ సమయమున; అనురక్తిఁ =ప్రేమతో-ప్రీతితో; ముత్యాల్ = ముత్యాలను; దోయిటఁ, నించి= దోసిట నింపుకొని; చయ్యనఁ = వేగముగా; పాల్ పొంగినకైవడిఁ = పాలు పొంగిన విధమున; సిరులపెంపై = సంపద లెక్కువయి; పూలు, రేకెత్తినట్లనె= పువ్వులు రేకెత్తి వికసించినట్లుగా; వర్ధిల్లుము = వృద్ధిపొందుము; అటన్న=అని పలికిన; దీవనలకుఁ; ఎల్లఁ = అన్నింటికిని; తావలంబై = స్థానమై; తగఁ = తగినట్లు-ఒప్పునట్లుగా; బంగారుకుండ+అనఁ =బంగారుకుండయో యనునట్లు; (బంగారుకుండ విలువై, ప్రియమైన దగుటచే ఆ విధముగనే ప్రీతిపాత్రమైన వారిని 'బంగారుకుండ'అని ముద్దుగాఁ బేర్కొనుట పరిపాటి.) రంగౌ = అందమైన; అవి...పయిఁ = తుమ్మెదలవలె నల్లనైన జడ గల చిత్రాంగదపయిని; తలఁబ్రాలు = నేసఁబ్రాలు; పోసెన్.

తే. తామ్రపర్ణినదీతీరధరణి నేలు
దొరతనముఁ దెల్పఁ[2]గా రాశి దొరలఁ బోసె

---

1. బొంగారుచుం ద. 2. రాశిగా నెఱియఁబోసె.

ముదిత చేతులఁ దలఁ బ్రాలు ము త్తియములు
ముదిత చేతస్కు లై సభాసదులు వొగడ. 24

టీక. ముదిత = బాలయైన చిత్రాంగద; తా మ్ర.....ధరణిఁ = తామ్రపర్ణినదియొక్క తీరప్రదేశమును; ఏలు దొరతనముఁ = ఏలునట్టి శమ యధికారమును - (తామ్రపర్ణినది ముత్యములకు నిలయమని ప్రసిద్ధి.) తెల్పఁగాఁ = తెలియఁజేయుటకయి; సభాసదులు = సభయం దున్నవారు - వివాహమును దర్శింప వచ్చినవారు; ముదితచేతస్కులు=సంతోషించిన మనస్సు కలవారు; అగుచుఁ; పొగడఁ = కొనియాడఁగా; రాశి, దొరలఁ = రాశి, రాశిగా తలపై దొర్లునట్లుగా; (అర్జునునితలపై) పోసెన్. అలం. యమక మున.

క. ఈ చందంబునఁ గల్యా
ణోచితకృత్యంబు లెల్ల నొనరిచి యంతఁ
రాచూలి[1]భోగ్యవస్తు
ప్రాచుర్యమనోజకేళిభవనమునందున్. 25

టీక. రాచూలి=రాజకుమారుఁడైన యర్జునుఁడు; ఈ చందంబునఁ = ఈరీతిని; కల్యాణోచితకృత్యంబులు, ఎల్లఁ =వివాహమునకుఁదగిన (కావలసిన) పను లన్నియును; ఒనరిచి=ఒనర్చి-చేసి; అంతఁ =పిదప; భోగ్య...నందుఁ - భోగ్యవస్తుప్రాచుర్య = అనుభవింపఁదగు వస్తువుల సమృద్ధితోడి (వస్తువులతోఁ గూడిన); కేళిభవనమునందుఁ =క్రీడాగృహమునందు - తర్వాతి పద్యముతో అన్వయము.

చ. మినుకుఁగ డానిజీనిపని మేలిమిమంచము పై వసించి యుం
డినయెడ నొయ్యనఁ సఖులు నేర్పునఁ దోడ్కొని వచ్చి
మ్రోల జ,వ్వని నిడి తోడిచూపులకు వచ్చినవారునుబోలె
వెక్కసకుం, జని; రవుఁగాఁ దె పైనతనుసంగర మానవమోహా
నాంగికిన్. 26

---

1. భోగ.

టీక. మినుకు...మంచమ్మైక్ = మినుకు=కాంతిగల; కడానిజీనిపని=కుందనపుతీగపనితనము కల; మేలిమిమంచమ్మైక్ = మేలుకరపు మంచము మీఁద; వసించి, ఉండినయెడక్ = (అర్జునుఁడు) కూర్చుండి యుండఁగా; ఒయ్యనక్ =మెల్లఁగా; సఖులు=చెలికత్తెలు; నేర్పునక్ =నేర్పుతో, జవ్వనిక్ = యువతి యగు చిత్రాంగదను; తోడ్కొని వచ్చి=తీసికొని వచ్చి; మ్రోలక్ = అర్జునుని సమీపమున; ఇడి=ఉంచి; తోడిచూపులకు వచ్చినవారునుబోలెక్ = శోభనపుఁబెండ్లికూతురితోఁగూడ వచ్చిన ముత్తయిదువులవలె; వెనుకకున్, చనిరి=వెనుకకుఁ బోయిరి. మైక్ = ఆమీఁద; ఆ నవమోహనాంగికిక్ = ఆ యందకత్తెలమిన్నకు; అతనుసంగరము = గొప్ప యుద్ధము - మన్మథయుద్ధమని భావము. అవుఁగాదె? = జరుగునుగదా ! యుద్ధమునకుఁబోవువారిని మిత్రులు వెంటనంటి సాగనంపి-యుద్ధారంభమున వెనుకకు మఱలుదురు. అట్లే ముందు మన్మథయుద్ధము జరుగనున్నది కావున, చెలులు చిత్రాంగదను శోభనపుగదిలోనికి సాగనంపి, వెనుకకుఁ బోయిరని భావము.

ఉ. చంచలనేత్రఁగాంచి నృపచంద్రుఁడు మోహము నిల్పలేక చే
లాంచల మంటి శయ్యకపు డల్లనఁదార్చి కవుంగిలింపనుం
కించుఁ; బయంట నంట గమకించుఁ; జెలించు టదెప్పు డెప్పుడం
చించుకసేపు లోన మెఱయించు ననేకమునోవికారముల్. 27

టీక. నృపచంద్రుఁడు=రాజశ్రేష్ఠుఁడు-అర్జునుఁడు; చంచలనేత్రక్ = చలించు కన్నులు గల చిత్రాంగదను; కాంచి=చూచి; మోహము నిల్పలేక = మోహము సాపుకొనలేక; చేలాంచలము, అంటి=చిత్రాంగదచీరకొంగునుదాఁకి; అపుడు; శయ్యకక్ =పడుకకు; అల్లనక్ = మెల్లఁగా; తార్చి=చేర్చి; కవుంగ లింపక్, ఉంకించుక్ = కౌఁగిలించుటకు యత్నించును; పయంటక్ =పైఁటను; అంటక్ =అంటుటకు; గమకించుక్ = సిద్ధపడును; చెలి+ఇంచుట=చెలించుట= చెలియైన చిత్రాంగద ఇష్టపడుట; అది, ఎప్పుడెప్పుడు?; అంచుక్ =అనుకొనుచు;

•

ఇంచుక సేపులోనన్ = కొంచెము సేపటిలోనే; అనేకమనోవికారముల్ = పెక్కు మనోవిభ్రాంతులను; మెఱియించున్ = ప్రకాశింపఁజేయుఁను. అలం. స్వభావోక్తి.

ఉ. 'కానుక గాఁగ నిత్తు బిగికౌఁగిలి; పల్కవె కీరవాణి! నీ
దా నుడితేనె నాచెవులనానఁ గృపారసధార నాన న
స్మానన మెత్తి చూడు నలినానన! గోలతనాన నే[1]ల లో
నానఁ జలంబు నీకు? మరునాన సుమీ![2]నిడు నాన [2]యింతటన్.

టీక. కీరవాణి! = చిలుకపలుకుల కొలికీ!; పల్కవె? = మాటలాడుమా! కానుకగాఁగన్ = (పల్కిన-చో) బహుమానముగా; బిగికౌఁగిలి = బిగియారు కౌఁగిలిని; ఇత్తున్; నలినానన! = పద్మమువంటి ముఖము కలదానా! నీదౌనుడి తేనె=నీయొక్క వచనామృతము; నాచెవులన్, ఆనన్ =నాచెవులయం దంటు నట్లుగా; కృపారసధారన్, నానన్ = దయారసప్రవాహముచేత తడియుఁ నట్లుగా; ఆననము, ఎత్తి=ముఖమును పైకెత్తి; నన్నున్; చూడుము; నీకున్; గోలతనానన్ =బేలతనముచేత; లోన్ =మనసులో; చలంబున్, ఆనన్ =పట్టు పలను పూనఁగా; ఏల?=ఎందులకు? మరునానసుమీ! = (పట్టుదల పట్టిన-చో) మన్మథునిపై ఒట్టు సుమీ! ఇంతటన్ = ఇంతటితో; నాన=సిగ్గు; విడుము = విడువుము. అలం. యమకము.

ఉ. చక్కెరవింటి దేవర ప్రసాదముఁ గైకొను మిప్పు; [3]డింద మో
చక్కెరబొమ్మ!' యంచు విలసన్మణికంకణహస్త మంటి పే
రక్కఱి గప్పురంపువిడె మా నెఱిజాణ యొసంగి నిక్కి లేఁ
జెక్కిలి ముద్దువెట్టుకొనె; జెప్పెడి దేమిఁక నా వినోదముల్?

టీక. ఓచక్కెరబొమ్మ! =మధురమైన-ప్రియమైన చెలీ! చక్కెర...
ప్రసాదమున్ = మన్మథదేవుని ప్రసాదము; ఇప్పుడు; కైకొనుము=గ్రహిం

---

1. లోలో. 2. యింకిటన్. 3. డిందయో.

పుము; ఇందము=ఇదిగో, పుచ్చుకొనుము. అంచుక = అని పలుక్కచు; ఆ నెఱజాణ=మిక్కిలి నేర్పరియైన యా అర్జునుఁడు; పేరు+ఆక్కఱ = ఎక్కువ ఆసక్తితో; కప్పురపువిడెము, ఒసంగి = కర్పూరతాంబూలమునిచ్చి; నిక్కి = లేచి; లేఁజెక్కిలి=ఆ చిత్రాంగదయొక్క లేత చెక్కిటిని; ముద్దు పెట్టుకొనెక; ఇంక; ఆ వినోదమున్ చెప్పెడిదేమి? = ఆవినోదములను చెప్పవలసిన పని యేమున్నది?

ఉ. ఇగ్గెడు వెన్కకుం బయికి నీడ్చినఁ; బైఁట దొలంగఁజేయఁ గే
లొగ్గెడు; రెమ్మి పోఁకముడి యూడ్చినఁ గ్రుంగిలి రెండుకొం
గులుం, బిగ్గ నడంచుచుఁ విడిచిపెట్టదు; బాల ననం బనేమి?
యా, సిగ్గుకు సిగ్గు లే; [1]దిటులు నేసిన పిమ్మట నుండవచ్చునే?

టీక. పయికిక, ఈడ్చినక = మోఁదికి లాగినచో; వెనుకకుక; ఇగ్గెడుక = గుంజుకొనును; దొలంగఁజేయక = తీసివేయఁగా; కేలు, ఒగ్గెడుక =చేతి నడ్డుగా నుంచుకొనును; రెమ్మి = ఒడిసి పట్టుకొని; పోఁకముడి, యూడ్చినక = వస్త్రపుముడి విప్పఁగా; క్రుంగిలి = ముడుచుకొని; రెండు కొంగులుక = చీరచెరఁగులు రెండింటిని; బిగ్గక = గట్టిగా; అడంచుచుక = నొక్కి పట్టుచు; విడిచిపెట్టదు = ఆ చెరఁగులను విడువదు; బాలను; అనక; పని+ఏమి? = పనేమి? = ఆ బాలిక నేమియుం జనరాదు; ఆ సిగ్గుకుక =ఆమె సిగ్గునకు; సిగ్గులేదు = లజ్జలేదు. సిగ్గునకు సిగ్గుండినచో నింత చీకాకు పఱిచినచో, నది యెన్నఁడో యఁట నుండక పాఱిపోవలసినదే! ఆమె ఇంకను సిగ్గు పడుచున్నందున - ఆ సిగ్గు సిగ్గనెఱుఁగదని చెప్పఁబడినది. ఉండవచ్చునే? = సిగ్గుండరాదనుట. అలం. లోకోక్తి, స్వభావోక్తి.

తే. 'ఓర్కి వెలయంగ నినుఁ దెచ్చి కూర్చినట్టి
తియ్యవిలుకానిబుణ మెందుఁ దీర్చుకొందు

---

1. దిటులఁజేసి.

నువిద! నీచేయి చూచుక యున్న నాకు
నింద మని [1]వేగ నీవి నీ వియ్యకున్న? 31

టీక. ఉవిద! = యంవతీ! నీచేయి చూచుక యంన్న నాకుఁ = పోఁకముడిని పట్టుకొని యంన్న నీ చేతినే చూచుచున్న నాకు-నీ వొనర్పఁదగు త్యాగమునకయి నీచేయివైపు చూచుచున్న నాకు; ఇందము, అని = 'ఇదిగో! తీసికొనుము' అనుచు వేగఁ; నీవు; నీవిఁ = పోఁకమఁడిని, మూలధనమును; ఇయ్యకున్నఁ = ఈయక యంన్నయెడల; కోర్కి వెలయంగఁ = నా కోరిక నెఱవేఱునట్లుగా; నినుఁ; తెచ్చి; కూర్చినట్టి = నాకు సమకూర్చిన; తియ్య విలుకాని ఋణము = మన్మథుని అప్పు; ఎందుఁ = ఎక్కడ; తీర్చు కొందుఁ? మన్మథుఁడు నా కోర్కెప్రకారము నిన్ను నా కిచ్చినందుల కాతనికి నేను ఋణపడియున్నాను. అతని ఋణము తీర్చుకొనుటకు నీ నీవి కావలెను; నీవు పోఁకముడిని నా కిచ్చినచోగాని - రతిసుఖమునఁదేలి యతని యప్పు తీర్చుటకు వలను పడదు; మఱియు నప్పుతీర్చుటకు మూలధనము కావ లెను. అది [నీవి] నీయొద్ద నున్నది; అది నీ విచ్చినఁగాని యా యప్పు తీరదని యర్థాంతరము. అలం. శ్లేష.

సీ. మకరకేతనుఁగూర్చి మఁకరికాలతలు నీ
చెక్కుల వ్రాయంగ మ్రొక్కుకొంటిఁ
గుసుమాకరునిఁగూర్చి కుసుమమాలికలు నీ
వేనలిఁ దుఱుమఁగ వేఁడుకొంటి
గంధవాహనుఁగూర్చి గంధసారంబు నీ
గుబ్బలఁ బూయంగఁ గోరుకొంటి
మృగలాంఛనునిఁగూర్చి మృగమదంబుల నీకుఁ
దిలకంబు దిద్ద ప్రార్థించుకొంటి

---

1. యంచి.

తే. నిన్ను వరియించునప్పుడే యిన్ని చేయు
వాఁడ నని మున్ను శృంగారవనములోన;
వల పెఱిఁగి యేలుకోఁగదే కలికి!' యనుచుఁ
గేలి కెలయించె నమ్ముద్ద[1] రాలి నపుడు. 32

టీక. మకరికాలతలు=మకరికా పత్రములు; నీ చెక్కులక్=నీచెక్కిళ్ల పయి; వ్రాయంగక్ = వ్రాయుటకు-వ్రాయందునని మకరకేతనుఁగూర్చి = మకర ధ్వజుఁడగు మన్మథునిఁగూర్చి; మ్రొక్కుకొంటిక్ = బాస చేసితిని; అనఁగా-'ఓ మకరకేతనుఁడా ! నీ వా కన్యను (చిత్రాంగదను) నాకుఁ గూర్చినట్లయిన; ఆమెచెక్కిళ్లపయి, నీకుఁ బ్రియములగు మకరికాస్వరూపములను వ్రాసి అలంకరించెద' నని మాట యిచ్చితినని భావము. ఇట్లే మీఁది పాదములందును గమనించునది. మన్మథుఁడు మకరకేతనుఁడు కనుక, అతనికిఁ బ్రీతిగా మొసళుల చిత్రములను కస్తూరి మున్నగువానిచే వ్రాయందుననుట యిచటి మ్రొక్కుబడి;

కుసుమమాలికలు=పూలమాలలను; నీ వేనలిక్; తుఱుమంగక్=కొప్పున ముడిచెదనని; కుసుమాకరునిఁగూర్చి=పూలకు నిధియైన వసంతునిఁగూర్చి (వసంతర్తువుఁగూర్చి) వేఁడుకొంటిక్=ప్రార్థించితిని - ప్రతినచేసితిననుట. (అతఁడు కుసుమప్రియుఁడుగాన నతనిపేరుగా పూలమాలలు కొప్పున ముడిచెదనని ప్రతిజ్ఞ.) గంధసారంబు = మంచిగంధము; నీ గుబ్బలఁబూయంగక్=నీ కుచములపై నలఁదఁగా; గంధవాహునిఁగూర్చి = పరిమళమును మోయు వాయువునుగుఱించి; కోరుకొంటిని = నిశ్చయించుకొంటినని భావము. వాయువునకుఁ బరిమళ మిష్టము కానఁ దత్ప్రీతికయి చందనపుఁబూత యని గ్రహించునది. మృగమదంబునక్ = కస్తూరితో; నీకుక్; తిలకంబు దిద్దక్=బొట్టు పెట్టఁగా; మృగలాంఛనునిఁగూర్చి=జింక చిహ్నముగాఁ గల చంద్రునిఁగూర్చి; ప్రార్థించుకొంటిక్=మ్రొక్కుకొంటిని - చంద్రుఁడు మృగలాంఛనుఁడు కావున నతని

1. రాల.

ప్రీతికయి జింకబొడ్డునుండి వెడలిన మృగమదము (కస్తూరి)తో బొట్టుపెట్టఁబ్రతిన యని గ్రహింపఁదగును.) నిన్ను వరియించినప్పుడే=నిన్ను వలఁచినపుడే; ఇన్ని=ఇవన్నియందును; చేయవాఁడనని=చేయందునని; మున్ను=తొలుత; శృంగారవనములో=ఉద్యానవనమునందు - (ప్రతినలు చేసితినని శేషము.) కలికి!=ఓ ముద్దుగుమ్మా! వలఁపు, ఎఱిఁగి=నాకు నీయెడఁగల యిట్టి గాఢమైన యనురాగమును గుర్తించి; ఏలుకోఁగదే = పాలింపుము - అనుగ్రహింపుము;—నీయెడఁగల ప్రేమచే నేను నీకు దాసుఁడ నగుచున్నా'నని వ్యంగ్యము. అనుచున్; అపుడు; అమ్ముద్దరాలిక్ = ముగ్ధయగు నా చిత్రాంగదను; కేళికిన్, ఎలయించెన్ =అర్జునుఁడు రతికి సుముఖయైనట్లు చేసెను-అంగీకరింపఁజేసెననుట.

క. పొక్కిలిపొంతఁ గరం బిడి
చెక్కిలిచెంత నొకకొంత చిఱున వ్వొలయన్
జక్కిలిగింతం గొలిపెన్
మిక్కిలి వింతలుగ రతికి మేకొన నంతన్. 33

టీక. పొక్కిలిపొంతన్ =బొడ్డుదగ్గఱ; కరంబు, ఇడి=చేయు యుంచి; ఒకకొంత =కొంచెము; చిఱునవ్వు; ఒలయన్ = వెలుఁగా; వింతలుగన్ = విచిత్రములుగా; రతికిన్, మేకొనన్ = సురతమున కంగీకరించునట్లుగా; చక్కిలిగింతలు కొలిపెన్ =గిలిగింతలు పెట్టెను. అంతన్ =ఆ పిదప.

ఉ. డాసిన నింగితం బెఱిఁగి డాయఁగ నేరక తత్తరంబునం
జేసినసేఁతకున్ బదులు సేయ నెఱుంగక మేను మేనితో
రాసినయంతనే కళలు రంజిలి కౌఁగిట బాల యుండెఁ బో;
యీ సుఖ [1]మింత యంత యన నైనది గాదు గదయ్య క్రీడికిన్!

టీక. డాసినన్ =సమీపింపఁగా; ఇంగితంబు=మనోభావమును; ఎఱిఁగి= తెలిసికొని; డాయఁగ నేరక= ఆమె, యాత్రనిని) సమీపింపఁజాలక; తత్తరంబున

---

1. మింతదంతదన.

నక్=తొందరపాటుతో; చేతకున్ = (శృంగార)చేష్టకు; బదులుచేయక్=బదులుగా శృంగారచేష్ట చేయఁగా; ఎఱుంగక = తెలియక; మేను = అతని శరీరమును; మేనితోక్ = తన దేహముతో; రాసినయంతనే = ఒరయఁగనే; కళలు, రంజిలి = మన్మథకళాస్థానములు కరఁగి; కొఁగిటిక్ బాల, ఉండెఁబో= (తుదకు) ఆతని కౌఁగిట చిత్రాంగద చిక్కెను: ఆ సుఖము=అప్పటి సౌఖ్యము; క్రీడికిక్ = అర్జునునకు; (క్రీడకలవానికి సనియు సర్థము.) ఇంత...గదయ్యా, ఇంతటిది, అంతటిది అని వివరింప శక్యముకాదుగదా!

ఉ. అంగజరాజ్యవైభవసుఖాంబుధి నీగతి నోలలాడి చి
త్రాంగద సేవఁ జేయ మలయధ్వజునిల్లటపల్లుఁడై తదీ
యాంగబలంబు గొల్వ నరుఁ డందుల రాజ్యము సేయు
చుండ నా, సింగపుఁజిన్ని లేనడుముచెల్వకు గర్భము నిల్చె
నంతటన్. 35

టీక. ఈగతిక్ = ఈ విధముగా; నరుఁడు=అర్జునుఁడు; అంగజ...ఖాం
బుధిక్ = సంభోగసుఖమను సముద్రమునందు; ఓలలాడి = ఈఁదులాడి; చిత్రాంగద=(తన భార్య;) సేవఁజేయక్ = కావలసిన పరిచర్య చేయుచుండఁగా; మలయ...టల్లుఁడై=మలయధ్వజమహారాజున కిల్లరికపుటల్లుఁడై; తదీయాంగ బలంబు, కొల్వక్ = అతని పరివారము సేవింపఁగా; అందులక్ = అక్కడ; రాజ్యము, చేయుచుండక్ = రాజ్యమును, మన్మథరాజ్యమును బరిపాలించు చుండఁగా; ఆ సింగపు.....చెల్వకున్ = సింహమధ్యమువలె సన్నమైన నడుము గల యా చిత్రాంగదకు; గర్భము; నిల్చెన్.

శా. మించెఁ బో[1]రుచికోరికల్; కడు విజృంభించెఁ దనూగ్లాని; కా
న్పించెఁ మేచకకాంతి చూచుకములం; జెక్కిళ్లపైఁ దెల్లు రె

---

1. రచి.

ట్టించెఁ; గూర్కులు సందడించె; నడ చండించెఁ; మృదామోదముఁ, గాంచెఁ వాతెఱి; యోసరించెఁ ద్రివళుల్ నానాఁటికిఁ బోటికిన్. 36

టీక. బోటికిఁ = చిత్రాంగదకు; నానాఁటికిఁ = దినదినమునకు - క్రమక్రమముగా ననుట. రుచిఖోరికల్ = కాంతియు, కోరికలును - లేదా- రుచులయందలి కోరికలు (పెక్కు-రుచుల పదార్థములను దినవలెనను కోరికలు- గర్భవతుల కిట్టి కోరిక లుండుట సహజము.) మించెఁ = ఎక్కువయ్యెను - ['పోరచి ఖోరికల్'=అనుపాఠమున నూడిదలపయి అభిలాషలు-అని యర్థము.] తనుగ్లాని=శరీరము వాడిపోవుట; కడుఁ, విజృంభించెఁ = మిక్కిలి ఎక్కువ యయ్యెను; చూచుకములఁ = స్తనాగ్రములయందు; మేచకరుచుల్ =నల్లని కాంతులు; కాన్పించెఁ -కుచముల మొనలు నలుపెక్కినవనుట. తెల్పు = తెల్లని కాంతి; రెట్టించెఁ =ద్విగుణమయ్యెను-చెక్కిళులు బాగుగా పాలిపోయెననుట. వారుఁలు, సందడించెఁ = నిద్ర లధికమయ్యెను; నడ, చండించెఁ =నడక, మందమాయెను; వాతెఱి = పెదవి; మృదామోదముఁ, గాంచెఁ = మట్టి వాసనలను పొందెను; త్రివళుల్ =కడుపుమీఁది మూఁడు మడతలు; ఓసరించెఁ = తొలఁగిపోయెను. (ఇవి యన్నియుఁను గర్భము పెరుగుటకు చిహ్నములు.)

అలం. స్వభావోక్తి.

క. సీమంతవతీమణికిఁ
నీమంతముఁ జేసి రపుడు నెలలేనిమిదిగా
శ్రీమంతుఁ గెక్కు-గర్భ
శ్రీమంతుం డీతఁ డనుట సిద్ధము గాఁగన్. 37

టీక. నెలలు, ఎనిమిది గాఁ = ఎనిమిది నెలలు నిండఁగా; అపుడు=ఆ సమయమున; ఈతఁడు=ఈ గర్భస్థశిశువు; శ్రీఁ =సంపదచే; మంతుఁ గెక్కు= మంతున గెక్కు -ప్రసిద్ధి గెక్కు; గర్భశ్రీమంతుఁడు = ఆగర్భశ్రీమంతుఁడు-తల్లి

గర్భములో నున్నది మొదలుకొని భాగ్యవంతుఁడు; అనుట; సిద్ధముకాఁగ = యథార్థమగునట్లుగా; సీమంతవతీమణికిక = పాపట గల స్త్రీలలో శ్రేష్ఠురాలగు చిత్రాంగదకు; సీమంతము = సీమంతోన్నయనమను సంస్కారమును; చేసిరి.

క. ప్రొద్దుల నెలలక వేవుర
నుద్దులుగాఁ జేయఁదగు మహో[1]యశములు గా
ముద్దుల బొలునిఁ గనియెను
బ్రొద్దులనెల యొడల నిందుముఖి శుభవేళన్. 38

టీక. వేవురక = వేయిమందియగు; ప్రొద్దులక = సూర్యులను; నెలలక = చంద్రులను; ఉద్దులుగాక, చేయఁదగు = సాటియగువారినిగాఁజేయఁదగిన; మహాఁ+యశములు (మహోయశములు) గాక = తేజఃకీర్తులు కలుగునట్లుగా- అనఁగా ఆ పుట్టఁబోవు బొలునికి వేయిమంది సూర్యుల తేజస్సు, వేయిమంది చంద్రులవలె తెల్లనైన కీర్తి కలుగునట్లుగా; ప్రొద్దులనెల = ప్రసవించుటకుఁ దగిన మాసము; ఎడలక = ముగియఁగా-అనఁగా తొమ్మిది నెలలు నిండి పదియవ నెల రాఁగా అనుట. ఇందుముఖి = చంద్రునివంటి ముఖము కల చిత్రాంగద; శుభవేళక = శుభసమయమున; ముద్దులబొలునిక; కనియెక = ప్రసవించెను.

అలం. ఉపమ, యమకము.

చ. ధనము లసంఖ్యముల్ హితబుధద్విజకోటికి నిచ్చి యప్పు డా
తనయుని బభ్రువర్ణహయధట్టము నేలెడు నంచు బభ్రువా
హనుఁ డనుపేరు వెట్టి చెలువందఁగ బంగరుఁదొట్లఁబెట్టి శో
భనవిభవాప్తి రంజిలిరి పాండవపాండ్యవసుంధరాధిపుల్. 39

టీక. పాండవ.....రాధిపుల్ = అర్జున, మలయధ్వజు లిద్దఱును; ధనములు, అసంఖ్యములక్ = లెక్కలేని ధనములను; హిత.....కోటికిక = తమ మేలుకోరు విద్వాంసులయొక్కయు బ్రాహ్మణులయొక్కయు గుంపునకు;

---

1. దయములు.

ఇచ్చి; ఆ తనయుంనిక్ =ఆ కుమారుని-(అతఁడర్జునునికిఁ గుమారుఁడు; పాండ్య రాజునకు దౌహిత్రుఁడగుట పుత్రప్రాయుఁడగును.) బభ్రు.....ధట్టముక్ = పచ్చని రంగు కల గుఱ్ఱముల గుంపును; ఏలెడుక్ = పాలించును; అంచుక్; బభ్రువాహనుఁడు; అని; చెలువు, అందఁగక్ = చక్కఁదనము పొందునట్లుగా; బంగరుతొట్లక్, పెట్టి = బంగరపుటుయ్యాలతొట్టెయందుంచి; శోభనవిధ వార్తిక్ = శుభమహోత్సవము ప్రాప్తించుటచేత; రంజిలిరి = ఆనందించిరి.

సీ. 'తనకులస్వామితండ్రిని సుధాంబుధిఁ బోలుఁ
బాలబుగ్గలమించులీలఁ గనుటఁ
దనపితామహునిని బృందారకాధిపుఁ బోలు
రెప్ప వేయక చూచురీతిఁ గనుటఁ
దనవంశకర్తనుత్పలబాంధవునిఁ బోలుఁ
గరము లర్మిలిఁ జాఁచి గారవిలుటఁ
దనతాత యనుఁగుదమ్మునిఁ నుపేంద్రునిఁ బోలు
నల్గనల్గనఁ దప్పుటడుగు లిడుట
తే ధరణి గాంభీర్యవైభవదానకృపలు
గల వని కనంబడఁగ; వేఱు తెలుపనేల?'
యని గురుజనంబు లెంతయు నాదరింపఁ
జిన్ని బాలుండు ముద్దులు చిలుకుచుండె. 40

టీక. (ఈ బాలుఁడు) పాల.....గనుటక్ = పాలు కాఁదెడు చెక్కిళ్లచేత నతిశయించు విలాసము పొందుటచేత; (సముద్రపక్షమున - పాల ముడగలచేత మించిన విలాసము పొందుటచేత నని యర్థము.) తన...తండ్రిని= తన వంశమునకుఁ (చంద్రవంశమునకుఁ) బ్రభువైన చంద్రుని తండ్రిని; సుధాంబుధిక్ = పాలసముద్రమును; పోలుక్ = పోలి యుండును; రెప్ప...గనుటక్ = రెప్ప వేయకుండఁ జూచు విధమును పొందుటచేత; (ఇందునిపక్షమున-

ఱెప్పపాటు లేక చూచు పద్ధతిని పొందుటచేత నని అర్థాంతరము) తన పితామహుని = తన తాతగారైన (అర్జునునితండ్రియైన); బృందారకాధిపుర్, పోలుర్ = దేవతల ప్రభుపగు నింద్రుని పోలి యుండును. కరములు = చేతులు; అర్మిలిర్ = ప్రేమతో; చాఁచి; గారవిలుటర్ = గారాబముగా నుండుటచేత; (చంద్రునిపఱిమున - కిరణములు ప్రీతితోఁజూచి మెప్పు పొందుటచేతనని అర్థాంతరము.) తన వంశకర్తర్ = తన (చంద్ర)వంశమునకు మూలపురుషుఁడైన; ఉత్పలబాంధవునిర్, పోలుర్ = కలువలకు మిత్రుఁడైన చంద్రునిఁబోలి యుండును. అల్ల...లిడుటర్ = మెల్లమెల్లఁగా తప్పటడుగులుంచుటచేత; (ఉపేంద్రుని పఱిమున - త్రివిక్రమావతారమున తప్పుతప్పుగా మూఁడడుగులుంచుటచేత నని అర్థాంతరము.) తన.....దమ్మునిర్ = తన తాత యగు నింద్రుని ముద్దుతమ్ముఁడైనవానిని; ఉపేంద్రునిర్, పోలుర్ = వామన మూర్తిని బోలి యుండును.

దానర్ = ఆ కారణమువలన; గాంభీర్య...కృపలు = (క్రమముగా)సముద్రమునకున్న గాంభీర్యము (లోతు), ఇంద్రుని వైభవము, చంద్రునిదానము, ఉపేంద్రుని కృపయు నన్నెడి గుణములు; కలవని = ఈ బాలునియెడ నున్నవని; కనఁబడఁగర్ = స్పష్టముగా; వేఱు, తెలుపనేల? = ప్రత్యేకముగా చెప్పుట యెందులకు? అని; గురుజనంబులు = పెద్దలు; ఎంతయుర్ = మిక్కిలి; ఆదరింపర్ = గౌరవింపఁగా, చిన్ని బాలుండు; ముద్దులుచిలుకుచుండెర్ = ముద్దులుకురియుచుండెను. ఆ సముద్రాదుల పోలిక యుండుటవలన నీ బాలునియందు వారి వారిగుణములు నుండునని పెద్ద లూహించిరని భావము. పుట్టిన బాలుఁడు తన వంశపుఁబూర్వపురుషులను బోలి యుండుట సహజమే కదా!

అలం, శ్లేష, ఉపమ, క్రమము.

తే. ఆడితప్పని ధర్మజుననుఁగుఁదమ్ముఁ
డా కుమారకుఁ జిత్ర హాహానుస కపుడు

వంశకరుఁగా నొసఁగి పేడ్క వారిచేత
సంపకముఁ గాంచెఁ దీర్థయాత్రాభిరతిని. 41

టీక. ఆడి, తప్పని = ఆడినమాట మీఱని - సత్యవాది యగు; ధర్మజు నసుఁగుఁదమ్ముఁడు=ధర్మరాజుయొక్క ముద్దుతమ్ముఁడు; చిత్రవాహనునకున్ = మలయధ్వజునకు; వంశకరుఁగాన్ = వంశము నిలుపువానినిగా; తీర్థయంత్రాభిరతిని=తీర్థయాత్ర చేయుటయందలి తోరిక చేత; అంపకముగాంచెన్ =అంపకము పెట్టింపఁబడెను - సాగనంపఁబడెననుట.

మ. చని యా దక్షిణపుణ్యభూమిఁ గనుచున్ సౌభద్రతీర్థంబునం
దును స్నానం బొనరింపఁ బోవ నటఁ మౌనుల్ గొంద
'ఓహో! నిలుం, [1]డనఘ్నైతస్సుఖపంచతీర్థములయం దత్యుగ్ర
నక్రంబు లుం, డును నూఁతేఁడులనుండి; యిందు నొక
నాఁడుం జేరరా దేరికిన్. 42

టీక. దక్షిణపుణ్యభూమిన్ = దక్షిణదిగ్భాగమునందలి పుణ్యస్థలము లుండు స్థలములను; మౌనుల్ =మునులు; నిలుండు = నిలువుఁడు; అనఘ! = ఓ పుణ్యాత్మా!; ఏతస్సుఖపంచతీర్థములయందున్ = ఇది మొదలుగాఁ గల అయిదు తీర్థస్థలములయందును; (అనఘ్నైతస్సుఖ=పవిత్రమైన యీ తీర్థము మొదలైన అనియుఁ గొంద ఱర్థము చెప్పుదురు.] అత్యుగ్రనక్రంబులు = మిక్కిలి భయంకరములైన మొసళ్లు; ఏరికిన్ =ఎవ్వరికిని; చేరరాదు = సమీపింప వీలుకాదు. 'అనఘ్నైతస్సుఖ-' అనుచో సంబోధనాంతముపయి సంధి యని యొఱుఁగునది.

ఆ. "మోక్షమునకుఁ బోవ మొసలెత్తుకొనిపోయె"
నని యెడువార్త నిక్క మగు నటంచు
గ్రుంక వెఱతు రెవ్వరును; 'మీర లటు పోకుఁ'
డనిన నవ్వుకొనుచు నర్జునుండు. 43

---

1. డనఘాసస్సుఖ.

టీక. 'మొసలెత్తుకొనిపోయె' ననుచో ఇకారసంధి. వార్త = లోక వార్త-లోకోక్తి. 'మోక్షార్థము పుణ్యతీర్థమునకుఁ బోవ మొసలి యెత్తుకొని పోయెనని యయ్యె, ఉపకారము కలుగఁనని తలఁపఁగా అపకారము జరిగెనని యయ్యె ఆ లోకోక్తి కభిప్రాయము. క్రుంకక్ = మునుఁగుటకు; వెఱతురు=భయపడుదురు. ఆలం. లోకోక్తి.

తే. 'ఏను దీర్థము లాడఁగ నేగుదెంచి
యేనుతీర్థము లాడనో డివలఁ జనుట
పౌరుషమె?' యంచుఁ గ్రుంకఁబో వారిచరము
పట్టుఁ; బట్టిన నమ్మహాబాహుబలుఁడు. 44

టీక. ఏనుతీర్థములాడంగక్ = అయిదు తీర్థములలో స్నానముచేయుటకు; ఏఁగుదెంచి=వచ్చి; ఏను=నేను; తీర్థములాడక్ = స్నానముచేయుటకు; ఓడి=భయపడి; ఇవలఁజనుట=ఈవలికి వచ్చుట (ఓడి+ఇవల అనుచో క్త్వార్థ కారసంధి) పౌరుషమె? = మగటిమియా?; క్రుంకఁబోక్ = స్నానమాడుటకు సిద్ధపడఁగా; వారిచరము=జలచరమగు మొసలి; అమ్మహాబాహుబలుఁడన=గొప్ప భుజపరాక్రమము గల యా యర్జునుఁడు - ముందున కన్వయము.
ఆలం. యమకము.

క. ఎడమకరంబుననే య
య్యెడ మకరముఁ బట్టి బయిటి కీడిచి వైవక్
వడి భూమికఁ జూపినకై
వడిఁ దొల్లిటిరూపు వాసి వాసి [1]యొసంగెన్. 45

టీక. ఆయ్యెడక్ = ఆ సమయమునందు; ఎడమకరంబుననే = ఎడమ చేతిలోనే; మకరమున్ = మొసలిని; వడిక్ = వేగముగా; భూమికక్ = వేషమును;

1. యొసంగక్.

చూపినకైవడిన్ = చూపిన విధముగా; తొల్లింటిరూపు, పాసి=వెనుకటి రూపమును (మొసలి రూపును) విడిచిపెట్టి; వాసి యొసంగన్ = చక్కదనము ప్రకాశింపఁగా.

ఉ. వట్రువగుబ్బలుం దొగరువా తెఱయుం జిఱునవ్వు వెన్నెలల్
తొట్రిలుముద్దుమోమును దళుక్కనుమేను వెడందసోగయై
వట్రిలుకన్నుదోయి నిడువాలుఁగురుల్ బటువుంబిఱుందులే
గుట్రనునుంగవ్వ గలుగుకోమలియై యదిమ్రోల నిల్చినన్.

టీక. వట్రువ గుబ్బలన్ =గుండ్రని స్తనములు; తొగరు వాతెఱ = ఎఱ్ఱని పెదవి; వెన్నెలల్, తొట్రిలు=వెన్నెలలు తడబాటునొందు-వెన్నెలలకు తత్తఱిపాటు కలిగించు-వెన్నెలల నతిశయించు ననుట; వెడంద = వెడల్పయి; సోగయై=విశాలమయి; వట్రిలు కన్నుదోయి = తీరుగలిగియుండు కన్నులును; నిడువాలు కురుల్ = పొడవుగలిగి వాలియుండు తలవెండ్రుకలును; బటువుం బిరుదు = గుండ్రని పిఱుదులును; లేఁ...గవ్వ = లేఁతనై సన్నముగాను, సుకుమారముగాను గల నడుము; కోమలియై=యువతియయి; అది = ఇదివఱకు మొసలిగా నున్నది; మ్రోల=ఎదుట. అలం. స్వభావోక్తి.

క. ఆ లోలనయనఁ గనుఁగొని
యాలోచనఁ జేసె నృపతి యద్భుతమతియై
యాలో నిది యచ్చర ప్రో
యాలో కాకల్ల మరునియాలో యనుచున్. 47

టీక. ఆ, లోలనయన్ = చలించు కన్నులు కల యా యువతిని; కనుఁగొని=చూచి; అలో=అంతలో; నృపతి=రాజైన యర్జునుఁడు; అద్భుతమతియై=ఆశ్చర్యముతోఁగూడిన మనస్సు కలవాఁడై; ఇది=ఈమె; అచ్చర ప్రో యాలో = అప్సరసయో; కాక=లేక; అల్ల...యాలో! = ఆ పేరుపడిన

మన్మథునిభార్య యగు రతీదేవియో! అనుచున్; ఆలోచన చేసెన్.

అలం. సందేహాము, యమకము.

క. 'ఈ బాల మోమునకు నా
జాబిల్లికి నెంతదవ్వు సరివచ్చునొకో?
యీబిడచనుఁగవ కొకమె
ట్టా బంగరుగట్టు? తక్కు వౌ నెంచంగన్. 48

టీక. ఆ జాబిల్లికిన్=ఆ చంద్రునికిని; ఎంత దవ్వు?=ఎక్కడి కెక్కడ? సాటి లేదనుట - చాల దూర మనుట. (చంద్రుఁడు కొన్ని లక్షలమైల్ల దూరములో నున్నాఁడని యర్థాంతరము.) ఈబిడచనుఁగవకున్=ఈమె స్తనములకు; ఆ బంగరుగట్టు=మేరుపర్వతము; ఒకమెట్టు=ఒక కొంచెము; సరివచ్చునొకో?=సాటియగునా?- కాదనుట. మేరుపర్వతము చాల దూరమున నున్నదనుటను, ఒక మెట్ట (కొండ) అగుటను 'నేను సాటి వత్తును' అని చెప్పి నడచి వచ్చి, ప్రక్క నిలువఁగలదా? అని చమత్కారము. రెండు బంగరు గుట్టలుండినసాటి వచ్చు ననుకొన్న ననుకొనవచ్చునేమో గాని, ఒక్కగుట్ట యగు మేరుపర్వతము సాటిరాదనియుఁ జమత్కృతి. ఎంచంగన్=ఆలోచింపఁగా;తక్కువౌన్=కొఱతపడును; ఒకవేళ తులలోఁ బెట్టి స్తన, పర్వతములను తూఁచినను మేరువు తక్కువబడువుకలదగుట తక్కువగునని వ్యంగ్యము. 'మెట్టు' అను పదప్రయోగమును బట్టి మేరుపర్వత మెక్కుట కుపయోగించునదికాని, పట్టుట కుపయోగింపదని విశేషార్థము. అలం. వినోక్తి.

క. నడు మెంతసైక? మోహో!
పిడికిటిలో నణఁగు; బెళుకుబెడిసవిూలం
గడకొత్తుఁ గన్ను; లౌరా!
జడయందము: జెప్పఁ బాఁపజగతిం గలదే?' 49

టీక. ఓహో!=ఆశ్చర్యము; నడుము; ఎంత, సైకము? = ఎంత సూక్ష్మమైనది? బెళుకు బేడిసమీలక = తళతళలాడుచు బేడిసలనెడి చేఁపలను; కన్నులు; కడకుక, ఒత్తుక = దూరముగా తొలఁగించును—వాని సతిళయించు ననుట. చెప్పుక =చెప్పుటకు; పాఁపజగతిక, కలదే? = నాగలోకమునను లేదు-అనఁగా నీమెజడ పామునకంటె పొడవై అందముగా నున్నదనుట. 'పాపజగతిక' అనుటచే నులూపిజడయు నింత యందముగా లేదని వ్యక్తమగుచున్నది.

చు. అని యా క్రీడి మనంబునం బొగడి 'యు గ్రాకారనక్రంబవై
ముసు పట్లుండిన [1]దేమి? మేలు చెలువంపుంగల్కివై యిప్పు
డొ,ప్పినదే? మెవ్వరిభామినీమణివి? నీపేరేమి?' నా నిట్లనున్
'విను మో భూవర! యానుపూర్విగఁ బురావృత్తాంత
మాద్యంతమున్. 50

టీక. క్రీడి=అర్జునుఁడు; పొగడి=కొనియాడి; ఉగ్రాకారనక్రంబవై = భయంకరమగు ఆకారముతోడి మొసలివిగా; అట్లు, ఉండినదేమి? = అట్లేల ఉండవలసి వచ్చినది? మేలు.....కల్కివై = మిక్కిలి అందముతోఁగూడిన యువతివయి; ఒప్పినదేమి? = ఎట్లు ఉంటివి? భామినీమణివి? = యువతివి? - భార్యవు? ఓ భూవర! = ఓ రాజా!; పురావృత్తాంతము = నా వెనుకటి వృత్తాంతమును; ఆద్యంతమున్ = మొదటినుండి చివఱివఱకును; అనుపూర్విగ = క్రమముగా; వినుము.

క. వీ నంద యనెడు నచ్చర
చానఁ; దరుణేందుధరునిసఖుని యనుంగఁ;
నా నెచ్చెలులు త్రిలోకీ
యానేచ్ఛలు గలరు నల్వు రతులశుభాంగుల్. 51

---

1. దేల.

టీక. ఏఁ = నేను; నంద.....చానఁ = నంద యను పేరు గల యప్సరసు; తరుణేం.....యనుంగఁ = లేఁత చంద్రుని (తలపై)ధరించిన శివుని మిత్రుఁడగు కుబేరుని ప్రియురాలను; త్రిలోకీయానేచ్ఛలు=మూఁడు లోకముల సంచారమునను కోరిక కలవారైన; నా నెచ్చెలులు = నా చెలి కత్తెలు; అతులశుభాంగుల్ = మిక్కిలి చక్కని శరీరము కలవారు; నల్వురు= నలుగురు; కలరు.

ఆ. వారు లలిత పద్మ సౌరభేయి సమీఁచి
యనెడు పేర్లు గలుగునట్టివారు;
జగము లెల్లఁ జూచి చనుదెంచుచో మేము
వనధికాంచి నొక్కవనము కాంచి. 52

టీక. జగములు, ఎల్లఁ =లోకముల నన్నింటిని; చనుదెంచుచోఁ = వచ్చునపుడు; వనధికాంచిఁ =సముద్రము మొలనూలుగాఁ గల భూమిపయి; కాంచి = చూచి.

మ. 'విహరించుఁ మలయానిలం బచటఁ; దావిం జిల్కఁ నెమ్మేని యా, విహరించుఁ;బికనాదముల్ చెవికిఁ గావించుం జవుల్; పోదమా, సహకారాళిపదంబుఁ జూడఁగ వయస్యా? హాళి వాటిల్లెడుఁ, సహకారాళిపదంబుఁ జూడఁగ వయస్యా! హాళి యానే కదా!' 53

టీక. అచటఁ =ఆతోఁటలో; మలయానిలంబు = మలయమారుతము-దక్షిణవాయువు; విహరించుఁ = సంచరించును; తావింజిల్కఁ = పరిమళమును చల్లి-ఇచ్చి; నెమ్మేని యావి = శరీరతాపమును; హరించుఁ = పోఁగొట్టును; పికనాదముల్ = కోకిలల ధ్వనులు; చెవికిఁ; రుచుల్, కావించుఁ = రుచిం చును-ఇంపుగా నుండుననుట. వయస్యా! = చెలీ! సహకారాళిపదంబుఁ =తీయ

మామిడిచెట్ల వరుసలకు స్థానమైనదానిని - మామిడితోఁటను; చూడఁగన్ = చూచుటకు; పోదమా? హాళి, పాటిల్లెడున్ = పోవలెనను నాసక్తి కలుగు చున్నది. (ఈ విధముగాఁ జెలికత్తెలందఱును దమలోఁ మాటలాడుకొనిరనుట.) 'పోదమా?' అనుదానికి సమాధానముగ వారు పరస్పరము క్రిందిరీతిని సంభాషించుకొనిరి - 'సహకారాళిపదంబున్, చూడఁగన్ (= మామిడిచెట్ల గుంపుస్థానమును జూడఁగ) హాయి కలుగక తప్పదుకదా! (తప్పక పోదమని భావము.) సహకారులనఁగా సాయము చేయువారు - ఉపకారము చేయునట్టి (ఆళి) చెలికత్తెలుండిన చోటు చూచుట - చెలికత్తెలతోఁ గలసిమెలసి తిరుగుటకుఁ గోరిక యుండునుగదా! అనియుఁ నర్థాంతరము.

విశే. ఈ పద్యమున నయిదు వాక్యములున్నందున అయిదుగురు కొక్కొక్క వాక్యము పలికినట్లును గ్రహింపవచ్చును: 'తావింజిల్క' = అను-చో-తాన్, విన్, చిల్క=తాను 'వి'అనునక్షరమును దీసి (విహరించున్ - అనుచోటఁ గల వకారమును దీసి) 'హరించున్' అని తరూరుచేయవచ్చునని చెప్పవచ్చును; 'సహకారాళిపదంబున్ = హకారముతోఁగూడిన 'ఆళి' అను పదమును; చూడఁగన్ = చూచినచో; హాళి=అది 'హాళి' అునదిగా; పాటిల్లెడున్ = కలుగును - అగును. చెలికత్తెలతోఁగలసిమెలసి యుండఁగా కోరిక కల్గుచున్నదనియుఁ నర్థాంతరము. తీయమామిళ్లపయి నున్న తుమ్మెదలతోడి స్థానమునని యుఁ వ్యంగ్యము. అపుడే వనమునకు శోభ కలుగుట ప్రసిద్ధము.

క. అని యితరేతరచతురో
క్తిని గుంభన మెఱయ నరిగి తేఁకువ నందున్
మునిఁ యొకఁడు తపము సేయుఁ
గని యది విఘ్నంబు సేయుఁ గడఁగి కడంకన్. 54

టీక. అని=ఇట్లు; ఇతరే...భన = ఒండొరులతోఁ జమత్కారమైన సంభాషణల కూర్పు; మెఱయన్ =ప్రకాశింపఁగా; అరిగి = ఆతోఁటకు వెళ్లి;

లేఁకువక = తెగువతో; కని=చూచి; అది, విఘ్నంబుచేయక=అది విఘాత మగునట్లుచేయఁటకు; కడఁగి = యత్నించి; కడంకక = పూనికతో.

క. నెఱికురులు కేలుఁజిగురులు
నిఱిచన్నులు విరివికన్ను లించుకకౌనుల్
చిఱుఁదొడలు నంచనడలుక
మెఱిపులయొఱపులు ఘటింప నిలిచి నటింపన్. 55

టీక. నెఱికురులు = వంకరయైన తలవెండ్రుకలు; కేలుఁజిగురులు = చిగువళ్లవంటి హస్తములు; ఱిఱిచన్నులు = క్రిక్కిఱిసిన స్తనములు; విరివి కన్నులు = విశాలములగు నేత్రములు; ఱించుక కౌనుల్ = సన్నని నడుములు; చిఱుదొడలు=చిన్న తొడలు; అంచనడలుక = హంసయొక్క నడకలవంటి నడకలును; మెఱిపులయొఱపులు = మెఱుపుఁదీగల కాంతులు; ఘటింప = సమకూర్చినట్లుగా - మెఱుపుతీగలవలె ననుట; నిలిచి; నటింప = నాట్య మాడఁగా. అలం. ఉపమ, స్వభావోక్తి.

విశే. 'మెఱిపులయొఱపులు ఘటింపన్ - 'అని చెప్పుటచే మెఱుపుల లావణ్యము, నాట్యమునకు అనుకూలములగు చలనము, అవయవభంగిమలు వ్యక్తమగుచున్నవి.

క. మాపొలు పొకింత గనుఁగొని
తాపసుఁ డటవలపు పేరు దైవ మెఱుంగుక
శాప మొసఁగె మకరులుగాఁ
గోపరసావేశరూక్షకుటిలేక్షణుఁడై. 56

టీక. మాపొలుపు = మా విలాసము; ఒకింత = కొంచెము; కనుగొని= చూచి; అటఁట.....మెఱుంగుక = అక్కడ ప్రేమముసంగతి దేవుఁడెఱుఁగును గాని; తాపసుఁడు=ముని. కోప.....ఈక్షణుఁడై - కోపరసావేశ=క్రోధరసము పూనుటచేత; రూక్ష=క్రూరము; కుటిల = వంకరయుం గైన; ఈక్షణుఁడై =

చూపులు కలవాఁడై: మకరులు, కాక = ఆఁడుమొసళ్లగునట్లు; శాపము, ఒనఁగెఁ = శపించెను.

క. అందులకుఁ జాల భయపడి
యందఱు మడుగులకు వ్రాలి యతిదీనతతోఁ
గొందలపడ నపు [1]డాతని
డెందము గైకొనియెఁ నక్కటికపుఁ బెంపున్. 57

టీక. అందులకుఁ = అట్లు శపించుటచేత ననుట. అఱుగులకుఁ, వ్రాలి=అతనిపాదములపైఁ బడి; అతిదీనతతోఁ = మిక్కిలి జాలికల్గినట్లు; కొందలపడఁ = వ్యాకులత పొందఁగా; ఆతనిడెందము = ఆతని మనస్సు; అక్కటికపుఁబెంపుఁ = ఎక్కువ కనికరమును; కైకొనియెఁ = గ్రహించెను-పొందెననుట.

ఉ. శీతలదృష్టిఁ జూచి మునిసింహుఁడు నావచనం బమోఘ;మో
భీతమృగాక్షులార! మది బెగ్గిల నేల యికన? వినుండు; మీ
చేత గృహీతుఁడై సలిలసీమను నెవ్వఁడు వెల్వరించు మి
మ్మాతఁడె శాపమోక్షకరుఁ డయ్యెడుఁ; బొం'డని పంచెఁ;
బంచినన్. 58

టీక. మునిసింహుఁడు = మునిశ్రేష్ఠుఁడు; శీతలదృష్టిఁ, చూచి=చల్లని చూపుతోఁ జూచి; అమోఘము=వ్యర్థము కానిది-తిరుగులేనిది; ఓ భీతమృగేక్షు లార!=భయపడిన జింకయొక్క చూపులవంటి చూపులు గల ఓ యువతులారా! మదిఁ = మనస్సులో; బెగ్గిలఁ, ఏల ? = దిగులుపడనేల ? మీచేతఁ, గృహీతుఁడై = మీచేఁ బట్టుకొనఁబడినవాఁడై; సలిలసీమను = నీటినుండి; ఎవ్వఁడు; వెల్వరించుఁ?=బయటికిఁ దీయునో; శాపమోక్షకరుఁడు=శాపము

---

1. డాతఁడు, నందఱుఁగనుగొంచుఁబలికె నలిక్ష్వకతోడన్.

నుండి విడిపించువాఁడు - మీరు పట్టుకొనఁగా మిమ్ము ఎవరేని బయటి కీడ్చిన వెంటనే మీ మొసలిరూపు పోయి మునుపటి యచ్చరలరూపు వచ్చునటు. పంచెన్ = పంపివేసెను; పంచిన్న = ఆనిధమునఁ బంపివేయఁగా.

చ. 'ఇలఁ గల[1]వీళ్లు చూడ మన మేటికిఁ బోవలెఁ? బోయినన్ వని
న్నిలువఁ బనేమి? నిల్చిన మునింగని త్రుళ్లఁగ నేఁ? యంతలో
నలిగి శపింప నేమిటికి నాతఁడు? వ్రాఁతఫలంబు దప్పనే?
కలిగినవే కదా మకరికల్ మున కెప్పుడు వ్రాసి యుండుటల్!'

టీక. ఇలన్, కల వీళ్లు = భూమిమీఁదఁ గల పట్టణములు; ఏటికిన్? = ఎందులకు? పనిన్ .....(పని+ఏమి?)పనేమి? = పనములో ఏల నిలువ వలెను? - అంత అవసర మేమి వచ్చిన దచటఁ. త్రుళ్లఁగనేల? = ఏల మిడిసి పడవలెను? అలిగి = కోపించి; వ్రాఁత తప్పునే? = బ్రహ్మ నొసటిపయి వ్రాసిన వ్రాఁత - (విధినిర్ణయము) తప్పిపోవునా? - జరిగి తీరు ననుట. మకరికల్, వ్రాసియుండుటల్ = (చెక్కిళులపయి) మకరికాపత్రములను మన ప్రియులు వ్రాయుంటలు; కలిగినవే, కదా! = ఉన్నవే కదా! మనచెక్కిళ్లపయి మకరికలు లిపి యున్నందున, మనకు మకరికాత్వము కలుగుట సహజమే యనుట.

తే. అనుచు ననుతాపమునఁ ద్రోవఁ జనుచు నుండ
నారదుఁడు చూచి 'యచ్చరలార! మీరు
చిన్నవోయిన మొగముల నున్నవార
లే? మునినఁ బూర్వవృత్తాంత మెల్లఁ దెలిపి. 60

టీక. అనుతాపమునన్ = నిచారముతో; చనుచునుండన్ = పోవు చుండఁగా; పూర్వవృత్తాంతము = అప్పటివఱకును జరిగినదానిని.

---

1. నీళ్లు.

తే. 'ఋషితిలక! కంటివే మా యదృష్టరేఖ?
కుడిచి కూర్చుండి యిదె యొకబెడఁదదెచ్చు
కొంటి; మే మేఁడ? మఱరులై యుంట యేడ?
నర్హమే యిట్టిబాధ బింబాధరలకు? 61

టీక. ఋషితిలక! = ఓమునిశ్రేష్ఠా! కుడిచి, కూర్చుండి=హాయిగా తిని, నిర్విచారముగ నుండి - కడుపులో చల్ల కదలకుండునట్లు హాయిగా నుండియు; బెడఁదన్ =ఆపదను; ఏము, ఏడన్? = మేమెక్కడ? బింబాధరలకున్ = దొండ పండువంటి పెదవి గల స్త్రీలకు; ఇట్టి బాధ; అర్హమే? = తగునా?.

అలం. విషమము.

క. అన విని యనిమిషమునిఁ 'యో
వసితాతిలకంబులార! వసుధాగీర్వా
ణునిశాపము విధికృత; మే
ఘనునకుఁ దప్పింప నలవి గా; దటు లగుటన్. 62

టీక. అనిమిషమునిన్ = దేవమునిని - నారదుఁడు; వసు.....శాపము= భూదేవ్రఁడగు మునియొక్క శాపము; విధికృతము = విధికల్పితము; ఏ ఘనునకున్ =ఏ గొప్పవానికిని; అలవి కాదు = సాధ్యముకాదు; అటులగుటన్ = అందువలన. మోఁది పద్యముతో సమన్వయము.

ఉ. మీరలు దక్షిణాంబుధిసమీపమునం దగు పంచతీర్థముల్
చేరియు గ్రాహరూపములఁ జెంది శతాబ్దము లున్నఁ దీర్థనే
వారతి భారతాన్వయుఁడు వాసవనందనుఁ డర్జునాఖ్యుఁ డే
తేరఁగలఁ; డతండు కడతేర్చు మిమున్ దృఢసాహసంబునన్.

టీక. దక్షిణాంబుధిసమీపమునన్ = దక్షిణసముద్రముచేరువ; గ్రాహరూపములు, చెంది=మొసళుల రూపుపొంది-మొసళ్లుగా నయి; శత, అబ్దములు=

---

1. కోపము.

నూఱేండ్లు; తీర్థసేవారతిక్ = తీర్థములకుఁ దిరుగుటయందలి ఆసక్తిచేత; భార.....నాఖ్యుఁడు = భరతవంశమునఁ బుట్టినవాఁడును, ఇంద్రునిపుత్రుఁడును అగు అర్జునుఁడనువాఁడు; ఏతేరఁగలండు = రాఁగలఁడు; దృఢసాహసంబునక్ = గొప్ప సాహసముతో; కడతేర్చఁగలండు = ఉద్ధరింపఁగలఁడు - మొసలిరూపు పోఁగొట్టి యెప్పటి రూపు కలుగఁజేయఁగలఁడు.

క. చనుఁ డచటికి నిపు డింపెన
యఁ; 'న దుగఖం పంచభిస్సహా' యనంగా ముఁ
విని యుందురె కద; యేటికి
మనమున నుమ్మలికఁ [1]జెంద? మదవతులారా?' 64

టీక. ఇంపు, ఎనయక్ =ఇంపు కలుగునట్లు; 'న దుఃఖా పంచభిఃసహా'= అయిదుగురితోడి దుఃఖము దుఃఖముకాదు-దుఃఖమని తోఁచదు - ఇట్లే 'పదిమందితోడి చావు పెండ్లితో సమాన'మని లోకోక్తి కలదు. ఈ రెండికిని భావమొక్కటే. 'మీరును ఐదుగు రున్నారు కాన, మీకుఁ గలిగిన యీ దుఃఖము దుఃఖముగా లెక్కింపఁ జనదని యభిప్రాయము. ముఁ = మునుపు-పూర్వము; మదవతులారా! = యంవతులారా! మనమునక్ = మనస్సులో; ఉమ్మలికక్, చెందక్, ఏటికి? = ఎందులకు దుఃఖమును పొందవలెను? అలం. లోకోక్తి.

శా. అంచుక్ మమ్ముల నూఱడించ వినయాహ్లాదంబు లెంతే విజృం
భించక మ్రొక్కి 'జగంబులందును మిముం బేరొక్కనా
మాత్రం బటా, పంచంబై దురితంబు లెల్లఁ జనఁగా భక్తిక్
మిము న్నేఁడు దర్శించక ఖేదము వోయి మోదము
మదిం జెన్నారదా నారదా! 65

టీక. ఊరడించక్ = ఓదార్పఁగా; వినయాహ్లాదంబులు = వినయ, సంతోషములు; ఎంతేక్ = మిక్కిలి; విజృంభించక్ = వృద్ధిపొందఁగా;

---

1. బొందఁ; నొందఁ.

మ్రొక్కి = (నారదునికి) నమస్కరించి; మిమ్ము, పేర్కొన్నమాత్రమ్ = మీ నామము స్మరించినంతమాత్రమున; దురితంబులు = పాపములు; ఎల్లన్ = అటాపంచంబై, చనఁగాన్ = చెల్లాచెదరై పోఁగా; భక్తిన్ = భక్తితో; దర్శించన్ = చూడఁగా; ఖేదము=దుఃఖము; మోదము = సంతోషము; చెన్నా రదా?=ఒప్పదా? - కలుగదా? - కలుగునన్నుట. ['డూరడించన్, విజృంభించన్, దర్శించన్-' అనుచోట ఇంచుక్కారమునకు పకారాదేశము రా కుండుట విశేషము]

క. మీకతమున సూతేండ్లని
మాకున్ మితి రొజుకవడియె; మంటి' మటంచున్
లోకేశ్వరసుతుదీవనఁ
జేకొని యిట వచ్చి నిలిచి చిత్తములోనన్. 66

టీక. మీకతమునన్ = మీకారణమున-మీవలన; మితి=శాపకాలపు టవధి; ఎఱుకపడియెన్ = తెలిసినది; మంటిమి = బ్రతికిమితి; లోకేశ్వరసుత దీవనన్ =బ్రహ్మపుత్రుఁడగు నారదుని దీవనను; చేకొని=గ్రహించి; ఇట వచ్చి= ఇక్కడికి వచ్చి; చిత్తములోనన్ = మనస్సులో; 67-వ పద్యముతో సమన్వయము.

క. 'దుర్జనవిసర్జనముగ
నిర్జరలోకాధినాథునిసుతుం డగు నా
యర్జును సర్జనసముదా
యర్జునుఁ గనుఁగొనెడిభాగ్య మది యెన్నఁటికో?' 67

టీక. దుర్జనన విసర్జనమున్ = చెడ్డజన్మ మగు మొసలిపుట్టుక పోవు నట్లుగా; నిర్జర..... డగు=దేవతలకు ప్రభువగు ఇంద్రుని పుత్రుఁడగు; సర్జన సముదాయర్జునున్ = సృష్టిసమూహాము నెడల (ఎల్ల ప్రాణులయెడలను) తిన్న దనము కలవానిని - దయ కలవానిని; భాగ్యము = అదృష్టము; ఎన్నటికో! = ఎన్నఁడు కలుగునో! అలం. అనుప్రాసము.

చ. అని తలపోయుచు న్మకరికాకృతు లూని యిటుండఁగా నిదే
పనిగ మదీయపుణ్యాపరిపాక మనం జనుదెంచి నీవు న
న్మనిచితివే కదా! కడమ నాచెలులౌ జలచారిచారులో
చనలకు శాపమోచనము సల్పి కృతార్థలఁ జేయు పార్థివా!'

టీక. తలపోయుచున్ = ఆలోచించుచు; మకరికాకృతులు, డూని = మొసలిరూపములను పొంది; మదీయపుణ్యాపరిపాకము,అనన్ =మా పుణ్యముల పంటయో యనునట్లు; నీవు; చనుదెంచి=వచ్చి; నన్ =నన్ను; మనిచితివేకదా!= బ్రతికించినావుకదా! కడమ=మిగిలిన; నా చెలులౌ = నాకుఁ జెలికత్తెలైన; జల...చనలకున్ =జలచరములు (మొసళ్లు) గానున్న అందకత్తెలకు; శాపమోచనము సల్పి=శాపమునుండి విడుదలను గలిగించి; పార్థివా! = రాజా! కృతార్థల్, చేయుము=కోరిక నెఱవేఱినవారినిగా నొనర్పుము.

క. అని నంద వేడినం ద
క్కిన తీర్థము లాడి వారికిన్ శాపవిమో
చన మొన[1]రింపఁగ నేవురుఁ
జనుదెంచి శుభాంగలీల సన్నిధి నిలువన్. 69

టీక. తీర్థములాడి=తీర్థములందు మునిఁగి; ఏవురున్ = అయిదుగురును; చనుదెంచి = వచ్చి; శుభాంగలీలన్ = చక్కని శరీరపు విలాసముతో; తగన్ = తగినట్లుగా.

క. కలలో నెఱుంగ మేగణి
కలలో నీచెలువమున్; సకలలోకమునన్
గ లలోలాంబులగరగరి
కల లోఁగొనినారొ? చంద్రకలలో వీరల్?' 70

---

1. రుపనయ్యేవురు.

టీక. ఏ గణికలలోఁ=ఏ వేశ్యలలోను; ఈ చెలువముఁ=ఈ చక్కఁదనమును; కలలోఁ ఎఱుంగము=కలలోనైనను చూచి యుండలేదు; సకలలోకములఁ, కల=అన్నిలోకములందును ఉన్న; లోలాక్షుల, గరగరికలు = చంచల నేత్రల చక్కఁదనములను; లోఁగొసిసారో! = తమకుఁ జిక్కించుకొన్నారో యే మో! వీరల్=వీరు; చంద్రకళలో=చంద్రునికళలో యే మో!

అలం. యమకము, సందేహము.

క. అని 'తనచే నిజరూపముఁ
గనిరి గదా!' యనుచు వేడుకం దగు నృపతిం
గని యా యచ్చర లిట్లని
కొనియాడఁదొడంగి రధికకుతుకాన్వితలై. 71

టీక. తనచేఁ=తనవలన; నిజరూపమఁ=తమతమ స్వరూపమును; గనిరిగదా!=పొందినారు, కదా! అనుచుఁ; వేడుకఁ=వేడుకతో; తగు=ఒప్పి యున్నట్టి; నృపతిఁ=అర్జునుని; కని=చూచి; అధికకుతుకాన్వితలై = ఎక్కువ వేడుకతోఁ గూడుకొన్నవారై; ఇట్లని=ఈ (క్రింది) విధముగా; కొనియాడఁ దొడఁగిరి = పొగడుటకు ప్రారంభించిరి.

సీ. 'బలవైభవంబుచే గెలుచుమాత్రమె కాదు
గమనలీలను గెల్చు గంధకరినిఁ
గీర్తివిస్ఫూర్తిచే గెలుచుమాత్రమె కాదు
నగు మొగమ్మున గెల్చుఁ దొగలఁజేని
బలుసాహసంబుచే గెలుచుమాత్రమె కాదు
మినుకుఁగొనున గెల్చు మృగకులేంద్రు
నలఘుదానంబుచే గెలుచుమాత్రమె కాదు
నెఱులకాంతిని గెల్చు నీరదమును

తే. సకలసద్గుణసౌందర్యసారమూ ర్తి
యనియు మును నారదుఁడు దెల్ప వినియయుంటి
మిమ్మహాభుజు; నిప్పు డో కొమ్మలార!
కంటిమిగదమ్మ! కన్నుల కలరు దీఱి. 72

టీక. బలవైభవంబుచేఁ =బలసంపదచేత; గెలుచుమా త్రమె = గెలుచు టొక్కటే; కాదు; గంధకరినిఁ =మదపుటేనుఁగును; గమనలీలను = (ఈ యర్జు నుఁడు) నడకయొక్క విలాసముచేతను; గెల్చుఁ. [అర్జునుఁడు ఏనుఁగుబోలు శరీరబలము, దానినడకవంటి నడక కలవాఁడని యర్థము.] కీ ర్తివిస్ఫూ ర్తిచేఁ = యశస్సుయొక్క ప్రకాశముచేత; గెలుచుమా త్రమె కాదు; తొగలఁజేరిఁ = కలువలకు మిత్రుఁడగు చంద్రుని; నగుమొగమ్మునఁ = నవ్వుచున్న ముఖము చేతను; గెల్చుఁ; [అర్జునునికీ ర్తియు, ముఖమును చంద్రునివలె నున్నవనుట] బలుసాహసంబుచేఁ = గొప్ప సాహసముచేత; గెలుచుమా త్రమె కాదు; మృగకులేం ద్రుఁ =మృగసమూహామునకు రాజైన సింహామును; మిరుకుఁగొ నునఁ =ప్ర కాశించు నడుముచేతను; గెల్చుఁ; [అక్కఁడు గొప్పసాహసమునను, నడుమునను గూడ సింహసమానుఁడని యర్థము.] అలఘుదానంబుచేఁ = గొప్ప త్యాగముచేత; గెలుచుమా త్రమె కాదు; నెఱుల కాంతిని = కురులయొక్క మెఱుఁగుచేత; నీరదమును=మేఘమును; గెల్చుఁ. [మేఘము జలదానమొనరు నట్లు అర్జునుఁడు దానము లొనర్చునియు, అతని కేశములు మేఘమువలె నల్లనివనియు నర్థము.]

సకల...మూ ర్తి=సమ స్తమైన యుత్తమగుణములయొక్కయు, చక్కఁ దనముయొక్కయు నిగ్గే రూపముదాల్చినట్లున్నవాఁడు; వినియ, యుంటిమి = వినియే యున్నాము; ఇమ్మహాభుజుఁ =గొప్ప భుజములు కల యీ యర్జునుని; ఇప్పుడు; ఓ కొమ్మలార! = ఓ చెలులారా? కన్నులకఱవు; తీఱుఁ = కన్నులు మిగుల తృప్తిని పొందునట్లుగా ననుట. కంటిమికదమ్మ! = చూచితిమికదా!

అలం. ఉపమ.

తే. బాపు! వలరాజుగర్వంబుఁ బాపు రూపు;
చాఁగు! రే రాజుకళల మిం చాఁగు రేఖ;
మేలు! నలరాజుసోయగ మేలుఁ [1]జెలువ;
మ్మ! యీ రాజుప్రతి గాన మ్మ! యెచటఁ. 73

టీక. బాపు!=బాపురే! రూపు=చక్కఁదనము; వలరాజుగరువంబుఁ = మన్మథుని గర్వమును; పాపుఁ = పోఁగొట్టును; చాఁగు! = మేలు!; రేఖ = లావణ్యము; రేరాజుకళలమించు = చంద్రుని పదాఱు కళల యతిశయమును; ఆగుఁ =ఆఁపును-నిలుపును; మేలు! = ఆళీ!; చెలువము = అందము;న లరాజు సోయగము, వీలుఁ =నలచక్రవర్తి బృందమును పాలించును - అంతకన్న అతిశయించి యుండుననుట. అమ్మ! = ఆహా! ఎచటఁ = ఎక్కడనుగూడ; ఈ రాజుప్రతి=ఈ రాజున కీడు; కానమ్మ! = చూడముగదా! అలం. నిరుక్తి.

తే. అందఱును నింద్రనీల [2]నిభాంగుఁ డందు
రింద్రనీల [3]నిభాంగుఁడే యితఁడు గానఁ;
దండ్రిఁ బోలినరూపుమాత్రంబెకా ద
యాఁ రే! భూలోకదేవేంద్రు' డంచుఁ బొగడి. 74

టీక. ఇంద్ర.....భాంగుఁడు = ఇంద్రనీలమణితో సరియగు శరీర కాంతి కలవాఁడు; ఇతఁడు; ఇంద్ర...భాంగుఁడే, కానఁ = ఇంద్రుని వలె నీలమగు మణితో సరియగు కాంతి కలవాఁడే యగుటచేత; అయాఁ రే! = ఆశ్చర్యము!; భూలోకదేవేంద్రుఁడు = భూలోకమునందున్న యింద్రుఁడు;- [అర్జునుఁడు తండ్రియగు నింద్రుని బోలు మేనిచాయ కలవాఁడుమాత్రమే కాదు; అతఁడు స్వర్గమున కింద్రుఁడైన ట్టితఁడు భూలోకమునకు నింద్రుఁడై ప్రైశ్వర్యములతోఁ దులతూఁగుచున్నాఁడని యర్థము.

---

1. జెల్వ. 2. శుభాంగు. 3. శుభాంగు.

తే. 'నీకుఁ గల్యాణమా రమణీయరూప!
నీకు వంశాభివృద్ధి యా న్నృపకలాప!
నీకు జయ మగు సాహసనీతిభరిత!
నీకు సామ్రాజ్య మా మహనీయచరిత! 75

టీక. రమణీయరూప! = అందమైన రూపము కలవాఁడా! నీకుఁ; కల్యాణము = శుభము (వివాహము) ఔఁ = అగునుగాక! నృపకలాప! = రాజులకు భూషణమైనవాఁడా! - రాజశ్రేష్ఠుఁడా! కలాపుఁడనఁగా చంద్రుఁడనియుం నర్థము వచ్చునుగాన, రాజచంద్రుఁడా! అనియు నర్థము. సాహసనీతిభరిత! = సాహస నీతులతో నిండినవాఁడా! మహనీయచరిత! = గొప్ప శీలము కలవాఁడా! సామ్రాజ్యము, ఔఁ = గొప్పరాజ్యము లభించుఁగాక! యనుట.

విశే. ఇందు తొలి పాదమున 'కల్యాణమా'ననుటచే శీఘ్రకాలములో సుభద్రతోడి వివాహము జరుగుననియు, 'వంశాభివృద్ధియా' ననుటచే భారత వంశము అర్జునునిమూలమునసే - అభిమన్యు - పరీక్షిత్ - జనమేజయాదులవలన వృద్ధిపొందుననియుఁ దెలియఁచున్నది. 'నృపకలాప!'అనుటచే చంద్రవంశము సితనిమూలమునసే నిలుచునని వ్యక్తము. 'సాహసనీతిభరిత!'అనుటచే నితఁడు నీతిసాహసములవలన కౌరవులను జయించునని మూఁడవ పాదము వ్యక్తము చేయఁచున్నది. 'మహనీయచరిత!' అనుటఁబట్టి యితఁడు సామ్రాజ్యము సంపాదించి యన్న కిచ్చి, తనకు వచ్చినట్లుగానే తృప్తిపొందెనని తెలియఁ చున్నది. అలం. పరికరము.

శా. అంచిత వేలుపుమించుఁబోణులు శుభోదర్కంబు గాన్పించ
దీవించ వారిఁ బ్రియానులాపములచే వీడొక్కి గోక
ర్ణభూ, ప్రాంచద్ధూర్జటిఁ గొల్చి పశ్చిమసముద్రప్రాంతపుణ్య

స్థలుల్, కంచుక బోయి ప్రభాసతీర్థమున వేడ్కం గ్రీడి
క్రీడించుచున్. 76

టీక. వేలుపుటించుబోణులు = మెఱుపులవలె కాంతులు నించు శరీరములు గల యప్సరసలు; అంచుక = ఇట్లు పలుకుచు; శుభోదర్కంబు=శుభరూపమగు నుత్తరఫలము; కాన్పించక = కనఁబడఁగా; దీవించక = దీవనలీయఁగా; ప్రియానులాపములచేక = ఇష్టములైన యూరడింపుఁబల్కులచే; వీడ్కొల్పి = సాగనంపి; గోకర్ణ... ..ధూర్జటిక = గోకర్ణక్షేత్రమునందు ఒప్పుచున్న శివుని; పశ్చిమ.....స్థలుల్ = పడమటి సముద్ర తీరమునందలి పుణ్యక్షేత్రములను; కంచుక = కనుచుక - చూచుచుక; క్రీడి=అర్జునుఁడు; (క్రీడగలవాఁడు అను సార్థకనామధేయుఁడు).

తే. ద్వారకాపుర మచటికిఁ జేరు వనుచుఁ
జెప్పఁగా విని కడు సంతసిల్లి 'కలదు
గా యిఁక సుభద్ర రూపరేఖావిలాస
విభ్రమంబులు గనఁ జూడ్కివిందు కాఁగ. 77

టీక. చేరువ=సమీపము - సమీపమునన్నది; సుభద్ర...మంబులు= సుభద్రయొక్క రూపు, లావణ్యము, విలాసము, హంగులను; చూడ్కివిందు గాఁగక = కన్నులపండు వగునట్లుగా; కనక, కలదుగా, ఇఁక = ఇఁకమీఁద మాచుటకు వీలుపడునుగదా! తరువాతి పద్యముతో సమన్వయము.

క. అరచంద మామునేలిన
దొరగా నెన్నుదురు నెన్నుదురు బిత్తరికిక ;
బరువంపు మొల్ల మొగ్గల
దొరగాఁ బల్కుదురుఁ బల్కుదురు జవ్వనికిన్. 78

టీక. బిత్తటికిక = యువతియైన సుభద్రకు; నెన్నుదురు=అందమైన నొసలు; అర.....దొరగాక = అర్ధచంద్రుని పాలించు ప్రభువుగా-

చంద్రవంకకన్న అందమైనదిగా ననుట; ఎక్కుదురు = లెక్కింతురు. జవ్వని కిక్ =ఆ యువతికి; పల్కుదురు=దంతముల కుదిరిక; పరువంపు...దొరగాక్ = విచ్చుచున్న కుందకుట్మలములను ఏలినదానిగా-వానికంటె అందమైనదానినిగా; పల్కుదురు=చెప్పుదురు. అలం. యమకము, ఉపమ.

క. అలకలు నీలము లధరం
బల పగడము గోళ్లు ముత్తియంబు లటంచున్
దెలుప మును విందుఁ జిలుకల
కొలికితెఱిం గెల్లఁ బూస గ్రుచ్చినరీతిన్'. 79

టీక. అలకలు=ముంగురులు; నీలములు=ఇంద్రనీలమణులు; అధరంబు=పెదవి; అల, పగడము=చక్కని పగడము; చిలుకలకొలికితెఱిఁగు=ఆ సుందరీమణియొక్క తీరు; ఎల్లన్ = అంతయును; పూసగ్రుచ్చినరీతిన్ = క్రమముగా ; నీలప్రవాళముక్తాఫలములన్నియు పూసలుగనే భావింపఁబడును; ఆ మణులసరమువలెనే సుభద్రయు విలువగలదనియు, అందమైన దనియు నభిప్రాయము.

తే. అనుచు నా కన్యఁ గైకొను నాసఁ దగిలి
యతులకు విధేయు లగుదురు యాదవు లని,
తను నెఱుఁగకుండవలె నన్యులని[1]యుఁ దలఁచి
యనుచరజనంబు నందంద పనిచి యంద. 80

టీక. కైకొనునాసఁదగిలి = గ్రహింపవలెనను (పెండ్లాడవలెనను) శౌరిక కలిగి; యతులకున్ = సన్న్యాసులకు; విధేయులు = అణఁగి యుండువారు; తనున్ = తన్ను; అన్యులు = ఇతరులు - పైవారు; ఎఱుఁగకుండవలెను = తెలిసికొనకూడదు; అనుచరజనంబున్ = తనవెంట నంటి వచ్చిన వారిని; అందంద = అక్కడక్కడకు; పనిచి = పంపి; అంద = అచటనే.

---

1. తలంచి.

సీ. మృగనాభితిలకంబు బుగబుగ ల్గలలలా
టసుఁపై మృదూర్ధ్వపుండ్రంబు దీర్చి
తపనీయకౌశేయధారేయ మగు కటీ
రమునఁ గాషాయవస్త్రము ధరించి
శరణాగతాభయసందాయకం బైన
దక్షిణపాణిఁ ద్రిదండ మూని
రణచండకోదండగుణకిణాంకం బైన
డాకేల నునుఁగమండలువు దాల్చి

తే. 'యుండెఁబో శాంతరసమెల్ల నుట్టిపడఁగ
నంగనలపొందు రోసి సన్న్యాసి యగుట
గద యుచిత మెందు' నా నవమదనమూ ర్తి
యంగనామణిఁ గోరి సన్యాసి యయ్యె. 81

టీక. మృగ.....బుగల్ = కస్తూరితిలకముయొక్క గమగమ వాసనలు; కల = కలిగియున్న; మృదూర్ధ్వపుండ్రములు = (తెల్ల) మట్టితోడి తిరునామము; తీర్చి = దిద్ది; తపనీయ.....రమునన్ = బంగారువ్రాఁతపని గల పట్టువస్త్రమును ధరించిన మొలపయి; కాషాయవస్త్రము=కావిశాటిని; ధరించి; శరణా.....దకంబైన = శరణుజొచ్చినవారి కభయము నొసఁగునట్టిదైన; దక్షిణపాణిన్ = కుడిచేతియందు; త్రిదండము, డూని = త్రిదండమును ధరించి; రణ.....కిణాంకంబైన = యుద్ధమున భయంకరమైన వింటినారివలని కాయచిహ్నముగాఁ గల; డాకేలన్ = ఎడమచేతియందు; నునుఁగమండలువు=నున్నని జలకుండికను; తాల్చి = ధరించి; శాంతరసము, ఎల్లన్ =శాంతరస మంతయును; ఉట్టిపడఁగన్, ఉండెఁబో = ప్రకాశించుచున్నదో యనునట్లుగా; అంగనల పొందున్ = స్త్రీలకూటమిని; రోసి = ఏవగించి, ఎందున్ = ఎచటనైనను; సన్న్యాసి యగుట; కద, ఉచితము = న్యాయముకదా! ఆ నవమదనమూర్తి

నవమస్థుని స్వరూపము గల యా అర్జునుఁడు; అంగనామణిక్ ; కోరి=సుభద్ర
ళయను నందక త్తెను వలచి; సన్నాహ్యసి=విశిష్టాద్వైతమతము ననుసరించిన త్రిదండి
సన్నాహ్యసి; అయ్యెన్. అలం. యమకము, చిత్రము.

క. ఇటులుండి 'తనదుకోరిక
ఘటియింప హలాయుధుండు గాఁ డనుకూలుం
డటు లైన నేమి? యఘటన
ఘటనాచతురుండు [1]గలఁడ 'కా హరి' యనుచున్. 82

టీక. తనదుకోరిక; ఘటియింపక్ = సమకూడుటకు - నెఱవేఱుటకు; హలాయుధుండు=నాగలి అయుధముగాఁ గల బలరాముఁడు; అనుకూలుఁడు, కాఁడు = సమ్మతింపఁడనుట. అటులు, ఐనక్, ఏమి? = అతఁ డనుకూలుఁడు కానంతమాత్రమున నేమి మునిఁగినది? అఘటన.....చతురుండు = సమకూడని వానిని సమకూరునట్లు చేయుటలో నేర్పరియైన; హరి = శ్రీకృష్ణుఁడు; కలఁ డకా = ఉన్నాఁడు గదా! అనుచుక్ = అని యనుకొనుచు.

క. గోపాలనందనుం డా
గోపాలకచక్రవర్తి కోమలదివ్య
శ్రీపాదపద్మములు దన
లోపలఁ దలపోయ నంతలోపల వేగన్. 83

టీక. గోపాలకనందనుఁడు = స్వర్గమును పాలించు ఇంద్రునికుమారుఁ డగు అర్జునుఁడు; ఆ, గోపాలక.....పాదమ్ములు = యాదవచక్రవర్తియగు శ్రీకృష్ణునియొక్క, కోమలములు, దివ్యములు నగు పాదములను; తనలోపలక్ = తన మనస్సులో; తలపోయక్ = ధ్యానింపఁగా. అలం. యమకము.

ఉ. సొన్నపుసన్న చేలఁ గటిఁజుట్టి కిరీటము మాళిఁ దాల్చిరే
మన్నియతోడఁ బుట్టు పెనుమానిక మక్కునఁ జేర్చి వచ్చి చెం

---

1. గలఁడుగా.

తన్నిలిచెఁ దయారస మెదం బొదువఁ యదువంశదుగ్ధవా
రాన్నిధిపూర్ణిమావిశదరశ్మి దరస్మితచారువక్త్రుఁడై. 84

టీక. సొన్నపుసన్నచేల = వలిపమగు బంగరు వస్త్రమును; కటిఁ, చుట్టి = మొలకుఁ జుట్టి; కిరీటమునఁ; మూర్ధిఁ, తాల్చి = తలపై ధరించి; రే... ...మానికము = చంద్రునితోడఁబుట్టిన పెద్ద మాణిక్యమగు కౌస్తుభమును; అక్కునఁ, చేర్చి = వక్షమున ధరించి; ఎదఁ = తనహృదయమునందు; దయా రసము, పొదువఁ = కరుణ, పొంగిపొరలఁగా; యదు.....రశ్మి = యాదవ వంశమను పాలసముద్రమునకు పున్నమచందురుఁడగు శ్రీకృష్ణుఁడు; దర... ...వక్త్రుఁడై = చిఱునవ్వుచే చక్కని ముఖముకలవాఁడై; వచ్చి; చెంతఁ = అర్జునుని సమీపమున; నిలిచెన్. అలం. ఉదాత్తము.

ఉ. అప్పుడు సామి దాఁ దలఁచినంతనె వచ్చె నటంచు విస్మయం
బుప్పతిలంగ వేడ్క నన లొత్తఁగఁ గన్నుల హర్ష బాష్ప
ములఁ, చిప్పిలఁ గ్రీడి పాదసరసీజములం బ్రణమిల్లి తద్ర్య
చుల్, రెప్పల నప్పళించుచును లేవక యుండఁగ సంభ్రమం
బునన్. 85

టీక. సామి = తన ప్రభువు - దేవుఁడు - శ్రీకృష్ణుఁడు; విస్మయంబు= ఆశ్చర్యము; ఉప్పతిలంగఁ = కలుగఁగా; వేడ్క=ఆనందము; ననలొత్తఁగఁ = అంకురింపఁగా; హర్ష బాష్పముల్ = ఆనందబాష్పములు; చిప్పిలఁ = ఊబుకఁగా - కారఁగా; క్రీడి = అర్జునుఁడు; పాదసరసీజములఁ, ప్రణమిల్లి = శ్రీకృష్ణుని పాదపద్మములకు నమస్కరించి; తద్ర్యచుల్ = ఆ పాదముల కాంతులను; రెప్పలఁ = కనురెప్పలతో; అప్పళించుచును; గ్రహించుచు; సంభ్రమంబునఁ = తత్తఱపాటుతో.

ఉ. గ్రుచ్చి కవుంగిలించుకొని కూర్మిమితోఁ గుశలంబు వేఁడి తా
వచ్చినరాక లోఁ దెలిసి 'ద్వారక రైవతకాద్రిపొంతనే

యిచ్చటికిఁ సమీపమని కృష్ణుఁడు తెల్పుచుఁ దోడితేరఁగా
వచ్చె రథంబుపై నపుడు వాసవి వేసవి యేఁగు నంతటన్.

టీక. గ్రుచ్చి కవుంగలించుకొని = గాఢముగా నాలింగనము చేసికొని; తూరిమితోఁ = ప్రేమతో; కుశలంబు, వేఁడి=క్షేమసమాచారములను ప్రశ్నించి యనుట; తాఁ, వచ్చిన రాక = అర్జునుఁడు వచ్చుటకుఁ గల కారణమును; లోఁ, తెలిసి = మనస్సులో గ్రహించి; రైవతకాద్రిపొంతఁ = రైవతక పర్వతమునకు సమీపమునందే యున్నది; తోడితేరఁగాఁ = తీసికొని రాఁగా; వేసవి; ఏఁగునంతటఁ = కడవఁగా; వాసవి = ఇంద్రునిపుత్రుఁడగు నర్జునుఁడు; వచ్చెన్.

తే. వచ్చి రైవతకారామవాటి నిల్చి
కృష్ణుఁ డం దిష్టగోష్ఠి నారేయి కడపి
'యిచట నుండుము; తావకాభీష్ట మిపుడు
చేయుదు' నటంచుఁ బైతృవ్యసేయు నిలిపి. 87

టీక. రైవతకారామవాటిఁ = రైవతకపర్వతమునసమీపమునఁ గల యుద్యానవనమునందు; నిల్పి = అర్జునుని ఉంచి; అందుఁ = అక్కడ; ఇష్టగోష్ఠిఁ = ఇష్టాలాపములతో; ఆ రేయి = ఆ రాత్రి; తావకాభీష్టము = నీ కోరిక; చేయుదును = నెఱవేర్తును; పైతృవ్యసేయుఁ = మేనత్తకుమారుఁడగు నర్జునుని; నిలిపి.

ఉ. ద్వారక కేఁగి యందు బుధవర్గము బంధుజనంబు లాప్తులుం
గోరి భజింప నుండి యొకకొన్ని దినంబులమీఁద భక్తమం
దారుఁడు వాసుదేవుఁడు ముదంబున రైవతకాచలోత్సవ
శ్రీ రచియింపఁగావలయు రే పని మంత్రులఁజూచి పల్కినన్.

టీక. బుధవర్గము = పండితుల గుంపు; ఆప్తులుఁ = హితులును; ఒకకొన్ని దినంబులమీఁదఁ = కొలఁదిదినములు గడచినపిదప; భక్తమందారుఁడు =

భక్తులపాలిటి కల్పవృక్షమైనవాఁడగు; వాసుదేవుఁడు = శ్రీకృష్ణుఁడు; ముదంబునన్ = సంతోషముతో; రైవతకాచలోత్సవశ్రీ = రైవతకపర్వత మునకు గొప్ప పండుగును; రచియింపఁగాన్, వలయున్ = చేయవలెను.

ఉ. అప్పుడె వారుఁ దీర్పరుల నందులకున్ సమకూర్ప జాళువా
యొప్పులకుప్పలై మెఱయుచుండెడు మేరువులుం గురుంజు
లున్, జప్పరముల్ వితానములు సర్వము నాయిత పెట్టి కానుక
ల్, దెప్పలుగా నమర్చి రతితీవ్రత రైవతకాచలంబునన్. 89

టీక. వారున్ = ఆ మంత్రులును; తీర్పరులన్ = పెత్తనము చేయువారిని - ఏర్పాటులొనర్చువారిని; సమకూర్చి = సిద్ధపఱచి; జాళువాయొప్పులకుప్పలై = బంగారుచేఁ జేయఁబడిన యందపుఁగుప్పలవలెనున్న; మేరువులున్ = డేరాలును; కురుంజులున్ = మంచెలును; చప్పరముల్ = పందిళ్లును; వితానములు = మేలుకట్లును; సర్వమున్ = కావలసిన వన్నియుఁ; ఆయిత పెట్టి = సిద్ధముచేసి; కానుకల్; తెప్పలుగాన్, అతితీవ్రతన్ = మిక్కిలిత్వరగా; ఆమర్చిరి = అపరిమితముగా జతపఱచిరి.

చ. అపు డొకమాటఁ గంసరిపుఁ డానతి యిచ్చెనొ లేదొ
మంచిచొ, క్కపుఁగపురంపుగిన్నియలు కస్తురివీణెలు రాశి
గాఁగఁ గొం,డపొడవు దెచ్చి వైచి రచటన్ మఱి తక్కిన
వస్తులంటిమా, యపరిమితంబు లే మనఁగ నవ్విభుపట్టణ
భాగ్యసంపదల్?

టీక. కంసరిపుఁడు = కంసశత్రువగు శ్రీకృష్ణుఁడు; ఆనతి యిచ్చెనో లేదొ = అజ్ఞాపించెనో, లేదో - అతనిమాట యాతానోటిలో నుండఁగానే యనుట. మంచి.. గిన్నియలు = స్వచ్ఛమయిన మంచికర్పూరముతో నిండిన గిన్నెలును; కస్తురివీణెలు = మృగనాభులు; రాశిగాఁగన్ = కుప్పలు కుప్పలు

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

లుగా, కొండపొడవు = కొండంత ఎత్తున - కొండ యున్నంత మేరయు; మఱి = ఇంక; తక్కిన వస్తు లంటిమా? - మిగిలిన వస్తువులఁగూర్చి యందుమా? ఏమనఁగ = ఎందుచేతననఁగా; అవ్విభు..... సంపదల్ = ఆ శ్రీకృష్ణుని నగర మగు ద్వారకయొక్క భాగ్యసంపదలు; అపరిమితంబులు = అవధిలేనివి.

అలం. ఉదాత్తము.

తే. గంధమాల్యాభరణవస్త్రకలితు లగుచుఁ
గామినీరత్నములుఁ దారుఁ గలసి మెలసి
చనిరి రైవతకోత్సవంబునకు నపుడు
వీరు వారన కయ్యదువీరువారు. 91

టీక. వీరు, వారు, అనక = వీరు, వారు అను భేదము లేక; అయ్యదువీరువారు = ఆ శ్రీకృష్ణునిబంధువు లందఱును; గంధ .....కలితులు = చందనము, పూలమాలలు, నగలు, (విలువైన) వస్త్రములు - వీనిచే ఒప్పుచున్న వారై; తారుక = తామును; కామినీరత్నములుక = తమ యువతులు (భార్యలు)ను; కలసిమెలసి; రైవతకోత్సవంబునకుక = రైవతకపర్వతమువద్ద జరుగు పండుగకు; అపుడు; చనిరి.

చ. కలయఁగఁ జంద్రకాపిఱివికంబలెఁ గుంకుమఁ బూసి 'చూడు మో, పొలఁతుక! నాదునే' ర్పనినఁ 'బూసినయట్లనె లెస్స యున్నదే, బళి!' యని కేళినీరమణి పల్కిన నవ్వుచు శంబ రారి యర్థిలిఁ గయిసేసి యేఁగిరి గిరిం గన నా రుచిరాంగు లిర్వురున్. 92

టీక. కలయఁగక = ఒప్పునట్లుగా - నిండారునట్లుగా; చెంద్రకాపిఱివికంబలెక = సిందూరపురంగు (ఎఱ్ఱని) ఱవిక అంటుకొన్నట్లు తొడిగినట్లుగా; ఓ పొలఁతుక! = ఓ యువతీ! నాదునేర్పు చూడుము=నా నేర్పును గమనింపుము-రతీదేవివశమున ఱవిక యెట్లు బిగువై యుండునో, అట్లు రంగు

పూసితినని ప్రద్యుమ్నుఁడు తన నేర్పును చాటెననుట. 'పూసిన...ఉన్నది.'= (నీవు కూర్చిన ఱవిక) గుత్తముగా సరిపోయినట్లు బాగుగా నున్నది. (ఱవిక గుత్తముగా నున్నప్పుడు పూసినట్లున్నదని స్త్రీలవాడుక.) - దేహము కుంకుమ పూవులు పూచినట్లు అందముగా నున్నదని అర్థాంతరము. బొంక = సరి; భళి! = మేలు! కేళిసైరమణి = రతీదేవి; పల్కొనఁగా = పల్కఁగా; శంబరారి= శంబరునకు శత్రువగు మన్మథుఁడు (ప్రద్యుమ్నుఁడు); అర్మిలి = ప్రేమతో; కయిసేసి = అలంకరించి - తానును అలంకరించుకొని యనుట. ఆ రుచిరాంగులు = అందమైన దేహములు కల వారిరువురును; గిరి, కనఁ = వైవతకమును జూడఁగా; ఏఁగిరి.

ఉ. రేవతిగుబ్బచంటి మకరీమయరేఖ లురఃస్థలంబునన్
భావజచిహ్నముద్ర లయి భాసిల మేలివికందుదుప్పటిం
బై వలెవాటు వైచి సునుమైజగి గంధపుఁబూఁతయై తగన్
వైవతకాద్రి కేఁగె బలరాముఁడు కేళికళాభిరాముఁడై. 33

టీక. రేవతి...రేఖలు = రేవతీదేవియొక్క బిగువుచన్నులమోది మకరికాపత్రముల గుఱుతులు; ఉరఃస్థలంబునన్ = (బలరాముని) ఱొమ్ము పయి; భావజచిహ్నముద్రలు, అయి = మన్మథునిటెక్కెపుగుఱుతులు అయి; భాసిలన్ = ప్రకాశింపఁగా - అనఁగా రేవతిచనుములపైఁ గల మకరికా పత్రములు ఆలింగనమునందు బలరాముని వక్షఃస్థలముపై నంటుకొని మన్మథుని ధ్వజమునందలి ముద్రలో యన్నట్లు ప్రకాశించుచున్న వనుట. మేలివి కందుదుప్పటిన్ = మేలుకకపు నల్లని పట్టుశాలువను; పైఁ = ఉత్తరీయమున; వలెవాటువైచి = వల్లెవాటుగా వేసికొని—వ్రేలాడుచున్నట్లుగా వేసికొని; (బలరాముఁడు నల్లని వస్త్రములను ధరించువాఁడని ప్రసిద్ధి.) సునుమైజగి= తళతళలాడు శరీరకాంతి; గంధపుఁబూఁతయై = శరీరమునకు గంధముపూసికొన్నట్లుగా, తగన్ = ఒప్పుచుండఁగా; కేళికళాభిరాముఁడై = క్రీడాకళ

యందు మిక్కిలి యిష్టము కలవాఁడై; రైవతకాద్రికిన్ = రైవతకపర్వత మునకు; ఏఁగెన్.

క. నగధరునివెంట నడిచిరి
మిగులం గైసేసి యఁటఁ దమిం గస్తూరీ
భుగభుగలు నుదిగిబంగరు
నిగనిగ నెఱియుయుండె ఱవలు నెఱియుం దెఱినల్. 94

టీక. తెఱివల్ = (రుక్మిణీదేవి మున్నగు) కాంతలు ; కస్తూరీభుగ భుగలుల్ = కస్తూరియొక్క భుగభుగమను పరిమళములును; ఉదిరి...రవలు - ఉదిరిబంగరు = పుటము పెట్టిన (అపరంజి) బంగారుయొక్క ; నిగనిగ = నిగ నిగమను కాంతి గల; నెఱియండెరవలు = చక్కని యందెలయొక్క ధ్వనులు; నెఱియల్ = నిండఁగా - వ్యాపింపఁగా; అఁటల్ ; తమిల్ = మక్కువతో మిగుల్, గైసేసి = ఎక్కువగా అలంకరించుకొని ; నగధరునివెంటల్ = గోవర్ధనధారి యగు శ్రీకృష్ణునివెనుకనే; నడిచిరి. అలం. ఉదాత్తము.

చ. పురజను లింపునం గనఁగఁ బొంతల రుక్మిణి సత్యభామయుం
దొరయఁగఁ దక్కినార్వురను దోఁ జన నావెనుకం బదా
ఱువే, ల్తరుణులు గొల్చి రాఁగఁ బ్రమదంబునఁ గృష్ణుఁడు
వట్టివేళ్లచ, ప్పరములనీడ నే యరిగెఁ బట్టిన కానుక లెల్లఁ
జూచుచున్. 95

టీక. ఇంపునన్, కనఁగన్ = వేడుకతోఁజూడఁగా; పొంతలన్ = పార్శ్వములందు; దొరయఁగన్ = అంటుకొని రాఁగా-ఒరయించు రాఁగా;- లేదా సమానముగా నడచుచు రాఁగా యనియుఁ జెప్పవచ్చును. తక్కినార్వురును=మిగిలిన యాఱుగురు మహిషులును - భద్ర-జాంబవతి - మిత్రవింద-కుబ్జ- మున్నగువారు; తోన్, చనన్-తనతోడ వెంట రాఁగా; కృష్ణుఁడు; (కర్త); ప్రమదంబునన్ = సంతోషముతో; వట్టివేళ్లచప్పరములనీడనే = వట్టి

వేళ్లతో వేసిన పందిళ్లక్రిందనుండియే; పట్టిన కానుకలు ఎల్లన్ = తనకు సమర్పించిన కానుకల నన్నింటిని; చూచుచున్; అరిగెన్.

క. ఆగతి నరిగి సమస్తజ
నాగతి శైవతకగిరిమహామహలీలా
భోగము కన్నులపండువ
యై గాఢకుతూహలంబు నడరంజేయన్. 96

టీక. ఆగతిన్, అరిగి=అరీతిని పోయి; సమస్తజనాగతిన్ = జనులందఱును వచ్చుటచేత; శైవత...భోగము = శైవతకపర్వతముయొక్క మహోత్సవపుగొప్ప విలాసము; కన్నులపండువయై = చూడ వైభవముగా నుండి; గాఢకుతూహలంబున్ = ఎక్కువైన సంతోషమును; అడరంజేయన్ = అతిశయింపఁజేయఁగా; అరిగి=వెళ్లి.

ఉ. మున్నతిభక్తిఁ బూజలు సమున్నతిఁ దా నొనరించి యాత్మ
యో, షిన్నికరంబులం బిదప సేవలొనర్పఁగఁ జేయుచుండె
నం,త న్నవరత్న హేమరచితంబగు పల్లకి నెక్కి వేడ్కఁ దా
నన్నలు రామకృష్ణులు రయమ్మున రమ్మని గారవింపఁగన్. 97

టీక. మున్ను=తొలుత; అతిభక్తిన్=మిక్కిలి భక్తితో; సమున్నతిన్=మిక్కిలి యతిశయముగా - మిక్కిలి గొప్పగా; తాను = శ్రీకృష్ణుఁడు; ఒనరించి=చేసి; ఆత్మయోషిన్నికరంబులన్ = తన భార్యలందఱును; సేవలు, ఒనర్పఁగన్ = సేవలు చేయఁగా - పూజింపఁగా; అంతన్ = అందఱు నా పర్వతమును బూజించినపిదప; నవరత్న హేమరచితంబు, అగు = నవరత్నములచేతను, బంగారుచేతను తయారుచేయఁబడిన; పల్లకిని; ఎక్కి; వేడ్కన్ = వేడుకతో; రాన్=రాఁగా - అన్నలు = అన్నలైన; రామకృష్ణులు; గారవింపఁగన్ =గౌరవింపఁగా - వాత్సల్యముతోఁ బిల్వగా; తర్వాతి పద్యముతో సమన్వయము.

క. చెలియలు సుభద్ర వచ్చె
నెలియలు వేయాఱులు నిరుచెంతలఁ గొలువఁ
దొలకరిమెఱుపో యిది యని
తొలకరిదొరబిడ్డ వెఱఁగుతోడం జూడన్. 98

టీక. చెలియలు = చెల్లెలు; చెలియలు = చెలికత్తెలు; వేయాఱులు = ఆఱువేలమంది; ఇరుచెంతలన్ = రెండుప్రక్కలను; కొలువన్ = సేవింపఁగా; ఇది = ఈమె సుభద్ర; తొలకరిమెఱుపో, అని = తొలకరియందలి మెఱుపాయేమి? అని యనుకొని; తొలకరిదొరబిడ్డ = తొలకరికి ప్రభువగు ఇంద్రుని కుమారుఁడగు నర్జునుఁడు; వెఱఁగుతోడన్ = ఆశ్చర్యముతో; చూడన్ = చూడఁగా; వచ్చెన్. అలం. ఉత్ప్రేక్ష, యమకము.

ఉ. యావతచూలికాభరణ మప్పుడు కొందఱుబోట్లు ముంగలన్
రైవతకోత్సవాగతజనంబు బరాబరి సేయుచుండఁ ద
ద్రైవత కర్చనానతు లతిప్రముదంబునఁ జేసెఁ బైపయిం
ద్రైవతరాజనందను ధనంజయునిం బతిగాఁ దలంచుచున్. 99

టీక. యావతచూలికాభరణము = యువతీసమూహమునకు చూడామణి యగు సుభద్ర; కొందఱు; బోట్లు = చెలికత్తెలు; ముందరన్ = ఎదుట; రైవతకోత్సవాగతజనంబున్ = రైవతకపర్వతముయొక్క ఉత్సవమును జూడ వచ్చినజనసమూహమును; బరాబరి చేయుచుండన్ = (దారికొఱకు) దూరముగాఁ దొలఁగఁ ద్రోయుచుండఁగా; పైపయిన్ = మీఁదుమీదుఁగా - తన కోరికలు ఎక్కువగుచుండఁగా ననుట. రైవతరాజనందనున్ = ఇంద్రుని పుత్రుఁడగు; ధనంజయునిన్ = అర్జునుని; పతిగాన్ = భర్త యగునట్లుగా; తలంచుచున్ = మనస్సులో ఎంచుచు; అద్దేవతకున్ = ఆరైవతకాద్రిదేవతకు; అతిప్రమదంబునన్ = మిక్కిలి సంతోషముతో; అర్చనా, నతులు = పూజా, నమస్కారములను; చేసెన్.

తే. ఈకరణిఁ బూజ లొనరించి యిష్టసఖులఁ
గూడి యగ్గిరికందరాకూటతటవి
నోదవైఖరు లెల్లఁ గన్గొనుచు సరస
గోష్ఠి నుండెడు పద్మరాగోష్ఠిఁ జూచి. 100

టీక. ఈ కరణిఁ = ఈరీతిని; ఇష్టసఖులఁగూడి; తన యనుఁగుచెలి కత్తెలతోఁ గలసి; అగ్గిరి...వైఖరులు-అగ్గిరి = ఆకొండయొక్క; కందరా = గుహాలయందును; కూట = శిఖరములందును; తట = చఱియలయందును;(గల); వినోదవైఖరులు = వింత పద్ధతులు; ఎల్లఁ = అన్నియును; కన్గొనుచుఁ = చూచుచు; సరసగోష్ఠిఁ = సరసప్రసంగమున; పద్మరాగోష్ఠిఁ = కెంపువంటి మేదవి గల యాసుభద్రను; చూచి. తర్వాతి పద్యముతో నన్వయము.

క. మును విన్నది తా నప్పుడు
గనుఁగొన్నది యొక్కతీరుగాఁ దార్కాణై
పెనఁగొన్న మహాశ్చర్యం
బున నన్నరుఁ డిట్టు లనుచుఁ బొగడం దొడఁగెన్. 101

టీక. అన్నరుఁడు = ఆ యర్జునుఁడు; మును విన్నది = ఇదివఱలో తా నామెంగూర్చి విన్న వృత్తాంతము; అప్పుడు; తాఁ, కనుగొన్నది = తానప్పుడు కన్నులారఁ జూచినదియు; ఒక్కతీరుగాఁ = ఒకే విధముగా-భేదము లేక-తూ-చా తప్పకుండ; తార్కాణై = నిదర్శనమై: పెనగొన్న = పెనవైచుకొన్నట్టి; మహాశ్చర్యంబునఁ = గొప్ప యాశ్చర్యముతో; ఇట్టులనుచుఁ = ఈవిధముగా; పొగడందొడఁగెఁ = కొనియాడసాగెను.

ఉ. 'చూడమె దేవకాంతల శోభనకాంతివిలాసవైఖరుల్?
చూడమె నాగకన్యకల [1]లోకమనోహరరూపసంపదల్?

---

1. సుందరరూపమనోహరాంగముల్.

చూడమె మర్త్యకామినులసోయగముం దమకంబు పెల్లు తీ
పాడఁగ?దీనివంటియొఱపైన మిటారినిఁ జూడ [1]మొదులన్.

టీక. దేవతాసతుల = దేవతాస్త్రీలయొక్క; శోభనకాంతవిలాసవైఖరుల్ = మంగళకరములగుచు మనోహరములగు విలాసముల తీరులు; చూడమె?= చూడలేదా? నాగ.....సంపదల్ = (పాతాళములోని) నాగకన్యకలయొక్క లోకమోహనకరములగు రూపము పెంపును; చూడమె? = చూడలేదా? మర్త్యభామినులసోయగమున్ =మనుష్యకాంతలఅందమును; చూడమె?= చూడలేదా? తమకంబుపెల్లు = మోహాతిశయము; తీపారఁగన్ = మాధుర్యమును బుట్టించునట్లుగా; దీనివంటి యొఱపైన మిటారినిన్ = ఈ సుభద్రవంటి యందకత్తెయగు నీటులాడిని; ఎందులన్ = ఎక్కడను; చూడము = చూడలేము. ఈమె త్రిలోకసుందరీమణుల నతిక్రమించిన యందకత్తె యని భావము.

క. చెక్కులజిగి చనుగుబ్బల
చక్కఁదనము మొగము తేటజడతీ రౌరా!
చొక్కమగు దీనిఁ జూచినఁ
జొక్కమనంగూడ [2]దెట్టి సుజ్ఞానులకున్. 103

టీక. చెక్కులజిగి = చెక్కిళుల కాంతి; చొక్కము, అగున్ = మిక్కిలి నాణెమైయుండును; మోహమును గలిగించుననియు నర్థాంతరము. దీనిన్, చూచినన్ = ఈమెను జూచినచో; ఎట్టిసుజ్ఞానులకున్ = ఎటువంటి గొప్ప జ్ఞానము కలవానికిని గూడ; 'చొక్కము' = (మేము) మోహముచెందము - (మేము ఇష్టపడము); అనన్, కూడదు=అని చెప్పసాధ్యముకాదు.

ఆలం. యమకము.

ఉ. కన్నులు దీర్ఘముల్; నగుమొగం బవురా! తలకట్టు తమ్మిపూ
పున్నమచందమామలకుఁ; బొక్కిలిచక్కఁదనంబుఁ జెప్పఁగా

---

1. మొందునున్. 2. కమనఁ.

నున్న దె? మేలుబంతులు పయోధరముల్; ఱుతీ కౌను సున్న యా, నెన్నిక కెక్కు వ్రాఁతఫల మివ్వరవర్ణినికి న్ని జంబుగన్.

టీక. దీర్ఘముల్ = సొగసైనవి; తమ్మి..... మామలకుక్ = పద్మ మునకును, పున్నమనాఁటి చంద్రునకుఁ; తలకట్టు = శిరస్సు - అనఁగా వాని కంటె మేల్మైనదనుట; పొక్కిటిచక్కఁదనంబు = నాభియందము; చెప్పఁగా నున్నదె? = చెప్ప వీలగునా? - కాదనుట. ఆమెబొడ్డు మిక్కిలి యందముగా నున్నదనుట. పయోధరముల్ = స్తనములు; మేలుబంతులు = చక్కని చెండ్లు; ఱుతీ = ఇఁకనో; కౌను = నడుము; సున్న = శూన్యము ఇవ్వరవర్ణినికిక్ = ఈ యంత్తమురాలగు యంపతికి; వ్రాఁతఫలము = బ్రహ్మ వ్రాసిన లిపియొక్క ఫలము; ఎన్నికకుక్ ఎక్కుక్ = మెచ్చుకొనఁదగినది.

విశే. 'వరవర్ణిని' అనఁగా శ్రేష్ఠములగు వర్ణములు - అక్షరములు కల దగుటచే వ్రాఁతఫలమనఁగా అక్షరములు వ్రాయంటయొక్క ఫలము ప్రశంస నీయమనియం నర్థాంకరమును గ్రహింపఁదగును. ఎట్లనఁగా - ఈమె స్వకూ పము దీర్ఘములు, తలకట్టు, పొక్కిలి, గుండ్రమైన యక్షరముల వరుసలు (అక్షరముల పంక్తులు), సున్న అను గుణితమగుచున్నదనియం, వీనితోఁగూడిన వ్రాత ప్రయోజనకారియే అనియు. చమత్కారము.

తే. భ్రమరకమనోహారం బౌటఁ బద్మ మగునఁ;
తారకాహృద్య మగుట సుధానిధి యగుఁ;
రెంటిజగడాలు మోమున నంటి [1]యుంట
నబ్జముఖి యంట లెస్స యీ యలరుఁబోఁడి. 105

టీక. ఈ యలరుఁబోఁడి = పూవువంటి మేను గల యీ సుభద్ర; అబ్జముఖి = పద్మమువంటి ముఖము కలది - చంద్రునివంటి ముఖముకలది

1. యుంనికి.

యును (అబ్జమనఁగా నీటఁబుట్టునది; అది పద్మము అగును. అబ్జుఁడు - నీటఁ బుట్టినవాఁడు చంద్రుఁడగును.) అంట. లెస్స = అని పలుకుట ఉచితము. ఎట్లనఁగా - భ్రమరకమనోహరంబు = ముంగురులచే అందమైనది - (పద్మపక్షమున - తుమ్మెదలచే మనోహరమైనది) కౌటఁ = అగుటచే; పద్మము; అగును. తారకాహృద్యము = కనుపాపలచే మనోహరమైనది. (నక్షత్రములకు మనోహరమని చంద్రునిపక్షమున నర్థము.) అగుటఁ = అగుటచేత; సుధానిధియగుఁ = చంద్రుఁడగును. పరస్పరవిరుద్ధములగు వస్తువుల గుణము లీమె ముఖమున ఉన్నవని భావము. రెంటి జగడాలు = రెండిటియొక్క గొప్పకాంతులు. రెండిటి పోరాటములును. [అనఁగా ఈమెముఖమునకు 'నేను సరియగుదును; నేను సరియగుదును' అని పద్మ, చంద్రులు జగడములాడుచుండిరని భావము.] మోమునఁ = ఈ ముఖమునందు; అంటియుంటఁ = తగిలియున్నందున—ఈమె 'అబ్జముఖి' యంట లెస్స యని భావము.

సీ. థారాధరము వెన్నుఁ దన్ని పుట్టినచాయ
నున్నది బింబాధగోష్ఠివేణి ;
జక్కవకవ మొమ్ము క్రొక్కి నిల్చినజాడ
నున్న వీ నవలాపయోధరములు;
చిన్న ప్రాయపులేఁడిఁ జెవులు పట్టాడించు
గతి నున్న దీరామకన్నుదోయి;
నల్లచీకుల[1]బారు నడుము దాఁకినవీఁక
నున్న దీచెలువంపుఁగన్నెయూరు;
తే. విపులపులినంబు వెన్కకు వీఁగ నొత్తు
నందమున నున్న దీ మందయానపిఱుఁద;

---

1. చాలు

దీని కెన దైనలతకూనఁ గాన మా ము
నోజవ జ్రాంగి యాజగన్మోహనాంగి. 106

టీక. ఈ బింబాధరోష్ఠి వేణి = దొండపండు వలె నెఱ్ఱనైన పెదవి గల యా యందకత్తెయొక్క జడ; ధారాధరము వెన్నుదన్ని = మేఘము యొక్క వెనుకను దాని చెల్లెలిగాఁ బుట్టినట్లు ఉన్నది. జడ వెన్ను నంటియే యుండుటవలన - వెన్ను నంటుకొనియే పుట్టినదో యన్నట్లున్నదని అర్థాంతరము. జడకును మేఘమునకును నలుపునుబట్టి సామ్య మిచటఁ జెప్పఁబడినది. ఈ నవలాపయోధరములు = ఈ యువతియొక్క స్తనములు; జక్కవ . . జాడన్ = చక్రవాకమిథునముయొక్క యొమ్ములొక్కి వుట్టినట్లు; ఉన్నవి; (సౌందర్యమునగు పోరున) చక్రవాకమిథునము నడుగునఁ బడవేసి, వాని గుండెలపైఁ గూరుచున్నట్లు - వానిని దిరస్కరించుచున్నట్లు ఉన్నవని భావము. కుచములు యొమ్ముపై నుండునుగనుక జక్కవకవయే యామెయొమ్ములొక్కి, నిలిచి స్తనములుగా మాఱి యున్నదా? అన్నట్లున్నదనియు నుత్ప్రేక్ష. గుండ్రదనమున చక్రవాకములకును పయోధరములకును (స్తనములకును) సామ్యము. ఈ రామకన్నుదోయి = ఈ యందకత్తెయొక్క నేత్రద్వయము; చిన్ని . . . . . గతిన్ = చిన్న జింకను చెవులుపట్టుకొని ఆడించినట్లు - లోకువ చేసికొన్నట్లు; ఉన్నది; అనఁగా కన్నులు చెవులపర్యంతము వ్యాపించి యుండునవిగనుక, లేఁడిపిల్ల చెవులను బట్టుకొని యున్నట్లున్నదనియుఁ జెప్పవచ్చును. ఆమెకన్నులు జింకకన్నులవలె అందమై యున్నవనుట. ఈ చెలువంపుఁగన్నెయారు = అందకత్తెయగు నీ సుభద్రయొక్క నూఁగారు: నల్ల . . . నున్నది = నల్లచీమల చాలును మధ్యభాగమున (నడుమున) - మొలకట్టులో చేయి వైచిపోట్లాటకుఁ బిలిచి లాగినట్లు ఉన్నదనుట; నల్లచీమలబారే నడుము నంటి ప్రాఁకుచున్నదో యనున ట్లున్నదనియు గ్రహింపనగును. ఆమె రోమావళి నల్లచీమలబారతో సరిపోలుచున్నదని యర్థము. ఈ మందయానపిఱుదు = మెల్లని

నడక గల యీ యందకత్తెకటిభాగము; విపులపులినంబుఁ = పెద్ద యిసుక తిన్నెను; వెనుకకుఁ; వీఁగనొత్తునందమునఁ = వెనుకకు గెంటుచున్న విధమున; ఉన్నది; - వెనుకకుఁ ద్రోయంచున్నదనుటఁబట్టి తిరస్కరించుచున్నదని తెలియుచున్నది. పిఱుదు వెనుకభాగమున నుండునది గనుక - ఇసుకతిన్నెయే వెనుక నంటుకొని యున్నదో అనునట్లున్నదనుట. (పులినములకును, పిఱుదులకును బోలిక ప్రసిద్ధము.) దీనికిఁ = ఈ సుభద్రకు; ఎనయైన=సమానమైన; లత కూనఁ = లేఁదీగవంటి శరీరముగల యువతిని; కానము = చూడఁజాలము; ఈ జగన్మోహనాంగి = లోకములను మోహింపఁజేయు నవయవములు కల యీ యువతి; ఆ మనోజవజ్రాంగి=ప్రసిద్ధుఁడగు మన్మథుని వజ్రమయకవచమయినది. కవచమును ధరించినవాని నెవ్వరెదుర్కొనియు జయింపఁజాలన ట్లీమెను గనిన వారు ముగ్ధులుకాక తప్పరని భావము.

అలం. ఉపమ, ఉత్ప్రేక్ష, శ్లేష,అనుప్రాసము.

క. సైకము నడుము; విలాసర
సైకము [1]నెమ్మొగము; దీనిమృదుమధురో
క్తుల్ సైకముఁ దెగడుఁ; న్నవలా
సైకములో నెల్ల మేలుబం తిది బళిరా! 107

టీక. నడుము; సైకము = సన్ననిది. నెమ్మొగము=గుండ్రనిముఖము; విలాసరసైకము = శృంగారరసము ముఖ్యముగాఁ గలది; దీని మృదుమధురోక్తుల్ = మధురములై ముద్దుగా నుండు నీమెమాటలు; సైకమున్ = పిక (కోకిల) సమూహమును నిందించును - అతిక్రమించును. బళిరా! = మేలు! ఇది=ఈమె; నవసైకములోన్ = స్త్రీలనెడిధనములో; మేలుబంతి=మిక్కిలి విలువైనది. అలం. ఉపమ, యమకము.

---

1. నెమ్మోము.

ఉ. ఇ త్తరళాక్షీ మేనిజిగి యేలిక మేలిక డానివైఁడి; కీ
గు త్తపుగుబ్బలాఁడిజడకూఁకటి చీఁకటిమూలదుంప; కీ
పు త్తడిబొమ్మకన్నుఁగవ పోలిక వాలికగండుమీాల; కీ
బి త్తరిముద్దునెమ్మొగము పిన్నమ పున్నమచందమామకున్.

టీక. మేలికడానివైఁడికిన్ = కుందనపు మెఱుఁగుబంగారమునకు; ఇత్తరళాక్షి మేనిజిగి=చలించు కన్నులు గల యీ సుభద్రయొక్క దేహకాంతి; ఏలిక = ప్రభువు; ఈమెశరీరకాంతి కా బంగారుకాంతి తీసికట్టనుట. (వైఁడి కాఁబట్టి దానికిది 'ప్రభువు'అనుచు 'ఏలిక'పదము వాడఁబడినది) చీఁకటిమూల దుంపకున్ = చీఁకటి పుట్టుటకు మూలమగు దుంపకు; ఈ గుత్తపుగుబ్బలాఁడి జడ=గుత్తముగానున్న కుచములుగల యీ యువతి జడ; కూఁకటి = తల్లివేరు. జడ చీఁకటివలె నల్లగా నున్నదనుట. (మూలదుంప కాఁబట్టి దానికిని తల్లివేరని 'కూఁకటి'పదము వాడఁబడినది.) వాలికగండుమీాలకున్ = నిడువలగు మగ చేపలకు; పుత్తడిబొమ్మకన్నుఁగవ = బంగారుబొమ్మయగు సుభద్ర రెండు కన్నులును; పోలిక=సాటి; పున్నమచందమామకున్ = పౌర్ణమినాఁటి చంద్రునకు; ఈ బిత్తఱిముద్దునెమ్మొగము=ఈ యందకత్తెయొక్క ముద్దులొలుకు ముఖము; పిన్నమ = పినతల్లి - పోలునదనుట. [పినతల్లిని, మేనమామను బోలుట లోక సహజము. కావున ముఖమునే చంద్రుఁడు పోలియున్నాఁడని భావము. మఱియు పిన్నమ్మ - చిన్నమ్మ - అనఁగా మహాలక్ష్మి; కావున ఈమెముఖము పున్నమచంద్రునియొక్కసిరి-అనఁగా-శోభ యనియం విశేషార్థము.

అలం. ఉపమ, అనుప్రాసము.

తే. కామినీమణినిడువాలుఁగన్నుఁగవకు
నెన్నికకు రాని తొగతేకు లీడు [1]సేత
తగదు [2]తగ; దీక నలినపత్రంబులందు
నీ డగునొ యేమొ నూట వేయింట నొకటి. 103

---

1. సేయ. 2. గామఱి.

టీక. కామినీ...గవకుఁ = అందకత్తెలలో మిన్నయగు సుభద్ర యొక్క పొడవులై వాలికలైన రెండు కన్నులకును; ఎన్నికకురాని = లెక్కలోనికి రానట్టి - ఈడుచేయఁదగినవిగా లెక్కింపరానట్టి. [ఎన్నిక యనఁగా లెక్క; సహస్రపత్రములు; శతపత్రములు ననుశేకులలెక్కతోఁ గూడిన తామరపూవులు కలవు; కాని కలువలలో నట్టి లెక్క లేదని గూఢార్థము.] తొగజేకులు = కలువపూవుజేకులు; ఈడునేఁత=సరిపోల్చుట; తగదు, తగదు= ఎంతమాత్రము తగదు; ఇఁకన్; నలినపత్త్రంబులందున్ = తామరజేకులందు; నూట...నొకటి = నూఱుటిలోను, వేయిటిలోను (మిక్కిలి స్వల్పముగా) నొక్కడో యొకటి; (అనఁగా శతపత్రకమలము, సహస్రదళకమలము ననుట) ఈడు, అగునేమొ! = సాటియైనఁ గావచ్చునేమో! అలం. కావ్యలింగము. సుభద్రకన్నులఁగవ కమలదళములఁబోలియుండునని భావము.

క. మహిలో సరి గలదా యీ
మహిలో త్తంసంబు మేని మహిమకుఁ? దెలియన్
మిహికుందనపుసలాకన్
మిహికాకరరేఖమించు మించుక మించున్. 110

టీక. ఈ, మహిలోత్తంసంబుమేనిమహిమకున్ = స్త్రీలలో ఉత్తమురాలగు నీ సుభద్రయొక్క, శరీరసౌందర్యమునకు; తెలియన్ = తెలిసికొనఁగా- ఆలోచింపఁగా ననుట; సరికలదా? = లేదనుట. మిహికుందనపుసలాకన్ = శ్రేష్ఠమైన బంగారుకణికను; మిహికాకరరేఖమించున్ = మంచు కిరణములయందుఁ గల చంద్రరేఖయొక్క కాంతిని; మించుక = మెఱుపును; మించున్ = అతిశయించును. అలం. యమకము. అపహ్నుతి.

సీ. కలిగెఁబో యీ యింతికులుకుగుబ్బలఁ జూడ
శీతశైలాదుల సేవఫలము;

కలిగెఁబో యీ నాతివళుల యందముఁ జూడ
గంగాతరంగముల్ గన్నఫలము;
కలిగెఁబో యీ రామకనుబొమ లూనాడంగ
మును ధనుష్కోటిలో మునుఁగు ఫలము;
కలిగెఁబో యీ భామకటివిలాసముఁ జూడ
భూప్రదక్షిణము సల్పుటకు ఫలము;
తే. తోడుతోడనె యిటులు చేకూడవలదె?
తన్వి దీఱంగ నింక నీతన్విఁ గూడి
సరససంభోగసల్లాపసరణిఁ దేలు
నాఁడు గా ఫలియించుట నాతపంబు.' 111

టీక. శీతశైలాముల సేవఫలము = హిమవంతము మున్నగు పర్వత ములను సేనించినందుల కయిన ఫలముగా; ఈ యింతి కలికిగుబ్బల్ = ఈ యింపతియొక్క చక్కని చన్నులను; చూడ, కలిగెఁబో=చూచుభాగ్యము కలిగియుండవలెను. అనఁగా తాను తీర్థయాత్రలకుఁబోయి హిమాలయము మున్నగు కొండలను దర్శించినందుననే వానింబోలు నీమెస్తనములను గాంచు భాగ్యము కలిగినదనుట. (కొండలతో స్తనముల కిట సామ్యము) గంగా... ఫలము=గంగానదిలోని తరంగములను జూచినందువల్లఁ గలిగిన ఫలముగా; ఈ నాతివళులయందము = ఈ యందకత్తెయొక్క కడుపుమోఁదిమడతలను; చూడ, కలిగెఁబో=చూచు భాగ్య మబ్బి యుండవలెను; (అలతో వళులకు పోలిక.) మును = తొల్లి; ధనుష్కోటిలో మునుఁగు ఫలము = ధనుష్కోటి తీర్థమునందు స్నానముచేయుంటకు ఫలమయి; ఈ రామకనుబొమల్ = ఈ అందకత్తెయొక్క కనుబొమలను; చూడ, కలిగెఁబో = చూడఁగా సంభవించి యుండవలెను. భూప్రదక్షిణము = భూమిని చుట్టి వచ్చుట; సల్పుటకు, ఫలంబు = చేయుంటకు ఫలముగా; ఈ భామకటివిలాసము = ఈ యింపతి

పిఱుదులచక్కఁదనమును; చూడక, కలిగెఁబో = చూచు భాగ్యమబ్బి యుండ వలెను. (పిఱుదులు భూమండలమునకుఁ బోల్పఁబడినవి.) తోడుతోడనె = వెంటవెంటనే - [చేసిన పుణ్యకార్యమున కగు ఫలము వెంటనే యనుట.] ఇటులు= ఈ రీతిని; చేకూరవలదె? = లభింపవలదా? తన్వి తీఱంగక =తనివితీఱినట్లుగా- తృప్తితీఱినట్లుగా; ఇంకక = ఇఁకమీఁద; ఈ తన్విఁగూడి = ఈ యువతితోఁ గలిసి; సరస.....సరణిక = రసవంతములగు సంభోగ, సల్లాపముల పద్ధతిలో; తేలునాఁడుగా = తేలియున్నప్పుడే గదా; నాతపంబు=నా తపస్సు; ఫలియించుట = నెఱవేఱినట్లగునని భావము. [ఈ రమణియొక్క వివిధావయవముల దర్శనమే తన తీర్థసేవాదులకు ఫలమనియు, ఈమెతోడి సంభోగమే తన తపఃఫలమనియు, అది యెన్నటికి లభించునో తెలియదనియు భావము.]

క. అని కొనియాడుచు నుండఁగ
వనితామణి నంత నుత్సవము చేసి పురం
బున కన్పుచు మాయామునిఁ
గనుఁగొని యా హలి నితాంతకౌతూహలియై. 112

టీక. అని = ఈరీతిని; కొనియాడుచునుండఁగ = పొగడుచుండఁగా; (అర్జునుఁడని యభిప్రాయము); అంతక = పిదప; ఉత్సవముచేసి = రైవత కోత్సవమును ముగించి; వనితామణిక = సుభద్రను; పురంబునకుఁగ = ద్వారకకు; అన్పుచుఁ = పంపుచు; ఆ హలి = ప్రసిద్ధుఁడగు బలరాముఁడు; మాయామునిక = కపటసన్న్యాసిని - అర్జునుని; కనుగొని = చూచి; నితాంతకౌతూహలియై = ఎక్కువ సంతోషము కలవాఁడై.

తే. అతని నుత్తమయతి[1]యకా మతిఁ దలంచి
వినయమునఁ జేరి సాష్టాంగవినతిఁ జేసి

---

1. గాఁగ.

'స్వాము లెందుండి యిచటికి వచ్చినారు
తీర్థయాత్రగ? నది యొల్లఁ దెల్పుఁ' డనిన. 113

టీక. అతనిన్ = ఆ యగ్గనుని; ఉత్తమమునియగ్గన్ = నిజమైన సన్న్యాసియే యని; మదిన్ = మనస్సులో; సాష్టాంగవినతిచేసి = సాష్టాంగ నమస్కారమొనరించి; స్వాములు = స్వాములవారు - తమరు; ఎందుండి = ఎక్కడినుండి.

క. హిమశైలసేతువుల ము
ధ్యమునం గల నదులు నిధులు సాశ్రమములుఁ దీ
ర్థములుం దాఁ గనుఁగొన్నవి
క్రమమునఁ దెలుపం బ్రమోదరసపరవశుఁడై. 114

టీక. హిమ...గల = హిమాలయమునకును, సేతువునకును నడుమనున్న; నిధులు = జ్ఞానులు; ఆశ్రమములున్ = మునుల నివాసములును; తీర్థములున్ = పవిత్రతీర్థప్రదేశములును; కనుగొన్నవి = చూచినవి; క్రమమునఁ దెలుపన్ = వరుసగాఁ దెలియఁజేయఁగా; ప్రమోదరసపరవశుఁడై = సంతోషరస (పాన) మున నొడలు తెలియనివాఁడై - మిగుల సంతోషించినవాఁడై అనుట.

ము. 'కలిగెన్ భాగ్యవశంబునం గనుఁగొనంగా మిమ్ము; మమ్ముం
గృతా, ర్థులఁగాఁ జేయఁగ నాత్మలోఁ దలఁచి చాతుర్హాస్య
మిచ్చోటనే, సలుపంగా వలె స్వామివా' రని నమస్కా
రంబు గావించి ప్రాఁ,జలిరొ వేఁడిన సమ్మతించెఁ గుహానా
న్న్యాసి యుల్లాసియై. 115

టీక. భాగ్యవశంబునన్ = మా యదృష్టవశమున; మిమ్మున్, కనుఁగొనంగాన్, కలిగెను = మిమ్ము సందర్శించుట జరిగెను - మీదర్శనభాగ్యము లభించెననుట. స్వామివారు = తాము; మమ్మున్, కృతార్థులఁగాన్, చేయఁ

గ్గ = మమ్ము సఫలమనోరథుల నొనర్చుటకయి; ఆత్మలోఁ = మనస్సులో; తలఁచి = ఎంచి - నిశ్చయించి; ఇచ్చోటనే = ఇక్కడనే; చాతుర్మాస్యము = చాతుర్మాస్యమను వ్రతమును [ఆషాఢశుద్ధము మొదలు కార్తికశుద్ధమువఱికును నాలుగు నెలలు సన్న్యాసులు చేసెడి యొకానొక వ్రతమునకు చాతుర్మాస్య మని పేరు] సలుపంగా వలెఁ = చేయవలెను. నమస్కారంబు, కావించి; ప్రాంజలియై = చేతులు జోడించినవాఁడై; వేఁడినఁ = ప్రార్థింపఁగా; కుహనా సన్న్యాసి = కపటసన్న్యాసి యగు నర్జునుఁడు; ఉల్లాసియై = సంతోషించిన వాఁడై; సమ్మతించెఁ = అంగీకరించెను.

తే చెలువనేత్రవిలాసంబు చెవులు సోఁక
బాలకుచలీల యెదఁ [1]జాలఁ బట్టి క్రాలఁ
గలికి నెఱివేణి చెలువంబు కాళ్లఁ బెనఁగ
నవలఁ జోలేక నిలిచె నయ్యర్జునుండు. 116

టీక. చెలువనేత్రవిలాసంబు = సుభద్రకన్నుల చెలువము; చెవుల సోఁకఁ = చెవులకు వినఁబడఁగా - [తన్నుపోనీక పట్టుకొనుటకై చెవులు పట్టు కొనఁగా - అని అర్థాంతరము. ఆమె కన్నులు ఆకర్ణవ్యాప్తములని యామె విశాలనేత్రత స్పష్టము.] బాలకుచలీల = ఆ బాలికయొక్క గుబ్బలయందము; ఎదఁ = హృదయమున; చాలఁ; పట్టి=హత్తి; క్రాలఁ = ప్రకాశింపఁగా - [అతనిని పోనీక ఱొమ్మును అడ్డఁగాననియు, మనస్సును మిక్కుటముగా ఆకర్షించి యొప్పఁగా ననియు నర్థములు. కుచభారము ఆమెవక్షఃస్థలమును కుదురు నిండునట్లాకర్షించెనని భావము.] కలికి.....చెలువంబు = ఆ బాలయొక్క రమ్యమైన జడచక్కఁదనము; కాళ్లఁ, పెనఁగఁ = కాళ్లకుఁబెనవేసినట్లుండఁగా, [అతనిని పోనీక కాళ్లను కట్టివేసినట్లున్నదనుట - ఆమెజడ కాళ్ల మడిమలవఱి

---

1. బట్టఁజాలకలర.

కును ప్రేలాడుచు నామె యందమును చాటుచున్నదని భావము.] అయ్యుర్జు నుండు; ఆవలన్, పోలేక = వేఱొకయెడకు పోలేక; నిల్చెన్.

అలం. హేతువు.

క. సీరియు నిటు లా శౌనా
సీరియు ననోన్యసూ క్తి[1]సితమానసులై
పోరాని కూర్మి నుండఁగ
నా రామునికడకు నంత హరి సనుదెంచెన్. 117

టీక. సీరియన్ = బలరాముఁడును; శౌనాసీరియున్ = ఇంద్రుని పుత్రుఁడగు నర్జునుఁడును; అన్యోన్యసూ క్తిసితమానసులై = పరస్పరసంభాషణల చేత కట్టఁబడిన (ఆకర్షింపఁబడిన) మనస్సులు కలవారై; (పరస్పరజితమానసులై అనునపుడును - జయింపఁబడిన - ఆకర్షింపఁబడిన - మనస్సు కలవారై అని గ్రహింపవలెను.) పోరాని కూర్మిన్ = ఎడఁబాయ శక్యముకాని ప్రేమతో; ఉండఁగన్; హరి = శ్రీకృష్ణుఁడు; చనుదెంచెన్ = వచ్చెను.

క. చనుదెంచిన 'స్వాములకున్
[2]వినతి యొనర్పు' మని 'యిచట వీరల నిలువుం
డనినార; ముపవనంబున
నునిచి మన సుభద్ర సేవ కొనరుపు' మన్నన్. 118

టీక. చనుదెంచినన్ = రాఁగా; వినతి యొనర్పుమని = నమస్కరింపుమనిచెప్పి; ఇచటన్; వీరలన్ = ఈ స్వాములవారిని; నిలువుండు, అనినారము = నిలువవలెనని చెప్పి యున్నాము; ఉపవనంబునన్ = మన యుద్యాన వనమునందు; ఉనిచి = ఉంచి - బస యేర్పఱచి; మన, సుభద్రన్; సేవకున్, ఒనరుపుము = వీరి శుశ్రూషకు నియమింపుము; అన్నన్ = అని పలుకగా.

---

1. జిత. 2. వినయము గావింపు మి.

తే. 'వయసువారును జక్కనివారు వీరు;
మనసుమర్మంబు లేమియు మనకుఁ దెలిసి
యున్నయవి గావ్ర; సేవకు నునుపఁ దగునె
కన్నె నదియేమొ? తెలిసికొ!'మ్మన్న నతఁడు. 119

టీక. మనసు = మనోభావము; మర్మంబు = రహస్యము 'ఈతఁడు కపటసన్న్యాసి' యను భావమును శ్రీకృష్ణుఁడిప్పుడే సూచించుచున్నాఁడు; ఇట్టు చెప్పుట మున్ముందు ఆ తప్పును బలరాముని పైనే త్రోసివేయఁట కెత్తిన యొత్తని యూహింపనగును.

క. 'వీరు మహాత్ములు ఘను; లప
చారం బగు నిట్టులాడ; సంయములకు ముఁ
గోరిక వెలయఁగఁ గన్నలె
గారా శుశ్రూష సేయఁ గాఁ దగువారల్? 120

టీక. ఘనులు = గొప్పవారు; ఇట్టులు, ఆడఁ = ఇట్టి చెడ్డమాటలు పలికినచో; అపచారంబు, అగుఁ = తప్పగును; సంయములకుఁ = మునులకు; ముఁ = పూర్వము; కోరిక వెలయఁగఁ = తమ సంకల్పము ఫలించునట్లు; శుశ్రూష = పరిచర్య - సేవ.

ఉ. నెమ్మది సంశయింప కిది నీవొనరింపు' మటన్న 'నట్లె కా
ని'మ్మని యమ్మునిప్రవరుఁ గృష్ణుఁడు దోడ్కొని ద్వారకా
ప్రవేశమ్మొనరించి యంతిపురిఁ జయ్యనఁ జెల్లెలిఁ బిల్వ నంపి
రా,వమ్మ 'సుభద్ర! నీయభిమతార్థము లెల్ల ఫలించు నియ్యెడన్. 121

టీక. నెమ్మదిఁ = నిండు మనస్సులో; సంశయింపక = సందేహింపక; అమ్మునిప్రవరుఁ = ఆ మునిశ్రేష్ఠుని; చయ్యనఁ = వేగముగా; ఇయ్యెడఁ =

ఇప్పుడు; నీ యభిమతార్థములు, ఎల్లన్ = నీమనసులోని కోరిక లన్నియు; ఫలించున్ = నెఱవేఱును. (అర్జునునిపయి నీకుఁ గల ప్రేమ ఫలవంతమగునని భావము.)

శా. కామాదిస్ఫురణంబు లెల్ల నడఁగంగాఁ జేసి ధన్యాత్ములౌ
స్వాముల్ వీరలు; వీరి కింపొదవు సేవ గావింపు మెం
తో మోదంబున; నానతిచ్చి బలభద్రుండే నియోగించినాఁ;
డేమో చెప్పితి నంచు నుండెదవు సుమ్మీ! నీమదిన్ సోదరీ!'

టీక. సోదరీ! వీరల్ = ఈయన; కామాదిస్ఫురణంబులు, ఎల్లన్ = కామము మున్నగు నరిషడ్వర్గమొయొక్క ఉద్రేకముల నన్నింటిని; (కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము ననునవి అరిషడ్వర్గము.) మన్మథుఁడు మున్నగువారి ప్రకాశముల - కాంతుల - నన్నింటిని అని యర్థాంతరము. అనఁగా నీ యర్థాంతరమున నితఁడు మన్మథుఁడు, చంద్రుఁడు, వసంతుఁడు మున్నగువారికంటె గొప్ప అందము కలవాఁడని యర్థము. ధన్యాత్ములు, చౌ=కృతార్థులయినట్టి; స్వామున్ = సన్న్యాసులు; వీరిన్ = ఇంపు, ఒదవు తీన్ = ప్రీతి కలుగు విధముగా; ఎంతో, మోదంబునన్ = ఎంతయో సంతసమున; ఆనతిచ్చి = ఇట్లు చేయవలెనని యాజ్ఞ యిచ్చి; బలభద్రుండే = బలరాముఁడే; నియోగించినాఁడు = నియమించినాఁడు; నీమదిన్ = నీమనస్సులో; ఏమో, చెప్పితినంచు నుండెదవుసుమ్మీ! = నే నూఱకయే యిట్లు పల్కితినని అనుకొని యంపేక్షసేయరాదుసుమా!

క. అని తత్కన్యాంతఃపుర
వనవంజులకుంజసంజవనమునఁ గుహనా
మునిఁ నుండఁజేసి యలికెన్
నెనరు మదిం బొదల రుక్మిణీసత్యలతోన్. 123

టీక. అని = ఇట్లు చెప్పి; తత్ ...సంజవనమునక్ - తత్కన్యాంతఃపురవన = కన్యయగు నా సుభద్రయండు నంతఃపురముదగ్గఱి యండ్యానవనము నందలి; వంజులకుంజ = అశోకవృక్షములతోడి; సంజవనమునక్ = మేడయందు; కుహనాముని = కపటసన్న్యాసి యగు నర్జునుని; ఉండఁజేసి = ఉంచి; మదిన్ = మనస్సులో; నెనరు, పొదలన్ = సంతోషములు కలుగఁగా.

క. 'అతఁ డెవ్వఁ డెఱుఁగుదురే? మీ
మతిలోనన యుండనిండు; మనకుందనపుం
బ్రతిమ యగు సుభద్రకునై
యతివేషముఁ బూనియున్న యర్జునుఁడు సుఁడీ! 124

టీక. అతఁడు...దురే! = ఈ సన్న్యాసి యెవ్వఁడో మీకుఁ దెలి యునా? - అనుట. మీమతిలోనన = మీ మనస్సులోనే; ఉండనిండు = ఇత్తరులకుఁ, దెలుపకుఁడు అని అర్థము; మన కుందనపుం బ్రతిమ యగు=మన బంగారు బొమ్మ యైన; సుభద్రకునై = సుభద్రకొఱకై - సుభద్రను వివాహమాడుటకై యనుట.

క. తనమదిలో నితఁ డర్జునుఁ
డని తెలిసి సుభద్ర సేవ కధుగక యున్నం
జని మీ రతనికి భోజన
మొనరింతురు గాని యూరకుండెదరు సుఁడీ! 125

టీక. ఇతఁడు, అర్జునుఁడు; అని; సుభద్ర; తనమదిలోన్, తెలిసి = మనమనస్సులో గ్రహించినదై; సేవకున్; అరుగకయున్నన్ = వెళ్లకుండినచో; మీరు; చని = వెళ్లి; భోజనము, ఒనరింతురుగాక! = భోజనము పెట్టవలసి యుండును; ఊరకుండెదరుసుఁడీ! = ఉపేక్షించి యుండరాదు; గమనింపవలె ననుట.

ము. అతనిం బూజ లొనర్పుఁ డిప్పు' డని నెయ్యం బొప్ప
గోపాలుఁ డా,నతి యీ నర్మిలి మ్రొక్కి 'నిన్నుఁ గని
యెన్నాళ్లో కదా!' యంచు 'వ,చ్చితివా యన్న! కిరీట! కూర్మి
కలదా చెల్లెండ్రపై' నంచుఁ ద, త్సతు లేకాంతమునం
బ్రియోక్తులను బూజల్ చేసి వీడ్కొల్పినన్. 126

టీక. ఇప్పుడు; అతనిన్ ; పూజలొనర్పుఁడు = పూజింపుఁడు; నెయ్యంబు, ఒప్పన్ = ప్రీతి కలుగునట్లుగా; గోపాలుఁడు = శ్రీకృష్ణుఁడు; ఆనతియీన్ = ఆజ్ఞాపింపఁగా; అర్మిలిన్, మ్రొక్కి=ప్రీతితో నమస్కరించి; కని, ఎన్నాళ్లో గదా!=చూచి ఎన్నాళ్లాయెనో గదా! కిరీటి!=అర్జునా! కూర్మి కలదా చెల్లెండ్రపైన్? = చెల్లెండ్రమగు మామీఁద అభిమానమున్నదా? (అభిమానమే యుండిన ఇంతకాలము రాక ఉపేక్షించి యుండవనియుఁ, ఇప్పుడయినను మామీఁది యభిమానమునఁగాక సుభద్రపయిఁగల యనురాగము చేతనే వచ్చితివనియు భావము.) తత్సతులు = శ్రీకృష్ణుని భార్యలగు రుక్మిణీ సత్యభామలు; ఏకాంతమునన్ = రహస్యముగా; ప్రియోక్తులను = చమత్కారపుమాటలచే, పూజల్ చేసి = గౌరవించి; వీడ్కొల్పినన్ = పంపఁగా

అలం. లోకోక్తి.

తే. అన్నరుం డంత శ్రీకృష్ణుఁ డున్ననగరి
సరసఁ గన్నియరాణివాసమున నమరు
కేళివనిలోన నవరత్నకీలితంపు
బవిరిటాకులచిన్ని యుప్పరిగలోన. 127

టీక. అన్నరుండు = ఆ యర్జునుఁడు; అంతన్ = పిదప; నగరి సరసన్ =సౌధమునసమీపమున; కన్నియరాణివాసమునన్, అమరు=కన్యకాంతఃపురమున నున్న; కేళివనిలోనన్ = ఉద్యానవనములో; నవరత్న...ఉప్పరిగ

లోనక్ = వజ్ర, వైడూర్యాది నవ రత్నములు చెక్కిన చూరుపట్టెలు గల మేడయందు.

తే తెఱవ నెఱవంకబొమలును మెఱుఁగువాఁడి
చూపులును జూచి తనచేతిసూటి రోసి
య స్త్రసన్న్యాస మొనరించినట్టి సుమశ
రాసనుం డనఁ జెలిమిఁగాదియూస నుండె. 128

టీక. తెఱవ.....బొమలును = సుభద్రయొక్క అందమై వంగి యున్న కనుబొమ్మలను; మెఱుఁగువాఁడి చూపులును=ప్రకాశించుచున్న వాఁడి చూపులను; చూచి = నిదానించి చూచి; తన...రోసి=తన విలువిద్యయందలి నేర్పును నిందించుకొని; అస్త్రసన్న్యాసము, ఒనరించినట్టి = (సన్న్యాస మనఁగా విడుచుట) విల్లమ్ములను విడిచిపెట్టినట్టి; సుమశరాసనుఁడు, అనక్ = పూవిలుకాఁడగు మన్మథుఁడా యనునట్లు; (అర్జునుఁడు కర్త.) చెలిమిఁగాది యూసక్ = సుభద్రయెడఁ గల మక్కువతో; ఉండెక్ = నివసించెను.

అలం. ఉత్ప్రేక్ష, అనుప్రాసము.

క. అందుండి మనసులోన ము
కుందుం డీ గతి నొనర్చుకుశలత కతఁ డా
నందమును జెందుచుండఁగఁ
గొందఱు గారాబుచెలులు గొల్వఁగ నంతన్. 129

టీక. అందుక్, ఉండి = ఆ భవనమునం దుండినవాఁడై; ముకుందుండు = శ్రీకృష్ణుఁడు; ఈ గతిక్ = ఈ విధముగా; ఒనర్చు కుశలతకుక్ = చేసిన నేర్పునకు; అతఁడు; ఆనందమున్ = సంతోషమును; చెందుచునుండక్ = పొందుచుండఁగా; అంతక్ = పిదప; కొందఱు; గారాపుఁజెలులు = ప్రియసఖులు = కొల్వఁగక్ = సేవింపఁగా.

ఉ. చందుర కావిపావడపిసాళిరుచుల్ సరిగంచుఁజీరపై
జిందులు ద్రొక్క వేణి కటిసీమపయి న్నటియింప జాళువా
యండెలు మ్రోయ జంటిఱవికంటి చనుంగవ పిక్కటిల్లఁగా
జందనగంధి వచ్చె రభసమ్మున నమ్ముని[1] రాజుసేవకున్. 130

టీక. చందురు.....రుచుల్ = సిందూరపు వన్నె గల పరికిణీ యొక్క మిసమిసకాంతులు; సరిగంచుఁజీరపైకి = జరీయంచుగల (తెల్లని) చీరమీఁద ; చిందులుత్రొక్కఁ = నాట్యమాడఁగా .. వ్యాపించుచుండఁగా ననుట. [అనఁగా లోపలఁ గట్టిన ఎఱ్ఱని పరికిణీయొక్క కాంతులు పైఁగట్టిన తెల్లని చీరమీఁది కుబికి కనఁబడుచుండె ననుట.] వేణి=జడ; కటిసీమపయిన్ = పిఱుదులపయిని; నటియింపన్ = నాట్యమాడఁగా - కదలుచు సొగసులీనఁగా ననుట. జాళువాయండెలు, మ్రోయన్ = బంగారపు టండెలు, ధ్వనింపఁగా; జంటిఱవిక, అంటి = జరీగోట్లు వేసి కుట్టిన ఱవికెను; అంటుకొని - అనఁగా మిక్కిలి బిగువుగా నుండి యని భావము: చనుంగవ; పిక్కటిల్లఁగాన్ = క్రిక్కిఱియఁగా; చందనగంధి = చందనముయొక్క పరిమళమువంటి పరిమళము గల యా యువతి - సుభద్ర; అమ్మునిరాజుసేవకున్ = మునీశ్వరుఁడగు నర్జునుని సేవించుటకు; రభసమ్మునన్ = త్వరతోపాటుతో; వచ్చెన్.

అలం. స్వభావోక్తి, అనుప్రాసము, ఉదాత్తము.

ఉ. వచ్చిన దౌలఁ గాంచి తలవంచి జపంబు నెపంబు వెట్టి వి
వ్వచ్చుఁ డొకింతసేపు తనవంకఁ గనుంగొనకున్న మెల్ల నే
యచ్చట నిల్చి నిల్చి వినయంబునఁ జేరి కుచంబు లోరఁగా
హెచ్చిన భక్తి మ్రొక్కి యనియెం జెలి యంజలిఁ జేసి
యింపుగన్. 131

---

1. రాజ.

టీక. దొలఁగాంచి = దవ్వులనుండియే చూచి - దూరమునుండియే చూచి; విచ్చ్చుఁడు = అర్జునుఁడు; తల వంచి; జపంబుసెపంబు పెట్టి = జపమును నటించి యనుట. ఒకింతసేపు = కొంచెము సేపు; తనవంక = తనవైపు; కనుంగొనకున్నన్ = చూడకపోఁగా; కుచంబులు, ఓరగాన్ = కుచములు వారగానుండునట్లు - అవి కానరాకుండునట్లు అడ్డముగా ననుట. హెచ్చినభక్తిన్ = ఎక్కువయగు భక్తితో; మ్రొక్కి=నమస్కరించి; చెలి = సుభద్ర; అంజలిచేసి చేతులు మోడ్చి; ఇంపుగన్ = ప్రీతిగా; అనిచ్చెన్ = ఇట్లనెను.

అలం. స్వభావోక్తి.

ఆ. ఓ మహానుభావ! యేమి గావలె దేవ
పూజ కిపుడు పత్ర పుష్ప ఫలజ
లాదికములు దెత్తునా?' యనవుడు 'నట్ల
నేయు' మనుచు నతఁడు చేయి సూప. 132

టీక. దేవపూజకున్ = దేవతాపూజచేయుటకు; పత్ర...దికములు= ఆకులు, పూవులు, పండ్లు, జలము మున్నగునవి. తెత్తునా ? = తీసికొని వత్తునా? చేయి, చూపన్ = సైగచేయఁగా.

సీ. తన యరుణాధరంబునకు నీ డివి యన్న
రమణ నేతీచి పల్లవములు కొన్ని
తన తనూసౌరభంబునకు జో డివి యన్న
చందాన వెదకి పుష్పములు కొన్ని
తన మధురాలాపమునకు [1]దీ టివి యన్న
పగిది నారసి తియ్యఁబండ్లు కొన్ని
తన లేనగవు తేటకును బొటి యివి యన్న
పోల్కిఁ దేటిచి హిమాంబువులు కొన్ని

---

1. సాటివి.

తే. పత్రపుటికావిధూపలపాత్రికలను
దెచ్చి వినయంబుతోడ నందిచ్చె నపుడు
పసిఁడిగాజులమిసమిసల్ పైకిఁ బొలయఁ
జకితబాలమృగీచకచకితనయన. 133

టీక. ఇవి = ఈ చిగుళ్లు; తన యరుణాధరంబునకుఁ = తనయొక్క ఎఱ్ఱని పెదవికి; ఈడు = సాటి; అన్న రమణఁ = అను విధమున; ఏఱిచి = వేఱుగా నేర్చి; కొన్ని; పల్లవములు = చిగుళ్లు; ఇవి=ఈ పూవులు; తన తనూ సౌరభంబునకుఁ = తన శరీరముయొక్క సువాసనకు; జోడు = సాటి; అన్న చందానఁ =అను విధమున; వెదకి; కొన్ని; పుష్పములు = పూవులు; ఇవి=ఈ పండ్లు; తన మధురాలాపములకుఁ = తనయొక్క తియ్యనిమాటలకు; దీటు = సమానము; అన్న పగిదిఁ = అను విధమున; అరసి = గమనించి; కొన్ని తియ్య పండ్లు; ఇవి = ఈ మంచునీళ్లు; తన లేనగవు తేటకును = తనయొక్క లేఁతనవ్వు యొక్క కాంతికి; పాటి=పోలిక; అన్నపోల్కిఁ = అన్న విధమున; తేరిచి= తేఁటచేసి; హిమాంబువులు = మంచునీళ్లు; కొన్ని; పత్ర.....పాత్రికలను= ఆఁకుదొన్నెలు, చంద్రకాంతమణులపాత్రలు మున్నగు పాత్రలయందు; తెచ్చి; పసిఁడిగాజుల మిసమిసల్ = బంగారుగాజుల తళతళకాంతులు; పయి కిఁ; పొలయఁ =వ్యాపింపఁగా; చకిత.....నయన=బెదరిన లేఁడిపిల్లకన్నుల వలె చకచకలాడు కన్నులు గల సుభద్ర; అపుడు; వినయంబుతోడఁ = అడఁకువతో; అందిచ్చెన్. అలం. ఉత్ప్రేక్ష, అనుప్రాసము.

ఉ. గెంటని ప్రేమ మేను పులకించెఁ గిరీటికిఁ బూ లొసంగి వా
ల్గంటి గిఱుకుం దనం దిరుగఁ గస్తురితావి గ్రమ్మఁగో
గింపెపుగబ్బిగుబ్బలజిగిఁ వెలిఁ జిమ్ము నొయారిజిల్లుప
య్యంటచెఱుం గొకింత దనయంగముపైనటు సోఁకి నంతటన్.

టీక. కిరీటికిక్ = అర్జునునకు; గొటని ప్రేమక్ = తొలఁగని యను రాగముచేత; పులకించెక్ = జలదరించెను; పూలు, ఒసఁగి = పూవుల నక్కడ నుంచి; వాల్గంటి = వాలికకన్నులు కల సుభద్ర; గిఱుక్కునక్, తిరుగక్ = తటాలున వెనుకకు మరలఁగా; కమ్మని కస్తురితావి = మధురమైన కస్తూరిపరిమళము; క్రమ్మునోక్ = వ్యాపింపఁగా; గింటెపు...జిగిక్ = పట్టుపై పొంకముగానున్న స్తనముల కాంతిని; చెలి.....చెఱఁగు = వెడలఁగ్రక్కు అందమైన జిలుగుపైటకొంగు; ఒకింత = కొంచెము; తన యంగముపైక్ = తన శరీరముపయి; సోఁకక్ = తగులఁగా; అంతటక్ = పిదప.

క. చేసె జప మతఁడు కడు వి
శ్వాసము చెలిచూపుబేడిసలపై నిగుడక్
'జేసినయది జపముక్ మఱి
వేసినయది గాల' మనుట వృథగాకుండన్. 135

టీక. అతఁడు = అర్జునుఁడు; చేసినయది.....గాలము = 'చేసేది జపము, వేసేది గాలము' - [మనస్సులో నొక యభిప్రాయముంచుకొని తద్విరుద్ధముగ బయటికి నటన చేయువారింగూర్చి యీ సామెత చెప్పఁబడును. ఇదియే 'కొంగజప'మని ప్రసిద్ధి.] అనుట = అని చెప్పుట - లోకోక్తి యనుట. వృథగాకుండక్ = వ్యర్థము కాని విధమున - ఆ సామెత ననుసరించియే యనుట. చెలిచూపుబేడిసలపైక్ = ప్రియంరాలగు సుభద్రయొక్క చూపులనెడి బేడిస చేఁపలమీఁద; కడుక్ = మిగుల; విశ్వాసము = నమ్మకము - అభిమానము; నిగుడక్ = వ్యాపింపఁగా; జపము; చేసెన్. ఆమెచూపులు బేడిస లగుటచే వానిని చేఁజిక్కించుకొనుటకు గాలము వేసెననుట యుక్తముగ నున్నది. జపమొనరించుటే యిచటి గాలము వేయఁట యని యూహించునది.

తే. భామమోమున వ్రేలు రూపంబుఁ జూచి
ముదిత రొడఁబాయకుండెడు మూర్తిఁ దలఁచి

రమణి మైసగ మైన నిగ్రహము [1]నెంచి
ప్రోవుమని వేఁడుకొను దేవపూజవేళ. 136

టీక. భామ = భార్య; మోమునన్, వ్రేలు = నోటియందు వ్రేలు చున్న; రూపంబున్ = స్వరూపమును - బ్రహ్మరూపము ననుట. బ్రహ్మనోటిలో నాతని భార్య సరస్వతి యుండుట ప్రసిద్ధము. మఱియుఁ దన ముఖమునుపయి వ్రేలాడుచున్నట్లు ప్రత్యక్షముగాఁ దనకుఁ గాన్పించుచున్న సుభద్రయొక్క రూపమునని యర్థాంతరము. చూచి; ముదిత = భార్య; ఎడఁబాయకుండెడి మూర్తిన్ = వక్షఃస్థలమును విడువక యుండెడి విష్ణుని స్వరూపమును; తన హృదయమును బాయక యున్న యా సుభద్రయొక్క రూపము నని అర్థాంతరము. తలఁచి = ఎంచి; రమణి = భార్య; మైసగమైన విగ్రహమున్ = శరీరములో అర్ధమై యున్న శివుని రూపమును - తన శరీరములోని సగము శరీరములోని సగము శరీరముగా తనతో నైక్యమైనట్లు తోఁచుచున్న యా సుభద్ర రూపమును; ఎంచి = తలఁచి; (అర్జునుఁడు) దేవపూజవేళన్ = ఆ త్రిమూర్తులను బూజించునవసరమున; ప్రోవుము, అని = రక్షింపవలెనని; వేఁడుకొనున్ = ప్రార్థించును.

అర్జునుఁడు బ్రహ్మను స్మరించి 'నీవు నీ భార్యను ముఖమువై నుంచుకొన్నట్లు సుభద్రను నాముఖమువై వ్రేలునట్లు (ఎల్లపుడు నా చేరువ నెడుట నుండునట్లు చేసి రక్షింపు' మనియు, విష్ణువును దలఁచి 'నీవు లక్ష్మిని హృదయమువై నిలిపికొన్నట్లు సుభద్ర నా వక్షమును విడువకుండునట్లు చేసి, కాపాడు' మనియు, శివుని దలంచి 'నీవు పార్వతిని సగము మేనిగాఁ జేసికొన్నట్లు సుభద్ర మేను నామేనితో అంటుకొని యుండునట్లు చేసి ప్రోవు'మనియును ప్రార్థించె నని తాత్పర్యము. మఱియు తన మొగమున వ్రేలఁగట్టినట్లు ప్రత్యక్షయుఁ బోలె గోచరించుచు, తన మనస్సును బాయక, తన చెంతనే తనదేహమునంటి

---

1. దలఁచి.

యన్నట్లు తోఁచుచున్న యా సుభద్రారూపమును భావించి, 'ఓ సుభద్రా! నన్ను గావుము.' అని యామెను వేఁడుకొనెననియం గ్రహింపవచ్చును.

తే. వినతిఁ జేసిన 'భిక్ష గావింపుఁ' డనిన
'మాఱు వడ్డింప నిని దెత్తుమా?' యటన్నఁ
బల్కు 'నారాయణా!' యను భాషణంబె
యల నిజాలకు సన్యాసివలె నతండు. 137

టీక. వినతిచేసినన్ = నమస్కరించినను; భిక్షగావింపుఁడు, అనినన్ = ఆహారము స్వీకరింపుఁడని పల్కినను; తెత్తుమా? = తీసికొని వత్తుమా? నిజాలకు, సన్న్యాసివలెన్ = యథార్థసన్న్యాసివలె-మాయ, మర్మ మెఱుఁగని సన్న్యాసివలె; సన్న్యాసు లన్నింటికిని జబాఱుగ 'నారాయణా!' అని మాత్రమనుట పరిపాటి.

క. భయభక్తుల నిటు లా కృత
కయతిగ్రామణికిఁ గన్యకామణి శుశ్రూ
ష యొనర్చుఁ గొన్నాళ్లుం
డి యొకానొకనాఁడు తనదుడెందము[1]నందున్. 138

టీక. ఇటులు = ఈ రీతిని; భయభక్తులన్ = వినయ, విధేయతలతో; కన్యకామణి = ఉత్తమకన్యయగు సుభద్ర; కృతకయతిగ్రామణికిన్ = కపట యతిశ్రేష్ఠునకు; శుశ్రూష యొనర్చున్ = సేవ చేయుఁచు; తనదుడెందము నందున్ = తన మనస్సులో.

ఉ. 'వాసవిరూపచిహ్నములవార్తలు మున్ వినియుండుదుం
గదా, యా సొబగెల్ల నేఁడు గన నయ్యెడు వీరలయందుఁ;
నైన సన్న్యాస మసంగతం బగు; మహాసుకుమారుఁడు రా

1. లోనన్.

కుమారుఁ డీ, గాసికి నోర్చునే? కలరెకా మతి మానిసిఁ
బోలు మానుసుల్.' 139

టీక. ముక్ = ఇనివఱిగో; వాసవి...వార్తలు = అర్జునుని యొద చందములనుగూర్చిన వార్తలను; ఆ, సొబగు, ఎల్లక్ =ఆ సౌందర్యాతిశయంను; వీరలయందుక్ =ఈ స్వాములవారియందు; నేఁడు=ఇప్పుడు; కననయ్యెడుక్ = చూడనయ్యెడుక్ - కానవచ్చుచున్నవి; ఐనక్ = అయినప్పటికిని, అసంగతంబు, అగుక్ (అర్జునునియెడ) కుదురనిదే యగును; (ఏలయన) ఈ గాసికిక్ = ఈ కష్టమునకు; ఓర్చునే? = సహించునే? మానిసిఁబోలు మానిసుల్ = మనుష్యులను బోలు మనుష్యులు; కలరుగా! = ఉందురుగదా!

అలం. అర్థాంతరన్యాసము.

క. అని సంశయ మొక యించుక
యును లే కెప్పటివడువున యువతివతంసం
బనువుగ నతనికిఁ బూజన
మొనరించుచు నుండె నంతికోద్యానమునన్. 140

టీక. సంశయము = సందేహము; ఒక యించుకయంను = కొంచెమైనను; ఎప్పటివడువునక్ = ఎప్పటి రీతిని; యువతివతంసంబు = ఉవిదమిన్నయగు సుభద్ర; అనువుగక్ = అనుకూలముగా; అంతికోద్యానమునన్ = సమీపమునందలి ఉద్యానవనమందు; పూజనము, ఒనరించుచునుండెక్ = సేవ చేయించుండెను.

సీ. కరము చాఁచి నవాంబుకలశ మీ విడివడ్డ
కుంకుమాంకపుముద్దుఁ జంక మెఱిపు
ననలుదేఁబోఁ గాళ్లఁ బెనఁగు నంచ నదల్పఁ
జూచు జంకెనవాఁడిచూపు [1]బెళుకు

---

1. బెళ్కు.

పూరెమ్మ వంచుచోఁ జాఱుపయ్యంట డాఁ
గిలిమాఁతలాడు గుబ్బలబెడంగు
'పొలఁతి! కాయో పండో పోయిన పని'యన్నఁ
జిలుకమాటకు నవ్వుసొలపుఁదేట
తే. మఱియు మఱియును జూడనే మనసుపాఱి
వారికుసుమఫలంబులఁ దేరఁ [1]బనుచుఁ
దొలుతటివి చాల వని యా వధూలలామ;
నే మునఁగ వచ్చు విచ్చునేమ మింక? 141

టీక. కరము, చాఁచి = చేయిచాఁచి; నవాంబుకలశము = క్రొత్తగాఁ దెచ్చిన నీరుగల కలశమును; ఈఁక = అందింపఁగా; విడివడ్డ = బయటి కుఱికిన - బయలుపడిన యనుట. కుంకు...మెఱుపు = కుంకుమపూవురసము చిమ్మ ముగాఁ గల్గి ముద్దలొలుకు చంకయొక్క కాంతిని; (గీతమునందలి 'చూడనే' అనుదానితో సమన్వయము) చేయి నుడుచుకొని యున్నపుడు చంక కాన రాక, చేయి చాఁచినపుడు స్పష్టముగాఁ గానవచ్చినదనుట.

ననలు = పూవులను; తేఁబోఁక = తెచ్చుటకుఁబోఁగా, కాల్గఁబెనఁగు నంచఁక = కాళ్లలో నడ్డముగా పడు హంసను; అదల్పఁక, చూచు = మళ్లించుటకు చూచినట్టి; జంకెనవాఁడిచూపుబెళుకు = బెదరించు వాఁడిచూపుల కాంతిని; పూరెమ్మ = పూవులతోడి చిన్నకొమ్మను; వంచుచోఁక = వంచు నప్పుడు; జాఱుపయ్యంటఁక = జాఱుచున్న పయఁటనుండి; డాఁగిలిమాఁత లాడు = తొంగిచూచుచున్న; గుబ్బలబెడంగు = చన్నుల కాంతిని; పొలఁతి= అమ్మాయీ! పోయినపని = నీవు తలఁచిన పని; పండో-కాయో = జరిగినదా? లేదా? - లేక పండ్లకుఁబోతివా? కాయలకుఁ బోయితివా? అనియు నర్థాంతరము. అన్న, చిలుకమాటకుఁక = అని పలికిన చిలుకపలుకులకు; నవ్వు = నవ్వుచున్న; సొలపుఁదేఁటఁక = ఒయ్యారపుఁగళకు;

---

1. బనుపు.

మఱియఁ, మఱియంను = మాటిమాటికిని; చూడనే = చూచుటకే; మనసువాటి = మనసు కలిగి; తొలుతటివి = అదివఱకుఁదెచ్చినవి; చాలవు, అనుచుఁ; ఆవధూలలామఁ = తరుణీమణి యగు నా సుభద్రను; వారికుసుమ ఫలంబులు = నీరు, పూవులు, పండ్లు; తేరఁబంచుఁ = తేపలెనని యాజ్ఞ యిచ్చును. ఇంకఁ; వివ్వచ్చునేమము = అర్జునుని నియమమును; ఏమనఁగ వచ్చుఁ? = ఏమనిచెప్పవచ్చును? ఆలం. స్వభావోక్తి.

తే. 'తెమ్ము బంగారుకుండ జలమ్ము' లనుచుఁ
'దెమ్ము లతకూన మంచిసుమమ్ము' లనుచుఁ
'దెమ్ము బా గైనకొమ్మఫలమ్ము' లనుచు
మించు[1]బోఁడిని నేరుపు మించఁ బలుకు. 142

టీక. బంగారుకుండజలమ్ములు, తెమ్ము, అనుచఁ = బంగరుగిండితో నీళ్లు తెమ్మనుచు - ఓ బంగారుకుండా! (అని ముద్దుగా పిలుపు.) నీళ్లు తెమ్మని పిలుచుట అర్థాంతరము. లతకూనమంచిసుమమ్ములు = లేఁతతీగనున్న చక్కని పూవులను; తెమ్ము-ఓ లతకూనా! (ఇది ముద్దుగా పిలుచుట) చక్కని పూవులు తెమ్మని అర్థాంతరము; బాగైనకొమ్మఫలమ్ములు = బాగుగానున్న కొమ్మయొక్క పండ్లు తెమ్ము-బాగైన కొమ్మా! (అని ముద్దుపిలుపు.) నేరుపు, మించఁ = చమత్కారము అతిశయింపఁగా; మించుబోఁడిని = మెఱుపువంటి దేహము గల సుభద్రఁగూర్చి; పలుకఁ = భాషించును. ఆలం. అనుప్రాసము.

క. 'తుమ్మెదవలె నున్నది; యిటు
ర'మ్మని నెఱిగొప్పు నివిరి 'బ్రమసితిఁ; దరుణీ!
కమ్మవిరినల్లగలు' వని
క్రమ్మఱ మఱుపెట్టు గుట్టు కనరాకుండన్. 143

---

1. బోణిని.

టీక. 'తుమ్మెదవలె నున్నది' = నీ కొప్పుమీఁద నేనో తుమ్మెద వ్రాలి నట్లున్నది - నీకొప్పు తుమ్మెదల కీడయి యున్నదనియు నర్థాంతరము. నెఱి కొప్పు = అందమైన కొప్పును; నిమిరి = తడవి; తరుణీ! = ఓ జవ్వనీ! బ్రమసితిక = భ్రాంతిపడితిని; 'కమ్మవిరినల్లగల్వ + అని = పరిమళముతోఁగూడి వికసించియున్న నల్లకలువపూవు (గాని తుమ్మెద కాదు) సుమా! అని; క్రమ్మఱ = మఱల; గుట్టుక = తన మనోభావమును; కనరాకుండక = (అది) బయటికి కానరాకుండునట్లు; మఱుపెట్టుక = మరుగుపఱచును.

క. నిద్దంపు మేలిసొమ్ములు
దిద్దినకస్తూరిబొట్టు దినచల్వాలునై
ప్రొద్దొకసింగారముతో
ముద్దియ చనుదేర మిగుల మోహాతురుఁడై. 144

టీక. నిద్దంపు మేలిసొమ్ములు = మెఱుఁగులీను విలువైన నగలును; దిన చల్వాలునై = దినమున కొక రకమగు చలువచేసిన చీరలు గలవాఁడై; ప్రొద్దు = ప్రతిదినము; ఒక సింగారముతోక = ఒక్కొక్కరకమైన వేషముతో; ముద్దియ = ముగ్ధ యగు సుభద్ర; చనుదేరక = రాఁగా; మిగులక; మోహాతురుఁడై = మోహాముచే తత్తఱపడుచున్నవాఁడై.

చ. బలిమిని బట్టఁగాఁ దివురుఁ; బట్టిన నొప్పక యిట్ట టన్నచోఁ
బలువు రెఱంగిరేని నగుఁ బా టని కొంకుఁ; దలం పెఱుఁగకే, కలయఁగఁ జూచుటల్ తగవు గాదని యుండు నతండు
కాంత నె, చ్చెలుల నొకింత పాసి తనచెంత మెలంగుచు
నున్న వేళలన్. 145

టీక. కాంత = సుభద్ర; నెచ్చెలులక = చెలికత్తెలను; ఒకింత, పాసి = కొంచెముసేపు విడిచి; తనచెంతక = తన సమీపమునందు; మెలంగుచుక, ఉన్న వేళలక = సంచరించుచున్న సమయములందు; అతండు = అర్జు

నుఁడు; బలిమిని బట్టఁగాఁదివురుక్ = బలవంతముగాఁ బట్టుకొనుటకు సిద్ధపడును; పట్టినక్ = (ఒకవేళ) పట్టుకొన్నచో; ఒప్పక = అంగీకరింపక; ఇట్టటన్న చోక్ = ప్రతికూలముగా మాటలాడి, నిందించినచో; నగుబాటు, అని = నలుగురిలో నవ్వుబాటు కలుగునని; కొంకుక్ = సందేహించును; తలంపు = సుభద్రయభిప్రాయమును; ఎఱుంగకే = తెలిసికొనకయే; కలయఁగఁజూచుటల్ = పొందవలెనని తలంచుట; తగవు కాదని=న్యాయము కాదని. అలం. స్వభావోక్తి.

చ. అఁట జగదేకసుందరికినై యతివేషమునఁ బూని వచ్చినాఁ
డఁట! తనచేయుభాగ్యమున నప్పువుఁబోఁడియొ చెంత సేవ నే
యుట కని వచ్చియుండునఁట! యొకొ్కకపట్టున నొంటి
పాటు నౌ, నఁట! యతఁ డెప్పు డెప్పు డను టబ్బుగ మే మవిఁ
దత్తఱఁపించుచున్? 146

టీక. అటు = ఆ విధముగా; జగదేకసుందరికినై = లోకమున సాటి లేని యందకత్తె యగు సుభద్రకయి; యతివేషమునఁబూని = యతివేషమును ధరించి; వచ్చినాఁడఁట! (అర్జునుఁడు కర్త.) తన చేయుంభాగ్యమునక్ = తా నొనర్చిన పుణ్యమునకొలదిని; అప్పువుఁబోఁడియొ = తాఁ గోరిన యందకత్తెయే; చెంత = తన ప్రక్క; ఒకొ్కకపట్టునక్ =ఒకొ్కక పర్యాయము; ఒంటిపాటు నౌనఁట! = ఒంటిగిగా నామె తనకుఁ జిక్కునఁట; అతఁడు = (ఇట్టిచో) అర్జునుఁడు; మదిక్ = మనస్సు; తత్తఱించుచుక్ = తొందరపడుచు; ఎప్పుడెప్పుడనుట = ఆమెను పొందుట యెప్పుడెప్పుడని తహతహపడుట; అబ్బురమే? = ఆశ్చర్యమా? కాదని భావము. అలం. సారము.

ఉ. సుందరి రానిచో నెదురు సూచుచు నుండనె పట్టెఁ; వచ్చుచో
నిందునిభాస్యచక్కఁదనమే కని చొమ్కచు నుండఁ బట్టెఁ; నీ

---

1. బోణియె.

సందడిచేతనే యరుగసాగెను బ్రొద్దిక వేళ యెప్పుడో
సందె జపంబు నర్చనలు సల్పుట కాకపటత్రిదండికిన్? 147

టీక. ఆ కపటత్రిదండికిన్ = కుహనాత్రిదండిసన్న్యాసియైన యా యర్జునునికి; సుందరి, రానిచోన్ = సుభద్ర రానియెడల; ఎదురుచూచుచు నుండనె=ఎప్పుడు వచ్చునో యని యెదురు తెన్నులు చూచుటయందే; పట్టెన్ = వేళ సరిపోయెను; వచ్చుచోన్ = ఆమె వచ్చినయెడల; ఇందునిభాస్యచక్కఁదనమే, కని=చంద్రముఖి యగు నా సుభద్రయొక్క చక్కఁదనమునే చూచి; చొక్కుచునుండన్ = పరవశత్వమును పొందుచుండుటకు; పట్టెన్ = కాలము సరిపోయెను; ఈ సందడిచేతనే = ఈ తత్తఱిమువేతనే; బ్రొద్దు = కాలము; అరుగసాగెను = కడచిపోసాగెను; సందె = సంధ్యావందనము; సల్పుటకున్ = చేయుటకు; వేళ, ఎప్పుడో? = సమయమెప్పుడు లభించునో తెలియకున్నది.

తే. వెలఁదికెమ్మోవిఁ గని జపావృత్తి మఱచెఁ;
దరుణిలేఁగౌను గని హరిస్మరణ మఱచె;
గడమ యన నేఁ? వేస మొక్కటియ తక్క
మఱచె నన్నియు నాకృత్రిమత్రిదండి. 148

టీక. ఆ కృత్రిమత్రిదండి = ఆ కపటసన్న్యాసి; వెలఁది కెమ్మోవిన్, కని = సుభద్రయొక్క యెఱ్ఱని పెదవిని జూచి; జపావృత్తిన్ = జపము యొక్క ఆవృత్తిని - (మంత్రమును జపించునపుడు అక్షమాలను ఒకసారి త్రిప్పుటకు ఆవృత్తి యని పేరు.) మఱచెన్ = మఱచిపోయెను; ఆమెకెమ్మోవిఁ జూడఁగా జపముపై మనసు పోలేదనుట. జపావృత్తిని మఱచెననఁగా - దాసాని భూవుయొక్క తలఁపును మఱచెనని అర్థాంతరము. జపాపుష్పమెఱ్ఱని దగుటచేఁ గవులు పెదవికిఁ దానితోడి పోలికను గూర్తురు. ఆ పుష్పముకంటె నీమె పెదవి యందమైనదగుటవలన ఎఱుపునందు, మృదుత్వమునందును దానిని మించియున్నదని భావము. ఈమె పెదవిముందు దాని స్మరణముకూడ పనికిరాదనుట.

తరుణిలేఁగొనుగని = ఆయువతియొక్క సూక్ష్మమధ్యమును జూచి; హరిస్మరణ= విష్ణుస్మరణను; మఱచెఁ - ఆమెనడుముం జూచినపిదప మనస్సు భగవత్స్మరణమునకు అభిముఖము కాలేదనుట; మధ్యమునకు, సింహమఁతోడి పోలిక ప్రసిద్ధము. ఈమెకొను సింహమును మించినదై అందమైయున్నదని యర్థాంతరము. (హరియనఁగా సింహము నర్థము.) ఈమెమధ్యము నెదుట సింహస్మరణముకూడ పనికి రానందున మఱచెనని చెప్పఁబడినది; కడమ యననేల? = ఇఁక మిగిలినవానింగూర్చి వేఱుగా చెప్పనేల ? వేసము = యౌవనవేషము; అన్నియుఁ = అన్నింటిని. అలం. శ్లేషము.

ము. ఒడ లుప్పొంగు నొయ్యారిఁ జూడ; జవరాలొద్ద మెలంగఁ గగు, రొప్పడుచుఁ; ముద్దులగుమ్మ గంధకుసుమంబుల్ చేతి కందిచ్చునప్పుడు వ్యాపారము లన్నియు న్మఱచు; న[1]ప్పుఁబోఁడి రాకుండినఁ, గడసే పొక్కమహాయుగంబు కరణిఁ గన్పట్టు రాచూలికిన్. 149

టీక. ఒయ్యారిఁ = ఆ సౌందర్యవతిని; ఒడలు, ఉప్పొంగుఁ = శరీరము పొంగిపోవును; ఒద్దఁ, మెలంగఁ = తనసమీపమున సంచరించుచుండఁగా; గగురొప్పడుచుఁ = శరీరము గరిపొడుచును; వ్యాపారములు = ఇతరములగు పనులు; అప్పుఁబోఁడి = పూవువంటి దేహముకల సుభద్ర; గడియసేపు = గడియసేపు - క్షణకాలము; రాచూలికిఁ = రాజపుత్రునకు - అర్జునునకు; మహాయుంగంబుకరణిఁ = మహాయుగమువలె; కన్పట్టుఁ = కనఁబడును.

క. ఆనందబాష్పములచే
నాని వధూహృదభావనటనలఁ దనలోఁ
దాన తలపోయువానికి
స్నానం బేమిటికి? వేఱె జప మేమిటికిన్ ? 150

---

1. ప్పుఁబోణి.

టీక. ఆనందబాష్పములచేఁ = సంతోషమువల్ల కలిగిన కన్నీళ్ళచేఁ; నాని = బాగుగాఁదడిసి; వధూహావభావనటనలఁ = ఆ సుభద్రయొక్క హావ భావాదులగు శృంగారచేష్టల భంగిమములనే. (వికారములేని మనస్సుయొక్క మొదటి చేష్ట భావమనియుం, కొంతవఱకు వృద్ధిపొందిన భావమే హావమనియుం నాలంకారికుల సిద్ధాంతము.) తనలోఁ, తాన = తనమనస్సులో తానే; తల పోయువానికిఁ = ఆలోచించుచున్నవానికి; ఏమిటికిఁ?=ఎందుకు? - అక్కఱ లేదనుట.

క. ఈ రీతి నుండ నొకనాఁ
డా రాజకుమారి యతని కాహార మిడఁ
జేరి తదారామంబునఁ
గూరిమి నిచ్చెలులు వెంటఁ గొని తేరంగన్. 151

టీక. ఆ రాజకుమారి = యాదవరాజపుత్రి యగు నా సుభద్ర; ఇడఁ, చేరి=పెట్టుటకుఁగా దగ్గఱగా చేరి; తదారామంబునఁ = ఆ యుద్యాన వనమున; కొని, తేరంగఁ = తీసికొని రాఁగా.

క. వెస లలనామణి బంగరు
వెసలల దొంతరలు డింపి వినయము మది కిం
పొసఁగఁగఁ గంకణరవములు
పొసఁగఁగ నారసి రసాన్నములు [1]వడ్డింపన్. 152

టీక. వెసఁ = వేగముగా; లలనామణి = యువతీరత్నమగు సుభద్ర; బంగరువెసలల దొంతరలు = బంగారుకుండల దొంతులు; డింపి = దింపి; కంకణరవములు = బంగరుగాజులు ధ్వనులు; పొసఁగఁగఁ = కలుగఁగా; ఆరసి= గమనించి - ఏమేమి కావలెనో తెలిసికొని.

---

1. వడ్డించెన్.

చ. చిలుకలకొల్కి వే యొడమచేమఁడి గొల్వెడు జాఱుకొప్పు నిం
పులు తులకింపుచుండు భుజమూలరుచుల్ జిలుఁగుంబయం
టలోఁ, గులుకుమిటారిగబ్బిచనుగుబ్బలుఁ జూచుఁ కాని
క్రీడి కర్మిలి మఱి లేదు భోజనముమీఁది యపేక్ష యొకిం
చుకేనియున్. 153

టీక. చిలుకల కొల్కి = అందకత్తె యగు సుభద్ర; వే = వేగముగా; ఎడమచేఁ = ఎడమచేతిలో; ముడికొల్వెడు = ముడివేసికొనుచున్న; జాఱుకొప్పు = జాఱిపోవుచున్న కొప్పును - ఆమె తన జుట్టుముడి వీడిపోవుచుండఁగా తొం దరగా ఎడమచేతితో ముడివేసికొనుచుండెనని భావము. లేదా - ఆమె వేగ ముగా వాటములేని ఎడమచేతితో ముడివేసికొనుటచే ఆ కొప్పు జాఱిపోవు చుండెనని యఁట చెప్పనగును. మఱియం చెడమచేతితో ఏ పని చేసినను, అది మరపునకు వచ్చుననియు, అట్టిపని తీరకాదనియు వాడుక. ఇంపులు, తులకింపు చుండు = అందముల నతిశయింపఁజేయంనట్టి; భుజమూలరుచుల్ = దోర్మూల ముల తళుకులను; జిలుగుంబయంటలోఁ = తళుకు లీను సన్నని పైఁటలోపల; కులుకు.....గుబ్బలు = దోబూచు లాడి, అందములీనుచు, హృదయాకర్ష కములగు స్తనములను; చూచుఁ కాని; క్రీడికిఁ = అర్జునునకు; అర్మిలిఁ = ప్రీతితో; భోజనముమీఁది యపేక్ష = భోజనము చేయవలెననెడి యాసక్తి; మఱి = ఇఁక; ఒకించుకేనియుఁ = కొంచెమైనను; లేదు, అనఁగా అర్జునునకు సుభద్రయొక్క కొప్పుముడి, కఱుములు, స్తనములు చూచుటతోడనే కడుపు నిండిపోయి, భోజనాపేక్ష లేకపోయినదని భావము.

తే. రమణి యొయ్యారములపైఁ బరాకుచేతఁ
జవి యొఱుంగఁడు; వడ్డించునవి యొఱుఁగఁడు;
భోజనము చేసి లేచె నా రాజసుకుఁడు;
తృప్తి యేరీతి నుండెనో తెలియరాదు. 154

టీక. రమణి.....పరాకుచేత = అందకత్తె యగు సుభద్ర యొక్క విలాసములనూఁది ధ్యానముచేత; చవి, యెఱుంగఁడు = రుచిగా నున్నవా, లేవా యనుట నెఱుఁగఁడు; వడ్డించునవి = పాత్రమున వడ్డింపఁబడు పదార్థములను; ఎఱుఁగఁడు. ఆ రాజసుతుఁడు = ఆ యర్జునుఁడు; తృప్తి = భోజనము చేసిన సంతుష్టి.

క. అపు డతిరయమునఁ బన్నీ
రపరంజిపసిండిగిండియందుం గొని తాఁ
జపలాక్షి తెచ్చి యొసఁగం
గపటపుసన్నాస్యసి ధౌతకరపంకజుఁడై. 155

టీక. అపుడు = భోజనానంతరము; చపలాక్షి = చలించుచున్న కన్నులు గల సుభద్ర; తాఁ = తాను; అతిరయమునఁ = మిక్కిలి వేగ ముతో; పన్నీరు = పన్నీటిని; అపరంజిపసిండిగిండియందుఁ = మేలిమి బంగారపు సన్నమూతిపాత్రమునందు; కొని = గ్రహించి; కపటపుసన్నాస్యసి = అర్జునుఁ డనుట. ధౌతకరపంకజుఁడై = కడుగుకొనిన చేతులు కలవాఁడై - చేతులు కడుగుకొని యనుట. ముందున కన్వయము.

క. నిగనిగని చంద్రకాంతపు
జగతిపయిం గూరుచుండ జవ్వని వెనుకఁ
బగడపుఁగంబపుఁజాటున
మొగ మించుకఁ గానిపింప మురువు [1]నటింపన్. 156

టీక. నిగనిగని = తళతళ మెఱయుచున్న; చంద్రకాంతపుజగతి పయిఁ = చంద్రకాంతములచేఁ గట్టబడిన తిన్నెపయి; కూరుచుండఁ; (ఇచట అర్జునుఁడు కర్త;) వెనుకఁ = అతని వెనుకభాగమున; జవ్వని = యువతీమణి

1. నటుండెన్.

యగు సుభద్ర; పగడపుఁగంబముచాటునక్ = పగడములు తాపిన స్తంభము వారఁగా; మొగము; ఇంచుక = కొంచెము; కానింపక్ = కనఁబడునట్లు; మురువు = ఒయ్యారము; నటింపక్ = ప్రకటము కాఁగా.

శా. కంగుల్ తీర్చినపైఠిణీఱవిక [1]చన్కట్టంటి రాణింపఁగాఁ
జెంగల్వల్ నెఱికొప్పునందు నొఱపై చెంతం గుబాళింపఁగా
బంగారందియ ముక్కునం గమిచి పైపై నంచ [2]యొల్గింపఁగా
సింగారం బగుముద్దుఁజిల్క తనకున్ జేదోడువాదోడుగాన్.

టీక. కంగుల్ తీర్చిన = ఊగ్గులు సరిచేసిన - ముతలు లేనట్లు సవరించిన - [జరీబుటాలు కుట్టిన యని కొందరు] పైఠిణీఱవిక = పైఠానుదేశీయ పద్ధతిలో వలిపముతోఁ గుట్టిన ఱవిక; చన్కట్టు, అంటి = కుచాభోజముఁ బూఁతపూసినట్టుల నంటుకొని; రాణింపఁగాక్ = ప్రకాశింపఁగా; చెంగల్వ్ = చెంగలువపూలు; నెఱికొప్పునక్ = నిండుగా నున్న కొప్పునందు; ఒఱపై = అందమై యయండి; చెంతక్ = ప్రక్కభాగమున; గుబాళింపఁగాక్ = పరిమళించుచుండఁగా; అంచ = ఒక హంస; బంగారందియ = బంగారుతోఁ జేసిన యందె; ముక్కునక్, కమిచి = ముక్కుతోఁ గఱచిపట్టి; పైపైక్ = మీఁద మీఁద; ఎల్గింపఁగాక్ =ధ్వనికల్గఁజేయుచుండఁగా; సింగారంబు, అగు = అందమైన; ముద్దుఁజిల్క; తనకుక్ =సుభద్రకనుట. చేదోడు, వాదోడుగాక్ =సహాయముగా నుండఁగా, ['చేదోడు, వాదోడు-' అనునది సహాయార్థమున లోకోక్తి. చిలుక మీఁజేతనున్నందున, అది చేతికిఁ దోడగుననియుఁ, చిలుక మాటలాడఁగల్గుటవలన వానోడుగా నున్నదనియుఁ జమత్కారము.]

తే. ఏకతంబున వసియించి యిట్టులుండ
ముదనముదనాగవలమానమానసాంబు

---

1. చన్గట్టంటి. 2. యల్గింపఁగా.

రుహాుఁడు పురుహూతసుతుఁడు నేరుపునఁ బలికె
నాచకోరాక్షీఁ గ్రేఁగంటఁ జూచి యపుడు. 158

టీక. ఏకతంబునన్ = ఒంటరిగా; మదన...రుహాుఁడు = మన్మథుని యొక్క మదించిన యేనుఁగుచేతఁ బెల్లగింపఁబడుచున్న మనస్సను పద్మము కల వాఁడు అయిన; పురుహూతసుతుఁడు = ఇంద్రపుత్రుఁడగు నర్జునుఁడు; అపుడు; ఆ చకోరాక్షిన్ = చకోరములవంటి కన్నులు గల యా సుభద్రను; క్రేఁగంటన్ = ఓరకంటితో; చూచి; నేరుపునన్ = నేర్పుతో - చమత్కారముగా ననుట. పలికెన్ = ఇట్లనెను.

తే. 'చెలువ! నిను రాజకీరంబు చెట్టపట్టఁ;
గలికి! నిను రాజహంసంబు కాలుద్రొక్కె;
మంచిశకునంబు లివిగో! నామాటఁ జూడు;
కన్నె! యీలోనఁ బెండ్లిగాఁగలదు నీకు.' 159

టీక. చెలువ! = చక్కని చుక్కవగు నో సుభద్రా! నిన్; రాజ కీరంబు చెట్టఁబట్టెన్ = రాచిలుక చేతి కెక్కినది. రాజశ్రేష్ఠుఁడు చేయిపట్టి వాఁడు - వివాహమాడినాఁడని యర్థాంతరము. వలచినాఁడను నర్థము గ్రహించుట లెస్స; కలికి! = ఓ ముద్దుగుమ్మా! నిన్, రాజహంసంబు, కాలు ద్రొక్కెన్ = నీ కాలిని రాయంచ త్రొక్కినది - నిన్నొక రాజశ్రేష్ఠుఁడు కదిసినాఁడు - వివాహమాడినాఁడు - వలచినాఁడనుట! నామాటన్ = నా మాటను; చూడు = గమనింపుము; ఇవి; మంచి శకునంబులు; కన్నె! = ఓ కన్యకామణీ! నీకున్; ఈలోనె = కొలఁది దినములలోనే; పెండ్లి; కాఁగలదు.

ఈ పద్యమునందు చెట్టఁబట్టుట పాణిగ్రహణమును, కాలుద్రొక్కుట సన్నెకల్లు మట్టించుటను సూచించుచున్నవి. ఇవి వివాహాంగములు.

క. అనవుడు లజ్జావనతా
ననతామరస యయి 'వీ[1]రు నాఁగ మహత్తుల్;

---

1. రలనఁగ.

తనచేసిన సేవకుఁగా
మన మలరి వచించి' రనుచు మది నుత్సుకయై. 160

టీక. అనవుడుఁ = అర్జునుఁడిట్లు పలుకఁగా; (సుభద్ర) లజ్జా... రస, అయి = సిగ్గుచే వంచఁబడిన తామరపూవువంటి ముఖము కలదయి - అనఁగా పెండ్లిసంగతిని దెల్పుటచే సిగ్గుచేఁ దలను వంచినదై యనుట వీరు నాఁగ మహాత్ములఁ = వీరో మహాత్ములైన మునులు; తన చేసిన సేవకుఁగాఁ = తాను (నేను) చేసిన సేవకయి; మదిఁ = మనస్సులో; అలరి = సంతోషించి; వచించిరి = ఇట్లు పలికిరి; అనుచుఁ; మదిఁ = మనస్సులో; ఉత్సుకయై = కుతూహలము కలదయి. తర్వాతి పద్యముతో నన్వయము.

తే. కురులు కెంపులబొగడల నెరయ దువ్వి
నిక్కుఁజనుగుబ్బలఁ బయంట చక్కఁ జేర్చి
పలికెఁ గలకంఠి మోమునఁ దెలివి తొలుక
ముత్తియపుముంగటి యొకింత మోవిఁ గదియ. 161

టీక. కలకంఠి = అవ్యక్తమధురధ్వని నొసఁగు కంఠము కల సుభద్ర; కురులు = ముంగురులు; కెంపులబొగడలఁ = కెంపులు తాపిన బొగడ లనెడి కర్ణాభరణములను; నెరయఁ = అంటుకొనునట్లు; దువ్వి; నిక్కు...గుబ్బలఁ = పొంగి గుబురుగా నున్న స్తనములపయి; పయంటఁ = పైఁటను; చక్కఁ, చేర్చి = బాగుగా సవరించి; మోమునఁ = ముఖముపయి; తెలివి = కాంతి; తొలుకఁ = వ్యాపింపఁగా; ముత్తియపు ముంగర = ముత్యాల అడ్డబాస; ఒకింత = కొంచెము; మోవిఁ, కదురఁ = పెదవిని తాఁకఁగా. ముందున కన్వయము.

ము. 'అవ్వఁగా, మీరిట మమ్ను గన్గొనని చాయల్లేవుగా; నాఁటనుండి విశేషంబులు గొన్ని మిమ్ము నడుగఁ వేడ్కయ్యెడు

న్నాకు నెయ్యవిఁ గన్గొంటిరి పుణ్యభూము? లఁట రాజ్యం
బుల్ మనోజ్ఞంబు లెయ్యవి? యేయేపురముల్ గనంబడియె
మీ కందంద మార్గంబునన్? 162

టీక. 'అవుఁగా = అగును గదా! - నిజమే గదా! యనుట; మీరు; ఇట మున్ను = ఇంతకుఁ బూర్వము కన్గొనని చాయల్ = చూడని దిక్కులు; లేవుగా = లేవుకదా! - మీ కన్ని ప్రదేశములయందలి విశేషములును తెలియుననుట; నాఁటనుండి = అప్పటినుండియు - మిమ్ము గనినప్పటినుండియును; మిమ్ముక్; విశేషంబులు; కొన్ని; అడుగక = అడుగుటకు - ప్రశ్నించుటకు; నాకుక్; వేడ్క; అయ్యోడుక = కుతూహలము కలుగుచున్నది. పుణ్యభూములు, ఎయ్యవి = ఏ పుణ్యస్థలములను; కన్గొంటిరి? = (మీరు) చూచితిరి? అఁటక్, ఆ స్థలములలో; మనోజ్ఞంబులు, రాజ్యంబులు = మనస్సున కింపు గలిగించునట్టి రాజ్యములు; ఎయ్యవి? = ఏవి? అందందుక్ = అక్కడక్కడ; మార్గంబునక = దారిలో; ఏ యే పురముక్ = ఏయే పట్టణములు; కనంబడియెక్ = కానవచ్చినవి?

క. మీ రింద్రప్రస్థమునఁ గని
నారా? పాండవులఁ జూచినారా? సుఖులై
వా రందఱు నొకచోఁ ను
న్నారా? వీరాగ్రగణ్యు నరు నెఱుఁగుదురా? 163

టీక. వీరాగ్రగణ్యుక్ = పరాక్రమవంతులలో మొదటలెక్కింపఁదగిన; నరుక్ = అర్జునుని; ఎఱుఁగుదురా?

సీ. ఎఱుబుజంబులవాఁడు మృగరాజమధ్యంబు
పుడికి పుచ్చుకొనునెన్నడుమువాఁడు
నెఱివెండ్రుకలవాఁడు నీలంపునికరంపు
మెఱుఁగుఁజాయనచాయ మేనివాఁడు

గొప్పకన్నులవాఁడు కోదండగుణకిణాం
కముులైన ముంజేతు లమరువాఁడు
బవిరిగడ్డమువాఁడు పన్నిదం బిడి డాఁగ
వచ్చు నంచపు వెన్ను మచ్చవాఁడు
తే. గరగరనివాఁడు నవ్వు మొగంబువాఁడు
చూడఁ గలవాఁడు మేలైన సొబగువాఁడు
వాని మేన త్తకొడుకు కావలయు నాకు
నర్జునుండు పరాక్రమోపార్జునుండు. 164

టీక. ఇచట అర్జునుండు కర్త. ఎగుబుజంబుల వాఁడు = ఎత్తయిన భుజములు కలవాఁడు; మృగ...వాఁడు = సింహమువొక్క నడుమును ఒడిసి వుచ్చుకొను అందమైన నడుము కలవాఁడు - అర్జునినడుము సింహ మధ్యమువలె సన్నమై అందముగా నున్న దని భావము. నెఱివెండ్రుకలవాఁడు= అంచమైన కేశములు కలవాఁడు; నీలంపు... మేనివాఁడు - నీలంపునికరంపు = ఇంద్రనీలమణియొక్క సారమువొక్క; మెఱుఁగు = కాంతివంటి కాంతి గల; చామనచాయమేనివాఁడు = నలుపు, ఎఱుపు కాని శరీరము కలవాఁడు; గొప్ప కన్నులవాఁడు = పెద్ద (విశాలమైన) కన్నులు కలవాఁడు; కోదండ..... కములు = వింటినారివలన (నారివలన నేర్పడిన దెబ్బలవలన) కలిగిన కాయ లనెడు చిహ్నములు కలవి; ఐన = అయినట్టి; ముంజేతులు, అమరువాఁడు = ముంజేతులు కలవాఁడు; బవిరిగడ్డమువాఁడు = గుండ్రని గడ్డము కలవాఁడు; పన్నిదంబు, ఇడి = పందెము వేసి; డాఁగవచ్చు = దాఁగుకొనుట కనుకూల మైన - అనఁగా నిరభ్యంతరముగా దాఁగి యుండుట కనువైన యని యర్థము. అందపు = అందమైన; వెన్ను = వీపునందలి మచ్చవాఁడు = పుట్టుమచ్చ కల వాఁడు; గరగరనివాఁడు = పరిశుద్ధమైనవాఁడు; చూడఁగలవాఁడు = చూడఁ దగిన (అందముగల) వాఁడు; మేలైన సొబగువాఁడు = మేలగు అందము

కలవాఁడు; వావిఁ = వరుసలో; పరాక్రమోపార్జనుండు = పరాక్రమమే సంపాదనగాఁ గలవాఁడు; పరాక్రమమునందు ఊప+అర్జునుఁడు - కార్తవీర్యార్జునకుచేరువ అయినవాఁడనియు, (పర+అక్రమ+ఊప+అర్జునుండు=) ఇతరుల యక్రమముల నణఁచుటలో కార్తవీర్యార్జునునకు చేరువ అయినవాఁడనియు నర్థాంతరములు గ్రాహ్యములు.

క. తడ వాయె భూప్రదక్షిణ
మొడరింపఁగఁ బోయి యామహామహుఁడు; పదం
పడి పుణ్యస్థలముల నె
న్నఁడు మీ రందందు నరుగ నరుఁ గానరుగా !' 165

టీక. ఆ మహామహుఁడు = గొప్ప తేజశ్శాలి యైన యా యర్జునుఁడు; భూప్రదక్షిణము; ఒనరింపఁగఁబోయి = చేయంటకుఁ బోయి; తడవు; ఆయెఁ = చాలకాల మయ్యెను. పదంపడి = పిమ్మట - అతఁడు తీర్థయాత్ర లను బయలుదేరిన పిమ్మట; పుణ్యస్థలములఁ = పుణ్యస్థలములందు; ఎన్నఁడుఁ; మీరు; అందందుఁ = అక్కడక్కడికి; అరుగఁ = పోఁగా - పోవునపుడనుట; నరుఁ = అర్జునుని; కానరుగా = చూడలేదుగదా!

క. అన విని 'సమస్తభూములు
కనినారము; తీర్థయాత్ర గావించునెడఁ
గనుఁగొనినారము సంక్రం
దననందను;' ననిన ముద మెదం జెన్నొందన్. 166

టీక. సమస్తభూములు = దేశము లన్నియును; కనినారము = చూచినాము; సంక్రందననందనుఁ = ఇంద్రపుత్రుఁడగు నర్జునుని; కనుఁగొనినారము = చూచినామఁ; అనిఁ = అని సన్న్యాసివేషమున నున్న యర్జునుఁడు పల్కఁగా; ఎదఁ = మనస్సులో; ముదము=సంతోషము; చెన్నొందఁ = విస్తరింపఁగా. మఁదున కన్వయము.

ఉ. 'ఎచ్చటఁ గంటిరో విజయు నిక్కువ? నిక్కువ మాఁనె? రాఁడుగా
యిచ్చటి' కంచుఁ [1]గోరికల యేఁకట యేఁకటఁ బెట్టఁ బల్కఁగా
నొచ్చెము లేని బీర మెద నూరఁగ నూఱఁగ సాగె వెంటనే
పచ్చనివింటివాఁ డపుడు పైఁదలిపైఁ దలిరాకుఁగైదువుల్.

టీక. విజయుంనిక్కువక్ = అర్జునునియుంనికిని; ఎచ్చటఁ గంటిరో? = ఎక్కడ చూచినారో? నిక్కువము, ఁబొనె? = నిజమేనా?- మీరు నిశ్చయముగాఁ జూచితిరా యనుట. ఇచ్చటికిక్ = ద్వారకకు; రాఁడుగా! = రాక పోయెనే! అంచుక్ = అని; కోరికలయేఁకట = కోరికల యుంద్రేకము; ఏకటఁ బెట్టక్ = విజృంభించునట్టులు; పల్కఁగాఁ: (కోరికల యీరిక లీరికలెత్త అను పాఠమున 'కోరికలయుంకురము లంకురింపఁగా ననియుం 'కోరికలు నీరికలెత్త రసోక్తిఁ బల్కఁగా-' అను పాఠమున 'కోరిక లంకురించునట్లు చమత్కారముగాఁ బల్కఁగా' అనియుం నర్థములు.) అపుడు = ఆసమయమున; పచ్చని వింటివాఁడు = మన్మథుఁడు; ఒచ్చెము లేని = లోపము లేని; బీరము = పరాక్రమము; ఎదక్ = హృదయమునందు; ఊరఁగక్ = ఊరుచుండఁగా-కలుగుచుండఁగా; వెంటనే = ఆ వెనుకనే; పైదలిపైక్ = సుభద్రమోఁద; చిగురాకు కైదువుక్ = చిగురుటాకగు ఆయుంధమును; నూఱఁగఁజొచ్చెక్ = నూఱి సాగెను. అనఁగా సుభద్రకు అర్జునునిపయి విపరీతమగు వలపును కలిగించెననుట.

ఉ. కోమలి యీగతి న్మదిఁ దగుల్పుడఁ బల్కిన నవ్వి 'నిర్జర
గ్రామణిసూను మీరెచటఁ గంటిరొ? యంటిని; కన్నమాత్ర మే?, యే మని చెప్పవచ్చు? నొకయించుక భేదము లేక యీయనే, మే మయి యున్న వారము సుమీ వికచాంబుజ
పత్రలోచనా! 168

---

1. కోరికలయీరిక లీరికలెత్త; కోరికలు నీరికలెత్తరసోక్తిఁ.

టీక. కోమలి = సుకుమారి యగు సుభద్ర; ఈ గతిన్ = ఈ విధ ముగా: మదిన్ = మనస్సునందు; తగుల్వడన్ = నాటుకొనునట్లుగా - ప్రేమ కలుగునట్లుగా: పల్కినన్; నవ్వి = ఆ యర్జునుఁడు నవ్వి; నిర్జర...యంటివి= ఇంద్రపుత్రుఁడైన యర్జునుని మీ రెచ్చటఁ జూచితిరి? అని ప్రశ్నించితివి. కన్నమాత్రమే? = చూచుటయేనా? - చూచుటమాత్రమే కా దనుట. ఒక యించుక = కొంచెమైనను; వికచాం...లోచనా! = వికసించిన తామరపూవు రేకులవంటి కన్నులు కలదానా? ఆయనే = ఆ యర్జునుఁడే; ఏము = మేము.

ఆ. తీర్థములను గ్రుంకి దేవతాసేవలు
చేసికొనుచుఁ బెక్కువాసరములు
గూడి యతఁడు మేము గోకర్ణమునయందు
నుంటి' మనిన మచ్చికంటి యలరి. 169

టీక. తీర్థములను గ్రుంకి = పుణ్యతీర్థములందు స్నాన మొనరించి; పెక్కు వాసరములు = చాల దినములు; గోకర్ణమునయందున్ = గోకర్ణ క్షేత్రమునందు; మచ్చికంటి = చేపలవంటి అందమైన కన్నులు కల సుభద్ర; అలరి = సంతోషించి.

క. 'ఎక్కడ గోకర్ణం బన?
నిక్కడి కది యెంతదూర? మింతకు నడఁ డీ
చక్కటికి వచ్చునో లే
కక్కడనే యుండి యవలి కరుగునొ? చెపుఁడా!' 170

టీక. ఎక్కడ? = ఎక్కడ నున్నది? ఇంతకున్ = ఈ వేళకు - ఇఁక ననుట. ఈ చక్కటికిన్ = ఈ స్థలమునకు; అక్కడనే యుండి = అక్కడ నుండియే; అవలీకన్ = మోఁదిస్థలమునకు; అరుగనొ! = వెళ్లునో: చెపుఁడా!= చెప్పుఁడీ!

క. అని రాజవదన మాటికి
నను రాగము తేటపడఁగ నాడెడు మాటల్
విని జేజేరాఁొమరుఁడు
వనజేక్షణ కనియెొ వలపు వడ్డికిఁ బాఁఅన్. 171

టీక. రాజవదన = చంద్రునివంటి ముఖము కల సుభద్ర; మాటిక్ = మాటిమాటికిని; అనురాగము=ప్రేమ; తేటపడఁగ్ = స్పష్టమగునట్లు; ఆడెడు మాటల్ = పలికిన పలుకులను; విని; జేజేరాఁొమరుఁడు = దేవతల ప్రభువగు నింద్రుని పుత్రుఁడగు నర్జునుఁడు; వలపు = ప్రేమ; వడ్డికిక్, పాఁఅక్ =వృద్ధిని పొందఁగా - [అసలునకు వడ్డి చేర్చినచో వృద్ధియగుననుట స్పష్టము.] వనజే క్షణక్ = పద్మములవంటి కన్నులు కల సుభద్రనుగూర్చి; అనియెక్ = పల్కెను.

క. 'వేమారు గ్రుచ్చి గ్రుచ్చిపు
డే మీ [1]యడిగెదవు? మన సొకించుక నీ కా
భూమీశుమీఁదఁ గలదో?
తామరసదళాక్షీ! నాకు దాఁపక చెపుమా! 172

టీక. వేమాఱు = (వేయి+మాఱులు) పెక్కుసారులు; గ్రుచ్చిగ్రుచ్చి= నొక్కినొక్కి; ఇపుడు; (ఇచట 'గ్రుచ్చి+ఇపుడు' అనుచో క్త్వార్థైకారసంధి] తామరసదళాక్షి! = తామరపూవుఱేకులఁబోలు కన్నులు కల చిన్నదానా! ఏమీ, అడిగెదవు? = ఏల యడుగుచున్నావు? నీకుక్ ; ఆ భూమీశుమీఁదక్ = రాజయిన యా యర్జునునిమీఁద; ఒకించుక = కొంచెము; మనసు, కలదో? = మనస్సు (ప్రేమ) యున్నదా యేమి?

ఉ. అక్కజతోడ మంతనమునం డిటు వేఁడెదు గాన [2]నంతయుక్
నిక్కము గాఁగఁ దెల్పఁ దగు నీ; కటు లైన, సురేంద్రసూతి

---

1. వడి. 2. నెంతయున్.

యీ, దిక్కున నున్నవాఁ డనుచుఁ దెల్పినతోడనె మాట
లాడకే, యొక్కఁడఁ బోదువో యని యొకించుక సంశయ
మయ్యెడుం జెలీ! 173

టీక. చెలీ! = ఇట్టురాలా! అక్కఱతోడన్ = ఆసక్తితో: మంత్ర
మునంచున్ = ఏకాంతమునందు; ఇటు = ఇట్లు; వేఁడెదుగాన = కోరు
చున్నావు కనుక; నీకున్; అంతయున్ = విషయ మంతయును; నిక్కము
గాఁగన్ = ఉన్నది యున్నరీతిని; తెల్పఁదగున్; అటులు, ఐనన్ = యథార్థ
మును నీవు తెలిపినయెడలను - నీకర్జునునియెడ మక్కువ యున్నదని స్పష్టము
చేసినను - అని భావము. సురేంద్రసూతి = ఇంద్రునిపుత్రుఁడగు అర్జునుఁడు;
ఈ దిక్కునన్ = ఈ వైపున - ఇక్కడనే యని భావము: మాటలాడకే =
ఏమియుఁ బలుకకయే: సంశయము, అయ్యెడున్ = సందేహము కలుగుచున్నది.

క. ఆ కవ్వడి యతివేషముఁ
జేకొని యున్నాఁడు; నీకుఁ జెంతనె యెన్నా
ళ్లో కలదు వచ్చి; యింకను
నీకీలక మించుకైన నీ వెఱుఁగవుగా! 174

టీక. ఆ కవ్వడి = ఆ యర్జునుఁడు; యతివేషము చేకొని = యతి
వేషమును గ్రహించి - యతిగా మాఱి యనుట. నీకున్, చెంతనె = నీ సమీ
పమునన; ఉన్నాఁడు; వచ్చి; ఎన్నాళ్లో కలదు = ఎన్నిదినములో అయినది;
ఇంకనేని = ఇంకనైనను; ఈ కీలకము = ఈ మర్మము - ఈ రహస్యము. ఇంచు
కైనన్ = కొంచెమైనను; నీవు; ఎఱుఁగవుగా! = ఎఱుఁగకున్నావుగదా!

క. నీకై తపంబుఁ జేసెద
నీకై వడి; దాఁప నేల? యే నర్జునుఁడన్;
లోకోత్తరశుభలగ్నం
బో కోమలి! నేఁడు గోర్కి లొడఁగూర్పఁగదే!' 175

టీక. దాఁపనేల? = ఇఁక దాఁపఱిక మొందుకు? నీకై = నీకొఱకునై-
నిన్ను బొందఁదల చి; ఈ క్రైవడిన్ = ఈ విధముగా; తపంబున్, చేసెదన్ =
తపస్సు చేయుచున్నాను; ఓ కోమలి!=ఓ ముద్దుగుమ్మా! నేఁడు = ఈ దినము;
లోకోత్తరశుభలగ్నంబు = మిక్కిలి శ్రేష్ఠమయిన శుభసమయము; కోర్కులు=
నా కోరికలను; ఒడఁగూర్చఁగదే! = సమకూరునట్లు చేయుము.

ఉ. నా విని యా వినీలకచ నవ్వు మొగం బటు కొంత వంచి యొం
తే వెఱ నివ్వెఱన్ ముని‌ఁగి 'యీతనిఁ బార్థునిఁగా నొకింత
ముక, భావమునం దలంచియును నమ్మక యమ్మక చెల్ల!
యీరకే, సేవ లొనర్చుచుంటి' నని సిగ్గున దిగ్గున లేచి
పోవఁగన్. 176

టీక. నా విని = అని యతఁడు పలుకఁగా విని; ఆ వినీలకచ =
మిక్కిలి నల్లని తలవెండ్రుకలు కల యా సుభద్ర; నవ్వు మొగంబు=నవ్వుతోఁ
గూడిన తన ముఖమును; అటు = ఆవైపు కొంత వంచి; ఎంతేన్, వెఱన్ =
ఎక్కువైన భయమునందును; నివ్వెఱన్ = ఆశ్చర్యమునందును; ముని‌ఁగి;
ఈతనిన్ = ఈ యోగిని; పార్థునిఁగాన్ =అర్జునునిఁగా; ముక = ఇదివఱకు;
కొంత = కొంతవఱకును; భావమునన్ = మనస్సునందు; తలంచియును = అని
కొని యున్నను; నమ్మక = నమ్మికలేక; అమ్మకచెల్ల! = ఆహాహా ! ఈరకే =
యథార్థ మెఱుఁగకయే; సేవలు, ఒనర్చుచుంటిని = సేవలుచేయుచుంటిని;
అని = అని యనుకొని; సిగ్గునన్ = సిగ్గుతో; దిగ్గునన్ = తటాలున; మోఁది
పద్యముతో నన్వయము.

తే. 'ఏల పోయెదు నిలునిలు, బాల!' యనుచుఁ
జిఱునగవు నెమ్మొగంబునఁ జెంగలింపఁ
దమకమున లేచి మరులేచి తత్కరాంబు
జం బొడిసి పట్టుఁ జే సాఁచి సవ్యసాచి. 177

టీక. బాల! = ఓ ఆమ్మాయీ! ఏల పోయెద? = ఎందులకు పోయెదవు? నిలునిలు = నిలువుము నిలువుము; (ఆతురతలో ద్విరుక్తి.) అనుచున్ = అని పలుకుచు; నెమ్మొగంబునన్ = నిండుముఖమునందు; చిఱునగవు; చెంగలింపన్ = ప్రకాశింపఁగా; సవ్యసాచి = అర్జునుఁడు; తమకమునన్ = ఉబలాటమున; లేచి; మరులు, ఏచి = మోహమతిశయించి; చే చాఁచి = తన చేతిని చాచి; తత్కరాంబుజంబు = ఆ సుభద్రయొక్క పాణిపద్మమును; ఒడిసి, పట్టెన్ = అవలీలగాఁ బట్టుకొనెను—సుభద్ర పాఱిపోవ వీలులేకుండఁ జేసెనని భావము

క. పట్టినమాత్రన దేవకి
పట్టికరాజ్జము లలాటపట్టిక చెమటల్
వెట్టె గగుర్పొడిచెం జను
కట్టొకయిసుమంత వీడెఁ గట్టుంగొంగున్. 178

టీక. పట్టినమాత్రన = (అర్జునుఁడు తన చేతిని) పట్టుకొన్నంతమాత్రముచేతనే; దేవకి.....కరాబ్జము = దేవకీదేవిపుత్రిక యగు సుభద్రయొక్క కమలముఁబోలు హస్తము; లలాటపట్టిక = నుదురు; చెమటల్ పట్టెన్ = చెమర్చెను; చనుకట్టు = చనుగుదురు; గగుర్పొడిచెన్ = జలదరించెను; కట్టుంగొంగున్ = చీరకట్టు కొన—నీవి; ఇసుమంత = కొంచెము; వీడెన్ = శిథిలమయ్యెను. అర్జునుని కరస్పర్శమున నామెకు స్వేదము, రోమాంచము, కంపము కలిగినవని భావము.

క. మరుఁ డపుడు బేసితూపులు
ధరియించియు నేమి చెప్పఁ? దరుణి న్నరునిన్
సరికోలలఁ బడ నేసెన్
గొరవంకరొదల్ చెలంగఁ గ్రొన్ననవింటన్. 179

టీక. అపుడు; మరుఁడు=మన్మథుఁడు; బేసి తూపులు = సరిసంఖ్యలో లేని-అయిదైన బాణములను; ధరియించియఁ = ధరించి యున్నను-సరిగా లేని బాణములను ధరించినను అని విశేషము. [బేసిసంఖ్యబాణములను ధరించినను ఆ సుభద్రార్జునుల నిర్వురను గొట్టెనని వాని సామర్థ్యము వ్యక్త మగుచున్నది.] ఏమి చెప్పఁ?=ఇఁక చెప్పవలసిన దేమున్నది? తరుణిఁ=సుభద్రను; నరునిఁ = అర్జునుని-ఇరువురిని సమానముగా ననుట. గొరవంకరొదల్ = (ఆ ధ్వనులు తమ జాతిపక్షుల కంఠస్వరములను భ్రాంతితో) గోరువంకల ధ్వనులు. చెలంగఁ=వ్యాపింపఁగా; కొన్ననవింటఁ = కొత్తపూవువింటియందు; సరి కోలలఁ = సరియైన బాణములను; పడఁ = పడునట్లుగా; ఏసెఁ=కొట్టెను-మన్మథుఁడు తా నసమబాణుఁడయ్యును, సరిసంఖ్యబాణములనే ప్రయోగించె నని చమత్కారము. 'గొరవంకరొదల్ సెలంగ' అనుచెడ గొరవంకధ్వనుల వంటి ధ్వనులు వెడలునట్లు వింటినారిని ప్రయోగించె ననియం నర్థమును చెప్పినను చెప్పవచ్చును. మదనుఁడు వింటి నాకర్ణాంతము లాగి, సుభద్రార్జునులను గాఢముగా నేసెనని భావము.

క. ఆ రీతిం జేపట్టి వ
రారోహఁ వేదిమోఁదికిఁ
దూరము వెస నరుగఁగ నొ
య్యారముగా నమ్రవదనయై యుండంగన్. 180

టీక. ఆ రీతిఁ=ఆవిధముగా; చేపట్టి = చేతితోఁ బట్టుకొని-గ్రహించి; వరారోహఁ = సుందరమైన నితంబము గల యా సుభద్రను; వేదిమోఁదికిఁ= తా నుండు తిన్నెమోఁదికి; రాఁ, దిగువఁ = వచ్చునట్లు లాగఁగా; వెసఁ = వేగముగా; దూరము = దూరముగా; అరుగఁగ = వెళ్లిక; ఒయ్యారముగాఁ = చమత్కారముగా; నమ్రవదనయై = వంచిన ముఖము కలదై; ఉండంగఁ = ఉండఁగా; తరువాతి పద్యముతో నన్వయము.

క. 'వే మును చూచి యొయ్యఁగ నిను;
నీ మును ననుఁ జూచి యొయ్య గ వీవును; నిపుడీ
ప్రేమలు వినుకలినే పై
పై మన కిర్వారకుఁ బర్వోఁ బర్వోందుముఖీ. 181

టీక. ఏఁ=నేను; మును = మున్ను-ఇదివఱకు; నినుఁ=నిన్ను; చూచి యొయ్యఁగ; ఈ మును=ఇంతకు ముందు; వినుకలిచేఁ=వినికిచేతనే; పైపైఁ= మీఁదుమీఁదుగా - ఎక్కువగా ననుట; పర్వోందుముఖీ ! = పున్నమనాఁటి చంద్రునిఁబోలు ముఖము కల సుభద్రా ! పర్వుఁ = వ్యాపించెను.

ఉ. శారిక హారికంకణము సద్దున కంటుట గాదు కేలు మం
జీరఝళంఝళీధ్వనికిఁ జేరుట గాదు పదంబు లంచవా
గ్గోరణిమాధురీమహిమకుఁ శుక మానుట గాదు చెక్కులో
సారస[1]నేత్ర! నాకొఱకు సారెకు వేఁడెడుజాడ [2]లిన్నియున్.

టీక. ఓసారసనేత్ర! = తామరపూవులవంటి కన్నులు కల యో సుభద్రా! శారిక = గొరవంక; హారికంకణముసద్దునకుఁ = మనోహరములగు కంకణములధ్వనికి; కేలు, అంటుట గాదు=నీచేతిని తాకుట కాదు–అది యొక నెపమనుట; (అట్లే) అంచ = హంస, మంజీర...ధ్వనికిఁ = అందెలయొక్క ఝళఝళధ్వనికై; పదంబులు=నీ పాదములను; చేరుట గాదు = ఆశ్రయించుట కాదు; శుకము = చిలుక; వాగ్గోరణిమాధురీమహిమకుఁ =నీ మాటలతీరునందలి మాధుర్యపుగొప్పతనమునకయి; చెక్కులు, ఆనుటగాదు = చెక్కిళుల నాని యుండుట కాదు; ఇన్నియుఁ=ఇవన్నియును; నాకొఱకుఁ =నన్ను గుఱించి– అనఁగా నన్నంగీకరింపుమని కోరుచు; సారెకుఁ = మాటిమాటికిని; వేడెడు జాడలు = (నిన్ను) ప్రార్థించు విధములు. అలం. అపహ్నుతి.

---

1. గంధి. 2. లన్నియున్.

క. చిలుకలకొలి కిది నాతో
బలుకంగాఁ గొంత సిగ్గుపడియెడు ముంజే
చిలుకా! నీతో నైనను
బలుకంగా రాదె? పలుకు బంగారఁటవే? 183

టీక. ముంజేచిలుకా! = సుభద్రముంజేతిపై నున్న యో చిలుకా! చిలుకలకొలికి+ఇది = (ఇత్వసమాసము.) ముద్దరాలగు నీ సుభద్ర; నాతోన్; పలుకంగాన్ = మాటలాడుటకు; కొంత; సిగ్గుపడియెడున్ = సిగ్గుపడుచున్నది- సిగ్గుపడిన పడవచ్చునని భావము. నీతోనైనను; పలుకంగా రాదె?=మాటలాడ రాదా? బంగారఁటవే!=బంగారువలె అంత దుర్లభమైనదా?

మ. రతికిన్ భారతికిన్ వినోదకథలం బ్రాగల్భ్యమున్ జూపి త
త్పతులం గూరిచి మాటవాసిఁ గను పెద్దల్ గారె మీవారలా,
చతురత్వం బిటఁ గొంత కానఁబడ నీచంద్రాననన్ గూర్చి
నన్, బ్రతికింపంగ దె ముద్దు గీరము! సుధాబంధూభవద్గీరమా!

టీక. సుధాబంధూభవద్గీరమా! = అమృతమునకు బంధువగుచున్న - అమృతసమానమైన మాటలసంపద కలదానా! ముద్దుఁగీరమ! = ముద్దుచిలుకా! మీ వారలు = మీ వంశమునకుఁ జెందిన పెద్దలు; రతికిన్ =మన్మథుని భార్యకును; భారతికిన్ = సరస్వతీదేవికిని; వినోదకథలన్ = మనస్సు నాకర్షించు వింత కథలచేఁ; ప్రాగల్భ్యమున్, చూపి = తమ నేర్పును చూపి; తత్పతులన్, గూరిచి = (ప్రణయకలహమున నుపేక్ష వహించిన యా యువతులను) మగలతోఁ గూర్చి ; మాటవాసి గను పెద్దల్ గారె? = (వారి భర్తలవలన) భాగ్యమును పొందిన మర్యాదకలవారుకదా ! ఆ చతురత్వంబు = (నీకు సహజమగు) ఆ నేర్పును; ఇటన్ = ఇక్కడ - సుభద్రవిషయమున; కొంత; కానఁబడన్ =వ్యక్తముకాఁగా; ఈ చంద్రాననన్ = చంద్రునివంటి ముఖము కల

యీ సుభద్రను; కూర్చి = నాతోఁగలియఁనట్లు చేసి; నన్, బ్రతికింపఁగదె!= నా ప్రాణములు నిలుపుము.

ఉ. చంపకగంధిమోవి సరసంబగు బింబ మటంచు వట్టితే
లింపుఁలులుంగుతోఁ దమి దలిర్పఁగఁ బల్కినఁ జెక్కుగీఁటి ని
న్నింపున ముద్దుపెట్టుకొని యొన్నఁడు మన్ననసేయ నున్నదో?
పెంపుమీఱిల్క! నిన్నుఁదనిపింతుఁజుమీ చెలి నన్ను నేలినన్.

టీక. ఓ పెంపుమీఱిల్క! చంపకగంధిమోవి = సంపెంగవంటి సువాసన గల సుభద్రయొక్క పెదవి; సరసంబగు బింబము అటంచున్ = రసముతోఁ గూడిన దొండపండు అనుకొని; వట్టి తేలింపులులుంగుతోన్ = కేవలమగు దీన స్వరముతో; తలిర్పఁగన్ = మక్కువ యొక్కువగునట్లుగా; పల్కినన్ = నీవు (ఆ పెదవి కావలెనని) వేడుకొనఁగా; చెక్కుగీఁటి = నీ చెక్కిలి నొక్కి; నిన్నున్; ఇంపునన్ = ప్రీతితో; మన్ననచేయనున్నది = గౌరవింపనున్నది; బుజ్జగింపనున్నది; చెలి = సుభద్ర; నన్నున్, ఏలినన్ = నన్ను పెండ్లాడిన యెడల; నిన్నున్; తనిపింతుఁజుమీ! = తృప్తిపొందింపఁగలనుసుమా! - కావలసి నన్ని బింబఫలములను నీ కిప్పించెద ననుట.

క. అని కేళిశుకముఁ బలికిన
మన మలరం గలికి పలికె మాటలతియ్యం
దన మిం తం తనఁ గూడని
తన యధరసుధాసమగ్రతం దెలుపంగన్. 186

టీక. కేళిశుకమున్ = విలాసార్థమైన చిలుకనుద్దేశించి; పలికినన్ = అర్జునుఁడు పల్కఁగా; కలికి = సుభద్ర; మనము, అలరన్ = అర్జునుని మనస్సు తనియునట్లుగా; మాటలతియ్యందనము = తన పలుకులలోని మాధుర్యము; ఇంతంతనఁగూడని = ఇంత, అంత అని చెప్పుటకు సాధ్యముకాని; తన యధర సుధాసమగ్రతన్ = తన పెదవియందలి యమృతముయొక్క పరిపూర్ణతను; తెలుపంగన్ = తెలియఁజేయఁగా; పలికెన్ = ఇట్లనెను.

తే. 'మేరలా యిని మీాయంత వారలకును?
బెద్ద లున్నా; [1]రెఱీగి వారె పెండ్లి సేయఁ
గలరు; వేగిరపా టింత వల' దటంచు
విన్నపము చేయరా దె? యీా చిన్న చిలుక!' 187

టీక. ఓ చిన్న చిలుక ! మీాయంతవారలకును = మీావంటి యుత్త ములకు; ఇవి, మేరలా? = ఇట్టి మాటలు పలుకఁదగినవా? ఇంత వేగిరపాటు = ఇంత తొందరపాటు; వలదు = కూడదు; విన్నపముచేయరా దె? = మనవి చేయరాదా?

తే. అని యుచితరీతి వెలయఁగ నాడు నాతి
రసికముద్రకు మిగుల మానసము గరఁగ
నై పయిఁంబ్రేమ యగ్గలం బై [2]పెరుంగ
నవ్వధూటి [3]నొడంబడ ననుఁ గిరీటి. 188

టీక. అని = ఇట్లు; ఉచితరీతి వెలయంగన్ = తగినరీతి యొప్పు నట్లుగా; ఆడు = పలుకుచున్న; నాతిరసికముద్రకున్ = ఆ సుభద్రయొక్క గొప్ప రసజ్ఞతకు; మానసము=తన మనస్సు; మిగులన్; కరఁగన్ =ద్రవింపఁగా-మనస్సునకు మిగుల నానందము కలుగఁగా అనుట. నైపయిని = మీాఁదు మీాఁదుగా; ప్రేము; అగ్గలంబై = అధికమై; పెరుగఁగన్ = వృద్ధిపొందఁగా; కిరీటి = అర్జునుఁడు; ఒడంబడన్ = అంగీకరించునట్లు; అవ్వధూటికిన్ =ఆ సుభద్రతో; అనున్ = ఇట్లు పలికెను.

క. 'మీావా రెఱుఁగుట యొన్నఁ డింకఁ గళ్యాణంబున్?
నీ వేల జంపు నడపెదు?
రావే మారాడ కిందు రాకేందుముఖీ! 189

---

1. రువార్ని పెండ్లి. 2. పెరుఁగఁగ. 3. కొడం.

టీక. మీవారు = మీ బంధువులు; ఎఱుఁగుట = తెలిసికొనుట; ఎన్నఁడు?=ఎప్పుడు జరుగును? ఇంకన్ = ఇఁకమీఁద; కల్యాణంబున్ =వివాహమును; నీవు, ఏల; జంపఁగనడపెదు? = ఆలస్యము చేసెదవు ? రాకేందుముఖ!= పున్నమచందురునిబోలు ముఖముగల సుభద్రా! మాటాడక = మాఱుపల్కక; రావే = రమ్ము.

సీ. నన్ను గాంధర్వంబునను బెండ్లియాడవే
సి గ్గేల పడియెదే? చిగురుఁబోణి!
రతిఁ దేల్చి మదనసామ్రాజ్య మేలింపవే
తల యేల వంచెదే? జలజగంధి!
చెలులు వచ్చెదరు నాతలఁపు లీడేర్పవే
తడ వేల చేసెదే? ధవళనయన!
ముది నిచ్చగించి నామనవి యాలింపవే
కడ కేల పోయెదే? కంబుకంఠి!

తే. మనసు దాఁపంగ నేటికే? యనుపమాంగి!
చలము సాధింప నేటికే? చంద్రవదన!
మాటమాటాడ వేటికే? మధురవాణి!
చింత సేయంగ నేటికే? దంతిగమన! 190

టీక. గాంధర్వంబునను = గాంధర్వవివాహపద్ధతిని – [పెద్దలకుఁ దెలియక వధూవరు లిర్వురును సమాధానపడి కలిసికొను పద్ధతి గాంధర్వము.] జలజగంధి! = తామరపూవువంటి సువాసన కల సుభద్రా! రతిన్, తేల్చి = సురతమున సంతోషపెట్టి; మదనసామ్రాజ్యము = మదనుని దొరతనమును; ఏలింపవే! = పాలింపఁజేయుమా! తల ఏల వంచెదే! = తలను ఏల క్రిందికి వంచెదవు? ధవళనయన! = తెల్లని (ప్రకాశించు) కన్నులు కలదానా! నాతలఁపులు = నా కోరికలు; ఈడేర్పవే = నెఱవేర్పుమా; తడవు=ఆలస్యము; కంబు

కంఠి! = శంఖమువఁటి కంఠము కలదానా! మదిఁ=మనస్సులో; ఇచ్చగించి= అంగీకరించి ; నా మనవి, ఆలింపవే = నా ప్రార్థనమును వినుము; కడకుఁ = దూరముగాఁ.

అనుపమాంగి! = సాటిలేని అంగము కలదానా! మనసు=నీ మనస్సును; దాపంగనేటికే? = ఎందుకు దాఁచెదవు? చలము=పట్టుదలను; సాధింపనేటికే?= ఎందుకు సాధింపఁబూనెదవు? మధురవాణి! = మధురమైన మాటలు కలదానా! దంతిగమన! = ఏనుఁగునడకఁబోలు నడక కలదానా! చింత చేయంగనేటికే?= ఏల ఆలోచింపవలెను ?

క. గబ్బి మరుం [1]డొటి పెటుఁగక
గొబ్బునఁ బైఁ బడును; నీవుఁ గూడనివార్తల్
సుబ్బినఁ గార్యం బెక్కడఁ
దబ్బిబ్బో కా; క [2]పూర్వతనుబిబ్బో కా ! 191

టీక. అపూర్వతను బిబ్బోకా! = లోకోత్తరమగు శరీరవిలాసము కలదానా ! గబ్బి మరుండు = క్రూరుఁడగు మన్మథుఁడు; ఒటిపు, ఎటుంగక= ఉపాయ మాలోచింపక; గొబ్బునన్ = తటాలున; కూడని, వార్తల్ = అనుకూలములు కాని మాటలు . [పొందునొసంగని మాట లనియు నర్థాంతరము.] సుబ్బినన్ = పలికినయెడల; తబ్బిబ్బోగాక = తాఱుమాఱుగా నగుటయే కాని; కార్యంబు, ఎక్కడన్? = కార్యమెట్లు సెఱవేఱఁగలదు ?

క. మీఁదన్ వియోగసాగర
మీఁదన్ గలవా? లతాంగి! యే మెటుఁగ; వయో !
యీఁదా డన్నను మదనుఁడు
కోఁదా డనువాఁడు బిగువు కొనసాగునొకో. 192

---

1. డొఅవెరుకక - డాసవెట్టుక. 2. పూర్ణతను.

టీక. లతాంగి ! = తీగవంటి దేహము కల యో సుభద్రా ! మోఁదక్ = ఇఁకమోఁద; వియోగసాగరము = విరహసముద్రమును; ఈఁదంగలవా? = ఈఁది యొడ్డుచేరఁగలవా ? యనుట. అయో! = అయ్యో!; ఏమి, ఎఱుఁగవు = ఏసంగతిని తెలిసికొనలేవుకదా! ; ఈదాఁడు, అన్నను = నీవు 'ఈఁదాడు'అని పలుకఁగా; మదనుఁడు = మన్మథుఁడు;కోఁదాడు, అనువాఁడు= కోదాఁడు అని చెప్పువాఁడు. [ఒకఁడు ఈదాఁడనఁగా, నింకొకఁడు కోదాఁడు అని పలుకుననుట లోకోక్తి. ఈదాఁడు, కోదాఁడులు తాళవృక్షవిశేషములు. నీవొకటి తలఁచిన మన్మథుఁడు తా నొకటి తలఁచునని భావము.] [పై లోకోక్తి తానొకటి తలఁచిన, ఎదుటివాఁడింకొకటి తలఁచునను అర్థమున నుపయుక్తము.] బిగువు = నీ బింకము; కొనసాగునొకో? = సాగఁగలదా? - ఇఁకమోఁద నీకును విరహావ్యథ భరించుట యసాధ్యమని అర్థము. అలం. లోకోక్తి.

క. ఏలే యాలేఖ్యాకృతి
యే? లే ప్రాలేయకరముఖి! చూడ; వయో !
యే లే? శైలేయస్తని!
యే లే బాలేందునిటల ! యే లాఁతినఁటే? 193

టీక. ఏలే = ఎందులకే? ఆలేఖ్యాకృతియే? = చిత్తరువులోని ప్రతిమ యొక్క ఆకారమే యేల? ప్రాలేయకరముఖి! = చంద్రముఖి! లే = లెమ్ము; అయో! = అయ్యో ! చూడవు = నావైపు చూడకున్నావు; శైలేయస్తని! = పర్వతములఁబోలు స్తనములు కలదానా ! ఏలే? = ఎందుచేతనే ? బాలేందు నిటల ! = లేఁతచంద్రునిఁబోలు నుదురు కలదానా ! ఏలే = నన్నేలఁగదే! ఏఁ =నేను; లాఁతినఁటే = ఇతరుఁడనా? - వైవాఁడను గాననుట. మన మిర్వు రము మేనత్త, మేనమామల బిడ్డల మగుటచే వివాహమునకు (గాంధర్వమునకు) వావివరుసలు సరిపోయినవని భావము.

సీ. ఆ హార మిం పొ కుచా గ్ర మానక యున్న
నాహార మింపుగాఁ దబ్జవదన!
చెఱుకుఁబా లొదవువా తెఱి యీనిచోఁ గంతు
చెఱుకుఁ బాలాదునే చిగురుఁబోడి!
కళఁ దేరెడునెమ్మొగంబు ముద్దిడ కున్నఁ
గళలుదేరవు సుమీ కంబుకంఠి!
వలతేనిదురమున నలరింప కున్న న
వ్వాల రే నిదుర రాదు కలువకంటి!
తే. నేఁడు కాదు గదే! ప్రేమ నీకు నాకు
నాటి యున్నది మదిఁ జిన్ననాఁటినుండి;
యిటుల నేకాంతసమయ మెన్నఁటికి దొరకు?
నేల తప్పించుకొనియెదవే? లతాంగి!' 194

టీక. అబ్జవదన! = చంద్రునిబోలు ముఖము కలదానా! - లేక పద్మమువంటి ముఖము కలదానా! ఆ, హారము, ఇంపొ=ఆ ముత్యాలహారము ఇంపుగా నున్నట్టి; కుచాగ్రము = స్తనాగ్రమును; ఆనకయున్న=(మొమ్మున) గ్రహింపకయున్నయెడల; ఆహారము; ఇంపుగాదు.= రుచింపదు. చిగురుఁబోఁడి! = చిగురువంటి దేహము కల సుభద్రా! చెఱుకుఁబాలు, ఒదవు = చెఱుకు రసము, డూరుచున్నట్టి; వాతెఱ = పెదవిని; ఈనిచో = ఈయనియెడల; కంతుచెఱకు = మన్మథుని నిర్బంధమునకు; పాలాదును = గుఱి యగుదును. [చెఱుకుఁబాలాదుననుచో చెఱుకువింటికి లక్ష్యమగుదుననియును అర్థాంతరము.] కంబుకంఠి! = శంఖముఁబోలు కంఠము కలదానా! కళలు దేఱెడు=లావణ్యము పై కుబుకుచున్న - (సుభద్రముఖము చంద్రునిఁబోలునది కావున, కళలు దేఱు ననియు నర్థాంతరము.] నెమ్మొగమ్ము = చక్కని ముఖమును; ముద్దిడకున్న = ముద్దు పెట్టుకొనని చో; కళలు, దేఱువుసమీ! = జీవకళలు తేఱుకొనవుగదా!

కలువకంటి! = నల్లకలువలఁబోలు కన్నులు కలదానా! వలఁపేనిక్ = మన్మథునిఁ దురమునక్ = యుద్ధమునందు - సురతక్రీడయం దనుట. అలరింపకున్నక్ = సంతోషపెట్టనియెడల; అవ్వలక్ = పిదప; రే=రాత్రి; నిదురరాదు = నాకు నిద్రపట్టదు; నీకుక్; నాకుక్; ప్రేమ; నేఁడుకాదుగదే? = ఈనాఁటిది కాదు గదా! - చాలకాలమునుండియు నున్నదనుట. మదిక్ = మనస్సులో; నాటి యున్నది = నాటుకొని యున్నది; ఇటులక్ = ఈరీతిని; ఏకాంతసమయము= ఒంటరిగా నుండు వేళ; లతాంగి! = తీగవంటి దేహము కలదానా!

మ. అని బాహాపరిరంభసంభ్రమరసాయత్తైకచిత్తంబునక్
దను నీక్షింప నెఱింగి'యందియలమ్రోతక్ గేకినుల్ రా సఖీ
జను లేతెంచి'[1]రటంచు వే మొఱఁగి హస్తంబుక్ విడంజేసి నే
ర్పునఁ దప్పించుక పోవ భూవరుఁ డనుం [2]బూఁబోఁడికిం
గ్రమ్మఱిన్. 195

టీక. అని = అర్జునుఁడిట్లు పలికి; బాహా...చిత్తంబునక్ - బాహా = చేతులతోడి; పరిరంభ = ఆలింగనమందు; సంభ్రమరస = తత్తఱిపాటునకు; ఆయత్త = సిద్ధపడిన; ఏకచిత్తంబునక్ = ఒకేమనస్సుతో; తనుక్ =సుభద్రను; ఈక్షింపక్ = చూడఁగా; ఎఱింగి = తెలిసికొని; అందియలమ్రోఁతక్ = తమ కాలియందెల ధ్వనుల ననుసరించి; కేకినుల్ = ఆఁడునెమిళ్లు; రాక్ = రాఁగా; సఖీజనులు = తన(సుభద్ర) చెలికత్తెలు; ఏతెంచిరి = వచ్చుచున్నారు; అటంచుక్ = అని పలుకుచు; వే = వేగముగా; మొఱఁగి = వంచించి; హస్తంబుక్ = తన చేతిని; విడంజేసి = విడిపించుకొని; నేర్పునక్ = ఉపాయమున; తప్పించుకపోవక్ = తప్పించుకొనఁగా; భూవరుఁడు = రాజైన యర్జునుఁడు; కమ్మఱిక్ = మఱల; బూఁబోఁడికిక్ = ఆ సుభద్రనుగూర్చి; ఇట్లనున్.

---

1. రటంచునే. 2. బూఁబోఁణి.

క. 'కలహంస కేకిశుకములు
పిలపిల నేతేర నీవు పెంచిన వనిగా
తలఁచెదవు మరుఁడు పై ఁ గా
వలిఁ బెట్టిన దెఱఁగి తిరుగు వనజాతముఖీ. 196

టీక. కల...ములు = హంసములు, నెమిళ్లు, చిలుకలును; పిలపిలఁ, పతేరఁ = గునగునమని రాఁగా; నీవు, పెంచినవి, అనిగాఁ దలఁచెదవు? = నీవు పెంచిన పక్షులని తలఁచుచున్నావు; మరుఁడు = మన్మథుఁడు; పైఁ = నీపైని; కావలిపెట్టినది=తప్పించుకొన వీలులేకుండునట్లు కావలిగా నుంచుటను- అనఁగా వీనివలన విరహతాపము నింకను ఎక్కువచేయుటను; ఎఱిఁగి = తెలిసికొని; వనజాతముఖీ! = తామరపూవువంటి ముఖముకల సుభద్రా!; తిరుగు = మరలుము.

క. వెలిదమ్మికలువకొలఁకుల
యెలదెమ్మెర లొలయ వాని నెగఁ బోయుచు నో
చెలి! జుమ్మని విరహులకుం
దలదిమ్ము ఘటించుఁ దుమ్మెదలది మ్మిచటన్. 197

టీక. ఓ చెలి! = ఓప్రియంరాలా! వెలిదమ్మికలువకొలఁకులఁ = తెల్ల తామరలు, కలువలు కల సరస్సులందలి; ఎలదెమ్మెరలు = పిల్లవాయువులు; ఒలయఁ = ప్రసరింపఁగా; వానిఁ; ఎగఁబోయుచుఁ = రేఁపుచు; జుమ్మని = జుమ్మని ధ్వనిచేయుచు; విరహులకుఁ = వియోగముపొంది యున్న వారికి; తుమ్మెదలదిమ్ము = తుమ్మెదల గుంపు; ఇచటఁ; తలదిమ్ముఁ = తలనొప్పిని; ఘటించుఁ = కలిగించును.

సీ. కలకంఠి! నీకటాక్షము గల్గ నిన్నాళ్లు
మరుశిలీముఖముల సరకు సేయ;

[1]సతివ! నీయభిముఖ్యము గల్గ నిన్నాళ్లు
చందమామ నొకింత సడ్డ సేయ;
రమణి! నీప్రియవచనము గల్గ నిన్నాళ్లు
కలికి రాచిలుక లక్ష్యంబు సేయఁ;
గొమ! నీకరావలంబము గల్గ నిన్నాళ్లు
లేమావిచిగురాకు లెక్కసేయఁ!

తే. జూడక మొగంబు ద్రిప్పి మాటాడ కిపుడు
చేదిగిచి పట్టుక పరాకు [2]చేసినపుడె;
యేమి పుట్టుకొ కైలాట! మింక మీఁద
మగువ! దయ లేక విడనాడఁ దగునె నీకు? 193

టీక. కలకంఠి! = మధురమైన కంఠము కల సుభద్రా! నీ కటాక్షము= నీ శ్రేఁగంటిచూపులు; కల్గక = ఉండుటవలన; ఇన్నాళ్లున్ = ఇన్ని దినము లును; మరు శిలీముఖములక = మదనుని బాణములను; సరకుచేయక = లెక్కింపకుంటిని. (అనఁగా సుభద్రవాల్చూపులు మన్మథునిబాణములవలె నున్న వనుట. అర్జునున కామెపై వలపు ఉండుటవలన మన్మథునిబాణము లాతనిని బాధింపవలసినది; కాని యింతకాలము ఆమె యాతనిసమీపమున నుండుటచే ఆ బాధ తెలియలేదు; ఆమె అతనినివిడిచి పోయినచో నిఁక మీఁద వానిని సరకు చేయవలసి వచ్చునని భావము. ఇట్లే యిందు ప్రతిపాదమునను విశేషమును ఊహింపవలెను.] అతివ! = చెలీ! నీ యాభిముఖ్యము=నీ వెదురుగా నుండుట; కల్గక = కల్గుటచే; ఇన్నాళ్లు; చందమామక = చంద్రుని; ఒకింత = కొంచె మైనను; సడ్డచేయక = లక్ష్యము చేయను. [చంద్రునిఁబోలు నామెముఖ మెదురుగ నుండుటచే నాతనిని లెక్కచేయకుండెనని యర్థము. మఱియు విర హము లేనందున తన్నేమియుఁజేయఁజాలఁడని లెక్కింపకుండెనని భావము.]

---

1. కనకాంగి నీసమ్ముఖము. 2. చెప్పిన.

ప్రియవచనము = ఇంపైన మాట; కలికిరాచిలుకక్ = ముద్దురాచిలుకను; లక్ష్యంబుచేయక్ =లెక్కచేయను. (ఇచటను భావము మీఁదిరీతినే గ్రహించునది.) కొమ! = కొమ్మా! నీ కరావలంబము = నీచేతియొక్క యవలంబనము - ఆశ్రయము; కల్గక్ ; (మావిచిగురునకు కరమునకును బోలిక)

(ఇఁక గీతపద్యములోని రెండు పాదములును మీఁది సీసపాదములతో సంబంధించును.) చూడక = కటాక్షములతో చూడక; మొగంబు త్రిప్పి = నీ యాభిముఖ్యము నీయక; ఇపుడు; మాటాడవు = ప్రియవచనములతో సంభాషింపవు; చే దిగిచి = చేయి లాగి; పట్టుక = పట్టుకొని; పరాకుచెప్పినపుడె = సేవలు తెల్పినపుడే - నీ సేవకుఁడనని స్పష్టపఱిచినపుడే - (ఇట్లు చేయుచున్నావని శేషము.) ఇపుడు - ఈసమయమున: (మాటాడవని భావము.) ఇంక మీఁదక్ = ఇఁకపైని; కైలాటము = మోసము; ఏమి పుట్టునో! (ఇఁక మీఁద - నీవు నన్ను విడుచుటచే నా ప్రాణములకే యేమి మోసము వచ్చునో యని భావము.) దయలేక = నాపై కనికరింపక; నీకుక్ ; విడనాడఁదగునె?= విడుచుట న్యాయమా? అలం. క్రమము, ఉపమ.

క. మొక మెఱుక కలదు గదవే?
మకరాంకునియనుఁగు మేనమావకు నీకుం;
'దికమకలు చేయ వల' దను
మకటా! మేడపయి కేఁగునపుడైన; జెలీ!' 199

టీక. మకరాంకుని...మావక్ = మన్మథుని మేనమామ యగు చంద్రునకును; నీకుక్ ; మొక.....కదవే! = ముఖపరిచయము కలదుకదా! (నీముఖమునకును, చంద్రునకును పోలిక కలదనియు భావము.) అకటా! = అయ్యో! మేడ.....డైనక్ = నీవు మేడమీఁదికిఁ బోయినపుడైనను; జెలీ! = ఓ ప్రియంకరాలా! తికమకలు చేయవల దనుము = నన్ను చిక్కులు

పెట్టవద్దని యాతనితోఁ జెప్పుము. (సౌధము చంద్రమండలముఁ దాఁకుచున్నదని ధ్వనితము.)

వ. అని యనేకప్రకారంబులం దనమనోఽనురాగంబు తేటపడం బలికినఁ జెలుల నటియు నెపంబునం బరాకు చేసికొని చిఱు[1]చెమట క్రమ్ము నెమ్మొగమ్ము మకరందబిందు కందళితారవిందంబు చందంబునం దనర నరవీఁడు కుచ్చిళ్లు నెత్తి చెక్కుచు, నొక్కింత జాఱు పయ్యంటఁ జక్కం జేర్చుచు, నొకింత వదలు వేసలి నలవరింపుచుఁ, గొండొక చెదరుపాపటఁ గుదురు కొల్పుచుఁ, జక్కెరవిల్తుం డెక్కడ వెన్నాడునో? యను భయంబునంబోలె నించుకించుక తిరిగి చూచుచు, ననుగత కేకిహంసంబులపై వెగటునంబోలెఁ జలించుచు, నీ యొళవు సకియలకుం జెప్పకుమని రాచిల్కకుఁ బ్రియంబులు నెప్పుచు, మగతేటి యంటి యంటని ప్రసూనకళికపోలిక నరవిరి బాగుతో[2]ఁ బోలికప్పురంపుటనంటుల నంటు ద్రాక్షపందిరుల తెరువులఁ బూఁదేనె కాలువలు దాఁటి, చెంగలున బావుల డగ్గఱి[3], కుంకుమనీటికేళాకూళి యోరవట్టి, వట్టివేళ్ల చప్పరంబులనీడ క్రీడాభరం బీడిచికొని పోవ నివ్విధంబున. 210

టీక. అనేకప్రకారంబులన్ = పెక్కు విధముల; మనోఽనురాగంబు = మనస్సునందలి ప్రేమ; అరయు నెపంబునన్ = వెదకు మిషతో; పరాకుచేసికొని = వినినిదానివలె నటించి; చిఱుచెమ్మట=కొలఁదిచెమట; క్రమ్ము=వ్యాపించు; నెమ్మొగమ్ము = అందమైన ముఖము; మకరంద...చందంబునన్ = పూవుందేనెబిందువులచే దట్టమైన తెల్లతామరపూవురీతి; తనరన్ = ప్రకాశింపఁగా; అఱవీడు = సగముజాఱుచున్న; చెక్కుచున్ = దోఁపికొనుచు; వేన

---

1. చెమ్మట. 2. సోలి. 3. ఱ వెడలి.

లిక్ = కొప్పును; అలవరించుచుక్ = సవరించుకొనుచు; కొండొక=కొంచెము; చక్కొఱవిల్తుండు = మన్మథుఁడు ; వెన్నాడునో? = వెంబడించునో? ఇంచుకించుక = కొంచెము కొంచెము. అనుగత. కేకిహంసంబులపైక్ = అనుసరించి వచ్చుచున్న నెమిళ్లపైని, హంసలపైని; వెగటునంబోలెక్ = అనిష్టముచేతవలె; ఈయెళవు = ఈ రహస్యము; మగతేఁటి = మగతుమ్మెద; అంటియంటని = ముట్టియం ముట్టని; ప్రసూనకళికపోలిక్ = పూవు మొగ్గవిధమున; అరవిరి భాగుతో = సగము వికసించిన పూవు చక్కనగుతో ; పోలి = సరిపోలి; అంటు = అంటుకొనియున్న—వానిపై నల్లుకొనియున్న యనుట. తెరువున్ = మార్గమున ; డగ్గఱి = సమీపించి; కేళాకూళియోరపట్టి = నీటియంత్రము మార్గము ననుసరించి; (లోన దిగి జలక్రీడలొనర్ప ననువగు కృత్రిమతటాకము కేళాకూళి యని ప్రసిద్ధము.) వట్టి ..నీడన్ = వట్టి వెళ్లచేఁ గట్టఁబడిన పందిళ్ల నీడయందు; వ్రీడాభరంబు = ఎక్కువైన సిగ్గు; ఈడిచికొని పోవన్ = లాగి కొనిపోఁగా; ఇవ్విధంబునన్ = ఈ రీతిని. ముందున కన్వయము.

క. ఆ ఘునునిఁ బాసి మంజీ
రాఘోషము మెఱయ నరిగె నంతఃపురికిన్
వే ఘునజఘున తళుక్కన
మేఘము నెడఁబాసి పోవు మెఱుపో యనఁగన్. 201

టీక. ఘునజఘున = గొప్ప పిఱుదులు గల యా సుభద్ర; తళుక్కున = తటాలున; మేఘము.....యనఁగన్ = మేఘమును విడిచిపెట్టి పోయిన మెఱుపేమో యనునట్లుగా; (ఉత్ప్రేక్ష.) వే=వేగముగా! మంజీరా ఘోషము, మెఱయన్ = అందెలచప్పుడు వెలయఁగా; ఆ ఘునునిన్ =గొప్ప వాఁడగు నా యర్జునుని; పాసి = విడిచి; అంతఃపురికిన్ ; అరిగెన్ = వెళ్లెను.

క. ఎటువంటినేర్పరి నిఖా
విటునల్లుఁడు! నడుము నిల్చి వెడసింగిణిచే

నటు చూ పిటు నిటు చూ పటుఁ
బటురయమున నేసె నాసుభద్రార్జునులన్. 202

టీక. నిశావిటునల్లుఁడు = చంద్రునికి మేనల్లుఁడగు మన్మథుఁడు; ఎటువంటి నేర్పరి! = ఎట్టి నేర్పుకలవాఁడో కదా! నడుమ నిల్చి = సుభద్రార్జునులకు మధ్యభాగమున నిలువఁబడి; వెడసింగిణిచేఁ = చెఱకువింటిచే; అటు చూపి+ఇటు = ఆ వైపుచూపి, ఈవైపునను; ఇటుచూపి+అటు = ఈ వైపు చూపి, యావైపునను; ఆ సుభద్రార్జునులఁ; పటురయమునఁ = మిక్కిలి వేగముతో; ఏసెఁ = కొట్టెను.

(ఇటఁ గొందఱు 'అటుచూపు+ఇటు, ఇటుచూపు+అటు' అను పాఠములఁ గీకరించి,-మన్మథుఁడు అర్జునుని చూపును సుభద్రమీఁదికిని, సుభద్ర చూపును అర్జునునిమీఁదికిని బాణములుగాఁ బ్రయోగించెనని యర్థము చెప్పుదురు.)

తే. కోప[1]మగువారి బెదరించి కూర్పనేర్చుఁ;
గూడి మనువారిఁ దమిఁ గొల్పి కూర్ప నేర్చుఁ;
గొమ్మలకు మగలకుఁ బెండ్లిఁ గూర్ప నేర్చు;
జగతి నెంతటి యుపకారి శంబరారి. 203

టీక. కోపము, అగువారిఁ = ప్రణయకోపము కలవారిని; బెదరించి = జడిపించి; కూర్ప నేర్చుఁ = కలియఁనట్లుచేయ నేర్చును; కూడము+అనువారిఁ = మేమొకరితో నొకరము కలిసికొనము: అనువారిని - (కూడఁ మనువారిని = కలసిమెలసి తిరుగువారిననియు నర్థాంతరము.) తమిగొల్పి = ప్రీతిని కలిగించి; కొమ్మలకుఁ = స్త్రీలకును; మగలకుఁ = మగవారికిని; శంబరారి = శంబరుఁడను రాక్షసునికి శత్రువగు మన్మథుఁడు; జగతిఁ = లోకమునందు; ఎంతటి యుపకారి! = గొప్ప యుపకారమొనర్చువాఁడు కదా!
అలం. కావ్యలింగము.

---

1. మను.

ఆశ్వాసాంతము

శా. దాక్షిణ్యాకరమూర్తి! షోడశమహాదానాదిపుణ్యక్రియా
దక్షా! యాశ్రితదీనరక్షణకళాధౌరంధరీసత్కృపా
వీక్షా! శాశ్వతకీర్తి వైభవరమాభృచ్చోళసింహాసనా
ధ్యక్షా! దుర్దమరాట్కిరీటదళనైకాక్షేయకాక్షేయకా! 204

టీక. దాక్షిణ్యాకరమూర్తి ! = ఆశ్రితపక్షపాతమునకు గనియై యున్న శరీరముకలవాఁడా! షోడశ...దక్షా! = పదునాఱు మహాదానములచే వృద్ధిపొందిన పుణ్యముగల కార్యములందు సామర్థ్యము కలవాఁడా! ఆశ్రిత... ...వీక్షా ! = ఆశ్రిత = ఆశ్రయించినవారియొక్కయు; దీన = దిక్కులేని వారియొక్కయు; రక్షణ = రక్షించుట యను; కళా = విద్యయొక్క; ధౌరం ధురీ = భారవాహిత్వముతోడి; సత్కృపావీక్షా! = దయతోడి చూపు కల వాఁడా! శాశ్వతకీర్తి! = స్థిరమగు కీర్తి కలవాఁడా! వైభవ...ధ్యక్షా! - వైభవ రమాభృత్ = ఐశ్వర్యలక్ష్మిని భరించుచున్న; చోళసింహాసనాధ్యక్షా! = చోళ రాజ్యసింహాసనమునకుఁ బ్రభు వగువాఁడా! దుర్దమ...కాక్షేయకా! - దుర్దమ రాట్ = అసాధ్యులగు రాజులయొక్క; కిరీటదళన = కిరీటములను విఱుగఁ గొట్టుటయందు (పడఁగొట్టుటయందు); ఏకాక్షేయ = ముఖ్యమై భంగము లేని (ఎదురులేని యనుట) కాక్షేయకా! = కత్తి కలవాఁడా! (ఇవి యన్ని యును శ్రీరఘునాథరాయలకు విశేషణములు.)

క. కలహారంభణకౌతూ
హాలపులకితభుజపరా
క్రమార్జితనానా
జలదుర్గవనీదుర్గ
స్థలదుర్గాహార్యదుర్గసామ్రాజ్యనిధీ! 205

టీక. కలహా...నిధీ! - కలహ = యుద్ధమయొక్క; ఆరంభణ = ప్రారంభమునందలి; కౌతూహల = సంతోషముచేత; పులకిత = గగుర్పొడిచిన; భుజ = భుజములయొక్క; పరాక్రమ = శౌర్యముచేత; ఆర్జిత = సంపాదింపఁ బడిన; నానా = అనేకములైన; జలదుర్గవనీదుర్గస్థలదుర్గ = జలదుర్గములు, వన

దుర్గములు, స్థలదుర్గములు; అహార్యదుర్గ = గిరిదుర్గములు అను నీ దుర్గముల తోడి; సామ్రాజ్య = గొప్పరాజ్యమునకు; నిధీ! = నిధి యైనవాఁడా! - గొప్ప చక్రవర్తి యైనవాఁడా! (ఇవి రఘునాథరాయలకు విశేషణములు.)

స్రగ్విణి.—దుగ్ధవారాశివిద్యోతికీర్తి! సుధా
భుగ్ధురీణామనాగోభగవర్తీ! దయా
దృగ్ధుతాశేషధాత్రీమరున్నిస్స్వతా!
స్నిగ్ధసార స్వతస్సిద్ధసారస్వతా. 206

టీక. దుగ్ధ...కీర్తీ! = పాలసముద్రమువలె ప్రకాశించు కీర్తి కల వాఁడా!; సుధా.....వర్తీ! = సుధాభుగ్ధురీణ - అమృత మాహారముగాఁగల దేవతలకుఁ బ్రభువగు నింద్రునివలె; అమనాక్ =తక్కువకాని; (ఎక్కువైన) భోగవర్తీ! = భోగములందలి ప్రవర్తన కలవాఁడా!; దయా...నిస్స్వతా! - దయాదృక్ = దయ గల దృష్టిచే; ధుత = పోఁగొట్టఁబడిన; అశేష=సమస్త మైన; ధాత్రీమరున్నిస్స్వతా! = బ్రాహ్మణుల యొక్క నిర్ధనత కలవాఁడా! - దయతో బ్రాహ్మణుల కందఱికిని లెక్కలేని ధనముల నొసఁగువాఁడా! యనుట. స్నిగ్ధ.....సారస్వతా! - స్నిగ్ధసార = మనోహరమైన సారము (శ్లేష్మాంశము) గల; స్వతఃసిద్ధ = అప్రయత్నముగఁ దనంత కలిగిన; సారస్వతా! = సాహిత్యవిద్య కలవాఁడా! - లేదా సంగీతసాహిత్యాది సమస్తనిద్యలు కల వాఁడా! (ఇవన్నియును రఘునాథరాయలకు విశేషణములు.)

గద్యము, ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధప్రసిద్ధసార స్వతసుధాసారజనిత యశోలతాంకూర చేయకూర లక్ష్మణా మాత్యతనయ వినయధురీణ సకలకళా ప్రవీణాచ్యుతేంద్ర రఘునాథభూపాలదత్తహస్తముక్తాకటకవిరాజమానవేంకట కవిరాజప్రణీతం బయిన విజయవిలాసం బనుమహాప్రబంధంబు నందు ద్వితీయాశ్వాసము.

టీక. ప్రథమాశ్వాసాంత గద్యమునకు వలెనే.

శ్రీ

విజయవిలాసము

తృతీయాశ్వాసము

జానకీ మనోహర
పూజాంచితహృత్పయోజ! పోష్యాఖిలది
గ్రాజ!సకలార్థిజనని
ర్వ్యాజకృపా! యచ్యుతేంద్ర రఘునాథమణీ! 1

టీక. శ్రీజానకీ.....పయోజ ! - శ్రీజానకీమనోహర = శోభాంచిత యగు సీతాదేవికి భర్త యగు శ్రీరామునియొక్క; పూజా=పూజచే; అంచిత= ఒప్పిన; హృత్పయోజ! = హృదయకమలము కలవాఁడా!; పోష్యాఖిలదిగ్రాజ!= పోషింపఁదగిన సమస్తదిక్కులయందలి రాజులు కలవాఁడా ! సకలార్థిజన నిర్వ్యాజకృపా! = సమస్తయాచకులయెడను నిరుపాధికమగు దయకలవాఁడా!

తే. అవధరింపు కథాకర్ణనాతివేల
హర్షులై నట్టి దివ్యమహర్షులకును
తతసమస్తపురాణకథాశతాంగ
సూతుఁడై విలసిల్లెడు సూతుఁ డనియె. 2

టీక. అవధరింపు = అవధరింపుము - వినుము. కథాకర్ణనాతివేలహర్షులు= ఈ (యర్జునుని) కథను వినుటయందు హద్దుమీఱిన సంతోషము కలవారు; ఐనట్టి = అయియున్న; తత.....సూతుఁడు = విస్తారమైన సమస్తపురాణకథ లనెడు రథమునకు సారథియైనవాఁడు; విలసిల్లెడు = ఒప్పియున్న.

క. ఆ రీతి నంతిపురమున
నారీతిలకము సఖీజనంబులు గొలువం
జేరినపిమ్మట మదిలోఁ
గూరినపిమ్మట విరాళిఁ గొని నరుఁ డుండెన్. 3

టీక. అంతిపురమునన్ = అంతఃపురమునందు; నారీతిలకము = ఉత్తమ యువతి యగు సుభద్ర; చేరినపిమ్మటన్, మదిలోన్ = మనస్సునందు; కూరిన, పిమ్మటన్ = పాదుకొనిన విచారముచేత; నరుఁడు = అర్జునుఁడు; విరాళిఁగొని = విరహమును పొంది.

తే. కృష్ణుననుమతి రుక్మిణీకీరవాణి
వచ్చి భోజన మిడఁ దల వంచి యగ్గ
లంబయిన చింత వలసియొల్లమి నతండు
సొగటులను బోయి కసిగాటులుగ భుజించె. 4

టీక. రుక్మిణీకీరవాణి = చిలుక పలుకులవంటి పలుకులు గల రుక్మిణీదేవి; కృష్ణుననుమతిన్ = కృష్ణునియానతి ననుసరించి; వచ్చి; అగ్గ.....చింతన్ = ఎక్కువయిన విచారముతో; అతండు = అర్జునుఁడు; వలసియొల్లమిన్ = కావలసియుఁ, నిష్టము లేనట్లుగా; సొగటులను బోయి = బడలికలు పొంది; కసికాటులుగన్ = సహింపని విధమున; భుజించెన్ = తినెను.

తే. మునుపు సైఁపదు సంతోషమున భుజింప;
వెనుక సైఁపదు చింతచేతను భుజింప;
బాలకడ నున్నయపు డెడఁబాసినపుడు
నొక్కతీ రయ్యె భరతవంశోత్తమునకు. 5

టీక. మునుపు = తొలుత - సుభద్ర తనయెదుట నున్నపుడనుట. సంతోషమునన్ = సంతోషము కల్గిన కారణమున; భుజింపన్ = తినుటకు; సైఁపదు =

సహింపదు - ఆహారము హితవుకాదనఁటఁ. వెనుకఁ = పిదప - సుభద్ర వెడలి పోయినపిదప; చింతచేతను = ఆమె యెడుట లేదే యను విచారముచేత; కడ నున్నయపుడు = సమీపమునం దున్నపుడు; ఎడఁబాసినపుడు = విడిచినపుడు; భరతవంశోత్తమునకుఁ = అర్జునునకు; ఒక్కతీరయ్యెఁ = ఒకే విధముగ నయ్యెను- భేదము లేకుండెను.

ఉ. ఎక్కడఁ జిప్పిల్లినఁ దరలేక్షణ వచ్చెనటంచు లేచు; నే
దిక్కున నల్కలైన సుదతీమణి [1]పల్కని యాలకించు; నే
చక్కఁ దళుక్కుమన్న [2]నల జవ్వనిమైసిరి యంచుఁ జూచు;న
మ్మక్క! కిరీటిమోహసముద్గత నే మనవచ్చు నయ్యెడన్?

టీక. తరలేక్షణ = చలించు కన్నులు గల సుభద్ర; అల్కడు, ఐనఁ = సందడియైనను; సుదతీమణిపల్కని = సుభద్రమాటయని; ఏ చక్కిఁ =ఏవైపున; అల జవ్వనిమైసిరి = ఆ సుభద్రయొక్క లావణ్యము; అమ్మక్క! = ఆహాహా! కిరీటిమోహసముద్గతఁ = ఆ యర్జునుని ప్రేమయొక్క యతిశయమును.

ఉ. చక్కెరకెంపుమోవిఁ గని సారెకుఁ జిల్క మొగంబు వేఁడఁ
గాఁ, జొక్కపుఁజిల్వకప్పుజడఁ జూచి మయూరము లట్టు
సాఁపఁగాఁ, జక్కని తమ్మిపూ పడుగుజాడలఁ గన్గొని రాజ
హంసముల్, త్రొక్కుడుపాటు చెందఁగ వధూమణి వచ్చుట
లెంచు నెమ్మదిన్. 7

టీక. చక్కిఁఅ కెంపుమోవిఁ = మధురమైన యెఱ్ఱని పెదవిని; కని = చూచి; సారెకుఁ = మాటిమాటికిని; చిల్క = చిలుక; మొగంబు=ముఖమును; చొక్కపు .....జడఁ = సొగసై, పామువలె నున్న నల్లని జడను; మయూరములు = నెమిళ్లు; అట్టు, చాపఁగాఁ = మెడ చాపఁగా; చక్కని.....

---

1. మాటని. 2. నెల.

జాడలక్ = చక్కని తామరపూవులవంటి పాదచిహ్నములను; త్రొక్కుడు పాటు చెందఁగక్ = కళవళపాటు - తడఁబాటు పొందఁగా; వధూమణి = సుభద్ర(యొక్క;) వచ్చుటలు = రాఁకలను; నెమ్మదిక్; ఎంచుక్ = భావించును. ఇచట పెదవింగని చిలుక యెట్టిని చక్కెఱ యనియు, జడను గాంచి నెమిలి పామనియు, పాదములం గాంచి హంస తామరలనియు భ్రాంతిపొందిన వని భావము. అలం. భ్రాంతిమంత్రము.

తే. మారుతమ్ములవాఁడికి, మలయకూట
మారుతమ్ముల వేఁడికి, మట్టుమీఱు
చంద్ర కిరణమ్ములకు, శుక శారికాళి
చంద్ర కి[1]రణమ్ములకుఁ జాల జలదరించు. 8

టీక. మారు తమ్ములవాఁడికిక్ = మన్మథుని బాణములగు పద్మముల తీక్ష్ణత్వమునకును; మలయ.....వేఁడికిక్ = మలయపర్వతశిఖరములపైనుండి వచ్చు వాయువుల వేఁడిమికిని; మట్టుమీఱు = హద్దుమీఱియుండన్న; చంద్ర కిరణమ్ములకుక్; శుక.....ణమ్ములకుక్ = చిలుకలు, గోరువంకలు, తుమ్మెదలు, నెమిళ్లు చేయుం యుద్ధమునకు; (రణమ్ములకుక్ = రణరణధ్వనులకు అనియం నర్థమును చెప్పుకొనవచ్చును.) చాలక్ = మిక్కిలి, జలదరించుక్ = (భయముచే) వణఁకును. [విరహావస్థయందు ఉన్నవారికి చల్లనివగు వారిజాత, మలయానిలాదులు తాపముఁ గల్గించుటయుం శుకశారికాదుల మధురధ్వనులు దుస్సహములగుటయుం స్వభావము.] అలం. యమకము.

చ. 'విరహిణులం గలంపఁగల వీరులు వీ రని తమ్ముఁ జేర న
య్యురుకుచవాలుఁజూపులకు నోడుట నంకము కాఁగ మీ
నముక్, హరిణమునట్లనే తపు శరాంశులు నోడెనొ కాక
బాలిక, గరఁపఁగ రాదె? యేల ననుఁ గ్రాఁచెద రీమక రైణ
లాంఛనులో. 9

---

1. రవమ్ము.

టీక. విరహిణులక్ = విరహమును పొందు యంవతులను; కలంపఁగల వీరులు = కలఁత పెట్టఁగల పరాక్రమవంతులు; వీరు, అని = ఈ మకరలాంఛన, హరిణలాంఛనులు (మన్మథ చంద్రులు) అని; తమ్ముక్ = మదన, చంద్రులను; చేరక్ = ఆశ్రయింపఁగా (మత్స్యము, హరిణము ఆశ్రయింపఁగా ననుట.) అయ్యురకుచవాలుఁజూపులకున్ = పెద్దస్తనములు కల యా సుభద్రయొక్క క్రేఁగంటిచూపులకు; ఓడుటన్ = అపజయముపొందుటను; అంకముగాఁగన్ = చిహ్నమగునట్లుగా; మీనమున్, హరిణమునట్లనే=(ఆ యోడిపోయిన) చేఁప, జింకలవిధమునసే; తమ శరాంశులు = తమయొక్క బాణములను, కిరణములును;(మన్మథుని బాణములును, చంద్రుని కిరణములు నని భావము.) ఓడెనో!= ఓడిపోయెనో, యేమో! కాక = అట్లే కానియెడల; బాలిక్ = సుభద్రను; కరఁపఁగరాదె? = కరఁగింపరాదా? - ఆమెమనస్సు ద్రవించి నన్నామె పొందునట్లు చేయరాదా! యనుట. ఈ మకరైణలాంఛనుల్ =(మకరము=మత్స్యము) మత్స్యము చిహ్నముగాఁ గల యా మన్మథుఁడును, జింక చిహ్నముగాఁ గల యా చంద్రుఁడును; నను; క్రేఁచెదరు ఏల? = నన్నేల తపింపఁజేయవలెను?

తా. 'మీనమును, జింకయును సుభద్రయొక్క కన్నుల కోడిపోయఁ. యీమెయందలి పగను సాధింపఁగోరిచంద్ర, మన్మథులు విరహిణులగు వనితలను బాధింపఁగల వీరులుగదా! యని వారి నాశ్రయింపఁదలఁచినవి. అందు మీనము మన్మథు నాశ్రయించెను; జింక చంద్రు నాశ్రయించినది. అవి వారికి అంకములైనవి. ఆ మత్స్యహరిణము లోడిపోయినట్లే మన్మథునిబాణములును, చంద్రునికిరణములును కూడ ఆమెచూపుల కోడిపోయినవా యేమి? ఓడిపోకున్నచో, అవి యీమెమనస్సును కరఁగించుట మాని, నన్నేల యిట్లు బాధింపవలెను?' అని యర్జునుఁ డనుకొనుచున్నాఁడు. సుభద్రనయనములు చేఁపలతోను, మదనుని బాణములగు అరవింద, నీలోత్పలములతోను సరిపోలుచున్నవనియు, ఆమెచూపులు జింకచూపులవలె నున్నవనియు, చంద్రకాంతులవంటి కాంతులను విరఁజల్లుచున్నవనియుం భావము. అలం. ఉత్ప్రేక్ష.

క. ఇన్నాళ్లు సేవ సేయుచు
నున్నదియుం బోయెు నేఁ డయో! కొఁగిలి యి
య్యున్నంతఁ 'జదువఁ బెట్టుఁగ
నున్నమతియుఁ బోయె' ననుఁ టహో నిజ మయ్యెన్. 10

టీక. ఇన్నాళ్లు = (ఇన్ని+నాళ్లు) ఇన్ని దినములును; ఉన్నదియ్ = ఉండినదికూడ; ఆయో! = అయ్యో! 'చదువు.....బోయె్' =చదువుటకుఁ బంపినచో, ఉన్నబుద్ధియు నశించెను అనునది లోకో క్తి. మేలు కలుగునని తలఁ పఁగా కీడు కలిగెనని చెప్పినపు డీ లోకో క్తిని వాడుట కలదు. నిజమయ్యె్ = యథార్థమయ్యెను.

తే. అంతిపురమున కరుగుచో నింతి తిరిగి
యోరగాఁ జూచునపుడు శృంగారరస ము
పారముగ నుబ్బ జాలెత్తె నౌర! దాని
చలమనోహరలోచనాంచలము చెలము. 11

టీక. అంతిపురమునకుఁ = అంతఃపురమునకు; ఏఁగుచోఁ = వెడలు నప్పుడు; ఇంతి = సుభద్ర; తిరిగి=మఱల - వెనుకకు ననుట; శృంగారరసము = శృంగారమనెడి జలమును; అపారముగఁ = అత్యధికముగా; ఉబ్బఁ =పొంగు నట్లుగా; దాని.....చెలమ = ఆ సుభద్రయొక్క చలించుచు, మనస్సు నాకర్షించుచున్న కనుగొలుకు అను నీటి యూట గల చిన్న గోయి; జాలు, ఎత్తెఁ = ఏఱుగాఁ బ్రవహించెను. ఔర! = ఆహా! ఆమె యంతఃపురములో నికిఁ బోవునపుడు తన్ను తిరిగి చూచి, కన్నులనిండుగ నీరు కార్చెననియు, దానింబట్టి యామెకు తనపై అపారమగు ప్రేమ కలదని తెలియుంచున్నదనియు నర్జునుఁడు తలంచెనని భావము. అలం. రూపకము.

సీ. అర్జునుండను నేనె యని తెల్పినంతనే
మిట్టి మ్రాన్పై పడె మెలఁతచూపు;

గాంధర్వమునఁ బెండ్లి కమ్మనునంతనే
పచ్చకప్పుర మయ్యె భామపల్కు;
బలిమిమైఁ బట్టంగఁ దలకొనునంతనే
యొకబండికల్లయ్యె నువిదపిఱుఁదు;
సొలపుఁబయ్యెదఁ దేఁకి చూఁపు నన్నంతనే
పచ్చపూసాయెఁబో పడఁతియారు;
తే. పేరు వివరించి నే నేల బేల నైతిఁ?
[1]గోర్కి యొఱఁగించి నే నేల గోల నైతి?
బలిమిఁ బై ఁబడి నే నేల [2]బయటఁ బడితి?
బ త్తి గనిపించి నే నేల పలుచ నైతి? 12

టీక. మిట్టి = మిడిసి; మిమ్మైన = చేఁపయై; బేడిసచేపవలె నుండెనను. భామపల్కు = సుభద్రమాట; పచ్చకప్పురము, అయెన్ = పచ్చకర్పూరమువలె వారించి పోయెనని యర్థము; మాట లేకుండెనని భావము. బలిమిమ్మైన్ = బలాత్కారముగా; పట్టంగఁదలకొనునంతనే = పట్టుకొనుటకు సిద్ధపడఁగానే; ఒక బండికల్లయ్యెన్ = అలవికాని దాయెను. సొలపుఁబయ్యెదన్ = అందమైన పైఁటను; పడఁతియారు = సుభద్రనూఁగారు; పచ్చపూసాయెఁబో = పచ్చపూస వలెఁ గంటి కగపడని దయ్యెనుగదా! పేరుఁవివరించి=నా పేరు స్పష్టముగాఁ జెప్పి; బేలను = తెలివితక్కువవాఁడను; గోలను = తెలియనివాఁడను; బయలు పడితిన్ = వెల్లడియైతిని; బ త్తిఁగనిపించి = అనురక్తిని జూపి; పలుచను=తేలిక యైనవాఁడను. ['చూపు' మున్నగువానికి 'మిను' మున్నగువానితోడి పోలి కనుకూడ గ్రహింపనగును.]

సీ. తెలివ కస్తురిచుక్కఁ దీర్చి వచ్చినచెక్కు
గీఱునామము నాఁటితీరుఁగేరుఁ;

---

1. గోరికెలోఁగించి. 2. బైలు.

దన్వాంగి వలిపంబుఁ దాల్చి వచ్చినతీవి
వన్నెఁ గట్టిననాఁటిచెన్నుఁ దన్ను;
వాల్గంటి కీల్గంటు వైచి వచ్చినచెల్వా
జడ యల్లుకొనునాఁటి[1]సవుర జివురు;
నొయ్యారిమెఱుఁగుసొ మ్మాని వచ్చిననీటు
మణిభూష లిడునాఁటి మట్టుఁ దిట్టు;

తే. నాతి రాయంచగుమిఁ గూడి నడుచుమురువు
చెలులు గొల్వంగఁ జనునాఁటి సొలపు నలఁపుఁ;
జక్కఁదనముల ప్రోవైన చంద్రముఖికి
నిచ్చలపురూపు లెస్సైన నింపు నింపు. 13

టీక. తెఱవ=యువతి-సుభద్ర; చెక్కు=హాయలు; గీఱు...తీరు=సన్నిని నామము పెట్టుకొన్ననాఁటి యందమును; కేరు = తిరస్కరించును; తన్వాంగి = సూక్ష్మమైన శరీరము గల సుభద్ర; వలిపెంబు=సన్ననివస్త్రమును; వన్నెఁ.....చెన్ను=రంగువస్త్రమును కట్టిననాఁటి యందమును; తన్ను = తిరస్కరించును. వాల్గంటి=వాలికకన్నులు గలఁసుభద్ర; కీల్గంటు, వైచి=వ్రేలుమడి వేసికొని; చెల్వ=అందము; సవుర = సొగసును; చవుర=కొట్టును-తిరస్కరించును. రాయంచగుమిఁగూడి = రాజహంసలగుంపుతోఁజేరి; మురువు=అందము; సొలపు = అందమును; నిచ్చలపురూపు = స్వభావసిద్ధములైన రూపము; లెస్సైన = చక్కని; ఇంపు = సొగసును; నింపు = నిండిచును-అధికమొనర్చును. అలం. అర్థాంతరన్యాసము.

ఉ. మిక్కిలి తేటిచూడ మిఱుమిట్టులు గొల్పుఁ; జరించునప్పు డ
మ్మక్క! తళుక్కునన్ మెఱసినట్లు గు; నే మనవచ్చు? నద్ధిరా!

---

1. సొరు జొరు.

చొక్కపుఁబైఁడిబొమ్మ యనుచుఁ జను లాడిన నాడి;రిం తెకా
[1]కెక్కడి కేడ పో యలమృగేక్షణ మేనికి సక్కడానికిన్? 14

టీక. మిఱుమిట్టులుగొల్పుఁ = ప్రకాశాధిక్యమున కన్నులు చెదరునట్లు చేయును; అమ్మక్క!=ఆహా!; అద్దిరా!=ఓహో!; చొక్కపుఁబైఁడిబొమ్మ యను చుఁ = అందమైన బంగారుబొమ్మ యని; జనులు=ప్రజలు; ఆడినఁ, ఆడిరి= అనిన చో అననిమ్ము; ఇంతెకాక = ఇంతియకాని; అల మృగేక్షణమేనికిఁ = జింక చూపులవంటి చూపులు గల యా సుభద్ర శరీరమునకును; ఆ+కడానికిఁ = ఆ బంగారమునకును; ఎక్కడికేడ పో=ఎంత వాసి? మిక్కిలి భేదము కలదనుట. మిఱుమిట్లుగొల్పుటయందును, తళుకుమని మెఱియుంటయందును సుభద్రయందును, మెఱుపునందును గల గుణములు. ఇవి బంగారమున నుండనివి. కావున నీ రెండిటికిని పోలిక లేదని భావము. సుభద్ర శరీరము మేలిమిబంగారము నతిశయించి, మెఱుపువలెఁ బ్రకాశించుచున్నదని భావము.

ఉ. చిత్తజుఁ డల్గి తూపు మొనచేసినఁ జేయఁగ నిమ్ము; పైధ్వజం
బెత్తిన నెత్తనిమ్ము; వచియించెదఁ గల్గినమాట గట్టిగా;
నత్తరళాయతేక్షణకటాక్షవిలాసరసప్రవాహముల్
కుత్తుకబంటి తామరలకుం; దలమున్కలు గండుమీలకున్.'

టీక. చిత్తజుఁడు = మన్మథుఁడు; అల్గి=కోపించి - [తన బాణధ్వజము లగు పద్మ, మత్స్యములకంటెనుగూడ సుభద్రయొక్క వాల్చూపులు మిక్కిలి యుత్కృష్టములని చెప్పినందువల్లననుట.] తూపు=బాణమును - తన బాణమగు పద్మమును; మొనచేసినఁ = గుఱి పెట్టినను; చేయఁగనిమ్ము=చేయనీ; పైఁ = నాపైని; ధ్వజంబెత్తినఁ = యుద్ధమునకుఁ దరలినను; ఎత్తనిమ్ము=బయలుదేఱనిమ్ము; కల్గినమాట = ఉన్నమాటను; గట్టిగా వచియించెదఁ = నొక్కిచెప్పెదను;

---

1. కెక్కడిదోయి పో.

అత్తర.....ప్రవాహముల్ - అత్తరభాయతేక్షణ = చలించుచున్నట్టియు, విశాలములగునట్టియు కన్నులు కల యా సుభద్రయొక్క; కటాక్ష=క్రేగంటి చూపులయొక్క; విలాసరసప్రవాహముల్ = శృంగారరసమనెడి జలప్రవాహములు; తామరలకున్ ; కుత్తుకబంటి=పీకబంటి యయి యూపిరి సలుపకుండఁ జేయునవి-[తామరల కెంత నీరైనను, కంఠమువఱకే యుండుట స్వభావము.] గండుమీనులకున్ = మత్స్యములకు; తలమున్కలు = ప్రాణములను హరింపఁ జేయునవి; [చేఁపలు నీటిలో మునిఁగియే యుండుటచేత నా ప్రవాహములు తలను మునుఁగఁజేయునవి యని భావము.] సుభద్రవాలూఁపులు పద్మముల కంటెను, చేఁపలకంటెను అందముగా నున్నవని భావము. అలం. లోకోక్తి.

క. అని తాల్మిఁ బాయు; 'సేవకు
నని యెప్పటివలెనె తిరిగి యరుదేరదొకో!'
యని యాస సేయు; 'వచ్చిన
నన్నతోదరి నింక విడువ' నని తలపోయున్. 16

టీక. అని = ఇట్లు తలఁచి; తాల్మిన్, పాయున్ = ధైర్యమును విడుచును - అధైర్యము చెందును ; అరుదేరదొకో ! = రాఁగూడదా యేమి ? అన్నతోదరిన్ = అసత్యపునడుము కల-నడుమే లేని - అనఁగా సన్నని మధ్యము కల సుభద్రను; తలపోయున్ = ఆలోచించును.

సీ. విరహాగ్ని కోర్వక విధి దూఱుకొనెడు తాఁ
దపసిచేపం బేల తాల్చినాఁడు?
కడలేనిసెకలఁ గందెడు ఘనోదయవేళఁ
దెలిసియుఁ దా నేల వలచినాఁడు?
శుకశారికార్భటులకుఁ దల్లడిలెడు తా
సుపవనంబున నేల యుండినాఁడు?

కరగతస్వాము పోవ్వుకరణిఁ జింతిలెడు తా
వెలఁది నేటికిఁ బట్టి విడిచినాఁడు?
తే. నేరములఁ నెంచెద మటన్న నేరికైనఁ
గలవు పరికించి చూడ; నందులకు నేమి?
యంగసాంగత్యపారవశ్యమునఁ గాక
యొఱిఁగి యుండిన నతఁడు చే యేలవిడుచు? 17

టీక. విరహాగ్నికిఁ = విరహ(వియోగ)తాపమునకు; ఓర్వక=సహింపక; విధి, దూఱుకొనెడు = తన యదృష్టమును నిందించుకొనునట్టి; తాఁ = అర్జునుఁడు; తపసివేషంబు = యతివేషమును; కడలేనిసెకలఁ = అంతములేని మంటలచే; కందెడు = తపించునట్టి; ఘనోదయవేళఁ =తొలకరిమబ్బులు తలచూపెడి సమయమునందు; [మేఘోదయకాలము తక్కిన కాలములకంటె విరహమును వృద్ధిపొందించును.] వలచినవాఁడు = ప్రేమించినవాఁడు; శుక శారికార్భటులకుఁ = చిలుకలయొక్కయుం, గోరువంకలయొక్కయుం కలకలమునకు; తల్లడిలెడు=ఆందోళనపడునట్టి; ఉపవనంబునఁ =ఉద్యానవనమునందు; కరగతస్వాము = చేతికిఁజిక్కిన ధనము; పోవ్వుకరణిఁ = పోయిన విధముగా; నేరములె = తప్పులే; అందులకుఁ, ఏమి? = అది లెక్కలోనిది కాదనుట. అంగ.....గాక = ఆ సుభద్రయొక్క శరీరస్పర్శవలని పరవశతచేత తెలిసికొనఁజాలకపోయెనే గాని; ఎఱిఁగియుండినఁ = తెలిసియే యున్నయెడల; అత్తఁడు = అరునుఁడు; చేయి, ఏల, విడుచుఁ? ఆ సుభద్ర చేతిని ఎందులకు విడిచిపెట్టును? - విడువనే విడువఁడని భావము.

తే. ఉనికి శృంగారవన మఁట! యొంటిఁ దగిలె
నఁట! విరహి యఁట! యెంత సేయఁడు కిరీటి
నసమశరుఁ? డింకఁ దనవైరి యగు లలాట
లోచనుని గెల్చు ననిదయఁ గాచెఁగాక. 18

టీక. ఊనికి = నివాసము; శృంగారవనము = ఉద్యానవనము; ఒంటిఁ దగిలెఁ = ఒంటరిగా చిక్కెను; కిరీటిఁ = అర్జునుని; అసమశరుఁడు = జేసి బాణములు గల మన్మథుఁడు; ఎంత నీయఁడు? = ఎంతపనియైనను చేయును-తలఁచినచో ఎంత ఎక్కువగా నైనను బాధించును; తన పైరి యగు = తనకు (మన్మథునకు)విరోధి యైన; లలాటలోచనునిఁ = ముక్కంటి యగు శివుని; గెల్చునని = మునుముందు గెలువఁగలఁడని; [మాయాకిరాతవేషమున రాఁగల శివునితోఁ బోరి, యర్జునుఁ డాతని నోడింపనున్నాఁడని] దయఁ = దయతో; కాచెఁగాక! = రక్షించి యుండవచ్చును.

క. ఇటు లాతఁ డుండఁగా న
క్కుటిలాలక యంత నచటఁ గుసుమశరార్తిఁ
బెటిలిపడి పాన్పుపై న
ట్టిటు వడి తనలోనఁ దాన యేకాంతమునన్. 19

టీక. అక్కుటిలాలక = వంకరలైన ముంగురులు గల యా సుభద్ర; కుసుమశరార్తిఁ = మన్మథునివలని బాధచే; పెటిలిపడి = శిథిలావయవములు కలదై; తాన=తానే; - ఇతరులతో కాక; ఏకాంతమునఁ = రహస్యమునందు-ఇతరులకుఁ దెలియనట్లుగా ననుట.

క. 'ఏఁ గోరినచెలువుఁడె ననుఁ
దాఁ గావలె నంచు వచ్చి దగ్గతి వేఁడం
గాఁగిలి యీ కిటు వచ్చితి
నోఁ గా దని పెనఁగి; యెంత యవివేక మయో! 20

టీక. ఏఁ, గోరిన, చెలువుఁడె = నేను వలచిన యందగాఁడే; దగ్గతి= సమీపించి; వేఁడఁ = ప్రార్థింపఁగా; బోఁగాదు, అని, పెనఁగి = కాదు, కూడదు అని గజిలడి; అవివేకము = తెలివిలేమి; అయో! = అయ్యో!

ఉ. దిగ్గున లేచి నన్నతఁడతిప్రమదంబునఁ జందమామ యా
నిగ్గుటరంగుమీఁదికయి నెమ్మిఁ గరాబ్జము పట్టి యీడ్చినన్
బిగ్గఁ గవుంగిలించి సుఖనీరధిఁ దేలఁగనీక నా కదో!
సిగ్గునుపేర వెంటఁ బడఁ జెల్లునొకో ప్రతిబంధ మయ్యెడన్?

టీక. దిగ్గునన్ = తటాలున; అతిప్రమదంబునన్ = మిక్కిలి సంతోషముతో; చంద.....మీఁదికయి = చంద్రకాంతశిలా నిర్మితమై నిగనిగలాడుచున్న తిన్నెపైకి; నెమ్మిన్ = ప్రీతితో; కరాబ్జము పట్టి=కమలమువంటి హస్తమును బట్టుకొని; ఈడ్చినన్ = లాగఁగా; బిగ్గన్ = గాఢముగా; సుఖనీరధిన్ = సుఖమనెడి సముద్రమునందు; తేలఁగనీక = తేలిపోవునట్లు జరుగనీయక; ఆయ్యెడన్ = ఆ సమయమునందు; ప్రతిబంధము = ఆటంకముగానుండిన పూర్వజన్మకర్మము; సిగ్గు, అనుపేరన్ = సిగ్గు అనెడి నెపమున; వెంటఁ బడఁజెల్లునొకో! = వెంటాడి వచ్చుట న్యాయమా? - న్యాయము కాదనుట.

క. తొల్లిటివలె సేవకుఁ బో
[1]జెల్లునె? మావారు పెండ్లి చేసెద రిదిగో!
నెల్లిఁ దము కంచుఁ బలికితి;
నెల్లిద మగుఁ గాచె తిరిగి యేఁ బైకొన్నన్. 22

టీక. తొల్లిటివలన్ = వెనుకటి విధమున - మామూలుగా ననుట. పోఁ జెల్లునె? = పోవుట తగునా? - తగదనుట. ఎల్లి = రేపు; తిరికి = మఱుల; ఏన్, పైకొన్నన్ = నేను నాయంత వెళ్ళినయెడల; ఎల్లిదము, అగుఁగాదె! = తేలిక యగునుగదా! - నాకే యవమానమగుగదా యనుట.

సీ. ననుఁ దా వలచి పడ్డ నలఁతువల్ దీరంగఁ
గై సేయ నెన్నఁడు గలుగునొకొ?

---

1. జెల్లునొ.

పెనఁగి చే విడిపించుకొనిన నేరమి పోవఁ
గెలన నెన్నఁడు నిల్వఁ గలఁగునొక్కొ?
ప్రియ మెఱుంగక యడ్డపెట్టు తుందుఱుకువోఁ
గల్యాణ మెన్నఁడు గలుగునొక్కొ?
మోహతాపము దీఱ మోవిచక్కెరపాన
కమున నెన్నఁడు దేల్పఁ గలుగునొక్కొ?
తే. యొంటి శృంగారవనములో నునిచి వచ్చి
నట్టి నెంజిక్కియెల్లఁ బో నాన్నపాల
తిలకుఁ జేర్పంగ నెన్నఁడు గలుగునొక్కొ
యాము[1]కపిసినకుచకుంభసీమయందు?' 23

టీక. తా = అర్జునుఁడు; వలచి = ప్రేమించి; నలఁకువల్, తీఱంగ = శ్రమలు పోవునట్లుగా; కైసేయ = అలంకరింపఁగా; పెనఁగి=గుంజులాడి; నేరమి, పోవ = తప్పు మాసిపోవునట్లుగా; కెలనక =అతని పార్శ్వభాగమునందు; ప్రియము, ఎఱుంగక=మేలు తెలిసికొనఁజాలక; అడ్డపెట్టిన = ఆటంకపఱిచిన; దుడుకు = మొఱికుదనము; పోక = పోవునట్లు; మోహతాపము, తీఱక = విరహవ్యథ ఉపశమించునట్లు; కల్యాణము = వివాహము; ఉనిచి = ఉంచిపోసి; నెంజలి = బాధ; ఎల్లక = అంతయును; పోక = పోవునట్లు; ఆ నృపాలతిలకుక = ఆ రాజశ్రేష్ఠుని; ఆము గపిసిన=మదించియున్న; కుచకుంభసీమయందుక = కుంభములవలె నున్న స్తనములపయి; చేర్పంగక; ఎన్నఁడు కలుగునొక్కొ?.

క. అని [2]యెంచరాని కోర్కులు
మనమునఁ దలపోసి భావమగ్నతచేతం

---

1. కదిసిన. 2. చెప్పరాని.

గనుమాయుఁ; గలసినట్టులు
గని సంతస మందుఁ; దెలిసి కళవళ మందున్. 24

టీక. అని=ఇట్లు; ఎంచరాని కోర్కులున్ = ఊహింపరాని కోరికలను; భావమగ్నతచేతన్ = అభిప్రాయ మాతనియెడ నుండుటచేత; కళవళమున్, అందున్ = విచారము పొందును.

సీ. ఉదయాద్రియొరగలి నొరసి మీఁద వెలుంగు
జలజారి వేఁడివెన్నెలలు గాయ
హరుకంటిసెగ ఓర్చి యాఁతితేఱిన మారుఁ
డలరుఁజిచ్చుజివాఁడిములకు లేయఁ
బొమ్ముకోఁలతోఁడ సాము చేసినగాడ్పు
విసపునిత్తె సోఁకి వెగటు చూపఁ
గ్రౌంచాచలమఁపోటుగంటిఁ దూఱిన రాజ
హంసము ల్విడి హళాహళులు చేయ

తే. వేగునంతకు వలవంత వే గునంత
నంతిపురమునఁ బ్రదవసాంతరమునఁ
గృష్ణ! కృష్ణా! యటంచు నా కీరవాణి
రామ! రామా! యటంచు నా రాజసుతుఁడు. 25

టీక. ఉదయాద్రియొరగలిన్ = తూరుపుకొండమీఁది కార్చిచ్చుతో; ఒరసి = కలిసి; జలజారి = కమలములకు శత్రువైన చంద్రుఁడు; హరుకంటి సెగకున్ = శివుని మూఁడవకంటిమంటను; ఓర్చి = సహించి; ఆఁతితేఱిన మాఱుఁడు = గడిదేఱినట్టి మన్మథుఁడు; అలరు.....ములుకులు = పూవు లనెడి యగ్నిబాణములను; ఏయఁగా = ప్రయోగింపఁగా; సాముచేసిన=పోట్లా డిన; గాడ్పు = గాలి - మలయమారుత మగుట. పాములకు గాలి యాహార మగుటచే గాలి, పాములనోటిలోఁ జొరక కొంత పెనఁగులాడెనని భావము

విసపువిత్తై = విషబీజమయి; క్రౌంచాచలముపోటుగంటిక్ = క్రౌంచపర్వతము యొక్క గాయపురంధ్రమార్గమున; దూఱిన; రాజహంసముల్ = రాయంచలు; వడిక్ = వేగముగా; హళాహళులు చేయక్ = దొమ్మిచేయఁగా. [ఇచట నాలుగు పాదములందును వరుసగా ఎగఁగలి, సెగ, కోఱలు, గంటి యనునవి హింసాకరము లగుట స్పష్టము.] ఇతరులను బాధించుటకయి, తామును మిక్కిలి బాధపొంద సిద్ధపడి చంద్రుఁడును, మన్మథుఁడును, మలయానిలమును, రాజహంసలును కాఠిన్యము వహించి బాధపెట్టుచుండెనని భావము. దావాగ్ని కొండలపై నుండుటయం, శివుని మూఁడవకంటిమంటచే మన్మథుఁ డీల్గుటయం, పాములు గాలి నాహారముగాఁ గొనుటయం, శరత్కాలమునందు హంసలు మానససరోవరమునుండి క్రౌంచపర్వతరంధ్రమార్గమున వచ్చుటయం ప్రసిద్ధములు.

అంతక్ = పిదప-మోఁదిరీతి నన్నివిధముల బాధ నొందిన పిదప నిను; వేగునంతకుక్ = తెల్లవాఱువఱకును; ఆ కీరవాణి = చిలుక పలుకులుగల యా సుభద్ర; అంతిపురమునక్ = అంతఃపురమునందు; వలవంతక్ = మిగుల దుఃఖముచే; 'కృష్ణ, కృష్ణా' యటంచును=కృష్ణా! కృష్ణా! యని పల్కుచు. [కృష్ణా! యనునవి భగవత్సంబోధనమగునట్లే అర్జునుని సంబోధనము నగును. కృష్ణుఁడను నది అర్జునునకును పేరు.] ఆరాజసుతుఁడు = రాజకుమారుఁడైన యా యర్జునుఁడు; ప్రమదవనాంతరమునక్ = ఉద్యానవనములోపల; 'రామ రామా!' యటంచుక్ = రామా! రామా! యని పల్కుచు [రామా! అనునది రామునిసంబోధనమైనట్లు యంవతియొక్కయం సంబోధన మగును. రామ యనఁగా తరుణియం నర్థము.] వేగుక్ = పరితపించును. సుభద్రాభర్తను లిద్దఱును భగవంతుని ధ్యానము నెపమున నొకరినొకరు స్మరించుచు నిద్ర లేకయే రాత్రి యంతయం గడపుచుండిరని భావము.

క. చెలులు ప్రసంగవశమ్మున
'నలరెం గడు విజయభవన' మనిన న్నవలా

తెలియ వినుం; గలయఁ గనుం
బలుమఱు బా 'గొఁ గిరీటిపచ్చ' లటన్నన్. 26

టీక. చెలులు = సుభద్రచెలికత్తెలు; ప్రసంగవశంబునన్ = మాటల సందర్భమున; విజయభవనము = విజయనామము గల భవనము–లేదా విజయముతోఁ గూడుకొనిన భవనము; కడున్, అలరెన్ = మిక్కిలి యొప్పెను; అనినన్ = అని పలుకఁగా; నవలా = యువతి - సుభద్ర; తెలియ, వినున్ = బాగుగా [ఆసక్తితో] వినును. అర్జునుని నామమగు 'విజయ' పదము వినవచ్చుటచే నాప్యాయముగా వినుచునుట. కిరీటిపచ్చలు = మరకతమణులు; బాగొనటన్నన్ = బాగుగా నున్నవని పలికిరను; పలుమఱు = పెక్కుసారులు; కలయన్, కనున్ = అంతటను చూచును. అనఁగా అర్జునుని నామమగు 'కిరీటి' పదము వినవచ్చుటచేఁ బలుసార్లు ఆప్యాయముగా నా వైపు చూచునని భావము.

క. మనమున నున్నది మొగమునఁ
గనిపించుం గాన గట్టిగా మఱిలోన
ర్జునభావ మునికి నపు డ
ర్జునభావము మొగమునందు సుదతికి నిల్చెన్. 27

టీక. మనమునన్నున్నది=మనస్సులో నున్నది; మొగమునఁగనిపించున్ = ముఖమునందే కనఁబడును; గట్టిగాన్ = గాఢముగా; అర్జునభావము = అర్జునుని యెడ ధ్యానము; ఉనికిన్ = ఉండుటచే; అర్జునభావము = తెల్లదనము - విచారమున వెలవెలపాటు; సుదతికిన్ = చక్కని దంతములు కల సుభద్రకు.

అలం. అర్థాంతరన్యాసము, యమకము.

సీ. 'పులకించె మే నేమి తలఁచుకొంటివె?' యంచు
మేలంబు పచరించె మిత్రవింద;

'యిన్నాళ్లువలె మున సిచ్చి మాటాడవే!
యొందు దృష్టి?' యని కాళింది తెగడె;
'జెలి! పెండ్లికతఁ జెప్పఁ జెవి యొగ్గి వినవేమి?
కలదు లే' యని గేలి సలిపె భద్ర;
'వలపువాసన మించెఁ గలికి! నీమొగ' మంచుఁ
ద్రస్తరి నెఱపె సుదంత కొంత;
తే. జాంబవతి నవ్వె; లక్షణ సరస మాడె;
'నేలగడు చేసెదరె ముద్దరాలి' ననుచుఁ
బలికె రుక్మిణి; సత్య కన్నిలిపె నపుడు
చిన్ని మునిఁదలిమోహాంపుఁజిన్నె లెఱిఁగి. 28

టీక. మేను, పులకించెఁ = నీశరీరము గగుర్పొడిచినది; మేలంబు, సవరించెఁ = పరిహాసమాడెను; మాటాడవే = మాటాడకున్నావు; తెగడెఁ = ఆక్షేపించెను; కలదు, లే = విశేషమున్నది లెమ్ము; వలపువాసన, మించెఁ = పరిమళ మతిశయించెను; పురుషుని మోహించిన భావ మెక్కుడయ్యెను - త్రస్తరినెఱ పెఁ = పరిహాస మొనరించెను. ముద్దరాలిని = ఏమియుం నెఱుఁగని గోలను; ఏల, అగడుచేసెదరు? = ఎందులకు నిందించెదరు? సత్య = సత్యభామ; కన్ని లిపెఁ = కన్నుగీఁటెను.

క. 'అంగన; యిన్నాళ్లును మని
చెంగటికిం బాఱిపాఱి సేవలు గావిం
పంగాఁ బోదువు; నేఁ డటు
తొంగియుఁ జూడవు; వతఁ డేమి దోసము చేసెన్? 29

టీక. మునిచెంగటికిఁ = సన్నాహ్యసిచెంతకు; పాఱిపాఱి = పరుగెత్తి పోయి, పోయి; తొంగియుఁ, చూడవు=వంగియుఁజూడవు; దోసము=తప్పు.

ఉ. [1]అక్కల! చూడ వేటి కల యచ్చిక బుచ్చిక నేయు నంచలం?
జెక్కిలిగొట్టు దేమిటికిఁ జేరఁగ వచ్చినముద్దు జిల్కలఁ?
ముక్కు మొగంబుఁ జూడ కటు ముట్టను బొమ్మనె దేల
[2]బోట్ల నో, చక్కెరబొమ్మ! నీవెగటుజాడలఁ జూచిన వింత
లయ్యెడున్. 30

టీక. అక్కల! = అమ్మా! అచ్చిక.....చేయు=కలుపుకోలుతనము కలిగి ప్రవర్తించు; అంచలన్ = హంసలను; చూడవు, ఏటికిన్? = ఎందులకు చూడవు? చేరఁగవచ్చిన = సమీపమునకు వచ్చినట్టి; ఏమిటికిన్ =ఎందులకు? చెక్కిలికొట్టెదు? = చెక్కిలిపైని కొట్టెదవు? ఆటు=అట్లు; ముక్కు మొగంబుఁ జూడక = కొంచెమైనను మోమోటమి లేక; బోట్లన్ =చెలికత్తెలను; ముట్టను= తాఁకఁగా-(లేదా నేను ముట్టుకొనను.) బొమ్మ, అనెదేల?=అని యెందులకుఁ బల్కెదవు? ఓచక్కెరబొమ్మ! = మధురమైన ఆకారము గల యో ముద్దుగుమ్మా! నీ వెగటుజాడలు = నీ యనిష్టపుతీరులు; చూచినన్ = చూడఁగా; వింతలు= ఆశ్చర్యము కలిగించునవి.

ఉ. ఎవ్వనిఁ జూచి మేలుపడితే? యరవిందదళాక్షి! నీమనం
బెవ్వఁడు సొచ్చెఁ జెప్పఁగదవే మదకోకిలవాణి? నిన్న నేఁ!
డెవ్వనిచెల్వు నీకొదుట నెన్నఁబడెన్ వినతాంగి? నేనె కా
కెవ్వరు నీకుఁ బ్రాణపద? మేటికి దాఁచెదవే తలోదరీ! 31

టీక. అరవిందదళాక్షి! = తామరరేకులవంటి కన్నులుకలదానా! మేలు పడితే?=మోహించితివే? నీమనంబు = నీమనస్సును; చొచ్చెన్? = ప్రవేశించెను? మదకోకిలవాణి! = మదించిన కోకిలవంటి స్వరముకలదానా! చెల్వు = అందము; ఎన్నఁబడెన్? = కొనియాడఁబడెను? వినతాంగి! = (స్తనభారముచే) ఇంచుక

---

1. అక్క అఁజూడ. 2. తేంట్లు.

వంగిన శరీరము కలదానా ! ప్రాణపదము = ప్రాణములవలె ముఖ్యమైనది; తలోదరీ! = పలుచని యుదరము కలదానా !

ఉ. బాలసమీరణాబు పయిపాటున నించుక సోకినం గమం
దూలుచునుండుఁ గౌ; నల వినోదపుసుద్దులముద్దుజిల్కపై
వ్రాలినఁ గందుఁ గేలు; పువువంటిది నీయనుమే నిదేగతిం
దాళు [1]నొకో వియోగశిఖి దా [2]నెవలో దరికోఁ దలోదరీ!'

టీక. బాలసమీరణాంబు = పిల్లవాయువు; పయిపాటునన్ = పైపైగా; ఇంచుక = కొంచెము; తాఁకినన్ = తగిలినంతమాత్రమున; కౌను = నడుము; కడుక్ = మిక్కిలి; తూలుచునుండున్ = కదలాడుచునుండును. అల...జిల్క = ఆ విలాసార్థమైన పలుకులు పలుకు ముద్దుచిలుక; పైన్ = చేతిపైని; కందున్ = కందిపోవును - ఎఱ్ఱనగును. నీ నయనుమేను = నీ మృదువైన శరీరము; పువువంటిది = పుష్పమునుబోలినది; వియోగశిఖి = విరహాగ్ని; తాన్ = తాను; ఎవలోన్ = హృదయములో; దరికోన్ = ప్రజ్వరిల్లఁగా; తలోదరీ! = సూక్ష్మమగు నుదరము కల సుభద్రా!; ఇది = ఈ నీశరీరము; ఏగతిన్ = ఏ విధముగా; తాళునొకో! = సహింపఁగలదో కదా !

క. అని వారికి వారందఱు
మనమునఁ దోఁచినటు లాడు మచ్చికమాటల్
విని సిగ్గున నయ్యెలజ
వ్వని యూరక యున్న నపుడు వారలలోనన్. 33

టీక. అని = ఈ విధముగా; వారికి వారు = తమకుఁ దాముగా; అందఱు = చెలికత్తె లందఱును; ఆడు, మచ్చికమాటల్ = పలికిన చనవుతోడి మాటలను; ఆ యెలజవ్వని = నూత్నయౌవనముగల సుభద్ర; మోది కన్వయము.

---

1. నయో. 2. యతిలో.

ఉ. 'లెంకఁగ నేలుకోఁగలదు లే మగనిం దరితీపు సేసి; మీ
నాంకునిపాద మానఁ; మన మాదట వేఁడిన మాఱు పల్కఁగాఁ
గొంకెడు నంచు మీ రిపుడు గోలని చూడకుఁడమ్మ! నేర్చుఁ
బో, చంకలబిడ్డ లూడిపడ సారసలోచన మాటలాడఁగన్.

టీక. సారసలోచన = కమలములవంటి కన్నులు గల యీ సుభద్ర; తరితీపుచేసి = అపేక్షను కలిగించి - తనపైని ప్రేమను పుట్టించి ; మగనిక్ ; లెంకఁగక్ = సేవకునిగా; ఏలుకోఁగలదు లే = పాలించుకోఁగలదు లెమ్ము ; మీనాం.....మాన = మన్మథునిపాదముపై ఒట్టు పెట్టుకొని చెప్పుచున్నాను; మనము; ఆదటక్ = ప్రీతితో; వేఁడినక్ = ప్రార్థింపఁగా; మాఱుపల్కఁగాక్ = బదులు చెప్పుటకు ; గొంకెడునంచుక్ = సందేహించుచున్నదని ; మీరు; ఇపుడు; గోల+అని = ఏమియుం జెఱుఁగనిదని; చూడకుఁడమ్మ! = అనుకొనకుఁడు; (ఈమె, తాను) చంకల బిడ్డలు = చంకలలోనిబిడ్డలను; ఊడిపడక్ = ఊడి క్రింద పడునట్లుగా - అవిధమున చేతులు త్రిప్పి యనుట; మాటలాడఁగక్ ; నేర్చుఁబో = నేర్వఁగలదు.

తే. 'క్రాఁగి యున్నది మిగుల నంగంబు చూడఁ;
గలవగించుచు నున్నది; కలదొ యేమొ
సోఁకు; డల్లసన్నాళ్యసికే చూపవలయు
భామ' నని పల్కి నా సత్యభాము నగుచు. 35

టీక. అంగంబు = శరీరము; క్రాఁగియున్నది = తపించి యున్నది; సోఁకుడు=దయ్యమేమైన సోఁకుట; కలదొ యేమొ!; భామక్ = ఈ సుభద్రను; అల్లసన్నాళ్యసికే = ఆ యోగికే.

క. 'ఈ లీల నుండి యనమిటు
మేలము లాడంగ నేమి మిడిమేలమొ?' యం

---

1. ఁ రమ్ము.

చాలో సత్య సుభద్రహి
తాళుల కిసుమంత యారహస్యముఁ దెల్పెన్. 36

టీక. ఈలీలన్ = ఈ యాఁటలో - అశ్రద్ధగా ననుట. [ఈలన్ + ఈలన్ = ఈలీలన్ = ఒక్కొక్క సిగ్గునందును - అనఁగా సుభద్ర సిగ్గుపడినపు డంతయు నని యర్థాంతరమును గ్రహింపనగును.] ఊండి = మన ముండి; మేలములు, ఆడంగన్ = పరిహాసము లాడఁగా; - (మేళముకట్టి నాట్యము చేయుచున్నయెడల - అనఁగా మిగుల కోడికము లాడుచున్నయెడల.) ఏమి మిడిమేలమొ?=ఏమి యుపద్రవము సంభవించునో? - సుభద్రజీవితమునకే ప్రమాదము సంభవించునేమో యనుట. అంచున్ = అని పల్కుచు; ఆలోన్ = అంతలో; సత్య = సత్యభామ ; సుభద్రహితాళులకున్ = సుభద్రయొక్క యనుంగు చెలికత్తెలకు; ఇసుమంత = కొంచెముగా; ఆ రహస్యమున్ =సుభద్ర యర్జునుని వలచుటయుం నాతఁడు నీమెపైఁగల ప్రేమమున యతివేషమున వచ్చుటయంను - మున్నగుదానిని; తెలిపెన్.

క. గుసగుసలఁ బోయి వలపుల
కిసమస లని తెలిసి రసికకిసలయపాణుల్
బిసకిసలకుసుమవిసరము
వెస మసలక తెచ్చి శిశిరవిధిలాలసలై. 37

టీక. రసికకిసలయపాణుల్ = చిగుళ్లవంటి చేతులు గల యా సరసురాండ్రగు చెలికత్తెలు ; గుసగుసలుపోయి = ఒకరితో నొకరు రహస్యముగా ఆలోచించుకొని; వలపులకిసమసలు = (ఇవి) మోహావికారములు; అని; తెలిసి= గ్రహించుకొని; మసలక = ఆలసింపక; బిస.....విసరము = తామరతూండ్ల యొక్కయు, చిగుళ్లయొక్కయు, పూవులయొక్కయు సమూహమును ; వెసన్ =వేగముగా; తెచ్చి; శిశిరవిధిలాలసలై = శైత్యోపచారములు చేయుటయం దాసక్తి కలవారై; మోఁది కన్వయము.

శా. పన్నీటఁ జలకంబు లార్చి చలువల్ పైఁ గట్టగా నిచ్చి మే
న న్నిండారఁగఁ జందనం బలఁది విన్నాణంబుగాఁ గప్పురం
పున్నాము బిడి క్రొమ్ముడిఁ[1] విరిసరంబుల్ నించి హారావళుల్
చన్నుం[2]గ్రేపులఁ దార్చి రప్పుడు చెలుల్ చంద్రాస్యకుఁ నే
ర్పునన్. 38

టీక. అప్పుడు ; చెలుల్ = చెలికత్తెలు ; నేర్పునన్ = నేర్పుతో ; చంద్రాస్యకున్ =చంద్రునివంటి ముఖము కల యా సుభద్రకు; పన్నీ...లార్చి= చల్లనినీటితో స్నానము చేయించి ; చలువల్ = చలువచేసిన వస్త్రములు; మేనన్ =శరీరముపయి; నిండారఁగన్ =పూర్తిగా; చందనంబు, అలఁది=గంధము పూసి; విన్నాణంబుగాన్ = నేర్పుగా ; కప్పు.....బిడి = కర్పూరముతో తెలకము దిద్ది; క్రొమ్ముడిన్ =కొప్పునందు; విరిసరంబుల్, నించి=పూలదండలు ముడిచి; హారావళుల్ = హారసమూహములను; చన్నుంగ్రేవులన్ =స్తనాగ్ర ములపయిని; తార్చిరి = కూర్చిరి. [చన్నుంగ్రేవల - అను పాఠమున స్తనముల ప్రక్కభాగములందని యాశయము.] ఇవి యన్నియును శిరోపచారములు.

సీ. బోటి మధుప్రతంబులకు దండము వెట్టి
మకరంద మధరబింబమునఁ జిల్కఁ;
జెలి గంధవహున కంజలిఁ జేసి నెత్తావి
పువ్వుగుత్తు లురోజముల నమర్చె;
నాళి బిసాహారపాళికిఁ బ్రణమిల్లి
నవమృణాళములు బాహువులఁ గూర్చె;
సకి కెంపలిరుదిండులకు వందన మొనర్చి
చిగురుటాకులు పాదయుగళిఁ జేర్చె;

---

1. విరులదండల్. 2. గ్రేవల.

తే. సరంగ నిటు లందఱును 'మీ ప్ర సాద' మనుచుఁ
బంచసాయకదేవతాబలము నెల్ల
వేఁడికొని తగినట్లు కావించి రపుడు
చంచలాక్షికి శిశిరోపచారవిధులు. 39

టీక. బోటి=ఒక చెలికత్తె; మధుప్రతంబులకున్ = తేంట్లకు; దండమ్ము పెట్టి = నమస్కరించి (బాధింపవలదని ప్రార్థించి యనుట.) అధరబింబమునన్ = (సుభద్రయొక్క) దొండపండువంటి పెదవిపయి; మకరందము = తేనెను; చిల్కన్. చెలి = ఒక చెలిమికత్తె; గంధవహునకున్ = మలయమారుతమునకు; అంజలి, చేసి = నమస్కరించి (బాధింపకుండుట కని భావము.) నెత్తావిపువ్వు గుత్తులు=ఎక్కువ పరిమళము గల భూలగుత్తులను; ఉరోజములన్ = సుభద్ర స్తనములపయి; అమర్చెన్; ఆళి = ఒక చెలికత్తె; బిసాహారపాళికిన్ =తామర తూండ్లు ఆహారముగాఁ గల హంసల సమూహమునకు; ప్రణమిల్లి = నమస్కరించి (సుభద్రను బాధింపకుండుటకయి అని భావము.) సవమృణాళములు = కొంగ్రొత్తతామరతూండ్లు, బాహువులన్ = చేతులందు; కూర్చెన్; సకి = ఒక చెలికత్తె; కెందలిరుదిండులకున్ = ఎఱ్ఱని లేఁతచిగుళ్లను దిను కోకిలములకు; వందనము, ఒనర్చి = నమస్కరించి; (సుభద్రను బాధింపకుండుటకయి యనుట.) పాదయుగళిన్ = రెండు పాదములందును; [ఇచటి నాలుగు పాదములందును వరుసగా మకరందము, పువ్వులగుత్తులు, మృణాళములు, చిగురుటాకులు నధరాదులందు ఉంచుట వానికిఁ బరస్పరము గల ఆనుగుణ్యమును, సామ్యమును తెలుపుచున్నది. మఱియును మధుప్రతాదుల దయను సంపాదించుటకయి వాని కిష్టములగు మకరందాదులను విరహతాపాపనోదార్థము ఉపయోగించుట ఎంతయు ఉచితముగ నున్నది.] సరగన్ = వేగముగా; అందఱును = సుభద్ర చెలికత్తె లందఱును; ఇట్లు; మీ ప్రసాదము, అనుచున్ = మీయనుగ్రహము అనుచు-అనఁగా మీ రనుగ్రహించి, విరహవేదన సుద్దీపింపఁజేయనిచో మా చెలి

జీనించుననియు, లేనిచో జీవింపఁజాలవనియం - కావున దయశలఁపవలెననియం భావము. [మీప్రసాద మనఁగా మకరందాదులు మీరుపయోగించి విడిచిన వగుటచే వానిని దేవతాప్రసాదమువలె మాచెలి గ్రహించుచున్నదని యర్థాంతరము.] పుచ.....బలమ్ర్, ఎల్లన్ = ఐదు బాణములు గల మన్మథుఁడను దేవతయొక్క సేన యగు మధుప్రతాదు లన్నింటిని; వేఁడికొని = ప్రార్థించి; అపుడు; చంచలాక్షికిన్ = చలించుచున్న చూపులు గల యా సుభద్రకు; తగునట్లు; శిశిరోపచారవిధులు = చల్లఁదనమునకుఁ దగిన సేవలను; కావించిరి= చేసిరి.

తే. కలయఁ బన్నీరు చిలికి శ్రీగంధ మలఁది
విరులు పైఁ దార్చ నపు డొప్పెఁ దరుణి మేటి
మగని నరు గెల్వ వలరాచ[1]మూసటేఁడు
పూజ సేసిన యగ్గజరాజ మనఁగ. 40

టీక. కలయన్ = అంతటను - శరీరమంతట ననుట. చిలికి = చల్లి; శ్రీగంధము, అలఁది = శ్రీచందనమును బూసి; విరులు = పూవులను; పైన్ = శరీరముపైని; తార్చన్ = చేర్పఁగా-ఉంచగా ననుట. తరుణి=యంవతి యగు సుభద్ర; మేటి మగనిన్ =గొప్పవీరుఁడైన; నరున్ =అర్జునుని; గెల్వన్ =జయించుటకు; వలరాచమూవటేఁడు = మన్మథుఁడను వీరుఁడు; అగ్గజరాజము, అనఁగన్ = ప్రసిద్ధమగు గొప్ప యేనుఁగో యనునట్లు; పూజఁగావించెన్ = పూజించెను. [అభీష్టసిద్ధికయి వినాయకుని బూజించినట్లుండెననియు గ్రహింప నగును. గజపూజ చేయునపుడు మైనిండ పన్నీరు చిలుకుట, గంధమలఁదుట, పూలమాలలు వైచుటయుఁ బ్రసిద్ధము.] [ఇచట వలరాచమావటేఁడు అను పాఠమున మన్మథుఁడను మావటివాఁడని యర్థమును గ్రహింపవలెను.]

అలం. ఉత్ప్రేక్ష.

---

1. మావటేఁడుం

ఉ. అంగనగుబ్బచన్నెఱుఁగు టందపు మేలిపసిండికుండలం
బొంగఁదొడంగె జొబ్బిలఁగఁబూసినగంధము తాపవహ్ని 'సం
పంగికటారివీరునకుఁ బాలును బియ్యము లేని పొంగలో
పొంగ'[1]లటంచు నయ్యలరుఁబోడులుసారెకు గేలిసేయఁగన్.

టీక. అంగన.....కుండలన్ -అంగన = సుభద్రయొక్క; గుబ్బ చన్ = పొంకపుచన్నులనెడి; మెఱుగుటందపు = తళతళలాడుచు నందమైన; మేలిపసిండికుండలన్ = మేలిమిబంగారపు కుండలయందు; జొబ్బిలఁగన్ = చిక్కని పదను కలుగునట్లుగా; పూసిన గందము = పూసినట్టి చందనము; సంపంగికటారివీరునకున్ = సంపగిపూపు కత్తిగాఁ గల వీరుఁడైన మన్మథునకు; అయ్యలరుఁబోఁడులు = పూవువంటి దేహము గల యా సుభద్రచెలికత్తెలు; సారెకున్ = మాటిమాటికిని; గేలిసేయఁగన్ = వేళాకోళమొనర్పగా; తాప వహ్నిన్ = తాపమనెడి యగ్నిచేత; పొంగఁదొడంగెన్ = పొంగుటకు ప్రారంభించెను.

తా. కుండలలోఁబోసిన ద్రవము అగ్నిచే నుడికి పొంగినట్లుగా సుభద్ర స్తనములపయిఁ బూసిన చందనపుఁబూఁత విరహతాపాగ్నిచే ఉడికి పొంగసాగినది. అది చూచి చెలికత్తెలు మన్మథదేవునకుఁ బాలును, బియ్యము అక్కఱ లేకయే పొంగలి తయారగుచున్నదని పరిహసింపసాగిరి. అలం. రూపకము.

పంచచామరము.—

మెఱుంగుఁబోఁడి కిట్లు చల్వ మేర మీఱఁ జేసినం
గుఱుంగట న్నిలంగ రాక కూర్మి వెచ్చ మెచ్చుఁగాఁ
దుఱుంగలించు చింతతోడ దూఱి పల్క రంత వే
ఱుఱుక మరుక మరున్మృగాంకమత్తకోకిలాదులన్. 42

---

1. లి యంచుఁ.

టీక. మెఱుంగఁబోఁడిక్ = మెఱుపుఁదీగవంటి శరీరము గల సుభద్రకు; ఇట్లు = ఈ విధముగా; చల్వ = శైత్యోపచారమును; మేరమీఱక్ = హద్దు మీఱునట్లు; చేసిన్ = చేయఁగా; కుఱుఁగటక్ = సమీపమున; నిలంగరాక = నిలువలేక; కూర్మి వెచ్చ = విరహతాపము; హెచ్చఁగాక్ = అధికము కాఁగా; తుఱుఁగలించు చింతతోడక్ = అధికమైన విచారముతో; వేమఱుక్ = పెక్కు సారులు; మరుక్ = మన్మథుని; మరు.....లాదులక్ = మందమారుతము, చంద్రుఁడు, మదించిన కోకిలము మున్నగువానిని; దూఱి=నిందించి; అంతక్ = పిదప; పల్కిరి. (ఇచట పలికినవారు సుభద్రచెలికత్తెలు.)

క. 'విరివింటివాఁడవు గదా!
శరణాగతులైన పాంథజనులను రక్షిం
తురు గా; కిటుల నుపేక్షిం
తురె పైకము గూడఁ బెట్టఁ [1]దొడఁగుచు మదనా! 43

టీక. మదనా! = మన్మథుఁడా! విరివింటివాఁడవుగదా! = పూవులు విల్లుగాఁ గలవాఁడవుకదా! ['విరివి+ఇంటివాఁడవుగదా!' అని పదచ్ఛేదముచేసి నచో 'సంపద్విజృంభణ కల పెద్దయింటివాఁడవుకదా!' అని యర్థాంతరము వచ్చును.] శరణాగతులైన = శరణుఁజొచ్చునట్టి; పాంథజనులను = బాటసారులను-విరహులననుట. రక్షింతురుగాక! = మీవంటివారు రక్షింపవలెనుగాని; ఇటులక్; పైకమక్ = ధనమును - కోకిలల గుంపు నని యర్థాంతరము. కూడఁ బెట్టుచుక్ = ప్రోగుచేయుచు; కలియఁగట్టుకొని వచ్చుచు నని యర్థాంతరము. ఉపేక్షింతురె? = ఊరకుందురా యనుట. అలం. శ్లేష.

క. అలరువిలుకాఁడ వమృతము;
చిలికెడు నెల [2]యేల? సామిచేఁ గాదె వియో

---

1. దొణఁగుచు 2. యేలు.

గుల నేఁచఁగ? విం డ్లమ్ములు
గలవారికిఁ దోడు చల్లకడవలవారే? 44

టీక. ఆలరు విలుకాఁడవు = ఒప్పిదమైన (మేటి) ధనుర్విద్యానిపుణుఁడవు - పూవుటమ్ములు కలవాఁడవని యర్థాంతరము. అమృతము చిలికెడు నెలయేల? = అమృతమును చల్లుచుండెడు చంద్రుఁడు నీకు సాహాయ్యముగానేల? - పెరుగు చిలుకుచుండునట్టినానిసాయ మేమి యావశ్యకము? అని యర్థాంతరము. వియోగులక్ = విరహులను; ఏయఁగక్ = కొట్టఁగా - బాధింపఁగా; సామిచేక్ = యజమానుఁడవగు నీచేత; కాదే? = సాధ్యము కాదా? విరహులను బాధింపఁగా నీ వొక్కఁడవే చాలును; చంద్రునిఁ దోడు తెచ్చుకొనుట అనావశ్యకమనుట. విండ్లమ్ములు, కలవారికిక్ = ధనుర్బాణములనెడి గొప్ప సాధనములు కలవారికి; తోడు = సాయము; చల్లకడవలవారే?= మజ్జిగకడవలు పట్టుకొని వచ్చెడివారు కాఁజాలరు కదా! (చంద్రుఁడమృతము చిలుకుటచే నిచట శ్లేషమూలమున మజ్జిగకడవలు కలవాఁడని చెప్పఁబడినది.)

అలం. దృష్టాంతము.

ఉ. చక్కనివారిలోఁ మిగులఁ జక్కనివాఁడవు గాన నీకెనౌ
చక్కనవారిఁ జంద్రుని వసంతునిఁ గూరుచు కొంటి;నంద మౌఁ;
జక్కెరవింటిరాజ! యొకసక్కెఁ మదే యని కూర్చుకొంటి? వ
మ్మక్క! యరూపకంబయిన యాయెలదెమ్మెరనాలిభూతమున్.

టీక. నీకుక్, ఎన, దౌ = నీకు సాటియైన; వసంతునిక్ = వసంతర్తువును; అందము, దౌక్ = అందముగానే యున్నది; చక్కెఁఅవింటిరాజ! = చెఱకు విల్లుగాఁగల మన్మథుఁడా! ఎకసక్కెము = ఎకసక్కెముగా - హాస్యాస్పద మగునట్లుగా; అమ్మక్క! = ఆహాహా! అరూపకంబు, అయిన = రూపము లేనిదైన; (చెడ్డరూపము గల యనియు నర్థాంతరము.) ఎల...బూతమున్ =

పిల్లవాయం వనెడి నాలిముచ్చు భూతమును; (భూతములు గాలిరూపు కల వనుట ప్రసిద్ధము.) ఏమని కూర్చుకొంటి? = ఏకారణమున నీకు సాయముగా దీసికొంటివి?

తే. రమకు నట్టింటి పగవాఁడు కమలవైరి!
కంసుఁ బోలిన యుగ్ర శేఖరుఁడు వాఁడు;
మేనమా మని చూడకు; మాను చెలిమి;
యకట పైవచ్చు నెఱుఁగవే హరికుమార! 46

టీక. కమలవైరి = పద్మములకు శత్రువగు చంద్రుఁడు; రమకున్ = లక్ష్మీదేవికి; నట్టింటిపగవాఁడు = ఇంటి నడుమనున్న శత్రువు. [లక్ష్మికి నివాసము కమలము; దానికి చంద్రుఁడు విరోధి యని భావము.] వాఁడు = ఆ చంద్రుఁడు; కంసుఁబోలిన = కంసునివంటి; ఉగ్రశేఖరుఁడు = మిక్కిలి కఠినాత్ముఁడు; - ఉగ్రశేఖరుఁడనఁగా శివునకు ప్రలమానిక మైనవాఁడనియం చంద్ర పక్షమున అర్థాంతరము. మేనమామని చూడకు = నీకుఁ జంద్రుఁడు మేనమామ యగునని సందేహింపకుము; మాను, చెలిమి = స్నేహము - చందమామతోడి స్నేహమువిడువుము; హరికుమార! కృష్ణుని కుమారుఁడవగు నో మన్మథుఁడా! పైకి, వచ్చుట=మామనీమోఁదికే వచ్చుట-అపాయము కలిగించుట; ఎఱుఁగవే? = తెలిసికొనలేకున్నావా? - ఇచట పైవచ్చుట = ఆకాశముపైకి వచ్చి సంచరించుట యనియం భావము. లక్ష్మీదేవికి మన్మథుఁడు పుత్రుఁడగుటచే చంద్రుఁడతనికి మేనమామ యగును. కంసుఁడు తన మేనల్లుఁడగు కృష్ణునికి హాని చేయఁదలఁచి, యాతనిచే సంహరింపఁబడెను. కంసునివలెనే చంద్రుఁడును తన మేనల్లుఁడగు మన్మథునకు అపాయము చేయఁగలఁడు కాన వానిని విడుచుట మేలని మదనునికి ఇచట హితోపదేశము చేయఁబడుచున్నది.

---

1. మామ.

క. తరుణిమెయి తావి యీసునఁ
బురికొల్పెడు నిన్ను గందపుంగొండ యిటుల్;
పురికొల్పెనె తానుం దా
మరకొలఁకులకమయు మలయమరుదంకురమా! 47

టీక. మలయమరుదంకురమా ! = మలయపర్వతమునుండి వచ్చు పిల్ల వాయువా ! గందపుంగొండ=మలయపర్వతము; తరుణిమెయితావియీసున్ = జవ్వని యగు సుభద్రయొక్క శరీరపరిమళముపట్ల గల యసూయచే; (ఆమె శరీరపుసువాసన తనకు లేదను మాత్సర్యముచేత సనుట.) నిన్ను; ఇటుల్, పురికొల్పెడున్ = మాచెలిపైకిఁ బ్రోత్సహించుచున్నది; కానిమ్ము;రమయున్ =లక్ష్మీదేవియు;శోభయనుట తానున్ =తానుగూడ;పురికొల్పెనె?=ప్రోత్సహించినదా?-చెలిమేని పరిమళము తనకు లేదని, యామెపై నసూయవహించి, నిన్ను సుభద్రపైకి పొమ్మని ప్రోత్సహించినదా యేమి? [మలయమారుతము చందనసౌరభ్యము చేతనే గాక, పద్మపరిమళముచేతఁ గూడ సుభద్రను బాధించుచున్నదనిభావము. మఱియు సుభద్రమేనితావి చందన, పద్మములసౌరభముకన్నను ఎక్కువ సువాసన గలదనియు భావము,

క. తెమ్మెర! నీ కెం తెమ్మెర!
కమ్మనివిలుకానిదొరవు కమ్మని, నెలఁ బై
రమ్మని, యలిపికశుకనిక
రమ్మని గా నిలిపి ముందరఁగ వచ్చితివా? 48

టీక. తెమ్మెర ! = ఓ మారుతమా ! నీకుక్, ఎంత, ఎమ్మెర ? = ఎంత యెయ్యారమురా? కమ్మనివిలుకానిక్ = మన్మథుని; దొరవుకమ్మ, అవి = నీకు ప్రభువుగా నుండునట్లు వేఁడికొని; నెలక్ = చంద్రుని; పైక్, రమ్మ, అని = పైపెచ్చుగా - (ఆకాశమార్గమున నని యం నర్థాంతరము.) రమ్మ అని; అళి...

నికరమ్ము = తుమ్మెదలయు, కోయిలలయు, చిలుకలయు గుంపును; అనిగాక నిల్పి=అనువుగా నుంచుకొని - సహాయముగాఁ జేసికొని -యుద్ధమునకును సిద్ధపఱచి యనియఁనర్థము. ముందరగక్ =ముందుగా - తొట్టతొలుత.

పంచచామరము.—

జోహారు మీకుఁ; జల్లఁగాఁగఁ జూడుఁడో సమీరకం
జహారులార! మంట మారి శంబరారిఁ గూడి యీ
గోహారు సేయ నేల? యీ చకోరలోచనక్ భుజం
గహారుపాద మాన మీకుఁ గాఁక లింక రేఁచినన్. 49

టీక. జోహారు = నమస్కారము; సమీరకంజహారులార! = మలయా నిల, చంద్రులారా! మంటమారి = మండించు స్వభావము కల-లేదా కోప స్వభావము కల; శంబరారిక్ = మన్మథుని; (శంబరమనఁగా నీరు; నీటికి శత్రువైనవాఁడగ్ని; కావున అగ్నివలె దహించు మన్మథుని ననియం నర్థాంతరము.) ఈ చకోరలోచనక్ =చకోరములవంటి కన్నులు కల యీ సుభద్రను; ఈ గోహారు చేయనేల? = ఇట్లు క్షోభపెట్టనేల? ఇంకక్ = ఇఁకమీఁద; కాఁకలు, రేఁచినక్ = తాపములను రేఁపినయెడల - ఎక్కువ బాధించిన యెడల ననుట. భుజంగహారుపాద మాన = పాములను హారములుగా ధరించిన శివుని పాదములతోడి సరి. [శివుఁడు వాయు, చంద్రులను తన పాముల చేతనే బాధింపఁజేయుననియఁను, మన్మథుని తన నుదుటి కంటిచేతనే మాపి సుభద్రను రక్షించుననియు భావము. రాహువు పామురూపు కలవాఁడు; అతఁడు చంద్రునికి శత్రువు. కావున పామునినఁ జంద్రునికి భయము; పాములకు గాలి యాహారమగుటచే మలయమారుత్రమునకును వానిం జూచిన భయమని గ్రహింపనగును.

క. వల పెక్కడ లేదా? యీ
యలికుంతలతలనె వేగెనా? 1యేఁచ కికం

---

1. యీవలికిం, జలిగాలి.

జలికాలఁ ద్రోచి విడువుము;
చెలి మిక్కిలి మనసుపేద శీతలపాదా! 50

టీక. శీతలపాదా!=చల్లని కిరణములు గల యో చంద్రుఁడా! వలపు = ప్రేమము; ఎక్కడఁ = లోకములో మఱొక్కడను ఎవరికైనను అనుట; లేదా?: ఈ యళి.....వేగెనా? = తుమ్మెదలవంటి కురులు గల యీ సుభద్రతలపైనే ప్రాద్దు పొడిచినదా? - తెల్లవాఱినదా?-ఈమె కొక్కతెకే వలపు కలిగినదా? యనుట. ఇఁకఁ = ఇఁకమీఁద; ఏఁచక=చెలిని బాధింపక; చలికాలఁ = చల్లని కాలితోనీ చల్లని కిరణములతో; త్రోచి, విడువుము = దూరముగాఁ ద్రోసి, విడిచి పొమ్ము.—[లోకములో మారమ్మ, పోలేరమ్మ మున్నగు శక్తులనుగూర్చి - 'మా బిడ్డలను చలికాలఁద్రోచి పోవుము తల్లీ!' అని ప్రార్థించుట పరిపాటి. కనుక ఆ విధముగాఁ జేయుమని చంద్రునిఁ బ్రార్థించిరని భావము.] చెలి = మా చెలికత్తె యగు సుభద్ర; మిక్కిలి మనసు పేద=మిక్కిలి దీనురాలు - మెత్తని మనస్సుకలది. [ఇట్టి యీమెను బాధించి నచో నీ జన్మస్థానమైన మనస్సునకే హాని కలుగునని భావము. 'చంద్రమా మనసో జాతః చక్షోఃసూర్యోఽజాయత' అను శ్రుతివచనమంబట్టి చంద్రునకు మనస్సు జన్మస్థాన మగుట నెఱుంగునది.] ఇచట 'ఏఁచకిఁకఁ', జలికాల'కు బదులుగా 'యీవలికిం జలిగాలి' నను పాఠాంతరము కలదు. అపుడు 'వలపు = నెత్తావి' యని యర్థము. నెత్తావి యొందఱికో ఉండఁగా, మలయ మారుత మీసుచే మా చెలికత్తెనే బాధించుచున్నది; అట్టి దక్షిణవాయువును చెలి యన్న దిక్కునుండి వేఱే దిక్కునకు: ద్రోసి పొమ్ము, అని యర్థమును గ్రహింపవలెను.

చ. శివుఁ డిటు రమ్మటంచు దయ చేసినచోఁ దల[1] కెక్కి; తుగ్రవై
భవమునఁ జూచుచో నడుగు వట్టితి; వే మన వచ్చు నీగుణం?

---

1. కెక్కుదు.

బవు నవు;నందినక సిగయు నందక యున్నను గాళ్లుఁబట్టుకొం
దువు హరిణాంక![1] వేలకొలఁదుల్ గద నీనడకల్ తలంపఁగన్.

టీక. హరిణాంక! = జింక చిహ్నముగాఁ గల చంద్రుడా!; శివుఁడు=పరమేశ్వరుఁడు; ఇటు=ఈవైపు; దయ చేసినచోక = దయ చూపఁగా; తలకెక్కలి=అతనితలపైఁ గూర్చుంటివి - మిగుల గర్వించితివనుట. ఉగ్రవైభవమునక, చూచుచోక = మిక్కిలి క్రోధభావమునఁ జూడఁగా; అడుగుపట్టితివి=కాళ్లు పట్టుకొంటివి - అడఁగారిపోతివనియు భావము. వీరభద్రావతారమునఁ దన్నినప్పుడు అతని కాళ్లు పట్టుకొంటివని యభిప్రాయము. నీ గుణంబు = నీ స్వభావమును; ఏమనవచ్చుక?= ఏమి చెప్పవచ్చును? అవునవును=బాగుబాగు! అందినక .....కొందువు = గౌరవించిన నెత్తికెక్కుటయుం, కోపించినఁ గాళ్లుపట్టుకొనుటయు నను నర్థమున నీ లోకోక్తి ప్రసిద్ధము; తలంపఁగక = ఎన్నఁగా; నీ నడకల్ = నీ ప్రవర్తనములు; వేలకొలఁదుల్ గద! సహస్ర సంఖ్యలు కలవిగదా! – సమయము(వేళ)కు అనుసరించి యుండునవిగదా!

అలం. లోకోక్తి.

తే. కలశవారాశిఁ బుట్టుట కప్పెనయుట
శైలచాపశిరోధివాసంబుఁ గనుట
యివ్వారికిఁ నంటరాకుంట యొకేఁగి కాల
కూటమున నేమి? నినుఁ జంద్ర! నేఁటనుండి. 52

టీక. చంద్ర! కలశవారాశిక = పాలసముద్రమునందు; కప్పు, ఎనయఁట = నలుపును పొందుట; - అనఁగా నల్లని మచ్చను ధరించి యుండుట యనుట. శైల.....గనుట=పర్వతము విల్లుగాఁ గల శివుని శిరస్సుపై నివాసమును పొందుట - (కాలకూటపఙ్కమున శిరోధి, వాసంబుగనుట అనఁగా కుత్తుక

---

1. వేళ.

యందని యర్థము.) నేఁటనుండి = ఈ దినము మొదలుకొని; నిర్ఁ=చంద్రు
నను. కాలకూటము, అనఁ నేమి? = కాలకూటమని చెప్పఁగా నేమి తప్పు?

అలం. తుల్యయోగిత.

తే. భువనజాతార్తికరమూర్తి వవుట కడలి
కడలి గరళంబు నిన్ను నొక్కటిగ నెంచి
త్రాగు 'తలఁబోసికొ'మ్మని వేగ హరున
కిచ్చె నీరుచి; నిఁక నెంచ నేల చంద్ర! 53

టీక. చంద్ర! భువన.....మూర్తివి = లోకముల సమూహమునకు
బాధను కలిగించు స్వరూపము కలవాఁడవు; అవుటకుఁ=అయి యుండుటకు;
అడలి=బెదరి; కడలి=సముద్రుఁడు; ఒక్కటిగఁ, ఎంచి=భేదము లేనివారినిగా
తలఁచి - అనఁగా గరళము చేయంపనిని నీవు నొనర్చుటచే మీ యిద్దఱికిని
భేదము లేదని సముద్రము తలఁచెనని భావము. త్రాగు ; తలఁబోసికొమ్మ్ =
తలపై నుంచుకొనుము; అని; హరునకున్=శివునకు; నీ రుచి, ఇచ్చెఁ=నీ చవిని
త్రాగుటకును, నీ కాంతిని-(కళను) తలపై ధరించుటకును ఇచ్చెను. (రుచి,
నానా. కాంతి, చవి.)

ఉ. చక్కరవింటిరాజు నగచాపునితో నెదిరించి పడ్డనాఁ
డెక్కడ [1]నుంటి?వీవు మధుఁడెక్కడనుండెను?మందమారుతం
బెక్కడ నుండె?సిగ్గు వడరే? మిపు డాతఁ డదృష్టరేఖచే
రక్కొని క్రమ్మఱిం బ్రతికి రాఁగ వజీర్ణమైనారుగా శశీ! 54

టీక. శశీ!=చంద్రా! చక్కఁ=అవింటి రాజు=మన్మథుఁడు; నగచాపుని
తోఁ=కొండ విల్లుగాఁ గల శివునితో; పడ్డనాఁడు=పడిపోయిన (హతుఁడైన)
సమయమునందు; ఈవు = శశివైన నీవు; ఎక్కడఁ, ఉంటివి?=ఎచట దాఁగి

---

1. నుండితీవు.

యుంటివి ? మధువు = వసంతుఁడు ; మందమారుతంబు = మలయానిలము: (మీ రందఱను ప్రాణభీతిచే దాఁగి యుండి మన్మథు నొంటరి నొనర్చిరనుట.) సిగ్గుపడరేమి?= సమయము వచ్చినప్పుడు యజమానుని నిడిచి, పాఱిపోయితిమి గదా! యని సిగ్గులేక యున్నారేమి ? ఇపుడు ; ఆతఁడు = ఆ మన్మథుఁడు; అదృష్టరేఖచేఁ = అదృష్టముండుటఁబట్టి; రొక్కొని=కోలుకొని; క్రమ్మఱఁ = మఱలఁగా; వజీర్లు, అయినారుగా?=ఆప్తమిత్రులయిన వీరులుగా అయినారు గదా! [ఇచట చంద్రాదులు నీతిలేనివారని వ్యక్తమగుచున్నది.]

క. మా కలకంఠియు నీవును
నేకగ్రీవముగ నుందు రిన్నాళ్లు; నయో!
కోకిల! యిపు డే బలఁచెద?
నీకగునే యిగురుఁబోఁడి నెత్తురు త్రావన్. 55

టీక. కోకిల! మా కలకంఠియున్ = మధురకంఠస్వరము గల మా చెలి కత్తెయును ; ఏకగ్రీవముగన్ = ఒక్కమాటగా - అత్యంతసఖ్యముగా ననుట· [ఏకవిధమగు మధురస్వరము గలవారై యని భావము.] ఇన్నాళ్లు = ఇన్ని దినములును-ఇప్పటివఱకు ననుట; అయో!=అయ్యో! అలఁచెదు?=బాధించెదవు? ఇగురుఁబోఁడి నెత్తురు, త్రావన్ = చిగురువలె మృదువగు దేహము కల సుభద్రయొక్క రక్తమును పానముచేయఁగా - చిగుళ్లయొక్క మార్దవమను రక్తమును పానముచేయఁగా అని అర్థాంతరము. అగునే? = తగునా యనుట.

క. కొమ్మపయిఁ బక్షపాతము
నెమ్మియి నెఱిపుదు? విదేల యేఁచెద? వకటా!
క్రమ్మఁగ నవాతుచక్కెర
క్రమ్మఁగ మా టాడు తవర! కలకంఠవరా! 56

టీక. కలకంఠవరా! = శ్రేష్ఠమైన కోకిలమా! కొమ్మపయిన్ = సుభద్ర పయిని-కొమ్మమీఁదను; పక్షపాతమున్ =అభిమానమును; ఱెక్కలతో పఱపటయం

ఎమ్మెయిక్ = ఏనిధముననైనను-అన్ని విధముల నగుట; అకటా! = అయ్యో! ఇది, ఏల ఏచెదవు? = ఇట్లొందులకు బాధించెదవు? కమ్మగ్గ = చెవుల కింపగు నట్లుగా; నవాతుచక్కి, క్రమ్మగ్గ = నవాయతుకోస్తాలోఁ దయారగు కండచక్కి వ్యాపించునట్లుగా-మిక్కిలి మధురముగా ననుట. మాటాడు తవర! = మాటలాడు నేర్పుకలదానా!

ఉ. కల్లరిత్రాఁచు నిప్పుకలు క్రైకొనుకేకిచకోరపాళికిం
జెల్లిన: జెల్లుఁ గాక! సరసీజబిసంబు లిగుళ్లు మేసి భా [గాఁ
సిల్లెడుమీ కయో!విషము చిల్కఁగ వేఁడిమి కుల్కఁబల్కఁ
జెల్లునె? యోమరాళిపికశేఖరులార! వచింపుఁడింపుగన్. 57

టీక. కల్లరిత్రాఁచు = కుత్సితమైన - నీచమైన పామును; నిప్పు కలు = చంద్రకిరణములనెడి అగ్నికణములను; క్రైకొను=గ్రహించునట్టి; కేకి, చకోరపాళికిక్ = నెమిళ్లయొక్కయు, వెన్నెలపులుఁగులయొక్కయు సమూహమునకు - నెమిళ్లు పాములను దినుటయు, చకోరములు వెన్నెలను దినుటయుం ప్రసిద్ధము. చెల్లినక్, చెల్లుఁగాక! = తగి యుండుచోఁ దగునుగాక! సరసీజ బిసంబులు = తామరతూండ్లు; ఇగుళ్లు=చిగుళ్లు; మేసి=తిని; భాసిల్లెడుమీ=ప్రకాశించునట్టి; మీకుక్; అయో! = అయ్యో! ఓ మరాళపికశేఖరులార! = శ్రేష్ఠములగు హంసలారా! కోకిలములారా! విషము, చిల్కఁగక్ = విషము చిందునట్లును; వేఁడిమి గుల్కక్, పల్కఁగాక్ = వేడిమి మించునట్లు సంభాషింపఁగా - కూయఁగా ననుట; చెల్లునె? = తగునా? ఇంపుగక్, వచింపుఁడు = చక్కఁగా పల్కుఁడు-మీ యాహారము మృదువైనదియుఁ, మధురమైనదియుఁ గావున, అట్టిదానిని తిను మీరు మృదువుగనే ప్రవర్తించుట యుచితమని భావము.

క. రాచిలుకా! కోమలిదెసఁ
జూచితె? శ్రుతికటువు లనెదు; శుకనామము నీ

కేచాడ్పునఁ దగు? వల; దిఁక
మాచెలిఁ గెరలించితేని మాటలు వచ్చున్. 58

టీక. రాచిలుకా!=రాజకీరమా! కోమలిదెసఁ జూచితె?= మా చెలివైపు చూచినావా?-ఈమెను గమనించితివా? యనుట. శ్రుతికటువులు, అనెడుక్ = నీ మాటలు చెవులకు కఠినములుగా నున్నవని - (వేదములకు విరుద్ధములుగా నున్నవనియం అర్థాంతరము.) పలుకుచున్నది. శుకనామము = చిలుక పేరు - (వేదమఁల కనుగుణముగాఁ బలుకునట్టి శుకమహర్షి యొక్క పేరు అనియం.) నీకుక్, ఏ చాడ్పునక్ = ఏ విధముచే; తగుక్? = ఒప్పి యుండును? [చిలుకలు శ్రుతిమధురముగా మాటఁలాడునవి కాన, అట్లు పల్కని నీకు శుకమనెడి పేరు ఎంతమాత్రము తగదని భావము.] పలదు=అట్లు పల్కవలదు; ఇఁకక్ = ఈపైని; మాచెలిక్; కెరలించితేని = రేఁగఁగొట్టినయెడల; మాటలు వచ్చుక్ = మనకు, మనకు మాటలు ముదిరి విరోధము వచ్చునని భావము.

['శుకనామము నీ కేచాడ్పునఁదగు'ననఁగా 'నీకు శుకనామ మన్ని విధముల తగి యుండు'నని అర్థాంతరమును గ్రహింపవచ్చునని కొందఱు. చిలుక యిపుడు శ్రుతికటువుగ మాటలాడుచుండుటచేఁ శ్రుతిలోని 'శు'-కటువులోని 'క' గ్రహించిన 'శుక' నామ మగును. అట్టి నామము తగియే యున్నదనుట.]

క. మదనుగుణం బని చా[1]లఁగ
మది నమ్మితి; మిట్లు మొరయ మరియా దగునే?
యదియును గాక మదాళులు
గద! తుమ్మెదలార! వెగటుగా [2]నాడెదరే?' 59

టీక. తుమ్మెదలార! = ఓ తేఁటులారా! మదనుగుణంబు, అని=మత్ + అనుగుణమని-నా కనుకూలమగుదురని - [మన్మథుని వింటినారి యని అర్థాంత

1. లక్. 2. నాడుదురే.

రము.] చాలఁగన్ = ఎక్కువగా; మదిన్ =మనస్సులో; ఇట్లు; మెరయన్ = రొదచేయఁగా; మరియాద, అగునే? = మర్యాదయా? - ఉచితమా? యనుట. మదాళులుగద! = (మీరు) మత్ + ఆళులు - నాయొక్క చెలిమికత్తెలు- (మదించిన తుమ్మెదలని యర్థాంతరము.) వెగటుగాన్ =కటువుగా; ఆడెదరే! = పలుకుదురా? - (ఆఁటలాడుదురా? అనియు అర్థాంతరము.)

వ. అని బహూకారనికారమమకారచమత్కారంబులు గానం
బడ నీ ప్రకారంబున. 60

టీక. బహూకార = గౌరవము; నికార=తిరస్కారము; మమకార = అభిమానము - ప్రియము; చమత్కారంబులు = నేర్పులు;

క. శరదబ్జముఖుల మాటికి
శరదబ్జముఖుల్ తలంపఁ 'జాల్, నిలుఁ' డంచుం
దరుణీమణి వేసరి యా
స్తరణసుమాదులను జూపి తాపముచేతన్. 61

టీక. మాటికిన్ = తఱిచుగా; శరదబ్జముఖులు = శరత్కాలచంద్రుని వంటి ముఖములు కల సుభద్రచెలిమికత్తెలు; శరదబ్జముఖులన్ = శరత్కాల చంద్రుఁడు మున్నగువారిని; తలంపన్ = స్మరింపఁగా; తరుణీమణి = శ్రేష్ఠయంవతి యగు సుభద్ర; చాల్ =ఇఁక చాలును; నిలుఁడు=నిల్వుఁడు-ఆ ప్రసంగమాపివేయుఁడు; వేసరి=విసుగుఁజెంది; ఆస్తరణ, సుమాదులను జూపి=పడకగా ఏర్పఱుపఁబడిన పువ్వులు మున్నగువానిని చూపి; తాపముచేన్ = విరహవ్యథ చేత. ముందున కన్వయము.

సీ. 'ఈ క్రొవ్విరులు గ్రోలు నెలతుమ్మెదలు చెక్కు-
చెమరింప కున్నవా? చిగురుఁబోఁడి!
యీ కెంజిగురు మెక్కుకోకిలానీకముల్
పసివాడ కున్నవా? వనజగంధి!

యీ నిండువెన్నెల లాను చకోరముల్
కసుగందకున్నవా? కంబుకంఠి!
యీ తూండ్లు భుజియించు జాతియంచలు సొట
సొటలు వోయున్నవా? శోభనాంగి!
తే. తెలిసి రా రవ్మ! కలదు సందియము చాల;
నులికిపడ కవి లెస్సలై యుండెనేని
వజ్రకాయములే యీను వానికెల్ల;
నపుడు విరహులయవధికి నవధి లేదు. 62

టీక. ఈ క్రొవ్విరులు = ఈ క్రొత్తపూవులను - క్రొత్తపూవుల తేనెనను; క్రోలు=త్రాగుచున్న; ఎలతుమ్మెదలు = గండుతుమ్మెదలు; చెక్కఁ, చెమరింపక, ఉన్నవా?=బడలకయుండ్నవా? - బడలుచునే యుండ్నవని భావము. చిగురుఁబోఁడి! = చిగురువంటి దేహము కల చెలిక త్తియా! కెంజిగురు=ఎఱ్ఱని (లేత) చిగురు; మెక్కఁ = తిను; కోకిలాసీకముల్ = కోకిలల గుంపులు; వసివాడకున్నవా? = కొంచెమైనను వాడిపోవుట లేదా! వనజగంధి!=పద్మపరిమళము గల యోసఖీ! ఆను=త్రాగునట్టి; కసుగందకున్నవా? = కొంచెమైనను కందిపోలేదా? శ్రమపడలేదా? యనుట. కంబుకంఠి! = శంఖమువంటి మెడ కల యోచెలీ! జాతియంచలు = రాజహంసలు; సొటసొటలు పోకున్నవా? = స్రుక్కక యున్నవా? శోభనాంగి! = అందమైన శరీరముకల సఖీ! తెలిసి = తెలిసికొని; రావ్మ=రండు; సందియము = సందేహము. ఉలికిపడక = బెదరక; లెస్సలై = బాగుగా నున్నవై; వజ్రకాయములే = దృఢమైన శరీరము కలవే - బలిష్ఠములే; అపుడు = అట్లుండునపుడు; విరహులయవధికిన్ = విరహుల బాధకు; అవధి = హద్దు; [ఇవి ఎంత కాలము బాధింపఁగలవు? బాధించి, బాధించి యవియే యలసిపోవును; అట్లలసిపోనియెడల నా కింకను శ్రమ తప్ప దని భావము.]

క. 'చలిగాలి గర్వ్ [1]మణఁపం
గలిగెం జిలువ' లని యుండఁగా వానిపయిన్
గలిగె శిఖావళము; లయో!
చెలి! [2]తప్పునె 'వాయుసఖము శిఖి యను వార్తలే?' 63

టీక. చిలువలు = పాములు; అని యుండఁగాన్ = అని తలఁపఁగా-సంతోషింపఁగా ననుట. (పాములు వాయువును భక్షించుట ప్రసిద్ధము.) వాని పయిన్ = ఆ పాములపైని; శిఖావళములు = నెమిళ్లు: కలిగెన్; [నెమిళ్లు పాములను భక్షించుననుట గ్రాహ్యము.] అయో! = అయ్యో! శిఖి, వాయు సఖము = అగ్ని వాయువునకు మిత్రము - నెమిలి వాయువునకు మిత్రమని యర్థాంతరము. (శత్రువగు శత్రువు మిత్రుఁడగును.) అను వార్తల్ = అనెడి మాటలు; తప్పునె? = తప్పవుగదా! అలం. కావ్యలింగము.

తరల.—

అగము లెక్కుచు మిన్ను మిట్టుచహంకరించుబలంబుతో
మృగమదంబు నడంగఁజేయుచు మేనికప్పు చెలంగఁగా
బగలు మీఱుఁగఁ బొంథకోటుల బాధవెట్టుచు నుండు నీ
తొగ తగుల్ వెడవింటిబోయకుఁ దోడు వచ్చినవాఁడపో.

టీక. (ఈ పద్యమునందు చంద్రుఁడు బోయగా వర్ణింపఁబడుచున్నాఁడు; కాన ఇచటి ధర్మములు ఇరువురికిని సాధారణములు.) అగములు, ఎక్కుచున్ = చెట్లను, కొండలను ఎక్కుచు; (ఇరువురును చెట్లను, కొండలు నెక్కుదురు.) మిన్నుమిట్టుచున్ =(చం.) ఆకాశమున కెగయుచు, (బోయ) మిక్కిలి యుత్సహించుచు; అహంకరించు బలంబుతోన్ = (చం.) గర్వించుశుక, పికాది బలముతో; (బోయ) గర్వించు పరివారముతో; మృగమదంబున్,

1. మఁడపం. 2. తప్పులె.

అడంగఁజేయుంచుఁ = కస్తూరిని (దాని రంగును) అణఁచివేయుంచు; మేని కప్పు=తన శరీరములోని నల్లనిమచ్చ; చెలంగఁగాఁ = ఒప్పఁగా-అని చంద్రుని పక్షమున అర్థము: చంద్రునిలోని మచ్చ కస్తూరికంటెను నల్లగా నున్నదని భావము. బోయపక్షమున - మృగమదంబుఁ = మృగములయొక్క గర్వమును; అడంగఁజేయుంచుఁ = అణఁగిపోవునట్లొనర్చు - అణఁచివేయుంచు; (మఱియు) మేనికప్పు = తన శరీరపునల్లని కాంతి; చెలంగఁగాఁ = ఒప్పఁగా; పగలు, మీఱఁగఁ = పగటివేళ అతిక్రమింపఁగా - రాత్రి రాఁగా ననుట; (పగలు=ద్వేషములు; మీఱఁగఁ = ఎక్కువ కాఁగా అనియం నర్థాంతరము నుభయపక్షములందును గ్రహింపవచ్చును.) పాంథకోటులఁ =(చం.) విరహుల సమూహములను; (బోయ) బాటసారుల గుంపులను; ఈ తొగతగుల్ = కలువలకుఁ జుట్టమైన యీ చంద్రుఁడు - (చంద్రుఁడనెడి బోయ యనియం గ్రాహ్యము.) వెడవింటిబోయకుఁ = వెట్టిచెఱకు విల్లుగాఁ గల మన్మథుఁడనెడి బోయదొరకు; తోడు...పో! = సహాయముగా వచ్చినాఁడు గదా!

అలం. శ్లేష, రూపకము.

క. మకరందరసముఁ జిల్కెడు
చికిలిలకోరీలు చెఱకుసింగిణివిల్లుం
బ్రకటించియు నిది యేమో!
మకరాంకుఁడు చేదువగలు మానఁడు చెలియా! 65

టీక. మకరందరసముఁ = తేనెను; చిల్కెడు = ఒలుకుచున్న; చికిలి లకోరీలు=వాఁడియైన బాణములను-పూవుటమ్ముల ననుట; చెఱకుసింగిణివిల్లుఁ = చెఱకుతోఁజేయఁబడిన ధనుస్సును; ప్రకటించియుఁ = వెల్లడించియు; మకరాంకుఁడు = మన్మథుఁడు; చేదువగలు = విపరీతపుఁజేఁతలను - ప్రాణములను తోడివేయఁనట్టి విధములను. అలం. చిత్రము.

చ. చిడిముడిపాటుతోఁ జెఱకుసింగిణిఁబూని మధుప్రియత్వ మే
ర్పడుగతి లావు లున్నహరిపైనిఁ జివుక్కున నెక్కి యుక్కునఁ

వెడలెడుచందుఁ జూచి తమి నేఁ డిదిగోవధ మాచరించుఁబెం
పడరి లతాంగి!పచ్చితురఁ కాఁగద యమ్మదనుండుచూడఁగన్.'

టీక. ఈ పద్యమునందు మన్మథుఁడు కఠినుఁడగు తురకగాఁ జెప్పఁ బడుచున్నాఁడు. చిడిముడిపాటుతోఁ = కోపముతో ; చెఱకుసింగిణిఁ, ధూని = (మన్మథుఁడు) చెఱకువింటిని గ్రహించి ; (తురక) చెఱకువలె ఆకర్షణీయమైన వింటిని ధరించి; మధుప్రియత్వము, ఏర్పడుగతిఁ =(మన్మథుఁడు) వసంతుసితోడి మైత్రి స్పష్టమగునట్లు - (తురక) మద్యమునందలి ఆసక్తి స్పష్టమగునట్లుగా; లావులు, ఉన్న హరిపైఁ = ఱొక్కలున్న వాహనమగు చిలుకపైని-అని మన్మథపక్షము. బిరుదుతురాయి గల - లేదా - గొప్ప దాఁటులు గల గుఱ్ఱముపై నని తురకపక్షము; చివుక్కునఁ =తటాలున; ఎక్కి; ఉక్కునఁ = పరాక్రమముతో; వెడలెడుచందుఁ, చూచి = (మన్మథుఁడు) తనకుఁదోడుగా బయలుదేరు చంద్రునిఁగాంచి; (తురక) ఉదయించుచున్న చంద్రునిఁ జూచి; తమిఁ = (మన్మథుఁడు) రాత్రియందు. (తురక) కోరికతో నేఁడు; పెంపు: ఆడరఁ = అతిశయము కలుగఁగా-గొప్పగా; ఇదిగోవధమాచరించుఁ =(మన్మథుఁడు) ఇదిగో ! చంపుచున్నాఁడు ; (తురక) ఈ గోవధము నొనర్చుచున్నాఁడు; లతాంగి! = తీగవంటి దేహము కలదానా!; చూడఁగఁ =ఆలోచింపఁగా; అమ్మదనుండు=ఆ మన్మథుఁడు ; పచ్చితురక, కాఁగద!=కఠినుఁడైన తురుష్కుఁడని చెప్పనగునుగదా! అలం. శ్లేష, రూపకము.

తే. అనినఁ 'బవనుండు మనకు లో నైనవాఁడ;
తోయజారాతి మనుజులత్రోవ రాఁడు;
కామతూపులు వెండ్రుకఁ గట్టఁబడును;
జామ! యేటికి నూరక జలదరింప?' 67

టీక. లోఁ, ఐనవాఁడు = లొంగియున్నవాఁడు-మన లోపల నున్నవాఁడు నని యర్థము. (వాయువు ప్రాణరూపమున మనలో నున్నాఁడనుట.

తోయజారాతి=తామరలకు పగవాఁడైన చంద్రుఁడు; మనస్త్రోవక, రాఁడు=మనజోలికి రాఁడు - మనుష్యులు నడుచు భూమిపయి నడుచువాఁడు కాఁడనియు నర్థము. కామతూపులు=మన్మథుని బాణములు; వెండ్రుకక, కట్టఁబడును = సులభముగా నడ్డుకోఁదగినవి - మదనబాణములగు పూవులు వెండ్రుకలపై-(కేశములపై) ధరింపఁబడునని అర్థాంతరము. చామ!=అమ్మా! డూరక=అనావశ్యకముగ; జలదరింపక, ఏటికి? = భయపడనేల ?

తే. అనుచు నూఱడఁబల్కి తత్ప్రాణసఖులు
దేవకీదేవి కీమాట దెల్పకున్నఁ
గాదనుచుఁ జేరి చెలియున్న [1]గాద తెలిపి;
రంత యటమున్న తెలిసి మురాంతకుండు. 68

టీక. డూరడక, పల్కి = ఓదార్పుమాటలాడి ; తత్ప్రాణసఖులు=ఆ సుభద్రయనుఁగుఁజెలికత్తెలు; దేవకీదేవికిక = సుభద్రతల్లికి; కాదు, అనుచుక = యుక్తము కాదని యనుకొనుచు; చెలి యున్న గాద = సుభద్రపడుచున్న యవస్థను ; అటమున్న = అంతకు ముందుగానే; తెలిసి = ఈ సంగతి నెఱింగి; మురాంతకుండు=శ్రీకృష్ణుఁడు; ముందున కన్వయము.

ఉ. తల్లిని దండ్రి నాత్మజులఁ దమ్ముల రమ్ముని యేకతంబునం
దల్లకిరీటి యున్న తెఱఁ [2]గందు సుభద్రకు నైనమోహమున్
దెల్లము సేసి 'మఁగ మునమది గలయట్లనె యయ్యో'నంచు రం
జిల్లి 'హలాయుధుం డెఱుఁగఁ జేయఁగరాదు గదా వివాహమున్. 69

టీక. ఆత్మజులక = తన పుత్రులను; తమ్మునిక = సాత్యకిని; ఏకతంబుననక = రహస్యముగా ; కిరీటియున్న తెఱఁగు=అర్జునుఁడు యతివేషమున నున్న

1. గాఁగ దెలిపి. 2. గల్గ.

యా విధమును; మోహమున్ = ప్రేమను; తెల్లముచేసి=స్పష్టపఱచి; మున్ = ఇదివఱకు; రంజిల్లి = సంతోషించి; హలాయుధుఁడు = బలరాముఁడు; ఎఱుఁగన్ = ఎఱుఁగునట్లు. బలరామునకుఁ దెలిసినచో వివాహము జరుగుట అసాధ్యమని భావము.

క. తనశిష్యుం డని దుర్యో
ధనునకు నీ వలచి సమ్మతంపడఁ; డటు గా
వున నిందుకుఁ బశుపతిపూ
జనమని యొక టిపుడు గద [1]ప్రస క్తం బయ్యెన్. 70

టీక. తన శిష్యుండు, అని = గదావిద్యలో దుర్యోధనుఁడు బలరాము నికి శిష్యుఁడు; ఈన్, వలచి = ఇచ్చటకుఁగోరి; సమ్మతంపడఁడు = (సుభద్ర నర్జునున కొసఁగుటకు) ఇష్టపడఁడు; అటుగావునన్ =అందువలన; ఇందుకున్ = ఇందులకు - సుభద్రార్జునుల వివాహము నెఱవేర్చుటకు; పశుపతిపూజనము, అని=శివుని జాతర యని; ఒకఁడు = ఒక కార్యము; ప్రసక్తంబు, అయ్యెన్ = తటస్థమైనది - సంభవించినది.

చ. ఇరువదినాళ్లు రేపు మొద లిందుధరోత్సవలీల లచ్చటన్
జరిగెడు; నేఁటి కెన్నిదవనాఁటికిఁ బెండ్లిముహూర్త;మవ్వధూ
వరులకుఁ దెల్పి చల్వుఁడు వివాహవిధుల్;హలి గానకుండఁ దీ
వరమున లగ్నవేళ కిటు వత్తు నటంచు [2]నమర్చి దేవకిన్.'71

టీక. ఇందుధరోత్సవలీలలు = శివుని జాతరల లీలలు; అచ్చటన్ = అంతర్ద్వీపమునందు-సముద్రమునఁదుమఁగల రాచనగరున; అవ్వధూవరులకున్ = ఆ సుభద్రార్జునులకు; వివాహవిధుల్ = వివాహమునకుఁ గావలసిన యేర్పాట్లు; చల్వుఁడు = చేయుఁడు; హలి = బలరాముఁడు; తీవరమునన్ =త్వరగా; లగ్న

---

1. ప్రశస్త. 2. ను దెల్పె.

వేళకుఁ = వివాహముహూర్తసమయమునకు; ఇటు = ఈ వైపు-పెండ్లి జరుగు స్థలమునకు; దేవకిఁ = దేవకీదేవిని; అమర్చి = నియమించి, తర్వాతిపద్యముతో సమన్వయము.

క. అంతటఁ బశుపతిపూజకు
నంతటఁ జాటంగఁ బనిచి హరి యరిగెఁ బ్రలం
బాంతకు వసుదేవుని ము
న్నంతర్ద్వీపమున కేఁగు మని యావెనుకన్. 72

టీక. అంతటఁ = పిదప; పశుపతిపూజకుఁ = శివుని జాతరకు; అంతటఁ =నగరమంతటను; పనిచి=పంపి; హరి = శ్రీకృష్ణుఁడు; మున్ను = తొలుత; ప్రలంబాంతకుఁ = ప్రలంబాసురుని చంపిన బలరాముని; వసుదేవునిఁ =తన తండ్రిని; అంతర్ద్వీపమునకుఁ = ద్వీపములోభాగమునకు-ద్వీపములోని నగరికి; ఏఁగుమని = పొమ్మని; ఆవెనుకఁ = ఆ పిదప; అరిగెఁ = తానును అచటి కేఁగెను.

క. యదువృష్ణి భోజకులజులు
కదలి రపు డనేక బాలికామణిభూషా
మృదులపరిధానపరిమళ
విదితమహైశ్వర్యధుర్యవిభవోన్నతులై. 73

టీక. అనేక.... న్నతులై-అనేక = ఎక్కువగా నున్న; బాలికా = కన్యకలు; మణిభూషా = మణులు తాపిన నగలు ; మృదులపరిధాన = మెత్తని (విలువైన)వస్త్రములు; పరిమళ = సుగంధములు-(అను వీనిచే)విదిత = తెలియఁ జేయఁబడిన-స్పష్టమైన; మహైశ్వర్య = గొప్ప సంపదను; ధుర్య = వహించిన; విభవ = ఐశ్వర్యములచే; ఉన్నతులై = గొప్పవారై; యదు.....జులు = యదువంశమునను, వృష్ణివంశమునను, భోజవంశమునను పుట్టినవారు; కదలిరి = బయలుదేరిరి.

ఉ. ఈగతి నంతరీపమున కెల్ల జనంబులతోడ నేఁగి యం
దాగమవేద్యశీలికి నతాఖిలపాళికి నిందుమౌళికిం
ద్యాగము భోగమున్ జెలులయాటలుపాటలు నిత్యకృత్యమై
సాగఁగఁ జూచుచుండి రల శౌరియు సీరియు సంభ్రమంబునన్.

టీక. ఈగతిన్ = ఈ విధముగా; అంతరీపమునకున్ = ద్వీపమునకు; ఎల్ల జనంబులతోడన్ = జనులందరితోను; ఏఁగి=పోయి; ఆగమవేద్యశీలికిన్ = వేదములచేఁ దెలియఁదగిన స్వభావము కల్గినవానికి; నతాఖిలపాళికిన్ = నమస్కరించుచున్న దేవతల సమూహము కలవానికి; ఇందుమౌళికిన్ = చంద్రుఁడు శిరోభూషణముగాఁ గల శివునకు; త్యాగము=దానము-సమర్పణ మనుట. నిత్యకృత్యమై=ప్రతిదినము జరుగుచున్న పనియై; సంభ్రమంబునన్ = ఆటోపముతో; సాగఁగన్ = జరుగునట్లుగా; శౌరియున్ = శ్రీకృష్ణుఁడును; శీరియున్ = బలరాముఁడును; చూచుచుండిరి.

తే. అంత నిచ్చట ద్వారకయందు దేవ
కీసతీమణి తాను రుక్మిణియుఁ బెండ్లి
పెద్దలై యర్జును సుభద్రఁ బెండ్లికొడుకుఁ
బెండ్లికూఁతునుఁ జేయ నపేక్షఁ జెలఁగి. 75

టీక. అంతన్ = పిదప; పెద్దలై = పెండ్లిపెద్దలయి; అపేక్షఁ జెలఁగి= ఔరికచేత అతిశయించి. రుక్మిణీదేవి అర్జునునిపక్షమునను, దేవకీదేవి సుభద్ర పక్షమునను పెద్దలుగా నిలిచి, పెండ్లిపనులు జరిపింపఁదలఁచిరని భావము.

ఉ. కట్టిరి మంచిలగ్నమునఁ గంకణముల్ కరపంకజంబులం;
బెట్టిరి మేనుల న్నలుఁగు మేలిమృగీమదకుంకుమంబులం;
జుట్టిరి కైశికంబుల విశుద్ధమనోహరపుష్పమాలికల్;
పట్టిరి వేరటాంధ్ర ధవళంబులు పాడుచు నుల్లభంబులన్.

టీక. కరపంకజంబులక్ = హస్తపద్మములందు; మంచిలగ్నముసక్ = సుముహూర్తమున; కంకణముల్ = (ప్రతిజ్ఞారూపములగు) మంగళప్రదములగు తోరములను; కట్టిరి; మేలి.....లక్ = మంచి కస్తూరి, కుంకుమములను; నలుఁగు పెట్టిరి=నలఁచిరి. కైశికంబులక్ = కేశపాశములందు-క్రొమ్ముడులందు; విశుద్ధ.....మాలికల్ = పరిశుద్ధమై చక్కఁగానున్న పూలమాలికలను; చుట్టిరి=చుట్టుకొనిరి. ధవళంబులు పాడుచుక్ =ఒక విధమైన మంగళగీతములను పాడుచు; ఉల్లభంబులక్ = మేలుకట్లను; పట్టిరి = పట్టుకొనిరి.

శా. 'ఇన్నాళ్లోప్పిది యొనర్పఁ గేళివనిలో నిం పొందు నమ్మాధవీ
పున్నాగంబుల పెండ్లిసేయవలెఁబూఁబోండ్లార! రారే!' యటం
చు న్నేర్పుల్ దగ నొండొరుం బిలిచికొంచుక సత్యభామా
ది వి,ద్యున్నేత్రాపణు లప్పు డిర్వురకు విందుల్ సేసి రందం
దులన్. 77

టీక. ఇన్నాళ్ = ఇన్నాళ్లును-ఇన్ని దినములవఱకును ; ప్రోది యొనర్పక్ =పెంపఁగా; ఇంపొందు=అందముగా నున్న-చక్కఁగా పెరిగిన యనుట. అమ్మాధవీ, పున్నాగంబుల పెండ్లి = బండిగురివెందతీగకును, పొన్నచెట్టునకును పెండ్లి; పూఁబోండ్లార! = పూవువంటి దేహములకల చెలికత్తెలారా! రారే! = రండు; నేర్పుల్, తగక్ = నేర్పులొప్పునట్లుగా - [మాధవీపున్నాగంబుల పెండ్లి మిషచే సుభద్రార్జునుల వివాహవిషయమును నేర్పుగా పరస్పరము తెల్పు కొను సూచితము.] ఒండొరుక్ = ఒకరినొకరు-పరస్పరము; సత్య...మణులు= సత్యభామ మున్నగు మెఱుపుతీగలఁబోలు స్త్రీరత్నములు ; ఇర్వురక్ = సుభద్రార్జును లిర్వురకును; అందందులక్ = అక్కడక్కడ; విందుల్ = విందు భోజనములను పెట్టుటలను; చేసిరి. అలం. అప్రస్తుతప్రశంస.

క. అంతర్వాణి పురోహితుఁ
డంత వివాహోచితక్రియాకాండం బా

ద్యంతము గావించుటకై
సంతసమునఁ జేరి యున్న సమయమునందున్. 78

టీక. అంత్రక్ =పిదప; అంతర్వాణి, పురోహితుఁడు = విద్వాంసుఁడైన పురోహితుఁడు-వివాహతంత్రము నడుపునతఁడు; వివాహో.....కాండము= పెండ్లికిఁ గావలసిన పనుల సమూహమును; ఆద్యంతము = మొదటినుండి తుది వఱకును; కావించుటకై = చేయుటకొఱకు; చేరియున్న = వచ్చియున్న.

క. సంపంగినూనె యంటెక
శంపాంగి కిరీటి కొకతె చనుదోయి పిసా
ళింపం గిల్లడ కటి నటి
యింపక గిటకిటని కా నొకింత చలింపన్. 79

టీక. శంపాంగి, ఒకతె = మెఱుపువంటి శరీరము గల యొకానొక వనిత; చనుదోయి = తన రెండు స్తనములును; పిసాళింపక =కులుకుచుండఁగా; కిల్లడ; కటిసీమక = పిఱుదులపై; నటియింపక =నాట్యముచేయఁగా-కదులాడు చుండఁగా ననుట. కొను=నడుము; కిటకిటని=కిటకిటమని-ఇది ధ్వన్యనుకరణము; ఒకింత=కొంచెము; చలింపక =కదలఁగా; కిరీటికిక =అర్జునునకు; సంపంగినూనె, అంటెక =సంపెగనూనెతోఁ దల యంటెను.

క. కలశస్తని మణికంకణ
కలశస్తనిసాద మొలయఁ గా నొకతె వడిక
దలఁ బ్రామి పసిఁడికొప్పెర
జలములు చెలు లంది యొసఁగ జలకం బార్చెన్. 80

టీక. కలశస్తని, ఒకతె = కలశములవంటి కుచములు కల యొకయువతి; మణి.....నినాదము = మణులు తాపిన కంకణములయొక్క మధురమై, ప్రశస్తమగు ధ్వని; ఒలయఁగాక = కలుగఁగా; వడిక =వేగముగా; తలక, ప్రామి=అర్జునుని తలను రుద్ది; చెలులు=చెలికత్తెలు; పసిఁడికొప్పెరక =బంగారు

గిండితో; జలములు, ఒసఁగక = నీటి నీయఁగా; అంది=అందుకొని; జలకంబు, ఆర్చెక = స్నానము చేయించెను.

లయవిభాతి.—

చలువ లొసఁగెక సరగఁ జెలువ యపు డొక్కరితె;
వలఁతితన మొప్ప నొకపొలఁతి తడి యొత్తెక;
గొలఁదిగ జవాది నొకవెలఁది తలఁ బూసె; నొక
జలరుహదళాక్షి సిగ కలరుసరి చుట్టెక;
దిలక మిడియె న్నిటలఫలకమున [1]నొక్క సతి;
తెలినిలువుటద్ద మొకచెలి నిలిపె మ్రొలక;
గలయ జవరా లొకతె మలయజ మలందె; నొక
లలన విసరెక సురటి యలనరున కర్థిన్. 81

టీక. అపుడు; చెలువ, ఒక్కరిత = ఒకానొక యువతి; సరగక = వేగముగా; చలువలు, ఒసఁగెక = చలువచేసిన వస్త్రములు ఇచ్చెను; ఒక పొలఁతి = ఒక యువతి; వలఁతితనము, ఒప్పక = నేర్పుమీర్పఁడఁగా; తడి, ఒత్తెక; ఒక వెలఁది=ఒక యువతి; జవాదిక =జవ్వాజిని; తలక, పూసెక = అర్జునుని తలకుఁ బూసెను. ఒక. జలరుహదళాక్షి = తామరపూవురేకులవంటి కన్నులు గల యొక యువతి; సిగకుక =జుట్టుముడికి; అలరుసరి=పూలదండను; చుట్టెక; ఒక్క, సతి = ఒక యువతి; నిటలఫలకమునక = పలకవంటి లలాటమునందు; ఇడియెక = ఉంచెను; మ్రొలక =ఎదుట; తెలినిలువుటద్దము = స్వచ్ఛమైన పెద్ద యద్దమును; కలయక = శరీరమంతటను; మలయజము = చందనమును; అలందెక =పూసెను; నరునకుక =అర్జునునకు; అర్థిక =ప్రీతితో; సురటి = వీవన.

---

1. నొక్కరిత.

తే. ఒరగ వేసిన సిగవింత యొఱపుఁ జూచి
బవిరి దిద్దిన చెంపల బాగుఁ జూచి
వడి గొలిపి యున్న మీసము బెడఁగుఁ జూచి
యపుడు తమలో సుభద్ర నెయ్యంపుఁ జెలులు. 82

టీక. ఒరగన్ = ప్రక్కవాటుగా; వింతయొఱపున్ = వింతయందమును; బవిరి = సవరించి-సరిచేసి; వడిగొలిపియున్న = సూదిగా నిలిపియున్న; మీసము బెడఁగున్ = మీసముయొక్క అందమును ; చూచి; నెయ్యంపుఁ జెలులు = ప్రియమైన చెలికత్తెలు.

క. 'వాసవి త్రిదండివేసము
వేసి గదా మేలు సేసె వెస; జన్నిదమే
వేసికొనవచ్చు నీ సిగ
వేసికొనంగూడ దొండు వేసము [1]వేయన్. 83

టీక. వాసవి = ఇంద్రపుత్రుఁడగు నర్జునుఁడు; త్రిదండివేషము = త్రిదండిసన్న్యాసివేషమును; వెసన్ = శీఘ్రముగా; జన్నిదమే = యజ్ఞోపవీతమునుమాత్రమే; ఈ సిగన్ = ఈ జుట్టుముడిని; ఒండు, వేసము, వేయన్ = వేఱొక వేషమును వేసికొనినచో - [విశిష్టాద్వైతసంప్రదాయము ననుసరించి త్రిదండి సన్న్యాసి శిఖను, యజ్ఞోపవీతమును ధరింపవచ్చును; త్రిదండములను దాల్పవలయును. వేఱొక సన్న్యాసివేషమున యజ్ఞోపవీతమును ధరింపవచ్చునుగాని, శిఖను ధరింపరాదు.]

క. దండముఁ గాషాయంబును
గుండికయును మాని పెండ్లికొడు కైనాఁ డా
ఖండలునిముద్దుఁగొడుకు ప్ర
చండరుచి న్నేఁడు; మంచిసన్న్యాసముగా! 84

---

1. లైనన్.

టీక. కాషాయంబు = కావిగుడ్డ; కుండిక=కమండలువు; ఆఖం.....
ఖండుకు = ఇంద్రుని ముద్దుపట్టి యగు నర్జునుఁడు; ప్రచండరుచిక = గొప్ప కాంతితో; నేఁడు = ఈ దినము; మంచి సన్న్యాసముగా! = గొప్ప సన్న్యాసము జరిగినదిగదా!-అనఁగా నితఁడు తన సన్న్యాసివేషమునకే సన్న్యాసమిచ్చి సంసారి యైనాఁడనుట.

మ. యతివేషంబున నిన్నినాళ్లు మన యుద్యానాంతరక్ష్మోణి నున్నతఁడా యీతఁ?డదేటిమాట?కనుఁగోమం దెన్నఁడే నీతను
ద్యుతి యీ రాజస మీ మొగంబుకళ లీ యొయ్యార మీ
వీక్షణా,మృతలీలాభినయంబు లీ సొగసు లీ మీసాలలో
నవ్వులున్. 85

టీక. మన, ఉద్యానాంతరక్ష్మోణిలోన = మన పూలతోఁటలోని భూమియందు; ఉన్నతఁడా? = ఉన్నవాఁడా? ఇది, ఏటిమాట? = ఇదెక్కడి మాట?-ఎంత ఆశ్చర్యము! అందున = ఆ యుద్యానవనమునందు; ఎన్నఁడేనిన = ఎప్పుడయినను; ఈ తనుద్యుతి=ఈ శరీరకాంతి; ఈ రాజసము = ఈ రాజఠీవి; ఈ వీక్ష.....భినయంబులు = అమృతమొలుకు చూపులందలి యీ యభినయవిలాసము; కనుఁగోము = కనుఁగొనము-చూచి యుండలేదు.

క. ఈ మహిమ యెందుఁ గలదే
భూమండలిలోన? నితఁడె పో చక్కనివాఁ
డో మగువలార! మునుపు విన
మా మన్మథు నతనిమేనమామన్ మధునిన్. 86

టీక. భూమండలిలోనన = భూమండలమునందు; ఈ మహిమ = ఈ గొప్పతనము; ఎందున, కలదే? = ఎక్కడనైన ఉన్నదా?-లేదనుట. ఓ మగువలార!=ఓ చెలులారా!; మునుపు = ఇదివఱకు; మరున్ = మన్మథుని; అతని మేన మామన్ = మన్మథుని మేనమామ యగు చంద్రుని; మధునిన్ = వసంతుని;

వినము=ఇంత చక్కనివారలని విని యెఱుఁగుము; ఇతడ+పో=చక్కనివాఁడు; ఇతఁడొక్కఁడే అందగాఁడు! అందగాండ్రలో పేరుపడిన మన్మథ, చంద్ర, వసంతు లీతనికి సరిరారని భావము.

క. ఈ రాజుసేవఁ జేసిన
వారిది గద భాగ్య! మీ భువనమోహనశ్యాం
గారునితోఁ గూడంగల
నారీమణిదే సుమీ జనన మూహింపన్. 87

టీక. వారిదికద, భాగ్యము! = వారిదే గొప్ప యదృష్టము కదా! ఊహింపన్ = ఆలోచింపఁగా; ఈ భువనమోహనశ్యాంగారునితోన్ = లోక మును మోహింపఁజేయు అందము గల యీ యర్జునునితో, కూడంగల=కూడి సుఖ మనుభవింపఁగల; నారీమణిదే = యువతిదే; జననము సుమీ! = జన్మము కదా! - యువతీమణిగా జన్మ మెత్తినందుల కీతనితో సుఖించుటయే ఫలమని భావము.

ఆ. మంచి మగఁడు వలయు నంచుఁ గోరుచునుండ
మంచిమగఁడు గలిగె మఘవసుతుఁడు;
మనసుభద్ర సుకృతమహిమ యే మనవచ్చు?
మనసు భద్రమయ్యె మనకు నెల్ల.' 88

టీక. మగఁడు=భర్త, వీరుఁడును; మఘవసుతుఁడు = ఇంద్రుని పుత్రుఁడగు అర్జునుఁడు; మన.....మహిమ=మన సుభద్రయొక్క పుణ్యపరిపాకము; మనకున్, ఎల్లన్ =మన కందఱికిని; మనసు = మనస్సు; భద్రము, అయ్యెన్ = నెమ్మదిగలది-మనస్సు కుదుటఁబడినదనుట. అలం. యమకము, శ్లేష.

తే. అని నుతింప నలంకృతుఁ డగుచుఁ గొంతి
కూర్మికొడు కుండ బంగారు[1]కుండ యైన

1. కొండ.

కన్యకారత్నమున కాప్రకారముననె
శిరసు మజ్జన మొనరించి చిగురుఁబోండ్లు. 89

టీక. నుతింపఁ = కొనియాడఁగా; అలంకృతుఁడు = అలంకరింపఁబడిన వాఁడు; గొంతికూర్మికొడుకు = కుంతీదేవిముద్దుకొడుకగు అర్జునుఁడు; బంగారు కుండయైన = మిక్కిలి ముద్దుగా నున్న; కన్యకారత్నమునకున్ = ఉత్తమకన్య యగు సుభద్రకు, ఆ ప్రకారమునన = ఆ విధముగానే; చిగురుఁబోండ్లు = చిగురువంటి దేహము కల సుభద్రచెలికత్తెలు; శిరసు మజ్జనమొనరించి=అభ్యంగ స్నానము చేయించి.

ఉ. భామకుఁ గప్పుదేఱు తెగబారెఁడు నిద్దపుసోగవెండ్రుకల్
వేములు దువ్వి భారముగ వెన్కకు జాఱఁగఁ గొప్పు వెట్టినో
హో! రుతి వేయి వెట్టినటులో ప్పె; నదేమనవచ్చు; నౌఁ గదా!
తామరసాక్షికెందుఁ దలిదండ్రులు వెట్టనిసొమ్ము పెన్నెఱుల్.

టీక. కప్పుదేఱు=నల్లగా నుండు; తెగ.....వెండ్రుకల్ = పొడుగు గాను, మృదువుగాను, సోగగాను ఉండు తలవెండ్రుకలను; వేములు = పెక్కు సారులు; దువ్వి; భారముగన్ = బరువుగా నుండునట్లు; వేయి వెట్టినటులు = వేయి (ఎక్కువగా) నగలు పెట్టినట్లు; అదేమనవచ్చున్? = చెప్పవలసినది లేదు; ఔఁగదా! = వేయి నగలు పెట్టిన ట్లుండుట సరియేకదా! తామర సాక్షికిన్ = తామరపూలవంటి కన్నులు గల యువతికి; పెన్నెరుల్ =నిడుపాటి వెండ్రుకలు; పెట్టని సొమ్ములుకావె! = నగలు పెట్టకుండఁగనే నగలుగా అగు నవికదా! - నగలు లేకున్నను చక్కఁదనముఁ గూర్చునవిగదా! యనుట.

క. స్వకపోలకల్పితమనో
జ్ఞకళాగతి కెట్టు లౌను సరి ఛాయాచో

రకరుచిసందర్భం బని
ముకురము నగు కరణి నవ్వుమోము [1]చెలంగన్. 91

టీక. స్వ.....గతికిన్ - స్వకపోల = తనయొక్క చెక్కిళుల చేత; కల్పిత=కూర్పఁబడినదియు; మనోజ్ఞ=మనోహరమైనదియు నగు; కళాగతికిన్ = లావణ్యముయొక్క కళ గలదానికి - ముఖమునకనుట; (స్వకపోలకల్పిత = స్వబుద్ధిచే రచింపఁబడిన; మనోజ్ఞకళాగతికిన్ = (శబ్దార్థములచే) సుందరమైన శోభయొక్క మార్గముకలదానికి - ప్రబంధమునకు - అని అర్థాంతరము.) ఛాయా.....సందర్భంబు = ముఖకాంతిని దొంగిలించు (ప్రతిబింబమును దొంగిలించు) దానియొక్క - (అద్దముయొక్క) కాంతిసమూహమును - అని ముఖపక్షమున నర్థము.

[ఇతరకవుల ఛాయలను దొంగిలించిన రుచితోడి కావ్యము - అని ప్రబంధపక్షమున అర్థము.] ఎట్లు; సరి, ఔను? = ఎట్లు సమానము కాఁగలదు? అని=అని తలఁచి; ముకురమున్ = అద్దమును; నగు కరణిన్ = నవ్వెన రీతిని; నవ్వుమోము = నవ్వుతోఁగూడిన ముఖము; చెలంగెన్ = ప్రకాశించెను. దర్పణమున సుభద్రసహజసౌందర్యము సువ్యక్తము కాలేదనుట. అద్దమునందలి ప్రతిబింబమునందు కుడిభాగ మెడమవైపునకును, ఎడమభాగము కుడివైపునకును కానవచ్చుటచే నది సహజము కాచనియు నాశయము.

ఇచట 'ఛాయాచోరక రససందర్భంబు-'అని పాఠాంతరము కలదు. అందు - కావ్యపక్షమున శృంగారాదిరసములను గ్రహింపనగును. దర్పణపక్షమున 'పాదరసముయొక్కపూఁత'ను గ్రహింపవలయుంను.

అద్దమునకుఁ గలిగిన కాంతి సుభద్రముఖమునుండి దొంగిలించుటవలన వచ్చినదే కాని, స్వకీయమైనది కాదనియు, అట్లే కుకవుల గ్రంథములకుఁ గల మెఱుఁగు ఇతరుల కవితారీతులను దొంగిలుటవలననే కలిగినదనియు కవ్యభిప్రాయము. అలం. శ్లేష.

---

1. చెలంగెన్.

ఉ. అద్దముఁ జూచి చంద్రముఖి యందముగాఁ దిలకంబు కస్తురిక
దిద్ది యనేకరత్నమయదివ్యవిభూషలు దాల్చి యయ్యెడన్
ముద్దులుగుల్కు కుందనపుముక్కలిపీఁట వసించెఁ దమ్మిపూ
ముద్దియగద్దియం బొలుచు ముద్దియ యుద్ది యనన్ శుభోన్నతిన్. 92

టీక. చంద్రముఖి = చంద్రునివంటి ముఖము కల సుభద్ర; కస్తురిక్ = కస్తూరిచే; అనేక.....విభూషలు = శ్రేష్ఠములైన పెక్కు రత్నాలంకారములను; దాల్చి = ధరించి; ముద్దులుగుల్కు = అందముగా నున్న; కుందనపు ముక్కలిపీటన్ = మూఁడు కాళ్ల బంగారు పీఠముపయి; తమ్మి..... గద్దియన్ = తామరపూవుయొక్క కర్ణిక యనెడి సింహాసనముపై; పొలుచు= కూర్చుండి యందముగుల్కు; ముద్దియ = యువతి యగు లక్ష్మీదేవి; ఉద్ది, అనన్ = ఈమెకు సమానము అనునట్లుగా; శుభోన్నతిన్ = ఎక్కువశోభతో వసించెన్ =కూర్చుండెను. తామరపూవుదిమ్మెపైఁ గూర్చుండిన లక్ష్మితోడి సామ్యమునకు 'పద్మకర్ణికఁగొలువున్న పద్మవోలె' అను పాండురంగమాహాత్మ్యప్రయోగమును గాంచనగును అలం. ఉత్ప్రేక్ష.

చ. 'తనయునిపెండ్లి కేఁగవలె ధాత్రికి; దిక్కులవారి నెల్లఁ దో
డ్కొని చనుదెమ్ము నీ' వని కడుం గుతిసేసి సురాధినాథుఁడ
వ్వనపతి కంపినట్టి శుభవార్తల బంగరుఁగమ్మచుట్టి నా
దినకరమండలం బపరదిగ్గిరికూటముఁజేరె నయ్యెడన్. 93

టీక. తనయునిపెండ్లికిన్ = కుమారుఁడైన అర్జునుని వివాహమునకై; ధాత్రికిన్ = భూమికి; ఏఁగవలెన్ = పోవలెను; దిక్కులవారిన్, ఎల్లన్ = దిక్పతుల నందఱిని; తోడ్కొని = తీసికొని; నీవు; చనుదెమ్ము=రమ్ము; కడున్ = మిక్కిలి; గుతిచేసి = నిర్ణయించి; సురాధినాథుఁడు = దేవేంద్రుఁడు; అవనపతికిన్ = ప్రసిద్ధుఁడైన సముద్రునకు; అంపినట్టి = పంపినట్టి; బంగరుగమ్మ

చుట్టనాఁ = బంగారురేకుపై వ్రాసిన జాబుయొక్క గుండ్రని చుట్టయో యనునట్లు; దినకరమండలంబు = సూర్యబింబము; అయ్యెడఁ = ఆ సమయమున; అపరదిగ్గిరికూటముఁ = పడమటికొండశిఖరమును; చేరెన్.

అలం. ఉత్ప్రేక్ష.

క. నందకుమారానుజయటు
తం దన నందనుఁడు గట్టి దైవతపతి [1]వే
డ్కం దెచ్చు తాళిబొట్టనఁ
జందురుఁ డరుణరుచిఁ బ్రాగ్దిశం గననయ్యెన్. 94

టీక. తన నందనుఁడు=తన (ఇంద్రుని) పుత్రుఁడగు నర్జునుఁడు; నంద కుమారానుజయఱుత్రఁ = శ్రీకృష్ణుని చెల్లెలగు సుభద్రయొక్క మెడయందు; కట్టఁ=కట్టుటకు; దైవతపతి=దేవేంద్రుఁడు; వేడ్కఁ = వేడుకతో; తాళి బొట్టు, అనఁ=మంగళసూత్రమునందలి బంగరు బిళ్లయో యనునట్లు; అరుణ రుచిఁ = ఎఱ్ఱని కాంతితో; ప్రాగ్దిశఁ = తూర్పుదిక్కున; కననయ్యెఁ = కాన్పించెను. అలం ఉత్ప్రేక్ష.

సీ. కులదేవతను దెచ్చి నిలిపిరి మాణిక్య
చకచకల్ గలపెండ్లిచవికెదండ;
నైరేనిఁ గొనివచ్చి రైదువుల్ పాటలు
పాడుచు శుభవేళ వేడుకలరఁ;
బులుకడిగినము త్తెముల బాసికంబులు
సరవిఁ గట్టిరి నేర్పు సంఘటిల్లఁ;
దలఁబ్రాల కేర్చి ముక్తామణుల్ నించిరి
పసిఁడిపల్లెముల సంభ్రమము మీఱఁ;

---

1. వే,గం.

తే. బణవశంఖధమామికాపటహకాహా
ళారవంబులు నెఱపిరి బోరు కలఁగ;
సకలవినియోగములజనుల్ సకులెగాఁగ
నంతిపురమున నుత్సనం బయ్యె నపుడు. 95

టీక. మాణిక్యచకచకల్ = మాణిక్యముల తళతళకాంతులు; పెండ్లి చవికెదండక్ = వివాహమండపముప్రక్క; వేడుక + అలరక్ = వేడుక కలుగునట్లుగా; ఐదువల్ = ముత్తైదువలు; ఐరేనిక్ = అయిదురంగులువేసిన కుండను - అరివేణికుండను; పులుగడిగిన=మురికి లేకుండఁ బరిశుద్ధముగా కడిగిన; ముత్యములబాసికంబులు = ముత్యములతోఁ గూర్పఁబడిన నొసటఁగట్టఁబడు పేరులు; నేర్పు, సంఘటిల్లక్ = నేర్పు వీర్పడఁగా; సరవిక్ = క్రమముగా; ముక్తామణుల్ = ముత్యములను; పణవ .....ళారవంబులు = పణవములు, శంఖములు, ఢక్కలు, మద్దెళ్లు, బాకాలు మున్నగు వాద్యముల ధ్వనులు; బోరు, కలుగక్ = ప్రతిధ్వనులు కలుగఁగా; నెఱపిరి = కలిగించిరి; సకల..... జనుల్ = అన్ని పనులు చేయువారు; సకులెగాఁగక్ = చెలికత్తెలే యై యుండఁగా.

తే. 'తడవు సేసెఁ; ముహూర్తంబు దగ్గఱించె;
నేమొకో యన్న రా'డని యెదురుచూడఁ
దనదుగారాబుఁ[1]జెల్లియలిమన సెఱింగి
మాట[2]లోపల వచ్చె నమ్మాధవుండు. 96

టీక. తడవు చేసెక్ = ఆలసించెను; దగ్గఱించెక్ = సమీపించెను; అన్న = శ్రీకృష్ణుఁడు; గారాపుఁజెల్లియలు = ముద్దుచెల్లెలగు సుభద్ర; ఆ + మాధవుండు = ఆ శ్రీకృష్ణుఁడు; మాటలోపలక్ = ఇట్లనుకొనుచుండఁగానే.

---

1. జెల్లెలి. 2 మాత్రనె.

క. ఒక రొకరి నెఱుఁగకుండఁగ
నొకరివెనుక నొకరు వచ్చి రొక నెపమున నా
నకదుందుభిసారణసా
త్యకులును బ్రద్యుమ్నసాంబు లక్రూరాదుల్. 97

టీక. ఒకరొకరిక్ = ఒకరు వచ్చుట యిఁకొకరికి; ఒక నెపమునక్ = ఏదియో మిష పెట్టి; ఆనకదుందుభి = వసుదేవుఁడు.

క. హరి వచ్చునంతలో నా
హరియుం జనుదెంచెఁ దనయుఁ డాత్మఁ దలంపక
సుర లచ్చరలు మహర్షి
శ్వరులు నరుంధతియు గురుఁడు శచియుఁ దానున్. 98

టీక. హరి=శ్రీకృష్ణుఁడు, ఇంద్రుఁడును; తనయుఁడు = కుమారుఁడైన అర్జునుఁడు; సురలు=దేవతలు; గురుఁడు=బృహస్పతి; చనుదెంచిరి=వచ్చిరి.

ఉ. చక్కెరవింటిరాజు నెకసక్కెము లాడఁగఁజాలు నెక్కుడుం
జక్కఁదనంబు గల్గు నెఱిసాహసపుంగొమరుండు మ్రొక్కఁగా
నక్కునఁ జేర్చి మే నివిరి యూదల మూర్కొని చొక్కు
చుండె లో, నెక్కొనువేడ్క నిక్కచెవినీఁని నెక్కువజీరుఁ
డయ్యెడన్. 99

టీక. చక్కెఱవింటిరాజుక్ = మన్మథుని; ఎకసక్కెములు, ఆడఁగఁజాలు=తిరస్కరించుసట్టి–మన్మథునికంటెను అందమైనట్టి అనుట. ఎక్కుడుక్ = మిక్కిలి; నెఱిసాహసపుంగొమరుఁడు = ఎక్కువ సాహసము గల కుమారుఁడైన అర్జునుఁడు; ఆకక్కునక్, చేర్చి = హృదయమున కత్తుకొని - కౌఁగిలించి; మే = శరీరము; నిక్కు...వజీరుఁడు = ఉచ్చైశ్శ్రవమనెడి గుఱ్ఱము కొక్కొర-ఇంద్రుఁడు; అయ్యెడక్ = ఆ సమయమున; చొక్కుచుండెక్ = పరవశత్వమును పొందుచుండెను.

మ.'సుముహూర్తం బిదె; లెం'డటంచు గురుఁడచ్చోఁ దెల్ప
దేవేంద్రుఁడుం, దమదేశంబుననుండి తెచ్చిన సువర్ణక్షౌమ
కోటీరము,ఖ్యమణీభూషలతోడ బాసికము సింగారించి
మందారదామము కంఠంబునఁ జేర్చి పెండ్లికొడుకుం
బ్రాగ్దంతి నెక్కించినన్. 100

టీక. లెండు = త్వరపడుఁడు; గురుఁడు = బృహస్పతి; సువర్ణ..... తోడన = బంగారుసరిగగల పట్టువస్త్రములు, కిరీటము మున్నగు మణులు తాపిన నగలతో; సింగారించి = అలంకరించి; మందారదామము = పారిజాతపుష్ప మాలిక; ప్రాగ్దంతిన్ = ఐరావతముపయిని; తర్వాతి పద్యముతో నన్వయము.

వ. అయ్యవసరంబున. 101

టీక. ఆ+అవసరంబునన్ = ఆ సమయమున.

సీ. ఉపరిభాగనిరంతరోన్నమితము లైన
ముక్తాఫలగొడుగుల మొత్త మలర
నుభయపార్శ్వముహర్ముహుశ్చాలితము లైన
వింజామరలకలాపుంజ మమరఁ
గళ్యాణవైభవక్రేజపము లైన
తూర్యనాదములచాతుర్య మొనరఁ
బృథులప్రదక్షిణార్చిక్రేదురము లైన
దివ్యటీలసమష్టి నివ్వటిల్ల

తే. నపుడు ప్రద్యుమ్నుఁడు జయంతుఁ డవల నివలఁ
బసిఁడిబెత్తంబులను బరాబరులు సేయ
నడచి వచ్చిరి హరిపురందరులు మ్రొక్కు
సంభ్రమంబున మందహాసంబు దొలుఁక. 102

టీక. ఉపరి.....ములు = మీఁది భాగమునందుఁ గ్రిక్కిటియం
నట్లుగా ఎత్తి యుంచఁబడినవి–మిక్కిలి మీఁదుగా ఎత్తి పట్టుకొనఁబడినవనుట;
మొత్తములు = గుంపులు; ఉభయ...చాలితములు = రెండు వైపులను మాటి
మాటికిని వీవఁబడినవి: వింజామరల= తెల్లని చామరములయొక్క; కళాపుంజము=
కాంతిసమూహము: అలరక = ప్రకాశింపఁగా!; కళ్యాణ.....జపములు =
వివాహోత్సవమును తెలియఁజేయునవి;చాతుర్యము = నేర్పు; ఒనరక =ఒప్పఁగా;
పృథుల..... మేదురములు = విస్తారమై, ప్రదక్షిణాకారముగా నున్న జ్వాల
లచే దట్టమైనవి; సమష్టి = సమూహము; నివ్వటిల్లక = ప్రకాశింపఁగా;
ప్రద్యుమ్నుఁడు=శ్రీకృష్ణుని పుత్రుఁడు; జయంతుఁడు=ఇంద్రునికుమారుఁడు;
అవలక, ఇవలక =చెఱియొక ప్రక్కను; పసిఁడిబెత్తంబులను = బంగారుబెత్త
ములతో - వానిని ధరించి యనుట. బరాబరులుచేయక = జనసమ్మర్దమును
తొలఁగించుచుండఁగా; హరి, పురందరులు = శ్రీకృష్ణుఁడును, ఇంద్రుఁడును;
మ్రోలక = ఎదుట; మందహాసంబు, తొలుకక = చిఱునవ్వు వెడలుచుం
డఁగా - కలుగుచుండఁగా; నడచిరి.

విశే. ఇచట మొదటిపాదమునందు 'నిరంతరము = వ్యవధిలేనిది' అని చెప్పుటచే గొడుగుల 'మొత్తము' కూర్పఁబడినది. వీచునపుడు వింజామరములు కంటికి చంద్రకళాకారములుగా గోచరించుటచే 'కళాపుంజ' మని రెండవ పాదమునఁ జెప్పఁబడినది. మూఁడవ పాదమున 'తూర్యనాదములు' కావున 'కణ్ణేజమము' లని కూర్పఁబడినది. 'ప్రదక్షిణజ్వాల' లనుటచే నాల్గవ పాద మున శుభప్రదత్వము సూచితమైనది.

చ.'అనిమిషభావ మీసమయమందు ఫలించె' నటంచుఁ గోరికల్
వెనుకొనఁ బైనిపైని పడి వే తటకాపడి యుర్వశీవిలా
సిని మొదలైన యచ్చరలు చెంతలఁ జేరి సహస్రదృక్తనూ
జుని యొడలెల్లఁ గన్నులుగఁ జూచిరి మానసముల్ కరం
గఁగన్.

టీక. అనిమిషభావము = ఱెప్పపాటు లేకుండుట; ఈ సమయమం
దున్ =అర్జునుని చూచు సమయమున; ఫలించెన్ = కృతార్థమయ్యెను; అటం
చున్ = అని పలుకుచు; కోరికల్; పెనకొనన్ =ఎక్కువకాఁగా; వే, తటకా
పడి = వేగముగా అచ్చెరువంది; ఊర్వశీవిలాసిని = విలాసవతి యగు నూర్వశి;
అచ్చరలు = అప్సరసలు; చెంతలన్ = సమీపములందు; సహస్ర...లెల్లన్ =
వేయి కన్నులు గల యింద్రుని పుత్రుఁడగు నర్జునుని శరీర మంతయుఁ;
కన్నులుగన్ = తమ కంటిప్రతిబింబములు సంక్రమించునట్లుగా—[ఆ యర్జునుఁ
డును తన తండ్రిపోలికను సహస్రనేత్రుఁడుగా కనఁబడునట్లని ధ్వని.]
మానసములన్ = తమ మనస్సులు; కరంగఁగన్ =ద్రవింపఁగా—తమమనస్సులందు
ప్రేమ మొలకలెత్తఁగా ననుట; చూచిరి.

మఱియుం నిచట 'సహస్రదృక్తనూజుని నొడలెల్ల కన్నులుగ' నని
గ్రహించి 'సహస్రదృక్తనూజునిన్ = అర్జునుని; ఒడలెల్లఁ గన్నులుగ=(ఊర్వశి
మున్నగువారు తమ) శరీరమంతయుఁ కన్నులుగాఁ జేసికొని-కన్నులను బాగుగాఁ
దెఱచుకొని;'అని యర్థమును గ్రహింపనగును. రెండు కన్నులు కలవాని
పుత్రునిఁ గాంచుటకు రెండు కన్నులు చాలును. సహస్రనేత్రునిపుత్రు నిఁ
గాంచుటకు సహస్రనేత్రము లావశ్యకము లగుటచే నా యచ్చరలేమలు
తామును సహస్రనేత్ర లగుట కొడలెల్లఁ గన్నులుగాఁ జేసికొని చూచిరని
భావము.

ఉ. దేవకియింటినుండి యి టుదీర్ణతఁ బెండిలికూఁతు రున్నభో
జావనిజానిజా నిజగృహాంగణసీమకు నేఁగి యెంతయున్
రావతముల్ డిగెన్ ద్విజపురంధ్రిలు ము త్తెపు సేసఁజల్లఁగన్.

టీక. ఇటు = ఈ విధముగా; ఉదీర్ణతన్ = పెంపుమీఱి:గా; పెండ్లి
కూఁతురు, ఉన్న = సుభద్ర యుండునట్టి; భోజా.....సీమకున్ = భోజ

వంశపు రాజపుత్రిక యగు రుక్మిణీదేవి భవనమువద్దకు; తీవి = రాజసము; ఘటిల్లక = కలుగఁగా - ప్రకాశింపఁగా; కయిలాగు, ఒసఁగక = కైదండయాయఁగా; కిరీటి = అర్జునుఁడు; ద్విజపురంధ్రులు = బ్రాహ్మణస్త్రీలు; ముత్తెపు సేసక = ముత్యాలయక్షతలను; చల్లఁగక = చల్లుచుండఁగా; ఐరావతముక, దిగెక = ఐరావతమునుండి దిగెననుట.

తే. నరవరోత్తముఁ డటు శుభోత్తరముగాఁగఁ
గుడిపదము మున్నుగా నిడి [1]కడప దాఁటి
యారతు లొసంగ దీవన లావహిల్లఁ
మోదమున నేఁగెఁ గళ్యాణవేదికడకు. 105

టీక. నరవరోత్తముఁడు = పురుషశ్రేష్ఠుఁడగు నర్జునుఁడు; అటు = అవిధముగా; శుభోత్తరముగాఁగక = శుభము కలుగునట్లుగా; కుడిపదము = కుడికాలు; మున్నుగాక = ముందుగా; ఆవహిల్లక = ఎక్కువకాఁగా; మోదమునక = సంతోషముతో.

శా. శ్రీరంజిల్లఁ బసిండి పెండ్లిచవికం జేరంగ నవ్వేళఁ గ
న్యారత్నంబును దోడితెచ్చిరి జనానందంబుగాఁ బాడుచుఁ
బేరంటాం డ్రురు మంత్రవర్ణపఠనాస్థిక గర్గుండుఁ దేవతా
పారోహిత్యధురంధరుండు శుభ మొప్పఁ బ్రోలనే తేరఁగన్.

టీక. శ్రీ = శోభ; పసిండిపెండ్లిచవిక = బంగారు పెండ్లిపందిరిని; జనానందంబుగాక = జనులకు ఆనందము (సంతోషము) కలుగునట్లుగా; పేరంటాండ్రురు = (ఇచట బహువచనసంశ్లిష్టముపయి బహువచనము.) ముత్తయిదువలు; పాడఁగక; మంత్రవర్ణపఠనాస్థిక = వేదమంత్రములను పఠించుచునుట; గర్గుండుక = (ఒక ముని) ఆఁడుపెండ్లివారిపక్షపుఁబురోహితుఁడును;

---

1. గడప.

దేవతాపౌరోహిత్యధురంధరుండుక = బృహస్పతియందును; మ్రోలక = సమీపమున · ప్రక్కఁగా ననుట. ఏతేరఁగక = రాఁగా; ముందున కన్వయము.

క. 'మెత్తుమురదె మన మెపుడుఁ ది
లోత్తమచక్కఁదన; మీ తలోదరియొదుటక
మె తఁబడె దానిచెలు' వని
యత్తఱి గుసగుసలఁ బోయి రచ్చర లెల్లన్. 107

టీక. ఎపుడుక = ఎల్లప్పుడును; మెత్తుమురదె! = కొనియాడుదుము గదా! దానిచెలువు = ఆ తిలోత్తమయందము; మెత్తపడెక = వెనుకకు తగ్గెను· తక్కువైపోయెననుట. అత్తఱిక = ఆ సమయమునందు; గుసగుసలఁబోయిరి= ఒకరితో నొకరు రహస్యముగా మాటలాడుకొనిరి.

తే. 'వేయుఁగన్నులు వలయుఁబో వీరిఁ జూడ'
నని కవుల్ దంపతులచెల్వు వినుతిచేయఁ
'గాదు; పదివేలకన్నులు గావలె'నని
చూచుచుండె సహస్రవిలోచనుండు. 103

టీక. వీరిక, చూడక = ఈ సుభద్రార్జునులను జూచుటకు; వలయుఁబో = కావలయునుగదా! చెల్వు = అందమును; వినుతిచేయక = కొనియాడఁగా; సహస్రవిలోచనుండు = ఇంద్రుఁడు. సుభద్రార్జునుల చక్కఁదనము జూచుట కెన్ని వేల కన్నులైనఁ గావలెనని యర్థము. ఆ దంపతులు లోకోత్తరసౌందర్యవంతులని భావము.

చ. కలరొకొ యెవ్వరైన నవుఁ గాదని యడ్డము వల్కువార లీ
యిల? మఱిఁ దా నెఱుంగనటు లెంతటి మాయలకాఁడు
కన్యకా, తిలకము దారవోయ వసుదేవునిఁ గట్టడసేసి
వేయి కన్నులగలవేలుపుంబలెఁ గనుంగొనుచుండె మురారి
చెంగటన్. 109

టీక. అవుఁ, కాదని = అవును, కాదు అని విరుద్ధములగు భావములు కల్గి యనుట. ఈ యిలఁ = ఈ భూమిపైని; కలరొకో? = ఉన్నారా?- లేరనుట. కన్యకాతిలకమున్ = సుభద్రను; కట్టడచేసి = నియమించి; వేయికన్నులఁగల వేలుపుంబలెఁ = వేయి కన్నులు పెట్టుకొని నలుమూలలను జరుగుచున్న విషయములను గమనించు దేవతవలె - ఆహ్వానముపయి వచ్చిన యింద్రునిఁ బోలెననుట. తన కెట్టి సంబంధము లేనట్లు నటించి యని భావము. మురారి = శ్రీకృష్ణుఁడు; చెంగటఁ = సమీపమున; కనుంగొనుచుండెఁ = చూచుచుండెను.

క. మధుకరవేణులు కొందఱు
మధుకోక్తులు వెలయఁ దెర యమర్చిరి సరగఁ;
మధుమథనజనకుఁ డంతట
మధుపర్కమొసంగె నృపకుమారాగ్రణికిన్. 110

టీక. మధుకరవేణులు = తుమ్మెదలఁబోలు (నల్లని)జడలు గల యువతులు; మధురోక్తులు = కమ్మనిమాటలు; సరగఁ = వేగముగా; మధుమథనజనకుఁడు=శ్రీకృష్ణుని తండ్రి యగు వసుదేవుఁడు; నృపకుమారాగ్రణికిఁ=శ్రేష్ఠ రాజకుమారుఁడగు అర్జునునకు; మధుపర్కము = పెరుఁగు, తేనె, పంచదార మున్నగునవి కలిపి పెండ్లికుమారున కొసఁగు పానీయమును; ఒసఁగెఁ = ఇచ్చెను.

తే. దేవకియొసంగఁగా వసుదేవుఁ డపుడు
చంద్రకాంతపుగిండి గొజ్జంగనీటఁ
బసిఁడిపళ్ళెములోఁ బదాబ్జములు గడిగి
తనదు మేనల్లునకుఁ గన్య థారవోసె. 111

టీక. చంద్ర.....నీటఁ = చంద్రకాంతమణులతోఁ జేయఁబడిన పెద్ద చెంబులోని పన్నీటితో; పైఁడిపళ్ళెములోఁ = బంగారుపళ్ళెరమునందు;

పదాబ్జములు-అర్జునుని పాదపద్మములను; కన్యక=తన పుత్రిక యిగు సుభద్రను; ధారవోసెక = దానమొనర్చెను.

ఉ. సూరెలఁ జేరి యష్టమహిషుల్ దగువారు [1]నొసంగ నావలం
గోరిక నిక్కి నిక్కి కనుఁగొంచు సుపర్వ లెసంగ వాద్యముల్
బోరు [2]కలంగ నంగములు పొంగ వధూవరులం గడానిబం
గారపుమెట్టుఁ బ్రాలపుటికల్ గదియించిరి గొంద లైదువల్.

టీక. అష్టమహిషుల్ = శ్రీకృష్ణుని యెనమండుగురు భార్యలును; సూరెలక, చేరి = పార్శ్వముల నిలిచి; పొసంగక = సాయపడఁగా; ఆవలక = ఆవైపు; కోరికక = అభిలాషతో; సుపర్వులు=దేవతలు; నిక్కి, నిక్కి=సాగి; నిలిచి; కనుఁగొంచుక = చూచుచు; ఎసంగక = ఒప్పఁగా; బోరుకలంగక = ఎక్కువ ధ్వనింపఁగా ననుట. అంగములు=అవయవములు; ఐదువల్=ముత్తయిదువలు ; కడాని.....పుటికల్ = మేలిమిబంగారముతోఁ జేయఁబడిన తలఁబ్రాల బుట్టలను; వధూవరులక, గదియించిరి = వధూవరులదగ్గఱఁ జేర్చిరనుట.

క. వడిఁ దెఱువల్ దెర వంపం
బడఁతుక నగుమొగము కానఁబడియొక గాంతల్
తడఁబడఁగ శరన్నేఘముఁ
బెడఁబాసి చెలంగు చంద్రబింబమువోలెన్. 113

టీక. వడిక = వేగముగా; తెఱువల్ = యువతులు; కాంతల్, తడఁబడఁగక = (తెరను వంచిన యా) యువతులే భ్రాంతి పొందునట్లుగా పడఁతుకనగుమొగము = సుభద్రయొక్క నవ్వుమొగము; శరన్నేఘముక = శరత్కాలపుమబ్బును; పెడఁబాసి = విడిచి; చెలుంగు = ప్రకాశించునట్టి; చంద్రబింబమువోలెక = చంద్రమండలమువలె; కానఁబడియెన్. అలం. ఉపమ.

---

1. ఁబొసంగ. 2. కొనంగ.

క. అమృత మొలుకు నధరంబునఁ
గుముదచకోరముల నేలుకొను శుభ[1]దృష్టిఁ
గమలములకళలు గైకొను
రమణీమణిముఖముఁ దెఱచిరా జన వలచున్. 14

టీక. అధరంబునన్ = పెదవివలనను; కుముదచకోరములన్ = కలువలను, వెన్నెలపులుఁగులను; ఏలుకొను = పరిపాలించు—వాని నతిశయించు నట్టి యనుట. శుభదృష్టిన్ =మంగళకరమైన చూపువలనను; కమలముల కళలు = తామరపూవుల కాంతులను; కైకొను = గ్రహించు - అతిక్రమించు అనుట. రమణీమణిముఖము = సుభద్రముఖము; తెఱచి రాజు, అనవలయున్? = వెల్లడిచేసి చంద్రుఁడని చెప్పవలయునా? - ఆమెముఖము చంద్రునివలె నున్నదనుట. అమృతమును చిందుట, కుముద చకోరములను పాలించుట, కమలముల కళలను గైకొనుటయం అను చంద్రధర్మములు ముఖమునందును గలవు. ఇట్టి ముఖము చంద్రుఁడని వేఱుగా చెప్పనక్కఱలేదని భావము. మఱియు చదరంగపుటాటలో తెఱచి రా జనఁగా - ఎదుటిరాజును జయశీలమగు తురగాదికము ఎదురొక్కనునట్లుగా దానికిని, ఎదటిరాజునకును నడుమ అడ్డముగా నున్న భటుఁడు మున్నగువారిని తొలఁగించి, ప్రక్కకు నడుపుట. ఆ సంప్రదాయమునుబట్టి యిచటి 'తెఱచి రాజు'నకు శత్రుజయశీల మని అర్థమును చెప్పనొప్పును.

చ. పొలయలుకందు వేడుకొను పొందికఁ దెల్పెడులీల సిగ్గునొ
ట్రిలినముఖాబ్జ మెత్తి మెడ క్రిందికి హస్తయుగంబుసాఁచి వే
నలిఁ దెమలించి సౌఖ్యకలనస్థితి గట్టిగఁ బట్టి కట్టెన [క్ర.
వ్వోలఁదుకకంతసీమఁ గురువీరుఁడు మంగళసూత్రమయ్యెడ

---

1. దృష్టుల్.

టీక. పొలయలుకందుక్ = (పొలయలుకయందు - అనుటకు) ప్రణయకలహమున; పొందిక = నేర్పు; ముఖాబ్జము = పద్మమువంటి ముఖమును; హస్తయుగంబు = రెండు చేతులను; చాఁచి = పోనిచ్చి; వేనలిక్ = జడను; తెమలించి = ఆవలికి త్రోసి; సౌఖ్యకలనస్థితిక్ = సౌఖ్యము కలిగియుండు పద్ధతిలో; కురువీరుఁడు = అరునుఁడు. అలం. ఊహ్యోక్షు.

చ. తమతమవార లొండొరులదండఁ గరంబుల ముత్తియంపుఁబ
ల్లెము లిడి 'చేయి[1]మీఁ అఁగవలెం జుమి'నీ! కని యొచ్చరింపఁగా
నమితముగా సుభద్రపయి నర్జునుఁ డర్జునుపై సుభద్రయుం
దమిఁ దలఁబ్రాలు వోసి రెలనవ్వును సిగ్గును లోఁదొలంకఁగన్.

టీక. ఒండొరులదండక్ = వధూవరుల సమీపమున - ప్రక్కనునట. నీకుక్; చేయి, మించఁగవలెంజుమి! = నీచేయి ఎదుటిచేయికంటె అధికమై ఉండవలెను సుమా! (తలఁబ్రాలు పోయఁనపుడు నీవే ఎక్కువగా వేగముగాఁ బోసితి వని యనిపించుకొనవలెనని భావము.) ఎచ్చరింపఁగాక్ = ప్రోత్సహింపఁగా; అమితముగాక్ = హద్దు లేనట్లుగా; ఎలనవ్వును = చిఱునవ్వును; తమిక్ = ప్రీతితో.

తే. అగ్నిసాక్షిగఁ బెండ్లాడినట్టి ప్రియన
ధూటియును దాను బంగారుపీఁటమీఁద
నుచితగతి వెలయంగఁ గూర్చుండి పాక
శాసని చెలంగె దీవించి సేస లిడఁగ. 117

టీక. ప్రియవధూటియుక్ = ఇష్టురాలగు భార్యయును; ఉచితగతి = తగినరీతి; పాకశాసని = ఇంద్రునికుమారుఁడగు అర్జునుఁడు; సేసలు, ఇఁడగక్ = అక్షతలు చల్లఁగా; చెలంగెక్ = ప్రకాశించెను.

---

1. మించఁగ.

తే. మృగమదముచెంతఁ గుంకుమరేఖవోలె
నీలమణిపొంత నుదిరిపొన్రేకువోలె
మేఘముకుఱుంగటను [1]దీగమెఱుపువోలె
నర్జునుని చెంగట సుభద్ర యలరె నపుడు. 118

టీక.. మృగమదముచెంతక = కస్తూరిసమీపమున; నీలమణిపొంతక = ఇంద్రనీలమణిదాఁపున; ఉదిరిపొక రేకువోలెక = మేలిమిబంగారురేకువలె; కుఱుంగటను = సమీపమున; తీగమెఱుపువోలెక = తీగవంటి మెఱుపువలె.

అలం. మాలోపమ.

చ. కలుగుఁ గలావి శేషము జగంబునఁ బెండ్లి యటన్న నెట్టివా
రల; కట్టువంటిపట్ల నెలప్రాయము రూప మొయారమూని వే
ర్కొలిగిన రాచకూఁతు రఁట! రాకొమరుం డఁట! యేమి
చోద్య [2]మా, సొలపు మిటారిసిగ్గరులు చూపరచూడ్కికి
విందు సేయుటల్? 119

టీక. కళావిశేషము = క్రొత్త లావణ్యము - పెండ్లికళ యనుట. ఎలప్రాయము = లేఁత వయస్సు; వేర్కలిగిన = పేరుపడిన; చోద్యము = వింత; ఆ సొలపు.....రులు = శృంగారవిలాసముతోఁ గూడిన సిగ్గు కలవారు - సుభద్రార్జునులు; చూపఱచూడ్కికిక = చూచువారి కన్నులకు.

క. అంతటఁ బొలోమిమాయఘు
వంతులకుం బెండ్లికొడుకు వందన మిడఁ ద
త్సంతమునఁ బెండ్లికూఁతురు
కొంతటు తల వంచి మ్రొక్కుఁ గొంకుచు నున్నన్. 120

---

1. దీఁగె. 2. మో.

టీక. పెండ్లికొడుకు = అర్జునుఁడు; పౌలోమీమాధవంతులకున్ = శచీదేవికిని, ఇంద్రునకును; తత్సాన్నిధ్యమునన్ = ఆ యర్జునునిసమీపమున - అతని ప్రక్కపాటుగనే యనుట; మ్రొక్కన్ =నమస్కరించుటకు; పెండ్లికూఁతురు= సుభద్ర; కొంకుచునున్నన్ = సందేహించుచుండఁగా. ముందున కన్వయము.

శా.'ఎంచంగాఁ దగు నత్తమామలను దా నిల్వేల్పులం గా మనఁగ
ప్రాంచద్భక్తిని సాధ్వి యందుఁగది మీఁపట్లన్నిజం బయ్యనేఁ'
డంచుం [1]జిరి శచీపురందరుల కాహ్లాదంబుగాఁ బల్కి మ్రొ
క్కించెన్ దేవకి యప్పు డర్ధహిమరుగ్బింబాలికన్ బాలికన్.

టీక. 'సాధ్వి = పతివ్రత; తాన్ = తాను; అత్తమామలను; మనఁ ప్రాంచద్భక్తిని = మనస్సునందలి యోగ్యమగు భక్తితో; నిల్వేల్పులంగాన్ = గృహదేవతలనుగా - గృహదేవతలతో సమానముగా ననుట. ఎంచంగాన్, తగున్ = లెక్కింపవలెను - గౌరవింపవలెనుట. అందురు = అని పల్కుదురు. అది = అత్తమామలు గృహదేవత లగుట; (మీ యత్తమామలు దేవతలే యైరని విశేషము.) మీఁపట్లన్ = మీయెడల; ఆహ్లాదంబుగాన్ = సంతోషము కలుగునట్లుగా; దేవకి = సుభద్రతల్లి; అప్పుడు; అర్ధ ..... బాలికన్ = అర్ధచంద్రునిఁబోలు నొసలుగల్గినట్టి; బాలికన్ = సుభద్రను; మ్రొక్కించెన్ = అత్తమామలకు నమస్కరింపఁజేసెను.

మ. ప్రణయం బొప్పఁగఁ గృష్ణునిం గని సుపర్వస్వామి 'యీ
సర్వాలంకరణములో గల్గిన కన్య మంచివరునిం గాఁ జూచి యీ
నేర్చు నై,పుణి మీకే తగు'నంచుఁ బల్కఁ 'బరమాప్తుల్
మీరు రాఁగా విజ్ఞం,భణవృత్తి నెఱి వేఱెఁ బెండ్లి' యని
యప్పద్మాక్షుఁడుం బల్కఁగన్. 122

---

1. జేరి.

టీక. సుపర్వస్వామి = దేవతలకు ప్రభువగు నింద్రుఁడు; ప్రణయంబు, ఒప్పఁగన్ = ప్రేరు వ్యక్తమగునట్లు; కృష్ణునిన్, కని=శ్రీకృష్ణునిఁ జూచి; ఈ సర్వ.....కన్యన్ = శుభలక్షణము లన్నింటితోను కూడిన యీ కన్య యగు సుభద్రను; మంచి వరునిం గాఁజూచి = తగిన వరుని వెదకి; ఈనేర్చు = ఈయఁగలిగిన; నైపుణి = నేర్పు; పరమాప్తుల్ = మా మేలు ఎక్కువగాఁగోరువారైన; మీరు; విశృంఖలవృత్తిన్ = నిర్విఘ్నముగా; పెండ్లి; నెఱవేఱెన్ = జరిగినది. అప్పద్మాక్షుఁడున్ = పద్మములవంటి కన్నులు గల యీ శ్రీకృష్ణుఁడును; పల్కఁగన్. ముందున కన్వయము.

సీ. వియ్యంపుమర్యాద వేగుజామున శచీ
జాని బువ్వాన భోజనము నేసి
గుమగుమవాసించు కుంకుమకస్తూరి
యమరవల్లభునిహస్తమున కిచ్చి
గంబూర గుల్కినతాంబూల మింద్రుఁ డం
దుకొనఁదో సేనానిదోయిట నిడి
పీతాంబర[1]ముల విప్పి యనేకములు వజ్రి
చేతిసంజ్ఞ జయంతుచేతి కొసఁగి

తే. కేలఁ గే ల్వట్టి కొన్ని [2]వాకిండ్లు గడచి
రాఁగ 'విచ్చేసి యుండుఁడు; రా వల' దని
బలిమి బలభేది యెదురుగ నిలిచి మ్రొక్కి
వేడుక మురారి కేల్మోడ్చి వీడుకొలిపె. 123

టీక. వియ్యంపుమర్యాదన్ = వియ్యాలవారి మర్యాదననుసరించి; శచీజాని బువ్వాన = దేవేంద్రుని సహపంక్తిలో; గుమగుమ వాసించు = గమగమ పరిమళించు; అమరవల్లభుని=ఇంద్రునియొక్క; గంబూర, కుల్కిన =

1. ములు విప్పి యనేకముల్ వజ్రి. 2. వాకిట్లు.

పచ్చకర్పూరము కూర్చిన; సేనానిదోయిటన్ = కుమారస్వామి దోసిటియందు; ఇడి=ఉంచి; పీతాంబరములు = పచ్చని పట్టువస్త్రములు; వజ్రి=ఇంద్రుని యొక్క; కేలన్, కేల్, పట్టి=తనచేతితో నింద్రునిచేతిని పట్టుకొని; బలభేది=ఇంద్రుడు; బలిమిన్ = బలవంతముగా-నిర్బంధముగా; మురారి=శ్రీకృష్ణుడు (కర్త); కేల్ మోడ్చి=నమస్కరించి.

క. అంతకు ముసుపే హరి యు
త్యంతకుతూహాలముతో డఁ దగుమేరల న
య్యంతగపురి భోజసుతా
కాంతను బౌలోమి ననుపఁ గట్టడ సేసెన్. 124

టీక. హరి=శ్రీకృష్ణుడు; అత్యంతకుతూహాలముతోడన్ = మిక్కిలి యుత్సాహముతో; తగు మేరలన్=తగిన మర్యాదలతో; అయ్యంతఃపురిన్ = ఆ యంతఃపురమునందు; భోజసుతాకాంతకున్ = రుక్మిణీదేవికి; పౌలోమిన్ = శచీదేవిని; అనుపన్ =సాగనంపుటకు; కట్టడ చేసెన్ =ఏర్పఱచి యుంచెను.

తే. రుక్మిణీదేవి తమయ త్రయ్రాల శచికిఁ
బసిఁడిగిన్నియఁ కస్తూరి యొసఁగ నామె
చేఁ దిగిచి దేవకీదేవిమీఁదఁ జిలికి
వదినెగా రని యొకకొంత వావి నెఱపె. 125

టీక. పసిఁడిగిన్నియన్ = బంగారుగిన్నెయందుంచి యనుట; చేఁది గిచి=చేతితోఁ దీసి; చిలికి=చల్లి; వావి, నెఱపెన్ =బాంధుత్వమును వెల్లడించెను. దేవకీదేవి తన పుత్రున కత్తగా రగుటచే శచీదేవి కామె వదినెగా రగును.

ఉ. వీయపురాల పైతిగదవే యిపు; డత్తవు తొంటివావి నో
తోయజనేత్రుఁ గాంచినవధూమణి! నీసుతఁ బెండ్లియాడఁగా
నాయము నాకుమారునకు నర్మిలి హత్తఁగ; నత్త వావిచే
నాయువు గల్గువాఁడవు నటండ్రు; శుభంబగు దీననెంతయున్.

టీక. ఓ తోయజ...మణి! = శ్రీకృష్ణునిఁగనిన యో యుత్తమవనితా!-దేవకీ! యనుట; తోంటివావిఁ = పెనుకటి బంధుత్వమునుబట్టి; అత్తవు; [తన భర్త యగు ఇంద్రుని సోదరుఁడగు ఉపేంద్రునికి - శ్రీకృష్ణునికి దేవకి తల్లి యగుటచే శచీదేవి కామె యత్తగా రగునుగదా!] ఇపుడు=ఈ పెండ్లి నను సరించి; వీయపురాలవు-[తన పుత్రుఁడగు అర్జునునకు కుమార్తె నిచ్చుటచే దేవకి శచికి వియ్యపురా లగును.] ఐతిగదవే! = అయినావుకదా! నాయము = న్యాయము-(కుమారునకుఁ +ఆయము అని పదచ్ఛేదము చేసిన-చో-ఆయము= లాభము అనియం నర్థము.] నర్మిలి, హత్తఁగఁ =అపేక్ష అత్తుకొనునట్లు-కూడు నట్లు;-నాయముతో అన్వయము. అత్తవావిచేఁ = అత్తవరుస కల కన్యను పెండ్లాడుటచే-[ఇంద్రునితమ్ముఁడగు ఉపేంద్రునకు సుభద్ర సోదరి యగును; కాన ఆమె యింద్ర పుత్రుఁడగు అర్జునునికి అత్తవరుస.] ఆయంవు=ఆయుస్సు; కల్గువాఁడు, అవును = కలిగినవాఁడగును - అత్తవరుస కన్యను పెండ్లాడిన ఆయుర్దాయ మెక్కువ యని లోకమున వాడుక. దీనఁ = ఈ సంబంధము వలన; ఎంతయుఁ = మిక్కిలి; శుభంబు, అగుఁ =మేలు కలుగును.

తే. అని సరసలీల నుడుగర లంది యపుడు
పారిజాతంబుకతన ముఁ బరిచయంబు
చాలఁ గల్గుటఁ బ్రియముతో సత్యభామ
తనకు మ్రొక్కిన నింద్రాణి నెనరుతోడ. 127

టీక. అని=ఇట్లు; సరసలీలల్ = చమత్కారముగా - చమత్కారముగా మాటలాడి యనుట; ఉడుగరలు, అంది=కట్నములను గ్రహించి; పారిజాతంబు కతనఁ =పారిజాతవృక్షమూలముగా; ముఁ =మున్ను - ఇదివఱకు; సత్యభామ-శ్రీకృష్ణునిభార్య; ఇంద్రాణి = శచీదేవి; నెనరుతోడఁ = ప్రీతితో - ముందున కన్వయము. [ఒకప్పుడు సత్యభామకోరికపయి శ్రీకృష్ణు డామెతోఁగూడ అమ

రావతి కేఁగి, నందనవనమునుండి పారిజాతవృక్షమును పెల్లగించి తెచ్చిన కథ యిచట ననుసంధేయము.]

ఉ. 'చెల్లెల! లెస్సలా? పెరటిచెట్టుగ నాటిన పారిజాత ము
త్పుల్లనవీనసూనములతో విలసిల్లుచు నున్నదా? సదా
యుల్లము దానినిమ్మొఁదట నెయుండును నా;కదిప్రాపుఁ బ్రోపు:బు
ట్టిల్లును జొచ్చినిల్లునయి వృద్ధి [1]నొసంగెడు నీకునెంతయున్.'

టీక. లెస్సలా? = క్షేమములా? ఉత్పుల్ల.....సూనములతోఁ = వికసించిన క్రొత్తపూవులతో; విలసిల్లుచునున్నదా? = అందముగా నున్నదా? నాకు; సదా = ఎల్లప్పుడును; ఉల్లము = మనస్సు; అది=ఆ పారిజాతము; నీకు; ఎంతయుఁ = మిక్కిలి; ప్రాపుఁ =ప్రాపకమైనదియును; ప్రోపుఁ =రక్షకమై నదియును; పుట్టిల్లును = కన్నవారిల్లును; చొచ్చినిల్లుఁ = అత్తవారిల్లును; అయి-సమస్తసౌఖ్యముల నొసఁగునదయి అని అర్థము. వృద్ధి, ఒసంగెడుఁ = అభివృద్ధిని కలిగించునుగాక!

క. అని యుచితోక్తుల వారల
మనములు రంజిల్లఁజేసి మన్ననతో న
య్యనిమిషలోకాధీశ్వరు
ననుఁగుంబట్టింపుదేవి యరిగినయంతన్. 129

టీక. ఉచితోక్తులఁ = తగినమాటలచే - చమత్కారములైన మాట లచే; వారలమనములఁ =వారి మనస్సులను; రంజిల్లఁజేసి = సంతోషింపఁజేసి; మన్ననతోఁ = మర్యాదతో; అయ్యనిమిష.....దేవి = శచీదేవి; అరిగిన యంతఁ =వెళ్లినపిదప. తర్వాతిపద్యముతో సమన్వయము.

---

1. చెలంగెడు.

తే. 'ఏల యాలస్య? మిఁక నిందుఁ బ్రోలు సొచ్చి
నాగవలి సేయుఁదురుగాక వేగ కదలి!
పొండు దంపతు!' లని ధనుష్కాండరథహ
యంబుల నొసంగి నరుఁ బయనంబుసేసి. 130

టీక. ప్రోలు, చొచ్చి=మా నగరము - ఇంద్రప్రస్థము ప్రవేశించి; దంపతులు! = సుభద్రార్జునులారా! అని సంబోధనము. కదలి పొండు=బయలు దేరి వెడలుఁడు; ధను...హయంబులన్ = విల్లమ్ములను, రథమును, గుఱ్ఱములను; ఒసంగి = ఇచ్చి; నరున్ =అర్జునుని; పయనంబుచేసి = బయలుదేఱునట్లు చేసి. (కర్త తర్వాతిపద్యములోని 'చంద్రకిపించ లాంఛనుఁడు'—శ్రీకృష్ణుఁడు.)

ఉ. చంద్రకిపించలాంఛనుఁడు చంద్రిక లీనెడునవ్వుమోమునో
నింద్రజురాక ధర్మజున కేర్పడఁగా శుభలేఖ వ్రాసి వే
చెంద్రిక పెట్టి యందుపయిఁ జెంద్రికవన్నియసాలు చుట్టి ని
స్తంద్రతఁ దానెముద్రయిడి చారులచేఁబనిచెన్ రయంబునన్.

టీక. చంద్రకిపించలాంఛనుఁడు = నెమిలిపించము చిహ్నముగాఁ గలవాఁడు—శ్రీకృష్ణుఁడు; చంద్రికలు, ఈనెడు = వెన్నెలలు వెడలుచున్న; ఇంద్రజురాకన్ = అర్జునుఁ డింద్రప్రస్థమునకు వచ్చుచున్నాఁడను వృత్తాంతమును; ధర్మజునకున్ = యుధిష్ఠిరునకు; ఏర్పడఁగాన్ = వివరముగా; వే=వేగముగా; చంద్రిక పెట్టి = ఎఱ్ఱని రంగు పెట్టి-శుభమును దెల్పు బొబులపై పసుపుతోఁగాని, కుంకుమతోఁగాని నడుమను చివఱను గుర్తులుంచుట సంప్రదాయము. అందుపయిన్ = ఆ జాబుపైని; చెంద్రికవన్నియసాలు, చుట్టి=చెంద్రకావిరంగు వస్త్రమును చుట్టియుంచి; నిస్తంద్రతన్ = జాగ్రత్తగా; తానె = స్వయముగనే; ముద్రయిడి = మొహరు వేసి—(ఇతరులు విప్పకుండునట్లు ముద్రవేయుంట ఆచారము.) రయంబునన్ =వేగముగా; చారులచేన్ =చారుల మూలముగా; పనిచెన్ = పంపెను.

క. ఈ రీతి నన్ని యమరిచి
యా రాతిరె యేఁగి శౌరి యడఁకువ నుండెఁ
సీరికడ; దేవకియుఁ దన
గారాబుఁగుమారి నంపఁగా రమ్మనుఁడున్. 132

టీక. అన్ని = అన్ని యేర్పాట్లును; అమరిచి = సిద్ధముచేసి; శౌరి = శ్రీకృష్ణుఁడు; సీరికడఁ = బలరాముసియొద్ద; అడఁకువఁ = వినయముతో; గారాపుఁగుమారిఁ = ముద్దుకొమరితను; అనుఁడున్ = అని పల్కఁగా.

తే. అత్తవారింట సకలభాగ్యంబు లున్న
మగనివిూఁదటఁ దన కెంత [1]మక్కువున్న
నాఁడుఁబుట్టువు పుట్టింటి కాసపడును
గావున సుభద్ర యొకతీరుగాఁగ నుండెఁ. 133

టీక. సకలభాగ్యంబులు = సమస్తసంపదలును; ఉన్నఁ = ఉండినను; మక్కువ+ఉన్నఁ = ప్రేమ యున్నను; ఆడుఁబుట్టువు=ఆఁడుబిడ్డ; ఒకతీరుగాఁగ = ఒక మాదిరిగా - విచారముతో నున్నట్లనుట; ఉండెన్.

తే. తల్లిదండ్రులు గారానఁ దన్నుఁ బెనుప
వదినె లన్నలుఁ గడు గారవంబు నెఱప
నల్లయూరంత బలఁగంబునందు నుండి
యొకతె యెడఁబాసి పోవ నెట్లోర్చు మనసు. 134

టీక. గారానఁ = గారాబముతో - ముద్దుగా ననుట; పెనుపఁ = పెంచఁగా; గారవంబు = అభిమానము; నెఱపఁ = చూపఁగా ననుట. ఊరంత బలగంబునందుఁ = పెద్ద బంధుసమూహమునందు; ఒకతె = ఒంటరికత్తెయై; ఎడఁబాసి పోవఁ = వారి నందఱిని విడిచిపోవుటకు; మనసు=సుభద్రమనస్సు; ఎట్లు; ఓర్చుఁ? = సహింపఁగలదు?

---

1 మమతయున్న.

క. అట్టుల తొంగలి రెప్పలఁ
దొట్రెడు బాష్పములతోడఁ దొట్రిలుముద్దుం
బట్టిఁ గని కడుపు చుమ్మలు
చుట్టుఁగ నది మట్టుపఱిచి శుభ మొనరంగన్. 135

టీక. తొంగలి రెప్పలన్ = దట్టమైన కంటిరెప్పలయందు; తొట్రెడు=నిండుచున్న; బాష్పములతోడన్ = కన్నీళ్లతో; తొట్రిలు=తత్తఱపడుచున్న; ముద్దుంబట్టిన్ = ముద్దుకుమార్తె యగు సుభద్రను; కడుపు, చుమ్మలు చుట్టుఁగన్ = కడుపులో ఆందోళన కలుగుచుండఁగా; అది=ఆ వేదనను; మట్టుపఱిచి=కప్పిపుచ్చి; శుభము, ఒనరంగన్ = శుభము కలుగునట్లుగా. ముందున కన్వయము.

తే. 'వింతఁ బే యేమి? మేనత్త గొంతిదేవి;
కోరి [1]వెండియుఁ బెండ్లాడినారు వీర
లొండొరులు; నీవిభుండు లోకోత్తరుండు;
దొరకెను సుభద్ర! మంచికాఁపురము నీకు. 136

టీక. వింతటే? = ఆశ్చర్యమా?; గొంతిదేవి = కుంతీదేవి; కోరి = ఒకరి నొకరు ఎంచుకొని; లోకోత్తరుండు = గొప్పవాఁడు; మంచి కాఁపురము = మంచి మనుఁపు.

క. ఈ లోనఁ జూడవచ్చెద;
మేలే [2]చింతిల్లె?' దనుచు నెంతయుఁ బ్రేమన్
గేలం గ్రొమ్ముడి దువ్వుచు
బాలఁ దీవించి తల్లి పనుపఁ [3]వేడ్కన్. 137

టీక. ఈ లోనన్ = ఈ లోపుగానే - కొలఁదికాలములోనే; చూడన్, వచ్చెదము = నిన్ను చూచుటకు అచటికి రాఁగలము; ఏలే, చింతిల్లెదవు? =

1. వేడుక; వేఁడియుఁ. 2. చింతిల్లిన. 3. వేగన్.

ఎందులకు దుఃఖింతువు?; కేలక్ = చేతితో; క్రొమ్ముడి, దువ్వుచుక్ = సిగముడిని నిమురుచు.

మ. సకియ ల్లొందఱు వెంట వచ్చి మణిభూషల్ చక్కఁగాఁ దీర్చి
చెం,ద్రికపూవన్నియజిల్లుఁజేల కటి నెంతే గట్టిగాఁ జుట్టి పెం
ప్లికుమారుండు కరాగ్రమాఁత యొసఁగఁ బ్రీడావతిం దేరి
మీఁ,దికి నెక్కించిరి మందహాసకలనా దేదీప్యమానాస్యలై.

టీక. సకియల్ = చెలికత్తెలు; మణి.....తీర్చి = రవల నగలను చక్కఁగా అలంకరించి; చెంద్రిక.....జేల = కుసుంభాపుష్పపు రంగు గల సన్నని చీరను; కటిక్ = మొలయందు; కరాగ్రము = చేతికొనను; ఓఁత, ఒసఁగఁ = అవలంబనముగా నీయఁగా; మంద.....నాస్యలై = చిఱునవ్వు కలుగుటచేత మిక్కిలి ప్రకాశించు ముఖములు కలవారై; ప్రీడావతిక్ = సిగ్గుపడుచున్న సుభద్రను; తేరిమీఁదికిక్ = రథముపైకి; ఎక్కించిరి.

తే. అటులఁ దేరెక్కి దంపతు లరుగఁ జూచి
జనులు 'రతిమన్మథులు వీర' లని తలఁచిరి;
హరితురంగము లించువి ల్లలరుఁదూపు
లంద యుండంగ సందియ మందనే? 139

టీక. తేరెక్కి = రథముపైకెక్కి; దంపతులు = సుభద్రార్జునులు; అరుగఁ = పోవుచుండఁగా; రతిమన్మథులు, వీరు = వీరిద్దఱును రతీదేవియుఁ, మన్మథుఁడును; అని; తలఁచిరి = అనుకొనిరి; (అట్లనుకొనుట యుచితమే యనుట.) హరితురంగములు = పచ్చని గుఱ్ఱములు — [మన్మథుని పక్షమున చిలుకలనెడిగుఱ్ఱములు అని యర్థము.] ఇంచువిల్లు = అందమైన విల్లు. [చెఱకు విల్లని మన్మథునిపక్షమున అర్థము.] అలరుఁదూపులు = ఒప్పిదమైన బాణములు; [మన్మథపక్షమున పూవుటమ్ములు అని యర్థము.] అంద = అందే - అచటనే; సందియము, అందనేల? = ఏల సందేహపడవలెను? అలం. శ్లేష.

ఉ. పచ్చనిపచ్చడంబుదొర పంపినత్రోవనె పోవునంతలో
నచ్చటఁ దెల్లవాఱి 'సితఁ డర్జునుఁ; డీమె సుభద్ర; వీరిఁ బో
నిచ్చిన మాట వచ్చు బలకృష్ణులచేత' నటంచుఁ దారు తా
రెచ్చరికై పృథుశ్రవసుఁ డేలిక గాఁగల ద్వారికాపరుల్. 140

టీక. పచ్చనిపచ్చడంబుదొర = పీతాంబరధారి యగు శ్రీకృష్ణుఁడు; వీరిన్, పోనిచ్చినన్ = వీరిని విడిచిపుచ్చినచో; మాట వచ్చున్ = నింద కల్గును; తారు, తారు ఎచ్చరికై = వారువారు పరస్పరము హెచ్చరికచేసి కొని - కూడఁబల్కొని; పృథుశ్రవసుఁడు = ఆ పేరివాఁడు; ఏలికగాన్, కల=నాయకుఁడుగా నున్న; ద్వారికాపరుల్ = ద్వారకానగరమును కావలి కాచువారు - రక్షకభటులనుట. ముందున కన్వయము.

క. అల బలము లసంఖ్యములై
యలబలములు చేయుచుండ నప్పుడు కలఁకం
గలకంఠీమణి రిపుమద
కలకంఠీరవుని ధవునిఁ గని [1]విస్మితయై. 141

టీక. అల, బలములు = ప్రసిద్ధములైన సేనలు; అసంఖ్యములై = లెక్కలేనివై; అలబలములు చేయంచుండన్ = కలకలములు చేయంచుండఁగా; కలఁకన్ = కలఁత పాటుతో; కలకంఠీమణి = వనితారత్నమగు సుభద్ర; రిపు.....రవునిన్ = శత్రువులనెడి మదగజములకు సింహమైనవాఁడగునట్టి; ధవునిన్ = భర్తను - అర్జునుని; కని = చూచి; విస్మితయై = ఆశ్చర్యము కలదయి. ముందున కన్వయము.

పంచచామరము.—

హటాహటిన్ హలాయుధుం డహో! మహోగ్రుఁడై తనం
తటం దటాన నిప్పు డీవిధం బెఱింగి వచ్చెనో?

---

1. వికసిత.

ఘటాఘటీల నెల్లఁ ద్రోవఁ గట్టి పట్టఁ బంచెనో?
యటో యిటో యటో భటోద్భటార్భటుల్ ఘటిల్లెడున్.

టీక. అహో! = ఆహా! హలాయుధుండు = బలరాముఁడు; తనం తటన్ =స్వయముగా; హుటాహుటిన్ = అతివేగముగా; మహోగ్రుఁడై = మిక్కిలి కోపము కలవాఁడై; తటానన్ = తటాలున - ఆకస్మికముగా; ఈ విధంబు, ఎఱింగి = ఈ వివాహవృత్తాంతమును తెలిసికొని; వచ్చెనో? = ఎత్తి వచ్చెనో, యేమో ! ఘటాఘటీలన్ = హేమాహేమీలను - తగినవారిని; ఎల్లన్ =అందఱిని; త్రోవ, కట్టి=దారి అడ్డగించి; పట్టన్ =మనలను పట్టుకొనుటకు; పంచెనో=పంపెనేయేమో! అటో, ఇటో, ఎటో=దీని ఫలిత మేవిధమున పరిణమించునో కాని; భటోద్భటార్భటుల్ = భటులయొక్క గొప్ప యఱుపులు; ఘటిల్లెడున్ = వ్యాపించుచున్నవి. అలం. అనుప్రాసము.

తే. తేరుగడపఁగ మాయన్న దిద్ది నన్ను;
నేయ నేరిపె వింట నొక్కింత నాకు
నావదినె సత్యభామ! మున్నరక [1]యగుచు
నిలిచి మున్నరకాసురు గెలిచెఁ గాదె!' 143

టీక. తేరు, గడపఁగన్ = రథమును నడపుటకు; నన్ను, దిద్దెన్ = నాకు నేర్పెనని భావము. ఒక్కింత = కొంచెము; వింటన్ = వింటియందు; ఏయన్, నేరిపెన్ = బాణము సంధించి కొట్టుటను నేర్పెను; మున్ను, అరక యగుచున్ = ముందుగా నిలిచిన దగుచు; మున్ = పూర్వము; నరకాసురున్ = నరకుఁడను రాక్షసుని; గెలిచెఁగాదె! = జయించినదిగదా! - అదే రీతిని నేనును సాయపడి విజయము చేకూర్తునని సుభద్ర పలికెనని భావము.

క. అని రాజకన్య గావున
మనమునఁ గల ధీరతయును ముదమతయుఁ దెలుపన్

---

1. మైన.

విని యఁట దరహాసంబున
నునుఁజెక్కిలి చికిలిగోట నొక్కుచు వేడ్కన్. 144

టీక. ధీరతయును = ధైర్యమును; మమతయంను = అభిమానమును; దరహాసంబునన్ = చిఱునవ్వుతో; నునుఁజెక్కిలి = నునుపైన కపోలమును; గోటన్ = గోరితో.

క. 'న న్నెవ్వనిఁగాఁ జూచితి?
కన్నియ! నీచేయునంత కార్యం బిట నే
మున్నది? చూపుము చెండెద
చిన్నాభిన్నములు కాఁగ సేనల; [1]నైనన్. 145

టీక. నన్నున్, ఎవ్వనిఁగాన్, చూచితి? = నేనెవ్వఁడ ననుకొన్నావు?- నేను ఎదురులేని అర్జునుఁడ నను సంగతి నీకు తెలియదా ? అనుట. నీచేయు నంత కార్యంబు = నీవుచేయఁటి కావశ్యకమగునంత పని; నేను నీవఱికును రానిత్తునా? అనుట. సేనలన్ = సైన్యములను; చిన్నాభిన్నములు గాఁగన్ = శిథిలములై చెల్లాచెదరు లగునట్లుగా; చెండెదన్ = చీల్చెదను; చూడుము = కనుము. ఐనన్ =అట్లయినను.

క. నీవేడు కేల కాదన
గావలె? నటువలెనె తేరు గడపు' మటంచున్
జే విలువమ్ములుఁ గైకొ[2]ని
నా విజయుండు సమరసన్నహనదోహలుఁడై. 146

టీక. నీవేడుక=నీ కుతూహలము; ఏల, కాదు, అనఁగా వలెన్? = ఎందులకు సరికాదు అని చెప్పవలెను? - నీకు నిరుత్సాహమును కలిగింపనను; తేరు గడపుము = రథమును నశపుము; ఆ విజయుండు=ఆ యర్జునుఁడు; సమ

1. నెల్లన్ 2. ని, యావిజ.

రసన్నహనదోహలుఁడై = యుద్ధసన్నాహమునందు ఉత్సాహము కలవాఁడై; చేక = చేతితో; విలునమ్ములుక = విఁటిని, బాణములను; కైకొనెక = గ్రహించెను.

ఉ. అంతటిలోఁ బృథుశ్రవసుఁ డాదిగఁ గల్గిన వీరయోధు ల
త్యంతకఠోరతోమరశరాసనబాణకృపాణపాణులై
పంతము లాడుచుం బదరి పైఁబడఁజూచు బలంబు లెల్లఁ దా
మంతట నంతట న్నిలిపి యడ్డముగం జని యాధనంజయున్.

టీక. అంతటిలోక = ఆలోపల; పృథుశ్రవసుఁడు; ఆదిగక, కల్గిన = మొదలైన; వీరయోధులు = పరాక్రమవంతులగు యుద్ధనిపుణులు; అత్యంత.....పాణులై = మిక్కిలి వాఁడిగల తోమరములు (బరిసేలు), విండ్లుబాణములు, కత్తులు, చేతులతో ధరించినవారై; పంతములాడుచుక = నేను ముందు; నేను ముందు అని ముందునకు సాగుటకు పూని పల్కుచు; పదరి = తొందరపడి; పైఁబడఁజూచు = ఆ రథము నాక్రమింపఁజూచునట్టి; బలంబులు, ఎల్లక = సేన లన్నిటిని; తాము = ఆ యుద్ధవీరులు; అంతటక, అంతటక, నిలిపి = అక్కడక్కడ నుంచి-దూరముగా నిలిపి యనుట; చని = పోయి; ధనంజయుండక = అర్జునునిగుఱించి - ముందున కన్వయము - అర్జునునితో నిట్లు పల్కిరనుట.

ఉ. 'స్యందనముక తురంగములు శౌరివె పో! బలరాము చెల్లెలీ
యిందునిభాస్య; యీమె నెట కెత్తుకపోయెదు? రాకుమార!
యే, మందురు యాదవుల్ వినిన హా! యిటునంటివె రాచ
వారితోఁ, బొందులు? కానకుండఁ గొనిపోఁ దగవా మిము
వంటివారికిన్.' 148

టీక. రాకుమార! = రాజపుత్ర!-అర్జునా! యనుట. స్యందనముక = రథమును; తురంగములుక = గుఱ్ఱములును; శౌరివెపో! = శ్రీకృష్ణునివేగదా

ఈ ఇందునిభాస్య = చంద్రునిబోలు ముఖము కల యీ యువతి; ఎత్తుక పోయెదు = తీసికొనిపోవుచున్నావు? యాదవుల్; వినిన్ = ఇట్లు జరుగుటను వినినచో; హా! = ఆహా! రాచవారితోన్, పొందులు = రాజులతోఁ గలుగు స్నేహములు; ఇటువంటివె? = ఇట్టివేనా? - యాదవుల మిత్రుఁడవగు నీ పిట్లు తద్విరుద్ధకార్యమును చేయవచ్చునా? యనుట. కానకుండన్ = ఎవ్వరును చూడకుండునట్లు - దొంగతనముగా ననుట. ఆలోచింపకుండ ననియు అర్థాంతరము; కొనిపోన్ =(ఈమెను) తీసికొనిపోవుటకు; మిమువంటివారికిన్ = మీవంటి ఉత్తములకు; తగవా? = ధర్మమేనా? - ధర్మము కాదనుట.

క. అనుటయు 'నేమీ కనినం
గనకుండిన? నానఁ బూనఁగలరా మీరల్?
మనవలసిన నీ మాటలఁ
బనిలేదు; చనుం' డటంచుఁ బైఁ బడి రాఁగన్. 149

టీక. ఏమీ.....కుండిన ? = (ఇతరులు) చూచిననేమి ? చూడకుండిననేమి? మీరల్ = (చూచినట్టి) మీరు; ఆనఁబూనఁగలరా? = అడ్డుటకుఁగాని పోరుటకుఁగాని సిద్ధపడఁగలరా? అనుట. మనవలసిన్ = (మీరు) బ్రతుకఁదలఁచినచో; ఈ మాటలన్, పని లేదు=ఇట్టిమాటలాడినఁ బ్రయోజనము లేదు; చనుండు=పొండు; అటంచున్ = అని [అర్జునుఁడు] పల్కుచు; పైఁబడి రాఁగన్ = వారిమీఁదికి రాఁగా. ముందున కన్వయము.

ఇచట 'ఏమీ.....మీరల్-' అనుచెడ ఏన్ = నేను; మీకున్ = మీమీఁదికి; అనిన్ = యుద్ధమునందు; అంగనకున్ = సుభద్రకయి; ఉండినన్ =ఉండఁగా; ఆ మీరల్ =అట్లుండిన మీ రందఱును; నానఁబూనఁగలరు = (అపజయము కలుగుటచే) సిగ్గుపొందఁగలరు.' అని విశేషార్థము.

ఆ. రాకురాకు మనెడి రట్టడితనములు
పోకుపోకు మనెడి పొగరువగలు

పొడువు పొడువు మనెడి బెడిదంపుబీరముల్
విడువు విడువు మనెడివీఁక లెసఁగ. 150

టీక. రట్టడితనములు = గడుసుఁదనములు; పొగరుపగలు = గర్వము తోడి చేష్టలు; బెడిదంపు బీరముల్ = కఠినములగు శౌర్యములు ; వీఁకలు = పరాక్రమములు; ఎసఁగఁ = కలుగఁగా.

ఉ. ముందర వెన్క నీకరణి ముంచుకొనం జలియింప కిం పొన
ర్పం దరళాక్షి తేరుగడపఁ గడకంటనె పాఱఁ జూచి విం
టం దొడి యేయుటల్ బయ లొనర్పక యెంతటినేరు పౌర!
పౌ,రందరి యందఱీఁ శరపరంపర వెంపరలాడె నయ్యెడఁ.

టీక. ఈ కరణిఁ = ఈ విధముగా; ముందరఁ, వెన్కఁ = ముందు వెనుకభాగములందు; ముంచుకొనఁ = చుట్టును [సేన] ఆక్రమింపఁగా; ఇంపు, ఎలర్పఁ = ఉత్సాహమతిశయింపఁగా; తరళాక్షి = చలించు కన్నులు కల సుభద్ర; తేరు=రథమును; కడపఁ = నడపఁగా; కడకంటనె = క్రేగంటితోనే; పాఱఁజూచి = తేఱిచూచి; వింటఁ =ధనుస్సునందు; తొడి, యేయుటఁ = (బాణములను) సంధించుటయు, ప్రయోగించుటయును; బయలు, ఒనర్పక = తెలియనీయక; పౌరందరి = ఇంద్రునిపుత్రుఁడగు అర్జునుఁడు; ఔర!=ఆహా! ఎంతటి నేరుపు! = ఎట్టి సామర్థ్యమోగదా!; అందఱీఁ = ఎదురునిలిచిన వీరులందఱిని; శరపరంపరఁ = బాణసమూహముచే; వెంపరలాడెఁ = బాధించెను. అయ్యెడఁ = ఆసమయమునందు; ముందున కన్వయము.

సీ. కొండలవలె సున్న కొమ్ముఁగత్తుల భద్ర
దంతావళముల మొత్తములు బలసి
యంబుధితెరలచందంబునఁ దుటుములై
భాసిల్లు కంఖాణబలము లొదవి

విరివియై మేఘముల్ పెరిగి వచ్చినజోక
ఘనపతాకల శతాంగములు హత్తి
వెదురుపొదల్ [1]నేర్చువిధమునఁ గనిపించు
గడలపొఁజులు సమగ్రముగఁ గూడి
తే. యుక్కుపొడిరాల రోషంబు పిక్కటిల్ల
నొకరొకరి[2]ఁ గేక వెట్టు నత్యుగ్రసింహ
రవములు చెలంగ సైనిక ప్రభులు తార
సిలి రుదారశిలీముఖార్చులు నటింప. 152

టీక. కొమ్ము.....ములు = కొమ్ము (దంతము) లకు కత్తులు కట్టిన భద్రజాతి గజములయొక్క గుంపులు; బలసి = వ్యాపించియఁ; అంబుధి తెరల చందంబునన్ = సముద్రపుటలలవిధమున; తుటుములై = తండోపతండములై - గుంపులై; భాసిల్లు = ప్రకాశించునట్టి; కంఖాణబలములు = గుట్టుపు సేనలు; ఒదవి = కలిగియఁ; విరివియై = విస్తరించి; వచ్చినజోకన్ = వచ్చిన విధమున; ఘన.....గములు = గొప్పవైన జెండాలతోఁగూడిన రథముల సమూహములు; హత్తి = తాకియఁను; పేర్చువిధమునన్ = పెరిఁగివచ్చిన విధమున; గడలపొఁజులు = ఈఁటెలతోడి సేనలు; సమగ్రముగన్ = పూర్తిగా; ఊక్కు = శౌర్యము; పొడిరాలన్ = అతిశయింపఁగా - ఆయంధముల పరస్పరసంఘర్షణలచే ఊక్కురేణువులు రాలుచుండఁగా; రోషంబు = కోపము; పిక్కటిల్లన్ = అధికముకాఁగా; ఒకరొకరికిన్ = అందఱికిను; ఏవ, వెట్టు=మాత్సర్యము కలిగించు - అత్యుగ్రసింహారవములు = మిక్కిలి భయంకరములగు సింహనాదములు; చెలంగన్ = కలుగఁగా; సైనికప్రభులు = సేనాధిపతులు; ఉదారశిలీముఖార్చులు = గొప్పవైన బాణకాంతులు; నటింపన్ = నాట్యమాడఁగా - ధగధగలాడఁగా; తారసిలిరి = (అర్జునునిమీఁదికి) కలియఁబడిరి.

అలం. ఉదాత్తము.

---

1. పేర్చు. 2. కేవవెట్టు.

ఉ. ఎత్తినయాయుధంబులవి యెన్నియొ యన్నిటి నన్నితూపులన్
దత్తునియల్లఁ జేసి మఱి తోడనె పూనఁగఁ జేతు లాడ సీఁ;
డత్తరుణీరథాశ్వములయండకు రావిడ డంప తున్కయే
నత్తరి నాతఁ; డేమనఁగ నా శరలాఘవసావధానతల్? 153

టీక. ఎత్తిన = తన్ను కొట్టుటకు శత్రువు లెత్తినట్టి; తూపులన్ = బాణములచే; తుత్తునియల్ గన్ = చిన్నచిన్న ముక్కలగునట్లుగా; చేయున్; మఱి=ఇఁక; తోడనె, పూనఁగన్ = వెంటనే ఇతరములగు ఆయుధముల నెత్తుటకు; చేతులు, ఆఁడనీఁడు = (అర్జునుఁడు) శత్రువులచేతులు కదలనీయఁడు - అర్జునుఁడట్లు తునియలు చేయఁగా విరోధిబలములకు వెంటనే ఆయుధప్రయోగమునకు చేతులాఁడలేదనుట. అత్తరుణీ...యండకున్ = సుభద్రయొక్కయు, రథముయొక్కయు, గుఱ్ఱములయొక్కయు సమీపమునకు; అంపతున్కయే = బాణముయొక్క తునుకయైనను; అత్తఱిన్ = ఆ సమయమున; అతఁడు = అర్జునుఁడు; రానిడఁడు = రానీయఁడు; ఆ, శర...ధానతల్ = ఆ [యర్జునుని] బాణప్రయోగమునందలి లాఘవమును, నేర్పును; ఏమనఁగన్? = ఏమనవచ్చును? - కొనియాడ సాధ్యముకాదనుట.

మ. రకపుంజెయ్వాలఁ దా వినోదముగ సారథ్యంబుఁ గావించు క
న్యకపైఁ బెట్టిన చూపె కాని యిటు సేనఁ జూచుటా లేదు;
సాయకపంక్తులో నడుచుక సహస్రములు గా 'నయ్యారె!
వివ్వచ్చు చేతికిఁ గన్నుల్ గల' వంచు నొంచి రపు డెంతే
వీరయోధాగ్రణుల్. 154

టీక. రకపుంజెయ్వాలన్ = రకరకములైన రథముగడపు క్రియలతో; తాన్ = తాను - సుభద్రయనుట. సారథ్యంబు గావించు = రథముగడపుచున్న; కన్యకపైన్ = సుభద్రపైని; పెట్టిన=ఉంచినట్టి; చూపెకాని=దృష్టియే కాని; అర్జునుఁడు తన ప్రేయసి రథమును నడపు నేర్పును గాంచి, వేఱుదృష్టి లేక

యామెనే చూచుచుండెననుట. ఇటు=ఈవైపు-శత్రుపక్షమువైపు; చూచుటా లేదు=చూడనైన లేదు; (అర్జునుఁడు శత్రు సేనలను జూడకుండఁగనే బాణము లను ప్రయోగించుచుండె ననుట.) సాయకపంక్తుల్ = బాణముల వరుసలు; సహస్రములుగాన్ = వేల కొలఁది; నడుచున్; అయ్యారె! = ఆహాహా! వివ్వచ్చు...కలవు = అర్జునుఁడు చేతులతోఁ జూచుచున్నట్లుగా; బాణము లను సరిగా లక్ష్యములను దాఁకునట్లు ప్రయోగించుచున్నాఁడనుట! వీర యోధాగ్రణుల్ = పరాక్రమవంతు లలోశ్రేష్ఠులగు వీరులు; అపుడు; ఎంతేన్ = మిక్కిలి; ఎంచిరి = తలఁచిరి.

ఉ. 'శూరకులంబు సర్వ మొకజో కయి వచ్చి యొదిర్చెనేని నే
నీ రమణీశిరోమణి గ్రహింపక పో' నని గట్టిగా నహం
కారము మీఱఁ గంకణము గట్టుక యుండెడు నిప్పు డర్జునుం!
'డౌర! రణంబు పెండ్లికొడు' కంచు నుతించిరి వీరపుంగవుల్.

టీక. శూరకులంబు, సర్వము = శూరుఁడను రాజు వంశకర్తగాఁ గల యాదవకుల మంతయంను - (శూరుల వంశము అంతయు నని అర్థాంతరము.) ఒక జోక+ఆయి=ఒకే మొత్తమయి; వచ్చెనేనిన్ = వచ్చినను; ఈ రమణీశిరోమణిన్ =ఈ సుభద్రను; గ్రహింపకపోను = తీసికొనిపోయియే తీరెదను; అహంకారము=గర్వము; కంకణము కట్టుక=కంకణముకట్టుకొని - దీక్షఁబూని; రణంబు పెండ్లికొడుకు! = యుద్ధపుఁబెండ్లికుమారుఁడు; అంచున్; వీరపుంగవుల్ = వీరశ్రేష్ఠులు; నుతించిరి = పొనియాడిరి.

ఉ. అమ్మెయి వాజివారణభటావళిఁ గప్పినతూపు లేమనన్?
దిమ్మలుగాఁ దటాకములనిండుశరమ్ములఁ బుష్పవాటులం
గ్రమ్ముశిలీముఖంబుల ఘగద్ధగితోన్నతసౌధగోపురా
గ్రమ్ములయందు వ్రాలెడు ఖగమ్ముల నెన్నిన నెన్న శక్యమే?

టీక. అమ్మెయిన్ = ఆ విధమున; వాజి...వళిన్ = గుఱ్ఱముల యొక్కయు, ఏనుఁగులయొక్కయు, భటులయొక్కయుం సమూహమును; కప్పిన = కప్పివై చినట్టి; తూపులు = బాణములు; ఏమి, అనఁ? = ఏమని చెప్పఁ బగును? తటాకములన్ = కొలఁకులందు; నిండు = నిండిన; శరమ్ములన్ = బాణములను (నీళ్లనని అర్థాంతరము.) పుష్పవాటులన్ = పూఁదోఁటలందు; క్రమ్మ = వ్యాపించిన; శిలీముఖమ్ములన్ = బాణములను; (తుమ్మెదలనని యర్థాంతరము.) భగ...యందున్ = భగభగమని ప్రకాశించుచు ఎత్తుగా నున్న మేడలయొక్క గోపురములచివఱిభాగములందు; వ్రాలెను=పడినట్టి; ఖగమ్ములన్ = బాణములను; (పక్షులనని అర్థాంతరము.) దిమ్ములుగాన్, ఎన్నిన = (ఇన్ని బాణములని కాక పోయినచో-) ఇన్ని రాసులని లెక్కించినను; ఎన్నశక్యమే? = లెక్కింప సాధ్యమగునా? - సాధ్యము కాదనుట.

క. అలుఁగులపోకడలును మై
యలయికలను మీఁదుమిక్కిలై కడు లోనై
బలములు తటుతటు బాహా
బలములు నటుఁ బనికి రాక భయవిహ్వలులై. 157

టీక. అలుఁగుల పోకడలును = బాణములు ప్రసరించు విధములును; మైయలయికలును = శరీరములయొక్క అలసటలును; మీఁదుమిక్కిలి+ఐ = అత్యధికమయి—అత్యధికములు కాఁగా అనుట. బలములున్ = సేనలును; బాహాబలములును=భుజశక్తులును; భయవిహ్వలులై=భయముచేత పరవశులయి; లోనై = లొంగిపోయినవారై. తరువాతి పద్యములోని 'సైనికుల్' దీనికి కర్త.

ఆ. ఒక్కమొగము[1] గాక యుండఁగిరి సైనికుల్;
దిక్కమొగము లగుచుఁ జిక్కు భటులు

---

1. గాఁగ నుండఁగిరి.

మ్రొక్కి రీటియలు దటుకుక్కొనఁ బడవైచి;
యక్కీరీటియొదుట నాఁగఁ గలరె? 153

టీక. సైనికుల్ = యుద్ధవీరులు; ఒక్క మొగముగాక = ఒక దిక్కు గాక-ఒకరు పోయిన దిక్కున కింకొకరు పోక-చెల్లాచెదరై యనుట. ఊటికిరి = పరుగెత్తిరి; దిక్కమొగముగాఁగ = తెల్లఁబోయిన ముఖములు కలుగునట్లుగా; చిక్కు = వెనుకఁబడి దొఱికినట్టి; భటులు=సేవకులు; ఈఁటియలు = ఈఁటెలను; తటుక్కొన = తటాలున; పడవైచి; మ్రొక్కిరి = నమస్కరించిరి - తమ ప్రాణములఁ గాపాడవలెనని ప్రార్థేయపడి రనుట.

వ. ఇత్తెఱంగున జయాంగనాసంగమంబునం బొసంగియుఁ జెక్కు-

చెమర్పక యక్కురువీరుండు సారథ్యనిపుణత్వంబునకు
మెచ్చి యచ్చిగురుబోఁడి నవారిత ప్రేమాతిశయంబునం
గౌఁగిలించి 'యొక్కించుక రేక మోవని నా యురగస్థలంబున
నీకుచకుంకుమరేఖ లంటించి మీవారికి సూడు దీర్చితి' వని
నవ్వుచు, నవ్వాలం గొంతద వ్వారుచు*న్నప్రచ్ఛన్న వేషం
బునఁ దనరాక కెదురుచూచుచున్నవిశారద ప్రముఖాప్తపరి
వారంబుల గారవించి, మురారిప్రేరిత దాశార్హ నివేదితార్హ
మ్యార్ద్రంబున మహారణ్యంబులును గిరివరేణ్యంబులును నదీ
నదంబులును జనపదంబులుం గడచి, స్వదేశంబుఁ గాంచి,
యుల్లాసంబున నందంద విశ్రమించుచుఁ జనం జనం జారుల
వలనం దెలిసి యగ్రజానుశాసనంబున నానాసేనాసమన్వితుఁడై
మహాద్రిసుతుఁ దెచ్చుకొఱకు యుపాయసాధనంబులు సమర్పింప
నుపగూహనబహూకృతు లొనర్చి, దశదిశాదుస్సహానిస్సాణ

---

* నటఁ బ్రచ్ఛన్న.

ప్రముఖనిస్వానంబులు బోరుకలంగ నలంకృతనిస్తుల స్తంభేక
మారూఢుండై, గగనోల్లేఖితోరణధ్వజోల్లోచప్రాంచత్ప్ర
చయ ప్రచయ ప్రచలత్పిచలాకిచిత చ్ఛవివ్యాప్తహేమచ్ఛవి
ఫలగుళుచ్ఛవిరాజద్రాజరంభా స్తంభవిజృంభిత ప్రతిమంది
రంబును, విలోకితబిబ్బోకవతీ[1]వ్యాకోచలోచనప్రాచుర్య
విభ్రాజమానతనూజోత్సవదిదృక్షా గృహీతానేకవిగ్రహా
సహస్రాంబకవిడంబిభర్తృహార్ద్య[2]నికురంబంబును, నీరాజనలా
జాక్షితకుసుమకిసలయవ్యాకీర్ణకలశ గ్రహయాళుమహీలేఖ
మహిళాభూయిష్ఠ ద్రాఘిష్ఠవేదికాంతరంబును నగు నింద్ర
ప్రస్థపురంబును సకలజనరంజనకుశలవిశాలకటాక్షకృపారసా
వేశంబునఁ బ్రవేశించి మున్ను సుభద్రముహూర్తంబున
సుభద్రా [3]భద్రేభయానం జతురంతయానంబున శుద్ధాం
తంబున కనిపి ధౌమ్యాదుల కభివందనంబుఁగావించి యాశీ
ర్వాదంబులు గైకొని నిజాగమనసంతోషరసోన్మేషభూషిత
సుప్రసన్నాననబిసప్రసూనుండును,రత్నసింహాసనాసీనుండును
నగు ధర్మసూనునకు సాష్టాంగంబెరఁగి, భీమసేనునకు నమస్కా
రించి, యంతఃపురికిం జని కుంతీదేవికి వందనం బాచరించి,
ద్రుపదనందన నుపచరించి, యిష్టాలాపంబుల సుఖంబుండె.

టీక. ఇత్తెఱంగునన్ = ఈవిధముగా; జయాంగనాసంగమంబునన్ = జయలక్ష్మియొక్క పొందికచేత - (జయ అనెడి యువతియొక్క కూటమిచేత అని అర్థాంతరము.) పొసంగియున్ = ఒప్పియు; చెక్కు చెమర్పక = ఇంచుకయు నాయాసము లేక; అక్కురువీరుండు = ఆ యర్జునుఁడు; సారథ్యనిపుణత్వంబునకున్ = రథముగడపు నేర్పునకు; మెచ్చి = ప్రశంసించి; ఆ+చిగురుఁ

1. విలోపిత్ర...వికచ. 2 నికరంబును. 3. భద్ర భద్రేభ.

బోఁడిక్ = ఆ సుభద్రను; అవారిత్రప్రేమాతిశయంబునక్ = అడ్డులేని గొప్ప ప్రేమతో; ఒక్కించుక = కొంచెమైనను; రేక మోవని = ఆయుధపుగీఱ లేని; సాయంరిస్థలంబునక్ = సావఱిమున; సూడు తీర్చితివి=పగ తీర్చితివి (సుభద్ర పుచకుంకుమ రేఖలు అర్జునునిఱొమ్మున అంటి ఎఱ్ఱని గీఱలు గలిగినట్లుండుటచే ఆవి యాదవులు ప్రయోగించిన యాయుధముల గాయములట్లు తోఁచెనని భావము.) దవ్వు = దూరము; ప్రచ్ఛన్నవేషంబునక్ = మాఱువేసమున; విశారద.....వారంబులక్ = విశారదుఁడు మున్నగు హితుల సమూహమును; గారవించి = గౌరవించి; మురారి.....మార్గంబునక్ = శ్రీకృష్ణునిచేఁ బంపఁబడిన (ఒక) యాదవునిచేఁ దెలుపఁబడిన తగిన దారిని; గిరివరేణ్యంబులును = గొప్ప పర్వతములును; నదీనదంబులును = తూర్పు, పడమర దిక్కులుగా పాఱు ఏఱ్ఱును; జనపదంబులును = గ్రామములును; కడచి = దాఁటి; ఉల్లాసంబునక్ = సంతోషముతో; అందంద = అక్కడక్కడ; చారులవలనక్ = వేగరులవలన; తెలిసి = అర్జునుని రాక నెఱిఁగి; అగ్రజాను శాసనంబునక్ = ధర్మజుని యానతిననుసరించి; నానాసేనాసమన్వితులై = పెక్కు సేనలతోఁ గూడినవారై; మాద్రీసుతులు = నకులసహదేవులు; ఎదురొక్కని = ఎదుకేఁగి; ఉపాయనానతులు = కానుకలను, నమస్కారములను; ఉపగూహనబహూకృతులు, ఒనర్చి = ఆలింగనము లనెడి కానుక లొసఁగి;

దశ.....నిస్వనంబులు = పదిదిక్కులందును సహింప శక్యముకాని భేరి మున్నగు వాద్యముల ధ్వనులు; బోరు కలంగక్ = వ్యాపించఁగా; అలంకృత.....రూఢుండై = అలంకరింపఁబడిన - సాటిలేనియేనుఁగుపయి నాసీనుండయి; గగనో.....మండిరంబును - గగనోల్లేఖి = ఆకాశము నొరయఁచున్న; తోరణ, ధ్వజ, ఉల్లోచ = ద్వారములు, కేతువులు, మేలుకట్లు - అనువానియందు; ప్రాంచత్ = మిక్కిలి యొప్పుచున్న; సిచయప్రచయ = వస్త్రసమూహముయొక్క; ప్రచలత్ = చలించుచున్న; ప్రచలాకిచిత్రచ్ఛవి = నెమిలి

వంటి చిత్రమైన కాంతిచేత; వ్యాప్త = వ్యాపించిన; హేమచ్ఛవి = బంగారు కాంతి గల; ఫలగుచ్ఛ = పండ్లగుత్తులచే; విరాజత్ = ప్రకాశించుచున్న; రాజరంభాస్తంభ=కొమ్మరంటి కంబములచే; విజృంభిత = అందముకల్గున ట్లుంచఁబడిన; ప్రతిమందిరంబును = సమస్తగృహాములు కలదియును; విలోకిత = చూచుచున్న; బిబ్బోకవతీ = విలాసవతులయొక్క; వ్యాకోచ = వికాసము కలిగిన; లోచన = నేత్రములయొక్క; ప్రాచుర్య = బాహుళ్యము (ఆధిక్యము)చేత; విభ్రాజమాన = ప్రకాశించుచున్న; తనూభవ = కుమారుఁడైన యర్జునునియొక్క; ఉత్సవ = వైభవమును; దిదృక్షా = చూచునట్టి కోరికచేత; గృహీత = గ్రహింపఁబడిన; అనేకవిగ్రహా = ఎక్కువ శరీరములుకల; సహస్రాంబక=దేవేంద్రుని; విడంబి = అనుకరించుచున్న; భర్మ హార్మ్యనికురంబుంబును = బంగారు మేడల సమూహము కలదియును; [అనఁగా మేడలు తమపైనుండి చూచు స్త్రీల నేత్రసముదాయములు కలిగి యఁన్న వనియు, అట్లున్న ఆ మేడలు కుమారుఁడగు నర్జునుని యుత్సవమును జూచుటకు ఒక శరీరమును, వేయి కన్నులును జాలక పెక్కు శరీరములను గల్పించుకొని వచ్చి, పెక్కువేల కన్నులతో చూచుచున్న ఇంద్రులో యన్నట్లున్నవనియు భావము.] నీరాజన.....కాంతరంబును - నీరాజన = హారతులు; లాజ = పేలాలు; అక్షత = అక్షతలు; కుసుమ = పూవులు; కిసలయ = చిగుళ్లు; వ్యాకీర్ణ = (అను వీనిచే) కూడిన; కలశ = పూర్ణకలశలను; గ్రహాయాభ = పట్టుకొనియున్న; మహీలేఖమహిళా = బ్రాహ్మణసుమంగళులచే; భూయిష్ఠ = నిండినదియు; ద్రాఘిష్ఠ = విశాలమైనదియు(నగు); వేదికాంతరంబును = తిన్నెల యొక్క మధ్యభాగములు కలదియు నగు; మున్ను = తొలుత; సుభద్ర ముహూర్తంబునన్ = శుభసమయమున; సుభద్రాభద్రేభయానన్ = గజగామిని యగు సుభద్రను; చతురంతయానంబునన్ = అందలములో; శుద్ధాంతంబు నకున్, అనిపి = అంతఃపురమునకుఁ బంపి; అభివందనంబు = నమస్కారము; నిజా.....నుండును - నిజాగమన = తన రాకచేనైన; సంతోషరసోన్మేష =

ఆనందరసముయొక్క పొంగుచే; భూషిత = అలంకరింపఁబడిన; సుప్రసన్న = మిక్కిలి యనుగ్రహము కల; ఆనన బిసప్రసూనుండును = ముఖపద్మము కల వాఁడును; ధర్మసూనునకున్ = యుధిష్ఠిరునకు; ఎరఁగి = నమస్కరించి; ద్రుపద నందనన్, ఉపచరించి = ద్రౌపది కుపచారవాక్యములు చెప్పి.

ఉ. [1]అంతట ద్వారకాపురమునందు సభాపరిపాలుఁ డర్జునో
దంతము యాదవుల్ దెలియునట్లు హజారమునందు భేరి య
త్యంతరుషాకషాయితహృదంతరుఁడై చఱిపించె; మించె ది
గ్దంతిఘటాశ్రవఃపుటభిదాచణభీషణభూరిభాంకృతుల్. 160

టీక. అంతటన్ = పిదప; సభాపరిపాలుఁడు = రక్షకాధికారి - పృథుశ్రవసుఁడు; అర్జున+ఉదంతమున్ = అర్జునుని సమాచారమును - అతఁడు సుభద్రను దీసికొనిపోయిన సంగతిని; తెలియునట్లు = తెలిసికొనునట్లు; అత్యంత.....తరుఁడై = మిక్కిలి యొక్కువైన కోపముచేఁ గలఁతపెట్ట బడిన మనస్సు కలవాఁడై; హజారమునందున్ = మొగసాలయందు; భేరి; చఱిపించెన్ = మ్రోయించెను; దిగ్దంతి.....భాంకృత్ - దిగ్దంతిఘటా = దిగ్గజ ములగుంపుయొక్క; శ్రవఃపుటభిదాచణ = చెవులను బ్రద్దలుకొట్టుటకు సమర్థ ములైన - చాలిన; భీషణ = భయంకరములైన; భూరి = గొప్ప; భాంకృతుల్ = భాంకారధ్వనులు; మించెన్ = అతిశయించెను.

క. ఆ నాదము విని హలి మొద
లైన యదూద్వహులు పురికి నరుదెంచి సభా
సీను లయి నరునికపటని
ధానము మఱి మఱియు నడిగి తప్తాశయులై. 161

టీక. ఆ నాదము = ఆ ధ్వనిని; హలి = బలరాముఁడు; యదూద్వ హులు = యాదవులు; సభాసీనులు = సభతీర్చినవారు; నరుని కపటవిధా

1. అంతను.

నమ్ర = అర్జునుని మోసపుప్రవర్తనమును; తప్తాశయంబై = ఉడికిన నమస్సు కలవాఁడై.

తే. 'యతి నను చు వేషభాషల నటమటించి
పొంచి తటి వేచి కన్నియ: గొంచు నరిగె
'[1]దొరఁకుసన్నాసి' యనుమాట తిరము గాఁగ
నర్జునుం డద్దిరా! యెంతదుర్జనుండు? 162

టీక. అటమటించి = భ్రమింపఁజేసి; పొంచి = దాగి; తటివేచి = సమయము నెమరుచూచి, దొరఁకుసన్నాసి = దొంగ - దొరకినదాని నెత్తు కొని పోవుటకు సన్న్యాసివేషము వేసినవాఁడు; అద్దిరా! = అహా! దుర్జనుండు= దుష్టుఁడు.

శా. ఏతన్మాత్రమె [2]కార్యభార మని, పైయెత్తెన్నకే నేఁడు ని
ర్భీతిన్? బాలికఁ గొంచుఁ బోవ నుచితంబే కండగర్వంబు! దు
ర్మీతుల్! యాదవవీరసింహములతో నేనా? బలారా! బలా
రాతిప్రోద్భవుఁ డెంత సేసె! నిది తీరా వీరరాజ్ఞాళికిన్? 163

టీక. కార్యభారము = చేయవలసిన పని; ఏతన్మాత్రమె = ఈమాత్రమే. సుభద్రను దొంగిలించుకొని పోవుటయే; అని = అని యెంచి; పైయెత్తు, ఎన్నకే = ఆ పై జరుగుదానిని గ్రహింపకయే; నిర్భీతిన్ = నిర్భయముగా - భయము లేక; కండగర్వంబు! = ఎంత బలగర్వము! దుర్మీతుల్ = చెడ్డప్రవర్తనములు; బలారా! = బలే బాగున్నదే! బలారాతిప్రోద్భవుఁడు = బలాసుర శత్రువగు నింద్రునికిఁ గుమారుఁడైన అర్జునుఁడు; ఎంత,చేసెన్? = ఎంత పని చేసెను? వీరరాజ్ఞాళికిన్ = మహావీరాగ్రణికి; ఇది తీరా? = ఇట్లు చేయంట తగునా?

---

1. దొరకుసన్న్యాస మ. 2. కార్యకార్య మని.

ఉ. వంచన చేసి యిట్లు చెలువం గొనిపోవఁ బ్రలంబవైరి సై
రించునె? దుర్మదాధిపవరేణ్యలభూములు దున్ని ధూళి గా
వించఁడె? పిండిపిండిగఁ బ్రవీరవిరోధికిరీటరత్నము
ల్దంచఁడె? ఘోరసీరముసలంబుల వ్యర్థములే ధరించుటల్?'

టీక. వంచన చేసి = మోసగించి; ప్రలంబవైరి = బలరాముఁడు; సైరించునె? = సహించునా? దుర్మదా.....భూములు = దురహంకారము గల రాజుల రాజ్యములను; ప్రవీర.....రత్నముల్ = విరోధివీరుల కిరీటములందలి మాణిక్యములను; పిండిపిండిగన్ = మిక్కిలి పిండి యగునట్లు; దంచఁడె? = రోఁకలితో దంచివేయఁడా? ఘోర సీరముసలంబునన్ = భయంకరములగు నాఁగలిని, రోఁకలిని; ధరించుటల్ = తాల్చియుండుటలు; వ్యర్థములే? = నిష్ప్రయోజనములా? - కావనుట. అలం. క్రమము.

క. అని కాళిందీభేదనుఁ
డను వాక్య మొకింత విన్నయంతనె మేఘ
ధ్వనిఁ గెరలెడు మదకేసరి
లన యోధాగ్రేసరులు మహామత్సరులై. 165

టీక. కాళిందీభేదనుఁడు = బలరాముఁడు; మేఘధ్వనిన్ = ఉఱుము చేత; కెరలెడు = ఉద్రేకముపొందిన; మదకేసరులు, అనన్ = మదించిన సింహములో యనునట్లు; యోధాగ్రేసరులు = మహావీరులు; మహామత్సరులై = మిక్కిలి దర్పము కలవారై; ముందున కన్వయము. అలం. ఉత్ప్రేక్ష.

ఉ. 'యాదవవార్ధి వెల్లివిరియఁ మతీ యాఁగెడుపాటివీరుఁ డి
మ్మేదిని నెవ్వ? డిందులకు మీరలు గావలె? నేమి చాలమే?
పోదుమె? కట్టితెత్తుమె? ముభుప్రభునందనుఁ డెంత? వానితం
డ్రీ దురమం దెదిర్చినను రేకు మడంతుమ? మాట లేటికిన్?'

టీక. వెల్లివిరియన్ = పొంగఁగా; అఁగెడుపాటి = అడ్డుకొనఁగల; కావలెన్? = కావలెనా? ఏమె = మేమే; ఋభుప్రభునందనుఁడు = అర్జునుఁడు; దురమందున్ = యుద్ధమున; రేకుమడంతుము = శరీరమును మడఁచివేయుఁదుము.

తే. అని యుదగ్రహలగ్రహావ్యగ్రుఁడైన
యన్నమాటలు సభవార లన్నమాట
లేమి చవిగామియును ధాల్మి యోమి భక్త
జనకుశలకామి యలయదుస్వామి [1]కనియె. 167

టీక. ఉదగ్ర.....వ్యగ్రుఁడైన = వాఁడియైన నాగఁటియొక్కగ్రహణము కలవాఁడయ్యును (వ్యవసాయము చేయు గ్రామాణుఁడైన ననుట.) జాగ్రత కలవాఁడైన; సభవారలు = సభలో ఉన్నవారు; ఏమి = ఏమియును - కొంచెమైనను; చవి కామియును = రుచింపకపోఁగా; - అట్లయినను- తాల్మి, ఓమి = శాంతము వహించి; భక్తజనకుశలగామి = భక్తులగు జనులకు క్షేమమును కలిగించు శ్రీకృష్ణుఁడు; అల యదుస్వామికిన్ = యాదవప్రభువగు బలరామునితో; అనిరెన్.

క. 'యదురాజకులశిరోమణి!
యెదురా మీ కొకరుఁ? డుచిత మెఱుఁగియుఁ బరు లెం
చ దురాప కోప మూనుట
చదురా? తెగరానిచోట సైరణ తగదే? 168

టీక. యదు.....మణి! = యాదవవంశపురాజులకు తలమానికమైన అన్నా!; మీకున్; ఒకరుఁడు = ఒక్కఁడు - ఎవ్వఁడుననుట. ఎదురా? = ఎదురుగ నిలువఁగలఁడా?; ఉచితము = యుక్తమగుదానిని; పరులు, ఎంచన్ =

---

1. యనియె.

ఇతరులు ఎత్తి చూపునట్లుగా - నిందించునట్లనుట. దురాపకోపము, ఓనుట = సహింపరాని కోపమును బొందుట; చదురా? = తగునా? తెగరానిచోట్ = త్రెంపఁగూడనిచోట - సాహసము చూపఁదగనిచోట; సైరణ = ఓర్పు; తగదే! = మంచిది కాదా?

క. ద్రోణాచార్యులశిష్యుఁడు
బాణాసననిపుణుఁ డరిన్నృపాలకమకుటీ
శాణాగ్ర తేజితోగ్ర కృ
పాణాంచద్భుజుఁ; డతండు ప్రభుమాత్రుండే? 169

టీక. బాణాసననిపుణుఁడు = విలువిద్యయందు నేర్పరి; అరి..... భుజుఁడు - అరిన్నృపాలక = శత్రురాజులయొక్క; మకుటీ = కిరీటములనెడి; శాణాగ్ర = సానలయొక్క యంచులచే; తేజిత = సానపెట్టఁబడిన; ఉగ్ర = భయంకరమైన; కృపాణ = కత్తిచే; అంచద్భుజుఁడు = ఒప్పుచున్న కరము కలవాఁడు - అర్జునుఁడనుట.

ఉ. ఆ పురమర్దనుండయిన నాతని నడ్డము దాఁకి నిల్వఁగా [నన్
నోపఁడు; మత్స్యయంత్రము మహోద్ధతి నేసి స్వయంవరంబు
ద్రౌపదిఁ గైకొనం జెనకు రాజకుమారులపా టెటుంగమే?
మూఁపులు మూఁడగుఁ రిపుచమూపులఁ గన్నపు[1]డేకిరీటికిన్.

టీక. ఆ పురమర్దనుండు, అయినన్ = ఆ పరమేశ్వరుఁడు కూడ; ఆతనిన్ = అర్జునుని; అడ్డము తాఁకి = అడ్డగించి; నిల్వఁగాన్, ఓపఁడు = నిలుచుటకు చాలఁడు; మహోద్ధతిన్, ఏసి = మిక్కిలి శౌర్యముతోఁ గొట్టి; కైకొనన్ = గ్రహింపఁగా; చెనకు, రాజకుమారులపాటు = అతనిని తాఁకిన రాజపుత్రులు పడిన కష్టమును; రిపుచమూపులన్ = శత్రుసేనాధిపతులను; కన్న

1. డక్కిరీటి.

పుడే = చూచినంతనే; అక్కరీటికిక్ = ఆ యర్జునునకు; మూఁపులు, మూఁడగుఁ, రెండిటికి బదులు మూఁడు మూఁపురములు కలుగును - అనఁగా యుద్ధము చేయుటకు మహోత్సాహము కలుగుననుట.

ఉ. మాలిమి లేదు గాన ననుమానము నాయదిఁ దోఁచె నప్పుడే;
బాలిక సేవ సేయఁ బనుపఁ వలదంటిని గాదె? దాని కే?
మీలుపు కల్గు మేనమఱఁ; దింతయొ యాతఁడు; నైన దైనదే!
లోలత నింక నాగవలిలోపల నిష్ఠుర మేల పల్కఁగన్? 171

టీక. మాలిమి=(ఆ సన్నాహ్యసితోడి) పరిచయము; దానికేమి? = జరిగినదాని కేమియుం అనుకొనరాదనుట. ఈలుపుగల్గు = అభిమానమున్నట్టి; లోలతక్ = చాపల్యమున; ఐనదైనదే! = జరిగినదేదో జరిగినది; నాగ..... పల్కఁగన్ = పెండ్లి జరిగిపోయిన పిదప నాగవల్లి జరుగునపుడు అనిష్టమును జూపిన ప్రయోజనము లేదు; కాన ఊరకయుండుట మేలనుట. ఇఁక నాగవల్లితో కలహము జరిగినచో అపఖ్యాతి నిలుచును గాని, పెండ్లికి భంగము లేదని భావము. సుభద్రార్జునులకు పెండ్లిజరుగుటయుం సూచితము.

అలం. లోకోక్తి.

ఉ. క్రీడిసమానుఁడు లెంచఁ గలకే యిల తేఁడులలోనఁ? దూలఁబో
రాడఁడు వైరినైన విడనాడఁడు నెయ్యము; కోపగించియుం;
జూడఁ గలట్టివాఁడు; సరసుండు; సుభద్రకు హర్ష వార్ధి[1]నో
లాడఁగ నంతకంటె ననువైన వరుం డిఁక నెవ్వఁ[2]డివ్వలన్?

టీక. క్రీడిసమానుఁడు = అర్జునున కీడగువాఁడు; వైరినైనన్ = శత్రువునుగూడ; తూలఁబోరాడఁడు = నిందించి (తక్కువచేసి) పలుకఁడు; నెయ్యమున్ = స్నేహమును; హర్ష వార్ధిన్ = సంతోషసాగరమున; ఓలాడఁగన్ = ఓలాట యాడఁగా-జలక్రీడ సల్పఁగా-మిగుల ఆనందింపఁగా ననుట. అనువైన = తగిన; ఇవ్వలన్ = మన పతియువనండు-మన బంధుకోటియో ననుట.

---

1. ఓ,నాడ. 2. డవ్వలన్.

ఉ. నమ్మినవారు పాండున్నపనందను; లందఱిలోనఁ బెద్దగా
మిమ్మే గణించు ధర్మజుఁడు; మీరటకుఁ బ్రియంబు సేయువే
గమ్మెదు రేఁగుదెంచి కడుఁ గన్నులఁ గప్పుకొనుం;బమం'డనం
దమ్మునిమాట యన్న జవదాఁటనియన్న నసంభ్రమంబుగన్.

టీక. పెద్దగాఁ = గౌరవింపఁదగినవానినిగా; గణించుఁ = లెక్కించును; అఁటకుఁ = ఇంద్రప్రస్థమునకు; ఎదురు, ఏఁగుదెంచి = ఎదురుగా వచ్చి; కన్నులఁ, కప్పుకొనుఁ = మిక్కిలి గౌరవముతోఁ బూజించుననుట. పదుండు=పోదము రండు; అన్నఁ =అనఁగా-'తమ్మునిమాట ఇది' అన్నయెడల; జవదాఁటని యన్న = అతిక్రమింపని జ్యేష్ఠసోదరుఁడు - బలరాముఁడు; ససంభ్రమంబుగఁ = తత్తఱపాటుతో - మిగుల వేగముగా ననుట.

మ. గజకంఖాణశతాంగపత్తిబలవర్గంబుల్ సమగ్రంబులై [యా
భజియింపం బిత్రపుత్రపౌత్రసుహృదాప్తశ్రేణి గూడం బ్రి
నుజుఁడుం దాను సమస్తవస్తుధనసందోహాంబుతో వచ్చె స
ర్వజనానందకరంబు గాఁగ; నటు లింద్రప్రస్థముఁ జేరఁగాన్.

టీక. గజ.....వర్గంబుల్ = ఏనుఁగులయు, గుఱ్ఱములయు, రథములయు, బంటులయు సేనాసమూహాములు; సమగ్రంబులై = పూర్తిగానున్నవై; భజియింపఁ = సేవింపఁగా; పిత్ర...శ్రేణి=తండ్రులు, పుత్త్రులు, మనుమలు, మిత్త్రులు, హితైషులు-అను వీరి వరుసలు; కూడఁ =తనతోడఁగూడి రాఁగా; ప్రియానుజుఁడుఁ = శ్రీకృష్ణుఁడును; తానుఁ = బలరాముఁడును; సమస్త.....సందోహాంబుతోఁ = సమస్త వస్తువులయొక్కయు, ధనముయొక్కయు సమూహాముతో; సర్వ...గాఁగఁ = జనులందఱికిని ఆనందము కలుగునట్లు; వచ్చెఁ; అటులు=ఆ విధముగా.

ఉ. అంతకు మున్నె కృష్ణుఁడు హలాయుధుఁ దోడ్కొని వచ్చు
చున్న వృత్తాంత మెఱిఁగి తీని మెఱియఁ నగరిం గయి

సీయఁ బంచి య, త్యంతవినీతి ధర్మజుఁడు తమ్ములుఁ దానెదు
రేఁగి రేవతీ, కాంతునకుం బ్రణామములుఁ గాన్కలు సేసి
యథాక్రమంబునన్. 175

టీక. హలాయుధుర్ = బలరాముని; తీవి, మెఱయర్ = రాచతీని - (రాజసము) ప్రకాశింపఁగా; కయిసేయర్, పంచి=అలంకరించున ట్లాజ్ఞాపించి; అత్యంతవినీతిర్ = మిక్కిలి వినయముతో; రేవతీకాంతునకుర్ = బలరామునకు; ప్రణామములు = నమస్కారములు.

మ. చెలువం దెచ్చుచునుండి యీసున శునాసీరాత్మజుం డమ్మహా
బలముం జేరఁగఁబోరు మేదురదురాపక్రోధమున్ బాసి లో
నలరం గౌఁగిటఁ జేర్చె శంభుజభుజాహంకారరేఖానిర [చున్.
ర్గళమార్గప్రబహంబ్రలంబహరాకారంబుగాఁ బల్కుచున్

టీక. చెలువర్ = సుభద్రను; ఈసునర్ = కోపముచే; సునాసీరాత్మజుఁడు = ఇంద్రపుత్రుఁడగు అర్జునుఁడు; అమ్మహాబలమున్ = ఆ గొప్పదైన యాదవసైన్యమును; చేరఁగర్ = సమీపింపఁగా; పోరు=(ఆ సైన్యముతో) యుద్ధముచేయుటవలనఁ గల్గిన; మేదురదురాపక్రోధమున్ = ఆపరాని గొప్ప క్రోధమును; పాసి = విడిచి; (ఇచట క్రోధమును విడిచినవాఁడు బలరాముఁడు) లోర్ = మనస్సులో; అలరర్ = సంతోషించునట్లుగా; శంభుజ.....బహుర్ - శంభుజ = కుమారస్వామి యొక్క; భుజాహంకారరేఖా = బాహుపరాక్రమ విలాసమునందలి; నిరర్గళ = అడ్డులేని; మార్గ = వైఖరిచేత; ప్రబహుర్ = మిక్కిలి అధికుఁడైనట్టి; ప్రలంబహుర్ = ప్రలంబాసురుని చంపిన బలరాముని గూర్చి; బహుూకారంబుగార్ = గౌరవపురస్సరముగా; పల్కుచున్; కౌఁగిటర్, చేర్చెన్ = ధర్మరాజు కౌఁగిలించుకొనెను.

ఉ. పొవ యటంచు వాని నడపర్ భయభక్తుల మ్రొక్కవచ్చిన
'ద్రౌపకిపట్టి ధర్మజుఁ డతిత్వరితమ్ముగఁ గ్రుచ్చి యెత్తి త

ద్భావ మెదం గుదుర్వడఁగఁ దొగ్చినభంగిఁ గవుంగిలించి 'మా
కీవ గదయ్య సర్వశుభ హేతువు నిచ్చలు' నంచు నెంచుచున్.

టీక. వావి, నదుపక్ = బాధుక్వమును తెలుపఁగా - (కలువఁగా) అ+దేవకిపట్టిక్ = శ్రీకృష్ణుని; గ్రుచ్చియొత్తి = కౌఁగిలించుకొని; తద్భావము = ఆ కృష్ణుని భావన; గగుర్వడఁగక్ = జలదరింపు కలుగునట్లుగా; నిచ్చలు = ఎల్లప్పుడును; ఈవ, కదయ్య = నీవే కదా! ఎంచుచుక్ = కొనియాడుచు.

తే. కెడల బలరామకృష్ణులు నడుమఁ దాను
భద్రదంతావళము నెక్కి పాండవేయ
ముఖ్యుఁ డతిరాజసంబున మువ్వోలుంగు
పోలికఁ బొసంగ వచ్చెను బ్రోలి కపుడు. 178

టీక. కెడలక్ = పార్శ్వభాగములందు; భద్రదంతావళమున్ = భద్రజాతి గజమును; అతిరాజసంబునక్ = మిక్కిలి తీవితో; మువ్వోలుంగు పోలికక్ = బ్రహ్మవిష్ణుమహేశ్వరులవలె. [ధర్మజుఁడు బ్రహ్మవలె పసుపు వన్నె కలిగి యుండెననియు, కృష్ణుఁడు విష్ణువువలె నల్లనిచాయ కలిగి యుండెననియు, బలరాముఁడు మహేశ్వరునివలె తెల్లని రంగు కలిగి యుండెనని భావము. లేదా మువ్వోలుంగనఁగా సూర్య, చంద్రాగ్నులనియు చెప్పవచ్చును.] ప్రోలికిక్ = పట్టణమునకు; పొసంగక్ = తగినరీతిని; వచ్చెను.

ఉ. అంతిపురంబులో నరిగి యన్నకు వందన మాచరించు నా
కుంతికి మ్రొక్కి భక్తిఁ దమకుం బ్రణమిల్లిన ద్రౌపదీసతిక్
స్వాంతము రంజిలం బలికి శ్యామహరిత్ పరిధాను లొప్పిరం
తంతకు నిష్టబాంధవసమాగమసౌఖ్యమునం జెలంగుచున్.

టీక. శ్యామ, హరిత్పరిధానులు = నల్లనిదియు, పచ్చనిదియు నగు వస్త్రములను గట్టుకొనిన బలరామ, శ్రీకృష్ణులు; అంతిపురంబులోక్ = అంతఃపురమునకు

పురములోనికి; అరిగి = పోయి; అన్నకు.....మ్రొక్కి = తన యన్నగారైన వసుదేవునకు నమస్కారము చేయించున్న కుంతీదేవికి నమస్కరించి; భక్తిన్ = భక్తితో; ప్రణమిల్లిన = నమస్కరించినట్టి; స్వాంతము = ఆమెమనస్సు; రంజిలన్ = సంతోషించునట్లు; అంతంతకున్ = క్రమక్రమముగా; ఇష్ట... సౌఖ్యమునన్ = మిత్రులయొక్కయు, బంధువులయొక్కయు కలిసికొనుట వలని సౌఖ్యముచేత; చెలంగుచున్ = ప్రకాశించుచు; ఒప్పిరి.

క. దొర పెట్టిన హారు పెట్టినొ
యరు; దాఁ! విడుదు లున్న హావణిక లలుపా
పరిధవము నింద్రభోగమె
దొరకెను దమ కననివారు తుది లే రొకరున్. 180

టీక. దొర = ప్రభువగు ధర్మరాజు; పెట్టిన హారువు = చేసిన కట్టడ-ఆజ్ఞ; అరుదు=ఆశ్చర్యమైనది. విడుదలు, ఉన్న హావణికలు=బసల నేర్పుచి నట్టి శృంగారములు; ఉలుపాపరిధవమున్ = కానుకల విభవమును; తమకున్; ఇంద్రభోగమె = దేవేంద్రుని సౌఖ్యసంపదయే; దొరకెన్; అననివారు = అని పల్కనివారు.

క. వీయమువారికి నిట్లు ద
వీయముగా నుండి వచ్చు విపులశ్రమముల్
దీయ ముదం బొనరిచి కడుఁ
దీయము కనిపింపఁగా యుధిష్ఠిరుఁ డనియెన్. 181

టీక. వీయమువారికిన్ = వియ్యాలవారికి; దవీయముగానుండి వచ్చు= మిక్కిలి దూరదేశమునుండి వచ్చుటవలనఁ గలిగిన; విపులశ్రమముల్ = ఎక్కువైన బడలికలు; తీయన్ = పోవునట్లుగా; ముదంబు, ఒనరిచి=సంతోషమును గూర్చి; కడున్, తీయము=మిక్కిలి ప్రియము; యధిష్ఠిరుఁడు = ధర్మరాజు.

క. 'చనవున బలిమిం గన్నియఁ
గొని వచ్చి వివాహ మాటకు స్వతంత్రులఁ గా
నొనరించినార మము; ని
ట్లనుకూలత గల్గుబంధు లవనిం గలరే? 182

టీక. చనవునక్ = స్వాతంత్ర్యమువలన; బలిమిక్ = బలవంతముగా; మమున్ = మమ్ము; స్వతంత్రులఁగాన్, ఒనరించినార = మేము స్వతంత్రుల మైనట్లు మీరు చేసినారు-అట్టి మా స్వాతంత్ర్యమును సమ్మతించినారనుట. అనుకూలత = ఆనుకూల్యము - పరస్పరసఖ్యమనుట; అవనిక్ = భూమియందు.

తే. ఆదినారాయణుం డీ మురాసురారి;
యురగకులభూషణుండ వీ వరసిచూడ;
నిట్టిమీ బాంధవము గల్గ నెట్టితపము
చేసినార మొకో మేము సీరపాణి!' 183

టీక. మురాసురారి = శ్రీకృష్ణుఁడు; ఆదినారాయణుండు = ఆది విష్ణువు; ఈవు = నీవు-(బలరాముఁడవనుట) ఉరగకులభూషణుండవు = ఆదిశేషుఁడవు; అరసి, చూడక్ = ఆలోచింపఁగా; బాంధవము = బంధుత్వము; సీరపాణి! = బలరామా!

చ. అని ప్రియభాషణంబులమనోఽబ్జము రంజిలఁ జేయ సంభ్రమం
బున హలి సర్వసన్నహనముం దగ ని ట్లైదు రేఁగి పెండ్లి చే
సిన దొర యొందు లేఁడనఁగఁ జెల్లెలి ముద్దుమొగుండిఁ గోరికల్
పెనఁగొనఁ బెండ్లికూఁతుఁగనుఁ బెండ్లికుమారుఁగఁ జేసి
వేడుకన్. 184

టీక. మనోఽబ్జము = మనఃపద్మమును; రంజిలఁజేసి = సంతోషించునట్లు చేసి; సంభ్రమంబునక్ = తత్తఱపాటుతో; హలి=బలరాముఁడు; సర్వ

సన్నహనమున్ = సమస్తయత్నములును; ఎదురేఁగి = ఎదురుగా వచ్చి; దొర=ప్రభువు; కోరికల్, పెనఁగొన్ = అభిలాషలు రెట్టించునట్లుగా.

సీ. సకలవాద్యములు బోరు కలంగ నెడమిాక
నలుఁగులు నులుపాలు నడచుచుండ
నిఖిలబాంధవరాజనికరంబు మేలైన
యుడుగరల్ గొని వచ్చి పొడగనంగ
నాశ్రితవిద్వత్కవిశ్రేణులు యథేష్ట
సంభావనలఁ జాల సంభ్రమింప
విందులఁ గర్పూరవీటికాంబరవసం
తముల నెల్లజనంబు తనివి నొందఁ

తే. బ్రియము వినయంబు తాల్మి యోపికయుఁ గల్గి
యచ్యుతాగ్రజభీమసేనాగ్రజస్తు
లెంతటి మహోత్సులని జగం [1]బెంచఁ జేసి
రుచితగతి నొప్ప వివాహికోత్సవంబు. 185

టీక. బోరుకలంగన్ = ఎక్కువగా నుండగా - బోరుమని ధ్వనింపఁగా; ఉలుపాలు=కానుకలు; నిఖిల...నికరంబు=సమస్తమైన బాంధవులయొక్కయుఁ, రాజులయొక్కయు సమూహము; ఉడుగరల్ = కట్నములు; పొడగనంగన్ = దర్శనము చేసికొనఁగా; ఆశ్రిత...శ్రేణులు = ఆశ్రయించి యున్న పండితుల యొక్కయుఁ, కవులయొక్కయుఁ గుంపులు; యథేష్టసంభావనలన్ = కోరిన సమ్మానములచేత; చాలన్ =మిక్కిలి; సంభ్రమింపన్ = సంతోషింపఁగా; విందులన్ =ాంసభోజనములచేతను; కర్పూర.....తములన్ = కర్పూరపు తాం బూలము వస్త్రములు, వసంతములు అను వీనిచేతను; తనివినొందన్ = తృప్తిపఁగా; తాల్మి=ఓరిమి; అచ్యుత...జన్ములు = బలరామ, ధర్మరాజులు;

---

[1] బెన్నఁ

ఎంతటి మహాత్ములు! = ఎట్టిగొప్పవారు? జగంబు = లోకము; ఎన్నక = కొనియాడఁగా; ఉచితగతిక = తగినరీతిని; ఒప్పక = వెలయునట్లుగా.

ఉ. అంతట నైదునాళ్లును మహామహిమం దగి దంపతుల్ గృహా
భ్యంతరదేవతార్యనతులై తన కర్మిలి మ్రొక్క రుక్మిణీ
కాంతుఁడు వల్క లేనగవుక్రమ్మఁగ మీరిటు లెల్ల కాలమున్
మింతురుగాక శోభనముమీఁదనె శోభనమై ముదంబునన్.

టీక. మహామహిమక = గొప్ప వైభవముతో; గృహా...నతులై = గృహాములోపల నున్న దేవతలకును, పెద్దలకును నమస్కరించినవారై; అర్మిలిక = ప్రీతితో; రుక్మిణీకాంతుఁడు = శ్రీకృష్ణుఁడు; శోభనముమీఁదనె శోభనమై = ఉత్సవముమీఁద ఉత్సవము కలిగి; [సుభద్రార్జునులకు ద్వారకలో నొకసారియు, ఇంద్రప్రస్థములో నొకసారియు వివాహమగుట సూచితము.]

క. అని దీవించిన లోలో
ననె ముసిముసినవ్వు లొలయ నమ్రాననులై
తనరిరి వా రామాటకు
పునరభివాదనము చేయుపోల్కి జనింపన్. 187

టీక. లోలోనన = బయటికి తెలియకుండునట్లుగానే; ఒలయక = కలుగఁగా; నమ్రాననులై = వంచిన ముఖములు కలవారై-తలలు వంచి యనుట. ఆ మాటకుక = శ్రీకృష్ణుని పల్కునకు; - ఆ మాటకు మనస్సులో ముదమంది అనుట. పునరభివాదనము చేయుపోల్కి = మఱల నొకసారి నమస్కరించిన విధము; జనింపక = కలుగఁగా. (సుభద్రార్జునులు తల వంచుకొనఁగా వారు నమస్కరించినట్లు ఉండెననుట.) తనరిరి=సంతోషించిరి.

చ. తొలఁకెడుప్రేమ బందుగులతో మణిపాత్రిక లందునప్పు డు
జ్జ్వలదమృతాన్నముల్ కొలముసామికి నప్పనగాఁగఁబండువె

న్నెలబయలఁ భుజించి నెఱనీ లెపుఁగఁ సగపాలు గంబురా
గులికిన కస్తూవీడె మొకకోమలి యీఁ గొని క్రీడి వేడుకన్.

టీక. బంధుగులతోఁ = బాంధవులతో; ఉజ్జ్వలదమృతాన్నముల్ = ప్రకాశించుచున్న పరమాన్నములను; కొలముసామికిఁ = వంశమూలపురుషుఁడగు చంద్రునకు; అప్పనగాఁగఁ = సమర్పణముగా; నెఱనీటు, ఎసఁగఁ = మిక్కిలి పరిశుభ్రత కలుగఁగా; సగపాలు = సగముభాగము; కంబురా కులికిన, కస్తూవీడెము = పచ్చకర్పూరముఁచిన పరిమళించు తాఁబూలమును; ఒక కోమలి=ఒక యువతి; ఈన్ = ఈయఁగా; కొని=తీసికొని; క్రీడి=అర్జునుఁడు.

ఉ. చందురుఁ బాతిబాగడపుజంటబవంతి వెడందయంకణం
పుందగులూని పార్శ్వమునఁ బొల్పగుపల్వఁగ కెంపుటంచుడా
కుం దెలిగుండుకంబముల క్రొంజిగిబోదెల నందగించి పై
సందులఁ బంచవర్ణమణిజాలకముల్ రహిఁ జూప లోపలన్.

టీక. చందురు ..దగులు - చందురుఁబాతిబాగడపు = చంద్రకాంత మణుల కట్టు గల; జంటబవంతి = భవంతిపైఁ గల భవంతి యొక్క; వెడంద= విశాలమైన; అంకణంపుందగులు = ముంగిలియొక్క చేర్పుకు - సంబంధమును; ఊని = పొంది; - వహించి; పార్శ్వమునఁ = ప్రక్కభాగమున; పొల్పు+అగు=ప్రకాశించునట్టి; పల్వఁగ...కంబములఁ - పల్వఁగ = అనేకవిధములైన; కెంపుటంచుఁడాకుఁ = కెంపులతోఁజేసిన బవరటాకులు గలిగిన; తెలిగుండు కంబములఁ = తెల్లనివై గుండ్రముగా నున్న స్తంభములందు; క్రొంజిగి బోదెలఁ = క్రొత్తతళతళలు కల బోదెలచేత; అందగించి = అందముగా నుండి; పంచ...జాలకముల్ = ఐదురంగుల రత్నములతోఁ జేయఁబడిన కిటికీలు; రహిఁజూపఁ = శోభను గూర్పఁగా; లోపలన్ = ముందున కన్వయము.

ఉ. బంగరుమేలికంబములఁ బొటిలువాటపుమధ్యరంగముఁ
జెంగట జీవరత్నములచెక్కడపుంబని మించు సెజ్జయిల్

ముంగల వజ్రపుంబలుకలోవ పొసంగిన నొప్పు చప్పర
మ్ముం గల భావచిత్రనవమోహనకేళిగృహాంతరంబునన్.190

టీక. బంగరుమేలికంబములన్ = బంగారుతోఁ జేయఁబడిన మేలి రకపు స్తంభములతో; పాటిలు = ఒప్పుచున్న; వాటపుమధ్యరంగమున్ = తీరుగా నున్న లోఁగిలినడుమఁ గట్టఁబడిన ఒకరీతి గృహామును; చెంగటన్ = సమీపమున - ప్రక్కనే యనుట. జీవరత్నముల = బ్రతికియున్న పాముల నుండి వేఱుచేసి తెచ్చిన రత్నములయొక్క; చెక్కడపుంబనిన్ = తాపుడు పనిచే; మించు = ప్రకాశించునట్టి; సెజ్జయిన్ = పడకటిల్లును; ముంగలన్ = దానిముందఱ; వజ్రపుంబలుక లోనన్, పొసంగిన = వజ్రములపలకలచేతఁ దీర్చిన చూఱుపట్టెచేత; ఒప్పు, చప్పరమ్మున్ = వెలయించున్న చవికెయును; కల = ఉన్న; భావ.....రంబునన్ = శృంగారభావములతోఁ గూడిన చిత్తరువులచే మిక్కిలి ఆకర్షించు క్రీడాగృహము లోపలిభాగమునందు.

చ. కెలఁకుల వజ్రముల్ నడుమఁ గెంపులు మూలల ముత్తైముల్
పరస్థలములఁబచ్చలుం[1]సుళువుజాతితగంబనిహార్యానందముక్
వెలయఁగఁ దేరి చూడఁ గడు [2]వింతయుఁగోటికిఁ గోటియైనను
న్వాలువ యొనర్పరానియొకనిద్దపుమంచముపై వసింపఁగన్.

టీక. కెలఁకులన్ = పార్శ్వములందు; పరస్థలములన్ = ఇతరము లైన చోట్లు; సుళువుజాతి = తీగమోళా - తీగలయల్లిపనితన మనుట. తగన్ = ఒప్పఁగా; పనిహార్య = పనిహారువు - పనివానితనమును; కోటికిన్ = ఒక మంచపు'కోడు'నకు; కోటి = కోటి రూపాయలు; వాలువ = వెల; ఒనర్పరాని = కట్టరాని - ఒక్కమంచపుకోడు కోటిరూపాయలకంటెను ఎక్కువ నిలువ చేయు నని భావము. నిద్దపుమంచముపైన్ = నునుపైన మంచముమీఁద.

---

1. దనరి. 2. వేయును లక్షీయం.

ఉ. గోవజవాదికస్తురియుఁ గుంకుమ గంధము సైఁడిగిన్నెలఁ
దావి బుగుల్కొనం గెలనఁ దార్చిరి పంజరకీరశారికల్
'దేవ! పరాకు సామి!' యని తెల్పఁగ రత్నపుఁగీలుబొమ్మలే
కావలెఁ గొందఱుండు నుడిగంపుటొయారపుముద్దుజవ్వనుల్.

టీక. గోవజవాది = గోవానుండి వచ్చిన జవ్వాజి; సైఁడిగిన్నెలఁ = బంగారు గిన్నెలయందు; తావి, గుబుల్కొనఁ = పరిమళము గుప్పుమనుచుండఁగా; పంజరకీరశారికల్ = పంజరములలో నున్న చిలుకలు, గోరువంకలును; రత్నపుఁగీలు బొమ్మలే = రత్నముల యంత్రప్రతిమలే; కావలెఁ = కాఁబోలు ననిపించువారు; కొందఱు; ఉడిగంపు.....జవ్వనుల్ = అంతకత్తెలును, యువతులునగు సేవకురాండ్రు; కెలనఁ = సమీపమునందు; తార్చిరి = చేర్చిరి; సుగంధద్రవ్యములను సుభద్రారునులసమీపమున నుంచిరని భావము.

క. అందలి క్రొందలిరుంబోం
డందలి కందళితశుకముఖాలాపరసం
బందలి నుందలిమంబులు
నందలిపొం[1]దళఁది తెఱలు నవలం గలవే? 193

టీక. క్రొందలిరుంబోండ్లు = లేఁతవయసు యువతులు; కందళిత... రసంబు = అంకురించిన చిలుకల నోటినుండి వచ్చిన వాగమృతము; నుందలి మంబులు = నున్నని పానుపులును; పొందు, అళఁది తెఱలఁ = పొందికయైన పసుపుపచ్చని (దోమ) తెరలును; అవలఁ = వేఱొకయెడ; కలవే? - లేవనుట.

ఉ. చక్కఁదనంబులెల్ల నొక చక్కనె దొంతరగాఁగ నిల్చెనో
యొక్కఁడఁ జూడఁ జూడ్కికదియే విడిపట్టగుఁ జూడఁ జూడఁ గా,
మిక్కిలి వింతయై మెఱయు మెచ్చులకు[2]న్నెల వీదొకింత య,
మ్మక్క![3]నుతింపఁగాఁదర మె యా[4]పడకింటివిలాససంపదల్?

---

1. దళపుఁ జె. 2. న్నిలు. 3. గణింపఁగా. 4. పడుకింటి.

టీక. ఒకచక్కానె = ఒకచోటనే; చూడ్కికిన్ = చూపునకు; విడిపట్టు = నివాసస్థానము - ఎక్కడ చూపు ప్రసరించిన, అక్కడనే నిలిచిపోవునను. మెచ్చులకున్ = మెప్పులకు; నెలవు+ఈదు = అవకాశ మీయదు— (ఒకదానిని మెచ్చుకొందమన్న, దానిని మించి యింకొకటి కానవచ్చును; దానిని కొనియాడఁదలఁచిన అట్టిదానిని మించిన యింకొకటి కానవచ్చును; కాన మెచ్చుకొనుట కవకాశము లేకపోయెననుట] అమ్మక్క! = ఆహా!

తే. ఉండె నరపతి యందు మే నుబ్బుచుండ
నఖిలసామ్రాజ్య మేలినయంత వేడ్క;
రమ్యమగుసిల్లు మేలైన రాజముఖియు
గల్గె నఁట! యంతకన్న భాగ్యంబు గలదె? 195

టీక. మేను = శరీరము; నరపతి = రాజు - అర్జునుఁడు; రాజముఖి యున్ = చంద్రునివంటి ముఖము కల సుభద్రయును; భాగ్యంబు = అదృష్టము.

క. అంతటఁ బ్రౌఢసఖీతతి
కాంతామణిఁ గాంతుకడకు గదియించుటకై
వింతగ మోమునఁ జిఱునగ
వింత గనంబడఁగ ముదితహృదయాంబుజలై. 196

టీక. ప్రౌఢసఖీతతి = నేర్పరులగు చెలికత్తెల సమూహము; కాంతామణిన్ = సుభద్రను; కదియించుటకై = చేర్చుటకయి; ఇంత = కొంచెము; ముదితహృదయాంబుజలై = సంతోషించిన హృదయపద్మములు కలవారై. ముందున కన్వయము.

సీ. 'జడకుచ్చుఁ [1]గై సేయుఁ; గుడువు చేడియ విగుల్
వేనలి వట్టిన వీడకుండఁ;

---

1. గైకొమ్ము.

జేర్చుక్క సతి యిందఁ; తీర్చుము తిలకంబు
కస్తూరి చెమటచేఁ గరఁగకుండఁ;
గొను జంటరవికఁ; గుంకుమగంద మలఁదు మో
చెలి! యెంత యొరసినఁ [1]జిటులకుండ;
మొలనూ లిదిగో బోటి! చలువ పొందుగఁ గట్టు
సయ్యాటలనె నీవి సడలకుండ;
తే. తరుణి [2]కివియిచ్చుఁగద మెచ్చుఁ తన్నే దనుచు
నేరుపరు లైనవారిగా నేఱుఁపఱుఁప
గాంతనవసంగమార్హశృంగారవిభవ
లీల నలరించి రా జవరాలి నపుడు.

టీక. సైసేయుం = అలంకరించుకొనుము; పోలి = జడ; వీడకుండ = విడిపోకుండునట్లు; విరుల్, ముడువుము = పూవులను ముడుచుకొనుము. సతి! = సుభద్రా! చేర్చుక్క = బొట్టు; ఇందము = తీసికొమ్ము; జంటఱవిక = జమిలి కుట్టు గల ఱవికను; ఎంత, ఒరసినన్ = ఎంత ఒఱిపిడి(రాపిడి)కలిగినను; చిటిల కుండన్ = పెటిలిపోకుండునట్లు; బోటి! = యువతీ! చలువ = చలువచేసిన చీరను; పొందుగన్ = పొందికగా - కొంత గట్టిగా; నీవి = పోకముడి = సయ్యాటలనె = చెరలాటలయందే; సడలకుండన్ = విడిపోకుండునట్లు; కట్టు = కట్టుము. [ఈ పద్యమునందలి సంబోధనలన్నియు సుభద్రచెలికత్తెలనుగూర్చి.] తరుణికిన్ = సుభద్రకు; నేరుపరులు = నేర్పు కలవారు; ఏరుపఱుపన్ = ఆ యా పనులకు నియమింపఁగా; అపుడు; ఆ జవరాలిని = ఆ సుభద్రను; కాంత.....లీలన్ = భర్తతోడి నవసంగమమునకుఁ దగినట్టి శృంగారసంపద్విలాసముతో; అలరించిరి = ప్రకాశింపఁజేసిరి - అలంకరించిరనుట.

---

1. జిట్లకుండ. 2. నీకిచ్చునివి.

క. తడ వేటికి! లే జవ్వా!
విడె మిాపలెఁ బతికి; మంచివేళ సుమిా! యి
ప్పుడు; రాకన్నియ వల్లభు
కడఁ బెనఁగుదు గాక; పెనఁగఁ గా నిటఁ దగునే! 198

టీక. తడవు = ఆలస్యము; విడెము = తాంబూలము; పెనఁగుదుగాక! = పోట్లాడుదువుగాని - అతనితోఁగలియందువుగాని యనుట. ఇట = ఇక్కడ - మాతోననుట; పెనఁగఁగాక, తగునే? = కుమ్ములాడుట న్యాయమా?

సీ. ప్రియముతో రమ్మని పిలిచినఁ జేరఁ బో
యొదవు గా కూరకుండెదవు సుమ్ము;
చెంతఁ గూర్చుం[1]డంగ జేఁ జూప: గూరుచుం
డెదవు గా కూరకుండెనవు సుమ్ము;
విడెము చేతి కొసంగ వినయంబుతోడ నం
దెదవు గా కూరకుండెదవు సుమ్ము;
మధురోక్తి వినఁ గోరి మాటాడ మాఱున
ల్కెదవు గా కూరకుండెదవు సుమ్ము;
తే. కాక విభుఁ డైనఁ గొంత సిగ్గరితనంబు
కడలుకొని యున్నఁ గ్రక్కునఁ గడకుఁ గాక
చక్కఁగ నొకింతసే పటు సమ్ముఖమున
నిలువుమిా రత్నపాంచాలిచెలువు మిాఱి. 199

టీక. చేరఁబోయెదవుగాక = సమీపమునకుఁ బోవలెను సుమిా! ఊరకుండెదవుసుమ్ము=ఊరకుండెదవే మో! - ఊరక యుండరాదనుట. కూర్చుండఁగఁ = కూర్చుండవలెనని కోరి; మధురోక్తి = నీ తీయనిమాట; కాక = అట్లుకాక - నీ విభుఁడిట్లు చేయక; సిగ్గరితనంబుఁ = లజ్జించుటను; కడలుకొని=

1. డనిచేఁ.

పొంది; క్రక్కునన్ = వేగముగా; కడకున్, రాక = నీయొద్దకురాక; ఉన్నన్ = ఉండినయెల; ఒకింతసేపు = కొంచెము సేపు; రత్న.....చెలువు = రత్నశాలబొమ్మయందము; మీఱి = అతిశయించి; సమ్ముఖమునన్ = విభుని యెదుట; నిలువుమీ! = నిలిచియుండుమీ!

క. అనవలసి యంటి; మింత్రే!
నినుఁ జూచిన నింద్రతనయునికి నింద్రతనూ
జునిఁ జూచిన నీకును మఱి
మన సూరక యున్నె? పూర్ణిమాచంద్రముఖీ! 200

టీక. ఇంద్రతనయునికిన్ = అర్జునునికి; పూర్ణిమాచంద్రముఖీ! = పున్నమనాఁటి చందురునిబోలు ముఖము కలదానా?

సీ. చిలుక నీచేఁ గాక చెలిచేత నుండదే?
నిమిరి యిప్పుడె మాట నేర్పవలెనె?
యెదుటఁ గౌసెన వేయ కిడినారు; తెమ్మని
వీణ యిప్పుడె మేళవింపవలెనె?
పటము కానుకఁ దెచ్చిపట్టిన నిప్పుడే
చిత్తర్వునకు హార్వ చెప్పవలెనె?
మంచిమాటలు తోఁచె నంచును బలకలో
నిప్పుడె కవిత వ్రాయింపవలెనె?
తే. [1]గంట చెప్పినవారిఁ గ్రేఁగంటఁ గనెద;
లెండు పోద మటన్న నటుండు మనెదు;
వడిగ రావన్న; కంచియే పడుకటిల్లు?
కన్నియలఁ గంటి; మిటు లెండుఁ గానమన్మ. 201

టీక. చెలిచేతన్ = చెలికత్తెచేతియందు; ఉండదే? = ఉండదా యేమి? నిమిరి = దువ్వి; కౌసెన, వేయక = ఒఱి వేయక - ఱుకావంటి దుస్తు తొడు

1. గడెలు చెప్పినవారిఁ.

గక - కవచమును తొడుగక యనుట. హార్వ్ = హారువు - తీరును - అందమును; గంట = ఎంతసమయమైనదియును; కంచియే = కంచియంత దూరమున్నదా? [పయిరీతిని నెపములు పెట్టి పడకటింటికి రాక యాలసించుట తగదని చెలికత్తెలు సుభద్రకు హితము నుపదేశించుచున్నారు.]

ఉ. ఎక్కడ నైన వేడుక మెయ్యి శుభవేళలఁ బాను పెక్కుచో
నొక్కిసుమంత సిగ్గు వడుచుండెడు లేజవరాండ్రు లేరొ? యో
యక్క! యిదేమి? యింత గలదా? మఱి రే పిటువంటివారె పో
దక్కఁ బెనంగువారలు సదా మగనిం బిగికౌగిలింతలన్ .201

టీక. శుభవేళల్ = శోభనసమయములందు; ఒక్కిసుమంత = ఒకించుక; లేజవరాండ్రు = లేతవయస్సును కల యువతులు; లేరొ? = లేరా? ఉన్నారనుట. ఓ అక్క! = అమ్మా! సుభద్రా! రేపు = ఒకదినము గడచినపిదప; ఇటువంటివారె = భర్తను సమీపింప సిగ్గుపడువారే; సదా = ఎల్లపుడును; దక్కన్ = తమకు మిగుల వశమగునట్లు; పెనంగువారలు = కూడియుండువారగుదురు.

క. ఏకతమునఁ జెప్పుదుమో?
కా కందఱు వినెడునట్లు గాఁ జెప్పుదుమో?
మా కొక్కటి తోఁచినయది
నీ కెక్కడఁ గోప మగునొ నీరేజముఖీ! 203

టీక. ఏకతమునన్ = రహస్యముగా; చెప్పుదుమో = చెప్పవలెనా? నీరేజముఖీ! = పద్మమువంటి ముఖము కలదానా!

ఉ. కేవలభక్తితో నచటఁ గేలివనంబున నీవు సారెకున్
సేవ లొనర్చుచోఁ[1] గలుగు నేకత; యేకత నిందు వచ్చుచోఁ

---

1. గలిగెనే.

ద్రోవల నిల్తురే కద వధూవరు లిద్దఱు నొక్క చైనచోఁ
నేవగఁ బాఱునో మనసు లెవ్వ రెఱుంగుదు రమ్మ జవ్వనీ.

టీక. కేవలభర్తతోఁ = నీ భర్తయగు అర్జునుఁడొక్కఁడు నున్న పుడు; కేళివనంబునఁ = ఉద్యానవనమునందు; సారెకుఁ = మాటిమాటికిని; సేవలు, ఒనర్చుచోఁ = శుశ్రూష చేయుచున్నపుడు; ఏకత, కలుగుఁ = ఏకత్వము-కలిగినదిగదా ! ఏకతఁ = ఒంటరిగా; త్రోవలఁ = దారులందు - మార్గములందు; నిల్తురేకద! = మీ రిరువురు గడపినారే కదా! ఒక్కచైన చోఁ =ఏకమైనపుడు; మనసులు = మీమనస్సులు; ఏ వగఁ = ఏ విధముగా; పాఱునో! = పరుగిడునో!

ఉ. వేగిరకాఁడు మన్మథుఁడు; వెన్కను ముందును జూడఁ; డంతకుఁ, వేగిరకాఁడు నీ విభుఁడఁ; వీరిఁ గటాక్షములందె యేలఁ జా, ల్వేగిరకత్తె వీ;వుచితలీలఁ దలంతువొ? వేళ యుంతువో? యీ గరువంపుసిగ్గు లపు డెక్కడ[1]నుండు సరోజలోచనా!205

టీక. మన్మథుఁడు = మదనుఁడు; వేగిరకాఁడు = తొందరపాటు కలవాఁడు; నీ విభుఁడు = నీ భర్తయగు నర్జునుఁడు; అంతకుఁ = అంత కంటెను; వేగిరకాఁడు; వీరిఁ = మన్మథుని, అర్జునునిగూడ; కటాక్షములందె= క్రేఁగంటిచూపుల మూలమునఁనే; ఏలఁజాల్ = స్వాధీనముచేసికోఁ గలిగినట్టి; ఉచితలీలఁ = తగిన కృత్యమును - సురత క్రీడననుట. తలంతువొ! - నీవపుడు మరులీలనే ఎంతువుగాని వేళను తలంపవని భావము-అనఁగా-ఎంత వేళ అయి నదో తెలియక క్రీడించుచునే యుందువనుట. ఈ గరువంపుసిగ్గులు = ఈ బింకపుసిగ్గులు; ఎక్కడనుండుఁ? = ఉండనే యుండవని భావము. సరోజ లోచనా! = కమలాక్షీ !

---

1. ఁబోయె.

ఉ కన్నెఱఁ జేసి చూచినమొగ మ్మటు ద్రిప్పఁ జే విదిర్చినం
గన్నుఁబొమల్ ముడించినను గా దన; ముంచుల కేమి? మున్ను
మీ, రున్న తెఱుంగు నంగకము లున్న తెఱంగుఁ దలంచి
చూచిన, గన్నియ! మాకు నమ్మికలు కావు సుమీ! పదిలక్ష
లేసియున్. 206

టీక. ఎఱచేసి = ఎఱ్ఱగాఁజేసి; కాదనము = వలదని చెప్పము; మున్ను = మొదట కలయికకుఁ బూర్వము; తెఱంగున్ = విధమును; అంగకములున్న తెఱంగున్ = పిదప కనికరింపఁదగిన - సడలిన మీ యవయవములు ఉన్న విధమును; పది లక్ష లేసియున్ = పది లక్షలు కారణములు చెప్పినను సరే; కన్నియ! = ఓ సుభద్రా! మాకున్; నమ్మికలు కావు సుమీ! = నమ్మకములు కలుగవు సుమా! - [ఇంతకోపమును, అనిష్టమును, సిగ్గును నటించిన నీవు తప్పక నీ విభుని సురత కేళిఁదేల్చి తీరుదువని సఖులు గట్టిగా చెప్పుచున్నారని భావము.]

తే. ఆయెఁ గా కుండె; ముంచిదే! యందు కేమి?
కొంతసే పిటు నవ్వితి మింతె మేము;
చాలు; నిఁక నైన జాగేల? సరసములనె
ప్రొద్దు పోయెడుఁ; బదవమ్మ ముద్దుగుమ్మ!' 207

టీక. ఆయెన్, కాకుండెన్ = అయిన దగును; కానిది కాదు; దానితో మాకెట్టి సంబంధము లే దనుట. జాగు, ఏల?=ఆలస్య మెందులకు? ముద్దుగుమ్మ! = ఓ ముద్దులుగుల్కు సుభద్రా! పదవమ్మ = పడుకటింటికి రమ్ము.

చ. అని కయిదండ యొక్కమృదుహాల్లకపాణి యొసంగ, నొక్క
మో, హాననవమా క్తికోపమనఖాంకుర పాపట[1]ఁజక్కదువ్వ, శో
భనశకునమ్ము లొక్కకలభాషిణి [2]ముందరఁ దెల్పఁ, ముందగా
మిని యనుఁ దెల్ల నప్పు డినుమిక్కిలిగాఁ దన[3]యందు నిల్వఁగన్.

1. దువ్వఁగాను. 2. మున్ దగఁ. 3. యందె.

టీక. ఒక్క, మృదువాల్లకపాణి = ఎట్టి కలువవంటి హస్తము గల యొక చెలికత్తె; కయిదండ, ఒసంగక్ = చేయూఁతనీయఁగా; (హల్లకపాణి కావున కయిదండ యొసఁగినదనుట.) ఒక్క..నఖాంకుర = మోహామును గలుగఁజేయం క్రొత్తమున్యములఁబోలు గోళ్లు గల యొక యంవతి; చక్కక్ = చక్కఁగా; దువ్వక్; (మౌక్తికములఁబోలు నఖములు కలదికావున పాపట సరిగా దిద్దెనని భావము.) ఒక్క కలభాషిణి = మధురముగా మాటలాడు నొక యంవతి; శోభనశకునమ్ములు = మంచి శకునములను; తగక్ = తగినట్లు; తెల్పక్ = తెలియఁజేయఁగా; (కలభాషిణి గాన శుభశకునములను తెల్పిన దనుట.) మందగామిని, అనుట ఎల్లక్ = ఆఁడుది మెల్లఁగా నడుచునది కావుననే ఆ పేరు వనితకు అన్వర్థమైనది-అనుట అంతయం; ఇనుమిక్కిలిగాక్ = రెండింతలుగా; నిల్వఁగక్ = సరిపడి యుండఁగా. తర్వాతిపద్యముతో అన్వయము.

ఉ. తాలిమిఁ గ్రుంగఁ ద్రొక్కి మదిఁ దత్తఱమక్ [1]దమియక్ భయంబు హే, రాళముగాఁగ మైఁ జెమట గ్రమ్మఁగఁ గొంకుచు మెల్ల మెల్లనే, బాలిక యేఁగుదెంచె విభుపాలికిఁ బ్రాణసఖు ల్దమల్వఁగా, నేలికమ్రోలకుక్ మనవి కేఁగెదు నయ్యభిమానిపోలికన్. 209

టీక. తాలిమిక్ = ఓర్పును; క్రుంగఁద్రొక్కి = నశింపఁజేసి - పోవునట్లుచేసి; మదిక్ = మనస్సులో; తమియక్ = ప్రీతియం; హేరాళముగాఁ గక్ = ఎక్కువ కాఁగా; మైక్ = శరీరముపయి; కొంకుచుక్ = సందేహించుచునే; ప్రాణసఖుల్ = చెలికత్తెలు; తెమల్వఁగాక్ = తేర్చఁగా-బెదరు పోఁగొట్టఁగా; ఏలికమ్రోలకుక్ = ప్రభువునెదుటకు; మనవికిక్, ఏఁగెదు =

1. బ్రియమున్.

మనవిచేసికొనుటకు పోవునట్టి; అయ్యభిమానిపోలికన్ = మానవంతునివలె; విభు పాలికిన్ = భర్తయొద్దుటకు; ఏగుదెంచెన్ = వచ్చెను.

అలం. ఉపమ.

ఉ. చంచలనేత్ర రాఁ గలుగుసంభ్రమ మేమనవచ్చు? వాసనల్
ముంచుకొనెన్ సమస్తగృహముల్;మిఱుమిట్టులు గొంచునల్ల
డల్, ముంచుకొనెన్ దనూరుచులు; ముంగిటి కించుక రాక
తొల్తనే, ముంచుకొనెన్ నృపాలునకు మోహముఁ
గోర్కులు [1]నెమ్మనంబునన్. 210

టీక. చంచలనేత్ర = చలించుచున్న కన్నులు గల సుభద్ర; రాన్ = వచ్చుచుండఁగా; కలుగు=కలిగినట్టి; సంభ్రమము = తత్తఱిపాటును; వాసనల్, ముంచుకొనెన్ = పరిమళములు దట్టముగా వ్యాపించెను; తనూరుచులు = దేహకాంతులు; ముంగిటికిన్ = ముంగిలివద్దకు; ఇంచుక = కొంచెము; రాక పూర్వమే = రాకమునుపే; మోహపుఁగోర్కులు = ప్రేమసంబంధమైన కోరికలు; ముంచుకొనెన్.

తే. మఱుఁగఁ గోరెడు కన్నియ తెఱఁగుఁ జూచి
చూడఁ గోరెడి యువరాజుజాడఁ జూచి
వలఁతు లయినట్టి యా కూర్మి పొలఁతు లపుడు
కూర్చి సమకూర్చి యిరువురఁ గూర్చి యనిరి. 211

టీక. మఱుగఁగోరెడి = చాటుగా నుండవలెనని కోరుచున్న; యువ రాజుజాడన్ = అర్జునుని తీరును; వలఁతులు, ఐనట్టి=నేర్పరులయిన; కూర్మి పొలఁతులు = చెలికత్తెలు; కూర్చి =,చేర్చి;సమకూర్చి=ఒకరి కొకరు ప్రక్కగా నుండునట్లు కూర్చుండఁబెట్టి.

---

1. నెమ్మనమ్మునన్.

తే. తేరు తా నెట్లు గడపెనో తెలియరాదు;
తేరు కదలించునట్లు తో తేరవలసెఁ;
గన్నె యిందాఁక నే మెఱుంగదఁసుమయ్య!
తేరుగడ గాఁగ మెల్లన దిద్దుకొనుము. 212

టీక. తేరు ..గడపెనో = ఈ సుభద్ర తాను రథము నెట్లు నడపఁ గలిగినదో; తేరు గదలించినట్లు = రథమును కదలించిన విధమున - అతికష్టము మీఁద; తోతేరవలసెన్ =(ఈమెను) తీసికొని రావలసివచ్చినది; ఇందాఁకన్ = ఇంతవఱకును; తేరుగడగాఁగన్ = (ఈమె) చక్కఁబడునట్లుగా.

క. పాటలబింబాధర కసి
గాటుల కోప దని పలువ[1]గలఁ దెలుపంగా
నేటికి? నెఱిఁగి నడువుము;
మీటిన విచ్చుచనుదోయి మీఁదే తి డిఁకన్. 213

టీక. పాటలబింబాధర = ఎఱ్ఱని దొండపండువంటి పెదవి గల సుభద్ర; కసిగాటులకున్ = కసికోలఁది గంటుచేయంటకు; ఓపదు = సహింపదు; అని; పలువగలన్ = పెక్కు విధములుగా - దంతములవిధముల ననియం నర్థాంతరము. ఎఱిఁగి = తెలిసికొని; నడుపుము=చేయఁదగిన కేళిని జరుపుము; మీటిన విచ్చు చనుదోయి = మీటినయెడల విడిపోయి పడునట్టి కుచద్వయము; ఇఁకన్; మీఁదేతిది = మీఁదే తి కందినది - దానిం గాపాడు భారము మీయది; [చనుదోయిచేతిఁదనుటయు, అధరము పలువగల కాటుల కోపదనుటయం చమత్కారము.]

తే. మీర లెఱుఁగంగవలయు శృంగార మెల్ల
యువతితిలకంబుకంటె నో నవవనోజ!

---

1. గలు.

విభుఁడు మది మెచ్చి కర్పూరవీటి యొసఁగ
ముద్దుమొగ మెత్తరాదె? యో మోహనాంగి! 214

టీక. ఓ నవమనోజ! = నవమన్మథుఁడవగు నో అర్జునా! యువతి తిలకంబుకంటెఁ = సుభద్రకంటెను. [సుభద్ర ముగ్ధ యనియు, అర్జునుఁడీవఱకే పెక్కుఱు యువతులను వివాహమాడి యున్నాఁడనియు సూచితము.] ఓమోహనాంగి! = మోహింపఁజేయు శరీరముగల యో సుభద్రా!

క. వలరాజు [1]కొల్చునంతటి
చెలువుఁడు నినుఁ గూడఁ గలిగె; జెప్పె డిదేమీ?
కలఁ డీక నీపాలింటఁ
జెలియా! [2]యలచందమామజేజే యొప్పుడున్. 215

టీక. వలరాజు = మన్మథుఁడు; కొల్చునంతటి = (సేవకుఁడై) సేవించునంతటి; చెలువుఁడు = అందగాఁడు - అర్జునుఁడు; (విరహావస్థలో మన్మథుఁడు మొనగాఁడై బాధించిన సంగమావస్థలో అనుకూలుఁడై సేవించునని భావము.) ఈఁకఁ = ఈ మీఁద; అల చందమామజేజే = ఆ చందమామ యను దేవత; [మన్మథుఁడు సేవకుఁడగుటచే అతనిమిత్రుఁడును, మేనమామయగు చంద్రుఁడును లొంగి యుండుననుట. మఱియు నిచట 'ల-ర'ల కభేదమును గ్రహించి 'అరచందమామజేజే యని చెప్పి అర్ధచంద్రాకారములగు నఖక్షతము లీఁక నీపాలింటఁ (స్తనమునయి) గలుగునని విశేషార్థమునుకూడ గ్రహింపనగును.]

క. రావక్క! ఎక్కలాకులు
కోవక్క! శుభోత్తరముగ గొబ్బున విభుచే

---

1. గెల్చు. 2. యర.

నీవక్క! సేవ చేయుము
నీ వక్కఱి కలిగి రమణునికిఁ జిత్తము రాన్.' 216

టీక. రావక్క! = రావమ్మా! కోవు + అక్క! = తీసికొనుమమ్మా! శుభోత్తరముగన్ = శుభము వృద్ధియగునట్లుగా; గొబ్బునన్ = వేగముగా; ఈవక్క = వక్కలాకులిమ్ము; అక్కఱికలిగి = అపేక్ష కలిగి; చిత్తము రాన్ =మనస్సు రంజిల్లఁగా.

తే. అనుచుఁ గప్పురబాగాలు నాకుమడుపు
లచ్చకోరాఁకుచేతి [1]కందిచ్చి మిగుల
సంతికము చేర్చి 'చేపట్టుమయ్య! కోరుక్క
లొదవఁగాఁజే[2]య నాసామి! యువతిశయము.' 217

టీక. కప్పురబాగాలు = కర్పూరము కలసిన వక్కపలుకులు; అచ్చ కోరాఁకుచేతికిన్ = వెన్నెలపులుగులవంటి కన్నులు కల యా సుభద్రకు; అందిచ్చి = అందించి; అంతికము = సమీపమును; చేర్చి; నాసామి! = నా యేలినవాఁడా!- ప్రభూ! యువతిశయమున్ =ఈ చిన్నదానిచేతిని; కోరుక్కలు; ఒదవఁగాఁజేయన్ = చేకూడునట్లు చేయుటకయి; చేపట్టుమయ్య! = గ్రహింపుమయ్య!

క. అని కన్నియహస్తాబ్జముఁ
దనశ్రీహస్తమునఁ జేర్పఁ దాత్పర్యమునన్
గొని యామాటలచతురత
మనమున మెచ్చుకొను రసికమణి వేమూఱిన్. 213

టీక. హస్తాబ్జము = హస్తకమలమును; తాత్పర్యమునన్ = ఆసక్తితో; చతురత = నేర్పును; రసికమణి = రసికశ్రేష్ఠుఁడగు అర్జునుఁడు; వెమూఱిన్ =

1. కినిచ్చి. 2. యు నాస్వామి.

పెక్కుమాఱులు; మెచ్చుకొనక = మెచ్చుకొనునట్లుగా. తర్వాతిపద్యముతో నన్వయము.

చ. 'కలయఁగ మంచిలగ్న మిది; గట్టిగ నే గడె లెన్నియయ్యెనో
తెలిసెద'నంచు నోర్వ 'జనుదేర దదే' మనియోర్వ 'నెచ్చెలిం
బిలిచెద' నంచు నోర్వ నొకపే రిడి వా రిటు లేఁగి రంద; ఱి
చ్చెలియలవెంటనే సగము సిగ్గరిగెక దరుణీలలామకున్. 219

టీక. కలయఁగక = కలియుటకు; మంచిలగ్నము = మంచి ముహూర్తము; గడెలు = గడియలు; తెలిసెదక = తెలిసికొని వత్తును; ఓర్వ = ఒక్కరితము; ఒకపేరిడి = ఒక నెపము పెట్టి; చెలియలవెంటనే = చెలికత్తెల వెంబడినే; అరిగెక = పోయెను.

ఉ. పంచశిలీముఖంబులును బచ్చనివిల్లును బూని యొక్కసం
ధించుచు నిర్వురం బెనఁచి నెమ్మిఁ గరంచుకడంక [1]జూడుమీ
యంచు గవాక్షసీమ నపు డాయెలతెమ్మెరఁ గూడి వేడుకన్
బొంచులు సూడఁగాఁ దొడఁగెఁ బో మకరాంకుఁడు గాన
కుండఁగన్. 220

టీక. పంచ శిలీముఖంబులును = అయిదు బాణములును; ఎక్కుసంధించుచుక = వింటి నెక్కుపెట్టుచు; పెనఁచి = పెనఁబెట్టి - ఒంటిగాఁ కలియఁనట్లు చేసి; నెమ్మిక = ప్రేమచే; కరంచు కడంకక = కరఁగించునట్టి యత్నమును; గవాక్షసీమక = కిటికీవైపు; ఎలతెమ్మెరక = పిల్లవాయువుతోఁ గూడ; కూడి = కలసియుండి; కానకుండఁగక = ఇతరులు చూడకుండునట్లు - ఇతరులకుఁ గానరాకుండ అనుట. మకరాంకుఁడు = మన్మథుఁడు; బొంచులు.....బో = పొంచి చూచుచున్నట్లుండెను. [మన్మథుఁడు శరీరము

1. చూ.

లేనివాఁడగుటచేత కానకుండఁగా నుండెనవియు, పొంచుండి చూచువారు కానరారు కావున, ఆ మన్మథుఁడు పొంచి యుండి చూచుచుండెననియు, చమత్కారము.] అలం. ఉత్ప్రేక్ష.

తే. పతియు సతికేలు పట్టినపట్టు విడక
పెడమఱల వామకరమునఁ బిఱుదుఁ జుట్టి
పట్టి రా నీడ్చి కూర్చుండఁబెట్టె నపుడు
తొడ తొడయునఁ దాఁకఁ దమి సిగ్గుఁ గడకు నూక. 221

టీక. పతియున్ = భర్తయును; సతికేలు = సుభద్రచేయి; విడక = విడువక; పెడమఱలన్ = వెనుకపాటున వచ్చునట్లుగా; వామకరమునన్ = ఎడమచేతితో; రాన్, ఈడ్చి = దగ్గఱకు వచ్చునట్లు లాగి; తమి = ప్రీతి; సిగ్గున్; కడకునూకన్ = దూరముగా త్రోసివేయఁగా - ఒకరిశరీర మింకొకరికిఁ దాఁకుటచే వలపు హెచ్చి, సిగ్గు తొలఁగినదని భావము.

పీ. నెఱికొప్పుఁ గొనగోర నిమిరినయంతనే
తళుకు లేముద్దుఁజెక్కిలి చెమర్చెఁ;
దళుకు లేముద్దుఁజెక్కిలి నొక్కినంతనే
వలిగుబ్బచనుఁగ[1]వ పులకరించె;
వలిగుబ్బచనుఁగవ నలమినయంతనే
నతనాభినీవిబంధంబు [2]ప్రిదిలె;
నతనాభినీవిబంధము నంటినంతనే
తను వెల్లఁ బరవశ[3]త్వంబు నొందెఁ;
తే. నవలఁ జెప్పెడి దేమి? యా నవరసికుఁడు
తావిచెంగావిచక్కెరమోవి గ్రోలి

---

1. వ: బుగకలెఁగె. 2. వదలె. 3. త్వము కలిగెనె.

కుసుమశరకేళి నేమేమిగుఱుతు లిడెనొ
బాల యొఱుఁగదు సౌఖ్యాబ్ధిదేలి యపుడు. 222

టీక. నెఱికొప్పు = నిండుకొప్పును; నిరిమిరినయంతనే = తడవఁగానే; తళుకు.....జెక్కిలి = ప్రకాశించుచు నున్నగా నున్న లేఁతయైన చెక్కిలి; వలిగుబ్బచనుగవ = గుండ్రనై పొంకముగా నున్న స్తనద్వయము; అలమిన యంతనే = (నొక్కి) పట్టినంతనే; నత.....బంధంబు = లోఁతులొడ్డు గల ఋభద్రయొక్కచీరపోకముడి; ప్రిదిలెన్ = విడిపోయెను; తనువు, ఎల్లన్ = శరీరమంతయు; పరవశత్వంబున్, పొందెన్ = పరవశమైపోయెను-ఓడలు తెలియకపోయెననుట. తావి.....మోవిన్, గ్రోలి = పరిమళించుచు, ఎఱ్ఱనై మధురమైన యధరమును, పానముచేసి; కుసుమశరకేళిన్ = సురతక్రీడయందు; సౌఖ్యాబ్ధిదేలి = సౌఖ్యమను సంద్రమునంఁదు ఓలలాడి. అలం. ఏకావళి.

క. గాఢాలింగనవిముఖము
రూఢాంగస్వేదభరము రుంద్రవ్రీడా
గూఢాపాంగము నగుచు న
వోఢాసంగమము వేడు కొసఁగెం బతికిన్. 223

టీక. గాఢాలింగనవిముఖము = బిగియూరు కౌఁగిలి లేనిదియుఁ; రూఢాంగస్వేదభరము = వహింపఁబడిన శరీమందలి ఎక్కువ చెమట కలదియును; రుంద్ర.....పాంగము=దట్టమైన సిగ్గుచేత ఆక్రమింపఁబడిన క్రేఁగంటిచూపు కలదియును; అగుచున్; నవోఢాసంగమము = నూతనవధువుయొక్క సురతము; పతికిన్ = భర్తకు - అర్జునునకు; వేడుక+ఒసఁగెన్ = ఆనందమును కలిగించెను.

సీ. వీఁగుకొప్పున సాము విరిదండ వెలిఁ గ్రమ్మ
గస్తూరిబొట్టు చెమ్మగిల్లఁ

దనువున మేల్పూత తావిమాత్రమె చిక్కఁ
జిక్కఁజన్నవ సరుల్ చిక్కువడఁగ
నొసలిపై మునుంగురుల్ ముసరి ముద్దునటింపఁ
జూపంతకంతకు సొలపుఁ జూపఁ
జిన్నారిచెక్కులు చెమటఁ జిత్తడి [1]నొంద
నందంద యూర్పులు సందడింప
తే. నపుడు సమ్మతి పతివేఁడ ననఁగి పెనఁగి
లోనుగాకుండియు మృగీవిలోలనయన
యతని నానందవార్ధి సోలార్చె నౌర!
కలయికలఁ గల్గుహారువులకలిమివలన. 224

టీక. వీఁగుకొప్పునఁ = జాఱుచున్న కొప్పులోని; సాము విరిదండ = సగమున్న పూలదండ; వెలిఁగ్రమ్మఁ = బయటికి వ్యాపింపఁగా - జాఱఁగా ననుట. తనువునఁ = శరీరముపై; మేల్పూఁత = సుగంధద్రవ్యముల మైపూఁత యొక్క; తావిమాత్రమె = సువాసనమాత్రమే; చిక్కఁ = మిగులఁగా - మైపూఁత పూర్తిగ తొలఁగిపోయెననుట. చిక్కఁజన్నవఁ = బింకపుస్తనద్వయమున; సరుల్ = మెడలోని హారములు; ముసరి = చెదరి; సొలపు = ఆలసతను; చిన్నారిచెక్కులు = ముద్దుగానున్న చెక్కిళులు; చెమటఁ = చెమటచేత; చిత్తడినొందఁ = మిక్కిలి తడిసి పొందఁగా; ఊర్పులు = నిట్టూర్పులు; సందడింపఁ = అతిశయింపఁగా; సమ్మతి = అంగీకారమును; అనఁగి, పెనఁగి=కలసి మెలసి; లోనుగాకుండియుఁ = లొంగకపోయియు; మృగీవిలోలనయన = జింకవలె బెదరుచూపులు గల సుభద్ర; కలయికలఁ = క్రీడలందు; హారువుల కలిమివలనఁ = తీరుల (విధముల) సంపదవలన; అతనిఁ; ఆనందవార్ధిఁ; ఓలార్చెఁ = తేలించెను.

---

1. నంద.

తే. నొక్కి పలుమొనఁ బలుమొన నొక్కి నేర్పు;
నంటి గోరులచేఁ గళలఁట నేర్పు;
జొక్కి బిగికౌఁగిలింతలఁ జొక్కి నేర్పు
జెలువుఁడు నవోఢఁ బ్రౌఢఁగాఁ [1]జేసె నపుడు. 225

టీక. అపుడు; చెలువుఁడు = ప్రియుఁడగు (భర్త యనుట) అర్జునుఁడు; నవోఢన్ =ముగ్ధ యగు సుభద్రను; ప్రౌఢగాఁజేయన్ = ప్రౌఢనాయికగాఁ జేయుటకయి; పలుమొనన్ = పంటిమొనచే; నొక్కి=కఱచి; పలుమొనన్; నొక్కన్ = కఱచుటకు; నేర్పన్; గోరులచేన్; అంటి=గిల్లి; కళలు =కళా స్థానములను; అంటన్, నేర్పన్ = తాఁకుటను బోధించెను. బిగికౌఁగిలింతలన్ = గాఢాలింగనములచే; చొక్కి = పరవశతను పొంది; చొక్కన్, నేర్పన్ = పరవశతనుపొందుటను బోధించెను. [ఉదయించు యౌవనము కల్గి ఎక్కువ లజ్జించి, కేళికి సుముఖురాలు కానిది ముగ్ధ; సంపూర్ణమగు యౌవనము కల్గి, సిగ్గుపడక, రతికి సిద్ధపడునది ప్రౌఢ.]

సీ. జిలిబిలివలినాలి మొలకఁ బెమ్మేరలు క
మ్మనిమేనితావుల ననుసరింప
నలరుఁదేనియ లాని యలరు తుమ్మెదదిమ్ము
జంటచూపుల వెనువెంటఁ దిరుగఁ
జిగురాకుమేఁతలఁ బొగరొందు కోయిలల్
పాటల నీటు వెంబడి [2]మెలంగఁ
గుల్కుఁ బల్కుల ముద్దుగుల్కు చిల్కుల నేర్పు
పలుకుల[3] బెళుకులపజ నిలువ
జ
తే. సతియుఁ బతియును నారామతతుల నతుల
రతులఁ బెనఁగిరి చతురత లతిశయిల్లఁ;

---

1. జేయ. 2. వెలుంగ. 3. బెళఁగుల.

దొలుతఁ దము నేఁచువారలె కొలిచియుండు
వేడ్కకన్నను మఱి వేఱె వేడ్క గలదె. 226

టీక. జిలిబిలి.....మ్రొరలు = ముద్దుగానుండి, చల్లనిపై మందముగ వీఁచు పిల్లవాయువులు; మేనితావులన్ = శరీరసువాసనలను; అలరుఁదేని యలు = పూవుఁదేనెలను; అని = త్రాగి; అలరు = సంతోషించు; తుమ్మెద దిమ్మ=తుమ్మెదలగుంపు; పొగరొందు = మదించిన; పాటలనీటువెంబడి = పాటల మాధుర్యము ననుసరించి; గుల్కుఁబల్కులన్ = మనోహరములగు మాటల చేత; నేర్పు...పజ్జన్ = చమత్కారములైన మధురాలాపములచెంత; ఆరామ తతులన్ = పూలతోఁటల మొత్తములందును; చతురతలు = నేర్పులు; అతి శయిల్లన్ = అధికముకాఁగా; అతులరతులన్ = సాటిలేని కూటములచే; పెనంగిరి = సుఖించిరనుట. తొలుతన్ = విరహావస్థయందు; తమున్ =తమ్ము; వీఁచువారలె = బాధించిన మలయానిలము మున్నగునవియే; కొలిచియుండు వేడ్కకన్నను = సేవించి యుండునట్టి వింతకంటెను; వేడ్క = వింత.

క. నెల మసలె నంతఁ గాంతకు;
నెలకొనె వేవిళ్లు పెల్లు నిద్దపుమేనం
దళతళ మని మెయిపూఁతలఁ
దళతళఁ దళుకొత్తఁ గ్రొత్తధవళిమ దోఁచెన్. 227

టీక. కాంతకున్ = సుభద్రకు; నెలమసలెన్ = నెల తప్పెను; పెల్లు=అధికముగా; నిద్దపుమేనన్ = నునుపైన శరీరముపయి; మెయిపూఁతలన్, తళతళమని = చందనపుఁబూఁతలను తొలఁగు, తొలఁగు మని త్రోసి-అనఁగా- వాని కాంతి నతిక్రమించి; తళతళ = తళతళమను కాంతి; తళుకొత్తన్ = ప్రకాశింపఁగా; క్రొత్త ధవళిమ = వింత తెల్లఁదనము; తోఁచెన్ = కనఁబడెను. శరీరము తెల్లఁబాఱెనని భావము.

సి. కలదు లేదో యను కౌను కానఁగ నయ్యె
తెప్పల నలసత కప్పుకొనియెఁ
గులుకుఁజన్గుబ్బలు వలుదలై మెఱుఁ గెక్కె
నూఁగారుపైఁగప్పు నూలుకొనియెఁ
జెక్కుటద్దంబుల నెక్కొనెఁ దెలినిగ్గు
బడలిక నడుపులఁ గడలుకొనియెఁ
జిట్టూటచెమటలచిత్తడి మెయినిండె
సారెకు నూర్పులు సందడించె

తే. నరుచి గన్పించె నొకచెల్వ మంకురించెఁ
[1]దరులు సమ మయ్యెఁ జిట్టుముల్ దఱుచు మీఱె
మొలచెఁ గోర్కెలు నెమ్మేన నిలిచె నలఁత
నెలఁత కేర్పడఁ దొలుచూలు నిలుచు నపుడు. 228

టీక. కౌను = నడుము; కానఁగనయ్యెన్ = స్పష్టముగాఁ గానవచ్చుచుండెను; అలసత = శ్రమము; కప్పుకొనియెన్ = వ్యాపించెను; వలుఁదలై = పెద్దవై = మెఱుఁగెక్కెన్ = కాంతిని పొందెను; కప్పు; నూలుకొనియెన్ = నలుపు కుదురుకొనెను - నూఁగారు బాగుగా నల్లనయ్యెననుట. చెక్కుటద్దంబులన్ = అద్దములవలె నున్నచెక్కిళ్ళపయి; తెలినిగ్గు, నెక్కొనెన్ = స్వచ్ఛమగు తేటు వ్యాపించెను. చిట్టూట...చిత్తడి=చిన్న యూఁట యూరుచుండు చెమటల తడి; మెయిన్ = శరీరముపయిఁ; నిండెన్; ఱూర్పులు=సిట్టూర్పులు; సందడించెన్ = అధికమాయెను. ఆరుచి=నోటి కేదియుఁను రుచింపకుండుట; చెల్వము = అందము; తరులు = పడుచులు; చిట్టములన్ = ఓకిలిఁతలు - డొక్కలు; కోర్కెలు = ఎక్కువ కోరికలు; మొలచెన్ = కలిగెను. ఆలఁత = ఆలసట; పేర్పడన్ = స్పష్టముగా; తొలిచూలు = ప్రథమగర్భము.

---

1. దఱులు.

ము.కలుముల్ కన్నులఁ జిల్కుకల్కి మునినిం గన్నట్టిచందాన నా
కలశాంభోనిధివీచి కల్పతరువుం గన్నట్టియందంబునన్
గలకంఠీకులరత్న మంత శుభలగ్నంబందు నిం పొందఁగాఁ
గులదీపం బగునట్టిపట్టిఁ గనె దిక్కుల్ తెల్విఁబెం పెక్కఁగన్.

టీక. కలుముల్ = సంపదలను; కన్నులక్, చిల్కు కల్కి=కటాక్ష ములచేతనే పెదచల్లు సుందరి యగు లక్ష్మీదేవి; మునిన్ =మన్మథుని; కన్నట్టి చందానన్ =కనిన విధమున; ఆ, కల...వీచి = పాలసముద్రమునందలి యా యల; కల్పతరువున్ = కల్పవృక్షమును; అంతన్ =పిదప; కలకంఠీకులరత్నము= వనితాసమూహమున నుత్తమురాలగు సుభద్ర!; కులదీపంబు = కులమును వెలి గించునట్టి - వంశమునకు గొప్ప కీర్తిని కలిగించునట్టి; పట్టిన్ = కుమారుని; దిక్కుల్; తెల్విన్ = ప్రసన్నతచేత; పెంపు, ఎక్కఁగన్ = శోభిల్లఁగా; కనెన్ =ప్రసవించెను. అలం. మాలోపమ.

క. ఋభువిభుసుతునకుఁ దనయుఁడు
ప్రభవించిన సమయమున గుబాలునఁ గురిసెన్
నభమున సుమనోవర్షము;
గుభగుభ[1]నినదములు గ్రందుకొనె దుందుభులన్. 230

టీక. ఋభువిభుసుతునకున్ = ఇంద్రతనయుఁడైన అరునునకు; ప్రభవించిన = కలిగినట్టి; గుబాలునన్ = తటాలున; నభమునన్ = ఆకాశము నుండి; సుమనోవర్షము = పూలవాన; కురిసెన్; దుందుభులన్ = దేవదుందు భులనుండి; గుభగుభనినదములు = గుభాలు, గుభాలు మనెడి ధ్వనులు; క్రందు కొనెన్ = వ్యాపించెను. అలం. తుల్యయోగిత.

---

1. నినదములఁ గ్రందు.

తే. అపుడు పార్థుఁడు శుభలేఖ ననుప ననుప
మానవిభవుండు శౌరి సమానమాన
వాధినాథులు కొలువంగ నరుగుదెంచె
నెలమితోడుత పాండవు లెదురుకొనఁగ. 231

టీక. పార్థుఁడు = అర్జునుఁడు; అనుపమానవిభవుండు = సాటిలేని సంపద కలిగినవాఁడైన; శౌరి = శ్రీకృష్ణుఁడు; సమానమానవాధినాథులు = (ఐశ్వర్యమున) తనతో సమానులగు రాజులు; కొలువఁగాక = తన్ను సేవింపఁగా; ఎలమితోడుతక = సంతోషముతో.

క హలి సాత్యకితోడఁ గుతూ
హలియై తనసరస కాఁగ నంగనయును దా
నల బలరిపుసుతునగరికి
నలబలము చెలంగ నరిగె హరి [1]కడు వేడ్కన్. 232

టీక. హలి = బలరాముఁడు; కతూహలియై = వేడుకతోఁ గూడిన వాఁడై; తనసరసక = తన ప్రక్కనే; హరి = శ్రీకృష్ణుఁడు; అంగనయును = రుక్మిణియును; బలరిపుసుతునగరికిక = అర్జునుని భవనమునకు; అలబలము, చెలంగక = సందడి కలుగఁగా - సందడితోఁగూడ. అరిగెక = వెళ్లెను.

క. మన్యువివర్జితుఁడల శత
మన్యుతనూభవుఁడు లోకమాన్యవిపశ్చి
న్మాన్యులయనుమతి సుతు నభి
మన్యుం డని పేరు వెట్టె ముదమొసవన్. 233

టీక. మన్యువివర్జితుఁడు = కోపము లేనివాఁడైన; అల శతమన్యుత నూభవుఁడు = ఆ యింద్రపుత్రుఁడగు అర్జునుఁడు; లోక.....యనుమతిక =

---

1. యటు.

లోకపూజ్యులగు విద్వాంసుల సమ్మతిననుసరించి; మదిన్ = మనస్సులో; ముదము = సంతోషము; ఒదవన్ = కల్గగా;

క. చెల్లెలికిని మఱఁదికి మే
నల్లునకు ననర్ఘ్యమణిమయాభరణంబుల్
వల్లభయుఁ దాను యదుకుల
వల్లభుఁ డపు డొసఁగె బంధువర్గము మెచ్చన్. 234

టీక. అనర్ఘ్యమణిమయాభరణంబుల్ = వెలలేని (అమూల్యములగు) మణులుతాపిన నగలను; యదుకులవల్లభుఁడు = యాదవకులప్రభువగు శ్రీకృష్ణుఁడు; తానున్; వల్లభయన్ = భార్య యగు రుక్మిణియందు; బంధువర్గము=బంధువులసమూహము; మెచ్చన్ =కొనియాడఁగా; ఒసఁగెన్ =ఇచ్చెను.

తే. కువలయాక్షులు పెనుచు మక్కువలవలన
నేఁట బెరిఁగెడువాఁ డొక్కపూఁటఁ బెరిగి
మెల్లమెల్లన శైశవ మెల్ల జాఱి
నందె యౌవన మారాజనందనుండు. 235

టీక. కువలయాక్షులు = కలువలవంటి కన్నులుకల యువతులు; పెనుచు = పెంచునట్టి, వృద్ధిపొందించునట్టియు; ఏఁటన్ = వత్సరము కాలము నందు - వత్సరమువయసు కలవాఁడుగా నొక పూఁటలోనే పెరిగెనని భావము. శైశవము = పసితనము; జాఱిన్ = గతింపఁగా; ఆ రాజనందనుండు = ఆ రాజపుత్రుఁడు - అభిమన్యుఁడు.

సీ. మనుమార్గమున భూమి మను మార్గ మంతయు
స్థిరబుద్ధి యగు యుధిష్ఠిరుఁడు తెలుపఁ
బాటవవద్వైరిపాటనక్రమ మెల్ల
దరవర్జితుఁడు వృకోదరుఁడు తెలుప

రంగదుత్తుంగతురంగాధిరోహా ము
ద్దండ బాహుండు నకులుండు తెలుప
సురభిరక్షణకీ ర్తి సురభిళదిజ్మండ
లుం డగుతదనుజస్తుండు తెలుప

తే. వివిధకోదండపాండిత్యవిలసనంబు
తానె తెలుపంగ నేర్చినతనయుఁ డెప్పుఁడు
సేవ సేయఁగ సంతతశ్రీ వెలుంగ
విజయుఁ డలరారె శాశ్వతవిజయుఁ డగుచు. 236

టీక. మనుమార్గమునన్ = మనుచక్రవర్తి పాలించిన విధమున; భూమి = ప్రపంచము; మను మార్గము = ఉండుపద్ధతి; స్థిరబుద్ధి = స్థిరమైన ఆలోచనకలవాఁడు; యుధిష్ఠిరుఁడు = ధర్మరాజు; పాటవ.....క్రమము= సామర్థ్యము గల శత్రువులను పెల్లగించు (నశింపఁజేయు) విధము; దరవర్జితుఁడు = భయములేనివాఁడు; వృకోదరుఁడు = భీమసేనుఁడు; రంగత్ ..... రోహము = ఒప్పుచున్న ఎత్తగు గుఱ్ఱములను స్వారిచేయు విధము, ఉద్దండ బాహుఁడు = గొప్ప భుజబలము కలవాఁడు; సురభిరక్షణన్ = గోవులను రక్షించు పద్ధతిని; కీర్తిసురభిళదిజ్మండలుండు, = కీర్తిచే పరిమళించునవిగాఁ జేయఁబడిన దిక్కుల సమూహము కలవాఁడు; అతనితమ్ముండు = నకులునితమ్ముఁడగు సహదేవుఁడు; వివిధ.....నంబు = పెక్కువిధములగు విండ్లయొక్క ప్రావీణ్య సంపదను; తానె = అర్జునుఁడే; ఎపుడు = ఎల్లపుడును; సంతతశ్రీ = నిత్య సంపద; శాశ్వతవిజయుఁడు, అగుచున్ = స్థిరమైన విజయము కలవాఁడగుచు; అలరారెన్ = ఒప్పెను.

క. శ్రీరాజిలు రఘునాథో
ర్వీరమణుని పేర వెలయు విజయవిలాసం

బారోగ్యభాగ్యసంప
త్సారస్వతజయము లొసఁగుఁ జదివిన వినినన్. 237

టీక. శ్రీరాజిలు = సంపదచే ప్రకాశించునట్టి; సారస్వతము = విద్య; ఒసఁగున్ = ఇచ్చును.

ఆశ్వాసాంతము

ఉ. శ్వేళగళైణలాంఛన విజిత్వర శుభ్రయశోవిశాల! థా
రాళగళన్మదద్విరదరాజివిరాజిసభాంగణా! ఘనా
వేలగరిష్ఠదానపదవీపరితోషితకాళగౌతమీ
చోళకవిద్విజస్తుతవచోలగ! చోలగమానభంజనా! 238

టీక. శ్వేళ ..... విశాల! - శ్వేళగళ = విషము కంఠమునందుఁ గల శివుని; ఏణలాంఛన = జింక చిహ్నముగాఁ గల చంద్రుని; విజిత్వర = జయించు స్వభావము కల; శుభ్రయశోవిశాల! = స్వచ్ఛమగు కీర్తి ఎక్కువగాఁ గలవాఁడా! థారాళ.....సభాంగణా! - థారాళ = తెంపులేకుండ; గళత్ = జాఱు(కారు)చున్న; మద = మదముగల; ద్విరదరాజి = ఏనుఁగులగుంపుచే; విరాజి = ప్రకాశించుచున్న; సభాంగణా! = ఆస్థానమండపముయొక్క ముంగిలి కలవాఁడా!; ఘనా.....లగ!-ఘన = మేఘములయొక్క; అవేల = అవధి లేని; గరిష్ఠ = శ్రేష్ఠమైనట్టియఁ; దాన = దానములచేతను; పదవీ = ఉద్యోగములచేతను; పరితోషిత = సంతోషపెట్టఁబడిన; కాళగౌతమీచోళ = కాళేశ్వరము, గోదావరీప్రాంతము, చోళదేశములందలి; కవి = కవీశ్వరుల యొక్కయఁ; ద్విజ = బ్రాహ్మణులయొక్కయఁ; స్తుతివచోలగ! = స్తోత్రవాక్యములను పొందినవాఁడా! - వారిచే స్తుతింపఁబడినవాఁడా! యనుట; చోలగమానభంజనా! = చోళగుని గర్వమును నశింపఁజేసినవాఁడా! (ఇవన్నియుఁ శ్రీరఘునాథరాయలకు విశేషణములు.)

భుజంగప్రయాతము.—

అరాతిక్షమాభృద్విదాంచత్కృపాణా!
నరాధీశ్వరాకారనాళీకబాణా!
స్థిరానందనా రాఘుసేవాధురీణా!
విరాజచ్చతుష్షష్టివిద్యాప్రవీణా! 239

టీక. అరాతి.....కృపాణా! = శత్రురాజులయొక్క- ఛేదించు కార్యమునందు(శత్రుఛలను నఱికుటయందు) ప్రకాశించు ఖడ్గము కలవాఁడా! నరా.....బాణా! = రాజరూపమును ధరించిన మన్మథుఁడైనవాఁడా! స్థిరా.....ధురీణా! = సీతారాముల సేవయం దాసక్తి కలవాఁడా! విరాజ..... ప్రవీణా! = ప్రకాశించు నఱువదినాలుగు కళలయందును నేర్పరియగువాఁడా! (ఇవన్నియు రఘునాథరాయలకు విశేషణములు.)

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధ ప్రసిద్ధ సారస్వతసుధాసారజసితయశోలతాంకూర చేమకూర లక్ష్మణామాత్యతనయ వినయధురీణ సకలకళాప్రవీణాచ్యుతేంద్రరఘునాథభూపాలదత్తహస్తముక్తాకటకవిరాజమాన వేంకటకవిరాజప్రణీతం బయిన విజయవిలాసం బనుమహా ప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

ముకుర టీకాసహిత

విజయవిలాసము

సంపూర్ణము.

పద్య సూచిక

పద్యము.	పుట.
అ	
అంకి లెటింగి	121
అంగజరాజు	153
అంగజరాజ్య	177
,,	186
అంగజవారుని	170
అంగన గుబ్బ	310
అంగన యిన్నాళ్లు	302
అంగము జాళువా	84
అంచుక మ్ముల	202
అంటిన ప్రేమ	126
అంతకు మునుపే	355
అంతకు మున్నె	382
అంతటఁ బశుపతి	329
అంతటఁ బొలో	352
అంతటఁ బ్రౌఢ	392
అంతట ద్వారకా	373
అంతట నొక్కసాఁ	73
అంతట నైదు	388
అంతట రాజు	127
అంతటిలోఁ బృ	365
అంత నిచ్చట	330
అంతర్వాణి పురో	331
అంతిపురంబు	384
అంతిపురమున	290
అందఱును నింద్ర	207
అందలి గ్రొందలి	391
అందుండి మనసు	238
అందులకుఁ జాల	199
అటు జగదేక	249
అకటా! నన్నితఁ	99
అక్కఱఁ జూడ	303
అక్కఱతోడ	263
అగము లెక్కుచు	324
అగ్నిసాక్షిగఁ	351
అఘటనఘటనా	43
అటులఁ దేరెక్కి	361
అటులున్న కొమరు	106
అట్టుల తొంగలి	360
అట్టు లొడ్డోల	26
అడుగడుగందు	163
అడుగుమాత్ర మై	19
అత్రఁ డెవ్వం డెఱు	236
అతనిం బూజ	237

పద్యము.	పుట.
అతని నుతింప	71
అతని నుత్తమ	230
అతిలోక సమీక	73
అతివకుచంబు	76
అతివినోదము	58
అతుల భూరి	31
అతులాగమ	165
అతులితవిలా	112
అత్తవారింట	359
అదియం నొక	151
అద్దమునఁ జూచి	339
అనవలసి	395
అన విని	114
అన విని మన	148
అన విని యనిమి	201
అన విని సమస్త	260
అని కన్గొంటె	147
అని కన్నియ	403
అని కయిదండ	398
అని కాళింది	378
అని కేళీశుక	270
అని కొనియాడుచు	230
అని గణియించి	24
అని తత్కన్యాంతఃి	235
అని తనచే నిజ	204
అని తలపోయంచుఁ	,,
అని తాల్మిఁబా	294

పద్యము.	పుట.
అని దీవించి	388
అని నంద వేఁడినఁ	204
అనినఁ బవనుండు	326
అనినఁ మీరు	168
అని నుతింప	336
అని పలుక	135
అని పలుకఁ	128
అని ప్రియభాష	386
అనిన ఫణి	117
అని బహుప్రకార	136
అని బహుభంగుల	86
అని బహూకార	322
అని బాహాపరి	275
అని మది మెచ్చ	110
అనిమిషభావ	344
అని యతనిం	171
అని యనేకప్రకా	280
అని యాక్రీడి	195
అని యిటులు	102
అని యికకేతర	197
అని యుచితరీతి	271
అని యుంచితోక్తుల	357
అని యుదగ్రహాల	379
అని యెంచరాని	298
అని రఘునాథ	22
అని రాజకన్య	363
అని రాజవదన	263

పద్యము.	పుట.
అని రూపకళల	176
అని పచియించి	119
అని వారికి వా	304
అని విన్నవింప	34
అని సంశయ	245
అని సరసలీల	356
అని సుధామయ	35
అనుచు ననుతాప	200
అనుచు నా కన్య	210
అనుచుఁ గప్పుర	403
అనుచు నూఱడ	327
అనుటయుం నేమీ	366
అనుడు నుడురాజ	113
అను నచ్చెలివాక్యం	108
అనురక్తిం దల	178
అన్నకు మొక్కి	88
అన్నన్న! మొగము	108
అన్నరుం డంత	237
అన్నలపట్ల తమ్ము	70
అపు డతిరయము	254
అపుడు నృపుఁడు	160
అపుడు పార్థుఁడు	412
అపుడు లజ్జావ	256
అపుడొకమాట	215
అప్పుడు సామి డా	213
అప్పుడె వారు	215
అభినవభోజ	36

పద్యము.	పుట.
అభ్యుదయపరం	43
అమృత మొలుకు	350
అమ్మెయి వాజివార	370
అయ్యవసరంబున	343
అయ్యాకే! చెలు	83
అరచందమామ	209
అరాతి క్షమాభృ	316
అరిది సింగపు	17
అర్జునుం డను	290
అలకలు నీలము	210
అలజడయంద	131
అల బలములు	362
అలరు విలుకాఁడ	311
అలసుల పోకడ	301
అవధరింపు	167
"	285
అవనితలేంద్ర	169
అవలఁ బోయిన	63
అవుగా మీరిట	257
ఆ	
ఆ కవ్వడి	264
ఆకారమున	20
ఆగతి నరిగి	219
ఆ ఘనునిఁ బాసి	281
ఆ చక్కని బా	125
ఆ చెవ్వనృపా	9
ఆ చెలువంపు	168

పద్యము.	పుట.
ఆడి తప్పని ధర్మ	190
ఆణి మెఱుంగు	61
ఆ దరహాసచంద్రి	100
ఆదినారాయణుం	386
ఆ దుహితఁ గుమా	170
ఆనందబాష్పము	251
ఆనతి యిచ్చెనా	26
ఆ నాదము విని	376
ఆ పుణ్యఫలంబు	11
ఆ పురమర్దనుండు	380
ఆ పురమేలు	61
ఆ భోగము తద్వ	133
ఆ మదిరాక్షి భోగ	133
ఆ మూర్తమాంబ	9
ఆయెఁ గాకుండె	398
ఆ యెలనాగ	130
ఆ రాజశేఖరుఁడు	8
ఆరామ సీమల	52
ఆ రీతిం జేపట్టి	267
ఆ రీతి నంతిపుర	286
ఆ లోలనయన	193
ఆహార మింపా	274
ఇ	
ఇగ్గెడు వెన్కకుం	182
ఇచ్చు నెడక	40
ఇటు జపియించి	103
ఇటు లాతఁడుండ	296
ఇటులుండి తనదు	212
ఇత్తరళాక్షి	227
ఇత్తెఱంగున	372
ఇది శ్రీసూర్యనారా	176
„	284
„	416
ఇన్నాళ్ళ ప్రోది	331
ఇన్నాళ్లు నేవ	290
ఇరువది నాళ్లు	328
ఇలఁగల వీళ్లు	200
ఇలపయి	115
ఈ	
ఈకరణిఁ ద	160
ఈకరణిఁ జూ	221
ఈ కలహంస	118
ఈ క్రొవ్వీరులు	322
ఈగతి రతి	125
ఈగతి నంతరీ	330
ఈ చందంబు	179
ఈ బాలమోము	194
ఈ మాయ యెందు	335
ఈ రాజునేవ	336
ఈ రీతి నన్ని	359
ఈ రీతి నుండ	252
ఈలీల నుండి	305
ఈలోనఁ జూడ	360
ఈ వెలంది	145

పద్యము.	పుట.
ఉ	
ఉండె నరపతి	392
ఉదయాద్రియెర	299
ఉనికి శృంగార	295
ఉపరిభాగ	343
ఊ	
ఊదుకపోవు శం	100
ఋ	
ఋభువిభుసుతు	411
ఋషితిలక ! వింటి	201
ఎ	
ఎంచంగాఁ దగు	353
ఎంచి రంటివి	28
ఎంత లెస్సఁగ	65
ఎందును విద్య	36
ఎక్కడఁ జప్పుడైన	287
ఎక్కడఁ జెప్పినాఁడ	85
ఎక్కడ గోకర్ణం	262
ఎక్కడనైన	396
ఎగు బుజంబుల	258
ఎచ్చటఁ గంటిరో	261
ఎటువంటి నేర్పరి	281
ఎడమ కరము	192
ఎత్తిన యాయుధం	369
ఎదురుగ వచ్చి	161
ఎవ్వనిఁ జూచి	303

పద్యము.	పుట.
ఏ	
ఏఁ గోరిన చెలువు	296
ఏకతంబున వసి	255
ఏకతమునఁ	396
ఏణాక్షీ నపుడు	97
ఏతన్మాత్రమె	377
ఏతాదృగ్గుణ	40
ఏ నంద యనెడు	195
ఏను తీర్థములా	192
ఏ మునుచూచి	268
ఏ రాజుభుజ	37
ఏల పోయెదు	265
ఏల యాలస్య మింక	358
ఏలికమాత్రమే	26
ఏలే యాలేఖ్యా	274
ఒ	
ఒక చిగురాకు	157
ఒక భూమిదివి	87
ఒక మాణిక్యపు	121
ఒక మెట్టు తరణి	153
ఒకరు వోయిన	32
ఒక రొకరి నెఱుఁగ	342
ఒక్క మొగము	371
ఒడ లుప్పొంగు	251
ఒరగ వేసిన	334
ఒరిమయుం భక్తి	69

పద్యము.	పుట.
ఓ	
ఓ మహానుభావ !	240
క	
కంగుల్ తీర్చిన	255
కట్టిరి మంచి లగ్న	330
కడుహెచ్చు కొప్ప	83
కనక సుభద్ర	74
కన్నియఁ గాని	114
కన్నులు దీర్ఘముల్	222
కన్నె నగుమోము	146
కన్నెఱఁజేసి	398
కమలముల	146
కమ్మని బాళువా	101
కరము చాచి	245
కలదు లేదన	176
కలకంఠి	277
కలదు లేదో	410
కల్ల దొకమాట	170
కల నయిన	34
కలయఁగఁ జంద్ర	216
కలయఁగ మంచి	404
కలయఁ బన్నీరు	309
కలరొకో ! యెవ్వ	347
కలలో నెఱుంగ	204
కలశవారాశిఁ	317
కలశస్తని	332
కలహంస కేళి	277

పద్యము.	పుట.
కలహారంభణ	283
కలిగెం గా	23
కలిగెం భాగ్య	235
కలిగెఁ బోయా	228
కలుముల్ కన్నుల	411
కల్లరిత్రాఁచు	320
కా దనరా దీకార్య	171
కానుక గాఁగ	181
కామాది స్ఫుర	235
కామినిఁ జూచి	126
కామినీమణి	227
కాముకుఁడఁ గాక	110
కావున నేనొన	24
కీర్త్యాదార్యా	42
కుందనంపు	25
కురుల కెంపుల	257
కులదేవతను	340
కువలయాప్తులు	413
కృష్ణు ననుమతి	286
కైడల బలరామ	384
కైలఁకుల వజ్రముల్	390
కేలికా సరసి	78
కేవలభక్తితో	396
కొండలవలె నున్న	367
కొమ్మపయిఁ బఱి	319
కోపమగువారి	282
కోప మొకింత	67

పద్యము.	పుట.
కోమలి యీగతిక	261
కోర్కె వెలయంగ	182
కౌగిటఁ జేర్చు	123
క్రౌగియఁన్నది మి	305
క్రౌడి సమానుఁ	381
క్షత్రధర్మమై	35
క్షితిపయి వట్టి	154
క్ష్వేళగ్రైణలాం	415
ఖ	
గంధమాల్యాభ	216
గజకంఖాణ	382
గబ్బిమురుం డొఱి	273
గరిత లలంకృతి	172
గాఢాలింగన	306
గాళకు లా పురీ	51
గుట్టసియాడ	97
గుసగుసలఁ బో	306
గెంటని ప్రేమ	24
గెలిచిన గెల్పు	10
గొప్పలై మిన్నందు	56
గోపాలనంద	212
గోవజవాది	391
గ్రుచ్చి కవుంగ	213
ఘ	
ఘఘనాఘన	39
ఘోటకఖుర	27

పద్యము.	పుట.
చ	
చంచలనేత్ర	400
చందనగంధి	158
చందురుకావి	239
చందురుజాతి	389
చంద్రకి పించ	358
చంద్రప్రస్తర	44
చంపకగంధి	270
చక్కఁదనంబు	163
,,	391
చక్కని కన్యకా	175
చక్కని వారిలో	312
చక్కెఱి కెంపుతో	287
చక్కెఱి వింటి	181
,,	318
,,	342
చని యా దక్షిణ	191
చనుఁ డచటికి	202
చనుదెంచిన	93
,,	236
చనువున లో	186
చలిగాలి కర్ర	324
చలువ లారఁ	333
చిడిముడి మాటు	325
చిత్తజుఁ డల్లి	293
చిలుక నీచే	39
చిలుకలొలికి	269

V.R MEMORIAL LIBRARY V.R NARB D. P.R Acc. No

పద్యము.	పుట.
చిలుకలకొల్కి	177
,,	253
చుట్టును గట్టి	50
చూడమె దేవతా	221
చెంగున దాఁటు	129
చెండ్లా గుబ్బలు	147
చెక్కులజిగి	222
చెక్కులయంద	110
చెప్పెడిదేమి?	116
చెఱకువిలు	113
చెలియలు సుభద్ర	220
చెలుల ప్రసంగ	300
చెలువం దెచ్చు	383
చెలువ! నిను	256
చెల్లెల! లెస్సలా	357
చెలువనేత్ర	232
చెల్లెలికిని	413
చేసె జప మతఁడు	241
జ	
జడకుచ్చుఁ గైసే	392
జలరుహగంధి	81
జిలిబిలి వలి	408
జోహారు మీకు	315
ఠ	
ఠీవి నచ్యుతరాయల	9
డ	
డాసిన నింగితం	183

పద్యము.	పుట.
త	
తడఁబాటు కలదు	46
తడవాయె భూప్రద	260
తడవు సేసె మహా	341
తడ వేటికి	394
తనకుం గౌఁగిలి	150
తన కులస్వామి	189
తనదు పురోహి	89
తన నగరువంటిదే	151
తన మదిలోని	236
తన యరుణాధరం	240
తనయుని పెండ్లి	339
తన వంశంబు	171
తన శిష్యుండని	328
తప్పులు వేయి	20
తమ తమ వార	351
తమి నిగుడ గుడా	95
తరుణి మెయితావి	314
తరుణీ మన్మథ!	165
తల నీ గంగాతీర్థ	94
తలలు వీడఁగ	33
తల్లి దండ్రుల	359
తల్లిని దండ్రి నాత్మ	327
తామ్రపర్ణినదీ	178
తా రసపుష్టిమై	22
తాలిమి గ్రుంగ	399
తా సైరింప కపర్ణ	91

పద్యము.	పుట.
లియ్యని వింటివాని	106
తీరిచినట్టు లున్నవి	99
తీర్థములను గ్రుం	262
తుమ్మెదవలె నున్నది	247
తెమ్ము బంగారు	247
తెమ్మెర! నీకెంతె	314
తెఱవ కస్తురి	291
తెఱవ నెఱవంక	238
తెలియనిదానఁ గా	112
తేరు గడవఁగ	363
తేరు తా నెట్లు	401
తొడఁకెడు ప్రేమ	388
తొల్లిటివలె	297
త్రికరణశుద్ధి	19
ద	
దండముఁ గాపా	334
పట్టంపుఁ దెలినీటి	104
దాక్షిణ్యాకర!	283
దానము లెన్నియే	95
దిగ్గున లేచి	297
దుగ్ధ వారాశి	284
దుర్జనన విసర్జ	203
దుర్జయ విమతా	68
దేవకి యింట	345
దేవకి యొసంగ	380
దేవబ్రాహ్మణభక్తి	62
దొర వెట్టిన	385

పద్యము.	పుట.
ద్రోణాచార్యుల	380
ద్వారక కేఁగి	214
ద్వారక ముద్దుచెల్లె	45
ద్వారకాపుర	209
ధ	
ధనము లసంఖ్య	188
ధారాధరము చెన్నుఁ	224
న	
నందకుమారాను	340
నగధరుని వెంట	218
నడు మెంత నైక	194
నను దా వలచి	297
నన్ను గని	22
నన్ను గాంధర్వ	272
నన్నెవ్వనిఁగా	364
నమ్మినవారు	382
నరవరోత్తమఁ	346
నలినలీలసంచు	80
నలుగడ హృద్య	173
నలువుగ నెన్న	13
నాయమె నీకు	113
నా విని యా విసీల	263
నా విని సంతోష	169
నా విని హావభావ	151
నావుడు మోమునఁ	111
నిగనిగని చంద్ర	254
నిద్దపు మేలిసొ	248

పద్యము.	పుట.
నిను గీతి సాహితీ	111
నిలిపిన జప	103
నీకుఁ గల్యాణ	208
నీకై తపంబు	264
నీవేడు కేల	364
నీసరియైన	48
నువ్వుఁ బువ్వు నవ్వు	109
నెట్టుకొనిన	162
నెమ్మని సంశ	234
నెఱి కురులు	198
నెఱి కొప్పకొన	405
నెల మసలె	409
నెల యుదయిం	152
నొక్కి పలుమొన	403
ప	
పంకేజాతములక్	173
పచశిలీముఖం	404
పంచామరతరు	68
పచ్చని పచ్చడం	362
పట్టిన మాత్రనె	266
పతియు సతికేలు	405
పడియారు వన్నె	135
పద్మరేఖలఁ బొల్చు	148
పనిచిన నేఁగి	16
పన్నీటక్ జలకం	307
పరిణయమాట	89
పాటల బింబాధర	401
పాఱఁజూచిన	72
పుట్టిన దాదిగా	12
పున్నమ రేలు	49
పురజనులు	218
పులకించె మేనేమి	301
పువ్వారుఁబోఁడి	92
పెల్లు సెగఁ జల్లు	92
పైపయిఁ గౌతుకం	98
పొక్కిలిపొంత	185
పొలయలుకందు	350
పొలయలుకల్	54
పోఁకమ్రాఁకుల	60
ప్రకట శ్రీహరి	8
ప్రణయం బొప్పఁగ	353
ప్రతిపద్యమున	35
ప్రాగల్భ్యంబున	7
ప్రాయపుఁడెక్కునక్	75
ప్రాయఘనాయకుల్	55
ప్రియముతో రమ్మ	394
ప్రౌఢుల నెలలక్	188
బ	
బంగరుబొంగ	159
బంగరుమేలి	389
బలవైభవంబు	205
బలిమిని బట్టఁ	248
బాపు! వలరాజు	207
బాల సమీరణం	304

పద్యము.	పుట
బావ యటంచు	383
బెళుకుఁగాటుక	105
బోటి మధువ్రతం	307
భ	
భయభక్తుల	244
భామకుఁ గప్పుదేఱు	337
భామ మోమున	242
భిన్నకటంబులై	29
భువిసజాతా౯	318
భోగవతిసుండి	96
భ్రమరఁమనోహా	223
మ	
మంగళస్నాన	144
మంచిమగఁడు	336
మకరందరసము	325
మకరకేతనుఁ	183
మగవానిని	153
మదనుగుణం	321
మదిరాక్షీ మోవి	130
మధుకరవేణులు	348
మనమునన్నున్న	301
మనుమార్గమున	413
మన్యువివర్జితు	412
మరుఁ డపుడు	266
మరునిగెల్వల	132
మఱుఁగఁ గోరె	400
మలయధ్వజ	148

పద్యము.	పుట.
మహిలోఁ సరిగల	228
మాకలకంఠియు	319
మాటల నేర్పులు	22
మాద్యద్దంతి	6
మాపొలు పొకింత	198
మారుతమ్ముల	288
మాలిమి లేదు గాన	381
మించెఁ బో రుచి	186
మిక్కిలి తేటిచూడ	292
మిగుఁగఁడాని	179
మీఁదఁ వియోగ	273
మీకతమున	203
మీరలు దక్షిణ	201
మీర లెఱుఁగంగ	401
మీరింద్రప్రస్థము	258
మీవా రెఱుఁగుట	271
ముందర వెన్క	367
ముంపెసఁగఁ	107
ముద్దాడవలదె	102
మునుకలుగంగా	94
మును ద్రౌపదీస్వ	96
మునుపు సైఁపదు	236
మును విన్నది తా	221
మున్నతిభక్తి	219
మృగనాభితిలకం	212
మెత్తుము గదె	347
మెఱుఁగుబోఁడి	310

పద్యము.	పుట.
మేరలా యివి	271
మేలిపసిఁడి	107
మొక మెఱుక	279
మొగుడుం దమ్ముల	5
మోక్షమునకు	191
మోఖరి మించ	134
య	
యతి నగుచు	377
యతివేషంబున	335
యదురాజకుల	379
యదువృష్ణిభోజ	329
యాచన కవినుత	164
యాదవ వార్ధివెల్లి	378
యావత మాలికా	7
ర	
రంభ వాకిటను	30
రకపుంజెయ్వ్యాలు	369
రతికిఁ భారతి	269
రత్నాకరాంతో	15
రమసు నట్టింటి	313
రమణి యొయ్యార	253
రవరవలు నెఱపు	109
రసికుండొ	12
రాకురాకుమనెడి	366
రాఁబోమరు నెఱులు	98
రా చిలుకా! కోమలి	320
రాజవీథుల వెసఁగ	162
రాజ్యభోగియం	17
రావక్క! వక్కలాకు	402
రుక్మిణీదేవి	355
రేలమృతాంశు	49
రేవతి గుబ్బచంటి	217
ల	
లెంకగ నేలుకో	305
వ	
వంచనచేసి	378
వచ్చిన దొలఁగాంచి	239
వచ్చి రైవతకారామ	214
వట్రువ గుబ్బలుక్	193
వడిఁ దెఱవల్	349
వయసువారును	234
వలపెక్కడ లేదా?	315
వలరాజుకొల్చి	402
వా తెఱకు	145
వారు లలితపద్మ	196
వాసవి త్రిదండి	334
వాసవి రూపచిహ్న	244
వాసించుఁ గవిత	34
వింతటే యేమి	360
విధుచకచకలును	158
వినతిఁ జేసిన	244
వియ్యంపుమర్యాద	354

పద్య సూచిక

పద్యము.	పుట.
విరివింటివాఁడవు	311
విరహాగ్నికోర్వక	294
విరహిణులం గ	288
విహరించుఁ మల	196
వీఁగు కొప్పున	406
వీయపుదాలవై తి	355
వీయమువారికి	385
వీరాగ్రేసరుఁడ	11
వీరు మహాత్ములు	234
వెండియుఁ బైడియు	45
వెడ విలుకానికిం	156
వెలఁది కెమ్మోవి	250
వెలి దమికలువ	277
వెస లలనామణి	252
వేగిరజాఁడు	397
వేడుక నప్పూరీ	50
వేమాఱు గ్రుచ్చి	263
వేయఁ గన్నులు	347

శ

శయ్యకుఁ దార్పు	122
శరదబ్జముఖుల	322
శారిక హారికం	268
శివుఁ డిటు రమ్మ	316
శీతలదృష్టిఁ	199
శుభవాసరమున	24
శూరకులంబు	370

పద్యము.	పుట.
శైలము లెక్కి	14
శ్రీకలకంఠ	2
శ్రీజానకీమనో	285
శ్రీధుర్యకార్య!	167
శ్రీరంగేశుఁడు	10
శ్రీరంజిల్లఁ బసిండి	346
శ్రీరసభావముల్	27
శ్రీరాజిలు రఘు	414
శ్రీరుచిరాంగి	3
శ్రీలెల్లప్పు డొసం	1

స

సంతోషబాష్ప	91
సంపంగినూనె	332
సకలవాద్యములు	387
సకల శుభంబు	93
సకియ ల్లొండఱు	361
సరసాగ్రేసర!	165
సరిలేని విలాసము	107
సాక్షాన్మనోజు	41
సింహాసనము	38
సిగ సంపెఁగ	98
సీమంతవతీ	187
సేరియుఁ నిటులా	233
సుందరి రానిచో	249
సుగ్రామనిభుఁడు	171
సుముహూర్తం బి	343

పద్యము.	పుట.
సుస్థిరలక్ష్మీ	41
సూరెలఁజేరి యష్ట	349
సైకము నడుము	226
సొన్నపుసన్న	212
స్యందనముఖ	365
స్వకపోలకల్పి	337

పద్యము.	పుట.
హ	
హరిపతి నడుమున	174
హరి వచ్చునంత	342
హరి సాత్యకి	412
హిమరసైకసైక	96
హిమశైలసేతు	231
హుటాహుటిం	362

చెన్నపురిః వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్సువారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1952.

పద్య కావ్యములు

		ప్రతి	1-కి	రూ.	అ.
అడవిమల్లెలు	...		0	8	
అధ్యాత్మరామాయణము	...		2	8	
అనంతునిచందము, (ఛందోదర్పణము)	...		2	0	
అనిరుద్ధచరిత్రము, అబ్బయామాత్యునిది	...		1	0	
అప్పకవీయము, క్రొత్తకూర్పు	...		5	0	
,, శ్రీగిడుగురామమూర్తిపంతులవిమర్శ	...		0	12	
అంబరీషోపాఖ్యానము, సటీక	...		0	8	
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...		0	4	
అన్యవాదకోలాహలము, ద్విపద, లఘుటీక	...		0	12	
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము, 2 సంపుటములు	...		15	0	
ఆంధ్రమహాభారతము:—					
ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు	...		1	8	
,, టీక (పాతది)	...		8	0	
ఆదిపరచకము	...		11	4	
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...		7	8	
శాంతిసప్తకము	...		7	8	
ఆది సభాపర్వములు గలసంపుటము	...		4	0	
ఆరణ్యపర్వము	...		4	0	
విరాటోద్యోగపర్వములు	...		4	0	
భీష్మద్రోణపర్వములు	...		4	0	
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...		4	0	
శాంతిపర్వము	...		4	0	
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహా ప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...		4	0	
ఆంధ్రభారతవిమర్శనము, శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిది			0	12	
ఆంధ్రనామసంగ్రహము, మూలము	...		0	3	
,, టీకతో	...		0	10	

		ప్రతి	రూ.	అ.
ఆనందరంగరాట్ఛందము	...		2	8
ఆంధ్రభాషాభూషణము, విమర్శతో	...		0	6
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబ నిఘంటువు (నిఘంటుత్రయము) కాలితో			2	0
ఆంధ్రశ్రీమద్రామాయణము — శ్రీజనమంచి శేషాద్రి శర్మగారిది, 3 సంపుటములు	...		15	0
డిటో 7 సంపుటములు	...		18	0
ఆంధ్రభాషార్ణవము	...		1	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...		1	4
ఉత్తరరామాయణము, చక్కనికూర్పు	...		6	0
ఉత్తరహరివంశము	...		3	0
కవికంఠోక్తి	...		0	4
కవిజనాశ్రయము	...		2	0
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవి	...		0	8
కవిరాజమనోరంజనము	...		1	4
కవిజనరంజనము	...		0	12
కృష్ణదండకము	...		0	2
కవిత్వతత్త్వవిచారవిమర్శనము	...		1	8
కవిగజాంకుశము	...		0	4
చేరీజుపద్యములు	...		0	4
దండకరామాయణము, చక్కనిశైలి	...		3	8
కృష్ణరాయవిజయము	...		0	12
కాశీఖండము, శ్రీనాథునిది	...		3	8
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతం)	...		0	8
డిటో గట్టుప్రభువుకృతము	...		0	10
కుమారసంభవము, నన్నెచోడకృతము	...		5	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. 1

432

ముద్రణ ప్రూఫ్ రీడింగ్ పుస్తకాల పంపిణీ/వాపసు పట్టిక

పుస్తకం సంఖ్య	AOUA104B125
పుస్తకం పేరు	విజయవిలాసము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	No
వెనుక అట్ట	No
మొత్తం పేజీలు	441
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	No
లేని పేజీలు	No
తయారు చేసినది	P. Jayalakshmi
పేజీలు విడదీసినది	anusha
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	